

# స్వర్గానికి నిచ్చెనలు

## కవిసమ్రాట్: శ్రీ విశ్వనాథ సత్యనారాయణ

౧

ఆయూరు పూర్వము చిన్నది. ఆగ్రామము పల్లెగ్రామము అనఁగా నూరిలోని యిండ్ల సంఖ్య తక్కువయని మాత్రమే యర్థము. నేఁడు పట్టణము. పూర్వము ప్రొద్దు క్రుంకినంతనే యూరి చివరకు కంటకొనియున్న పొలములలో కీచురాల నిస్వనము. నేడు ప్రొద్దు క్రుంకినంతనే యాకాశవాణీ మధురగీతములు.

ఆ పల్లెలోఁ బూర్వ మొక్కటే బ్రాహ్మణగృహము. ఆ యింట నిత్యాగ్నిహోత్రము. నేఁడా పట్టణమంతయు నగ్నిహోత్ర మండపము. పూర్వమా గ్రామ ముత్తరాభిముఖముగా నుండెడిది. అనఁగా నా గ్రామమునకు దక్షిణము నావరించి యొక పర్వతముండెను. పొలములన్నియు నుత్తరదిశయందుండెను. ఆ గ్రామముయొక్క పశ్చిమదిశ వట్టిబీడు. ఇపుడా గ్రామము పశ్చిమాభిముఖముగా నున్నది. ఏలయనఁగా నేఁబది సంవత్సరములకుఁ బూర్వము పడిన యినుపమార్గముయొక్క నిలుకడస్థల మది. ఆ నిలుకడస్థలమునకు వెనుక, ననఁగా దానికింకను పశ్చిమమునఁ బెద్దపెద్ద యంత్రాగారములు వెలిసినవి. ఆ గ్రామము నాలుగైదు ప్రదేశములకుఁ బోవు నినుపమార్గములకుఁ గూడలియయ్యెను. ఆ గ్రామమునకు లేనిదొక్కటియే! అది యుండియు లేనిది. గ్రామ సమీపమున నదీ ప్రవాహము. ఒక మహానది యా కొండవెనుక ప్రవహించుచున్నది. తద్గ్రామవాసులకు స్నానపానానర్హమైనది. కొండ దాటిపోవలయు నన్నచో నరమైలు కొండయెక్కుట, యరమైలు దిగుట. కాలినడకఁ బోవలయు నన్నచో నాలుమైళ్లు కొండచుట్టుఁ దిరిగి పోవలయును. ఈ యడ్డంకి యాయూరి పసువులకు లేదు. అవి సుఖముగాఁ బ్రతిదినము నదీ జలపానము చేసియే వచ్చెడివి. ఈ భూతకాలిక క్రియ యేలయనఁగా నేఁడాయూరిలోఁ బశువులున్నవో లేవో తెలియదు.

నూఱు నూటయేఁబది సంవత్సరముల మీఁద నీ గ్రామము పట్టణముగా నైనది. తత్పూర్వ మీగ్రామ నివాసియైనవాఁడు నేఁడు వచ్చి యీ గ్రామమును దిలకించినచో నది తన స్వగ్రామ మనుకొనఁడు. ముచికుందులు లేరు గనుక భయములేదు.

వేసంగిలో నా పురమున మేడలమీఁద నాకాశము క్రింద పండుకొందురు. దక్షిణపుఁ దలాపిగాఁ బండుకొందురు. ఉత్తరాకాశమున సప్తర్షిమండలము కనిపించును. చతురస్రముగా నున్న నలుగురు ఋషులు, కాక ముగ్గురు వక్రరేఖగాఁ గనిపింతురు. ప్రొద్దుపోయిన కొలంది వారు ముగ్గురు నిలువు గీతగాఁ గనిపింతురు. ఈ వంద యేండ్లు రెండు గంటల కాలములో వారు మారిపోయినట్లు.

ఆ గ్రామమునకుఁ బ్రాగ్దక్షిణముల నావరించి పర్వత మున్నది కదా! అది గ్రామమునకు యోజనము మేర నున్నది. దాని ప్రాగ్దక్షిణాకృతి దగ్గఱకుఁ బోయినచోఁ దెలియదు. దూరమునకు ఋజురేఖగానే కనిపించును. ఆ కొండయాకృతి యెవఁడో మహాపురుషుఁడు చేయి తల క్రిందఁ బెట్టికొని నిద్రపోవు చున్నట్లుండును. తల, యెత్తైన భుజములు, చెవి, బొమ్మలు, ప్రక్కగాఁ దిరిగి పండుకొని తొడమీఁదఁ జాచుకొనిన చేయి, సర్వము కనిపించును. అట్లా మహాపురుషుఁ డెన్నివందల యేండ్లుగా నిద్రించుచుండెనో, నేఁటి కతనికి శిరోఘాతము కలిగెను. మహాత్ముల జీవితము పరోపకారార్థ మన్నట్లు వాని తల చెక్కలై వేయి యిండ్లు వెలిసినవి, వంద రాచబాటలు తలమాసినవి. ఆ మహాపురుషుని శిరఃప్రదేశము నేఁడు చూచినచో శవ మంటుకొనిన తరువాత పగుల్చుటకు వాసాలతోఁ బొడువఁబడిన కపాలమువలె నున్నది.

ఇంతటి మహాపురుషుఁడు సమీపమున కేగినచో నట్టి కొండ దగ్గఱ కేగుము, పై నధిరోహింపుము. ఇది చెవియని, ఇది కాలని గురుపట్టుటకు వీలులేదు. దూరమునకుఁ, జేరువకు నింత భేదమేమి? దూర దృష్టి భ్రాంతి గూడ? చేరువదైన చూపు యాథార్థ్యమా? దవ్వైన చూపే మహావిషయమా? ఆ దవ్వైన చూపు బహువిషయముల సమాహారము. దగ్గఱి దృష్టి యేకదేశ విషయము. అంతటి కొండను తత్ప్రమాణములో శతకోట్యంశము గాని మనుష్య శక్తిలో నిల్పిన ప్రదేశమందున్న నేత్రము, లోనున్న జీవశక్తిచేత వెలుగుచున్న యీ మహాకాశము నంతయు నొక్కసారి యావరించినది. ఈ దూరపు దృష్టి యా చైతన్యశక్తి, ఆ దగ్గఱి దృష్టి యల్పిష్టము, నింద్యము, ద్రవ్య పరామర్శన సహము తద్గత దర్శనశీలము కాదు.

ఈ మహాపురుషుని యాకృతి రహస్య మెట్టిది? ఈ నేత్రశక్తి, ఆకాశము, చూపులో నున్న యొక వైలక్షణ్యము, ఈ నడుమఁ గల వాయు తరంగ సమీకరణము, ఆరీతిగా నిద్రించిన యొక పురుషుని నీ వెన్నఁడో చూచి యాయాకృతియొక్క యల్పములైన శరీర రేఖలు, ఈ మహాకృతియందు విస్తరించి నీవు చూడఁగలిగిన నీలో నిద్రాణమైయున్న యొక శిల్పభావము — ఏవంవిధ మహావిషయముల సమాహారమీ దూరపుఁజూపు.

నేఁడా మహాపురుషుని శిరస్సు భిన్నమైనది. అతని పాద ప్రదేశమునందొక పెద్ద శిలువ వేయఁబడినది. దూరమునుండి చూచినచో నాశిలువ ఆకాశమున కెత్తిన యొక చిన్న నిచ్చెనవలె నుండును. అరమైలెత్తున నున్న యీ కొండపైన నీ నిచ్చెన వాలుగంగుళముల మేరయావరించినట్లు కూడ గనిపించదు. దూరాన పోయెడి వారి కది యేమియో తెలియదు. ఈయూరి పుఁజిన్న నిచ్చెన వంటి దానికొఱకింత వ్యామోహ మెందులకు? అట్లు కాదు, కొందఱు పరిశోధకులు పైకిఁబోయి దానిని పరామర్శించిరి. దగ్గఱకుఁబోయి చూచినప్పుడది యొక పెద్ద జాతి కట్టడము. బలిష్ఠమైన కట్టడము. ఇనుప కట్టడము. దాని కెంత యినుము పట్టినదో! దూరమునకింత యుదాత్తమైన కొండయు, సమీపమున కంత యుదాత్తమైన శిలువయు, సమీపమునకు శిలామయమైన కొండయు, దూరానికి ప్రవేశము లేని శిలువయు.

ఆ మహా పర్వత మచ్చట నున్నది. ఆ గ్రామము మించు మించుగా దాని కడుపులో నున్నది. పర్వతముయొక్క యుప్ప ప్రత్యక్షముగాఁ గనిపించుచున్నది. దాని మార్పంతయు బయటనే జరుగుచున్నది. పట్టణములోని మార్పు లోన లోన జరుగుచున్నది.

ఈ వంద యేఁబది యేండ్లలో నా గ్రామములో నెన్నియైన మార్పులు జరిగినవి. నూటయేఁబది యేండ్ల క్రింద నా యూరివాఁడు నేఁడాయూరిలో లేఁడు. ఉన్నచో వాఁడు భిక్షుకుఁడు. ఆపట్టణమునందనేకులు సంపన్న గృహస్థులున్నారు. ఒక్కఁడు నాయూరి వాఁడు కాఁడు. అనఁగా నొకరో యిద్దరో యున్నమాట.

అది పూర్వ మగ్రహారము. అడిగిన సీమలయం దిచ్చినది కాదు. ఊరి పసమటిబీళ్లు తద్గ్రామవాసీ, వేదాంత విద్యాపారీణున కిచ్చినది. ఆ వేదాంతము పూర్వము దిశిచ్చినది, నేఁడు ధన నిక్షేప మిచ్చినది. ఆ శాస్త్రము నేఁడు బీడైనది. అయోమార్గమువారలవా వెలలేని నేల కేఁబడి యూకలుగా నిచ్చిరి. యంత్రాగారములకు వారు వందలిచ్చిరి. ఆ బ్రాహ్మణుని పూరిపాక నేఁడు మహాసౌధమైనది. పూర్వమాయూరి వింటిబయలులో సన్నని గార్హపత్యాగ్ని రేఖ పొగుమండెడిది. దానికేఁబదివేలగొట్ల రేఖలు నేఁడు యంత్రాగారముల నుండి ధూమములుగా వెలువడుచున్నవి. క్రొత్తగా సిమెంటు యంత్రాగారము పెట్టిరి. దానిపొగ శరన్మేఘములను ముద్దచేసి నడివిగా సాగఁదీసెను.

నాఁటి యగ్రహార ప్రతిగ్రహీత పూర్వమీమాంసా వేత్తయైనను తార్కికుఁడుగా మిఁ గర్మిష్ఠి యయ్యెను. వందయేండ్లలోఁ గర్మమార్గము నింద్యమయ్యెను. దాని కర్మము చాతుర్వర్ణ్య క్రమ మగుటయే. నేఁడది జ్ఞానమార్గముగా భాసించెను. ఆ యింటి వాఁడు కర్మిష్ఠు లుండిరి. నేఁడు మహర్షు లుద్భవించిరి. నాఁడా యింట సోమిదమ్మ లుండిరి. నేఁడప్సర స్త్రీ లుద్భవించిరి. నాఁడు వేదవేదాంగములు చింతన చేయఁబడినవి. ఆ చిలుక పలుకు లుజ్జగింపఁబడి నేఁడు సర్వపదార్థ విజ్ఞానము వివరింపఁబడుచున్నది. పూర్వమాయింటి గోడకు మేకులేదు. ఉన్నచో దానియందు దర్పణములు వ్రేలాడెడివి. నేఁడు పులుల, చిఱుతల, జింకల బొమ్మ తలలు దివ్యములగా నమర్పఁబడియున్నవి. వానిపై జరీ ముద్దులు, పట్టుతాపితాలు, మెత్తనియొక్క తుదిమేర తెలిసిన యున్నిదుప్పులు, నవ్వదపుఁ జైనెరతనము, పేరులు వ్రేలాడుచును. అగ్నిధూమము కనులలోనికి బోయి యుక్కపోని గోడపై తెర సుంత వెలుతురు సేకాని సూర్యకిరణ స్వచ్ఛాకిరణ ప్రసారమురానీని యాపుకంటి తెజ్జ మెక్కడ? గోడ యంతవరకుండెనో, ఎంత యెత్తున్నదో యంత వెడల్పునంత యెత్తుఁ గల కిటికీలనందుచున్న గాలి వెలుతురులు చాలని విద్యుచ్ఛామరానిలములు, విద్యుద్దీప కాంతులు నెక్కడ? పూర్వము మిము లేని యాకాశము ఇప్పుడు సర్వమును భాసించెడి ధరిత్రి.

ఆధునిక నాగరకతా ముద్రితమైన యీ సౌధము, నీసంపత్తియు నివి బహిర్విషయములైన మార్పులు. ఇంటిలో మార్పులు మాఁకుటిరములమీఁదఁ గర్విష్ఠ తనుండి ఋషిత్వమువలెను నెట్లు వచ్చినదో చెప్పను. మొదటి తరములో నాగ్నిహోత్రుఁడైన తండ్రి పట్టుబట్ట కట్టుకొని భోజనము చేయు కొడుకుతో సహపంక్తి భోజనము చేయలేదు. రెండవ తరములోఁ దండ్రి పీటమీఁద, కొడుకు కంచము. ఏకపంక్తి భోజనము మూఁడవ తరములోఁ దండ్రి కొడుకు లిద్దఱును గ్లాసులు కొడుకులే! తండ్రికి దోవతిమాత్రమే! కొడుకునకు లాగూ, పాపోపర్యక్షల రత్నలు దిగమను భోజన పాత్రలంగూడ భేదమే! దౌష్టిలోని హాదుమెట్టు వాకిలతోఁ గుట్టిన విస్తరి, బంగారపు బొద్దు వెండి కంచము, వంద యేండ్లకు ముమ్మలుఁగని యొకానొక లోహపుఁ గంచము. ఇవి భోజనపాత్రల పరిణామము.

ఇంక నా యింట వచ్చిన పరిణామము పరిమాణము దాటినది. ముత్తాయింట స్వర్గమర్త్యములకుఁ జేజన్సంబంధము నేఁడు ప్రత్యక్ష సంబంధము. అయిల్లా యిల్లుగా నుండక పదియిండ్లయినది. తాత సహోదరులు, పినతండ్రి కొడుకులు తగినంత సరిదారిని వారు పంచుకొనిరి. అన్ని యిండ్లును సమానప్రతిపత్తి కలవి. నేఁటి పట్టణములో వారును మర్యాదకల, పలుకుబడికల, తిమ్మని బ్రహ్మిచేయఁగల కుటుంబములే! ఆధునిక నాగరకత యా యిండ్లలోఁ బురుషులలోనే కాదు, స్త్రీలలోఁగూడ స్థావర మేర్పఱుచుకొన్నది.

ప్రధాన గృహములో నొకనాఁటి మధ్యాహ్నము, రెండుగంటల వేళ, వసుంధర తనగదిలోఁ గూర్చుండెను. ఆగదిలోఁ బరుపులు, విద్యుచ్ఛామరములు, నేలమీఁద దివాన్, సర్వము నున్నవి. ఆగది ముందటి సావడిలో నామెభర్త కూర్చుండి పత్రికా పఠనము చేయుచుండెను. గదిలో వసుంధర యొక్కతెయే యున్నదని యతనికిఁ దెలియును. అతని బుద్ధి వినిపించుచున్న దెవరో మాటలమీఁదికిఁ బోయెను. ఊహా, పత్రికను వదలి, దానివంక తిరిగను. భార్య మాటాడుచుండెను. ఎవరితోనో తెలియలేదు.

'నీవెవరవు? — నా వివాహము సంగతి నీకెందుకు? — నిన్ను నే నెఱుఁగను — నాకా సంగతి తెలియదు. మా యమ్మను నాన్నను వోయి కనుగొనుము — నాకా విద్యాంతములయందు నమ్మకములేదు' — ఈమాటలు వినిపించుచుండెను. ఆమె యెవ్వరితో మాటాడుచుండెనో?

మరి కొంతసేపటికి వసుంధర 'నీకు నాకు సంబంధము లేదు, పో' యని బిగ్గరగా నఱచి కిటికీతలుపులు దభేలున మూసి వట్టయ్యెను. కిటికీ చువ్వలలో నుండి యెవరు పోగలరు? ఉమాకాంతరావు గదిలోనికిఁ బోయెను. వసుంధర మంచముమీఁదఁ బండుకొని కనులు మూసికొని యున్నది. అతఁ డామెను దర్శించి కొంతసేపటికి కాలు కేచి కూర్చుండెను. 'ఏమిటి మాటాడుచున్నావు?' అని యడిగెను. ఆమె నివ్వెరపోయి చూచెను. ఆ ప్రక్కనున్న గవాక్షము మూసియుండెను. ఆ గవాక్ష మదివరకుఁ దెఱచియుండుట యుమాకాంతునకుఁ దెలియును. అతఁడు పోయి కిటికీతలుపు తెఱచెను. చువ్వలు దగ్గఱ దగ్గఱగా నుండెను. అందునుండి మనుష్యుఁడు దూరుటయెట్లు, పోవుట యెట్లు? మరల వసుంధర వచ్చెను. వసుంధర మంచముమీఁదఁ గూర్చుండి, తల రెండు చేతులతోఁ బట్టుకొని 'ఏమి చేయుచున్నాను? నాకేదో కల వచ్చినది. ఎవఁడో వచ్చి నా బొమ్మమీఁదఁ గూర్చుండెను.' ఆమెను ఉమాకాంతుఁడు దీక్షగా నాలోచించెను.

ఇంతలో నిద్దఱు నొక ప్రేమవీచిక తాకఁగా తిరిగెను. చిఱునవ్వు చెరిపగను పంచుకొనిరి. ఆలోచనా లక్షణ మిరువురి మొగములనుండి తిరోహితమయ్యెను. ఏకశయ్యాగత నిమ్నోన్నతాలు, అన్యోన్య భుజాలంబిత హస్తములు.

తెంపులో నుమాకాంతుఁడు పత్రికను వదలిరాలేదు. అందులో నతనికి నచ్చిన యొక విషయము భార్యకు వినిపించెను. ఆ విషయము స్త్రీపురుష వివాహ సంబంధి. స్త్రీపురుషులు మిత్రములవలె నుండవలయును. పూర్వ భారతదేశమున స్త్రీ దాసీ. సృష్ట్యాదినుండి పురుషుఁడు తన యధికారమును స్త్రీమీఁదఁ జెలాయించెను. మరి యెన్నాళ్లు దాస్యము? పురుషుఁ డెంత స్వతంత్రుఁడో స్త్రీయు నంత స్వతంత్రురాలు కావలయును. సర్వ భారతీయ స్త్రీ సభలో నిది తీర్మానింపఁబడిన విషయము.

ఈ విషయము పత్రికనుండి చదివి యుమాకాంతుఁడు వసుంధర కొక్క యుపన్యాస మిచ్చెను.

'ఈ దేశమునందే దాస్యమనాదిగా వృద్ధి పొందినది. బ్రాహ్మణాది యాధిక్యము, పురుషుని యాధిక్యము నివి రెండును నీ దేశమునకు తీరుపురుగులు. లేని దేవతలు, వారి కారాధనలు, సంఘము మంచియు దుష్టాచారములతో నిండియుండుట — ఈ మహావ్యాధులను ఛేదించవలయును.'

వసుంధర: నీవు ఛేదించుట యారంభించితివి కదా!

ఉమా: నాకన్న పూర్వమెందఱో యారంభించిరి. క్రమముగా దేశమంతయు నల్లుకొని పోవుచున్నది. మరికొన్ని యేండ్లలో సర్వము విమూలనమై భాసిల్లఁగలదు.

వసుం: నిజమే! ఈ యింటిలోఁ గనుక నీవు నిలుపుటకు వీలైనది. మరి యెన్నియిండ్లలో నావంటి వారిల్లు విడలి పోవలసి యుండెడిది?

ఉమా: మీ యన్న లిద్దఱు వివేకవంతులు. సంస్కరణప్రియులు. ప్రాఁత చట్టములకు విలువఁగఁదన్నెడివారు.

వసుం: మా పెద్దన్న కులాంతరురాలినే వివాహము చేసికొనెను. చిన్నన్న వర్ణాంతర వివాహము చేసికొనెను.

ఉమా: ఇది బాగుగనే యున్నది. వచ్చినయిబ్బంది మీ పినతండ్రి కొడుకులతో. నలుగిండ్లున్నవి. నాలుగిండ్లును పూర్వాచార పరాయణులే.

వసుం: ఏమి పూర్వాచార పరాయణత్వము లెండి. వారును వివాహాదులలో మావలె చేయుగాని తక్కినవన్నియు నిట్లే చేయుచున్నారు.

ఉమా: ఆశ్చర్యము! మొన్న మీ పెదతండ్రి కొడుకు కొడుకున కుపనయనము చేసెను. ఎందుకా యుపనయనము? దానివలన నేమిలాభము?

వసుం: వారెన్నఁడును సంధ్యవార్చిన పాపమునఁబోరు. ఎవ్వరును లేరు. అద్దినమునాఁ డగ్నిహోత్రము, ఉపనయనము నివి రెండును వదలలేరు.

ఉమా: మూఁడవది యున్నది. చనిపోయినప్పుడు కర్మ. ఈ మూఁడే బ్రాహ్మణ లక్షణములు.

వసుం: ఇంతకుమించి వారు చేసినది యేదేని మమ్ము నిందింతురు. మా యింటికిరారు. మాతో భోజనము చేయరు.

ఉమా: నాగులతో నేమి? వారి కాలోచనలేదు. ఏనాఁటిదో యీ కర్మకాండ! వేదరహితమైనది. అదినిర్మించినవారే మూర్ఖులు. అర్థములేనిదాని నాదరించెడివారు పరమ మూర్ఖులు.

ఇంతలో గదిలోనికిఁ బెద్ద వదినగారు వచ్చెను. ఆమె నెరసానినవాఁచెఁ త్రిప్పించిన తల, గౌను మొదలైన వేషముకలది. ఆమె పేరు మేరియా. ఆమెకుఁ దెలుఁగు భాష కొంచెము కొంచెము వచ్చును, ఇంగ్లీషు భాషలోనే నిత్యము మాటాడును. ముగ్గురాభాషలోనే మాటాడిరి. ఉమాకాంతుఁ డామెతోఁ దాను సావడిలోఁ గూర్చుండుట, వసుంధర ఎవరితోనో మాటాడినట్లు వినిపించుట, కిటికీతలుపు దఢేలున వేయబడుట — యీవిషయములు చెప్పెను. ఆమె దృష్టి భ్రాంతి యని, మూఢ విశ్వాసములయొక్క వాసన నీకింకను బోలేదని, యామెవిద్య మగని మాటాడెను. తానింత సంఘసంస్కారి. ఉమాకాంతునకు మనసుఁ గొంచెము నొచ్చెను. ఎదుటివారి మనస్సునొచ్చుట తన మనస్సునకు వనిష్టము. లక్షణము మేరియా ప్రకృతిలో లేదు. నొచ్చినయెడ మరియు నొప్పించుట, దానిని పరిగణించకపోవుట యామె లక్షణము.

అనాఁడు ప్రొద్దుతిరిగినది. అన్నలిద్దఱు పట్టణములో లేరు. ఆడబిడ్డలిద్దఱు వాహ్యాళికిపోయిరి. సామాన్యముగా మాటాడుమీఁదఁ గొండపైకిఁ బోయి నది యొడ్డు వఱకుఁ బోదురు. ఒక తాతబాట కొండయొక్క దక్షిణాగ్రమును జుట్టి కొండయు, నదియు మధ్యగా నదేదియో పట్టణమునకుఁ బోవును. ఆయూరి ధనవంతులు సాయంవాహ్యాళి కా తెరవునకుఁ బోదురు. నదియొడ్డున గూర్చుందురు.

అనది యొక విచిత్రమైనది. ఈ తాతబాట మేరకునదె వేసంగిలో నొండు పేగు కొనును. సరియైన యీ రెండు వందల గజముల మేరదాఁటిన గాని యిసుక పెర లేదు. ఆయిసుక పెర రెండువందల గజములు నడచిపోలయును. అచట సీలమంచల లోఁతుమోఁకాటిలోఁతు సన్ననిజలప్రవాహముండును. కాయ రోడ్డుమీఁదనే నిలువవలయును. నీటివద్ద కూర్చుండవలెనన్నచో నిసుకుండు మేరయు, నిసుక పెరయు దాఁటి పోవలయును. దోరపాములు ఎత్తు పాదుకలతో నొండుమీఁద నడచుటకు, నిసుకలో నడచుటకు వీలులేదు. ఆడుబిడ్డ లిద్దరు పాదుకలు చేతులలోఁ బూని నీటిపారవద్దకుఁ బోయిరి. అన్నభార్య ఇంగ్లీషు చదువులో నుత్తీర్ణురాలు. చెల్లెలు కొద్దిగా మాత్రమే చదివినది. వదినె గురువు, మఱదలు శిష్యురాలు, ప్రసంగమంతయుఁ బెద్దయామెయే చేయును. ఆమె సమక్షములో నీమె మాటాడు మాటలు పరిమిత సంఖ్యాకములు.

మేరియా పాశ్చాత్యదేశ స్త్రీలు, వారి కథలు, వారెన్నో యుద్యమములను లేవఁదీయుటలు, విమానములను నడుపుటలు, వీనిని గూర్చి చెప్పుచుండును. వసుధ నడుమ సంధ్యావర్ణనము చేయుచుండెను.

ఆ నది పడమటినుండి తూర్పుగాఁ బ్రవహించుచున్నది. పడమట నెచ్చటనో జన్మించినది. పడమట ప్రొద్దు క్రుంకుచున్నది. వారు కూర్చున్న స్థలమునకు వడ నదిమీఁద నైఋతంవైన యున్నది. అవంతెనచేత వస్తమించుచున్న సూర్యుని యెఱ్ఱని కాంతి చిత్ర చిత్ర భాగములలో భేదింపఁబడుచున్నది. ఆనాఁటి సాయంసంధ్యపై తెల్లమొగిలు తుది జరీయంచుచేత మేరియా చీరవలెనున్నది. క్రింది యొజ్జరి సంజ పండుపుఁగాంతి వసుంధర కోకవలె నున్నది. చేతిలోనున్న పాదుకలవలె దైలంగెన నిలువు కంబము నున్నది పడమటిది. నది పడమట తక్కువ, తూర్పునకు రాను రాను వెడల్పెక్కువై యిట్టి సన్నని నీటి జాలులు రెండు మూఁడేవ మొదలుగా నుండెను. వసుంధర యూదవు నీటిపాయ కవలఁ బోవ మన్నది. కాని మడమలు తడియుటకు మేరియాకిష్టములేదు. మేరియా నీటిని ముట్టుకొనుట కిష్టములేని ప్రాశ్చాత్యాని లక్షణము ప్రవణము, ఆర్ద్రత. వసుంధర తనకు నీటిలో నడవవలెనని యున్నదనుచు నదినమూఁపు కేకువేయను. కాలికి పట్టు మేజోళ్లు ఆ తీయుటయు మరల తొడిగికొనుటయుఁ గిట్టదు. తొడిగి తీయుటలలో వానికి ముడుత లెక్కువగును.

వారు నిలుచున్న నీటిపాయకు దూరాన నున్న చిన్న నీటిపాయవద్ద నొక యేదో కనిపించెను. అది తెల్లని పక్షి యేదో యనిపించెను. మేరియాను మేరియా మనస్సులోనున్న యామెనిక పరిశోధనాబుద్ధి యప్పటికిఁబోయి చూడవలెననిపించెను. శరీరగతమైన నాగరకతా మర్యాద నీటి జాలు దాఁట వద్దనెను.

వసుంధర గూడ నా వస్తువు వంక జూచెను. ఆమె కళవళపడెను. ఆమె కేమియుఁ దోఁచలేదు. ఉమాకాంతుఁడు జ్ఞాపకమునకు వచ్చెను. అతఁడు వచ్చి తన్నుఁ బట్టి నిద్రలేపుట, తాను గద్గోలు పడుట, యతఁడు కిటికీ తలుపులు తెఱచుట, సర్వము మనస్సులో నాడెను. తానెందుకట్లు కలవర పడుచుండెనో తనకుఁ దెలియక పోలేదు, తెలియలేదు. ఆమెలో నామెకే రెండు గాఁచంతరములు తోఁచెను. ఏదో దూరముగానున్నది. ఏదో దగ్గరగానున్నది. ఈ రెంటి నడిమి దవ్వు దవ్వుగా నేయున్నది. మనస్సు వెనుక నేమున్నది? అచటనేదో సంస్కారరూపముగఁ గనిపించుచున్నది. దానిని నోటితోఁ జెప్పినచో వదినగారు నవ్వును. పరిహసించును. మూర్ఖురాలననును. తిరిగి యింటికిఁ జేరువఱకు రామె యేవో మాటలు. ఆమె యజ్ఞానమునే స్పృశించునని యుటంకించుచుండును. ఇదమిత్థమని తెలియరానిది, మనస్సు గ్రహింపనీయు వీలులేనిది, యేదో యొక విచిత్రమైన యనుభవమామె పొందుచున్నది. దూరాన పక్షివలెనున్న యొక యాకృతి విశేషమున కింత యారట పడనేల? ఆ మధ్యాహ్నమునకీ సాయంకాలమునకేమి సంబంధము?

అంతటి యుత్కంఠయు వసుంధర తలలోనడుముకొన్నది. పక్షి యనిన ఒక్కటియే యున్నది. ఆమె మనసునందొకటున్న దేదో కలత. మేరియా గుర్తుపట్టలేదు. మేరియా ప్రకృతికిది యొక బహిర్విషయము, ఆమెకుఁ దన మనోరూపిత విషయములకంటె వేఱైన పదార్థ మున్నదను విశ్వాసములేదు. అవధిష్ఠగోల కదలికకుఁ గారణముగా నామె యూహించినచో నామె తొందరగాఁబోయి యుమాకాంతుని గలసికొనుటకుఁ గోరుచున్నదనియూహించవచ్చును. సుంత యనాలోక్యముగా నున్నదని యూహించవచ్చును.

'ఆ దూరాన పక్షి యేమి? దానిని జూచి నీవిట్లుంటవేమి' యన్న ప్రశ్న వేయవలయునని యామెకుఁ దోఁచనే తోఁచదు. అది నిజముగాఁ బక్షియా? అవునో కాదో తనకును దెలియదు. పక్షియే యయి యుండవలయును. అందుచేతఁ బక్షియే!





ది ఖటావ్ మకన్జీ స్పిన్నింగ్ అండ్ వీవింగ్ కంపెనీ, లిమిటెడ్
మిల్లులు బయకళా, బొంబాయి ఆఫీసు లక్ష్మీ బిల్డింగ్, బల్లార్డుపియర్, ఫోర్టు, బొంబాయి
బట్టలషాపు మూల్జీ జేఠా మార్కెట్, గోవింద్ చౌక్, బొంబాయి, 2

SISTAS KM(S) 2 TEL



ఆంధ్రవాఙ్మయచరిత్ర

కర్త: కళాప్రపూర్ణ శ్రీ॥ శే॥ కాశీనాధుని నాగేశ్వరరావుగారు

పరిశోధనపద్ధతిని, సంగ్రహరూపంలో వడిచిన సమగ్రసమీక్ష
వెయ్యేండ్ల వాఙ్మయ చరిత్రకూ విశుద్ధదర్పణం
పాతచరిత్రల నన్నిటినీ అవలోచనచేసి, సరిగా సమన్వయించి
క్రోడీకరించిన విశలయిన చరిత్ర
శాసనాలలోనూ వాటిలోనూ అవ్యక్తస్వరూపంలో ఉండిఉండి, నన్నయ ధర్మమా అని ఒక్క ఊపున దివ్యాకారంతో బైటపడి, నానాటికీ నవనవోజ్జ్వలంగా వికసించిన మన వాఙ్మయం పోయిన వలువోకవెలకు సాడిమితో చూపెట్టజాలిన ఉత్తమోత్తమగ్రంథము

వెల 2 రూపాయలు తపాలాఖర్చులు 0—7—0

ఆంధ్రగ్రంథమాల, పో. బా. 212, మదరాసు.



# స్వర్గానికి నిచ్చెనలు

కవిసమ్రాట్:
## శ్రీ విశ్వనాథ సత్యనారాయణ

౨

వసుంధర వివాహమై నాటికి బహుదినములు పూర్తికాలేదు. అవివాహము శుభదినము చూడబడలేదు. అది పరి సమావాస్యయు, మంగళవారము. నా కాంతిరావు వసుంధరను ప్రేమించెనో ... యతనికే తెలియదు. వసుంధరకు ... యదు. వసుంధరయన్న గారు భూషణుడు ... కాంతిరావు నెరుగును. ఇద్దరకు రాజ ... నగరములో పరిచయమేర్పడెను. స్వరము మాటాడుకొనవు ... ఇద్దరి సంస్కారభావములు కోడు ములబండివలె నడచెను. భూషణునకు లో నమాకాంతుడు భావము రుచిచె ... సించెను. పట్టిస్నేహముతో నీపట్టణ ... వచ్చిరి. అతడున్న రెండు దినము వసుంధరయే ... యిచ్చెను. ఆమెయే ... గము కడుగుకొనటకు నీళ్లిచ్చెను. ... యతనికి ప్రక్క పరచెను. ఆయి ... ంటరిగా నున్నప్పుడు మరెవ్వరు రా ... మూడవ దినమున వివాహము జరి ... ఇదియెట్లు జరిగెను? ఆ వెనుకటి దినము ... సంతనమున భూషణుడుమా కాంతుని ... నడెను, 'మా చెల్లెలిని నీవు వివాహ ... ము' మని. మరునాడు వివాహ మాయె ఆయూరిలోని యధికారు లందరును ... రి. పెద్ద ఫలాహారపు విందు చేసిరి. ... గుడుగుడుప న్యాసము లిచ్చిరి. పూల ... లోకరి మెడలో నొకరు వేసిరి, వివా ... ము పూర్తియయ్యెను.

భూషణుని తమ్ముడు గోపాలుడూర ... ము. అతడు దీనికంగీకరించడని యెవ ... నుకొనలేదు. అతడు వర్ణాంతర వివా ... ము చేసికొనెను. ఇది శాఖాంతర ... హము మాత్రమే! అందుచేత ననుమాన ... రికిదట్టలేదు. ఆనాటి యుపన్యాస ... లో రెండుపన్యాసములు సంఘసం ... ర ప్రశంసా సంబంధములు. ఒకటి ... వంశమును వర్ణించుచు, నటువంటి ... ములో నింతటి యాధునిక భావములు ... వారు పుట్టుట యాశ్చర్యమని, యిది యే ... ద్ధభారతమని చెప్పబడినది. వాల్గవ ... పన్యాసమా యువుపట్టు. ఆ వక్త యా ... మలాచార్యుడు. పలువివాహములు ... యించిన పురోహితుడు. భారతదేశము ... ని పూర్వాంధాచారములను మూలము ... గా పెల్లగించి వానిని భస్మపటలము ... మటకు గంకణము ధరించిన వాడు. ... ర్యనూతుడునిజముగా బురోహితుడే! ... ను చేసతనికి వివాహమంత్రములన్ని యు ... ర్చను మహాసంకల్పము ద్ది నారంభించి ... కబలిమంత్రముల వరకు దీసికొని ప్రతి ... మము, ప్రతి క్రియ, ప్రతి ... త్రము నర్థములు చెప్పి వానిని ... విమర్శించి వానిలోని దుర్గుణములను ... గాసదులకు జెప్పి సభ్యులను జాల ... తోషపెట్టిరి. ఆ వివాహమునకు వచ్చిన ... రిలో వందలును దానియందే యుత్సుకు ... ం కారుగదా! ఏ సభకు నెప్పుడును ... ము. కొందరు వెనుకనుండి గొణుగు ... చునే యుందురు. ఆ గొణుగుడులు ... చవు. వినిపించినచో నా గొణుగుడు ... గ్గుండును.

'వీడు మొన్నమొన్నటి వఱకు శా ... హములు చేయించినవాడే! వీనికి ... సమన్వయించుటయే చేతకాదు. ఇక్కడ ... క పరిపోయినది'—ఏతాదృశముగా ... ండును.

ఆ పురోహితుడు మహాసంకల్పము ... ని వాక్యమును విమర్శించెను. 'మహా ... వ్రతిలలా' జహాల్య ... వ్యవహరింపబడినది. ... మె యింద్రునితో జారత్వము చేసెను. ... టువంటి స్త్రీలు మనదేశములో లేకుం ... రుగాక! వారిని బోలి నేటి భారతీయ ... స్త్రీ ప్రవర్తించకుండుగాక!, పొందలైన ... వా విమర్శనలు చేసెను. అందరును ... ంతోషించిరి.

ఈ పదునైదు దినములు మా కాంత ... వు తన గ్రామమునకు బోలేదు. అతని ... గామమేదియో, యతని యాస్తిపాస్తు ... లెట్టివో, వాని ప్రవర్తన యెట్టిదో వసుం ... రకు దెలియదు. అది యొక ప్రేమమయ ... గము. మనోహర సుకుమార భావములు, ... లాంచలాకర్షణములు, ఒకరినొకరురాము ... ని పోవుటలు, అపాంగమధుర పర్యంత ... వ్యాగరౌపర్యంత వీక్షణములు, కాఫీ ... ముచ్చింపుటలో సముప్రహార రమ్యకీరుణ కిలికించితములు, (ఈ యుత్తరీయము కాగా యుత్తరీయము వేసికొనుడు ఈ చొక్కా బాగుగా లేదని ధరింపుడు ఈ చీర కాదా చీర ధరింపు, సుతాటలు, షరి ఊర్పంచి చరవు కొరుచుండగా వారి పాటలలో సెగసిన రెండు రెండు శేశములను దువ్వెనతో నగ్గుటలు—ఏ తాదృశానంత భోగ పురస్సర భావ పయోనిధి కృతమజ్జనో స్మజ్జనము వీరిగాక నెవరియొక వెవరికి దెలిసినది? ఆ ప్రేమ ప్రవాహము తానెచ్చట బుట్టినదో తనకు దెలియదు. ఏ సాగర సంగమార్థము మహగు చున్నదో తనకు దెలియదు. ఒడ్డులదుండు వంకమున్నదేమో తనకు దెలియదు. ప్రవాహ వేగజాత తరంగతాడన పతిత రోధోమృత్కణలుపిత రాటవారి నెరుగదు. నదీమి ప్రవాహము పరమవేగముగా బోవు చున్నది. ఆ వేగపుటూపులో నుక్కిరిబిక్కిరాడుచున్నారు. తొలిచికొనటకు వీలు లేదు. జల బిందు ద్వంద్వ గత పరమాణు పరస్పర సంఘర్షణ సంజనిత స్పర్శసుఖలీలాలసా నిరవధిక మహానంద మాత్రములకు వారి యూహలకు వేఱు భావము స్ఫురించుటలేదు.

ఆనాడు శుక్ల చతుర్దశి. ఆనాటి మధ్యాహ్నమే వసుంధర యా గదిలో నేకాంతముగానుండుట, సావడిలో సుమాకాంతుడు చదువుట, యామె యెవరితో నో మాట్లాడినట్లు భాసించుట కడచిన పదునాల్గు దినములు వారి నొకరొకరు విడిచియే యుండలేదు. నిమేషము విడిచి యుండలేదు. సావడి గదికంటు కొని యున్నను, నొకరు సావడిలో నొకరు గదిలో నుండుట కదే మొదటిసారి. ఉమాకాంతుని వదలి వసుంధర వదినెగారితో వాహ్యాళి పోవుటకు వివాహమైన తరువాత నదే మొదలు.

ఉమాకాంతునకు పెద్ద భావమది భార్యయొక్క యధికారము తెలియును. అయింటనామె యెంత యున్నచోనంత. ఈ పదునాల్గు దినములు నిరంతరిత ప్రేమ గాథయాత్రా సమయమున గూడ మేరియా యొక్క సామాన్యమైన కఠినపు జూపు కానవచ్చే? అదియొక మృదుశాసనము. ఆ మృదుత్వములో గలసినచో గతి వత్వ మావిర్భవించుచున్న ఛాయ కలదు. ఆ మృదుత్వములో పెంట్లియయిన క్రొత్తదన మసుట వలన ప్రదర్శింప బడుచున్న జాలియనుట కలదు. ఆచీరతాను గట్టుకొన వలయునని భర్తకోరిక. వదినె కిష్టము లేదని కట్టుకొనలేదు. ఈ కారణము భర్తతో జెప్పనే చెప్పదు వసుంధర.

ఆనాడు తన్ను వదలి వసుంధర మేరియా వెంట వాహ్యాళి పోవుచుండగా నుమాకాంతుడు కాదనలేక పోయెను తొలుత రోజులలో నర్వమును వచ్చిగానే యుండును. క్రమముగా నెండిపోవును. ఆ యెండుట కొంతర బహిఃకారణములు రెండు. ఇచట మేరియా బహిఃకారణము.

ఆడబిడ్డ లిద్దఱు నగినుండి తిరిగివచ్చునప్పటికి రాత్రి ప్రొద్దుపోయెను, వారు మహిళా సభలో నాకాశవాణి సంగీతము వినుచు జాలసే పుండిరి. ఆనాడు భోజనములై యెవరిదారి వారు నిద్రించబోవు వేళకు జాల ప్రొద్దుపోయెను. ఆ వేడలో నా గదియు నా సావడియు నీ భార్యా భర్తలవి. తీరా నిద్రావేళకు వసుంధర భర్తను సావడిలో బండుకొమ్మనెను. ఆనాడు వేసంగియై యూడ గాలి చెమ్మగా నున్నది. ప్రొద్దుపోవుటచే వారు బయట మహిళా మండలి సభలో గూర్చుండుటచేత వసుంధరకు నలనొప్పి వచ్చినది. శ్రమ పొందుటవలన నొసలు సులువుగా లేదు. ఉమాకాంతుడు నెనగదా 'నేను సావడిలో బండుకొనుట యెందులకు? ఈ గదిలోననే సూరముగా బండుకొనెద' నని. కాదని వసుంధర బతిమాలెను. సావడిలో మంచము లేదు. సోఫామీద బండుకొనవలయును. ప్రేమ ఎంత పెద్దది! ఉమాకాంతుడట్లే పండుకొనెను.

ఈ వివాదము గంటసేపు. ఉమాకాంతుని మనసు మనసులో లేకపోయెను, అతనికి జాల నిస్పృహ కలిగెను. అతని శరీర మేదో బాధపడినట్లు సావడిలో సోఫామీద బరుండి నిద్రపోయెను. అప్పటికి రాత్రి రెండు జాము లయ్యెను.

రాత్రి రెండు గంటల వేళ చావడిగో నెవరో తిరిగినట్లుండెను. అతనికి హఠాత్తుగా మెలకువ వచ్చెను. మొదటి యూహ వసుంధర తన్ను లేపుటకు వచ్చెనని. వసుంధర లేదు. విద్యుద్దీపము వెలుగుచునే యుండెను. గదివంక మూచెను. లోన ఢీముపు గాంతి లేదు వసుంధర దీపమార్పివేసియే పండుకొనెను. తలనొప్పిగా నున్న యామె కనులలో దీపము కొట్టును.

మరల గొంతెను నిదుర పట్టెను. కొంతసేపటికి పెద్ద ఉప్పెనయు యుమాకాంతునకు మెలకువ వచ్చెను. మెలకువ వచ్చుటలోనని యా చప్పుడు యొక్క జాతి గవాక్షపు దలుపు హఠాత్తుగా త్రోయుటగా దోచెను. ఆ గవాక్షము గదిలోని గవాక్షము. గదిలోనిదే కాదు! ఆ వైపు గవాక్షము. అతని గుండె యలోపుండి యొక విచిత్రమైన భయము గంపరించెను. మరలి ష్టలో నిశ్శబ్దత. ఆ మరలి ష్ట యందు దనయందు దనకు గలిగిన నిరాదరణతోడి యొకహాసము.

గోడమీది గడియారము 'టిక్కు టిక్కు' మని కొట్టుచున్నది. దూరముగా నాలింజనారికి వదలు పెద్ద హోత వినిపించు చున్నది. ఆ హోత హోతగా వినిపించు చున్నది. గదిలోని ప్రశాంత భావముతో నది జోక్యము కల్పించుకొనలేదు. ఈగడియారపు టిక్కుటిక్కుమను సవ్వడికూడ ఆత్ర దేశగత ప్రశాంతితతో జోక్యము కల్పించుకొనలేదు. దూరాన నంత సవ్వడి. గదిలో నీసుంత సవ్వడి. వీని వెంటనే సంబంధము లేదు. ఈ ప్రశాంతత యీ గదిలో నీ సావడిలో నెట్లుండెను! ఏకదేశమందు బహుధ్వనులుకలుగుట యాశాంతిని లేపించ జేయుననే. 'ఒక దేశమందేదో యొక సవ్వడి తచ్ఛాంతి లేఖను బరిపోమకము కాని విదారకము కాదా? ఒకే సవ్వడి తద్దేశగత శాంతభావమునందు లీనముగుచున్నది. భిన్నధ్వని లాఘవమును బాధచేయుచున్నవి. ఈ సాదృశ్య మిచ్చుటనే కాదు. ప్రపంచగత సర్వవిషయముల యందు దీని యాథార్థ్యమే భాసించుచున్నది. బహుధ్వని సమ్మేళనము కలచోట శాంతి శాంతి యని దేవులాడుట యెందులకు?

నిజముగా మానవునకు శాంతిలో శాంతి లేదు వాని మాయామోహితమైన బుద్ధి కశాంతిలో శాంతియున్నట్లు భాసించును. శాంతికలచోట వానికి భయముద్భవిల్లును. ఏదో నిరామయముగా, నిరంజనముగా వానిలో నుండి యొక గుబులెత్తుకొని వచ్చును. ఆ చక్కని ప్రశాంతమైన చావడిలో సుమాకాంతుని హృదయగహ్వరమున నొక భయరేఖ సమావిర్భవించెను. ఈ భయము స్వయం ప్రకాశమా, యితర కారణ జనితమా? మధ్యాహ్నము వసుంధరయే యటు పలవరించనిచో, నిద్రాసమయమున వన్నట్లు పరిహరించనిచో, దపూర్వ జాగ్రదవస్థ గాలియలికిడి కలిగి తాను మేల్కొంటి నన్నభావము లేనిచో, నీ భయరేఖ సముద్భవించునా? దాని యంతట భయమనునది యుండదు. ఉన్నచో రూపుగట్టుటకు నిమిత్తము లుండవలయును. ఈ నిమిత్తము లనొకదానితో నొకటి పొసగించుట మనుష్యుని యూహాశక్తి. వాని పొసగుడలే లేదని వాదించుట వాదనాశక్తి ఊహాశక్తి మనుష్య సహజము వాదనాశక్తి యారోపితము.

ఈ వాదనాశక్తి పరమ తీక్ష్ణమయిన భావము పొందవలయును. అది భయము లేని స్థితియగునా? భయహేతువుల నడచి వేసి భయములేదన్న యొక్క విచిత్ర భ్రాంతి కల్పించుట యగునా?

ఉమాకాంతునిలో నామూలభూతమైన భయము పోలేదన్న మాట! అతని శేశములనో మనుష్యత్వము మిగిలెనన్న మాట!

ఆ భయరేఖతోబాటు వానికి గదిలో నుండి వసుంధరమాటలు వినిపింప నారంభించెను. ఈసారి ఒక్క వసుంధరమాటలే కాము, మరి యే విధ మాటలు వడును వడును రహస్యపుమాటల సవ్వడివలె విన వచ్చుచుండెను.

'నన్ను భయపెట్టవలదు' సన్నిధా? 'స్త్రీ నన్ను సంబంధము మనసు లేదు'—'నీ వన్న ప్రకారము నా భర్తయే యిక్కడకు?' —'నీతో నాకు ప్రసక్తిలేదు. నీ దారిని నీవు పోవచ్చును'—'అంతియైనచో నీ పదునాల్గు దినములనుండి యేల కనిపించ లేదు? తత్పూర్వమేల కనిపించలేదు'— 'పొరపాటు పడుచుంటివి. అందుచేతనే నాయనను సావడిలో బండుకొమ్మనలేదు.'—'మేలుకొనియే యున్నాడా?'

ఈ మాటలు వినిపించెను. వ్యవహితములై వినిపించెను. ఈ సారి కిటికీ తలుపు దిఛేలుమని పడలేదు. మెత్తగా మూసినట్లు ధ్వని యయ్యెను.

ఉమాకాంతుడు మొదలుగాంచి చివరిదాక వినుచునే యుండెను. ప్రతి శ్రీ స్త్రీయు లోనికి పోవలయునను కొనుచునే యుండెను కాని పండుకొన్నవాడు పండుకొన్నట్లే యుండెను. కదలలేదు. కదలలేదా? ఈ యూహయు నతనికి వచ్చెను. దానిని నిరాకరించెను. కిటికీ మెత్తగా మూసిన సవ్వడి వినిపించినంతనే తాను మెత్తగా గదిలోనికి బోయెను. విద్యుద్దీపపు మీట నొక్కెను. గదియంతయు నిశ్శబ్దముగా నున్నది వసుంధర మంచముమీద నిద్రించుచున్నది. కిటికీతలుపులు మూసి యున్నవి. ఆ కిటికీతలుపులు తాను బుద్ధిపూర్వకముగా దెఱచి యవి పడకుండ నిలుపు కొక్కెములు తాను స్వహస్తములతో దగిలించినాడు. ఆ విషయము తనకు విస్పష్టముగా జ్ఞాపకమున్నది. కొక్కెములు తీయుట యెట్లు? శిరో బాధగా నున్నది గనుక చల్లగాలి రాకకుండ వసుంధర యే తలుపులు మూసియుండును. అయినచో నా ప్రసంగము ముగిసిన వెంటనే మెత్తగా దలుపులు మూసిన సవ్వడి యేలకో గను? నిదురపోవుచున్న వసుంధర యెట్లు మూసినది?

ఉమాకాంతునకు నవ్వువచ్చెను. నిదుర పోవుచున్న వసుంధర యెట్లు మాటాడినది? ఇదియంతయు దన భ్రాంతి. ఆమె మాటాడను లేదు, గవాక్షపు దలుపు మూసిన సవ్వడి కలుగను లేదు. అతడు పాశ్చాత్య విజ్ఞానవేత్త. సమన్వయము చేసికొనెను. మనస్సు వెనుకనున్న యంతరాంతరముల సంస్కారములలో మనకు బంటి కాని యెవో యూహలు, వాంఛలు బీజప్రాయములుగా నుండును. అవి యొకొక్కప్పుడు మనకు దెలియకుండ బహిరుద్గతములై యిట్లు భాసించును.

అతడెంతయైనను భారతదేశమున జన్మించినవాడు. వానిపైన నొకసిద్ధాంతముగా నూహింప నారంభించెను. అయినచో మనోముకుర ప్రతిబింబితములైన విషయములు వేఱు; మనో దష్ణములు గాని సంస్కారములు వేఱు ఆ సంస్కారములలో ననేక శక్తులు కలవు. ఇన్నిటికిని స్థానభూమి శరీరము. వీని యన్నింటి కొక దానితో నొకటికి బొసగిపులేదు. కొందఱు వ్యక్తుల జీవితములలో నత్యంతర సంస్కృతులు మనోదష్ణములై మనస్సునకు బరిచితములైన యూహములకంటె భిన్నములై యొక్క బరస్పర వైపరీత్యము భాసించుటయో, వారికి సమన్వయము కుదిర్చికొనుటయో లేక యున్మత్తులగుటయో జరుగనే జరుగదు. అట్లు జరిగిన వారికిని జరుగని వానికిని భేదమేమి? అంతరాంతర వాంఛలు లేని వాడెవడు? నిగూఢములై యనూహితములై, యగోచరము లయిన యా వాంఛలు వ్యక్తములై, యూహదశకువచ్చి గోచరములగుటకు నొక ప్రత్యేక వ్యక్తియొక్క సృష్టిలోని వైలక్షణ్యమేమి?

ఆ వైలక్షణ్యము తనయందు గలదు ఆ వైలక్షణ్యము లేని వాడెంకెండు దాను ర్కృష్టుండననుకొనెను.

ఈ యాత్మోత్కృష్టి భావము మరల వేదాంత సిద్ధాంతమునకు వ్యాఘాతముగా గనపించెను. సర్వజనులు సమానులు. ఒకనికే వైలక్షణ్యమేల భాసించవలయును. మరియొకనికేల భాసించరాదు. పరిస్థితుల భేదమగుట వలననా? ఈ వివేచనమంతయు బరిస్థితులు కంటగట్ట వలసివచ్చుచుండెను. పరమేశ్వరత్వ మదని పరిస్థితులు కల్పెను. ఈ పరిస్థితులు స్వయం ప్రకాశములా? యన్న యూహ యతనికిరాలేదు వచ్చుటకతని సంస్కారమున శక్తి లేదు.

సావడిలో గడియారము గంటలు కొట్టెను. నాలుగైనది. తనకు మెలకువ వచ్చినప్పుడు గడియారము వంకచూచెను. ఇంతవేళ యయినదా? ఇంతవేళ గడచిన దన్న యూహ వచ్చినప్పుడు మరల గుండెలు గుబుక్కుమనలేదు కాని సాజాత్యమైన స్పందనము కలిగెను. ఈ భయము యొక్క స్వరూపము విచిత్రముగా నున్నది. ఇప్పాళ్లును దాను భయమునకు మూలము లభ్యమవ కారణము లభించెను. విమానమును లో ప్రయాణించుచుండగా 'దారి తెలియుటలేదు. అజ్ఞాత ప్రదేశమున నున్నా' మని నావికులు చెప్పుట, కొండ ప్రక్క నడచుచుండగా పై శిఖరము విఱిగి పడబోవు చుండుట; ఎదురుగా నొక పులియో, మదించిన యాబోతో మీదికి వచ్చుచుండుట; ఇవి భయకారణములు, లగుట విస్పష్టమయిన విషయము. తన భార్య సుఖముగా నిద్రించుచుండగా వినబడని సవ్వడులు వినబడినట్లు తానూహించుటకాని, యూహించుట రెండు గంటలసేపు జరిగిన దన్న భావము భయహేతువగుటయే చిత్రముగానున్నది. తాను భయపడ లేదని కూడ వాదించుకొనవచ్చును. అట్లే వాదించుకొని, మనసు కుదిర్చికొని, యొక చమత్కారమైన విలాసముగా శిరఃచాలనము చేసి విదిరించుచున్న వసుంధర మీద చేయి వేసి, తన ప్రేమ ప్రకటింప బడుటకు దనకు దెలియవలెను దానే తృప్తిపడి, మరల సావడిలోనికి బోయి పండుకొనెను.

కాని నిదురపట్ట లేదు. నిదుర పట్టక పోవుటకు బది యాధునిక కారణములు. ఆధునిక విజ్ఞానము వానికి ప్రతిపత్తి కలిగించలేదు! నిదుర పట్టకపోవుటకు ప్రధానకారణము శారీరకము. భుక్తపదార్థములలోని దోషము నిద్రాభంగమున్నది ప్రబల హేతువు. అతివ్యాప్తియు నవ్యాప్తియు లేని సుష్ఠు లక్షణము. వేడిచేసినచో నిదుర పట్టదు. ఆ సాయంకాలము నకు దాను భుజించిన పదార్థము లెట్టివి? ఈ యూహలో నైదుకొట్టెను. నిదుర పట్టెను.

తాను సామాన్యముగా నా ఱుగంటల నడుమ నిద్ర మేల్కొనును. ఎనిమిదైనది. వసుంధర వచ్చి లేపినది. కనులు తెఱచిన తోడనే వసుంధర యేమి జగన్మోహనా కృతి కనిపించినది! ఈ పదునెన్మిది దినములలో నెఱుగని యొక వినూతన లావణ్య మామె శరీరమునందు తేజస్సాపె. మొగమునందు దర్పణము దర్పణ లిప్తాంశలో భాసించెను. ఈ భాసమునకు గారణమేమి? తల్లిస్నానశాలలో గడచిన దినము, కడచిన రాత్రి, వాని యందలి తన వంద యూహలు — వీని యన్నింటియు సంస్కారము లనాశ్లేయ తాదాత్మ్యము బొంది, యవిచ్ఛిన్న రూపమును బొంది మెరుపు మెరసినట్లుండెను. శతాంశముల శతాంశమున, దశాంశ భాగమున స్ఫూర్తిచెట్లు? ఇది యేమి లక్షణము?

తల్లిస్నానశాల గడచిన వెంటనే దానికి వ్యాఖ్యాప్రాయముగా గడచిన్న రాత్రి యొక్క సర్వవృత్తాంతము తెరలు తెరలుగా నతని యూహాపథములోనికి వచ్చుచుండెను, ప్రసన్నదర్శనము వేళ ముఖము నందలి యానందోత్సవరేఖ ఊహావేళ పరిమలిన మయ్యెను. వసుంధర చూచెను. ఆమె 'కోపము వచ్చినదా?' యనియడిగెను. అతడు 'కోపము కాదనెను. అనిన వెంటనే వసుంధర మనసులోనికి వేరు వేరు భావములు వచ్చెను. ఆమెకు వెంటనే తోచినది. నిన్నటి సాయంకాలమున దూరాన సూడన నీటి జాలు నొక్కసారి గని పించిన విస్పష్టాస్పష్ట మూర్తి రేఖ. దానికి వెనుక ముందు బరిస్థితులేవో జరిగినట్లు తోచెను. అపరిచితులు మనసున కంతగ రాలేదు. ఆమె వల తెలపోయెను. ఉమాకాంతునకు నిన్నటి మధ్యాహ్నమామె మొగమెట్లుండెనో ఇప్పుడట్లుండెను. అట్లు తెలపోయిన మొగములోని యా రేఖ ఏమియు లేదనుకొనిన గత రాత్రి మొదలు కొన్న పరిస్థితి యున్నదని యనిపించెను.

ఏ భావము వచ్చినను లిప్తాంశ భాసమానము. కాల్పనిక కృత్యములు, కాఫీ త్రాగుట, పరస్పరమనోహరాంగ దర్శనములు, ఆహార మృదుహాసములు పైనందిన ముగా బరిస్థితులయుండెను. లివతకు దెలియకుండ మనసులో మూలాన నేదియో తిష్ఠంబు యైన యూహ జనించుచున్నట్లుండెను. అది లెక్క చేయదగినంతగా లేదు. క్రొత్తకొని తిరుగబడిన యవసరము లేదు. దానియందరట నది యున్నది. ఉన్నదనుట యభిజ్ఞావకలలో నున్నది. బాధకముగా లేదు. వారి శృంగారము యథాస్థితిగా బహిఃస్వాప్నము హేతువుగానే యున్నది.

ఆనాడు సాయంతనమున మేరియా మరల నదీతీరమునకు వాహ్యాళికి బోదమనెను ఆమె యనదు. ప్రయాణమైనది. ఆ ప్రయాణమైన పద్ధతిలో వసుంధర తన కంటవచ్చుచున్నదన్నట్లే యుండును. వసుంధర తాను బయలుదేరుట లేదని వదినెతో జెప్పలేదు. ఆమె కాఱులో గూర్చుండి యామె బిడ్డను ప్రతీక్షచేసినా లగు సాబులు మార యూదినతర్వాత వసుంధర సేవకుని చేత జాను వచ్చుటలేదని కబురంపించెను. వసుంధర కర్ర్వది యేమేనున్నవి. కడచిన మైదేంట్లలో మేరియా వసుంధర పెట్టుకొను. ఈయయి దేశములో దన యాజ్ఞ కామె విషయములో వ్యభిచారము లేదు. ఇది యామె మనస్సునకు టక్కున తగిలెను. కారు వదలి టకటక మేడమీదికి బోయి 'వసూ' యని పిలిచెను. ఆ పిలుపులోనచే మాటాడక వెంటనే బయలుదేరుచున్న యాజ్ఞ యున్నది. ఈమెంతర 'ఇక్కడ నేను రాను వదినే! నీవు పొమ్మ'ని జాలిగా ప్రాచెను.


ఆ జాలిమాపు మేరియా క్లబ్బుదయ్యెను నిన్న సాయంతనమున వసుంధరను 'దన వెంట దీసికొనిపోవుటవలన నుమాకాంతుడు భార్యను దండించెను. దానికి వసుంధర భయపడుచుండెను. ఈనాడ్ పడతుడు పోనడ్డెను.

అప్పుడే యుమాకాంతునకింత యధికారమెందులకు? అప్పుడే తన పురుషత్వమునకు సహజమైన యధికారము వసుంధర మీద ముద్రించుట యెందులకు? మేరియాకు గోపము వచ్చెను. ఆమె వ్యక్తి యాది. 'ఆడి వారిద్దఱు నూతన దంపతులు. ఒకరితో నొకరు కలసియుండుట సాంద్రించరు. ఇది యువకుల ప్రకృతి' అని యూహించదలామె. అందులో బురుషుని యధికారముమన్నదన్న యూహ యేమే యామెకు వచ్చెను. కాదయ్యా! తానేమో చాల స్వతంత్రురాల ననుకొనును. తన భర్తలనుదా సెన్ని మెత్తని యదుపులు పొందెనో తనకే తెలియదు. ఆమె యా యదుపులవలన దానెంత సుఖపడెనో తనకే తెలియదు. ఎవరి యనుభవమును వారు విచారించుకొనగల శక్తియున్నచో బహిర్విషయములు చర్చించుటలోని బహుదోషము లపాస్తములగును. మానవులోకము తనయొక్క విషయములోనవే స్వాదము తో బ్రతుకును. తక్కిన సర్వవిషయములను మనస్సుతో విచారించును.

వసుంధరయొక్క యా జాలిమాపు మేరియాయొక్క తర్కకర్కశభావమును సహించెను. ఆమె యొక్క నవ్వు సవ్వళ్ల. ఆమె హృదయములోని మార్దవము, ఆమె మనస్సులోని కార్కశ్యము సర్వకాల తర్కాభిముఖ్యము నతిక్రమించెను. ఆమె నవ్వుచునే మేడమెట్లు దిగిపోయెను.

వసుంధర భయసురాలు దూరాన మాడవ నీటిప్రవాహము కెలను నిన్న సాయంతనమున దోచిన పక్షిని దాను చూడబోవలేదు. ప్రక్క వసుంధర యున్న దనుట వలన నేదా పక్షి యచట నున్నచో దానొక్క తెరకు బోయి చూడ వచ్చును. తనకోసమది యచ్చట నుండునా?


## శ్రమ నివారణ



ఎక్కువ కష్టించే వారికి మామూలుకంటె ఎక్కువ ఆహారం అవసరం. కారణం, మనదేహం ఒక యంత్రం వంటిది. ఈ యంత్రం నడవడానికి ఆహార రూపంలో 'బొగ్గు' అవసరం. పంచదార, కొవ్వు పిండి పదార్థాలలో కూడిన ఆహారాన్ని మన దేహము ఉపయోగించుకుంటుంది. దేహం తిన్నగా కృశించకుండా కార్బొహైడ్రేట్ రూపంలో శక్తిని, ఎముక, నరాల జీవాణువులని పునర్నిర్మించేటందుకు అవసరమయిన పదార్థాలని, విటమిన్ 'డి' రూపంలో, పోటీన్లు, కార్బొహైడ్రేట్ లూ జీర్ణించుకునేటందుకు కావలసిన జీర్ణశక్తిని, గ్లూకోవిటా గ్లూకోజ్-డి సమకూర్చుతుంది



మన దేశపు భోజనం, సమగ్రంగా లభించినప్పుడు, దేహానికి సరిపోతుంది. కాని ఈనాడు రేషనింగు వల్లా, అధికధరలవల్లా కొన్ని ముఖ్యమైనపదార్థాలు కొరత అవడము వల్ల, ఈరోజుల్లోమనం భుజించే ఆహారంలో మనకి కావలసినంత ఫాస్ఫరస్, కాల్షియమ్ లభించడంలేదు. ఈ కొరతని, గ్లూకోవిటా తీర్చుతుంది. త్రిగుణాత్మకమైన గ్లూకోవిటా వల్ల, అజీర్తి ఏనాడూ కలగదు.

శారీరక, మానసిక, నరాలసంబంధమైన అలసటలను నివారించడానికి గ్లూకోవిటా అమోఘమైన ఆహారం. కనక, పిల్లలకి, గర్భిణీ స్త్రీలకి శరీర వ్యాయామం చేసేపోటీ ఆటగాండ్రకీ, ఒక రేమిటి, విశేషించి కష్టించ వలసిన ప్రతి వారికి కూడా గ్లూకోవిటా అత్యవసరం.

గ్లూకోవిటా గ్లూకోజ్-డి
శక్తిని వృద్ధిపరచు ఆహారము

కారన్ ప్రోడక్ట్సు కంపెనీ (ఇండియా) లిమిటెడ్,
పోస్టు బాక్సు నెం. 994. బొంబాయి.
డిస్ట్రిబ్యూటర్లు:
పేరీ అండ్ కంపెనీ లిమిటెడ్, పోస్టు బాక్సు నెం. 12 మద్రాస్.

CP/2-TELUGU




3

తరువాత నాల్గుదినములు వసుంధరోమా కాంతులు సంవత్సరముక్రింద వివాహమైన దంపతులవలె నుండిరి. అదివఱకటు చెంబు తీసి యిటు పెట్టని వసుంధర యింటిలోని ప్రతికార్యమును దానే చేయుచుండెను. వారి యింటిలోఁ బరిజనులు నలుగురు వారిలో నిద్దఱు హరిజనులు వసుంధరకు వారిమీఁదఁ బ్రత్యేకాభిమానము. ఈ యభిమాన మామె స్వహృదయోద్గతము కాదు. కొంత యన్నగారి యొత్తిడి మరికొంత వదినెగారిని సంతోషపెట్టవలయునన్న యభిలాషము ఈ నాల్గు దినములు హరిజనులైన పరిజనులకుఁ దానే సేవకురాలయ్యెను. వారు మిక్కిలి నొచ్చుకొనిరి వారనగా నందులో నొక్కఁడే! రెండవవాఁడు తాను పనిచేసిన నేమి, వసుంధర పనిచేసిన నేమి యని యనుకొనెడివాఁడు అతని పేరు సింగరవేలు. ఆంధ్రుఁడే! ఆ పేరుగల యొక క్రైస్తవ మతాచార్యుఁడు వారి పేటలోఁ గొన్నాళ్లుండి వారికి స్వమతప్రబోధము చేసెను. అతనియందలి యభిమానముచేత నితనితండ్రి తనకొడుకునకా పేరు పెట్టెను

సింగరవేలు రాజకీయములలోఁ దిరుగ నేర్చినవాఁడు, తిరిగినవాఁడు ఏయుద్యమము వచ్చినను స్వయంభటదశములలో నాయకుఁడుగా నుండినవాఁడు. సత్యాగ్రహ దినములలో రెండుసార్లు కృష్ణజన్మస్థానమును జూచివచ్చినవాఁడు. అతనికిఁ జదువు లేదు ఆస్తి లేదు. అందుచేత నధికారము లేకపోయెను మరియు నతనికి నాయకునియం దుండవలసిన లక్షణములు లేవు తన పేటయంతయుఁ గట్టుకట్టించి తన యదుపులో నుంచికొని యా యోట్లన్నియుఁ దనవశమునం దుంచికొన్నచో నేదియో యొక పదవి వచ్చెడిది అధికారము వచ్చెడిది నిస్సందేహముగా శాసనసభాప్రవేశము చేసెడివాఁడు. కాని యతఁడు మాటకారి కాఁడు ఊహాపంతుఁడు ఆ యూహలను దనకు రావలసిన స్థితి రాలే దన్న మాత్సర్యకోపసంభవములు కొన్నాళ్లు సామ్యవాద గుంపులోఁ జేరెను. దాని జేర మొదిదుడు కమ్యూను శ్రీకృష్ణదేవుని జన్మస్థానము మరల రమ్మన్న టనిపించెను ఉన్నట్లుండి కృష్ణదేవుని జన్మస్థానము తనపేరులోని మెఱుపుఁ దీసివేసికొనెను. సింగరవేలు వట్టి సింగరవేలుగా మిగిలిపోయెను ఇంటికడ్డ పెద్ద సంసారము వృద్ధులైన తల్లియుఁ దండ్రియు తన బిడ్డలు చెల్లెండ్రు కలరు వారి పెండ్లిండ్లు కావలయును. తండ్రి పాలేరుతనము చేయలేఁడు కూలినాలికిఁ బోలేఁడు. తల్లియు నట్లే యయ్యెను. చెల్లెండ్రను చిన్నపెద్దపనులకు బంపించవలయునన్నచోఁ గుటుంబములో రాజసము పెరిగెను ఇంటిలోనున్న యైదుగురికి భుక్తి గడచుట యట్లుండఁగాఁ జెల్లెండ్రకుఁ దనకు ఖద్దరుదుస్తులే కావలయును. మాసిన బట్టలు కట్టుకొరాదు.

తన రాజకీయజీవితము విలువస్తమైనను పట్టణములో నే సభ జరిగినను దాను పోక తప్పదు నాయకుల నందఱను విమర్శించక తప్పదు.

అతని భావములన్నియుఁ దీవ్రములు. వర్ణభేద మంపరాదని, సర్వజను లొక్కటియే యని యతఁడు విశ్వసించినంత తీవ్రముగా, వాదించినంతఖచ్చితంగా మరి ఎవ్వరును జేయలేరు భూషణమునకీ కారణముచేతవానిమీఁదఁ బ్రేమ కలిగెను తెచ్చి యింటిలో నుంచెను. అతని సంసారమును భూషణమే పోషించుచుండెను.

సింగరవేలు వచ్చి యేఁడాది దాఁటినది వచ్చిన పదిదినములలోననే వానికి వసుంధరమీఁద నధికార మేర్పడినది అప్పుడపుడు వసుంధరతో సరాగము లాడుట కూడఁ గలదు. అవి యప్రతిసమాధేయము లయ్యెను వాఁడు మానలేదు. ఉమాకాంతుఁ డింటికి వచ్చినప్పటినుండియు సింగరవేలు కొఱకొఱగానే యుండెను.

ఈ నాల్గుదినములు తాను చేయవలసిన పనులు వసుంధర చేయుచుండఁగా నతఁడు గృహయజమానివలెనే ప్రవర్తించెను

ఉమాకాంత మీ నాల్గు దినములు నిల్లు పట్టలేదు ప్రొద్దుననే లేచును కాఫీ త్రాగును క్లబ్బునకేగి పండ్రెండుగంటలకు వచ్చును. భోజనము చేసి మరల పోవును. రాత్రి పదింటికి వచ్చును. పవలెల్లఁ బనిచేసి యలసిన వసుంధర మంచముమీఁద నొడలు తెలియక నిద్రించుచుండును ఆమె నతఁడు నిద్రమేల్కొలుపవలయునో, వలదో తెలియదు అనాఁడామెద లాగవలెనుమరలఁ దెలుపఁబడలేదు. దానికంకఁ జూచును. తెలిచి ఏదిమాయనిపించును కాని యట్లు చేయఁడు. వసుంధరను ప్రేమగాఁ దాకవలయు ననిపించును తాఁకఁడు ఒకనాఁ డామె నిదురలోఁ బయ్యెద తొలఁగ నిద్రించుచుండెను. తాను చక్కదిద్దఁబోయెను దిద్దలేదు పదిసార్లు గదిలో నటునిటు పచారు చేయును ఎట్టకేలకుఁ బోయి సావడిలో సోఫామీఁదనే పండుకొనును తెల్లవారుకడ నాల్గుగంటల వఱకట్లే మేల్కొని యుండును ఏ సవ్వడియైన వినిపించునని, ఏ సవ్వడియు వినిపించదు. ఈ నాల్గునాళ్లు నిద్ర మేల్కొనువఱకుఁ బ్రతిదినమదయ మెనిమిది దాఁటును. అప్పుడు సింగరవేలు కాఫీ తెచ్చియిచ్చును

సింగరవేలు హరిజనుఁడు అతఁడిచ్చిన కాఫీ తనకుఁ ద్రాగుట యిష్టములేదు. ఇష్టము లేదని చెప్పుటకు వీలులేదు. సింగరవేలుమీఁదఁ గోపము చూపించుటయు న్యాయము కాదు చివరి పది దినములలో సింగరవేలు తన భార్యమీఁద నధికారము చేయుట సూచనగా నుమాకాంతుఁడు కనిపెట్టెను ఆ యధికారముయొక్క స్వరూపలక్షణములు తెలియలేదు ఉమాకాంతుఁడు వానితో మాటాడఁడు. వానివంకఁ జూడఁడు. అతఁడేదైన చెప్పినచో నూకొట్టును. అతఁడిచ్చిన కాఫీ మొదటి రెండుదినములు త్రాగలేదు పారఁబోసెను. మూఁడవనాఁడు ముఖప్రక్షాళన మైనంతనే తనకు నీరసముగా నుండెను. అతఁడిచ్చిన కాఫీ త్రాగెను భూషణముగారియింటిలో వంట చేయునది బ్రాహ్మణస్త్రీ ఆమె యిచట వంటచేసి పెట్టి వెళ్లిపోవును ఇచట భోజనము చేయదు ఇచట వంటచేయుట హేతువుగాఁ బది బ్రాహ్మణగృహములలో నామె వృత్తి చెడిపోయెను కాని భూషణముగారు మంచివాఁడు తన కన్నిమాసాల చీరలు కొనిపెట్టెను. తన కొడుకు చదువునకు జతములు కట్టెను ఆమె యా యిల్లు వదలిపెట్టలేకయుండెను.

## కవి సమ్రాట్:
## శ్రీ విశ్వనాథ సత్యనారాయణ

ఆమె వండి వెళ్లిపోఁగా నింటిలో నందఱకు మేరియూ వడ్డించును కాని యుమాకాంతునకు వడ్డించినచో వసుంధర వడ్డించవలయును. లేనిచో నా వంటకత్తె వడ్డించవలయును. ఆ వండిన పదార్థము మేరియూ ముట్టుకొనకుండ నుండుట తటస్థించదు కాని యా వంటకత్తె వడ్డించుట యుమాకాంతున కభిమతము.

ఉమాకాంతున కయిదవ దినమునఁ దన యూరు వెడలిపోవుద మనిపించెను. భూషణము గ్రామాంతరము పోయి పది దినములైనది. అతనితోఁ జెప్పకుండఁ బోవుట యెట్లు? అన్నగారితోఁ జెప్పమని వసుంధరతోఁ జెప్పిపోవచ్చును. ఇది యేమి? వసుంధరతోఁ దాను నాల్గునాళ్లుగా మాటాడనే లేదా? ప్రతి క్రొత్తదినము ప్రాఁత దినముల బలముతోఁ గూడికొని వచ్చుచున్నది. తత్పూర్వము చేయని పని తత్పరమున చేయుటకు నీ యహంకి యేమి? పట్టి కాలమునకీ బల మెచ్చటిది? తత్కార్యము నందుఁ బ్రవృత్తముకాని మనస్సున నైముఖ్యము కాదు, బెరుకు గాదు, లజ్జ కాదు, అనిష్టము కాదు—ఈ యప్రవృత్తి యేమి? తన వసుంధరతోఁ దా నేల మాటాడఁ గూడదు? వసుంధర కనిపించుటయే లేదు అంత పెద్దయింటిలో నామె యేమూల నుండునో! తా నాయింట వెళ్లఁగిననేని భోజనశాలయు, నచటినుండి మేడమీఁదికి త్రోవయు, మేడమీఁది యా గది సావడియును. వసుంధర కనిపించని తాను రాదయింటి యల్లుఁడ ననుకొనెను భార్యతో మాటాడవలయు నన్నచో రాత్రి పదిగంటల కామెను మేల్కొలిపి మాటాడవలయును. ఈనాఁ డామె నిద్రపోకముందే యింటికి రావలయును. ఎంత రావలయు ననుకొన్నను నిద్రపోయినతరువాతనే వచ్చెను. ఈ నాల్గుదినములు వంటకత్తె తనకోసము ప్రొద్దుపోవువఱకు వేచియుండెను ఈనాఁ డామె తనకొడుకునకు జబ్బుగానున్నదని పెందలకడనే వెడలిపోయెను అప్పటికి వంటయింట నెవరును లేరు పదార్థములు గిన్నెలలో మూఁత పెట్టఁబడి యుండెను తానా వడ్డించుకొని తినుటా? అమర్యాద యనిపించెను మరల మేడమీఁదికిఁ బోయెను వసుంధరతో నెట్లును దాను మఱుదినము వెడలిపోవుచుంటినని చెప్పవలయును గదా! ఆమె వడ్డించినచోఁ దినవచ్చును.

ఆమెయే యేల వడ్డించవలయును? ఈ వంటపని స్త్రీయే చేయవలయునా! విద్యావతియై మహోద్యమములలోఁ బాల్గొనఁ గలిగి, రాచకార్యములయందు నిపుణురాలయ్యె స్త్రీకి వంట తప్పదా? వడ్డన తప్పదా? తన భర్తకు, భర్తయొక్క స్నేహితులకు వంటచేసి పెట్టుట, కాఫీ మొదలగు పానీయములను సంతరించుట స్త్రీ కొక విలాసమా? ఆమె హృదయ మీపనులే చేయుటకు నభిలాష కలదియా? తనభర్తకే సేవచేయుట యామె జీవితములో నొక భాగమా? ఇదియంతయు నొక పురాణసంఘవ్యవస్థాగమ్యఫలితము తరములుగాఁగ నీపని చేయుటవలన నది వారి రక్తనిష్ఠమైన గుణముగాఁ గనిపించుచున్నది. మానవజాతిలోని యొకశాఖ తరతరములుగా నదే పని చేయకుండఁజేయుట యెట్లు? తండ్రి చేసిన పని కొడుకు చేయఁగూడ దని శాసించవలయును.

ఉమాకాంతుఁడు మరల తానే వంటయింటిలోనికిఁ బోయి యన్నము వడ్డించుకొని తినెను. నేయి యెచ్చట నున్నదో, మజ్జిగ యెచ్చట నున్నదో తెలియలేదు వెదకఁగా వెదకఁగా మజ్జిగ కనిపించెను మజ్జిగతినుటలో నవి సగమొలికిపోయెను. తిని యెచ్చట వచ్చటనే యుంచి మిగిలిన యన్నముమీఁద మూఁతఁగూడఁ బెట్టకుండ మేడమీఁదికిఁ బోయెను తిండి సరిగా లేదు ఇంటికి వచ్చినప్పటి యుత్సాహము తగ్గెను. వసుంధరను లేపవలయు నన్న పట్టు వదలెను సోఫామీఁదఁ బండుకొనెను వంటనే నిదురపట్టెను మఱునాఁడుదయమున పెందలకడనే మెలఁకువ వచ్చెను వసుంధరతోఁ బాటు మేల్కొనెను. వసుంధర మేడ మెట్లు దిగఁబోవుచుండెను

చక్కగా నిద్రపట్టి శ్రమతీరిన శరీరమునకు మనస్సునకు వసుంధర కనిపించినంతనే సంతోష మయ్యెను. వాంఛాంకూర మేర్పడెను అతఁ డామెను బిలిచెను ఆమె వెనుదిరిగి చూచెను దగ్గఱకు రమ్మనెను ఆమె వచ్చెను. చేయిపట్టుకొని కూర్చుండుమనెను సోఫామీఁద నిద్దఱి కెడము లేదు. తాను లేచి యామెను గదిలోనికిఁ దీసికొని పోయెను. ఆమెచేయి నెమ్మదిగా సడలించికొని పోఁబోయెను. అతనికిఁ గోపము వచ్చెను చేయి వదలి దూరముగా నిలుచుండి 'నే నివ్వేళ మాయూరు పోవుచున్నాను. మీ యన్నగారు వచ్చిన తరువాత చెప్పు' మనెను ఆమె పోఁబోవు కదలిక నాపి 'నేఁ డేల పోవలయును? అన్న వచ్చిన తరువాత పోవచ్చునే' యన్నది.

ఉమా—నాకీ యింటితోడి సంబంధము నీవు. నీవు నాతో మాటాడవు. నన్ను పలుకరించవు నన్ను పరిహరించుచుంటివి ఇచట నాకేమి సంబంధము?

వసుం—మీరు మొదట నాకోసం రాలేదు మాయన్నతోఁ జెలిమిగా వచ్చితిరి తరువాత నాతో సంబంధము కలిగినది. మొదటి సంబంధ మన్నతోడి చెలిమి. ఆయన వచ్చిన తరువాతనే పోవలయును.

ఉమా—నేను నీకోసమే వచ్చినాను.

వసుం—నాకుఁ దెలియదు మీ రిచ్చటికి వచ్చినపుడు నే నున్నానని మీకుఁ దెలియదు.

ఉమా—నన్ను నీవు మీ రనుట యెందులకు? ఇది యనాగరకత నీవనియే యనవలయును

వసుంధర మొగములో నొక విచిత్రమైన రేఖ వచ్చెను. ఆమెమనసులోని కొక యపూర్వమైన భావము వచ్చెను. ఆమె మొగము గాఁ ద్రిప్పె, పెదవులు కుడివైపున ముడిచి నిందయు, బరిహాసము, కించిత్తిరస్కృతియు సమ్మిళితమైనయొక భావమును మొగమునందు వెలార్చెను.

ఉమా—ఏదియో చెప్ప వచ్చి మాని వేసితివి

వసుం—(తటపటాయించుచు) ఏమియు లేదు.

ఉమా—కాదు, చెప్పితీరవలయును

ఉమాకాంతుఁడు వచ్చి యామెచేయి పట్టుకొనెను ఇంచుమించుగాఁ బరిష్వంగప్రాయమైన శరీరసన్నికర్ష చేసెను. ఆమె తొలగుట కానట్లు తొలఁగెను. తొలఁగి 'ఏదియో యొక యూహ వచ్చెను. అట్టి యూహ నే నెన్నఁడు నెఱుఁగను ఎందుకు వచ్చినదో తెలియదు నా కంత తెలివితేటలు లేవు' అని పతికి మరల దగ్గఱకుఁ బోయెను ఉమాకాంతుఁడు వసుంధర బుజములమీఁదఁ జేతులువేసి యాకేదియో చెప్పుమని బలవంతపెట్టెను మంచముమీఁదఁ గూర్చుండఁబెట్టెను ఆమె తన యూహ చెప్పలేదు 'మరల చెప్పెద' పోనిండనెను అతఁడయిదు నిమేషముల తరువాతఁ 'జెప్పకుండ వద్దు' నని వాగ్దానము చేయించికొని వదలిపెట్టెను.

ఉమాకాంతునకుఁ బెట్టెయుఁ బేడెయు సర్దుకొనవలయును. తాను నిద్రమేల్కొను వఱకు వసుంధర వెడలిపోయియుండినచో నీపాటికి విచారము లేకుండ సర్దుకొనెడివాఁడు ఈవసుంధరతోడి యీ ప్రసంగము, నా పరిష్వంగము మరల నతని మనసును వెనుకకు లాగెను. ఈ నాల్గుదినముల లోపము తనదియే ఆమెదోష మేమియు లేదు తానే సావడిలోఁ బండుకొనెను తానే ఎండమావుల జలమునంటి సవ్వడులు విని యనవసరములైన యూహలు పెంచుకొనెను. నిద్ర పట్టించుకొనలేదు. తానే గ్రామములోనికిఁ బోయెను. ఆమెవలనఁ దప్పు లేదనిపించెను. సగము మనసులో నీ సమాధానాలు, పెరిసగములోఁ బ్రయాణాభిముఖ్యము కాల్యకృత్యములు తీర్చికొని వచ్చి పెట్టె సర్దుకొనును. కొంతమేరకుఁ బోయి మంచముమీఁదఁ బండుకొనును కాదని పోయి మరల సర్దును వలదని పోయి పండుకొనును.

తాను మొదటనే యింటికి వచ్చినప్పుడు 'భూషణము ధనవంతుఁడు అతనిచేతఁ బెట్టుబడి పెట్టించి యొక మాసపత్రిక పెట్టవలయు' నని వచ్చెను. వసుంధర గొప్ప యందకత్తె యేమియుఁ గాదు. యౌవనవతి, విలాసవతి, నాగరకురాలు, బెరుకు లేకుండఁ జనవుగా మాటాడునది. ఆమెయందలి యీ యధునాతనత్వరేఖచేత, యౌవనరేఖచేత నాకర్షింపఁబడెను [illegible] అతని సౌజన్యమునకు మేర లేదు. పరమశాంతుఁడు. అతని సంకల్పమునకు వికల్పము లేదు అతని యూహ కెదురాడలేకపోయెను అయినను దినసంగతి చెప్పవలదా? భూషణ మడుగవలదా? అడుగలేదు గనుకఁ జెప్పలేదు కాదు పాప ముమాకాంతుఁడు వసుంధరను వివాహము చేసికొనుటకు సిద్ధపడెను గావున భూషణ మేమియు ననుమానించలేదు భూషణమునవైపున నిదియొక వాదమా?

వసుంధరను దాను ప్రేమించుచున్నాఁడా? నిజమైన ప్రేమ యయినచోఁ దాను నాల్గుదినము లిట్లు ముభావముగా నుండఁగలఁడా? నిజమైన ప్రేమ యనఁగా నేమి? వసుంధరయొక్క సౌందర్యము తన మనస్సునకు నచ్చినదైనచో నపుడు నిజమైన ప్రేమ యుండునా? వసుంధరతోడి తన సంగతి కామభావప్రేరితమా? తన సంఘ వ్యవస్థాభావములు భూషణుని భావములతోడి సాదృశ్యము కలిగి యుండుట తన యీ వివాహమున కెంతవఱకుఁ గారణము?

వసుంధరయందు వలపించుకొను నేర్పున్నదా? స్త్రీపురుషులు సమానులైనప్పుడు వలపించుకొను నేర్పు స్త్రీ కెందుకుండవలయును? స్త్రీని వలపించుటకుఁ బురుషుఁ డెంత పాటుపడునో పురుషుని వలపించుటకు స్త్రీ యంత పాటుపడనక్కఱలేదా? సమానులయందీ ప్రయత్నమెందులకు? కారణాంతరములచేతఁ గలియుదురు; వారిద్దఱొకరి నొకరి నంతగాఁ బ్రేమించుచున్నారని తెలిసినచోఁ బెండ్లి యాడుదురు తొలుత నిద్దఱకు స్నేహము కలుగును ఇద్దఱు పురుషుల నడుమఁ జెలిమి యేర్పడ్డట్లే, యిదియును. పురుషులయెడఁ దొలుతటి పరిచయము చెలిమిగానయి యొకొక్కచోటఁ బ్రాణస్నేహముగానైనట్లే యిద్దఱు స్త్రీపురుషులు కలిసినపుడు తొలుతటి పరిచయము చెలిమియై మూఁడవదశలోఁ బ్రాణస్నేహ మగుటకుబదులు స్త్రీపురుష సంబంధ మేర్పడును..ఒకొక్కప్పుడు చెలిమియైన దశ పరిపాకము పొందకమునుపే స్త్రీపురుష సంబంధ మేర్పడును. స్త్రీపురుషుల నడుమ స్త్రీపురుషసంబంధభావము బలవత్తరమై యుండును ఈరీతిగా వసుంధరయుఁ దనయొక్క యుభయమున స్త్రీపురుష భావమే బలవత్తరమై భార్యాభర్తృభావ మేర్పరచినదా? తన చెలిమికిఁ బ్రాణస్నేహదశ రాలేదా?

స్త్రీపురుషులు రాచికొని తిరుగుట, సమాశ్లేషించుట, పరిచయాధిక్యముతోడి ప్రసంగము చేయుట — యీ మొదలగు సర్వకార్యములయందు భిన్నలింగత్వభావ మున్నదా, లేదా? ఈభావముచేత వారి చెలిమి తాడితమగుచున్నదా, లేదా? ఈమనస్సు నిమేషకాలప్రవర్తిత బహుభావసంలగ్నభూతమైనది అందదయున్నదని లేదని చెప్పుటకు వీలు లేదు నాకట్టి భావము లేదని వాదించుట తన కది లేదని చెప్పుట యెప్పుడును గాదు. తనమనస్సునం దది సుష్టుపరామృష్టము కాదని చెప్పుటకావచ్చును దానికిని ప్రమాణము లేదు.


అంత వసుంధర గదిలోనికి వచ్చెను. ఆమె తత్పూర్వదినములలోవలె స్నానమాడి, సరిగంచు తెల్లవలిపపుఁజీరఁ దాల్చి మొగమునఁ గుంకుమయిడికొని, చేతులనున్న యాబంగరుగాజులు ఘలంఘల రావము చేయఁగా గదిలోనికి వచ్చెను. వసుంధర సౌందర్యవతి కాదనుకొనెను. నిస్సందేహముగా సౌందర్యవతి. పోయి కవుంగిలించుకొనవలయు ననుకొనెను. ఉమాకాంతున కొక సిద్ధాంత ముండెను, 'పరిష్వంగచుంబనము లనాగరకత లక్షణము' లని అది మానివేసెను. అతఁడు మంచముమీఁదఁ గూర్చుండియుండెను. వసుంధరవచ్చి అతని ప్రక్కఁ గూర్చుండెను పదినిమేషము లిద్దఱొకరితో నొకరు మాటాడలేదు. అప్పు డుమాకాంతుఁడు 'నీకు వచ్చినయూహ యేమిటి చెప్పు' మనెను ఆమె మాటాడలేదు, ఇద్దఱు నట్లే మరల నాల్గునిమిషములు కూర్చుండిరి ఈ లోపుగా నుమాకాంతునియూహ ప్రవహించెను. 'తనకు నిజమైన ప్రేమ యున్నచో నాల్గు నాళ్లైన తరువాతఁ గలసిన ప్రేయసితో నిదియా ప్రసంగము? ఆమెమీఁది ప్రేమకంటె నామె మనసులోని యూహ తెలిసికొనవలయునన్న వాంఛ యధికమైనదన్నమాట! ఆ యూహఁ దెలిసికొనుటయం దెందులకంత యభిలాష? ఆ యూహ యేదియో తనకు వ్యతిరేకముగా నున్నదని యనుమానము. అది తెలిసికొనువఱకుఁ దన కేమియుఁ దోఁచదా? ఈ భావమే చిత్రముగా నున్నది. తనకగుపించిన ప్రతి స్వల్పవిషయముఁ దక్కిన యన్నిటికన్న

10-వ పేజీ చూడుడు




చంటిబిడ్డయొక్క చేతులు మలినమగును...

మరియు మలినము ఎక్కడుున్నదో అక్కడ క్రిములనుండి అపాయమున్నది!



తఱచు లైఫ్‌బాయ్‌తో మీరు కడుగుకొనండి!


లైఫ్‌బాయ్ సబ్బు

మలినములోని క్రిములనుండి మిమ్ములను రక్షించును

L 115 193 TL



CROWN & FAVOURITE Watches



7.11" Size Lever Movement with 15 fine Jewels and a Beautiful Rolled Gold Steel Back case of smart Tonneau Shape

CROWNEX

Price Rs 75 – nett Postage, Packing, Insurance, Sales Tax, etc, Rs 6 — extra Rs 10 — advance with order essential Available at your nearest CROWN or FAVOURITE Watches Distributors or direct from

CROWN WATCH CO. ESTD. 1936 16, 18, ABDUL REHMAN St. BOMBAY 3. TEL: CIKESHA PHONE: 21692

FAVOURITE WATCH CO. ESTD. 1927 808, GANDHI RD. AHMEDABAD. TEL: FAVOURITE

7-వ పేజీ తరువాయి

# శ్రీ జగన్నాధ రథయాత్ర

నామంతో వ్యవహరించడం కూడా గమనించవలసి ఉంది.

## పూర్వ చరిత్ర

ఇంచుమించు పూరీ దేవాలయ చరిత్ర ఉత్కళ దేశ చరిత్ర అంటారు. నిజానికి 'ఉత్కళం'తో 'ఒరియా' 'ఓఢ్ర' 'కళింగ' 'ఉత్కళ' పదాలు కలిపి ఇవన్నీ పర్యాయ పదాలుగా వాడుతున్నారు. నిజానికి చరిత్ర రీత్యా చూస్తే అది సమంజసం కాదేమో? ఈనాలుగు పేరుల వాళ్లు నాలుగు విభిన్న జాతులు; ఆపటుంబాల వాళ్లు ఇపుడు ఎవరూ లేరు. 'ఒరియా వాళ్లే యీనాలుగు జాతులు కలిసిన ఏక జాతివాము అంటున్నారు. పూరీ క్షేత్రం పూర్వ చరిత్ర పరిశీలిస్తే అనేక రాజులు, పరిపాలకులు ఇక్కడ పరిపాలన చేసి గతించినట్లు గోచరిస్తుంది ఇప్పటికి మిగిలిన వారు ఆపరంపర వారని మనం ఘంటాపథంగా చెప్పగలము

అనాది కాలంలో పూరీ అనేది పట్టణ పర్యాయపదం-'దంతపురి'అనేవారం టేదట. బౌద్ధకాలంలో తథాగతుని దంత నిక్షేపం పెట్టి యిక్కడ పెద్దవిహారం కట్టించినట్టు బౌద్ధ సన్యాసులు వ్రాశారు. చైనా యాత్రికుడు యువాన్-చంగ్ యీ నగరాన్ని పేర్కొని యిది ఇరవై అమడ మేరగల మహాపట్టణంగా వర్ణించాడు. సముద్ర యాత్రికులకు మంచి రేవుగా ఉండేదట. ఆయిదు పెద్ద విహారాలతో, అపరూప శిల్ప నిర్మాణాలతో అందాల ప్రోవు అని అతని వర్ణన. అది నిర్మూలించి తర్వాత వచ్చిన హైందవ రాజులు క్రొత్త దేవాలయాలు నిర్మించారట. తొలుదొల్త కేసరి వంశానికి చెందిన యయాతి కేసరి యీ దేవాలయానికి అంకురార్పణ చేశాడు. తరువాత-గంగ వంశజులలో రాజా అనంగ భీమదేవుడు రాజ గురువు ఆధ్వర్యం క్రింద బ్రహ్మాండమైన ఆలయ గోపుర ప్రాకారాదులు నిర్మింప జేశాడు సూర్య వంశ రాజులయిన కపిలేంద్ర దేవుడు, పురుషోత్తమ దేవుడు ప్రతాప రుద్రదేవుడు యీ దేవాలయానికి అనేక నూతన సౌధములు సమకూర్చారు రామానందుడు, చైతన్యుడు కబీరు, నానకు మున్నగు భాగవతభక్తులు జగన్నాథ క్షేత్రము సేవించి తమ పవిత్ర పాదముల తో పునీతంచేసి, తాము తరించి అనంతకోటి భక్తులను తరింపజేశారు అన్నిరకాల మతాలకు శ్రీ క్షేత్రం పాలవెల్లి అయినది బౌద్ధం, జైనం, శైవం, అద్వైతం, విశిష్టాద్వైతం, వైష్ణవమతం మున్నగునవి అభివృద్ధి చెందినవి

శంకరుడు, రామానుజుడు తమతమ తావలంబకులకు ప్రాతిపదికగా ప్రత్యేక పీఠాలను నెలకొల్పారు. ఈ విశేషాలను అన్నింటిని వివరించే చారిత్రక ఆధారం 'మదాళ పంజీ' అనే గ్రంథం పూరీమందిర తాళపత్ర ప్రతులలో నున్నది. దీనిని ప్రతిదినం పూజించి, పూజారులు సదా పఠనంచేస్తూ ఉంటారు జగన్నాధుని కీర్తించి తదంకితముగా ప్రసిద్ధకవి జయదేవుడు రచించిన 'గీతగోవిందం' నేటికి నృత్యగీతములతో నిత్యోత్సవములలో వ్యవహరిస్తూ ఉంటారు గోపాలకృష్ణుడు, సరళదాసు, జగన్నాథదాసు మున్నగు కవులు రచించిన భారత భాగవతాది గ్రంథములు సదా పఠిస్తూ ఆలయాంతర్భాగంలో పురాణ కాలక్షేపం చేస్తూ ఉంటారు. మొగలు యవన, మహారాష్ట్ర దండయాత్రల కాలంలో, ఎన్నోసారులు యీ దేవాలయం మార్పులు పొందినది. మరీ నాశన మైన సమయాలు ఔరంగజేబునాడు; కలా పహాడునాడు, మరాఠీ దండునాడున్నూ!!

## పుట్టు పూర్వోత్తరములు

జగన్నాథస్వామి అవతరణం గురించి అనేకులు అనేక విధాలుగా చెప్పుకొంటారు ఒరిస్సాప్రాంతం, ఆటవికులు కొండవాళ్లు నివసించే ప్రదేశం అగుటచేత, యీ స్వామి ఆదిలో ఆటవికుల దేవుడని అటువంటి స్వామిని ఆ కాలంలోని రాజు తీసుకొనివచ్చి పూరీలో ప్రతిష్ఠ చేశాడని ఒక వదంతి స్వామి అవతరణగూర్చి వ్యాప్తిలో ఉన్న అనేక కథలలో మిక్కిలి ప్రసిద్ధికెక్కిన గాథయిది. పూర్వ కాలంలో ఇంద్రద్యుమ్నుడనే రాజు ఉండేవాడు ఆయనకు స్వప్నంలో విష్ణుమూర్తి సాక్షాత్కరించి తనకు ఆలయ ప్రతిష్ఠ చేయించవలసిందని ఆదేశించాడు. ఆ ప్రకారం రాజు సమర్థులయిన బ్రాహ్మణ ప్రవరులను విష్ణువు చూచి తెమ్మని అన్ని మూలలకు పంపించాడు. వారిలో ఒకడైన 'విద్యాపతి' అను ఒక కవి అడవులు, కొండలు దాటి శబరులు నివసించే పల్లె చేరుకున్నాడు. విశ్వావసు అనే శబరరాజు గొప్ప విష్ణుభక్తుడు. అరణ్యమధ్యంలో రహస్యంగా స్వామికి అర్చన చేస్తున్నాడు. స్వామి ఒక మఱ్ఱిచెట్టుక్రింద - నీల విగ్రహంగా ఆ కొండవానికి దర్శనమిచ్చాడు. పండ్లు పుష్పములు నివేదించి అతడు పూజించి భక్తి సిద్ధి పొందుచున్నాడు.

### విగ్రహాలు హస్తవిహీన మగుటకు కారణం

విద్యాపతి, ఆ కొండవాని కూతురితో స్నేహంచేసి ఆమెవలన వారి రహస్యం గ్రహించి అనుసరించాడు. ఎప్పటిలాగున విశ్వావసు పూజచేసే సమయానికి ఒక అశరీర వాణి వినిపించింది. "ఎన్నాళ్లని నాకీ కొండపళ్లు! కొండపువ్వులు. నాకు పంచభక్ష్య పరమాన్నములు తిన వేడుకయినది. నేనిప్పటినుండి నీలి విగ్రహంగా నుండను. సర్వలోకాధిపుడనైన జగన్నాధుడనే పేరుతో దర్శనమిస్తాను" అని స్వామి అన్నట్టు వినిపించింది. ఈమాటలు విన్న విద్యాపతి రాజుతో విన్నవించాడు. రాజు పెద్ద సిబ్బందితో ఆ కొండగూడేనికి వచ్చి చూచేటప్పటికి ఆనీలాచలవాసి అంతర్ధాన మయ్యాడు. రాజువిసిగి ఏవో పూజలుచేసి భగవత్ ప్రార్థనచేయగా, ఒకవెయ్యి అశ్వమేధయాగాలు చేస్తే విష్ణు దర్శనం అవుతుందని యీమాటు నీలమూర్తిగా కాక ఒకదారు ప్రతిమగా సముద్రంలో తాను తేలివస్తానని కొన్ని అనవాళ్ళతో స్వామి ప్రబోధించారట. ఆరోజు అశ్వమేధాలు చేసి సముద్రతీరం సమీపించి దారురూపంలోనున్న స్వామిని తన యాగశాలలో ప్రతిష్ఠించారు. అదే యిపుడు దేవాలయంవున్న ఉద్యానవనం. తరవాత రాజుగారు యీ దారువును జగన్నాధమూర్తిగా చెక్కవలసిందని వడ్రంగి పనివారిని నియమించారు. వడ్రంగులు ఉలి చెక్కుతూఉంటే మొన పోయింది. బాడిత వేస్తే విరిగిపోయింది. చేతులు తెగిపోయాయి. చివరికి ఆస్వామి ఒక ముసలి వడ్రంగిలాగున దర్శనమిచ్చి తనను ఒక యింటిలో తలుపులు వేసి ఏకాంతంగా ఉంచి ఎవరూ చూడకుండా ఉంటే, 15 రోజులలో పూర్తి చేస్తానన్నాడు. 'సరే అలాగే' అని పదిహేను రోజులుండనిచ్చారు. ఇంతలో ఏమి చేస్తున్నాడనే కుతూహలంతో గడువు పూర్తి కాకుండా రాజు తలుపులు తెరచి చూచేటప్పటికి ఆ వృద్ధుడు అంతర్ధానమయ్యాడు. మూడు విగ్రహాలు పూర్తి కాని స్థితిలో క్రిందపడి ఉన్నవి. అర్ధ శరీరాలు మొండి చేతులు. ఈ మూడు మూర్తులు జగన్నాధుడు, ఆయన అన్న బలభద్రుడు, చెల్లెలు సుభద్ర, జగన్నాధునికి, బలభద్రునికి మొండి చేతులైనా ఉన్నవి. సుభద్రకు అసలు చేతులే లేవు. ఆనాడు రాజుచేసిన అపచారానికి యీమూడు విగ్రహములు నేటికి అలాగే ఉన్నవి.

ఇంద్రద్యుమ్నుడు వెయ్యిబారల దేవాలయం నిర్మించి అక్కడ ప్రతిష్ఠచేయించడానికి స్వయాన బ్రహ్మనేపిలిచి ప్రతిష్ఠింపచేశాడంటారు.

ఏది యెలాగఉన్నా, అన్ని దేవాలయాలు ఒకతీరు, జగన్నాధము ఒకతీరు, విగ్రహములన్నీ దారుమూర్తులు. ఇదొక వింత. ఇటు బలభద్రుడు, ఇటు సుభద్ర. కొన్నాళ్లకు ఇవి శిథిలమైనాగాని తిరిగి దీనిని పునఃస్థాపితంచేసి, సముద్రగర్భమున కొట్టుకొను దారువులతో తిరిగి నిర్మిస్తారట. పైఆకారము లెటుమార్చినా అంతర్గర్భమున ఒకపేటిక మూలవిరాట్టుగా ఉంటుంది; దానినట్లే ఉంచుతారు.

## రథయాత్ర

రథయాత్ర సమయంలో ఈ విగ్రహాలనే వేరువేరు రథములలో కూర్చుండబెట్టి ఊరేగిస్తారు. ఈ సంప్రదాయం మరియే దేవాలయమునకును లేదు. ఉత్సవ విగ్రహాలకు బదులు మూలవిగ్రహాలనే రథములలో కూర్చోబెట్టి ఊరేగించుట యిక్కడ విశేషం. మూడు విగ్రహాలకు మూడురథాలు; ఎప్పటికప్పుడు క్రొత్తగా నిర్మిస్తారు. దీనికి ప్రత్యేకమైన కర్ర పురమాయించి వానితో నాలుగైదు మాసముల పాటు పనిచేసి యీరథాలు చేయిస్తారు. స్వామికి, సంవత్సరము పొడుగునా ఏవో ఉత్సవములు జరుగుచునే యుండును. ముఖ్యముగా 'స్నానయాత్ర' 'చందన యాత్ర' మున్నగునవి; ఈస్వామికి 'కళ్యాణము' ఒకముఖ్యఉత్సవము కాదు. అన్నింటికంటె ముఖ్యమైనది రథోత్సవము. శ్రీకృష్ణుడు మథుర దండెత్తివెళ్లి కంసాదులనువధించినప్పటియే యీ రథయాత్రగా వ్యవహరిస్తారు.

రథయాత్ర ఆషాఢ శుద్ధవిదియ నాడు జరుగును. ఉదయం, ఆలయంలో మూర్తులకు పూజగావించి, ఆ విగ్రహములను ఒక్కొక్కరథములో ప్రతిష్ఠ చేస్తారు. దీనినే 'పహుండి' అంటారు. ఇదిపూర్తి అయినతరువాత 'చేరాపహరా' అని ఒక సంప్రదాయ మున్నది. పూరీరాజవంశీకులలో ఒకరువచ్చి, రథములముందు చీపురుతో పరిశుభ్రము చేయుదురు. ఈసాంప్రదాయం దేవాలయప్రారంభం నుండి ఆచరణలో ఉన్నదట. దీనిని గూర్చి ఒక చారిత్రకగాథ నేటికీ చెప్పుకొంటారు. ఇదే మన సాహిత్యంలో చింతాదీక్షితులుగారు 'కాంచీ కుమారి' అనే నాటికగా రచించారు.

రాజాపురుషోత్తము దేవుడు కాంచీ రాజుకుమారి పద్మావతిని వరించి ఆమెను వివాహం చేసుకొంటానని కబురు పంపాడు. జగన్నాథ పూజా సమయంలో యితడు సమ్మార్జనచర్య చేస్తాడు. కనుక అతడు ఛండాలుడని అందుచేత వివాహం చేసుకోనని నిరాకరించింది కాంచీకుమారి. పురుషోత్తముడు మహాసైన్యం సమకూర్చుకొని దండెత్తివెళ్ళాడు. మొదటిసారి విఫలుడై తిరిగివచ్చాడు. రెండవసారి యుద్ధంలో, ఆ బలరామకృష్ణులు ఇద్దరుభటులుగా వచ్చి సైన్యములో చేరి, దండయాత్ర నడిపించి దిగ్విజయంసాధించివచ్చిరని ప్రతీతి. జయముసాధించి, రాజు కాంచీకుమారి పద్మావతిని చెరపట్టికొనివచ్చి ఆమెను ఛండాలునకే యిచ్చి వివాహంచేయవలసిందని తనమంత్రికి ఆజ్ఞ చేశాడట! ఆ మంత్రి ఆమెను రహస్యముగా సంరక్షించి, రథయాత్రవచ్చువరకు ఆగి, రథయాత్రసమయంలో రథములముందు ఛండాలవేషముతో రాజు శుభ్రముచేస్తూవున్న వేళచూచి "మహారాజా! గ్రహింపుడీ రాజకుమారిని; యీమెను పెండ్లిచేసుకోవడానికి మీకంటె ఉత్తమ ఛండాలు డెవరూ?" అని ఆమెకరమందిచ్చెనట. చిరునవ్వు మొగముతో రాజు ఆ కాంచీ కుమారిని గ్రహించి ఆమెను పట్టమహిషిగా స్వీకరించెనట.

ఇటువంటికథలు రథయాత్రలో అన్ని అంశములగూర్చియు ఉన్నవి. రథయాత్ర-తొమ్మిదిరోజులు ఆచారం. రానుపోను రెండురోజులు, ఏడురోజులు 'శ్రీ గుండీచా' వద్ద స్వామివిడిది. 'శ్రీగుండీచా' అని దేవాలయమునకు ఒకమైలు దూరములో ఉన్నది. విగ్రహములు అక్కడికి తీసుకొనిపోయి ఉంచుతారు. ఇదే స్వామివారిసతి 'శ్రీ గుండీచాదేవి' ఆలయం అంటారు.

## రథముకదలడమే కష్టం

రథములు కదలుటకష్టముగాని, కదిలితే యింక చేరుట అవలీలగానే జరుగును. పూర్వం, యీ రథములు కదలడానికి నరబలి చేసేవారట. ఈ యాచారం కొండజాతులవారిలో మొన్న మొన్నటివరకు ఉన్నది. చివరకు మేజర్ జనరల్ సర్ జాన్ కేంప్ బెల్ 1847 లో యీదురాచారం మాన్పించివేశాడు. ఇప్పటికి కొందరు రథచక్రాలమధ్య నలిగి చచ్చిపోవడం, తమకు అత్యంతమోక్షప్రదంగా భావించి ఎన్నినిర్బంధాలనైనా దాటి అటువంటి ఆఘాయిత్యాలు చేస్తూఉంటారు. జగన్నాధుని రథాలకదలిక ఒక బ్రహ్మాండం కదలినంతగా పరిగణిస్తూవచ్చారు. అందుకే ఆంగ్ల నిఘంటువులో 'Juggernaut' జగర్ నాట్ అనేది మహా ప్రళయానికి పర్యాయ పదం. ఇటువంటి రథయాత్రలకు శైవ సంప్రదాయం, వైష్ణవ సంప్రదాయం అనుసరించే అన్ని దేవాలయాలకు పరిపాటి అయినప్పటికీ మొదటలో ఇది బౌద్ధ దేవాలయాల్లో ప్రారంభించినట్టు తెలుస్తుంది. బౌద్ధంలో వజ్రయానమతం ప్రకారం, బుద్ధుని దంతం యీ రథాలలో పెట్టి ఊరేగించేవారట. ఈ 'పురి'లో అనగా 'దంతపురి'లో మొదట బౌద్ధయాత్రగానే యీ రథయాత్ర జరిగేది. ఇదే పద్ధతిని నేటికి సింహళంలోని అనురాధపురంలోగల బౌద్ధ దేవాలయానికి రథయాత్ర జరుగుతుందట. ఈ రెంటి సామ్యమును బట్టి, రథయాత్ర బౌద్ధ సంప్రదాయంగా చెప్తారు. బౌద్ధంలోని త్రిమూర్తులైన, 'బుద్ధం' 'సంఘం' 'ధర్మం' యీమూడు విగ్రహాలుగాకూడా పోలుస్తారు.

రథయాత్రలో, అసంఖ్యాక సామాన్య జనం తమ కోరికలు సిద్ధించినట్టు, తమ యాశలు ఫలించి తామే విజయయాత్ర చేసినట్టు భావిస్తారు. అందుకే మన కవి అన్నాడు:

పతితులార భ్రష్టులార
బాధాసర్పదష్టులార ఏడవకండేడవకండి
వస్తున్నాయి రథచక్రాల్
జగన్నాధ రథచక్రాల్

ఆ చక్రనయనుని విశాలనేత్రాలలో బాధిత జనులు ఆశాజ్యోతులు చూచుకొంటారు. అదే యేమో జగన్నాధస్వామి, లోకనాధుడై, సమస్తజనుల హృదయాలనువరించడానికి కారణం.

## స్వామి సన్నిధానంలో వివిభేదాలకు స్థానం లేదు

ఈ శ్రీ క్షేత్రాన్నే పురుషోత్తమ క్షేత్రం అంటారు. స్వామికిగల పర్యాయపదాలు అన్ని మతాలకు, అన్ని శాఖలకు అనువర్తిస్తాయి. దానికి తగినట్టు స్వామి ఆలయంలో జాతి, మత, శాఖా భేదాలులేవు. సమస్తజనులూ సన్నిహితంగావెళ్లి స్వామిని దర్శించవచ్చును. ఇటీవల హరిజనులకు కూడా దేవాలయ ద్వారములు తెరచివేశారు. లోపల స్వామికిచ్చే మహాప్రసాదం పరమపవిత్రంగాభావించి, ఎల్లమతాలవారు, ఎల్లజాతులవారు సేవిస్తారు. ఒక విదేశీయాత్రికుడు ఇక్కడ వంటశాలలు చూచి, ప్రపంచంలోని బ్రహ్మాండమైన అన్నసత్రంఅని మెచ్చుకొన్నాడట. ఈ స్వామి ప్రసాదం భక్తికార్యాలకేకాక, వివాహాది ఇతర శుభకార్యాలకు సైతం వినియోగిస్తూ ఉంటారు. ఒకేసారి వేలకొలది జనానికి అన్న సంతర్పణ చేయడానికి ఇంతకంటె సులువైన మార్గము లేదు. వంటశాలలు, వంటవాండ్రు అసంఖ్యాకం.

ఈ దేవాలయం అంతకీ ఒక ధర్మకర్తృత్వ సంఘం ఉన్నది. దానికి పూరీ రాజుగారే అధ్యక్షులు. స్వామికి విశేష ఆదాయం; దానినే స్వామివారికి వ్యయం చేయిస్తూ ఉంటారు.

మొత్తం పూరీజగన్నాథం దివ్య క్షేత్రం; జగన్నాథుడు, లోకనాథుడు ఆలయ విగ్రహములలో నిరూపించినట్టు, జగన్నాథుడు బుద్ధుని అపరావతారం. ఆ విష్ణుతేజస్సు సమస్తజన సామాన్యాన్ని ఆకర్షించింది. ఆ సముద్ర తరంగాలలోనించి నీలిపిచికలు నిరంతరం ఆ జగన్నాథస్వామి పాదారవిందాలను అభిషేకంచేస్తూ ఉంటే, వికసిత పద్మములవలె ఉన్న ఆ త్రిమూర్తుల నయనాల్లో ప్రజానీకం తమ భాగ్యవిస్ఫూర్తిని దర్శిస్తూ ఉంటారు.

ఆస్వామి దివ్యసంకీర్తనలతో తన్మయం చెందుతూ ఉంటారు. అజయధ్వానాలలో ప్రతిధ్వనించే ఒక దివ్యమంత్రం — "జయ్ జగదీశహరే!"



జెట్ ప్రొపెల్లర్ వల్ల నడిచేవితప్ప తదితర విమానాలలో గమనవేగంలో అన్నిటినీ అతిక్రమించిన వేగంతో హాకర్ విమానాన్ని లండన్‌నుంచి రోమ్, లండన్‌నుంచి కరాచీ నడిపిన బ్రిటిష్ వైమానికుడు నెవిల్ డ్యూక్.

9 వ పేజీ తరువాయి

# స్వర్గానికి నిచ్చెనలు

గొప్పది. తన కనుకూలమైనది యిచ్చిన సుఖముకంటె ననుకూలమైన దిచ్చెడిదుఃఖ మధికము. సుఖము ప్రోవుచేసికొనుటకంటె దుఃఖమును తొలగించుటయం దధిక ప్రయత్నము. అందుచేతఁ బ్రేమకంటె మరి యేదియో ప్రియతమ మైనది ప్రాణమున కున్నది. ఈ ప్రేమ నెంచులకో యేనుఁగంబారిమీఁద నూరేగించుచున్నారు. ఇది ప్రేమ కాదా? దీనికంటె నధికమైనదని చెప్పినదానికంటె నది యధికమైనదా? అయినచోఁ దనకు వసుంధరయందుఁ బ్రేమ లేదు. ప్రేమ యెందుకు లేదు? ఉన్నదే! అది యంతటి యుత్తాలమైన ప్రేమ కాదు. ప్రేమ శబ్దవాచ్యము కాదనుము. లక్షణైకదేశము పట్టవచ్చును.

ఉమాకాంతుఁడు మరల నామెను ప్రశ్నించెను. ఆమె కొక విసుగుదల కలిగెను. తానెందుకో కమనీయసిచయధారిణియై వచ్చినది తల ప్రాడిపాడిగా రమణీయముగా సవరించుకొని వచ్చినది. సుకుమారమైన తిలకమును దీర్చి దిద్ది వచ్చినది. ఆమె మనశ్శరీరములు రెండును దేనికో యభిముఖమై వచ్చినది. నాల్గుదినములు ప్రయాణముచేసిన యొక క్లేశభూయిష్ఠమైన యెడారి దాఁటి సస్యభూయిష్ఠమైన చల్లనినేలకుఁ జేరితినని వడ్డ యుబలాటము వమ్మయి యచట సౌఖ్యము క్లేశసంపాద్యముగాఁ గనిపించెను. ఆమె 'నాకు జ్ఞాపకము లే'దనెను. భర్త 'జ్ఞాపకము తెచ్చుకొ'మ్మని బలవంతపెట్టెను. ఆమెకు నిజముగా జ్ఞాపకము లేకపోయినను దెచ్చుకొనుటకుఁ దగిన మానసికస్థితియే లేదు. అతని యీ యొత్తిడిచేత నామె మనస్సు శర్కరామిశ్రితమై పానయోగ్యమైన గోరువెచ్చని పయఃపూర్ణకర్పరికలోని పాలు తెలియఁబడకుండ నేలమీఁదఁ బడి ప్రవాహము కట్టిన ట్లుండెను. ఇంతమేర నలుకుకొనిపోయిన ట్లుండెను. పాలెత్తుటకు గచ్చుచేసిన నేలగాఁ గూడఁ గనిపించలేదు.

ఉమాకాంతుని యొక్క యొత్తిడి యెక్కువయ్యెను. ఆమె సీదరించుకొనెను. ఆమె కిరువదియేండ్లు. పూర్వమెన్నఁడు నెవరిమీఁదను సీదరించుకొనలేదు. సీదరించుకొనుట యెట్లుఁ గదు, నేర్వలేదు. ఆ భావ మిప్పుడామెయం దొక నూతనావిర్భావము. ఆమె యిట్లన్నది. 'మీ రేదో మాట యన్నారు. దానిమీఁద నాకా యూహ వచ్చినది. ఆ మాట జ్ఞాపకము చేయుఁడు. స్ఫురించు నేమో యని.

అతఁ డాలోచించెను. ఇట్లనెను: 'నీవు నన్ను మీ రంటివి. మీ రని బహువచనము వాడుట యనాగరకత యంటిని.'

వసుం:- మీరు మాయింటికి వచ్చినప్పటి నుండియు మీ రనియే యనుచుంటిని గదా! వివాహమైన తరువాత నీ వనుచున్నాను దినము లట్లే యంటిని గదా! దాని కిప్పు డాక్షేప మెందులకు?

ఉమా:-నీవు నవ్విన యూహ యిది కాదు. అది యేదో చెప్పలేదు.

వసుం:-నిజమే! నాకు జ్ఞాపకము లేదు. మరియొక సంగతి చెప్పుదునా? ఈ నాల్గు దినములలో నేదో యొక విచిత్రసంఘటనము జరుగుచున్నది. నా మనస్సునకు సరిగా రూపుకట్టుటలేదు. నామనస్సు చక్కని సస్యములు పెరుగుటకు వీలు లేనంత బీడు వేసిపోయినది. ఇందులో సస్యసమృద్ధి కలుగుటకు దోహదక్రియలు జరుగుచున్నవి. ఇవి నామాటలు కావు.

ఉమా :- ఎవరి మాటలు?

వసుం :- ఐదుదినములక్రిందట నేనును, మేరియాయు నదీతీరమునకు వాహ్యాళి పోయితిమి. మీరు చూచితిరా? వేసఁగి నదిలో మూఁడు సన్నపాయ లున్నవి. తుది పాయకెలన నాకొకటి కనిపించినది. మేరియా దానిని పక్షి యన్నది. నాకుఁ బక్షిగా గనిపించలేదు.

ఉమా :- నీవు మాటాడు మాటలకు సంబంధము లేదు.

అంతలో వేయఁబడియున్న గవాక్షపుఁ దలుపులు దభేలున తెఱవఁబడెను. ఉమాకాంతుని వీపు గవాక్షమున కున్నది. వసుంధర యటు చూచి బెదరెను. ఆ తలుపు మరల మూయఁబడెను. ఉమాకాంతుఁడు మంచముమీఁద మోకాళ్లతోఁ బ్రాకి కిటికీతలుపులు తెఱచెను. దూరముగా సింగర వెలుపలికి పోవుచుండెను. అతఁ డింతలో నంతదూరము పోఁజేడే?

నాఁడు సాయంకాల ముమాకాంతుఁడు తనయూరు వెడలిపోయెను.

## ఇస్లాం (తెలుగులో)

ఇస్లాం భావాశయ భక్తివిశ్వాసములు. ఖలీఫాల మత రాజకీయములు, కల్మా, నమాజ్, రోజా, జకాత్, హజ్ మొదలు ప్రేతసంస్కార, ఆచారములవరకు, అరబ్బీ, ఫర్శీభాషలకు, సరి అయిన తెలుగులో విడివిడిగా అర్థాలతో తెలుపు ఉత్తమోత్తమ గ్రంథము. ప్రతి రు 1-0-0 పోస్టు ఖర్చులు రు 0-6-0.

H. Md. BAIG,
CHIRALA P. O. GUNTUR Dt.

కాశ్మీర్
అన్నిదగ్గులకు అమోఘమైనది.
గిరిజా & కో., రాజమండ్రి

మీ మనసుకు సంతోషము కలిగించే, T.P. పరిమళ వక్కపొడి వాడండి. మంచి పేటీక వక్కలతోను, పరిమళద్రవ్యములుతోను తయారుచేయబడినది.
100. కాని ప్యాకెట్లు 1-0-0 మాత్రము.
మరియు సువాసన తైలములు, హేరాయిల్స్, బీడాముసాలా, పల్లుపొడి, వగైరాలు మావద్ద తయారుచేయ బడుచున్నవి
పలుకుబడిగల ఏజంట్లు కావలయును.
T.P.M.CO., TIRUMALAI P.O.

శుభవార్త!

లాగుడు బండ్లు, ఎద్దు బండ్లు, ఫారం ట్రెయిలర్లు వాడేవారందరికీ తక్కువ ఖరీదులో యిపుడు అధునికమైన రవాణా సాధనములు లభించును. వాటికి గుడ్‌యియర్ రబ్బరు

GOODYEAR

టైరులను వాడండి. చిరకాలమునుండి కనిపెట్టుకొనియున్న యీ టైరులు యిపుడు వచ్చినవి. ఇరుసులతో సహా యీ టైరులు, 5.00-19, 6.00-19, 7.00-19, 8 00-19 సైజులలో దొరకును. పూర్తిబండ్లు, లేదా ఎక్విప్‌మెంట్లు మాత్రమే సప్లయిచేయబడును పూర్తివివరములకు అనుకూలమైన షరతులకు దిగువ అడ్రెసుకు వ్రాయండి.
The Industrial Cushion & Pneumatic Tyre Equipment Co.,
Post Box 610 2/99 Royapettah High Road, Madras 4



## అద్దం - భయమా?

కొంతమంది స్త్రీలు అద్దంలో ముఖాన్ని చూచుకొనడానికి భయపడతారు వారు ఎంత బాగుగా ప్రయత్నించినా.
వారిజుట్టు లొరిగకుండా చింపిరిగా ఉంటుంది అయినప్పటికీ.
దీనికి చక్కగా పరిశోధింపబడిన, సులువైన నివారణోపాయం ఉన్నది
71 సంవత్సరాలనుండి జబాకుసుం వేలకొలది స్త్రీలజుట్టును ఆరోగ్యవంతంగాను, అందంగానూ ఉంచుతున్నది ఆ ప్రయోజనమునే మీరు కూడా దానివలన పొందుతారు

జబాకుసుం
బలవర్ధక గుణాలుగల కేశతైలము
అసలురకం పొందుటకు కృషి చెయ్యండి
సి. కె. సెన్ & కం., లిమిటెడ్,
జబాకుసుం హౌస్, కలకత్తా, 12.
బ్రాంచి — 29, కుబుదోలా
EJX-270

THE SYMBOL OF EFFICIENCY

డక్కన్ ఎయిర్‌వేస్ లిమిటెడ్

వారి సర్వీసులను తగ్గించి యున్నారని తెలుపుచున్నారు.

హైదరాబాద్ - బెజవాడ - విశాఖపట్టణం.


20-6-49 తేది నుండీ

వారమునకు మూడుసార్లు మాత్రమే

| | | | |
|---|---|---|---|
| 14-30 గంటలు | ↓ | హైదరాబాద్ | 09-05 గంటలు ↑ |
| 15-35 గంటలు | | బెజవాడ | 08-00 గంటలు |
| 15-55 గంటలు | | బెజవాడ | 07-40 గంటలు |
| 17-10 గంటలు | | విశాఖపట్టణం | 06 30 గంటలు |

హైదరాబాద్ - విశాఖపట్టణము (తూర్పు వైపు) } సోమ, శుక్ర, బుధవారములు
విశాఖపట్టణము - హైదరాబాద్ (పడమర వైపు) } గురు, శని, మంగళవారములు

ప్లాంటర్సు




హై గ్రోన్ నీలగిరి
తేయాకు
సంతోషకరమైన ఎక్కువ సువాసన యిచ్చును
NT.-21 TEL.
The Planters Company, Ltd., Coonoor, Nilgiris, S. India.




# స్వర్గానికి నిచ్చెనలు

కవిసమ్రాట్: శ్రీ విశ్వనాథ సత్యనారాయణ

౪

...నాటి రాత్రియే భూషణము వచ్చెను. ఇంటిలో సుమాకాంతుఁడు లేఁడు. మేరి... నడిగెను. ఆమె తనకుఁ దెలియదనెను. ...ంధర నడిగెను. 'నీతోఁ జెప్పమనెను. ...వ తనయూరు వెళ్లెను' అని వసుంధర ...రాధానము. 'మరలనెప్పుడు వత్తునన్నాఁడు?' ...భూషణుని ప్రశ్న. 'నే నడుగలే' దని ...ంధర. 'అడుగలేదా?' యని భూష...ు నివ్వెరపోయెను. ఆమె సమాధానము ...వార్తలేదు. అది యతనిమీఁద పడ...లివలె వీచెను. భూషణ మట్లే నిలబడి ...యి కొంతసేపటి 'కేమి కారణ...మ్మ?' యనెను. వసుంధర నిరుత్తర. ...కొంతసేపటికి భూషణుడు 'మీ రేమైన ...ట్లాడుకొన్నారా?' యనెను. ఆమె ...' యనెను. భూషణము వెళ్లిపోయెను.

పోట్లాడుకొన్నారా? ఏ విషయము? ...ని యాస్తిపాస్తులను గుఱించియా? ...యెవరికిఁ గావలయును? వసుంధర కా...సక్తి యెందులకు? ఇంతకు వసుంధ... దీనికి హేతువని యెట్లు? ఉమా...ంతము యొక్క ...పలగోత్రము లెట్టివి? ...హమునకుఁ గులము ...తి ప్రశంస యెందు...? తాను ప్రమాణభూతమైన వివాహ...ు జేసెను. అదియొక పతిముగానే ...లిపోయెనే? సంపూర్ణము కాలేదే ...ైనను? ఈ వివాహమునందు దోష...ృడ? పూర్వమున్న దుష్ట సంఘ...కేస మీఁద నీ వివాహము హత్తుకొనలేదు. ...య క్షేత్ర విషయము ఇతఁడువనందు ...మము చెప్పుదమా, మరుభూమియందు ...మము చెప్పుదమా?

మరియు నడిగినచో వసుంధర యేమి ...ను? అంతిమంచివానికిని భూష...ు వసుంధరమీఁద సుంతకోపము రాలే...టకు వీలులేదు.

పది దినములనంతి గ్రామములో లేడు. ...చూచుకొనవలసిన పనులు చాల ...తా నింటికి వచ్చునికి వసుం...నిద్రపోయినది.

వసుంధర నిద్రలోఁగూడఁ దన యన్న...కిఁ దనమీఁదఁ గోపము వచ్చెనన్న...ముతోనే నిద్రపోయెను. ఆ నిద్రలోఁ ...రింతలు. ఆ నిద్ర నిద్రయో స్వప్నమో ...యలేదు

'నీ కెందుకంత భయము? నేనున్నాను...! నిన్నెవ్వరు నేమియుఁ జేయ...'

'నీవు మరల వచ్చితివా? నన్ను వదలి...నట్లు లేవే!'

'నీవు నన్ను వదలినను నేను నిన్ను వద... నీవు భారతము చదివితివా? మీ... ఇంగ్లీషు పుస్తకములు చదువుదురు. ...గ్రంథములు చదువరు. ఏ గ్రంథ...ు చదివినచో వానిలోని భావములు, ...ము మనస్సులకు హత్తుకొనును. ...సంస్కృతాంధ్రములు చదువుకొన్న...ను. శకుంతల తన్నెఱుఁగనని ...న దుష్యంతునితో నిట్లనెను. "మరి ...భార్య పురుషునం దర్ధంబగుటం జేసి ...షునకు మున్న పరేతయైన పతివ్రత ...లోకంబునం దన పురుషుం గూడం ...గమనంబు ప్రతీక్షించుచుండు. పురు...డు మున్న పరేతుండయిన పదంపడి ...ను బరేతయయి తన పురుషుంగూడ ...ను. అట్టి భార్య నవమానించుట ...నర్హము."

'బాగుగా నున్నది. పురుషుని కన్న... ముందఁజచ్చి పరలోకములనుండి భర్తరాకను ఎదురుచూచునా? భర్తయే ...దఁ జచ్చినచోఁ దాను చచ్చిన తరు...వానినిగలిసికొనట కెదురుచూచు...నా? నీ చేతితో నీకన్ను పొడిచి...ము, నా చేతితోఁగూడఁ బొడిచెద...ట్లున్నది'

'నేను చెప్పినది నీ కర్థము కాలేదు. ...దులో నెంత యర్థమున్నదో ...డుము. నేను నీకొఱకు ఎదురుచూచుచున్నాను. ఈ యర్థము దానియం దంతర్భూతమై యున్నది'

'నే నిదివఱ కింత తెలివిగల దానను గాను'

'మధ్యాహ్నము వానితోఁ జెప్పితివి గదా!'

'నీ వప్పు డిచ్చటనే యున్నావా?'

'లేనిచో నీ యలంకారమంత వ్యర్థమే కాదు'

'నీవలన నేనుభయభ్రష్టురాల నైతిని'

'అది తప్పుమాట. వాని విషయమున భ్రష్టురాలనైతివి. ఇది యేకవిషయ భ్రష్టత మాత్రమే!'

'నేను బ్రదికియున్నాన నీతో నాకేమియుఁ బనిలేదు. నాకుఁ గూడు గుడ్డలు నీ వీయలేవు. నా శరీరసౌఖ్యము నీవు సంపాదింపలేవు. నన్నువట్టి పక్షిని చేయుచున్నావు'

'నీ వలన నేను ప్రేతమ నైనాను'

'దానికి నేను కారణమును కాను'

'నీవునే గారణమవే. కామ్యవచ్చిన వేళ, గోడ్డువచ్చిన వేళ యందువు'

'అయినచోఁ గారణ మయినది వేళ'

'అది నీతోఁ గూడినది'

'నేను నీతో మాటాడఁ దలఁచుకొనలేదు. పరేగాని నీతో మాటాడినపుడు నాకింత వ్యక్తికలదు. జాగ్రదవస్థలో నిది యంతయు విస్మృతమగుచున్న దేమి?'

'విస్పష్టముగా నుండవలయునందువా?'

'ఇది యింతవఱకుఁ జాలును. దానివలన నేమి యిబ్బందులు వచ్చునో?'

'నష్టమేమి? ఇఁక నీ వెట్లును బ్రదికి ప్రయోజనము లేదు'

'నన్ను చంపి వేయుదువా?'

'దానికి నాకధికారము లేదు'

'అయినచో నన్ను బాధించుట యెందులకు?'

'ఎందుకా? ఎందుకో తరువాత తెలియగలదు. దాచుట యెందులకు, జెప్పి వేసెదను. స్వర్గానికి నిచ్చెనలు కట్టుటకు. మీరు కట్టుచున్నారు. స్వర్గము లేదని కట్టుచున్నారు. స్వర్గమున్నదని నేను కట్టుదును'

'నిచ్చెనకు మొదట నానించుటకు పైన గోడయుండవలయును. అప్పుడు మెట్టుకట్టవచ్చును, అంతయెత్తు రెండు వాసములానించి తరువాత మెట్లుకట్టుచు బోవచ్చు.'

'ఓసి పిచ్చిదానా! సామాన్యమైన నిచ్చెన యనుకొన్నావు కాబోలు. వాసాలతోడి నిచ్చెనకాదు. జాతికట్టెముకట్టుచు బోవుదుము. జాతిపైనజాయి యినుములో బిగించుచుందుము. అది చేరినప్పుడే స్వర్గము చేరుదు'

'నీవు కట్టదలచుకొన్నచో గట్టికొనుము! నా ప్రసక్తి యెందులకు?'

'నిచ్చెన భూమిమీదనుండి కట్టవలయును. నేను భూమిమీద లేను. నీవున్నావు'

'నావలన నేమి ప్రయోజనము. కట్టునది నీవు నేనూరకే చూచెదుదానను'

'నేను మేస్త్రీని, పనియంతయు నీ చేతఁ జేయించెదను. అందరు నీవే కట్టుచున్నావనుకొందురు.'

'మేస్త్రీవి నీవని నేనందరితోఁ జెప్పెదను'

'అప్పుడు నీమెడ రెండుగా నేనుత్తరించెదను'

'అచట నీ యధికారము లేదు'

అంతట గదియంతయు వికృతహాసముతో నిండెను. ఆ వికృతహాస ప్రళయధ్వానము వసుంధరాశ్రవఃపుటములను విభిన్నము చేసెను. ఆమెకుఁ బ్రాణము లోపలినుండి భయమంకురించెను. ఫెడేలుమని చెంపమీఁద గొట్టినట్లయ్యెను. తల తిరిగి పోయి మొగము వెనుకవైపునకు మరలెను.

జాగ్రత్త వచ్చెను. తన మొగము తనవత్తుపలయుపై పునకే యున్నది. తత్పూర్వనిమేషమందలి బాధయేమియు నీపరనిమేషమునందుఁ గనిపించలేదు. గదిలోఁ దానొక్కర్తుకయే యుండెను. విద్యుద్దీపము వెలుగుచుండెను. దానిని తానార్పి పండుకొనలేదా? తాను నిద్రపోవునంతదాఁక దనయన్న గారువచ్చి వెలిఁగించెనా?

ఇది స్వప్నమా? ప్రతిస్వల్పవిషయము విస్పష్టముగా జ్ఞాపకమున్నది. కడచిన నాల్గుదినములు తనకిట్టి స్వప్నములు వచ్చినట్లనిపించినది. ఇది స్వప్నమువలె లేదే! స్వప్నము కానిచో నా బాధయంతయుఁ దానిప్పు డనుభవించుచుండవలయును. తన మెడ వెనుదిరిగి యుండవలయును. అది బాధయగునా, కాదా? అని మేషములోఁ దానంతటి బాధయు ననుభవించెనుగదా! మేలుకొనిన తరువాత నాబాధ లేకపోవుట తత్కాలమున నాబాధయుండుట కెట్లు పరిహారము? మెడ వెనుదిరిగి యున్నట్లు తనకుఁ దోఁచిన సమయమునందుఁ గూడఁ దన మెడ సరిగా నున్నదే? శరీరము చక్కగా నేయుండి తత్కాలమునఁ జక్కగా లేదన్నయూహ పొసఁగి శరీరమున కేమియు బాధలేకుండ నీ శరీరమెంతో బాధపడుచున్నదని యప్పుడనుకొనుట! ఇది చాల చిత్రముగానున్నది. ఈ శరీరముతోఁ గాకుండ బాధయనుభవించరాదా? అనుభవించవచ్చును. బాధయంతయు మనస్సుదే! ఈ మనస్సు స్వప్నావస్థయందుఁగూడ నున్నది. స్వప్నావస్థయన్నమాట యేమిటి? నాకిట్టిమాటలు ఆశ్చర్యముగా నవే! నాలో నేనో యొకానొకస్థితి మేల్కొనుచున్నది. ఆమాటలు వానియంతట నవి స్ఫురించుచున్నవి. ఆ భావములు వానియంతట నవి వచ్చుచున్నవి. ఆస్వప్నావస్థయందు నేను, నేను, ఆయన, యాయన. ఇప్పుడు మేమిద్దఱ మొకటిగానే యున్నామా? నాకుఁ దెలియకుండ నాలో నెట్లు చేరెను? ఈ మేలుకొనియున్న స్థితిలో నతనిని నేను తత్పూర్వము నే నెఱుంగని భావముల విస్ఫురణమాత్రము చేత నే గుర్తుపట్టుచున్నాను. అతనిని గుర్తుపట్టుచున్నాననఁగా నాభావములయందతనిని జూచుచున్నానన్నమాటగదా! ఆ భావములు శబ్దవికారములైనవి. శబ్దములు, భావములు. అతఁడు వానిలో నెట్లుండును! ఆ భావములయందతని ముద్రయున్నది. మనస్సున కందుట లేదు.

ఒక యవిజ్ఞాతపూర్వమైన భావపర్వత ఝురి మహావేగము చేత నామె సర్వప్రకృతియు గంటకుఁ గొన్ని మైళ్లుగాఁ ద్రోయఁబడుచున్నట్లుండెను. ఆమె నిద్రపోవలయు ననుకొన్నది. తనకుఁ దెలియకుండగనే నిద్రపట్టుచున్నది. చావడిలోనికిఁ బోయి యెన్నిగంటలైనదో చూడవలయు ననుకొనుచున్నది. నిద్రలాగివేయుచున్నది. నిద్ర పట్టినచో మరల స్వప్నము వచ్చునేమో! దానిని పరిహరించుటకు మేలుకొనియే యుండ ననుకొనుచున్నది. నిద్ర తనలోని కామె నాకర్షించుచున్నది. తన మీఁద నన్నగారికిఁ గోపమువచ్చెనేమో యని యనుకొనుచున్నది. నిద్రయామె నా భావమును విస్మరింపఁజేసినది. 'నా శరీరాంగములు బరువులేదు. నాకు నిద్ర వచ్చుటయులేదు. నేను మేల్కొనియే యున్నా' నని యామె యనుకొనుచున్నది. నిద్ర యామెమీఁద పల్లిపక్షి రెక్కలు చాచి పిల్లలను గ్రమ్ముకొన్నట్లు గ్రమ్ముకొన్నది. స్వప్నము మరల వచ్చునన్న భయము మామెలో రేఖామాత్రముగా నున్నది. నిద్ర తనకు సహజమైన యనిర్వచనీయమైన సుఖముచేత నామెలోని యా భయమును బెదరుచున్న పసిపిల్లనెత్తిమీఁదఁ జేయివేసి నిమిరినట్లు నిమురుచున్నది. స్వప్నమునకును జాగ్రదవస్థకును భేదము లేదు. కొంత నిద్రపోయినతరువాత నా నిద్రలో నొకవేళకు స్వప్నము సంఘటించినచో నా స్వప్నమైన తరువాతఁ గొంతసేపు నిద్రపోయి మేలుకొన్నచో స్వప్నము విభక్తముగాఁ గనిపించును. జాగ్రదవస్థకు నిద్రావస్థకు నడుమ నర్ధసుషుప్తి స్థయున్నది.

అర్ధసుషుప్త్యవస్థయనగా నర్ధజాగ్రదవస్థ. ఈ యర్ధజాగ్రదవస్థ నటుకొని స్వప్నావస్థవచ్చినచోఁ దదవస్థాకథకత తెలియదు. జాగ్రద్భావ సాంతత్యమే భాసించును. కాని యొకఁడున్నది. అవసానమునందుఁగూడ మరల నర్ధజాగ్రత్స్థితియు, దానునరించి సంపూర్ణ జాగ్రత్స్థితియు సంఘటించినచో స్వప్నావస్థను గుర్తుపట్టనగునా? గుర్తుపట్టవచ్చును. స్వప్నావస్థాగత భావానుభూతివేఱు, జాగ్రదవస్థాగత భావానుభూతి వేఱు. అవి వివిచ్యమానములుగాఁ దెలియుచునే యుండును. స్వప్నానుభూతిలో నొక వైలక్షణ్యమున్నది. జాగ్రదవస్థలో నిత్యానుషంగికమైన శరీరముతోడి యే సుఖానుభూతులు ప్రసక్తము లగునో వానికంటె భిన్నములైన సుఖదుఃఖానుభూతులు స్వప్నావస్థాగతములు. అవి మానవదేహప్రసక్తములుగాఁ గనిపించవు. అది యొక్కటియే గుర్తు.

'నీకుఁ దెలియకుండ నీలో నే నెట్లు చేరినాను?'

'నా కదియే తెలియకున్నది. ఇప్పుడు విడిగానే యున్నావే?'

'నాకు నవ్వు వచ్చుచున్నది.'

'ఎందుకు?'

'నీవు మీరనఁగా, నతఁడు నీ వనుమనెను. నీవు నన్ను నీవనుచుండఁగా నీవు నన్ను మీరనవలయునని నాకున్నది'

'నిన్ను నే నెఱుఁగను. నీయందు నాకు గౌరవము లేదు. ప్రేమ లేదు. నీతో నేను సంసారము చేయలేదు. నిన్ను మీరని నే ననను'

'నన్ను మీరనట నిన్ను నీవే గౌరవించుకొనుట. నీవనినచో నీవల నీవే తక్కువ కట్టుకొనుట. మనమిద్దఱ మొక్కటియే, చెరిసగము'

'ఇప్పుడు మూఁడు చెక్కలు'

'అవును. రెండే చెక్కలైనచోఁ జీవికగా నతుకవచ్చును. మూఁడు చెక్కలతుకుట కష్టము. అసాధ్యము. అసంభవము'

'మరి యతుకుటకుఁ బూనికొంటివి కదా!'

'నే నట్లు పూనుకొనలేదు. వాని నతుకుట స్వర్గములో జరుగును. వానినఁగా రెండే యయిన వానిని ఇప్పుడు మూఁడయినవి గనుక నా రెంటిని భూమిలోనే యతుకుదును'

'నా కర్థమగుటలేదు. ఎందుకు నవ్వెదవు?'

'అర్థమగుటయుఁ, గాకపోవుటయు నన్ను స్థితిలోనికి వచ్చితివి కదా!'

'నీవు రాకముందు నాకుఁ దెలివియే లేనట్లు మాటాడుచున్నావు'

'తెలివిలే కేమి? ఉన్నది మంటి తెలివి మింటి తెలివి కాదు'

'భూమిలోననే యతుకుదు నంటివే? అదియేమి?'

'స్వర్గము కానిది స్వర్గమని నీచేత నిచ్చెనలు కట్టింతును'

'స్వర్గము కానిది స్వర్గమని మేము కట్టుచునే యున్నాము గదా!'

'కాదు. చెప్పినది మఱచిపోవుచున్నావు. ఇటు మఱచిపోయినచో నీకుఁ జదువు చెప్పుట కష్టము'

'నీ మాటల కొకదాని కొకటి ప్రసక్తమగుట లేదు. నీవు నాకుఁ జదువు చెప్పుట యేమిటి?'

'నీకుఁ జదువే చెప్పుచున్నాను. నీకుఁ దెలియుటలేదు. జాగ్రత్స్వప్నావస్థలు రెండును నీకు సమానము చేసెదను. అప్పుడు నేను చెప్పిన చదువంతయు శరీరముతోఁగూడ భాసించును. అదియట్లుండ నిమ్ము. మీరు కట్టుచున్న నిచ్చెనలు స్వర్గము లేదని కట్టుచున్నారు. నేను నీ చేత స్వర్గమున్నదని చెప్పి కట్టించెదను. కాని యది స్వర్గము కాదు. ఇది భేదము. జ్ఞాపకముంచుకొనుము'

'అప్పుడు మా కట్టిన నిచ్చెనలు, నీవు కట్టినవి రెండును వృథాయగును'

'నిస్సందేహముగా నంతియే. కాని నే నున్నదందును. మీరు లేదందురు. ఇంతియే భేదము'

'ఏదో నా కర్థమగుటలేదు'

'అర్థమగుట యనఁగా నేమియో చెప్పెదను విను. ఒకేవిషయమును మననము చేయుచుండుట. చేయఁగాఁ జేయఁగా నది యథార్థమనిపించును. అది యర్థమైనట్లుండును. ఇప్పుడు చూడుము. నన్ను నీవెఱుఁగవు. నాతో సంసారము చేయలేదు. నన్ను మీరనుట నీ కిష్టము లేదు. వానిని నీ వెఱుఁగుదువు. వానితో నే మూన్నాళ్ల ముచ్చటగానో సంసారము చేసితివి.'

'ఇంక మమ్మిద్దరిని గలియనీయవా?'

'మాట కర్థమేగులకును నీవతని నెఱుఁగుదువనఁగా నర్థమేమి? లోకములో ననేకులు మనుష్యులున్నారు. అతఁ డందులో నొకఁడు. మనుష్యుల యునికి యతనియునికి నెఱిఁగియున్నట్లు చేసినది. లోకములో స్త్రీలు, పురుషులు కలిసి యుందురు. నీవు స్త్రీవి, యతఁడు పురుషుఁడు. మీరిద్దరు కలియుట నీ యెఱుక యన్నవిషయములో నంతర్భూతమైనది ఇదియే యెఱుఁగుట యనఁగా. నన్ను నీ వెఱుఁగవనఁగా నప్పటికి నీకుసరిగా ప్రాపంచికజ్ఞానము లేదన్నమాట. నీ యెఱిఁగినది లోకవృత్తము. మనసంబంధములో నా లోకవృత్తము లేదు. లోకవృత్తముకంటె నతిశయమైనది నీ వెఱుఁగుదువనుకొనుము. అప్పుడు నన్ను నెఱుఁగుదువు'

'అవును, నా యెఱుకయంతయు లోకవృత్తము'

'నయమే, తెలిసినది. ఈ తెలియుటలో నొకచమత్కారమున్నది. ఇప్పుడు నీ మనస్సు శరీరోపాధి నంటుకొనిలేదు. అంటుకొనియున్నచో నిట్లు తెలియదు'

'నిజమే! నీవనుచుండఁగా దెలియుచున్నది. అప్పుడు నేను చచ్చిన నొప్పి కొంచెసీ దానవుగాను'

'అంతమాట యనకుము, నీతోఁ జాలఁ బని యున్నది'

'నీకుఁగూడఁ జావన్నచో భయమేమి?'

'మరణానంతర స్థితి చాలచిత్రమైనది. అది యొక నర్తకి తెరవలెఁ దత్పూర్వము, తత్పరము భయమున్న రెండు చెక్కలు చాచి తత్పూర్వ పరజీవితములను బట్టుకొనుచున్నది'

'కడచిపోయిన దానినిగూర్చి భయ మెందుకు?'

'రానున్న దానిని గూర్చి మాత్రము భయ మెందులకు?'

'అయ్యో! మన మనుభవింపవలయును గదా యని'

'అయ్యో! మన మనుభవింపలేక పోయితిమి గదా యని'

'అయినచో వృద్ధులై మరణించినవారికి భయముండదు'

'వార్ధక్యము శరీరసంబంధమైనది. భయము వాంఛాసంబంధమైనది. కనుక భయ మెప్పుడును భయమే!'

'మాకు భయములేదు.'

'ఆ సంగతి మీ కర్థము కాలేదు'

'ఇది వాదనా ధూర్తత్వము. తనవలె నూహించలేదని పరుని కర్థము కాలేదనుట'

'అప్పుడు వాదమున కవధియెక్కడ? ఒకనిమాటకు మఱొకనిమాటకుఁ బొంతన లేదు. ఎవనియూహ వానిది యని యూరకుందురా? తనవాదన నెగ్గించుకొనుటకుఁ బెనఁగులాడుదురే! తొలుత మాటలతోఁ దరువాతఁ దమకున్న మర్యాదతో, పైన తమకున్న పలుకుబడితో, మరియుఁ దమకున్న శరీరబలముతో, సంఘబలముతో, నాయుధబలముతో'

'నిజమే! మరల మేమే యాయుధ బలమును పసబల మందుము'

'చూచితివా? మేమిద్దఱ మొకటియా, భిన్నులమా యనుకొన్నావు. ఇప్పుడెవ్వరమా, ఇద్దఱమా?'

'సరే! సంఘబలముతో, నాయుధబలముతో నెగ్గించుకొన్న దే ప్రమాణమా?'

'తత్కాలమునం దదే ప్రమాణము. అనంతకాలమున దానికిఁ బ్రామాణ్యము లేదు.'

'ఆ జీవులు తత్కాలమునందే యున్నారు. వారికదియే ప్రమాణముగా నున్నది'

'ఆ జీవులు తత్కాలమునం దాశరీరములలో నున్నారు. శరీరములతోఁగూడి యునికి కంటె నజాగ్రత్తలేదు. అజ్ఞానములేదు. అంతకంటెఁ బరిమితత్వములేదు. దీనిని దెలిసికొనటయే తెలిసికొనట'

'సరే! అనంతకాలము మీఁది యాథార్థ్యమునకుఁ బ్రమాణమేది?'

'జీవనో యొకదానిని ప్రమాణముగా నంగీకరించుట, నాకు వేదము ప్రమాణము. అనేకుల కనేకగ్రంథములు ప్రమాణములు.'

'అయినచో నెవ్వరిదిని తప్పుగాదు. నీది నాకుఁ దప్పు, నాది నీకుఁ దప్పు'

'నాది నాకుఁ దప్పుకాదుగదా! ఆ తప్పు జేస రించవలయునని నీవు నేనొకటి నీవు వేఱుగా నాకంటెనుందుచున్నావు'

'మూఁడవచెక్క ప్రస్తావన లేకుండఁ జేయుచున్నావు'

'అపరిజరిగి యాయుధ్ధదినములైనది నేఁటితోఁ బూర్తియయినది'

'అసలా మూఁడవచెక్కను దేనికిఁ గలుగనిచ్చినావు?'

'నా యధికార భూమికొంత, అనధికార భూమికొంత. నేను కర్మచేత, గ్రహములచేత, నాడీవలకుణముచేత బంధింపబడియున్నాను. ఈయావరణలో నా కనుకూలమైన యప్పుడు నా శక్తి నుపయోగింపఁ గలను. మీ లోకమునందు వలెనే మా లోకమునందుఁగూడ భిన్నవ్యక్తుల శక్తులకుఁ బరిమితులున్నవి. నేనున్నాను నీవు లేనవు మీ యన్నతోఁ జెప్పుము. అతఁడు లేనను. నిన్ను నే నొప్పించుచున్నాను. నీకుఁ గనిపించుచున్నాను. నీతో మాటాడుచున్నాను. మీ యన్నకు నేను కనిపించలేను. అతనితో మాటాడలేను.'

'ఎందుచేత?'

'అతనిజన్మ చిక్కని యజ్ఞానపుఁజీకటి ముద్దలో నతుమ నెచ్చటనో యున్నది. వానిమనస్సున కూర్ధ్వ ప్రసరణము లేదు. అధః ప్రసరణమే యున్నది. జీవరాసుల యందభివ్యాప్తి కాంచుటయే వానిమనో వైశాల్యము, వాని యూహా వైశాల్యము. ఇంద్రియ గోచరాతీత విషయములందు వానిబుద్ధికిఁ బ్రసారము లేదు. వానికి నే నెట్లు కనిపింతును! నే నున్నానన్న విషయము వానికిఁ బ్రమాణ మెట్లగును?'

'నీవు వట్టి యూహామూర్తివి, తర్కమూర్తివి'.

'కాదు, కాదు. నేను మానవులవలెఁ బంచభూతములయొక్క యూయాపాళ్లతోఁ గూడిన శరీరము లేనివాఁడను. నీవు చూచుచున్నావు కదా! నాకు మూర్తియున్నది. శరీరము లేదు. శరీరము కలిగియుండుటయే మానవులకు మూర్తి. నీవు నన్ను చూచుచున్నావు. నీ శరీరమునకైన యక్షులు మూసికొనియున్నవి'

'నేను నిన్ను మనస్సుతో జూచుచున్నాను. మనస్సునకు గ్రాహ్యమైనది యూహ. అందుచేత నీ వూహామూర్తివి!'

'మనస్సుతోఁ దెలిసికొందురు. చూడరు కదా! నీవు నన్ను చూచుచున్నావా, లేదా?'

'చూచుచున్నాను'

'మరి యూహించుచున్నా నందు వేమి?'

'మరి నిన్ను నే నెట్లు చూచుచున్నానో చెప్పుము'

'నీవు మేలుకొన్నప్పుడు నీ కున్నది స్థూలశరీరము. ఇప్పుడున్నది సూక్ష్మ శరీరము. ఆ శరీరముతో నన్ను చూచుచున్నావు. ఆ శరీరముతో మాటలాడుచున్నావు'

'ఈ శరీర మెచ్చటనున్నది?'

'నీ మనస్సులోఁ గూడియున్నది. పంచభూతవికారమైన శరీరమువలె నది నీకుఁ గనిపించదు'

'నీవు చెప్పినమాటలు నీ వన్నట్లుగా గ్రహింపవలయును. ఇంకొక మార్గము కనిపించుటలేదు'

'ఇదివఱకు నీవేదో గ్రహించితి వనుకొన్న దంతయు గ్రహించుట అది యధిగా గ్రహించుటయే! జాగ్రత్తగాఁ బరిశీలించమిచేత దాని స్వరూపము నీకుఁ దెలియలేదు. నీకే కాదు, మీకుఁ దెలియలేదు. తెలియుటలేదు. ఏ విషయమైనను దీసికొనుము. పారిభాషిక పదములనే, పూర్వులు చేసిపెట్టిన పదములనే నిరాకరించుట మీరు చేయుదురు. మీ భ్రాంతి భావములైనను నా భావములు మీరు చదివిన చోటి భావ మంటుకొనియే యున్నవి. ఆ భావము వదలి మీరేమి వాదింతురు? ఆ భావ వెంట నా భావములు పరిచితములై తెలిసినట్లుండుటయే!'

'ఇది చాల కష్టముగా నున్నది'

'ఇంక నిదురపొమ్ము. మెలఁకువ మొదటి పొద్దు బరువుగా నున్నది'

'రేపు రావద్దు'

'సరే!'

తెల్లవారినది. తెల్లవారుటకు గుర్తు చావడిలోని గడియారము మేడు గంటలు కొట్టుట. వసుంధర మేల్కొని రాత్రి తనకు నిదుర పట్టనట్లు, నిదుర చాలనట్లు, అంగముల బడలికచేత ననుకొన్నది. మంచము మీఁదఁ బొర్లాడుచుండెను. అప్పుడు భూషణము మేడమీఁదికి వచ్చెను. అతఁ డామె నిద్రలేచినది, మొగము కడిగికొన్నది, కాఫీ త్రాగినది యని యనుకొనెను. వచ్చి యెదురుగాఁ గూర్చుండెను.

భూషణము వసూ! ఎందుకమ్మా పోట్లాడుకొన్నారు?

వసు - మేము పోట్లాడుకొలేదు

భూషణము - నిన్న పోట్లాడినామని చెప్పినావుగదా!

వసు - అతఁ డెవ్వరో, నే నెవ్వరో అతఁడు భూషణుని నే నెఱుఁగను. ఏ యూరిలో జన్మించెను? అతని తల్లిదండ్రు లెవరు? ఆస్తిపాస్తులేమి? ఆర్షేయ పౌరుషేయము లెట్టివి? అతని పూర్వచరిత్ర యెట్టిది? నాకేమియుఁ దెలియదు. నీకుఁ దెలియునా?

భూషణము - నీ వెవ్వరవు? మా వసుంధరవేనా? ఈ మాటాడెడు తరహా వసుంధరది కాదే! వసుంధర యిట్లు మాటాడదే! ఆర్షేయ పౌరుషేయము లన్నమాట యామె యెఱుఁగదే!

వసు - నేను మీ వసుంధరను కానా? గోడమీఁద నద్దములో నా పటము పోల్చి చూడుము. నాలో నేమి భేదమున్నది? పదిరోజులక్రింద నీవు చూచిన శరీరమే కదాయిది? శరీరమే కదా మీకుఁ బ్రధానము. నామాటలు కొత్తగా నున్నచో, నేను నేను గాకపోదునా? అయినచోఁ బ్రాధాన్యము శరీరమునకు లేదు. మాటల కున్నది. ఇన్నాళ్లును శరీరము ప్రధానముగా బ్రదికితిరే! ఈ శరీరము ప్రధానమనియే కదా నాకు వివాహము చేసితిరి? మాటల వలన నేను నేనుగానున్నా నే? దీనిలో నేది ప్రధానమో చెప్పుము.

భూషణము కూర్చున్నవాఁడు కూర్చున్నట్లు నిర్ఘాంతపోయెను. ఒక్క పది నిముషములు కూర్చుండి నెమ్మదిగా గది నుండి వెడలిపోయెను.

మీరు మెదడుతో పనిచేస్తారు



మీరు తలకు వాడునది

జబాకుసుం



బలవర్ధక గుణాలు గల కేశతైలము


సి. కె. సెన్ & కం., లిడ్.,

జబాకుసుం హౌస్ కలకత్తా 12

బ్రాంచి 29,

పెర్టుసిన్

జర్మనీలో తయారైనది




ఉబ్బసము మరియు కోరింత దగ్గులకు

50 ఏండ్ల పైగానుండి నియా పితమైన చికిత్స. ఇందులో ప్రమాదకరమైన మందు దినుసులు లేనందున నిరపాయమైనది.

కెమిస్టులందరివద్దను దొరుకును.

D, P.O. BOX 1041, BOMBAY 1.



# స్వర్గానికి నిచ్చెనలు

కవిసమ్రాట్: శ్రీ విశ్వనాథ సత్యనారాయణ

## 5

...జనులు వసుంధర యింటిలో ...నో లేదో యెవరికిని తెలియదు. ...ను మరల గ్రామాంతరమునకెళ్లెను. ...రూ తన గోలతనది. వసుంధర ...డు లే చు నో లేమె పు డు ...ర్త్యములు తీర్చుకొనునో, భోజన ...చేయుచున్నదో కనుగొనినవారు ...మేడమీఁదిగది సావడులు తుడి ...వారు లేరు. పరిచారకు లెవరు వచ్చి మేడపై చావడితలుపు లోపల వేసి ...డును. చావడిలో నుండియే గది ...కిఁ ద్రోవ. తక్కిన మువ్వురకు, ...ఁ బని తప్పినది చాలును. అంతియు ...రవేలునకుఁ బట్టినది. అతఁడు రెండు ...డుసార్లు పోయి తలుపుదట్టెను. లోపలి ...డి సమాధానము లేదు. చివరిసారి ...గాఁ బదినిమేషములు తలుపు దట్టి ...ర సాగించెను. లోపలినుండి ...క వికారమైన పురుష కంఠస్వరము ...! చంపి వేసెదరు.' అని వినిపించెను. ...గర వేలేమిచేయుటకును దోఁచలేదు. ...దియేమి? ఉమాకాంతుఁడు వెడలి ...ఁయెను. ఈ మేడలోఁ గ్రొత్త పురుషు ...కడు? ఎట్లు వచ్చుచున్నాఁ, డెట్లుపోవు ...న్నాఁడు? భూషణముగారు యూరిలో ...రు. వారి కీసంగతి తెలిసినచో నెట్లుం ...ను? వెన్నుపోయి మేరియాకుఁ జెప్పి ...చో సామె వినిపించుకొనదు. పది ...ందితోఁ జెప్పినచో నల్లరియగును. ...సుంధరమ్మ నల్లరిపెట్టుటకు నాకు శక్తి ...చాలదు. భూషణముగారు రింకెన్నాళ్లకు ...చ్చునో?

దీనికితోడు సింగరవేలునింటివద్దఁ దన పెద్ద చెల్లెలికి జబ్బుగా నుండెను. ఆమె యన్నచో నతనికిఁ బ్రాణము. చెల్లెలి మంచమువద్దనే కూర్చుండును. ఎప్పుడో తెరపిచేసికొని భూషణముగారి యింటికి వచ్చును. ఎప్పుడును మేడమీఁదిగవాక్షములు తెఱచియే యుండును. అతఁడు పలుసార్లు దూరముగాఁ బోయి ప్రహరిగోడపై నిలు చుండి లోనికిఁ జూచెను. గదిలోఁ బురుష వ్యక్తి యొక్కట్లు కనిపించలేదు. ఒక్కొక్కప్పుడు వసుంధర మంచముమీఁద బండు కొనియుండును. మరియొకప్పుడు గదిలోఁ దిరుగుచుండును. తిరుగుచున్నప్పు డెవరి తోడనో మాటాడుచున్నట్లు హస్తాభి నయము చేయుచుండును. ఆ పురుషుఁడు నిలుచున్నచో గవాక్షమునుండి పరులకుఁ గనఁబడిపోవునని నేలమీఁదనే కూర్చున్నాఁడా?

అతని కంఠస్వరము వికృతముగా నున్నది. వాఁడు మనుష్యుఁడా, పిశాచమా? అట్టివాని నెట్లు ప్రేమించినది వసుంధర? అయ్యో! ఇది ప్రేమ యేమిటి? వట్టి కామము.

అట్టి కంఠస్వరముగలవాఁడీ పట్టణములో లేడు. ఏయూరినుండి వచ్చి నాఁడో? వానికి నీమెకు సంబంధ మెట్లు కలిగెను?

వసుంధరయం దట్టి స్వభావమే లేదు. రెండేండ్లుగాఁ బాతెఱుఁగును. ఈ సంఘటనముయొక్క యర్థమేమి?

ఒకరోజు నతని చెల్లెలికి నిమ్మదించెను. అతఁడావాఁడు దీని రహస్యము కను గొనవలయునని తలంచెను. ఒక పెద్ద నిచ్చెన తెచ్చి భద్రముచేసెను. రాత్రిపూట మేడగది గోడ కీనిచ్చెనను వేసి లోనఁ బరీక్షింపవలె ననుకొనెను. తదనుకూలముగ నది చీకటిరాత్రి.

'నేను సింగరవేలును చంపెదను, వాని దుష్ప్రయత్నము మితి మీరి పోవు చున్నది.'

'వాఁడొక పేదవాఁడు. వానిని జంప వద్దు.'

'వాఁ డేమిచేయుచున్నాఁడో తెలియునా? ఒక పెద్ద నిచ్చెనతెచ్చి యీ గదికి వేసి గవాక్షమునుండి యీ గదిలోని వర్తమాన మంతయుఁ దెలిసికొనుటకుఁ బ్రయత్నించుచున్నాఁడు.'

'...డనిమ్ము వానికేమి తెలియును. ...డపోవుచున్నట్లు కనిపించును.'

'...టిమాటలు వినిపించవా?'

'...టలు వానికి వినిపించునా?'

'...కాదు నీవి వినిపించును.'

'...చుచున్నా ననుకొనును.'

'...ప్రసంగములోని నీమాట లెవ్వ గలవరింత లనుకొనరు.'

'వానిని పో! నిన్ను చంపెదనని యెందుకన్నావు! నేను నెమ్మదిగాఁ దలుపుతీసి యెదిరెనా సర్ది చెప్పిపంపించెడివాను.'

'నాకు వానిని జూచినచో నొడలు భగ్గుమని మండుచున్నది. వాని మనస్సులోని యూహ నీకుఁ దెలియదు.'

'నాకుఁ దెలియును.'

'ఇది న్యాయమేనా? వాఁడెవ్వఁడు ...నెవ్వరు?'

'మాకన్నియు న్యాయములే! మా స్వభావములే వేఱు. మా సంఘవ్యవస్థయే వేఱు, వ్యక్తి వ్యక్తి మధ్య భేదములేదని మా సిద్ధాంతము.'

'ఉన్నదని మా సిద్ధాంతము. ఇదిగో! వానిని నిచ్చెనమీఁదనుండి పడఁద్రోయు చున్నాను.'

నిచ్చెన వెనుకకుఁ బడినట్లు, మనిసి క్రింద బడ్డట్లు పెద్ద చప్పుడాయెను. వసుంధర లేచి కిటికీనుండి క్రిందికిఁ జూచెను. చీకటిలో నేమియు గనిపించలేదు.

'వాఁడు చనిపోయెనేమో'!

'దెబ్బ తగులకుండఁ బట్టుకొన్నాను.'

'మంచిపని చేసితివి. వాఁడు చనిపోయినచోఁ బదిమంది మూఁగుట, విచారణ, రక్షకభటు లరుదెంచుటయు నింత గందరగోళమయ్యెడిది.'

'నీదృష్టి లోక వృత్తమునందుఁ జక్కఁగా వ్యాపించుచున్నది. నేనుసంతోషించుచున్నాను.'

'నీవెందుకు సంతోషించవలయును?'

'ఎందుకా? నేను పారలౌకికముగా సర్వవిషయములను బరామర్శించగలను. వలసినచో నాతలివానిని ప్రత్యాకర్షించగలను. మరియు నవసరమైనచోఁ బయథార్థమైన దానిని మీకరచెలె నెక్కువగా భావింపఁ జేయఁగలను. నాకు లౌకిక విషయముల యందలి పరిజ్ఞానము తక్కువ. అది నీకు న్నది. మన మిద్దఱము కలసి లోకమును జయింపగలము.'

'నీకు లౌకికజ్ఞాన మేల లేదు?'

'నేను చిన్నప్పుడే మృత్యువువాతఁబడితిని. నేను చనిపోయి యిప్పటి కెన్నేండ్లు? నీ వయసెంత? ఇరువదికదా? అబ్బో నేను చనిపోయి యిపుటికి పంద్రెండు పదుమూఁడేం డ్లయ్యెను.'

'అప్పటికి నీ వయ ...ంత?'

'ఏమి, పదునా...న్నది. పంచ కావ్యములు పూర్తిచేసితిని. వ్యాకరణము గూఁడ ...ంత చదివితిని. ఇది చదువుచునే వేదాంత శాస్త్రము పూర్తిచేసితిని. అది యట్లు కలిసివచ్చినదిలే! ప్రతిదిన ముదయమున నొక స్వాములవారు నాలుగేండ్లు వరుసగా భాష్యమును పాఠము చెప్పెను. నే నచ్చట పోయి వినెడివాఁడను. ఏదో కుఱ్ఱవాఁడు విననిమ్మని వారూరకుండిరి. నా కెంత మందియో పిల్లలనిత్తుమని వచ్చిరి. కాని బుద్ధిభూములేలుచుండగా కర్మము గాడిదలు కాయుననుదురు, ఇట్లయినది.'

'నన్నేదో నిందించుచున్నట్లున్నావు'

'నిందించుట లే మున్నదిలే! నీ జాతక మటువంటిది. అయిదవ తనము తక్కువ యాఁడుదానిని, ఆయుస్సు తక్కువయయిన మగవానిని కలుపునందురు.'

'నే నయిదవ తనమును మరల సంపాదించితిని.'

'నేను నాయుస్సును మరల సంపాదించఁబోవు చున్నాను.'

'నాకొక విచిత్రమైన యూహ కలుగుచున్నది!'

'యూహ నే నుద్దేశించినదే! నేను సంకల్పించిన యీ యాయుర్దాయము పొడిగింపు యొక్క స్వరూప మెట్టిదియో నీ యయిదవతనము పొడిగింపు నట్టిదియే! నేనొక పిశాచమును.'

'ఎన్నాళ్ళకు నీ నోటినుండి నిన్ను గూర్చిన నింద నీవు చేయుచుండగా వింటిని!'

'దీనికోస మెదురు చూచుచున్నావన్నమాట!'

'నీవు పిశాచమువుకావు. నీవు గొప్ప పండితుఁడవు. నీవు చనిపోవుట లోకము యొక్క దురదృష్టము.'

'కాదోసి వెఱ్ఱిబాగులదానా! బ్రదికి యున్నచో వేయిమందిలో నేనొకడను, అసూయలు, స్పర్థలు. నేను పైకి వచ్చెడి వాఁడ నేకాను, ఇప్పుడు నా ప్రతిభ ముందు లోకములు పట్టవు.

'నేనుపోయి సింగరవే లేమైనాఁడో చూడవలయును.'

'నీవు పోవుటకు వీలులేదు. ఈదీక్ష యింకను పదునేడుదినము లున్నది.'

'ఈలోపుగా మా యన్నగారు వచ్చినచో!'

'బ్రహ్మదేవుఁడు వచ్చినను తలుపుఁ దీయుటకు వీలులేదు.

'వారూరకుందురా? ఊతక లెత్తుదురు'

'నేనే వారి యూతక లెత్తుదును.'

'నేను చాల మంచిపిల్లనందురు. సాధ్వనబిడ్డను, ఇరుగు పొరుగు నన్ను శాంతాదేవి యందురు. నీమూలముగా నే నేమగుదునో తెలియకున్నది.'

'పూర్వ మట్లయితివి. ఇప్పు డిట్లోయగుదువు.'

'సరియే, నీ కిష్టములేదు. వారికి సమాధానముగా నేదియో చేయవలయును. ఊరకే రభస యెందులకు? ఈ పదునాల్గు దినములు నే నెవ్వరికిఁ గనపడకుండుటయే విస్మయముగా నుండును.'

'నేను చెప్పితినిగదా! నీ లౌకికజ్ఞానములోని మెలుకు వాలోచించెదను. రేపు దాని కనుకూలముగాఁ జేయుదము.'

'ఎన్నింటికైన వెంటనే సమాధానములు చెప్పెదవు. దీనికి లేపనియందువేల!'

'ఇదివఱకే చెప్పితినిగదా! ఆ సంగతి నాకుఁ దెలియదు. నీవు మాత్రము దీక్షా దినములు పూర్తి యగువఱకు బయటికిఁ బోవుటకు వీలులేదు. ఇతరులకు సమాధాన మెట్లగునో నీవే యాలోచింపుము. నేను పోవుచున్నాను.'

'ననొక్కత్తెను విడిచిపోవుదువా?'

ఆ గదియంతయు నొక చమత్కార విస్ఫురమధురహాసము నిండెను. ఒక మహాటవిలోని నిత్యమృగయా వ్యాలోలుఁడైన యొక నిషాదయువకుని కల్యాణవేళ వాఁడు తన భార్యతో బ్రథమ సమాగమ దినమునఁ గేళిగా మాటాడుచూ, నడుపులేని యనాగరకమైన క్రూరజంతు కంఠరావ సమ్మిశ్రణ శీలమైన వికటాట్టహాసము నెఱపినట్లుండెను. ఒక పెద్ద కొండలోయలో రివ్వుమని ఝంఝామారుత మటవీకటజలతాంత మధురవాసనా పరీవాహ విభిన్నముగా రొంయ్యిమని రొదచేసినట్లుండెను. వసుంధర మనస్సున కా యట్టహాసము విచిత్రమైన యనుభూతి కల్పించెను. తాదృగట్టహాస సంసూచిత పురుషరమణ కేళీకృత మత్తకాశినీ మనోభావ తర్పణ స్వరూపము స్ఫూర్తిగాఁ గలిగెను. ఉమాకాంతుని ప్రేమ యెదో సన్నని సెలయేటి సొన్నరి నీటిజాలులోఁ జిలుమీనుల కదలికవలె దర్శనరమణీయముగా నున్నది. ప్రవాహవేగతాడిత రోధోనిబిడ డిండీర విమలాట్టహాస రమాబంధురవర్ణానది యందలి జలపుపోరాటము వలెలేదు. చెఱువులో నిశ్చలమయిన సరోమధ్యమున నొక తామర పూవున్నది. మహాప్రవాహమధ్యమున నిత్యతరంగ తాడిత పూర్వ పశ్చాచ్చాలన ధృతపత్త్రాగ్రయైన మరియొక తామరపూవున్నది. తొలిదానిదల పంతరాంతరమున జీర్ణించిపోవుచున్నది. మలుదాని వలపు చిన్ని గుట్టలవలె లేచుచు పడుచున్న తరంగములమీఁదఁ జిఱునావవలెఁ బ్రయాణించుచున్నది. ఆ కడపున, కాయొడ్డిగిలుటకు నిత స్తత ప్రధావనము, పతి గాఢపరిష్వంగము నిరాపత్కమని తెలిసికొనిన వేళఁ గలిగిన మహానంద మధుర హేలా కిలికించిత రామణీయకము దీని కున్నది, దానికి లేదు. చెఱువులోఁ గ్రొత్తగా నొక తమ్మిపూవు పూచినది. వెంటనే వేసఁగి యందుకొన్నది. చెఱువు దృష్టమత్స్యపృష్ఠమైనది. ఆ పూవు కాడయే నిలువలేదు. దీని కెవరు కారణము? సూర్యుని నిందింతువా? అది పూచినవేళను నిందింతువా! ఆ నట్టనడిమి వేసఁగిలో రోహిణి యారంభించిననాఁడు విపరీతమైన మహావర్షము కురిసినది. ఈ వర్షము కృతకము. చెఱువు తబకలాడినది. ఈ మహాగ్రీష్మమధ్యసమయ పతిత తీవ్ర వర్షధారలు తద్బిసినీకొంతకుఁ బరిష్వంగ యోగ్యములా? ఆస్వాద మధురములా? ఏల కాదు?

సింగరవేలు చావుతప్పి కన్ను లొట్టవోయి కుంటుకొనుచు నా యర్ధరాత్రమునఁ దన యింటికిఁ బోయెను. ఆ చీకటిలో నతఁడు నిచ్చెన రెండు కాళ్లను బట్టుకొని యెక్కిన చేతులను లీలగాఁ జూచెను. తరువాత వాని కనులకు నమ్మకము లేదు. ఆ చేతులం నాల్గుగజముల పొడుగు సాగినవి. సాగినవా, లేదా? అవుననుటకు వీలులేదు, కాదనుటకును వీలు లేదు. చీకటియగుట మూలమున విస్పష్టత లేదు. తాను పడిపోవుచుంటి నను భయములోఁ గన్ను చెదరినదేమో! తా నించుమించుగా నంతటి నిచ్చెనయు పై భాగమున నుండెను. ఆ యెత్తునుండి దభేలునఁ గ్రిందఁ బడెను. ఏమి యదృష్టము! తా నచ్చటనున్న గడ్డికట్టలమీఁదఁ బడెను. లేనిచో నడుమో కాలో విఱిగియుండును. ఇప్పటికే యొడలంతయు శిథిలబంధమయ్యెను.

అంతదొంగగాఁ జూచుట యెందులకు? రేపు పట్టపగలే నిచ్చెన వేసికొని చూతును. ఆ చేతులు పొడుగో పొట్టియో విస్పష్టముగా నే కనిపించును, మరియొక పనిచేయ నెంచినాఁడు. నిచ్చెనయొక్క వాసముల చివళ్లకుఁ దాళ్లు కట్టి మూఁడవ యంతస్తునున్న పిట్టగోడ సందులలోఁ బోసి బిగించును. నిచ్చెనను ద్రోసినను దాను క్రిందఁ బడఁడు. ఎట్లైనను మరల వాఁడు లేచి సుఖముగాఁ దిరుగుటకు రెండు దినములయిన పట్టును.

గడ్డిమేటిమీఁదఁ బడినప్పుడు గూడ నింత దెబ్బ తగులుట యెందులకు? ఇది క్రిందఁ బడుటవలనఁ గలిగిన బాధ కాదు. తన్నెవరో సంధులందుఁ దెలియకుండఁ గ్రుమ్మిన ట్లున్నది.

కడచిన వారము దినములు తన చెల్లెలికిఁ దాను పరిచర్య చేసెను. ఈరెండు దినములా మె యన్నకుఁ బరిచర్యచేసెను. సింగరవేలున కా చెల్లె లన్నచోఁ బ్రాణము. ఆమెతోఁ జెప్పకుండ నతఁడు దాచునది లేదు. కాంగ్రెసునాయకులు చేసిన తప్పులన్నియు నామెకుఁ జెప్పును. భూషణమునింటిలో జరుగుచున్న చమత్కారము లన్నియు నామెకుఁ దెలియును. ఆమె యిట్లన్నది: 'అన్నా! నీవు వారియింటికిఁ బోవద్దు. భూషణముగారు వచ్చిన తరువాత వెళ్ళుదువుగాని. ఆమె యెట్టిదైనచో మన కేమి? అదియుఁగాక నిజముగా వాఁ డెవఁడైన రాక్షసుఁ డేమో!'

సింగర: ఇది యిరువదియవ శతాబ్దము. నీవు సింగరవేలు చెల్లెలవు. నిజముగా రాక్షసులు లేరు. దయ్యములు, పిశాచములు మొదలైన సర్వమును గల్పనలు. ఆర్యులు ద్రావిడులను రాక్షసు లని కల్పించిరి. మన మందఱము ద్రావిడులము. మనలనే రాక్షసు లన్నారు. బ్రాహ్మణు లందఱు నార్యులు. శశీ! ఈదేశమున మన కెంత యన్యాయము జరిగినదో చెప్పలేము. అందుకనియే భూషణమునింటిలో నేను సేవకుఁడుగాఁ గుదిరినది. ఈబ్రాహ్మణులమీఁదఁ బగ తీర్చుకొనుటకు!

శశి: భూషణముగారు బ్రాహ్మణు లేమిటి? మనము హరిజనుల మేమిటి? ఇతరుల విషయములో వారు బ్రాహ్మణులు, మనము హరిజనులము. మనలో మనము వర్ణవ్యవస్థ నతిక్రమించిన దేవతలము. భూషణముగారి విషయములో నీ కీ భేదబుద్ధి యుండుట బాగుగా లేదు.

సింగర: స్త్రీలును చదివెదరు, పురుషులును చదివెదరు. స్త్రీలకువచ్చు భావములు వేఱు, పురుషులకు వచ్చు భావములు అవే. ఏదియయినను విషయమునంత స్వచ్ఛముగా నమ్మరాదు. ఎంత మాటినను, ఆయనభావము లెట్టివైనను, మనతోఁ గలసి యున్నను వారు బ్రాహ్మణులే! ఒక్క విషయములోఁ జూడుము. ఆయనయు నేనును గలసి పలుసార్లు పెద్దబ్రాహ్మణుల యింటికిఁ బోయితిమి. వా రతనిని చావడి లోనికిఁ దీసికొనిపోయిరి. నన్ను వాకిట నే నిలఁబెట్టిరి.

శశి: ఇది వారి తప్పగాని భూషణము గారి తప్పు గాదు.

సింగర: మరి వసుంధర విషయములో నేమి చేయుమందువు?

శశి: అన్నా! నాకు సు పదునాలేండ్లు. నాకు వివాహ మెప్పుడు చేయుదువు?

సింగర: ఎవఁడైనను బ్రాహ్మణుఁడు నిన్ను పెండ్లియాడవలయును. అది మనకు గొప్పగా నుండును.

శశి: వా రార్యులు, మనము ద్రావిడులము. వారు దేవతలు, మనము రాక్షసులము. వారితో మనకుఁ బెండ్లి యెందులకు? అది గొప్ప యేమిటి? వారి యందేమో కోపమును, మరల వారి పొత్తునందాధిక్యమునా?

సింగర: నీమాటలు నాకు నచ్చుట లేదు. అది యంతే!

అని వెడలిపోయెను. మఱునాటి మధ్యాహ్నము సింగరవేలు రెండవ యంతస్తుపై డాబామీఁదికిఁ బోయి త్రాళ్లు బిగించుచుండెను. పైనుండి యెవరో తన్ను త్రోయుచున్నట్లనిపించెను. అత్రోయుట గట్టిగాఁ ద్రోసినచోఁ బడిపోయెడివాఁడు. మొన్న టిదబద్ధము, నేటిది నిజము నయ్యెడిది. మానిసి తాఁకినట్లు లేదు. త్రోసి నట్లున్నది. ఎవరును తాఁకకపోయినచో దాను తూఁగినట్లుండవలయును. కాని త్రోసినట్లున్నది. ఇతర కరస్పర్శ లేకుండఁ ద్రోసిన ట్లెట్లుండును? ప్రత్యక్షమునకు నప్రత్యక్షమునకుఁ గల యంత దవ్వు కనిపించుచుఁ గనిపించుటలేదు. ఇంతలో నతని యింటినుండి యొక కబురు వచ్చెను—ఉన్నట్లుండి తన చెల్లెలు విలుచుకొని పడిపోయినదని. ఇంటికిఁ బోయినంతనే చెల్లెలు స్మృతితప్పి పడియుండెను. ఇరుగు పొరుగువారు వచ్చి మొగమునందు నీళ్ళు చల్లుట మొదలైన యుపచారములు చేయుచుండిరి. వైద్యుని బిలుచుకొని వత్తుమన్న నే వైద్యుఁడును దమ పేటలోనికి రాఁడు. వచ్చినచో వారి కిచ్చుకోను లేదు.

కొంతసేపటికిఁ జెల్లెలికిఁ దెలివచ్చెను. వివరిదారిని వారు పోయిరి. ఆనాటి రాత్రి యన్నాచెల్లెండ్రు మాటాడుకొనదొడఁగిరి.

సింగర: నేను సరిగా నిచ్చెన వేయుటకుఁ ద్రాళ్ళు కట్టుచున్నాను. నీవు స్మృతి తెలియక పడిపోయితి వని వార్త వచ్చినది.

శశి: వాఁ డెవఁడో రాక్షసుఁడు. వాని జోలికిఁ బోవద్దు.

సింగర: నీవు పడిపోవుటకును, వాఁడు రాక్షసుఁ డగుటకును సంబంధ మేమి?

శశి: ఆ సమయమే సంబంధము.

సింగర: అది సంబంధము కాదు. సంబంధమని యనుకొనుట.

శశి: కావచ్చును, కాకపోవచ్చును. ఇచట మన మనుకొనుటకు వీలున్నదా, లేదా?

సింగర: ఇదివఱకు నాతో నిట్లు వాదించెడిదానవు కావు. అది యొక చమత్కారముగా మాటాడుచున్నావు. నే నన్న సిద్ధాంతముల కెప్పుడు నెదురుతిరిగెడిదానవు గావు. నిన్న బ్రాహ్మణుల విషయములో నెదురు మాటాడితివి. నేఁ డా కాశి పోశాలికథకు దీనివలన నది జరిగినట్లుగాఁ జెప్పుచున్నావు. నీ పద్ధతి బాగుగా లేదు.

శశి: పరేగాని యీ నిచ్చెనమీఁద నే నెక్కి చూచెదను, నీవు వలదు.

సింగరవేలు పాలిక యేండ్లు పరమాధునాతన భావవాహినిలో మహామస్నుఁడైనాఁడు. ఈయొక్క పరిస్థితి వానిని తబ్బిబ్బు చేసినది. ఏది లేదని తాను పలువిషముల, పలు చోట్ల, పలుమందివలన వినెనో యది యున్నదేమో యన్న యనుమానము కలుగ నారంభించెను. కాదని వేయిసార్లు త్రోపిజెను. కాదని వేయిసార్లది మరల తలమాపెను. ఇది యిట్లుండగా నాల్గుదినములు శశికి, సింగరవేలునకు నెవరుపోయి చూడవలయునన్న వివాదము తెగలేదు. ఆమెకుఁ జెప్పకుండ సింగరవేలు పోయి చూడరాదా? అంత నిద్దా కలవాఁడు తానేల సాహసము చేయరాదు? ఇది భయమా? వానికి భయములేదు, ఈ భయము రెండు కత్తులు. మొదటిది శరీరమునకేమైన నాపద కలుగునేమో యన్న స్థూల విషయము. తన మేనికిఁ, దన జీవికకు, సంఘములోని తన పరిస్థితికి దెబ్బ తగిలిపోవునేమో యన్నది స్థూల భయము. సూక్ష్మమైన భయము రెండవది. ఆ పైఁ జెప్పినవానికి వేనికిని నష్టములేదు. అప్పుడు భయము వేయును. ఏ విషయములోఁ దన కపకృతి జరుగుననియా భయము? ఆ నష్ట మిదమిత్తమని చెప్పరానిది. శరీరమునకు నొకానొక దాసఁగు పొసగునన్నచో నతఁడు లెక్కచేయఁడు. ఆత్మకు నిది యపకార హేతువనియా? ఆ యాత్మ యొక్క స్థితినిగుఱించి తా నెప్పుడాలోచించనే లేదు. ఆ యాత్మ యనునది లేదనియే! ఈ కనిపించని దానినిగూర్చిన భయ మెందులకు? అది భయమే కాదందుమా? కానిచోఁ దాను శశికిఁ జెప్పకుండఁ బోయి యేల చూడలేదు? శశియందలి ప్రేమచేత నామెకుఁ జెప్పకుండఁ జేయఁ డందుమా? ఆ ప్రేమకు దీనికి నెక్కువ సంబంధమున్నట్లు కనిపించదు. నాల్గు దినములు తర్జనభర్జనము లయిన తరువాత నీ విధముగా నిర్ణయించుకొనిరి. శశియు సింగరవేలు నిద్దఱును బోవుదురు. శశి నిచ్చెన మెట్లెక్కి చూచును. సింగరవేలు క్రింద నుండును. ఆమె పడకుండఁ బట్టుకొనును. నిచ్చెనను బిగించి పట్టుకొనును. వాఁడు రాక్షసుఁ డయినచోఁ దన బల మేమి చాలును? ఎంత రాక్షసుఁ డైనను శశి యెక్కిన నిచ్చెన వెనుకకుఁ ద్రోయఁడు. అరే! స్త్రీ గదా! అందులోఁ జిన్నపిల్ల గదా! అందమయినది గదా! వాఁడు క్రిందికి ద్రోయఁడు. స్త్రీలయందు గౌరవము చూపవలయును గదా! ఎవఁడైనను వారియం దెక్కువ మార్దవము నెఱపును. ఇది నాగరకతా లక్షణము. ఆ రాక్షసునకు నాగరకత యేమి తెలియును? అతఁడు రాక్షసుఁ డేమిటి? వాఁ డెవఁడో పురుషుఁడు. నిద్రాహారములు లేకుండ, స్నానపానములు లేకుండ నిన్నాళ్లా యిద్దఱా గదిలో నెట్లుండిరి? ఇది యేమి కాముకీకాముక భావము.

ఇది తద్భావము కానే కాదేమో మరి! యింకేదియైన విషయమేమో! లోపల నేవైన బాంబులు చేయుచున్నారేమో! ఇది యొక రహస్య రాజకీయపక్షమేమో! వసుంధరను గూడఁ గట్టుకొని యెవఁడో విప్లవకారుఁడు చేయుచున్న యుపద్రవమేమో! పరదేశములనుండి తావ్రుసు లనే కోపకరణములను దెచ్చుచుందురు. నిర్జలీకృతములు, ఘనీభవితములు నాహారపదార్థములు కలవు. వానిని తినుచుండియుండవలయును. వారికి స్నాన మక్కఱలేదు. నెలలు తరబడి స్నానము చేయరు. వస్త్రములు మలినములైనవన్న విచార ముండదు. చలి దేశములలోని వారికి వస్త్రమాలిన్యము పట్టదు. వింధ్యపర్వతమునకు నుత్తరమున జనులకు నెండయు సుఖపానములుగా నుండును. సహ్యములుగా నుండును. గుండ పిండి యొండవేసినచోఁ బదినిమేషములలో నారును. ఇచ్చట నధ్రత నెక్కువ. ఆచార మెక్కువ. శశి యీమాటలు వినుచు 'నందుకనియే దక్షిణదేశమందలి బ్రాహ్మణులకు నుత్తరాహులకంటె నాచార మెక్కువ' యన్నది. అన్నయుఁ జెల్లెలును ఉత్తరదేశమంతయుఁ దిరిగి వచ్చినవారు. కాని యీమెకు విషయము నిట్లు విభక్తముగాఁ జూచు నేర్పెక్కడిది? మొత్తానికి శశికి, పూర్వ పోయినప్పటినుండియు, నొక విచిత్రముగా మాటలాడుట యలవాటైనది. కొన్ని క్రొత్తమాటలు మాటాడుచున్నది. ఆ భావములతో సింగరవేలు నకుఁ బరిచితి లేదు. వానికిఁ దెలియుటయును లేదు. ఆమె యట్టి మాటలు మాటాడి నవ్వు డాతఁ దుదాసీనభావ మవలంబించుచుండెను.

నిర్ణయమైనది గాని వేళ నిర్ణయము కాలేదు. పవలా, రాత్రియా? పవలని సింగరవేలు. రాత్రి యని శశి. శశికిఁ బదునాఱేండ్లు. అన్న యే దన్నచో దానికి వేఱే తిరుగులేని శశి యీ సందర్భములోఁ బ్రతి విషయమునందు నన్నగారి మాట కెప్పుడు నెదురే! ఎదురగుటయే కాదు, దానికి సింగర వే లోడిపోవుటయును.

'నీ మొగము నీకుఁ దెలియదు' అని పూర్వమువలె నన్న నోటివెంట నిప్పుడా మాటలు వచ్చుటలేదు.

ఆనాఁడు గ్రుడ్డివెన్నెల. రాత్రి ఎనిమిది తొమ్మిది గంటల ప్రాంతమున జరగ్రాహమయ మగును. ఇరుగులో నొక మేలున్నది: మేరియా చూచినచో, మరి యితరసేవకు లెవరైన చూచినచో 'నిచ్చెన యెందుకు? ఎక్కుట యెందుకు?' అని యందురు. ఇన్నాళ్ళనుండి యీమె బయటికి వచ్చుట లేదుగదా; మేరియాకా ప్రసక్తియే పట్ట దేమి? వసుంధర యేమైనదన్న జోక్యమే లేదే! ఆమె చాల విచిత్రమైన మనిసి; తాను భూషణుని వివాహము చేసికొన్నది. భోగము ననుభవించుచున్నది. తన చీరలు, తన వాహ్యాళి, తన చదువుకొనుటలు, మరి యొక్క విషయము పట్టించుకొనదు. అది నాలుగు సరిగానున్నచో మరియొక జోక్య మక్కఱలేదు. ఏమిటో యొద్దు మొద్దు స్వరూప...?

అన్నా చెల్లెం డ్రిద్దఱు బయలుదేఱిరి. భయములేదని యన్న పదిసార్లు చెప్పెను. 'ఏమియు భయములే' దని యామె బదులు చెప్పుచుండెను. చంద్రుఁ డస్తమింపఁ బోవుచుండ నిచ్చెన యెత్తిరి. దాని చివరకట్టిన త్రాళ్ళు పైపిట్టగోడ గూళ్లలలో బిగింపబడియున్నవి. 'ఒకవేళ లోపలివాఁడు నిచ్చెనను ద్రోసినచో నిచ్చెన పట్టు వదలవద్ద'ని శశితో నన్న చెప్పెను. ఆమె 'సరే' యనెను. నిచ్చెనను బట్టుకొని సింగరవేలు నిలుచుండెను. ఆమె యెక్కఁబోవుచుండెను. అప్పుడు సరిగా సింగరవేలు 'నీవు వలదు, నేనే యెక్కెద' ననెను. అనుచు నతఁ డద్దముగాఁ జాచినచేయి త్రోసివేసి శశి యెక్కుచుండెను. నిచ్చెన పట్టుకొని నిలుచున్న సింగరవేలు ప్రేలు వణకెను. అతని గుండెలో గుబులు పుట్టెను. శశి పైకి వెళ్లినది. గవాక్షమునుండి చూచుచున్నది. నిచ్చెన నెవరు త్రోయలేదు. శశి నవ్వినట్లు వినిపించుచున్నది. నిచ్చెన యదుదాటు గజముల యెత్తున్నది. చీకటిలోఁ గనిపించుటలేదు. పైన శశి చీకటిలో నొక చీకటి ముద్దయా? ఆ చీకటి ముద్దయే బయటనున్న దానికంటెఁ దక్కువదైన నల్లదనముగల వెఱచీకటినుండి విభిన్నముగాఁ గనిపించుచున్నది. నక్షత్రముల వెలుఁగు చీకటిలో వ్యాపించి దానిలోని భిన్నచ్ఛాయలను భిన్నముగా నిరూపించుచున్నది. సింగరవేలునకు మాటలు వినిపించుచుండెను. లోపలినుండి మాటాడుచున్న మాటలు వినిపించుటలేదు. శశి యనిన మాటలు వినిపించుచుండెను—'నే నొక్కతె నే కాదు. మాయన్న కూడ వచ్చెను.'—'మీకుఁ దెలిసినచో సరే.'— 'ఆయన యెవరో నన్నడుగవద్దనెదవా?' ఆయన మాటాడఁ డేమి?'—'విద్యుద్దీపము వెలిఁగించుము. నా కాయన మొగము కనిపించుట లేదు.'—'సరే! రేపు మరల వచ్చెదను.'

శశి క్రిందకు దిగి వచ్చెను. అన్న పరిద ప్రశ్నలు వేసెను. ఆమె యొకదానికిని సమాధానము చెప్పలేదు. ఇద్దఱు నింటికిఁ బోయిరి.

## గ్రంథ పరిచయము

### ఆయురారోగ్య విజ్ఞాన పరిణామము

రచయిత:- కృషీవల ప్రకాశకులు:- ఆధునిక వాఙ్మయకుటీరము నెం 22 దివాన్ రామయ్యంగారి రోడ్డు వేపేరి మద్రాసు 7 వెల: 10 అణాలు.

ఆదిమ మానవులకి కలిగిన అనుభవాలవల్ల, ఏర్పడిన అలవాట్లు కాల క్రమేణా పెరిగిన అద్భుత కథలుగానూ, మంత్ర తంత్రములుగానూ, మతాలు గానూ మారి నట్లే వారు తమ అనుభవాలను విమర్శనాదృష్టితో చూసి, ఆలోచించగా వచ్చిన ఫలితాల మీదనే విజ్ఞానం శాస్త్రాలన్నీ నిర్మించబడినవి. మానవసమాజం తన నిత్యానుభవంలో అనేక వ్యాధులకు లోనై వాటినుంచి రక్షించుకొనటానికి అవసరమైన సూత్రాలను తీవ్ర కృషిచేసి కనుగొన్నది. ఈ పుస్తకం మానవుల ఆరోగ్యసూత్రం పరిజ్ఞానం ఏవిధంగా అభివృద్ధి చెంది సంపూర్ణవికాసం చెందినదీ చాలా బాగా వివరించినది.

ప్రాచీనమైన అస్సీరియా సామ్రాజ్య కాలంలో అమలు జరిగిన ఆరోగ్యసూత్రాలే ప్రస్తుతంముస్లిం, క్రైస్తవమతాల్లో ప్రవేశించి అనుసరించబడుతున్నవి. క్రీ. పూ. 1500 నాటికే ఆయుర్వేదంలో ఆరోగ్యశాస్త్రం (వ్యాధి నివారణ, దేహ పాటవ రక్షణ) ఒక ముఖ్యాంగంగా ఉండేది. నగర పారిశుధ్యము, వ్యక్తిగత పారిశుధ్యం మొదలైన వాటిలో అవలంబించబడ్డ పద్ధతులు, శాసనాలు ఏవిధంగా ఉపేక్షించ బడినదీ తెలుసుకుంటే మనప్రజలు ఇకముందు బాగుపడటానికైనా పట్టుదలను తెచ్చుకుంటారని ఆశించవచ్చు. 500 ఏళ్ళ కిందటి వరకూ యూరపు మతోద్రేకాలకే ప్రధానస్థానం ఇచ్చి ఫ్యూడల్ విధానంతో సతమత మవుతున్నప్పటికీ వ్యాధుల నివారణకు, ఆరోగ్య సూత్రాల అనుసరణకు అక్కడ మహింపబడ్డ శ్రద్ధ ప్రశంసనీయంగా ఉన్నది. అదే క్రమక్రమాభివృద్ధి పొంది ఇప్పటి శానిటరీ సైన్సు, హైజన్ లుగా ప్రవర్తించిన నైనం, అందరూ చదవతగి ఉన్నది.

సోవియట్ యూనియన్‌లో 1918లో దేశారోగ్య పరిపాలకవర్గం (కామిస్సారియట్ ఆఫ్ పబ్లిక్ హెల్తు) ఏర్పడి 10 సంవత్సరాలలో సాధించిన అపూర్వ విజయాన్ని గ్రంథకర్త విజ్ఞులందరితోపాటు ఎంతో ప్రశంసించాడు. ఆరోగ్యదృష్టితో ఎంతో వెనుకబడివున్న మన దేశం పబ్లిక్ హెల్తు కామిస్సారియేట్‌ని ఆదర్శంగా తీసుకోటం అవసరం. ఒక దేశంలో వ్యాధి నిరోధానికి, ఆరోగ్య, జీవితభీమాలు, సాంఘిక వ్యవహారాలలో ఆరోగ్య సూత్రాలకు ప్రాధాన్యత. ఇవ్వటం అవసరమైనట్లే అతి శీఘ్ర ప్రయాణ సాధనాలు ఏర్పడి, దేశదేశాలకున్న హిత సంబంధాలు ఏర్పడిన ఈ రోజుల్లో అంతర్జాతీయ సహకారంకూడా అవసరమే. దీనికి సంబంధించిన ఏర్పాట్లను; ప్రపంచ ఆరోగ్యసంస్థను కూడా గ్రంథకర్త వివరించటంవల్ల తాను పూనుకున్న పనిని సమగ్రంగా నెరవేర్చాడని చెప్పవలసి వున్నది.

### భారత స్వరాజ్యసమర చరిత్ర

రచయిత: శ్రీ వెలిదండ శ్రీనివాసరావు, ప్రకాశకులు: కవితిలక గ్రంథమాల, బెజవాడ. వెల: 12 అణాలు.

మన దేశప్రాచ్యచరిత్రను పురాణాలు, ఇతిహాసాలు వర్ణిస్తున్నవి. తరువాతి చరిత్రను అనేక చరిత్ర గ్రంథాలు వివరించినవి. కాని కాంగ్రెసు అధ్వర్యాన జరిగిన శాంతి సమరచరిత్రను సామాన్యులకుకూడా అందుబాటులో వుండేటట్లుగా, సుబోధకంగా వుండేట్లుగా చెప్పేందుకు తగిన పఠనీయ గ్రంథాలు లేవనీ, ఆ కొరతను తీర్చటానికి ఈ పుస్తకంలో ప్రయత్నించానని గ్రంథకర్త మనవిచేసుకున్నాడు. చర్చలు, ఉపన్యాసాలు, తీర్మానాలతో హడలెత్తిపోయే సామాన్యపాఠకులకు ఏ విషయానికి ఆ విషయం తుంచినట్లుగా స్పష్టంగా చెప్ప ప్రయత్నించిన ఈ పుస్తకం ఆకర్షణీయంగానే వుంటుందని చెప్పవచ్చును.

మొత్తం 68 పేజీల్లో ముఖ్యాంశం ఒక్కటీ లోపించకుండా, అవసరమైనప్పుడు 'ఎంగిండియా' 'హరిజన్' ...లైన పత్రికల్లో గాంధీజీ వ్రాసిన ...యాలను ముఖ్యమైన ఉత్తరప్రత్యుత్తరాల సారాంశాలను చేర్చి శాంతి సమర చరిత్ర అంతటినీ విశదీకరించిన గ్రంథకర్త ప్రశంసనీయుడే. ఈ చరిత్రకు అనుబంధంగా 18 పేజీలలో గాంధీజీ సిద్ధాంతాలు చేర్చబడినవి. సమస్యలపట్ల గాంధీజీ కనపరచిన 'బేసిక్ ఎప్రోచ్' (మూల కారణ పరిశీలన) స్వీకారయోగ్యంకాదని నిర్ణయించిన కాంగ్రెసు అధిష్ఠానవర్గానికి, ఆసూత్రాలను విస్మరిస్తే గాంధీజీ నిర్మించిన రామరాజ్యం కూలిపోగలదని గ్రంథకర్త హెచ్చరిక చేస్తున్నాడు.

### జగద్గురు యోగానుభవ ప్రచురణలు

కల్యాణాశ్రమ స్థాపకులు యోగి టి. వి. నారాయణరావుగారు రచించిన 'జగద్గురు' యోగానుభవ ప్రచురణలు కోరిన వారికి ఉచితముగ పంపెదరట. వలసిన వారు యోగిగారి పేరను, రామలింగేశ్వర ప్రెస్, వరంగల్ పోస్టు, హైజాం హైదరాబాదు వ్రాసుకోవలెను.



# స్వర్గానికి నిచ్చెనలు

కవిసమ్రాట్:

## శ్రీ విశ్వనాథ సత్యనారాయణ

౬

రోజాలు కడచిన కొలది సింగరవేలునకు కోపము వచ్చుచుండెను. పైగా నెన్నిరోజాలు గడచినవి? మూడు రోజాలు. ఆ మూన్నాళ్లు సింగరవేలునకు మూర్ఛ దినములవలె నున్నవి. నాల్గవనాటి రాత్రి శశి బయలుదేఱుచుండగా దానితో వెంట బయలుదేఱలేదు. తాను రాదలచుకొన్నట్లు లేదు. శశి యతడు వచ్చుటయు రాకపోవుటయు బట్టించుకొన్నట్లే లేదు ఆమె మురిగిలి దాటి పోయిన తరువాత నే మనుకొనెనో, బయలుదేఱిపోయెను.

ఈ మూడు దినములనుండి శశి నిచ్చెన పైనుండి యెవరితోనో మాటాడుచునే యుండెను, ఆ విన్న మాటలనుబట్టి సింగరవేలు చేసికొన్న యర్థమిది. ఆలోపల వసుంధరతోబాటు మరియొక పురుషు డున్నాడు అతడు పసునా పెంప్ల వపుషుడు (?) అతడెప్పుడు తల యెత్తడు చీకటిలోననే కూర్చుండును. వసుంధర యే సమాధానము చెప్పినను నతని నడిగియే చెప్పును. వసుంధర తలయు, కొప్పులును, జీర్ణయు మాసినవి. ఆమె కన్నుమక్కు అలేదు. నీళ్ళక్కఱలేదు నిద్రయక్కఱలేదు. ఆమెకు గోపము వచ్చినచో నెంత పనియైనను జేయగలదు. అందుచేత నామెయిష్టము లేనిది లోనికెవ్వరును బోరాదు. పోబోయినచో దనకు జరిగినట్లే జరుగును. ఇది యంతయు రహస్యము. తెలిసినవాడు పరులతో జెప్పినచో వాని కేదియో కీడు మూడును. ఎవరెట్లూహించుచున్నారో యామెకు దెలియునట!

'తెలియగ దగిన దంతయు సింగరవేలునకు దెలిసెను, ఇంక నేదియో తెలియవలయును' నని యతడు శశి నడుగును. 'అన్నియు నీకు దెలిసెను, ఇంక నేమి చెప్పవలయును?' నని శశి యనును. చివరకు శశి యిట్లన్నది. 'నీ కెంత తెలియునో నాకు నంతే తెలియును. భేద మేమనగా నేను కనులతో జూచితిని నీవు చూడలేదు. కనులతో జూచినగాని తెలిసినట్లు కానకపోవుట మానవుని లక్షణము అది వాని యజ్ఞానములో భాగము'.

నాల్గు దినములలో శశి పెద్ద వేదాంతిని అయినది.

నాడట్లు సింగరవేలు శశి నెంటబడి పోయెను ఆమె వెనుతిరిగి చూడలేదు. ఆమె నిచ్చెన యెక్కుచుండెను. నేను తిరిగి యున్నతో (?) ననెను. 'నే నిచ్చెన లోనికి బోదును, నేను తిరిగి దానిచో నీవు తిరిగి యింటికి బొమ్ము. లోపలికి వచ్చుటకు బ్రయత్నము చేయవద్దు. చేసినచో నాపద సంభవించును. వసుంధర నిన్ను చావకు చంపలేదు (?). ఈసారి యతడు నామెమాట వినడు. పైగా వారికి నీవు చనిపోవుట యిష్టము ఈ రహస్యము నీ విం కెవరికైన చెప్పుదువేమో యని వారి భయము. నీవు చెప్పనన్నన్ను నీకు బ్రాణాపాయము లేదు. చెప్పినచో నిన్ను వారు చంపుదురు' సింగరవేల తడెవ్వరని యడిగెను. సమాధానము లేకుండ శశి నాల్గుమెట్లెక్కి, తలవంచి 'యన్నా! నిజముగా నాకును తెలియదు. నేను లోపలికి వత్తునా యని నిన్న నడిగితిని. వసుంధరమ్మ సరే నన్నది. అతడు నేడు కాదు రేపనెను. అత డెవరో తెలిసికొనవలయు ననియే నేను లోపలికి బోవుచుంటిని నీవుమాత్రము తొందఱపడి యే పనియు జేయవద్దు. నామీద నొట్టు' అని యెక్కి పోయెను పైనుండి శశి 'రానా' యని యడుగుటయు, లోనుండి యెవరో చేతులు చాచి చేదుకొనుటయు చీకటిలో గనిపించెను సింగరవేలు చూచెను. ఆచేయి యాడచేయివలె గనుపించలేదు అది మగచేయి (?) అంత చీకటిలో నంత విస్పష్టముగా దెలియుట యెట్లు? శశి లోనికి బోయెను. సింగరవేలు నిలుచుండి నిలుచుండి కాళ్లు గుదులు పట్టెను. ఇంక రాదు వెడలిపోదమని యెప్పటికప్పుడు, మరి యైదు నిముసములు చూతమనియెప్పటికప్పుడు! రెండుజాములు కొడిగూసెను. అతడచ్చటనే కూర్చుండి కొంతసేపు కునికిపాట్లు పడి ప్రక్కనున్న పంచాలో నిదురపోయెను.

తెల్లవారినది. సింగరవేలునకు మెలకువ వచ్చుటయు, గ్రామాంతరమునుండి తిరిగి భూషణము వచ్చుటయు నొక్కసారిగా జరిగెను. భూషణము కనిపించినంతనే 'వసుంధరయు, శశియు' నని చెప్ప నారంభించుట యతనికి గండూషమయ్యెను. వెంటనే యతని నెత్తిమీద నెవ్వరో మొత్తిన ట్లయ్యెను. రాత్రి శశి చెప్పినమాటలు వెంటనే జ్ఞప్తికి వచ్చెను. అది నిజమే యనుకొనెను. అదివఱకెన్నడు స్థూలభయముయొక్క స్వరూప మెఱుగని యతనికి స్థూలభయ మంకురించెను. ఎదురుగా వచ్చి కనులకు గనిపించుచున్న వ్యక్తివలన భయపడినచో నది స్థూలభయము. వీ డెవడో కనిపించడు. ఇది స్థూల సూక్ష్మ భయముల రెంటియొక్క కలయిక ఈ భయమునకు, నిచ్చెనను దూరముగా ద్రోసిన చేతులవంటి చేతుల కలయికకు బరస్పరమైన సంబంధ మేదో యున్నది అవి చేతులు. చేతులు కావు. ఇది భయము భయము కాదు. ఆ చేతులు ప్రమాణము నతిక్రమించి దీర్ఘీకృతములైనవి. ఈ భయముకూడ లౌకికమైన ప్రమాణమును దాటి యతిశయించి యున్నది. భూషణము 'రాత్రి యిచ్చటనే పండుకొంటివా?' యనెను.

'మీ రూరిలో లేరు. ఇంటికి గాపుదలకోసము పండుకొంటి' నని సింగరవేలు చెప్పెను తన జీవితములో నతడు చెప్పిన మొదటి యబద్ధ మిది. రెండేండ్లలో భూషణమును మీరని గౌరవించిన దిది మొదటిసారి. భూషణ మింటిలోనికి బోయిన తరువాత సింగరవేలు తా నింటికి బోదమనుకొనెను. తిరిగి పోయి నిచ్చెన వంక జూచెను. అది యట్లే యున్నది. ఎవరైన ననుమానింతురేమో యని దానిని తీసి యా గోడకు సంబంధము లేనిచోట బెట్టెను

ఇంటికి బోవుచుండెను. ఎవరైన ననుమాన పడినచో దన కేమి? ఆ యనుమానమునకు వీడు హేతువయ్యె నని యతనికి గోపము వచ్చునేమో! 'వాడన్నచో నా కేమి భయము' అని సింగరవేలు నిలువ ద్రొక్కుకొనెను. మరల తా నబద్ధమేల చెప్పితి నని విచారించుకొనెను. తాను భయపడెను. అందుచేత నా సంగతి దాచవలసి వచ్చెను. భూషణమునకు సమాధానముగ నది కాకుండ నిం కేదియో చెప్పవలయును, అప్పు డేది తోచినది చెప్పెను. కనుక నబద్ధము భయమునుండి పుట్టును. నిజమే, తాను భయపడెను,

భూషణముగారు వచ్చిరి. ఇంక నేమగును? ఆ రహస్య మేదియో బట్టబయలు కాక మానదు. పది పదేను దినములనుండి యామె వెలికి వచ్చినది లేదు.

సరిగా సింగరవే లనుకొన్నట్లే భూషణము వచ్చినంతనే చెల్లెలినిగూర్చి విచారించెను ఆమెసంగతి వంటలక్కకు దెలియదు తనభార్యకు దెలియదు వంటలక్క సరే వండిపెట్టి తనదారిని బోవును. తనభార్య కెందుకు తెలియదు? ఆమె 'యేమో నేను కనుగొనలే' దన్నది. అరే! ఒక యింటిలో నున్నారు, ఆడబిడ్డ పది దినాలు కనిపించకపోయినచో నెవ రూరకుందురు? ఇది యేమి ప్రకృతి?

భూషణము తానే మేడపైకి బోయెను. గది తలుపే కాదు; సావడిలోనికి బోవు మెట్లతలుపుగూడ వేసియుండెను. తలుపు దట్టెను సమాధానము లేదు. చాల తీవ్రముగా దట్టెను లాభము లేకపోయెను. ఆయన కేమియు దోచలేదు. మెట్లు దిగిపోయి ప్రక్కగా గదియొక్క గవాక్షమునైపుపోయి చూచెను. గవాక్షము వంక జూచెను. ఆ సమయ మెట్టిదో? గవాక్షపు తలుపులు 'ఖంగు'న వేయబడెను. అతని కేమియు దోచలేదు 'లోపల నెవరున్నా' రని యరచెను వసుంధరా! వసుంధరా! యని పిలిచెను. కొంతసేపటికి నెవరో కిటికీతలుపులు తీయబోయినటులు మరి యెవరో వారించినటులు స్ఫురించెను. అతడట్టు నిటు జూచెను. సింగరవేలు దూరముగా నుంచిపోయిన నిచ్చెన కనుపించెను. ఆ నిచ్చెన దీసికొనివచ్చి గవాక్షమునకు వేసి యెక్కి లోనకు జూడవలయు ననిపించెను. కాని తన కది మర్యాదగా గనుపించలేదు. తానా యింటికి సర్వాధిపతి. తన కచ్చట నతియు గతియు లేదు. వసుంధర తన మాటకు హద్దు దాటదు.

అతడు వెఱ్ఱియెక్కినట్లు తనయింటిలో దొడ్డిలో బదిపార్లు తిరిగెను పోయి మేరియాను నాలుగుసార్లడిగినదే యడిగెను. ఆమె నాలుగుసార్లు నాలుగువిధములుగా మాట్లాడెను. భూషణమునకు ఫీలగా నాలుగైదూహలు స్ఫురించెనే గాని యాథార్థ్యము తెలియలేదు. పదిదినముల క్రింద తాను వచ్చెను. వెంటనే పనిమీద గ్రామాంతరము పోవలసివచ్చెను. ఈమూకొంతము (?) వసుంధరయు బోరాడుకొనిరనుకొనెను. దానిలోని రహస్యము కనుగొని యెట్లో పోషగ బ్రోయవలయు నని తా ననుకొన్నది వెంటనే సాధ్యము కాలేదు.

భర్త వెడలిపోయినా నని దుఃఖముచేత వసుంధర యిట్లున్నదా? కాని మరియొక యూహ వచ్చెను. ఎవడైనను పరపురుషునితో నామె యుండుండెనా? చెల్లెలినిగురించి యా యూహ వచ్చుట భూషణమునకు గంటగింపయ్యెను. అవ్యక్తమైన లజ్జయు ప్రతాడితమైన ధర్మము, ననిష్టమైన యాత్మభావమును లోకసహజమైన యీ స్ఫూర్తిని తిరస్కరించెను. ఈ స్ఫూర్తి యిట్లు తిరస్కరింపబడుట కేమి హేతువు? తనయందు గాఢమై సర్వమానసకోటియందు బ్రతిష్ఠితమై యున్న సోదరీభావము. ఇది మాతృభావ మెంత పవిత్రమో? అంత పవిత్రము. మాతృభావ మచ్చముగా గౌరవభావ మావరణముగా గలది. సోదరీభావము గౌరవభావమును ప్రేమభావమును సమానప్రతిపత్తి గల రెండావరణలతో గూడియున్నది. మాతృభావము చుట్టును గల గౌరవభావావరణ మనిర్భేద్యమై యున్నది. ఆ యావరణము దగ్గరకు బోవుటకే వీలులేదు. సోదరీభావము చుట్టును గల గౌరవభావావరణము నంటుకొని ప్రేమావరణమున్నది. ఈ రెండు నొకదాని నొకటి యంటుకొనియున్నవి. ఈ రెండావరణముల కలయికచేత నీ గౌరవభావావరణము తాను దాటుటకు వీలనిపించుచున్నది. దాటుటకు భయము వేయుచున్నది. ఆ యావరణము భిన్నమైనచో నే మగునోయని సంశయము కలుగుచున్నది. సోదరీభావవిషయమున నీ గౌరవము నీ ప్రేమయు నొకదాని వెనుక నొకటి యున్నది ఈ రెండు భావములు నొకదాని నొకటి పోషించుచున్నవి ఇది మరియు జిత్రముగా నున్నది. ప్రాణము తనయంతైన నెరసులు మూడి వాంఛించుచున్నది గాని, సోదరీభావమునందు దోషము జూడ సహించుటలేదు. ఈ సోదరీభావము తన చెల్లెలో యప్పగారో యెవరో యొక వ్యక్తి నాశ్రయించి యున్నదా? అది స్వయంభువా? ఆ వ్యక్తి తనవంటిదే గదా? తన కున్న యూహలు తనకున్న కోరికలు నా వ్యక్తికి గూడ నుండును. అట్టివ్యక్తి నాశ్రయించియే యీ సోదరీభావ మున్నది కాని యీ భావము వ్యక్త్యతీతముగ నున్నది. వ్యక్తి నాశ్రయముగా భాసించుచున్నది. ఈ సోదరీభావమునందలి పావిత్ర్యముచేత నా వ్యక్తి పవిత్రురాలు కాక తప్పదన్నట్లనిపించుచున్నది. వసుంధర యట్టిది కాదు, అయినచో! అట్లెప్పుడును గాదు. కాదొకవేళ యైనచో? అయినచో నింకేమున్నది? ఏదో కొండకొమ్మ క్రిందగా బోవుచున్నపుడది విరిగి పైన బడినట్లు. తీవ్రమైన జంఝూవర్షమునుండి యొక యాశ్రయము జేరబోవునపుడు డొక పిడుగు గడచినట్లు.

అట్లని యూహించుటకే వీలు లేదు. తన యింటిలో నా గదిలో నట్లు జరుగునా? అసంభవము.

వసుంధరకు దానే యీ సంబంధము జేసెను. ఇది న్యాయమైనదా? కాదని యతని మనస్సాక్ష్యము లేదు.

అతడు తిరుగుచు దిరుగుచు మరల గవాక్షముదగ్గరకు వచ్చెను. ఇందాక మూసిన తలుపు మరల తెరచియున్నది. లోపల మనుష్యుల కదలిక వినిపించినది. లోపల నొకరు కాదిద్దరు కాదు ముగ్గురున్నట్లనిపించినది ఏదో యొక వికృత హాసము వినిపించెను. అది మనవ్యకంఠనిర్గతము కాదు. ఆ ధ్వని విపరీతముగా నుండెను. ఆ ధ్వనియొక్క వైపరీత్య లక్షణ మెట్టిది? ఈ మనుష్యునకు బంచేంద్రియములు గలవు. ఈ యైదింద్రియములకై దనుభూతులు గలవు. ప్రతి యనుభూతికి బ్రమాణము గలదు. జిహ్వ యున్నది. దాని రుచులు లారు. ఈ యారింటికంటె భిన్నమైన రుచి జిహ్వ యెఱుగదు. ఈ యారింటిలో నేదియు గాని దాని చప్పగా నున్నదనును, దేనిని చప్పగా నున్నదనును? ఆ యారు రుచులకంటె భిన్నమై తన జిహ్వేంద్రియము విశిష్టమైన యే యనుభూతియు బొందని దానిని గూర్చి చప్పగా నున్నదనును. ఆ యనుభూతి తత్పద్రుచులకంటె భిన్నమై యననుభూతపూర్వమై మానవస్పృష్టి సహజానుభూతిపరమై మానవశక్త్యసహ్యమై యున్నచో నదియెట్లనిపించును, చప్పన కాదు ఆరు రుచులలో వేనినో స్పృశించుచుండును. ఆ స్పర్శ మనవ్వు పట్టుకొనలేదు. మనస్సున కతీతమై యుండును, ఇట్లే పంచేంద్రియములయొక్క యనుభూతులును.

లోనుండి వినవచ్చిన యా వికారపు నవ్వు శ్రవణేంద్రియ శక్త్యసహనమై యుండెను. ఒక ఫిరంగిమోత శ్రవణేంద్రియ శక్త్యసహనమే. ఈ వికారపు నవ్వట్టిది కాదు. ఆ ఫిరంగిమోతలోని ధ్వని శ్రవణేంద్రియమును జొచ్చి యింద్రియశక్తిని విఘాతము జేయుచున్నది. ఆ మరు నిముసమునందు శ్రవణేంద్రియశక్తి యంతరించినది, బాధిర్యము ప్రాప్తించినది. ఈ వికారపు నవ్వట్లు గాదు. శ్రవణేంద్రియశక్తి వ్యూలఘాతముగా లేదు. ఏదో యపరిచితముగా నున్నది. అనేకములైన యపరిచితముల యొక్క యపరిచితి యనజ్ఞాతపూర్వత్వము మాత్రమే. పరిచయానంతర స్వాదుత్వము వానియం దుండును, ఈ స్వాదుత్వ మెట్టిదనగా? తద్గతానుభూతి మానవునియొక్క విశాలానుభూతిలో నంతర్గతమైనది. మానవానుభూతికి బాహిరము గాదు. అట్టి యపరిచితి దేశకాలావచ్ఛిన్నము.

ఈ నవ్వులోని యపరిచితి యట్టిది గాదు. ఇది మానవానుభూతి బాహిరముగా నున్నది. శ్రవణేంద్రియ విషయముగా లేదు. ఓహో! యీ యింద్రియములు మానవానుభూతికి జుట్టును కట్టిన యినుపగోడలవలె నున్నవి ఈ గోడలను దాటిపోవుట సాధ్యముగాదు. కాని యా వికారపు నవ్వు శ్రవణేంద్రియముయొక్క యినుపగోడను గాజుగోడగా జేసి దాని వెనుక నేదో కనిపించునట్లు చేసినది. ఆ కనిపించిన దవిస్పష్టమై వ్యక్తము గాని భీత్యుత్పాదకముగా నున్నది.

ఎక్కడనో యొక్క నవ్వడి. ఎక్కడనో యొక్క మూర్తి. ఎక్కడనో యొక్క స్పర్శ. ఇవి యీ శరీరభాగమును ద్రోసి దీనికంటె భిన్నమైనది యీ శరీరముతో ననుభవించరానిది యీ శరీరమునకు బహునైనది యొక దేనినో స్ఫురింప జేయును. ఆ స్ఫురణలోగూడ భేదము లుండవచ్చును ఆ స్ఫురణ యనిర్వచనీయమైన యొకానొక సుఖభావాపాది కావచ్చు అపుడు శరీరభావమునకు విశ్లథత్వము లేదు. శరీరము సంప్లుతము గాదు. ఇట్టి స్ఫురణకంటె భిన్నమై యసుఖాపాదకమై శరీరగత రక్తవాహినీ సంక్షోభణ హేతువై యొకానొకటి భయాపాదకము. ప్రసాదము భయము, సుఖము దుఃఖము, దివ్యము పైశాచికము, ఈ ద్వంద్వములు రెండే యా విలక్షణమైన స్ఫురణయొక్క విభాగములు. అది యొక ముద్ద, యిది యొక ముద్ద ఈ స్ఫురణలంతి స్థూలముగా నుండును. వాని వివేచనము సేయుట పంచేంద్రియనిష్ఠులకు సాధ్యము కాదేమో?

భూషణము పంచేంద్రియము లందు బరమనిష్ఠులలో నగ్రేసరుడు. అతని కా వికారపు నవ్వుచప్పుడో తగిలినది శ్రవణేంద్రియముద్వారా మనస్సునకు దగిలి మనస్సును భేదించికొని యీ మనస్సు పూర్వ మెరుగని యొక యేదో యావరణలోనికి దీసికొనిపోయెను అతడు నిలువున నీరసించెను భయపడెను. భయాపన్నోదకములైన సర్వద్రవ్యముల సాన్నిధ్యము కలిగియే యున్నది. పట్టపగలు. తన యిలు. తన పెరడు. చుట్టనున్న వాతావరణము దనకు బరిచితము. తాను నిలుచున్న ప్రదేశము చుట్టుప్రక్కలనున్న సర్వభూతములలోని ప్రత్యణువు తన యనివాల్యోయినది ఇట్టి స్థితిలో దనకు భయమెట్లు వేసినది? ఈ భయము వెలినున్న యీ ద్రవ్యములు గలిగించినది కాదు ఇది యాంతరమైనది అచ్చముగా నాంతరమైనది కాదు ఆ నవ్వులో నున్న యొక విపరీతపు సవ్వడి, ఈ వెలినున్న సర్వద్రవ్యముల యందు వ్యాపించి తన ఘోరకటాక్షమును తాడించెను. ఈ వెలినున్న ద్రవ్యములు గూడ భయపడినవా? ఈ చుట్టనున్న యొకానొక శేముషికొక్క శబ్దగుణములో నొక వైలక్షణ్య మేర్పడెనా? పిచ్చి యొకానొక శేము ధ్వాని కెవి తెలియును? దానిగుణము నది యవభాసింపజేయును ఏ శబ్దమైనను సరే, ఆ శబ్ద మెట్టిదో? ఏదియో? యెందుకో? తనకు బ్రసక్తి లేనట్లు శబ్దాయమాన మగుచు అందుచేత వెలినున్న యీ ద్రవ్యములు భీతి పొందిన వని చెప్పుటకు వీలులేదు. వాని గుణము నవి వ్యక్తీకరించినవి కాదా? ఆ గుణము తాత్కాలికముగా బుష్పితమైనది. ఈ సర్వద్రవ్యములకు నిత్యావభాసము, నిత్యావమీలనము. ఈ యవభాస నిమీలనములు గగనాది ద్రవ్యములకు సహజములు. అవి కారణయుక్తకములు. వానికి వికారము లేదు. వానికి భయము లేదు. భయమనగా నేమి? యదియును వికారమే. పరిచిత పూర్వములయందు భయ ముండదు. పరిచిత పూర్వత్వము భిన్నము. పరిచిత పూర్వత్వము గలిగి భయహేతుకములు గాని వికారములు వికారము లన్నియును వికారములుగా కల్పించవు. భయమైన వికారము యొక్క వికారత్వము విస్పష్టముగా నుండును.

భూషణ మెక్కువగా జదివినవాడు, ఎక్కువగా నూహించినవాడు గాడు. ఈ సవ్వడి యేమి? ఈ భయ మేమి? వానినిగూర్చిన యీ యూహ లేమి? అతని మన స్స్వప్నము లోకములోని విషయములను గూర్చి యూహించెనే గాని యాంతరములైన యిట్టి పరిస్థితులను గూర్చి యెన్నడును విచారించలేదు. ఈ విచారణ యంతయును దానే చేయుచుండెనా? ఎవరైన తనచేత జేయించుచుండిరా? అచ్చట నింకెవ్వరును లేరు. లేరనుటకు వీలు లేకుండ నున్నది. ఉన్నారనుట కెవ్వరును లేరు. ఇంత సందిగ్ధమైన యనుభూతి నిదివరకెన్నడు దా ననుభవించలేదు. అతని జీవితములో బ్రత్యక్షమైనది యింత తిరస్కృతి నెన్నడును బొందలేదు. నోటితో ననుభవించు నాధునిక ప్రపంచమును దాండవించుచున్న ప్రత్యక్షవాదమున కత డొక మూలకంబము. ఈ స్తంభములో నీ కళపెళ లేమిటి? స్తంభశిలాంతరానుసంఘటనబంధురత్వ మొక్క యామోంతరాణు ఘటన బంధురత్వమునకే తగ్గినది. ఆ శిలయందా యణువులందు లోన నెడము లేని యణువుల వడుము నేది చొచ్చును? యుగాంతరములయందు వానినిగూడ బరమచైతన్యరేఖ యొకడు కదిలించెను. శ్రీరామచంద్ర పాదరజస్స్పృష్టమైన శిలయు, నరకేసరి తేజోద్భవ విదారితమైన యినుమును పూర్వమెప్పుడో కళవళించినవి. లోకము దుకతుక లాడినవి. అంతటి మంథరత్వము నందు శైథిల్యము భజించినవి. ఈ ప్రత్యక్షవాదమునకు మూలకంబమైన భూషణ మెంత కంబమైనను శిల కాదు, ఇనుము కాదు. కాదని పూర్వగాధలలో నల్వురైదుగురు సనాతనులు చెప్పకపోలేదు. అతడు 'వజ్రము' ననెను. అతని కా గాఢవిశ్వాసము నేటికి దెబ్బ తినెను. అది దెబ్బ తినలేదు, దానికి దెబ్బ తగిలెను.

అతడెంతసేపైన నచ్చట నిలుచుండి? చేతిగడియారమును జూచుకొనగా నించుమించు గంట కావచ్చెను. ఎవరైనను దన్ను జూచినచో బిచ్చివాడనుకొందురు. అటనుండి వెడలిపో నెంచెను. అచటికి దాను వచ్చిన దెందులకు? గవాక్షములోనుండి వసుంధరా వృత్తాంతము తెలిసికొన నగునేమో యని కనుగొనటకు. ఆ సంగతి తెలిసికొనకుండగనే మన సచటినుండిపో నుత్సహించుచున్న దేల?

అవును కాదన్న నొకస్థితి యున్నచో నది యప్పటి యతని స్వరూపము. తా నచటనుండి కదలిపోవుచుండెను సరే! వసుంధరావృత్తాంతము దెలియనక్కరలేదా? వసుంధరావృత్తాంతము దెలిసినట్లే యుండెను. ఏమి తెలిసినది? ఆ వృత్తాంతము తెలియరానిదని తెలిసినట్లున్నది. ఏదో భయము వేసి యది తెలియనక్కఱలేదులే! యని తెలిసికొనకుండ దప్పించుకొనుటకు జెలిసినట్లే భావించుటయు నా భయము దాను పడినట్లు భావించుటయు నిది యొక మనోలక్షణము నాకేమి భయము? వలయు నన్నచో నిప్పుడే యీ పని జేసెదను అని యొక ధైర్యాభినయము మానవలక్షణము. మనోదౌష్ట్యము కాని సర్వసంస్కారములు లేవన్నట్లనిపించును భావనాచాప్రాప్తము లైనవే యథార్థములుగా భాసించును. దీని కతీతమైన యొక స్థితి కలిగినప్పుడే మనుష్యుడు మానత్వము దాటిపోవుటకు నారంభించును మనుష్యునకు గలిగిన యింద్రియానుభూతి చెప్పుటకు గొన్ని శబ్దములున్నవి. ఆ శబ్దములయొక్క యర్థచ్ఛాయను దాటిన స్థితిని మానవుడు చెప్పలేడు. ఆ స్థితి చెప్పరానిది. చెప్పరానిదానిని జెప్పలేడనుట యజ్ఞత్వము. గాలి చల్లగా దగిలినదని చెప్పుదుము. చల్లగా దగిలినదని చెప్పినంతమాత్రమున నేమి తుదిరినది? ఆ చల్లదనములోని తరతమ భావము ఆ గాలి తగిలినప్పటి త్వగింద్రియముయొక్క యాభిముఖ్యములోని భిన్నదశలు వీనిమీద నాధారపడి పొందిన సుఖములోని సూక్ష్మ సూక్ష్మతర సూక్ష్మతమ భేదములు. వీని నన్నింటిని జెప్పుటయెట్లు? జ్వరమును గొలుచుటవలె నీ యనుభవములను గొలుచుటకు గ్రొత్త యంత్రముల నాధునిక నాగరికత సృష్టించినచో నిదిగో యిప్పుడు నాకు దగిలిన గాలివలన నా త్వగింద్రియము మిన్ని డిగ్రీల సుఖము బొందిన దని చెప్పవచ్చునేమో? చెప్పుటవలన ప్రయోజన మేమి? ఇన్ని యంగుళముల వాన కురిసినదని చెప్పుదురు. ఇనుదది యంగుళముల వాన కురిసిన నైదంగుళముల వాన కురిసినను బొలము నాటుట యను క్రియయందు భేదము లేదు. కళ్లు దిగి మొక్క నాటుకొనునంత మేర తడిసినచో గృషీవలునకు జాలును. ఆ చెమ్మ మరియు లోతునకు దిగినయెడల గృషీవలునకు వచ్చిన ప్రయోజనము లేదు. అందుచేత ప్రయోజనకాంక్షానిరూపితమైనంత మేర యనుభవమును జెప్పుటకు శబ్దములున్న జాలును. తక్కిన శబ్దము వ్యర్థము. అది యనుభవరూపముగా నుండుట మోక్షసాధకము.

భూషణము తాను తనలో చిత్రవిచిత్రమైన గుడుసుళ్లు తిరిగెను. ఆయనకు భయములోనుండి ధైర్యము సముద్భవించెను. రెండు వ్యతిరేకద్రవ్యములు పరస్పర జన్యజనకభావ మందుట విచిత్రము. కాని భయ ధైర్యములు గుణము లగుటచేత వాని యందు గార్య కారణ భావ ముండవచ్చును.

దూరముగా నున్న నిచ్చెన దెచ్చి గవాక్షమునకు వేసి లోనికి జూడవలయు ననుకొనెను. మెట్లతలుపు పగులగొట్టించి లోనికి బోరాదా? తన యింటిలోనికి తనకే దొంగ పోకిరి యేమిటి? ఆ నవ్వు వసుంధర నవ్వ లేదు ఎవరు నవ్విరి? ఆ వ్యక్తి యెట్లుండును? ఆ వ్యక్తి నెట్లు జూడవలయును. మెట్లతలుపు బగులగొట్టించి మరల గదితలుపు వేసియుండు నేమో? యది పగులగొట్టించి పోవునరకు నా వ్యక్తి పారిపోవునేమో? యెచ్చటికి బోవును? ఎట్లు పోవును? లోన ముగ్గురు వ్యక్తుల యలికిడి తెల్లుచుండెను. ఆ నవ్విన వ్యక్తియు వసుంధరయు సరే! మూడవది యెవరు?


పాడుగిండ్లు కలవు గదా? నలుప్పును బిలిచికొనివచ్చి యేదియో చేయవచ్చును. ఈ రహస్య మేమో? ఎట్లు పోయి యెట్లు వచ్చునో? తన ఇల్లు దానే యల్లరి జేసికొనునా?


ఇంతలో సింగరవేలు కనిపించెను. అతడింటికి బోయి భూషణముగారు వచ్చినతర్వాత నేమి కథ జరిగెనో తెలిసికొందమని వచ్చెను. సింగరవేలు కనిపించినంతనే భూషణమునకు బ్రాణములు లేచి వచ్చెను, ప్రాణములు తేరుకొన్నట్లుండెను. ఇందుచేత దర్పూర్వము తాను భయపడినట్లే కదా? దానిని బైపడనీయక "యేమోయీ! లోన వసుంధర కాక మరి యింకెవ్వరో యున్నట్లున్న దే" యనెను. ఈ ప్రశ్నతో సింగరవేలు పెదవు లెండి పోయెను. వాని మాట యటుంచి శశిమాట చెప్పవచ్చునా? చెప్పరాదా? "ఔనండి! యున్నార" ని సింగరవే లనెను.

"ఎవరు?" "మా శశి."

ఆ మాట వినినంతనే భూషణము ప్రాణముమీద నున్న యొక పెద్ద బండ తొలగింపబడినట్లుండెను. భూషణము చాల తక్కువగా నవ్వెడు మనిసి తక్కువ మాటలు మాటాడెడు మనిసి అతడప్పుడు నవ్వినాడు. గుత్తులు గుత్తులుగా దంతలు డండలుగా బుట్టలు బుట్టలుగా.

సింగరవేలు విస్మయపడెను. ఇతడేమి భూషణమేనా?




# స్వర్గానికి నిచ్చెనలు

కవిసమ్రాట్:

## శ్రీ విశ్వనాథ సత్యనారాయణ





# స్వర్గానికి నిచ్చెనలు

## కవిసమ్రాట్: శ్రీ విశ్వనాథ సత్యనారాయణ

గోపాలము తొలుత నేకవగొట్టు పినతండ్రి యింటికిఁ బోయెను. ఆ పినతండ్రి యుద్యోగము చేసి యుద్యోగ విరమణముఁ బొంది యింటియొద్ద నుండెను. ఆయనవయసు డెబ్బదియేండ్లు. ఆయన కిద్దరు కొడుకులు. ఒకతను గోపాలముతో సహాధ్యాయి. అతడు యమ్. ఏ. పరీక్షనిచ్చి యేదో కళాశాలలోఁ గణితశాస్త్రోపన్యాసకుఁడుగా నుండెను. రెండవ కొడుకు బి. ఏ చదువుచు జబ్బుచేసి యా సంవత్సరము మానివేసి యింటియొద్దనే యుండెను. ఆ యిద్దరు తరువాత నిద్దరు కూతుండ్రు. పెద్దపిల్ల యేడాది క్రిందనే కాపురమునకు వెళ్లెను. రెండవపిల్ల యారేండ్లది. కామాక్షియు నా పిల్లయు నొక్క దినమునందే పుట్టిరి. ఆపిల్ల ప్రొద్దుటిపూట జన్మించెను. కామాక్షి సాయంకాలము జన్మించెను. ఆపిల్ల గోపాలమునుఁ జూచి యెరుగదు. గోపాలము మూడేండ్లయినది యిక్కడకు వచ్చి. గోపాలము దాని నడుగుఁబోయి 'నీ పేరేమి?' యని యడిగెను. ఆపిల్ల తెలిసీ తెలియనట్లు నటించి చిన్నపకపా యూరకుండెను. ఇంతలో నతని పినతండ్రి భార్య వచ్చి 'యెప్పుడు వచ్చి నావు నాయనా' యని పలుకుచుఁ జేతులు కట్టుకొని 'గోపాలమన్నయ్య' యని చెప్పెను. ఆ పిల్ల పేరు రాధ. అతని పేరు నిత్యస్మరణీయమే. అంతలో రాధ కనులలో సిగ్గు వచ్చి నవ్వువచ్చి తల్లి భుజముమీద మొగ మట్టు పెట్టుకొని నవ్వసాగెను. గోపాలము చెప్పుకొనుటకు రమ్మన్నను రాలేదు. అన్నయ్య పిలుచుచుండఁగాఁ బోవేమని తల్లి కసరెను. ఉడుము కొట్టినట్లు కట్టుకొన్నట్లు రాధ తల్లి భుజము పట్టుకొనెను.

ఇంతలోఁ బినతండ్రి వచ్చెను. ఆయన పేరు రామశాస్త్రి. తులశమ్మగారు రామశాస్త్రికిఁ [illegible] లక్ష సాలగ్రామ పూజఁ బెట్టుకొని రామశాస్త్రి భార్య [illegible] చెప్పించెను. కనిపించిన వీరయెల్లయకుఁ గొన్నదే. [illegible] బోయినచోఁ దన కన్నెవస్తువు మీఁదఁ బడునో యా వస్తువుఁ దీసికొని రావలసినదే. దివారాత్రములు కాఫీ భోజనము కొనసాగుచుండవలసినదే. పరమాన్నము మోగారెలో యుపాహారమో త్రిసంధ్యలయందు ఫలాహారము నుండవలయును. ఊరంతయుఁ జుట్టరికమే. ఊరిలో నున్న బంధువులలో నే వేళ నెవరు వచ్చినను భోజనమున కుండి తీరవలయును. ఆ పినతల్లి పెట్టు విష్టారములఁ బడలేక భోజనము వేళకు వారింటికి రారు. వచ్చినచో నుండి తీరవలయును. చచ్చితీరవలయును. రామశాస్త్రి యొకచో దివాణములో నున్నదిరూపాయలు మొదలు వరువది రూపాయలవరకు నుద్యోగముఁ జేసెను. అతని సంపాదన యీ రీతిగా వేన్నీళ్ళకు చన్నీళ్ళు తోడుకాదు. చన్నీళ్ళకు వేన్నీళ్ళు తోడైనవి. అయినను ఫర్వాలేదు. పెద్దకొడుకు నూరు నూటపాతిక తెచ్చుచున్నాఁడు. మరియు నలుబది యేఁబది ఎకరముల యీ స్తియున్నది. ఆ స్తికంటె భార్యయున్నది. ఆమె పేరు నాగమణి. నాగమణి యని నాగము యొక్క శిరోమణి యని యర్థము! ఆ మణిని ముట్టుకొన్నచో పాము చచ్చునని యర్థము. ఆ మణి యాకారమే కాదు: కాని కొడుకులకు, జ్ఞాతుల బిడ్డలకు నేరకే యాదరించి యన్నముఁ బెట్టినచో మహామానవతకుఁ దన బిడ్డలకంటె నెక్కువ ప్రేమనుఁ జూపు నామె కనిష్టమిరుయ్యనా యంత సాధించి చెప్పు చదువును. తరిమితరిమి కరచును. ఒక్క గోపాలము తప్ప నామెతో నెవ్వరును జోక్యముఁ గల్పించుకొనరు. తన పెద్దకొడుకును గోపాలమునుఁ గలిసి చిన్నప్పటినుండియుఁ జదువుకొనుట చేత గోపాలమన్నచో నామె కది యొకవిధమైన ప్రేమ. గోపాల మేబద్దము చెప్పినను నదే యామె విశ్వసించి తీరును. విశ్వసించుటకే యేమి! అది వేదవాక్యము కాదన్నవారు బ్రదుకుటకు వీలులేదు. లక్ష చెప్పు—పినయ్య చెప్పు, గోపాల మబద్ధము చెప్పఁడు. వాఁడే మాట నాఁడుఁ జెప్పినాఁడు. నీవు నమ్మకపోతే నీ మొగానికేఁ దోడు నీవంటి ద్రాబలు పదియారది నమ్మకపోయినను ఫర్వాలేదు. గోపాల మబద్దమ నదే చెప్పఁడురా!' ఇవి ప్రత్యక్షముగ నెన్నెడలే మాటలు. పరోక్షమునందు 'నా బోటివంకదఁ గమ్మని చీరకావులు పప్పుడిబేసి పెట్టితిని. పిన్నీ! అత్తయ్యా! యనో యెక్కతలు పోయినాఁడు దొంగ వెనవ నరిగాఁ దోడుకొని పెరుగుకూడఁ బోసితినా పెద్దక మొగాన. గోపాలము చెప్పినమాట నమ్మదట. గోపాలము భరగా రపు నాయన: ఈ వెధవలు బి. ఏ లు, ఎమ్. ఏ లు చేస్తే యేమి లాభము! వాఁడు ఎఫ్. ఏ తప్పినమాత్ర మేమి? కలెక్టరు జీతము". ఒక వేళ నీవు గోపాలమునకైను వందలే కలెక్టరుజీతము వెయ్యిదాక నుంచువనుము నీ పుట్టి మునిగినదే. ఊరకే కాదు. సుతులు సుదులు తిరిగి మునిగినదే! అందుచేత నా మెజోలి కెవ్వరును రారు. రారు సరిగదా ఆ బంధుత్వములో నా కది యేకచ్ఛత్రాధిపత్యము. ఎవరైన నేదైనఁ గాదన్నచో నాగమణిపిన్ని చెప్పినదన్న చాలును. అది తిరుమంత్రము. భూమణము మేరియానుఁ బెండ్లి చేసికొనెను. నేను తులశయ్యగారి కొడుకను. పెద్ద వ్యవహర్తనని భీష్మించుకొని కూర్చుండెను గాని యామె వద్ద కొకసారి పోయి పిన్నీ! మంచియో చెడ్డయో యీ పనిఁ జేసితిని దీనినిఁ బట్టి మన బంధుత్వమంతయు నన్ను వెలివేయుట బాగుగా నున్నదా? యని యొక్కసారి చెప్పినచోఁ గథ యింత దూరము రాకేరాదు. ఆమె బంధుత్వములో నలుగురనొక్కసారి చీవాట్లుపెట్టి యీమె వారిబలదారికే కానీ కొడుకే బావగారి పెండ్లము లేచిపోలేదా? గోపాలము భార్య యానో కాదో మనకుఁ దెలియునా?' యని నిష్కర్షఁ జేయాము గాఁ బోసగఁ ద్రోసెడిదే, కాని భూమణమువట్లు చేయులేదు.

గోపాలము వసుంధర యోగిని యైన దన్న సంగతిని నాగమణిపిన్నితోఁ జెప్పి వసుంధరమఁ జీవాట్లు పెట్టించవలయు నని వచ్చెను. దారిలో దన కెన్నడు లేని యూహలును వచ్చెను. ఏమైనను నసే యామెతోఁ జెప్పి వసుంధరమఁ జీవాట్లు పెట్టించవలయును. ఏమిటీ పిచ్చి వేసములు? తన యింటిలో నీ హరిజన సేనకు లేమిటి? ఈ యోగినికి వాఁడు ద్వారపాలకుఁడా? ఏర్పడినట్లున్నది యోగము. అని మనసులో ననుకొని పినతల్లితోఁ జెప్ప నారంభించెను.

తా నడుగుమొదటే కూర్చున్నాఁడు. ఆమె మంచముమీఁదఁ గూర్చున్నది పినతండ్రి యింటలేఁడు. గోపాలము మొదలు పెట్టెను. "పిన్నీ! విన్నావా? వసుంధర భర్త లేచిపోయెను. అప్పటినుండి యామెకు నిద్రాహారములు లేవు. భర్త పోయినాఁడని దిగులు కాదు. ఆమె గదిలోఁ గూర్చుండి పద్మాసనము వేసికొని ప్రాణాయామము నారంభించినదట. ఒక్కరి పూర్వజన్మ సంస్కారము. రెండు దినములలో సిద్ధిఁ బొందినది. ఆమె మహాయోగినియైనది. ఆమె నోటివెంట నేమాట వచ్చినను వెంటనే యది ఫలించి తీరునట". ఆ మాటలు వినుచునే నాగమణి "నిజముగా నటరా! నాయనా! నిజముగానా? మీ నాయనగారెంత గొప్పవారయ్యా? ఆ భూమణమట్లు మారిపోయి వాఁడు గాని మీరు రత్నాలవంటి పిల్లలు గారు! ఏమిటి? చెప్పు చెప్పు. ఆమె పెద్ద యోగినియా? ఏది యెట్లు జరుగునో చెప్పగలదన్నమాట. అందరి రోగాలు నివారించునన్నమాట. మనయింటికెంత యదృష్టము పట్టినది. ఇట్లు చూడు. అందులో గొప్ప యేమున్నది. బావగారెంత జ్యోతిష్కులు. వారి కెప్పుడు చనిపోవుదురో వారు లెక్కకట్టుకొన్నదే గదా? ఆ శక్తి తన బిడ్డకు వచ్చినది. ఆయన శాస్త్రముఁ జదివి యట్లు చేసేవాఁడు. ఈమె కా శక్తి భగవంతుఁడే కల్పించినాఁడు. అమ్మో! వసూ! ఎంతదానవైపోవు? అన్నగారి మార్గములోఁబడి చెడిపోయిన దనుకొన్నాను. దేవతలు పాలించరూ! బావగారి తపస్సెక్కడకుఁ బోవును? నేను రేపు వచ్చి వసుంధరనుఁ జూచెద" నన్న మాటలో రామశాస్త్రి వచ్చెను. ఇంక నామె మగనితో వసుంధరనుఁ గూర్చి చెప్పినమాటలే కంతులేదు. ఆ ధారాపాతమునకు నాశౌకంగయు సెత్తిపోతలను చాలను. పుస్తకాలలోఁ జదివిన నయగరా జలపాతము సరిపోవునో సరిపోదో? భామ్మలనుఁ బట్టి చెప్పలేను.

గోపాలము నివ్వెరఁబోయెను. తాను చెప్పఁదలఁచుకొన్న దొకటి. చెప్పిన దొకటి. చేయఁదలఁచుకొన్న దొకటి జరిగిన దొకటి. కాదు పిన్నీ! యని యొకటి రెండుసార్లు మొదలుపెట్టినాఁడు కాని యామె యతనిని మాటాడనీయలేదు.

ఇంతలోఁ బ్రొద్దు గ్రుంకినది గోపాలము తా పశ్చాత్తాపపడ నారంభించెను. ఆమె మాతృస్థానీయురాలు ఆమెయందుఁ దనకున్న మాతృభావము తననోటినిఁ గట్టివేసెను. పైగా నది యేమిటి? తా నట్లు చెప్పనేమి? తాను చెప్పినమాటలనుఁ బట్టి నాగమణమ్మగారట్లే యనుకొనును. మనసులో నున్న భావమును సరిగాఁ జెప్పుటకును నొక శక్తియే. ఆ భావము సముచితమై నిర్దుష్టమై సర్వాంగీణ సుందరముగాఁ జెప్పఁబడినచో నదియే మహాకవిత్వము. వారినే మహాకవులందురు. తానొకటి చెప్పబోవు నింకొకటి చెప్పును. తాను చెప్పఁదలచుకొన్న యర్థముకన్న వేరొక యర్థము వచ్చును. ఆ యర్థము సంపూర్ణముగా భాసించుటకు తగినంత శక్తి లేని శబ్దముల వాడును. ఇట్టివారందరు కుకవులు. గోపాలము తాను కుకవులలో నగ్రేసరుఁడు. చెప్పఁదలఁచుకొన్నది వేరు. చెప్పినది వేరు.

గోపాలము పండ్లుపులిని లెక్కనే పినతండ్రి యుండఁగఁ బోకుండఁ దిరిగి యింటికిఁ బోదమనుకొనెను.

పెద్దతండ్రి కొడుకులు [illegible] తనకు తెలియకుండె వారి యింటికి బోయెను. ఆ నలుగురు దనకన్న పెద్దవాండ్రే. అందరిలోఁ బెద్దవాఁడు గోపాలముకంటె పెద్దవాఁడు. ఆయన చిన్నప్పటినుండియు నదొక తరహా మనిసి. ఎప్పుడును రామకృష్ణ వివేకానందుల జీవితములు, అరవిందయోగి జీవితము, వారి గ్రంథములు చదువుచుండును. తలయును గడ్డముఁ బెంచెను. కనులకు బంగారపు జోడుండును. మనిసి సన్నగా నెఱ్ఱగా నుండును. ఆయన మెడలోని యజ్ఞోపవీత మెప్పుడో తీసివైచెను. ఆ యజ్ఞోపవీతము బదులు సన్నని తెల్లని పట్టుదారమొకటి నివీతిగాఁ జొక్కాపై ధరించుచుండును. ఆ పట్టుదారము చివరనొక బంగరు కాసుండును. ఆయన యెప్పుడు నుత్తరీయము వేయఁడు. గూడకట్టే కట్టును. ఆ తని పుదుచ్చేరి యెన్నిసార్లు వెళ్లెనో తెలియదు. నాలుగేండ్ల కొకసారియైనను బదరీనారాయణము పోయివచ్చును. ఎవరితో మాటాడఁడు. తనధోరణి తనది. గోపాలము కనిపించెను. ఊరక చిరునవ్వు నవ్వి యూరకుండెను. 'ఏమిరా! యెప్పుడు వచ్చితి'వని యనలేదు. ఆయన పేరు ధూర్జటిశాస్త్రి. ధూర్జటిశాస్త్రి ఫోర్తు ఫారము దాఁటి చదువలేదు. అంతకుఁ బూర్వమే యాస్తి చేతికివచ్చెను. అతనినిఁ గూర్చి నాల్గవఫారము తప్పినాఁడు గాని ఎమ్. ఏ వారికిఁ బాఠము చెప్పఁగలఁ డందురు. అతని తమ్ములు ముగ్గురు. రెండవ తమ్ముఁడు నరహరి. ఇతఁ డన్నకంటెఁ బడియాకులు చదివినవాఁడు. అతఁడు రెండవ ఫారముతోనే చదువు మానివేసెను. మానివేసి మెకాలే, ఫ్రూడ్, కార్లైల్, ఎమర్సన్ మొదలైన పాశ్చాత్య గ్రంథకర్తలను మథించి మథించి పారిజాత కౌస్తుభ కామధేనువులను సృజించి హాలాహలమును బుట్టించెను. అతఁడు చండప్రచండుఁడు. ఇప్పటికి నతని పేరుఁ జెప్పినచో నా యూరిలోఁ బసిపిల్లలు నిద్రపోరు. అతఁడీ గ్రామము వదలిపోవు నప్పటి కతని పదునెనిమిదేండ్లు. అతఁడేమైనాడో! ఎక్కడ నున్నాడో? యోగిని యెవరైనఁ జెప్పవలయును. అతని కనులు చింతనిప్పులవలె నుండెడివి ఉరిమి చూచినచో నెత్తురు గ్రక్కుకొనవలసినదే. ధూర్జటిశాస్త్రి యెంత బలహీనుఁడో నరహరి యంత బలశాలియుఁడు. అతని తిండి చూచెడివారికి విడ్డూరముఁ గలిగించెడిది. ఒకసారి తల్లి తనకు నలుగురన్నదమ్ములకు వెన్నముద్ద వండెను. ఆమె వంటఁజేసి యచటఁ బెట్టి యెచటకో పోగా నతఁ డా యన్నమంతయు భక్షించుకొని తినెను. పైగా నతని మేనమామల [illegible] యున్నది తల్లివచ్చి చూచుకొనెను గదా! దాని దుంపతెగ యన్నము మరల వండుకొనవచ్చును. మడియాకకాయజాడి మైలే చేసెను జాడీలో ముప్పాతికభాగ మూరక కాయలేదు. 'ఏమిరా! యదియంతయుఁ దినితివా!' యనఁగా "ఊఁ" యని గద్దరించెను. అతనినిఁ జూచినచోఁ దల్లికిని భయమే. అతఁడు సంస్కృతములోఁ జెనఁటులో, జిన్నప్పటినుండి పరిచయము గలవాఁడు. ఎచ్చటెచ్చటినో మారుమూల గ్రంథములఁ దెచ్చి చదువుచుండెడివాఁడు. అతని పరిచయములే వేఱు. ఎచ్చటనో తంత్ర గ్రంథములఁ సంపాదించి వానినిఁ జదువుటయే కాదు. అందులోని మంత్రములు నభ్యాసముఁ జేసెడివాఁడు. అతనినిఁ గురించి యూరిలోఁ జమత్కారముగా ననుకొనెడివారు. ఒకనాఁడు శ్మశానములో నర్ధరాత్రముఁ గన్పించెనని చనిపోయిన శవముసుఁ బెల్లగించి యా శవముమీఁదఁ గూర్చుండి జపము చేయుచున్నాఁడని వదిరకాల వదంతులు. అతఁడింటిలో నున్నప్పుడు దేశాంతరము పోవుటకుముందు సంవత్సరము సంవత్సరమున్నర గదిలోనుండి బయటకు రాలేదు. ఎవరికిఁ గన్పించలేదు. ఇంటిలో నున్నవారికే యొకటి రెండుసార్లు యాదృచ్ఛికముగాఁ గన్పించెడివాఁడు. క్రొత్తగా వచ్చుచున్న నల్లని గడ్డము, మీసాలు; ఎఱ్ఱని గ్రుడ్లు, విశాలమైన ముఖము, దిగ్గజఫాలమువంటి ఫాలము, ఇనుపగుదియలవంటి చేతులు, నల్లని మేను, మెడలోఁ దెల్లనిజంధెము, సన్నని నడుము, రెండేండ్లు క్షౌరముచేయని తల. దానికి నూనియరాచి పాపటదువ్వి క్రొత్తగా కొటుకపాగ క్రమ్మిన యిత్తడిబూరెల మాకుడు క్రిందభాగమువలె తలడిప్ప పేను గొప్పగా నతఁడు ఘటోత్కచుఁ డిట్లుండెడివాఁడేమో యనిపించెడివాఁడు. అతఁ డొకనాఁడుండి యుండి తెల్లవారుసరికి యింటిలోఁ గన్పించలేదు. తెల్లవారిన తర్వాత నూరిలోఁ గన్పించలేదు. రోజులు, నెలలు, సంవత్సరములు గడచినవి. దేశములోఁ గన్పించలేదు.

గోపాలమును ధూర్జటిశాస్త్రి నెమ్మదిగా నవ్వెను. అతఁడంతే చేయును. అంతే చేయునని గోపాలమునకుఁ దెలియును. తెలిసికూడఁ బెద్దన్నగారి యెడ గౌరవము చూపుటకుఁ దానేదో ప్రసంగించకపోయిన మర్యాదగా నుండదని యేమి ప్రసంగించవలయునో తోఁచక పదియేండ్ల క్రింద దేశాంతరముఁ బోయినవానినిఁగూర్చి 'నరహరి సంగతియేమైననుఁ దెలిసినదా' యనెను. ఎట్లు పరామర్శించవలయునో యెట్లు మర్యాద చేయవలయునో తోఁచని చాలమంది ధూర్జటివలెనే ప్రశ్నింతురు. అతఁడు భావవిరాగి. భావమునందే విరాగిగాని క్రియలయందుఁ గాదు. మనస్సునందును గాదు. సంకల్పములందును గాదు. చర్చాఖండమునందు విరాగి. వైరాగ్యభావము విస్తరించి యుపన్యసించుటయందు మేటి. స్వహస్తముతో కాఫీ చేసికొనగాని త్రాగఁడు. ఏమాటకా మాటయే. అతనివలె కాఫీ తయారుచేయఁ గలవాండ్రు దక్షిణాపథమునందు లేరు. అనగా భారతదేశమునందే లేరు. ఔత్తరాహులు తేనీరు త్రాగుదురు గాని కాఫీ పసందు వారికిఁ దెలియదు. అందుచేత మరియు సర్వభూమండలమున లేరని చెప్పవచ్చును. ఏల ననగా? కాఫీపుట్టిన నేలయందే పాలు లేకుండ నట్టి కషాయములోఁ బంచదారఁ గల్పుకొని త్రాగుదురట. అందుచేత నతనితో సమానముగా కాఫీ చేయఁగలవారు సర్వభూమండలమున లేరు. మదరాసులోని యొక గొప్ప న్యాయవాదిని గురించి పూర్వమిట్లే యున్నారు. ఇంగ్లీషువాని న్యాయశాస్త్రము ప్రపంచ మంతటిలో మదరాసు రాజధానిలోఁ బరమ నిశితమై యున్నది. అందా న్యాయవాది పరమోత్కృష్టుఁడు. అందుచేత నంతటి న్యాయవాది సర్వభూమండలమున లేఁడని. ధూర్జటిశాస్త్రి మరియు భోజనవిషయమున సౌకుమార్యముయొక్క పరమావధి నెరిఁగినవాఁడు. ఆధునికాహార విజ్ఞానశాస్త్రమంతయుఁ బరిశోధించి యెందులోఁ బ్రాణదాయక సారమెక్కువ యున్నదో వానినే భుజించును. ఎంత దిన్నను గాపటయే.

వెంటనే ధూర్జటిశాస్త్రి తన విరాగి భావమునుఁ బ్రకటించెను. "ఏమిటో! యీ ప్రపంచమంతయు నొక లీల. నరహరి యొక గొప్పయోగి. మనకు నతనికి సంబంధమేమి. అతఁడే హిమాలయపర్వతములకుఁ బోయెనో! తపస్సు చేయుచుండును. మహర్షుల కనుగ్రహము వచ్చినచో మన కెప్పుడో కన్పించును".

ఇన్నిమాటలు ధూర్జటిశాస్త్రి నోటివెంట వినుట యొక యదృష్టము. ఇన్ని మాటలతనితో మాటాడెననగా గోపాలముయొక్క యదృష్టమన్నమాట. అదేమి యదృష్టమయ్యా! పినతండ్రి పెదతండ్రి బిడ్డలు కదా! యందురేమో? ఆ లెక్కకు వచ్చినచో ధూర్జటిశాస్త్రి బంధువులతో మాటాడనే మాటాడఁడు. అతని విద్యకు నతని యాత్మ పరిపాకమునకు నతని సంస్కారమునకు నతఁడు మాటాడుటకుఁ దగినవాఁడు బంధువులలో నెవఁడున్నాఁడు. అట్టివారెవరో భారతదేశము మొత్తము మీఁద నల్గురైదుగురున్నారేమో? మనకుఁ గన్పించరు.

ఇట్టి యన్నగారితో గోపాల మేమి మాటాడును? వెనుతిరిగి పోఁబోయెను. మరల నేమి తోఁచెనో వెనుకకు మరలివచ్చి యట్లనెను. "మన వసుంధర హఠాత్తుగా యోగినియైనది. ఆమె యిప్పుడు భూత భవిష్యద్వర్తమానములనుఁ దెలిసికొనఁగలదు. చెప్పగలద"నెను. ధూర్జటిశాస్త్రి నిదానించి గోపాలమువంకఁ జూచెను. గోపాల మేమియు నవ్వుచు మాటాడుట లేదు. అది వెక్కిరింపును గాదు. అతని మొగమువంకఁ జూచినచో నతఁ డా మాటలు నిజముగా విశ్వసించిచినట్లే గన్పడెను. ధూర్జటిశాస్త్రి యొక చిరునవ్వు నవ్వెను. అట్టి చిరునవ్వు ధూర్జటి యొక్కఁడే నవ్వఁగలఁడు. అతని దంతములు లోపల ఘనములు. అందుచేత సన్నని పెదవులు కలిసిన పెదవభాగ మెత్తైన ముక్కుకంటె మిక్కిలి పల్లముగా నుండును. అతఁడు గడ్డములకు మీసములకు నిత్యము కమ్మని పెంపెఁగనూనె రాసి యొక వెండి దువ్వెనతో దువ్వుచుండును. అతని జుట్టునకు గడ్డమీసలకుఁ గల పోషణ యున్నచో నెమ్మిపింఛముయొక్క మర్యాద పదింతలు వృద్ధిఁ బొందెడిది. దంతములు లోనివున్నవాని నవ్వే చిత్రము. తెలివితేకపోయినను వాఁడు నవ్వినప్పుడు తెలివిగాఁ గన్పించును. అందులో గడ్డమును మీసమును గలవో యవి సువాసనాతైల సంస్కృతములోఁ బైగా నది వట్టి చిరునవ్వే యతఁడు నవ్వినప్పుడు చూచినచో నొక బ్రహ్మరహస్యము తెలిసినట్లుండును.

నవ్వేనే గాని ధూర్జటిశాస్త్రి మాటాడలేదు. గోపాల మప్రత్యాగతి సమాధానఁ బై తనదారినిఁ దాను పోయెను. పోవుచు నిట్లనుకొనెను. ఇప్పటట్లే నవ్వునులే! రేపు ప్రొద్దునవచ్చి వసుంధరతో మాటాడినప్పుడు తెలియును.

ఇట్లనుకొని గోపాలము హఠాత్తుగా నిలఁబడిపోయెను. ఇది యేమిటి తా ననుకొనవలె. తా ననుకొన్నాఁడు. ఒక కాంస్యపాత్రే తాను కత్తిచేఁ గాని వాయువుచేఁ గాని తాడించబడకుండ మ్రోగునని మ్రోగి తనపుఁ బైతన్మయమున్నచో నెంత కళవళఁబడునో గోపాలమంతే కళవళబడెను. తాను తానేనా? తన యొడలి వంకఁ దాను చూచుకొనెను తన కాళ్ళే. తన చేతులే. తన మనస్సులోఁ దాను గాక నింకెవరు? ఒకనిమేష సహస్రాంశ కాలములోఁ దా నున్మాది కావగినంత స్థితిలో నుండిపోయెను. ఆ యున్మాది దశ మరి యింకొక లిప్తాంశమందుఁగూడ నుండినచో [illegible] తగున్మాద దశాభిముఖ్యము తిరోహిత మయ్యెను.


గోపాలము నడుచుచుండెను. తనది కాని యూహ తనకెట్లు వచ్చెను? ఆ యూహ తనదికాదని తనకెట్లు తెలిసెను. ఇతరుల యూహలుమాత్రము వినిన సంస్కారములమున మన కప్పుడప్పుడు రావా? ఈ యూహ యా విధముగా రాలేదే? మన కొక యూహ వచ్చినప్పుడు సహజముగానే యుండును. మనచేయి మన మెత్తినప్పుడా చేయి యింకొకరిచేత నెత్తఁబడినట్లు పొందు ననుభవముల వేరు. మన చేయి మనమే యెత్తినపుడు సహజముగా నెత్తుదుము. సులాయాసముగా నెత్తుదుము. ఏ తీనట్లు తెలియకుండ నెత్తుదుము. మన చేయి నితరుఁ డెవడో యెత్తిపుడు సహజముగా నుండదు. కొంత బాధ ననుభవింతుము. మన మెత్తకున్న మనచేయి నెరుగకపోవుటట్లు తెలికగా నుండవలయును. అట్లుండదే. మనచేయి మన మెత్తుటయే సులభము. ఎదుటవానిచేత నెత్తఁబడినపుడు కష్టము. మన ప్రయత్న మక్కరలేనపుడు కష్టమేమిటి? ఇది చిత్రముగా నున్నది అనగా మనకొకము మనసాడులు మన సంకల్పముచేత ప్రేరేపింపఁబడి స్వేచ్ఛగా క్రియలయందుఁ బ్రకటించుట సైజము. అది ప్రకృతి దానియందుఁ గ్లేశములేదు. మన సంకల్పము మన రక్తనాళములయం దున్నది. ఆ సంకల్పము తత్సంకల్ప గతప్రయత్నము చేయి యెత్తక్కరలేదంటలో నున్నది. ఆ సంకల్ప ప్రయత్నములకు విరుద్ధముగా మరి ఎవఁడో మనచేయి యెత్తినపుడు రెండు విరుద్ధ కార్యములకు సంఘర్షణ జరుగుచున్నది బాధయనగా నిదియే. ఈ లెక్కను కంటె మనస్సు సూక్ష్మమైనది. నిశితమైనది. అచ్చటి సంకల్ప వికల్పములు, సంకల్పములాలకు నచట జరుగు ప్రయత్నము సూక్ష్మాతిసూక్ష్మ పరమ మృదుత్వము చలనక్రియా సైకరి నగోచరమైన విషయము. గుర్తుపట్టరాని విషయము. అచట మన ప్రయత్న మిది యని పరప్రయత్న మిది యని తెలిసికొనుటయే కష్టము. కాని యచటి భిన్న ప్రయత్నములయొక్క సంఘర్షణ ఘోరంతుదమైనది.

గోపాలము నడుచుచుండెను. రెండవ పినతండ్రి భార్యయే లేచిపోయెను. ఆయనకు సంతానము లేదు. తానే వండుక చేసికొని తినుచుండును. ఆతఁడునుఁ దక్కిన తండ్రులవలెనే ఆస్తియాస్తియుఁ బంచుకొనినవాఁడే. ఆ స్తియంతయుఁ దనకు వచ్చిన తర్వాత మూడేండ్లు తినుగకుండ మెచ్చ మునిగించెను. ఒక విలాసమేమి? మదరాసులో నుప్పు వెంట నేవో సగముపైన పెట్టెను. 'జాయింటు స్టా'కులఁ గొంత పెట్టెను. మరికొంత గుఱ్ఱపు బండ్ల పరదాకుఁ బెట్టెను. మొదటిభార్య పోగా రెండవ యామెనుఁ గొనవలసి వచ్చెను. అదియు లాభము లేకపోయెను. ఆయన తులశయ్యగారి తమ్ముఁడన్నచో నెవరు నమ్ముదురు? ఎవ్వరు నమ్మరు. నమ్మకపోయినచో నేమి? పర్తుగాఁ దులశయ్యగారి తమ్ముఁడని చెప్పుదురు. మారాసు పోవుచుండగా నాయన ఫలానా యని చెప్పటకుఁ దులశయ్యగారి తమ్ముఁడు. ఆయనకుఁ దృణమో ఫణమో కావలసి యెవరైనను పడినపుడు తులశయ్యగారి తమ్ముఁడు కాఁడు. కాఁడు సరిగదా! ధూర్జటిశాస్త్రికి భూమణమునకుఁ బినతండ్రి [illegible]




పాలు బలవంతమైన ఎముకలను నిర్మించునా?

[illegible]




మాంసమునకు బదులుగా వస్తువు వాడవచ్చునా? ఉచిత సంభాషణలకు వ్రాయండి— రేకా పోస్టుకార్డు వ్రాయండి:


దిడాల్డా అడ్వైజరీ సర్వీస్

పోస్టుబాక్సు నంబరు 353, బొంబాయి 1

HVM 93-102 TL



CROWN & FAVOURITE Watches



5½" Size Lever Movement with 15 fine Jewels and a Beautiful Rolled Gold Steel Back case of smart Tonneau Shape.

CROWNEX

Price Rs. 75/— nett. Postage, Packing, Insurance, Sales Tax, etc, Rs 6/— extra. Rs. 10/— advance with order essential. Available at your nearest CROWN or FAVOURITE Watches Distributors or direct from:

CROWN WATCH CO. — BOMBAY | FAVOURITE WATCH CO. — AHMEDABAD

౧౦

ఆంధ్రదేశమున నొక ప్రసిద్ధ కవి చంద్రుఁడు తన కుమారులకు నామకరణము చేయుటలో కేశవ, నారాయణ, మాధవ మొదలైన కేశవనామములలోని పేర్లు వరుసగాఁ బెట్టెను. వారి కొడుకులకుఁ దరువాత నా నామముల వరుసలోనే పోగెను. మనుమలకుఁ గూడ నా వరుసయే పోగెను. మరీచి యట్లే తన కుమారులకు సప్తఋషుల పేర్లు బెట్టెను. అందులోని యాశ్చర్య మేమనగా నే వేళ కొడుకుల కట్టి పేర్లు పెట్టవలయునని సంకల్పించెనో యా వేళ. దివ్య వేళ. కానిచో నవిఘ్నమైన వేళ ఆయనకు సరిగా నేడుగురు కొడుకులు పుట్టిరి. భేద మేమన్నగాఁ బ్రహ్మవిభక్తి ప్రత్యయమైన నకు జ్ఞో బదులు 'రావు' వచ్చెను. కశ్యపరావు, అత్రిరావు, గౌతమరావు, జమదగ్నిరావన్న మాట బాగుగనే యుండెను గాని భరద్వాజరావనను గొంత పర్వాలేదు. విశ్వామిత్రరావు, వసిష్ఠరావు మాత్రము బాగుగాలేవు. అందులో విశ్వామిత్రుఁడు మరియు బాగుగాలేదు. అతనిని వాని సహాధ్యాయులు లేడిపింప మొదలిడిరి. వీరి తండ్రి మరీచియైనను గ్రామములో 'మరీచయ్య' యనుచుండిరి. ఆయనవలన పెద్ద తగిలినవాఁడు మారీచయ్య యని తిట్టుచుండెను. తండ్రి మారీచయ్య కొడుకు విశ్వామిత్రుఁడని కొందరు విద్యార్థులు మరీచయ్య యైదవకుమారుని నేడిపించుటయు వాఁడు వచ్చి తండ్రితోఁ జెప్పుటయుఁ దండ్రి యొకరిద్దరు పిల్లలనుఁ గొట్టుటయు రెండుమూడు చిన్న తగవులు జరుగుటయు.

సామాన్యముగాఁ బండ్లదుకాణములో బేరము చేయునపుడీ కాయలు పెద్దవి యివి చిన్నవి యనక మానము. దుకాణదారు వెంటనే 'మన యైదువేళ్లు సమానముగా నున్నవా? అండీ!' అని సమాధానముఁ జెప్పును. అంగడులలోఁ గొనెడివారి యమ్మెడివారినడుమ నడచు కొన్ని ప్రశ్నలకు సమాధానము వ్యభిచారము లేని నిత్య దాంపత్యము. దానికే మి? ఏదు వేళ్లు సమానముగా లేనట్లు తులశయ్యగారితో నైదుగురన్నదమ్ములు తొకరి కొకరికి సంబంధము లేదు. ఈ మరీచయ్య యొక్క చిత్రమైన మనిసి. లక్షాధికారియే. మోకాలు దిగినపంచె, యెన్నడుఁ గట్టి యెరుఁగఁడు. వారియింటిలోఁ గూరరుచి యెట్లుండునో యెవనికిఁ దెలియదు. పూట పూటకు పప్పుచారు, నావకాయ, లేనిచో కదంబ పచ్చడి, చారు, తోటకూర, చిరుకూర చక్రవర్తికూర, పొన్నగంటి కూర, మొదలైన యాకుకూరలు. కొద్దిగాఁ బెసర పప్పు వేసి వండుట కలదు. ఆ యూరు పురపాలకసంఘము కాకమునుపు చింత చెట్లు వేపచెట్లు మిక్కిలిగా నుండెడివి. వసంతకాలము వెళ్లిపోవువరకుఁ గాకులు వేపపండ్లు మిగుల నిచ్చెడివి. కావు. మరీచయ్య పూట మిగులనియెడు. మరి యింటిలోఁ గసేమను బస్తా వేపపూత యుండును. కొంచెంచివుర చింతపువ్వు కసి మించిపోవుచో వారియింటిలోఁ భక్షకులు గొదువలేదు. మరీచయ్య యొడిగట్టి చింత

చెట్టెక్కి మొదలిడిన యంతచేవగల చెట్టు జవజవలాడిపోయెడిది. తేతాకునూని యెండఁబెట్టి పొడిఁజేసెడివారు. ఈ పొట్టును వేపపూతయు నీ రెంటివిషయములో మరీచయ్యకు లోభగుణములేదు. పదునైదేండ్ల క్రింద నొకసారి యా యూరిలో 'ఇన్‌ఫ్లూయంజా' జ్వరము పట్టుకొనెను. ఆ జ్వరము నాలుగైదు దినములే కాచిపోవును. తరువాత వారము దినములవరకు మనిసి కోలుకోఁడు. ఏదితిన్నను నోటికి రుచించదు. రుచి చచ్చిపోవును. అప్పుడు చింతపొట్టు పచ్చడిఁ దినవలయును. దానితో సోలెడు బియ్యపన్నము తినవచ్చును. ఏ సంవత్సరమును చేయఁడు. ఆ సంవత్సరము మరీచయ్య యైదు బస్తాల చింతపొట్టుఁ జేసెను. ప్రతిష్ఠరావలసిన గీతయున్నచో నట్లువచ్చెను. అడుగనివారేది పాపము. వాళ్లుబస్తాల చింతపొట్టు జ్వరముపడి లేచినవారికెల్ల నిచ్చెను. అదివరకెల్ల మరీచయ్యలోభి, మారీచయ్య యనెడివారి నోరులెల్లఁ గట్టువడినవి. ఈ కట్టువడుట జనులయొక్క కృతజ్ఞతా భావాధిక్యము గాని మరీచయ్య యౌదార్య మేమాత్రమును గాదు. అతని పిసిని గొట్టుతనమునకుఁ జనిపోయిన యతనికొడుకే పతాక. కొడుకులు చదువుకొనుట యతనికిష్టములేదు. ఏ నెల, కానెల జీతములు కట్టుట యొక మారీచవల్ల ఘట్టము. తరువాతఁ గొన్నాళ్లకు నలుగురైదుగురు కొడుకులు కొక్కసారి జీతము గట్టవలసివచ్చెను. పెదకొడుకు లిద్దరు ఫోర్తుఫారముతో మానిరి. చిరి. అప్పటి కాయూరిలోఁ హై చదువు లేదు. తరువాత నిద్దరు కొడుకులు చదువవచ్చిన వేళకున్నత పాఠశాలవచ్చెను. వారిద్దరకుఁ దప్పలేదు. అందులో నొకడు వైద్యవిద్య చదువుటకు మదరాసు పోదునసెను. నాలుక పీకికొనినను తండ్రి దమ్మిడీయీయననెను. అతఁడు పెండ్లము మెడలోఁ గలమ్మిపోయి చేరెను. అచటనుండి యుత్తరములు వ్రాయును. తంతివార్తలిచ్చును. ఇంటిలోఁ దల్లి భర్తతో వేయివిధములఁ జెప్పును. ఆ మెమాటకు చెలామణి కలదా? ఏడుగురు మగసంతానమునుఁ గనెనే కాని యామె కతనివద్ద పాకాగతములేదు. ఆయింటిలోఁ బ్రతిదినము ప్రాగ్వాటారిన తర్వాత భోజనము. ఆమె యెండకెండిన నల్లేరువలె యిల గరచుకొనిపోయెను. పాడిదగ్గలేని వారాయింటిలో లేనేలేరు. దగ్గినచో నొక్కటియే యౌషధము. చారెడు బియ్యము రోటిలోవేసి దబ్బి రెండు నల్లేరు కాడ లందులోఁగలిపి నూరి రొట్టెగాల్చుటయుఁ దినుటయు. నల్లేరుకాడ వేడిచేయును.




## కవిసమ్రాట్:
## శ్రీ విశ్వనాథ సత్యనారాయణ

వాతపు దగ్గులమీద నది పనిచేసినచోఁ జేయవచ్చును. వేడి మీఁద వచ్చిన దగ్గుల నది వృద్ధిఁ బొందించును. కాని యొక్క చమత్కార మున్నది యాయువు సరిగా నున్నచోఁ బ్రతివ్యాధియు దానియంతటనది సద్దుకొనును. పుష్టియుబలుపునుండవు మనుష్యులట్లే బ్రతుకుచుందురు లేనిచోఁ దిండికి లేని యీ దేశమున నిన్నికోట్లమంది యెట్లు బ్రతుకుచున్నారు?

ఆ వైద్యము చదువబోయిన కొడుకు నకుఁ బెండ్లము కాపురమునకు వచ్చెను. చిన్నవయసు భార్యాభర్తలు సుఖముగా నుండవలయునని వాంఛింతురు. ఒకచీర కొనవలయుననిన నత్తరుఁ గొనవలయుననిన పూవులు కొనవలయుననిన నాకుఅహాఁ డెచ్చటనుండి తెచ్చును. తన యత్తవారిచ్చిన కట్నమేయున్నది యైదువేలు. అది యిమ్మనినను, దండ్రి యీయఁడు, ఒకరోజున నా భార్యాభర్తలు "నైట్రిక్ యేసిడ్" త్రావి చనిపోయిరి. అభియోగమేలేదు. ఆదెబ్బలో మరీచయ్యకు నాల్గైదువేలు చేతివి వదలెను. ఆధనముఁ గొడుకున కిచ్చినను సరిపోయెడిదే. ఇంతకు మరీచయ్యకేమి నష్టము తనయింట నారుగురు ఋషులు మిగిలిరి. చాలదా? తక్కిన యారుగురు ఋషులకు వానిభాగము యజ్ఞదక్షిణగా వచ్చెను. వారిలో గౌతముఁడు గడుసరి. తన వివాహపుఁ గట్నముఁ దాను చేతిలో వేయించుకొనెను. ఇంకఁ దండ్రి యాటలెట్లు సాగును? మరీచయ్యగూడ మునుపటి బిగువుమాల్తి సడలెను. గౌతముఁడు బి. ఏ. పరీక్షనిచ్చెను. ఆ స్తిపంపకము కావలయునని పట్టుపట్టెను. నాలుగేండ్లు గింజుకొనినను మరీచయ్యకది తప్పలేదు. పిత్ర్యమైనది లక్షయైనను మరీచయ్య కొడుకులకుఁ బంచినది రెండు లక్షలన్నర. సుమా రొక్కొక్కరికి నలుఁబదివేల యాస్తివచ్చెను. గౌతమ రావాస్తి చేతికివచ్చిన క్షణములో మూడు పూవులారుకాయలుగా వెలిగెను. వందవోట్లుల బల్బు పెట్టినట్లే. ఆసేతు శీతాచలము శృంగారయాత్ర సలిపెను. అతఁడుపోని పుణ్యక్షేత్రములేదు. చూడని రమ్యప్రదేశము లేదు.

ఇంతయుఁ దిరిగిన తర్వాత నానా క్షేత్రములలోని దేవార్చకులయు దేవాలయాధికారులయు మోసములు చూచియో క్షేత్రవాసుల కైతవము లెరిగియో యతనికి దేవాలయమన్నను దేవుఁడన్న వసహ్యత కలిగెను. అతడు "ఇంగర్సాల్" మొదలైనవారి గ్రంథములు చదివెను. "గే దే మాపసా వ్రాసిన గ్రంథములు చదివెను. అందరు భారతీయులు వానినరము చేసి కొన్నట్లే చేసికొనెను. ఇంగ్లీషుభాషలో నికి తర్జుమాయైన యనేకులు యూరపు గ్రంథకర్తల కావ్యములు చదివెను. పాశ్చాత్య సారస్వతమతఁడు త్రావి వ్రేచెను. కాని యీరీతిగా నతనిమనస్సు విద్యచేత నిండినప్పటికి నతనిగృహమునందు ధన మెడిపోయెను. అరికశాస్త్రమేమి సారస్వత మేమి విమర్శ గ్రంథము లేయింగ్లీషుభాషలో నతడు కొనని గ్రంథములేదు. ఎంతటి యపురూపమైన గ్రంథమైన నతనియొద్ద దొరకును. మానిసికూడ మిక్కిలి స్పృహణీయముగా నుండెను. ఎప్పుడును గ్లాస్కో కంటె మెడచొక్కా. నూరు నెంబరుప్పాడజరీయంచు దోవతులు. పాదములకు మఖమల్ చెప్పులు. ఎఱ్ఱని బక్కపలుచనివాఁడు కొంచెము పొడగరి. నాసారంధ్రాంతములు మీసములు వేసవితల కత్తిరింపు. కనులకు చట్రములేని కన్నద్దాలు, దాని చివర నుంచి నల్లని పట్టుదారము వ్రేలాడి దారపు చివర చొక్కా గుండీలో నుండును. ఎడమచేతికి మణికట్టు గడియారము. బంగరునొలుసు. అతనినిఁ జూచినచో మన్మథుఁడు వేసము మార్చి నట్లే యుండును. చివరి కుద్యోగము చేయక తప్పక వచ్చెను. అతఁడు చదివిన చదువున కాయూరిలో నున్నత పాఠశాలలోని యుపాధ్యాయపదవి యేమి గొప్ప? అచటి తక్కిన యుపాధ్యాయులకే భయము వేసెను. కాని గౌతమరావు విద్యావిషయము, దేవుఁడు లేఁడని వాదించుట, ఈ రెండును వదలి పెట్టినచో నిరాడంబరుఁడు. సులభుఁడు.

నేటికి నతని వేసపు సౌకుమార్యములో సుష్పాతిక చచ్చిపోయినది. ఆ పూర్వపు తీరుకు నేడు చూచాయగా మాత్రమే కన్పించును. అతఁడు గోపాలునికంటె నాలుగైదేడులు పెద్దవాఁడు.

ఈ యారుగురు ఋషులలోఁ బెద్దవాండ్రిద్దరు వ్యవసాయదారులు తరువాతి యిద్దరు హైదారేండ్ల క్రిందటనే పెద్ద బస్తీ లకుఁబోయి వర్తకములో దిగిరి. గౌతముఁడును వసిష్ఠుఁడు నిద్దరే తత్తుల్యులైన నాగరకులలో నుండిరి.

గౌతముఁడు నెలకు రెండుసార్లు తన యుద్యోగమును మానుదు ననును. మానక పోవుట కొక్కటియే కారణము. అతఁడు రెండుపూటలు చక్కగా భోజనము సేయవలయును. రెండుపూటలు మంచికాఫీ త్రాగవలయును. ఉత్తమజాతి సిగరెట్టు త్రాగవలయును. ఈ యుద్యోగము లేనిచో వాని కిబ్బంది కలుగునని భయము. భయ మదిగోయని చూపించునది భార్య.

చివరివాఁడు వసిష్ఠమహర్షి. శాస్త్రి, రావు, పంతులు, శర్మ మొదలైనని యేవి తగిలించినను వసిష్ఠశబ్దము ధోవతికట్టుకొని దొరటోపి పెట్టుకొన్నట్లుండును. అందుచేత నా చివరివాఁడు తన పేరునకు మహర్షి యనియే తగిలించుకొనెను. లంకను పుట్టిన వారెల్ల రాక్షసులే యన్నట్లు వాఁడును స్వర్గానికిఁ దనచేతనైన నిచ్చెన లెత్తుచునే యుండెను. మహర్షి యన్న శబ్దము నేతిబీరకాయ యగునేమో యని వాని భయము. అతఁడాహారపుహారముల మీఁదఁ బ్రకృతి వైద్యముమీఁదఁ బట్టించెను. ఈ నాల్గుశాఖలుగా నున్న యా కుటుంబములో "వది గోగాంధి కంఖారావము నుఁ బూరించెను. నాకు వినఁడుచున్నదన్నవాఁడతఁడొకఁడే. అతనికొక్క విషయములో మాత్రము నష్టముజరుగలేదు. అతఁడును కృష్ణజన్మస్థానమునకు వెళ్లివచ్చినవాఁడే. పూర్వమే రాజభటులు దన్ను లాఠీలతోఁ దన్నినతో వారిపుడతనికి నమస్కారము చేయుదురు. ఒక మంత్రికాలేదు. ఒక శాసనసభాసభ్యుఁడు కాలేదు. చివరకు జాదేయసభలో జిల్లాసభ్యుఁడు కాలేదు. అతనివలనఁ దొలినాడు స్వాతంత్ర్య సమరమునందలి మొనలు బహు కోణాఘాతములు చేసెను. నేడతఁడెందులకుఁగాలేదు. ఎలుకమీఁదఁ బిల్లిని, పిల్లిమీద నెలుకను నెక్కించుటకు నతనికిఁ బిల్లియేదియో యెలుక యేదియో తెలియదు, సహజముగాఁ 'బోనీ' యనెడువాఁడు అందుచేత నెచట నుంటినే గొంగడీ యనగా వేసినచోటనే యుంటిననుచున్నాఁడు. చివరికై దెకరము లుగూడ సంపాదించుకొనుట చేఁతగాని వాఁడు. తండ్రియిచ్చినయాస్తి రాచరికము వారేమి? దేశనాయకులన్న వారేమి, స్నేహితులుపెట్టిన పత్రికలకు ధరావతులేమి 'బలబలాతులు తినిపోయెడిదిలు పెసలు' గానైనది. ఇపుడు ప్రకృతిసిద్ధుఁడైనాఁడు. సిద్ధశబ్దము. ఋషిపర్యాయముగా నగుట కేమి యభ్యంతరముండదు. కుండికాస్నానాలు సితాసితపిశంగ కాశ్మీరవర్ణ పరిరంజిత కాచగోళ పరివర్తిత సూర్యకిరణ స్నానాలు నింబఫల పానీయాలు మండు మట్టి పరమౌషధాలు. చలువచేయని ముతక ఖద్దరు నాఁడొక మహర్షియే యయ్యెను. అతఁడు బ్రహ్మచారి. అనగా నిజముగా బ్రహ్మచారి. భార్యయుండియు బ్రహ్మచారి.

గౌతముఁడు వసిష్ఠుని యింటిలోనే నివాసము. వారిద్దరకుఁ బ్రస్తుతమందే సామ్యమునులేదు. పూర్వమెప్పుడో యిద్దరును నతఁడు కొన్నాళ్లితఁడు కొన్నాళ్లొక్క తల్లిగర్భమున నుండిరనుటయే సామ్యము. గౌతమునకు దేవుఁడులేడు. వసిష్ఠునకుఁ బచ్చిబీరకాయలోఁ గూడ దేవుఁడున్నాఁడు. వారిద్దరకు నేమియుఁ బడదు. అతఁడు దేవుఁడు లేఁడనును ఇతఁడు చూపించుమనును. గౌతముఁడు నేనిట్టి వొప్పకొనను ఇవి కాకతాళీయములు. ఘుణాక్షరములనును. వసిష్ఠుఁడు చిన్నవాఁడైనను దేవుఁడున్నాఁడన్న వానియందు సహజముగా నుండు పలసిన పెద్దతన మవలంబించి 'నీకిజన్మకుఁ దెలియదు పోరా' యనును. గౌతముఁడు పాశ్చాత్యగ్రంథములు విప్పును. వసిష్ఠుఁడు ప్రకృతియేగ్రంథము ముందరనది చదువుకొనుట నేర్చుకొనుమనును. వారిద్దరు పోటాడుకొనునపుడు చూచెడువారికి భయము వేయును. కొట్టుకొందురేమోయని. అంత వాదించుకొని 'ఒరే! అన్నయ్యా' యని యతఁడు పిలచును. 'ఒరే! వసిష్ఠా!' అని యతఁడు వచ్చును. ఒక్కొక్కప్పుడు వాదించుకొని వారమువినము లొకరితో నొకరు

మాటాడుకొనకుండుటయు గలదు. వసిష్ఠుఁడెప్పుడును తన యన్ననుఁ దనయింటిలోనుండి పొమ్మనలేదు. తల్లి గర్భగృహములోఁ గలిసియున్నామన్న యభిజ్ఞబల వత్తమమై సామాన్యలౌకిక గృహనివాసమునకుఁ బ్రాధాన్యము నిచ్చెను.

గోపాలము వారియింటికి వచ్చెను. వసిష్ఠుఁడు వదిలోని యొండుమట్టిఁ దెచ్చి తలకుఁ బట్టించుకొని కూర్చుండెను. గౌతముఁడు తమ్మున కెదురుగాఁ గూర్చుండెను. గోపాలము వచ్చినంతనే యిద్దరును రమ్మనిరి. వసిష్ఠుఁడు చాపఁ దీసికొనిరమ్మని భార్యనుఁ బిలిచెను. గోపాల మచటనున్న యొక రాతిమీఁదఁ గూర్చుండెను. ఏమిరా! యెప్పుడు వచ్చినావని గౌతముఁడు. అచటినుండి వారి ప్రసంగమున్న దమ్ములమధ్యవలె లేదు.

వారు ముప్వురుఁ బాతికయేండ్లకుఁ బైన ముప్పది యైదేండ్లకు లోపు వయసువారు. అన్నాదమ్ములయ్యు నొకరితో నొకరు పరాచికము లాడుదురు. వసిష్ఠునితో గోపాల మాడు మొదటి పరాచిక "మేమిరా యన్నయ్యా! వదినె యేమైనా?" యనునది. గౌతముఁడు "అదియేమిటిరా! బ్రహ్మ మానసపుత్రునిఁ బట్టుకొని యిట్లడిగెదవేమి" యనును. గోపాల మాయనకు వందమంది కుమారులనును. వసిష్ఠరావు 'వారు నూరుగురును చచ్చిపోయిరి. అందుచేత వసిష్ఠుఁడు మరల సంతానమును వాంఛించుట లేదా'నెను.

అలవాటును చుట్టరికమును తెంచుకొరాని బంధములు. అచటఁ బది నిముసము లున్నతర్వాత గోపాలమునకుఁ దనలోఁ దనకే యాశ్చర్యమయ్యెను. ఈ యన్నల నిద్దరనుఁ జూచి గోపాలము తన బరువెంతో మరచిపోయెను. గోపాలమునకు వాగిద్దరి యందుఁ బ్రేమయు చనవే గాని గౌరవమెప్పుడును లేదు. వారి మాటలయందు గాని యభిప్రాయములందుగాని మన్నవయే లేదు. వారితో వసుంధరసంగతి చెప్పియేమి? చెప్పకేమి? దేవుఁడే లేడనెడివాఁడతఁడు. లేనియెడగూడ నున్నాఁడనెడివాఁ డితఁడు, తాను చెప్పబోవుదానికి విమర్శించి వివాదపడి యస్తినాస్తి విచికిత్సాంతమునఁ దన చెప్పినదాని నెదుటివాఁ డంగీకరించుటలోఁ దృప్తి యున్నది గాని డూ డూ బసవన్నా! యనగా తల యాడించినచోఁ దృప్తిలేదు, ఔననకలెఁ గాదనవలె. చివరకుఁ దనదారికి రావలె. అది మన యభిప్రాయ మెదుటివానికిఁ జెప్పిన సొగసు. ఇది సామాన్య మానవజాతి లక్షణము సామాన్య సంసారుల లక్షణము. జమీందారులును రాజులును వారి తరహా వేరు. నిర్మేఘమైన యాకాశమునుఁ జూచి జమీందారు ప్రక్కనున్న దివానుతో నేడు తప్పకుండ వాన కురియు ననును. ఔను ప్రభూ! పది దుక్కులైనఁ గురియునని మంత్రి యనవలయును. లేనిచో వాని యుద్యోగము గుంటఁ బెట్టి గంట వాయించును. అట్లే యొక విద్యాధికారి కుచేలోపాఖ్యానము వ్రాసినగట్టు ప్రభువుముందర నన్నయ్య యెందుకుఁ బనికివచ్చునని యన్నాఁ డనుకొనుఁడు. మరునాఁ డాక్రింది యుద్యోగి గట్టు ప్రభువు యొక్క కవితా నైపుణ్యమునుగూర్చి భారతి కొక వ్యాసము వ్రాసిపంపును. ప్రభువుల కిట్టి వ్యర్థమైన తృప్తి యుండును గాని సామాన్య మానవుల కుండదు. అందుచేత గోపాలము వసుంధర విషయము వారితోఁ జెప్పవలయునా? లేదా? కాని ప్రసంగధారా ధోరణీ సమునాత్తమై దానియంతట నదియే వచ్చెను వసిష్ఠుఁడు తెచ్చెను. "ఏమిరా! వసుంధరభర్త లేచి పోయినాఁడట కదా?" అని యడిగి యూరకుండక గోపాల మతఁడు నియోగి యగుట కిష్టపడలేదని తాను కర్ణాకర్ణిగా విన్నవార్తఁ బుచ్చికొని "యయినది యేమిరా మనది నిక్షేపమవంటి వైదిక కుటుంబముగదా? మన పిల్లను నియోగులకిచ్చుట యేమిటి?" యని వెక్కిరింపుగా ననెను. గోపాలమునకు కోపము వచ్చెను. నవ్వు వచ్చెను. నెపోలియన్ లోకైక వీరుఁడు. ఒక ఖండమంతయు నతని పాదాఘాతము క్రింద దద్దరిల్లెను. ఎదురుగా నిలుచున్న యతని గుండె దిటవుచూచి ఫిరంగి గుండ్లు పెడతిరిగి పోయెను. వాని కెలకను చూచినచో భయమట. సింహ వృషభములు 'ఖణిల్లని' రంకె వేయునట్టడవులలో నిర్భయముగా నిదురించుచు నెలుకలు వచ్చునేమో యను భయముతో నది రాకుండ నొక యెత్తైన ప్రదేశముఁ జూచుకొనెడివాఁడట. శకుని దుర్యోధనాది కురుమహారణ్య దహనశీలి వివచ్చుఁడు కిరాతులకు నోడిగినట్లు. అది కౌర్యాన్యాయాంతము.

ఇది కౌర్యప్రసంగములో నడుమనడుమ గల యొక విచిత్రపు భ్రాంతి కళలు.

గోపాల మామాటపట్టుకొని 'వసుంధరయిప్పుడు పెద్దయోగిని యైనది ఆమె తపస్సులో మునిగియున్నది అనెగదిలోని కివ్వరునఁబోవుటకు వీలులేదు. అనుజ్ఞ లేకుండ నన్ను గూడ రానీయలేదనెను.

వసి—ఎవరా రాణీయనిది? గోపా—సింగరవేలు. గౌత—వాఁడు మీయింటిలోఁ బెద్దకొరయైనాఁడు. అన్నయ్యకుఁ జెప్పెడివారెవరు? వసి—వాఁడు హరిజనుఁడగుట వలననే నాకీ కోపము? గౌతమ—నాకేమి కోపము? నాకు దేవుడులేఁడు. మతములేదు. సంఘములేదు వసి—తిండిజరుగుట కుద్యోగమున్నది. వండిపెట్టుటకు వదినెయున్నది. ఉండుటకు నాయిల్లున్నది. గౌతమ—ఒరే గోపాలమూ! వానియింటిలో నుండుచున్నావని నడుమనడుమ నిదియొక బెదరింపురా! గోపా—వానికిష్టములేనిచో నీవు వచ్చి మాయింటిలో నుండుము.

గౌతమ—సరే కాని యిదియేమిటోయ్ వసుభర్తరాలైనదేమి? దేవుఁడుభక్తి మొదలైన వెఱ్ఱివేషాలు మనయింటినుండి వైతొలగిపోయి పుష్కరము కావచ్చినది. అన్నే ళ్లైన తర్వాత కాలు కత్తులకుఁ గూడఁ గాలదోషము పట్టును.

వసి—అది యిప్పుడెట్లున్నది? గౌతమ—అదీ? వసుంధరమ్మ గారనుము. అబిడ మీరాబాయి. ఆబిడ పేరేమిరా? తిరుపతిలో నున్నదట! చెంబుకథ వ్రాసినదట. వసి—నాకునుఁదెలియదు. గౌత—ఎవరో లే! యీ బిడయును నీచెల్లెలనుకొనుచున్నావేమి? కాదుగాని! గోపాలమూ! మేరియాయును వసును నెలవాళ్లక్రింద, నెలదాటినదేమో! యొకనాటి సాయంకాలము కొండవెనుక నదివద్ద నాకుఁ గన్పించినారు. నేను వసు మొగము చూచినాను. మీకు మాకు నెక్కువ రాకపోకలు లేకపోయినను నది నన్నెప్పుడు చూచినను సరే "అన్నయ్యా" యని దగ్గరకువచ్చెడిది. ఒకవేళ నితరస్త్రీలతోఁ గలిసి పోవుచున్నచో 'నన్నయ్యా' యనిపిలచినట్లునవ్వెడిది. ఆరోజు నన్నుఁ జూచినది. దాని మొగములోనికి వికాసమే రాలేదు. అప్పటికి దానిపెండ్లి యయి పది పదేనుదినములైనది. నాకు మనస్సులో మిక్కిలి కష్టము వేసినది. ఏదో వివాహమైనది సుఖపడునను కొనగా నది యిట్లున్నదేమి యని. ఆ యుమా కొంతమును నేను నాలుగైదుసార్లు చూచితిని. వాని మొగమున నదియేమో? కళలేదు. వాఁడు వట్టి చచ్చు దద్దమ్మవలె నున్నాఁడు. వానివలనఁ బిల్లకు సుఖము లేదనుకున్నాను. వసి—ఔనోయీ! వైరాగ్యము గల్గుట కట్టివేవో హేతువులు కావలయును. అతఁడు వెడలిపోయెను. చెడిపొగగినదనుకొనగా నదియుఁ జెడగా దాని, కెంత వైరాగ్యము కలుగవలయును? కలిగినది. ఈ సంసారములోఁబడి యేన్నాళ్ళు పడి కొట్టుకొన్న నేమున్నది? గౌత—మట్టి. వసి—ఇదుగో వీడింతేరా! మనము యథార్థముగా హృదయపూర్వకముగా కచ్చితముగా మాడాడునపుడు తాను పరిహాసములోనికి దించును. గౌత—అబ్బాయీ నాకెందుకు? నాకీ పిచ్చి నమ్మకములు లేవు. ఇప్పుడు వసుంధరకు వైరాగ్యము కలిగినదని మీ రనుచున్నారుగదా! రేపు మరల నది పెండ్లిచేసికొనినచో నేమగునో చూతమని లేచిపోయెను. వసి—చూచితివిరా, దైవములేఁడు. తల్లిలేదు. చెల్లెలు

లేదు. గోపా—చెల్లెలెందుకులేదు? వసుంధరయన్నచో నా పేరుయేగదా! ఈ సంఘ వ్యవస్థయందు వానికి నమ్మకము లేదు. వసి—నాకులకు వానిమీఁద నమ్మకములేదు. నాకు సంగీతమురాదు. రాగము లన్నియుఁ దెలియును తాళము లన్నియుఁ దెలియును. నేను క్రొత్తదిసచో వాఁడు చెప్పినట్లుగా మట్టి ఈ సంగీతమునందు నాకు నమ్మకము లేదందును. ఈ కర్ణాటక సంగీతము పాడినదే పాడుదురు. క్రొత్తయేమియులేదు. వట్టి విసుగుపుట్టు నందును. అనినందువలనఁ బ్రయోజన మేమి? గోపా—మరి నిజముగా విసుగుపుట్టకుండ నుండవలయునుగదా! క్రొత్తక్రొత్తవి వచ్చినచో విసువు జనించును. వసి—నీకు విసుగెప్పుడు పుట్టుచున్నది. ఒకటి అల్పులు పాడినచో. రెండు. అధికుఁడు పాడినపుడు. దాని లోతులు నీకుఁ దెలియనిచో, నిజమైన గానరసాస్వాదనము నీవు చేయగలిగినచో నీకు క్రొత్తక్రొత్త లక్కరలేదు. ఆ యధికమైన దానిని వదలి యల్పాల్పములైనవానితోడనే నీకు బరిచయమైనపుడే నిజమైన తృప్తి నీకున్న దెరుగవు గనుక నీకుఁ గ్రొత్తక్రొత్తలు కావలయును.

గోపాలమునకు శాస్త్రీయమైన చర్చయన్నను సమాధానము లన్ననుఁ బట్టరానంత యేవగింపు. వసిష్ఠునిలోని యీ లక్షణ మతనికిఁ దెలియును. ఆ వ్యాధి మూఁడేండ్లకంటె నిప్పు డెక్కువ ముదిరినట్లుఁ దోచెను. కాని యట్టివానియందు దనకున్న యేవగింపను వ్యాధి తని కిప్పుడు తగ్గుచున్నట్లుఁ దోఁచెను. అతని యీ సమాధానము తనకు బాగుగా నున్నది. బాగుగా లేదు. ఇదివర కిట్టివి మొదలుపెట్టినంతనే లేచిపోవలె ననిపించెడిది. సమాధానము పూర్తియైన తర్వాతగూడ నిపుడు కదలవలె ననిపించుటలేదు. ఎందుకు లేదు? తనకు లేవవలెననియే యనిపించుచున్నది. లేవఁడేమి? 'లేవలేడా? మాటాడకుండ కూర్చున్నాఁడు. వసిష్ఠుని చెప్పినవాక్యములు మననముఁ జేయుచున్నాఁడు.

రెండు నిముసము లైనతర్వాత వసిష్ఠుఁ డిట్లనెను. ఏమిరా, గోపాలమూ! నీకు బూర్వ మిట్టిమాటలు రుచించెడివి కావే! గోపా—ఇప్పుడు నాకు రుచించెనని నీకెట్లు తెలియును? వసి—ఎంతచక్కగాఁ జెప్పినావని యిప్పుడే యంటివిగదా? గోపా—నే ననుట యేమిటి? నే ననలేదు. వసి—నీ కిష్టము లేకపోయినచో లేకపోవచ్చునుగానీ యిప్పుడనినమాట నిప్పుడే కాదందువేమి?

నీ వన్న మాట నా కర్థ మగుటలేదని గోపాలము లేచిపోయెను. నేననలేదే! నా నోటివెంట నామాటలు రానప్పుడు వచ్చినట్లు వసిష్ఠుఁ డెందుకనుకొనెను? ఒక వేళ నాకుఁ దెలియకుండ నామాటలు నా నోటివెంట వచ్చినను నాసవ్వడి నాకు వినిపించవలయునుగదా? నా యూహ కాని యూహ వచ్చినప్పుడు తెలిసినది నాకు, నామాట కానిమాట నోటివెంట వచ్చినపు డెందులకుఁ దెలియదు నాకు? ఈనాడు నేనూహించినది నేనుకాదు. నేను మాటాడినది నేను కాదు, నేను చేసినది నేనుకాదు. నేనేదో గాలిలోనున్నాను.


అనుకొన్నంతలో ఛీ! గాలి కాదన్నట్లు వినిపించెను. గాలి యనినచో దయ్యమా? నే నాయర్థ ముద్దేశించలేదే! తరువాత నడచినది గోపాలముకాదు.





MARGO SOAP
*The ideal soap*
మార్గో సబ్బు


అచ్చమైన వేపనూనెతో తయారు చేయబడినది. నాణ్య మగు సబ్బు. అది మృదుల పరచుటకు క్రిములను నిర్మూలించుటకును పేరొందినది. మనోహర సువాసన గలిగిన రమ్యమైన సబ్బు. అతి సుకుమారమైన చర్మమునకు గూడ చెరుపుచేయదు.



A Calcutta Chemical Product



ఒంటరియై విచారముగా యుండిన కాలేజి విద్యార్థిని




ఇప్పుడు బహుమానములను సంపాదించినది— క్రుషెన్ చేసిన మేలుకు కృతజ్ఞత దెలుపుచున్నది

కాలేజి చేరి ఒక ఏడాదికిమునుపే, సీత తన సౌందర్యమును పోగొట్టుకొనెను స్నేహితులు కూడ వదలిరి. ఆలసినదై శ్రద్ధ లేనిదాయెను. చర్మమంతయు చమటకాయమై మంట పెట్టెను. అందరూ ఆమెను మంద బుద్ధియనియు, ఏ చిన్నకారణమునకునూ కోపగించుకొనుననియు తలచిరి తుదకు, తాను కాలేజి వదలెదనని తల్లికి తెలియజేసినప్పుడు, మాతో శ్రీగారు "ప్రతి ఉదయము కృషెన్ వాడిచూడు" మని మంచి సలహా యిచ్చిరి.

ఒక ఏడాదైనా నిమ్మట,తన తరగతిలో మధ్యమ పరీక్షయందు బహుమానము సంపాదించినదాయెను, "మంచి సౌందర్యము మరియు బుద్ధియు చేరి యుండుట అదృష్టమే" అని స్నేహితులు చెప్పసాగిరి. అందుకు సీత మందహాసముతో మాతో శ్రీగారిచ్చిన సలహా మనస్సుకు తెచ్చుకొనెను

మనుష్యజాతిని బాధించే వ్యాధులలో సగము వ్యాధుల కారణము, లోపలి అచేతనమే. ఈ లోపలిచేతనము సరియుంచుకొనుటకు "ప్రతి దినపు చిన్న కృషెన్ డోజు" ఒక నమ్మికమైన సురక్షిత మార్గము. కృషెన్ ఆరు లోహలవణము చేరికయై మీ లోపలి యింద్రియములను చక్కపఱచి, రక్తమును పాడుచేయునట్టి అక్కరలేని గల్బునంతటివి బయటికి త్రోసివేయును. కృషెన్ మీకు పరియైన ఆరోగ్యానుభవమును, చూపులను తెచ్చును.

ఈనాడే కృషెన్ తెచ్చుకొండి. మందులవ్యాపారులందరి వద్దనూ వసుపు రంగు కార్టనులలో అమ్మబడుచున్నది వెల. రూ. 1-10-0.




మీరు కూడ ఆ
క్రుషెన్ సేవనానుభవము పొందుడు



# స్వర్గానికి నిచ్చెనలు

## కవిసమ్రాట్ శ్రీ విశ్వనాథ సత్యనారాయణ

౧౧

తరువాత మూణ్ణెల్లకు బదిమంది బ్రాహ్మణ స్త్రీలు సాయంకాలమునకు చేరటమునకు బయలుదేరినట్లు భూషణము గారింటికి బోవుచుండిరి. ఈ నాల్గు దిన ములలోనను యూరంతయు దుకతుక లాడెను అదిగో పులి యనిన నదిగో తోక యను జనము పారావారము చిలవలు పల వలు నివాసములో సృష్టింపబడును ఒక క్రియ జరిగినచో నిమేషనిమేషమునది పరి ణామము జరుగుచునే యుండునుగదా! ఎవడు చూచినను తాను చూచిన నిమేష మందలి పరిణామమునే చూచుచుండును తత్పూర్వ నిమేషమందలి పరిణామమును దాను చూడడు చూడవేలేడు ఆ పరిణామ మును నితరులు చెప్పగా విని యూరకే విశ్వ సించును ఆ పూర్వము చెప్పువారికి యాథా ర్థ్యము మీఁదను వాని విశ్వాస మంతయు నాధారపడి యుండును. నిష్కృత్రిమబుద్ధి యగువాఁడు, నిర్భయుఁడు యోగి యొకఁడు కలఁడు. యెంతసేపు విని యంతట నతని యద్భుత విషయము అతని జన్మవృత్తాంతము మఱి యెద్దో పూర్వాశ్చర్యము పదిమంది చెప్పుదురు. నీచేత దృష్టమైన యీ యద్భుత విషయము యొక్క బలము తత్పూర్వ విషయములను నీచేత విశ్వసింపఁ జేయును. ఏదియైనను సరే యద్భుత విషయ మైనచో విశ్వసించుట మానవజాతియొక్క వ్యాధి.

ఈ నాల్గునాళ్లలో వసుంధర పుట్టిన పుట్టినుండి మహాయోగినియే యయ్యెను. పదునెనిమిదేండ్ల క్రిందట తులశయ్యగారు చనిపోవుట. తూతుచెవికో నేదో రహస్య మూదిపోయినాఁడు. ఈమె యిటువంటిది కావలసియున్నది గనుకనే యాకర్త చని పోయినాఁడు. ఎవ్వే! ఆ మహాత్మురా లేమిటి? మరల వివాహము జేసికొనుట యేమిటి! భూషణముగారితోఁ బనియుండి యాయనవచ్చి పదిదినములుండిపోయెను ఏమున్నదమ్మ! అంతటి తల్లిని బట్టుకొని—పోనీ వారి కనులే పోవును—ఈ ద్వికముగా దేవతాస్వరూప మేర్పడఁ జొచ్చెను.

వారందరు నాగమణమ్మ యనయాయిమలు ఈ యనెడువారు కొందరు విశ్వ సించిరి. కొందరు నాగమణమ్మకు భయ పడిరి. ధూర్జటిశాస్త్రి యన్నల భార్యలు వసిష్ఠునిభార్య గౌతముని పెండ్లము మరి నలుగురైదుగురు జ్ఞాతుల భార్యలు వీరందరు కలిసి భూషణముగారింటిదాక వచ్చిరి. వీరందరు భూషణమును వెలివేసి యెనిమి దేండ్లపైన నైనది. ఆదారివెంటఁ గూడి నెన్నడుఁ బోలేదు. పోయినచో భూషణ మూర్తికి కరుణమీఁద నన్నచో వదినగారు కేమయ్యె భూషణము! అని పలుకరింపవచ్చునేమో! మరదండ్ర నాతఁడు పలుకరింప వలయు నేమో? అందుచేత గడచిన యెనిమిదేండ్లా సందు మర్దారు గోపాలము మేడమీఁదికిఁ బోవుచుండగనే సింగరవేలు పోనీయ లేదట. మనలనుఁ బోనిచ్చునా? ఎందుకుఁ బోనీయఁడు? మనము వచ్చుచున్నామని యా మహాయోగినికిఁ దెలియదటే? మనసు న్నచుండగా వాని వద్దుపెట్టనిచ్చునా?

తీరా వారి ద్వారబంధమువద్దకుఁ బోవు సరికి నాల్గు కాళ్లు వెనుకాడినవి తక్కిన వారు మనము వారింటికిఁ బోయినట్లు కాదు దేవుని పెండ్లికందరుఁ బెద్దలేయని తీసికొని పోయిరి మరి యింకొక యనుమానము.

ఆలోపల సింగరవేలుతో నింకొక వారి జనుఁడుండెను. చూచుచు చూచుచు వారి దగ్గరగాఁ బోవుటయేనా! శరీరము నెత్తుకొని సంభాచారము చిక్కగానుండును మనసు వాంఛాబలముచేత నవనుభూత మహావిష యకృత బలాత్కారముచేతను నంతర్గతమై సహజముగ నాచారోల్లంఘ నాభిముఖ మైన యొక ప్రకృతిచేతను వలసినచో వాని నుల్లంఘించుచునే యుండును వసుంధరాగదేవతాబుద్ధి హరిజన స్పర్శ భావ మధఃకరించెను. పదిమంది మేడమెట్లు కడకుఁ బోయిరి. లోనుండి యొక పదునా రేండ్ల బాలిక తలుపుఁదీసెను. ఆ తలుపుఁ దీసిన బాలిక దేవాలయాంతస్థ త్రిపుర సుందరీ విగ్రహమువలె మొగమునందుఁ గల కలలాడుచుండెను. చేతులకైదారు జతల గాజులు కాళ్లకు కడియాలు, తుమ్మ కాయలు మట్టెలు ఘల్లాఘల్లు వడుముక కొక వెండి యొడ్డాణము ముందు వెండి గజ్జెలు, మెడలో శంఖముల పేరు, పవడ ముల వరుస, తిలచక్కగా నడిమికిఁ బాపట తీసియున్నది. పాపటయందు ఘూర్జర స్త్రీవలె కుంకుమాంకితమై యుండెను. ఆమె శరీరావయవములయందు సహస్ర మన్మథు లుద్భవించుచున్నారా యన్న ట్లుండెను. ఆమెనుఁ జూచినంతనే యీ ముత్తైదువలు దిగ్భ్రాంతిఁ జెందిరి. ఆమె తలుపుదీసి యన్నదిగదా రండు! రండు మీకోసమే యెదురుచూచుచుంటి మని ఆమె కనులలోని లాల్యము దేవతా సంబం ధముగనున్నది. మాటలోని మెత్తదనము భగవత్ప్రసాదముగనున్నది.

మేడమెట్లొకరొకరుగా నెక్కవల యును ఇద్దరు జంటగా నెక్కవచ్చును గాని యిరుకగుటచే నొకరివెంట నొకరే యెక్కుచుండిరి. అందుచే వారిలోఁ గొం దరు ముందర, కొందరు వెనుక వెనుక వారిలో నొకయామె ప్రక్కామెతో రహస్యమాదినది "ఆమె యెవరో తెల్సి యునా? అమ్మవారు వసుంధరకుఁ బ్రత్య క్షమై యా మెయింటిలోఁ బరిచారికవలె నున్నది. ఏమి యదృష్టమే! యదృష్టమని స్వస్త్రకౌతుక ప్రకోప్తముగా నంగుళీగ్రక కపోల స్పర్శను గావించెను.

అందరును లోనికిఁ బోయిరి. సావడి యంతయుఁ గలకలలాడుచుండెను. వసుం ధర గదిలోఁ గూర్చుండెను. గదికి తలుపు తెరచియున్నది. ఆమె గవాక్షాభిముఖముగా నున్నది. ఆమె తెల్లనిచీర ధరించియున్నది. తల మెత్తగాదువ్వి ముడివేసికొని యున్న ది. వీరందరును బోయి సావడిలో గడ గుమ్మమునొద్ద గూర్చుండిరి. వీరిని లోనికి సమాహ్వానించిన యువతి గదిలోనికిఁ బోయి వసుంధరకుఁ గొంచెము మెడముగాఁ గూర్చున్నది.

అట్లందరును జాలసేపు కూర్చుండిరి. మాటలేదు పలుకులేదు. గదిలో నంతయుఁ గన్పించుచునే యుండెను.

ఒకసారి సంపెంగపూల తావి రివ్వుమని సావడిలోనికి వీచెను. సావడిలో నున్న స్త్రీలందరు మొగాలు మొగాలు చూచు కొనిరి. సంపెంగపూతావి సహజముగాఁ జిక్కనైనది. మివ్వలంబడిన యొక్క పూవునుండియైన నంతటితావి పుట్టునప్పుడు కాని యూతావి క్రమ్ముకొన్న వైఖరి తిట్టెడు సంపెంగపూలు వెరజిమ్మినట్లుండెను. మొగము మొత్తుట యన్నట్లుగా ముక్కుమొత్తుట యన్నదిలేదు. కా యపుడు వారు పొందిన యనుభూతిలో నడ కలదు. ధూర్జటిశాస్త్రి వదినలిద్దరు నాగర కలుగారు వయసుకూడ నేబది చూచు చున్నది. వారు కర్ణకులభార్యలు. నాగరకత చిలుకలు పలకుఁ జేయనావికి వారి భోగ వాంఛావృక్షము ముదుక బారినది. రెండు మూడువందల యేండ్లకాపైన తర్వాతఁ దోటలలోని మామిడిచెట్లు ముసలి వగును కాపుండును గాని తగ్గిపోవును. అడవిలో నున్న చెట్లు వయసుడుగునా? ఏండ్లు గడ చిన కొలది గుమ్మగు పత్రపుష్పఫల శోభి తములై ప్రౌఢములగును. అడవిలోఁ జెట్లకుఁ దోటలలోఁ జెట్లకుఁ జాలభేదము కలదు. అడవిలోనిచెట్లు విరుగ కాయును అవి పండకముందు వాని నెవఁడు కోయఁడు. కాపులుగాని యితర పశువులుగాని చెడు రుగాఁ గాయలు త్రుంచును. కాపులు మామిడికాయ తొడిమ ముక్కుతోఁ జిదు మును. క్రిందఁ బడిన కాయను ముక్కుతోఁ బొడిచి గుంజునాను రెమ్మకొమ్మలలోనా కాయ పండువాసు తిరిగి మెత్తపడును. అవి చిత్రకొడములకు భోజ్యములు. ఒక చెట్టు వేయికాయ. కాఁచినచో నేబది కాయలకు గూడ నీడకట్టదు. చెట్టునకే పండును చెట్టుననే ముగ్గుట. ఆకాయ రాలిపోవుట యా చెట్టునకే తెలియదు. ఇది మహారణ్య తరుసంతానముల పాలి వోని యౌవనమునకు హేతువు. మన మనుభవించు చున్నామన్న యూహ కొలఁదిది యౌవ నాదులు తగ్గిపోవుటయు వార్ధక్యము వృద్ధి బొందుటయు జరుగుచున్నది. శరీరగు లన్నిటికి నొకటే మనస్సుయొక్క బలము చేత శరీరములయొక్క వికారములు గోచరా గోచరములగుచున్నవి. ఈ మనసు నొత్తి నాగరకుల కున్నంత యనాగరకులకు లేదు. వారు పట్టణములంత శీఘ్రముగా ముది యరు. ముదిమి వచ్చినను వారు తద్భావ ప్రతారితులుగారు. కర్షకుల భార్యలకు నాగరకుల భార్యలకీ భేద మున్నది. వారు ప్రాణములను ముంచు కొనివచ్చు పూఁదావులు సోఁడు ముట్ట నాఘ్రాణించి యెఱుగరు. అట్టి గుండె లదుముకొనిపోవు కోర్కెలందుఁ బ్రకృతి చే వారియాత్మలు ముడివడలేదు. ఇంతకీ చిక్కని సంపెంగతావులు వారిర్వురి దిమ్మపోవునట్లు చేసినవి. ఆతావియెంత హఠాత్తుగా నలమినదో యంత హఠాత్తుగ విరమించినది. మరల పదినిమేషములకు మొగలిపూదావి ముసరెను. ఆ ముసరుట యు మగ్గపండి మూన్నాళ్లు ముదిరి పూవు చివరలే తెలిరేకులలోని యప్పుడే దుమారంపు ముద్దలైన చెందుతేచి ముక్కులో పెట్టినట్లుండెను. మరియు నొక చమత్కారము జరిగెను. వారిపయ్యెదల కుదుతలలో దువ్వరాలెను. ఇదియం వర కబ్బుర మాయెను. తావి విరమించెను గాని చీరలపైఁ రలిన దువ్వ యట్లే యుండెను.

వారు మరికొంతసేపు గూర్చుండిరి. అచట వెలిగింపఁబడిన యగురువత్తులేవు. అగురుపొగ నెండిపళ్లెములతో కొడినట్లు య్యెను. ఇది చట్టి తావికాదు. వెండిళ్లీఁగల వలే బదితావులనుండి సన్నగాఁ బొగ పొగుటయుఁ జిన్ని తెలిమబ్బువలె కట్టి నిర్వ్యాయమైన యాగదిలో నల్పవాయు సంచారము గలిగి యీ మబ్బువర్ణశేరత్నాల ముల నడిమి మలుపంజలందుఁ బడమటి యింటికెలన నొయ్యారములు పోవు తెలుపు తిరుగుచున్న చొక్కపు మబ్బులయొక్క యూర్ధ్వ ధగ్ధనిర్ఝర్యమృదు ప్రచారము యొక్క లీలావైభవము నప్పుడెచ్చుకొన్న ట్లున్నది.

వారచట నెంతసేపు కూర్చుండిరో తెలియలేదు. అచట గూర్చున్నామని వారికిఁ దలియదు. ఆ యువతిలేచి వెలికి వచ్చెను. ఆమెనుఁ జూచినంతట వారందరు లేచిరి. "మీరందరింకఁ బోవచ్చును. అవ్వ గారి సెలవైనది. మీకెప్పుడు తీరికైన నప్పుడు వచ్చుచుండుఁడు. మీకేమైనఁ గోరికలు కలవేని పత్రమో పుష్పమో ఫలమో తెచ్చి యమ్మగారి పాదములయం దుంచి ప్రాణాచారముపడి మీమనసులో నున్న కోరికను గట్టిగా ధ్యానించినచో దేవీప్రసాదము మీకు లభించును. లోక లో నందరికోరికలు తీర్చుటకొఱకే దేవి యవతరించినది. లోకమంతయుఁ గర్మా ధీనము. కొన్ని కర్మ లప్రతిహార్యములు. కొన్ని ప్రతిహార్యములు. ప్రతిహార్యము లైన వానియందు మాత్రమే తల్లి దయా విశేషము ఫలవంతము. కొన్ని నిత్యగర్మ ములు కొన్ని విశేషములు. విశేషములాచ రించినచో ఫలము కన్పించును. నిత్యధర్మా చరణమువలన ఫలముకన్పించదు. ఆచరిం చుటవలన ఫలములేకపోయినను నాచరిం పక పోవుటవలన పాపత్తికలదు. అందు చేత దేవియెడల మీరు నిరాదరము జేయగూడదు. ఆమెనుగూర్చి నిందగాఁ బల్కుటగాని తిరస్కరించుటగాని, పాపపుమాటలు మాట్లాడుటగాని మీ కాపదలకు హేతువగును. తల్లి మహాపవి త్రురాలు. లోకాచారములచేత నగుతైన మీకనేక భేదములు గలవు. లోకమున కతీతురాలైన యామెకు భేదములులేవు. ఆ మేడమెట్లు దిగివతర్వాత బ్రాహ్మణులు వైశ్యులు, శూద్రులు, హరిజనులు. ఈ మేడపైన నంతయు దేవీలోకము దిక్కా లాద్యనవచ్ఛిన్నము, వర్ణాశ్రమాచార వ్యవస్థాతీతము."

ఆ యువతి యందరకుఁ బ్రసాదముఁ బెట్టెను. వారు చేతులుచాచిరి. ఆమెయుఁ దనపట్టే చేయియే వారిచేతులలో ముట్టం చెను. ప్రతివారి చేతిలో నొక ద్రుప్పము రెండు కిస్‌మిస్ పండ్లు గన్పించెను.

వారందరు మేడమెట్లు దిగిపోయిరి.

ఇంకనూరికి నిప్పంటుకొన్నట్లే నాల్గు దినములగుసరికిక్షీరనాబములుకు పోల్చినట్లు త్రిప్పుటకుఁ జాలలేదు. శింగరవేలు మధ్యాహ్నము దివారాత్రములు తీరికనీయలేదు. ఆ చుట్టు పట్ల పల్లెటూళ్లనుండి నెండ్లెడ్ల బండ్లుకట్టు కొని జనము వచ్చుచుండిరి.

ఒకపిల్లను భర్తవదలిపరదేశమునకుపోయెను. ఒకామెపెత్తర్ల యామెపెల్లో నెవ్వమొగము పెడమొగముగా నుండెను. ఒక్క యువతి తండ్రికి తనొక్కతే కూతురు. తండ్రికి లక్షల యాస్తియున్నది. ఆమెభర్త తండ్రికొక్కడే కొడుకు. వారికి రెండు లక్షల యాస్తియున్నది. భార్యాభర్తలు కలిసికొని నాలుగేండ్లైనది. వారికడుపున నొక కాయ కాయలేదు. ఖరియొక్క యువ తికి మూర్ఛలు, ఉండియుండి యెచ్చటనో పడిపోవును. అనేకవైద్యములు చేయించి నారు. మద్రాసుపోయి కొన్నివేలు ఖర్చు పెట్టినారు. మరియొక్క బాలికకు నెనిమిదవ యేట మశూచికము వచ్చి కాళ్లుపోయినవి. హిమగిరి మొదలు రామేశ్వరమువరకుఁ దీర్థయాత్రలు చేయించిరి. శేయిమానెల లతో తెయి మర్దనలు చేయించిరి. ఒక వైద్యుఁడు రోజుకు రెండు గంటలుగా నడుమువరకు మండలము రోజులు పూడ్చి పెట్టెను. ఏమియు లాభము లేకపోయెను. మరియొక యువతికి వ్యాధియేమియో తెలియదు. ముప్పూటల మూడు కంచములు చెల్లించును. సుఖముగా నిద్రపోవును. వెల గల చీరలు కట్టుకొనును. పూవులు ముడుచు కొనును. సినిమాలకుఁ గూడఁ బోవును. కాని భర్త కనిపించినంతనే కెవ్వునకేక పెట్టి విరుచుకొని పడిపోవును. ఏతాదృశ మహారోగగ్రస్తులందరు బండ్లమీద వచ్చిన వారు రైళ్లమీఁద వచ్చినవారు. విస లయచ్ఛద పాగేయుమంతులు తెగమూగిరి. వీరుకాక పనిపాటలేని యక్కలమ్మ లూరకే దర్శనార్థము వచ్చుచుండిరి. కొబ్బరికాయలు గుట్టలై పడియుండెను. అరటిపండ జనమేజయ సర్పయాగమందలి దగ్ధమైన సర్పచ్ఛేదములవలె రాసులుగా నుం డెను. వీనికి స్థలముదొరుకలేదు. తెచ్చినప్రసా దములలో భక్తునకు భగవంతునకు జెరిసగ మైనను "పూర్ణమదః పూర్ణమిదం" వలె తరుగు పోవుటలేదు. నాలుగైదుదినములుగా గుట్టిన కొబ్బరియు మాగిమాగి చెడిపోయిన యరటి పండ్లయు దుర్వాసనా బలమెక్కువయ్యె. మ వసుంధర కూర్చున్న గదిలో నుండి వెలలతావి మొగలు తావి మొల్లలతావి భక్తులకోసము విసరుమన్నట్లున్నది. కాని క్రుళ్లిన జడపదార్థములనుండి పుట్టిన క్రిమి జనిత దుర్వాసనా ప్రతారణము చేయుట లేదు. దేవాలయము పేరు చెప్పుకొని కొం దరు దోచుకొని తినుచుందురని యాధునిక నాగరకశిఖామణులనెనుమాట యార్థిక శాస్త్ర పరిజ్ఞానము కలిగినవారనడిచి కావు. సముద్రస్నానమునకుఁ బోదురు. సముద్రమునకు కొబ్బరికాయలు మామిడి పండ్లు డబ్బులు నెసురవేయుదురు. వానిని సముద్రుఁడేమిచేయును. ఈ సంగతి పల్లె వాండ్రు ఎల్లలకుఁ దెలియును. ఆ పల్లె కారల ఎల్లలు వానిని పగానికి సగము సముద్రములోఁ బడకముందే పట్టుకొందుర పడి నీటిలో మునిగినను వీరు వాని వెంటనే మునిగి సముద్రుని కందకుండ లాగివేయు దురు. ఇసుకను ముట్టకోనీయరు. వారికిఁ జేపలకు భేదము లేదు. జడనిధిలోఁ బుట్టిన మత్స్యములు జడములు.

ఈ యధునాతనధూర్త నాగరకులకు నార్థికశాస్త్రము తెలియదు. భక్తులు ముడు పులు కట్ట చెల్లింతురు. మ్రొక్కుకొనిన బ్బుడిబ్బెములలో వేయుదురు. పుష్ప ఫలసమృద్ధిగా నుండును. ఇవి యన్నియు నేమి కావలయును? అందుచేత వస్తువిని మయము జరుగవలయును. వినిమయము వ రకముచేతగాని జరుగదు. ఆ వర్తకము జరిగినచో నందులో లాభముండవలయును. హా గామా యెక్కువ కాక తప్పదు. పూజారులు కానిచోఁ దత్సానీయులు తిం దురు. పూర్వము దేవాలయముల యాదా యము పూజారులు తినెడివారు. ధర్మ కర్తలు తినెడివారు. దేవాలయము పుచట్టము వచ్చిన తర్వాత నిప్పుడా యుద్యోగులు తినుచున్నారు. నోళ్లు మారినవే కాని కడుపు పల్లే యున్నది.

దేవుఁడు గూడ రాజువంటివాఁడు. రాజనగా నొక్కఁడే. కానక్కరలేదు. రాజ్యము నేలెడివారందరు రాజస్థానీయులే. రాజేమిచేయును? ప్రజలనుండి పన్నులు వసూలుచేసి దానిలోఁ బఁగినంత భాగము తన భోగముల కుంచుకొని తక్కినది ప్రజోపయోగముగా ఖర్చుపెట్టును. ప్రజోపయోగమనగా లేనివారి కన్నము పెట్టుట కాదు. ఈ బ్బ లేనివారిదా? ఉన్నవారియొద్దనుండియే గదా పన్నులు తీసికొనునది. కనుక రాజు వారికే సౌకర్య ము నేర్పరచును. విద్యాలయములు కట్టిం చును. వైద్యశాలలు నిర్మించును. కాలు వలు త్రవ్వించును. మరి యిట్టి యుపయోగ ములు చేయును. వాని నుపయోగించుటకు ప్రజలు మరల డబ్బియవలయును గదా! యనకుఁడు. ఈ జగత్తునకు మూలకు డబ్బు లేనిదే సాగదు. మీరు తుమి చపలయును. అట్లే దేవుఁడును. మీ మ్రొక్కులాయన చెల్లించుకొనును. ఆయన భోగములకుఁ దగినంత మిగుల్చుకొనును. అది సామాన్య భోగమా! యనవద్దు. రాజు నీవంటి మను ష్యుఁడేకదా! వాఁడు రాజగుటచేత వాని భోగములకే మితిలేదే! చిన్నచిన్న రాజు లకుఁ జిన్నిభోగములు, పెద్దపెద్ద రాజు లకుఁ బెద్దభోగములు. దేవుఁడు పదునాల్గు లోకాల్లు జన్మక్కరమైన రెండవదకారముకు తు కల్గిగినంత పెద్దరాజు గదా! వా భోగ మునకు గూర్పి యెవరైన వివదించినచో మర్యాదగానుండదు. మన మందరము పావు శేరు బియ్యపు వన్నము తిందుము. రాజు తిన విచ్చినట్లే యనుకొనుఁడు. రాజు "కాదు, నీవు పూటకు పావుశేరు తినరాదు. రెండు పూటలకు కలిపి పావుశేరన్నచో నేమి చేయుదువు? మళ్లీ తిందుము. పావుశేరు తిని యత్నఁడు మట్టగద్దెలు కలిమె దిక్కు దిక్కుల్లోకి లేనిచో దండుకొని యాదుకొని యన్నై తెలిన్ల పావుశేరులో సగమే రెండుపూటలు తిందుము. రాజట్లు తినఁడుగా! అతఁడు సహజముగానే పూట కు పావుశేరులో సగము తినును. అతఁడు తినుచుండగా మన మేలు, తినలేము! ఆ కొంచెమన్నము తిని రాజు బలిసియున్నాఁడే. దానికి రెట్టింపన్నము తిని మీ నేపులు వసకదవెందుకు? అతఁడెంకెదియో బల పద ర్థములు తిను నందువా? పాపపుమాట లనకుము. దేవునివంటివాఁడే కదా! రాజు దేవునికిఁ జూడుము పూట కేబదిశేరుల బియ్యముపండిన యన్నము వానికి నైవే ద్యముచేయుచున్నారు. పోనీలే! పాపమని యొక్క మెతుకు దేవుని పెదవి కంటించు చున్నారా? అంటించినచో స్వామివిగ్రహ మెంగిలి పడిపోవును. దానికి బ్రాహ్మ ణ్యత్తములు మృత్తికాస్నానములు పునః ప్రతిపలు లక్ష కావలయును. పాప మా దేవుఁడు హారతియిచ్చిన పుడెంత యాశగా నొత్తిడికన్నులో వెండికన్నులో బంగారపు కన్నులో తెరచికొని చూచునో తన కనుల ముందర వందల వేల కొబ్బరికాయలు కొట్టినారు. వీరు చెరిసగముగా నెత్తుకే పోవుచున్నప్పుడట్లే చూచును. అంతే యన్నపురాశి మీఁద చేయి తనవైపునకుఁ జూపించినపుడట్లేచేయును. అబ్బాయీ! నీవు రాయిరిగా, రప్పవుగా! నీ సొమ్ము మేము తినను నీ పీయన్నము తి తీరవల యును అని భక్షించుకొ కూర్చున్నచోఁ దినుసేమో కొన్ని సమయములందుఁ దివ్వాడని చెప్పుదురు. ఎవరు చెప్పు దురు? స్వామి నట్లు తిననీయకుండనైవే ద్యమంతయు నింటికిఁ దీసుకొని పోవువారు చెప్పుదురు.

అది మన కెందుకు? దేవునిచుట్టు ప్రో వునడిన పదార్థములూరకె మగును? అవి మరల దేశములోనికిఁ బోవలయును. ఒక కొబ్బరికాయ దేవుని కీయఁబడినది. అది మరల దేశములోనికిఁ బోవలయును. దానికి గాళ్లులేవు. అందుచేతనది యచటను డిగద లలేదు. వానికి జుట్టున్నది. నీవిచ్చటినుండి పొమ్మని దానిని జుట్టుపట్టి లాగివేయ వలయును. ఎవఁడో యొకడు లాగివేయ వలయును. వాఁడే యధికారి. దాని జుట్టు పట్టుకొని లాగినపుడు జుట్టులోని కొంత భాగము వానిచేతులలోనికి వచ్చినచో వాని తప్పేమి? ఒక్క కొబ్బరికాయనైనచోఁ గొంతజుట్టేవచ్చును. వేలకొలది యైనచో నా నారతో నులకనేనవచ్చును. కంబర త్రాళ్లుచేయవచ్చును. పాకలకుఁ బదిళ్ల కుఁ గట్లకుపయోగించవచ్చును. నయము. ఆ దవుఁడే యీ కొబ్బరికాయను సమూ ర్థజము త్రెంగివాఁడుకాడు.

ఈ నారికేళఖండ సముదాయము సింగర వేలుచేతికి జుట్టందిచ్చినవి. వాఁడు వానినిఁ బట్టి పాలార్చినాఁడు. ఆ యూరునకు రైల్వేస్టేషనుంకిచే యున్నది. ఎరుమతిఁ జేయుటకు వారు మూపికేళ్లుల పెట్టెల నిత్తురట.

అచట జోశర్మనము కాక పదిదినము లిబ్బదిదినములు పడగాపులు పడి యుండెడివారు గలరు. ఆవీధి వీధి పెద్ద యంగడి యయినది. పెద్దసంత యయి నది. కాఫీహోటళ్ళు, సోడాదుకాణములు, పూటకూళ్లబసలు వాన కురిసిన వెంటనే కొవురు కప్పలు వచ్చినట్లు వచ్చెను.

పూర్వము రైలుదిగి కొండకుఁ బోవలయు నన్నచో నొంటెద్దుబండివాఁడు రెండణాలు పుచ్చుకొనెడువాఁడు. భూష ణముగారి యిల్లు రైలుకుఁ గొండకుఁ జేరి సగము. రైలుదిగి భూషణముగారి యింటికి బండి కట్టవలెనన్నచోఁ దద్గ్రామవాసులకు నాల్గణాలకుఁ గట్టుదురుగాని. నీ మొగము త్రొక్కదిగాఁ గన్పించినచో రూపాయి గట్టము చేసికోవు. మాపిన బట్టలు కట్టు కొందువు పైన పల్లెటూరివానివలెఁ గన్పిం తువు. ప్రక్కన స్త్రీలున్నారు. రెండు పెట్టెలున్నవి. వానిమోట్లై రేపల్లోఁ బడి వడే వాఁడు రెండు రూపాయలనును. తక్కువ బండ్లవాండ్రందరదీ పాట. నీవు నిజముగాఁ బల్లెటూరివాఁడవైనచోఁ బేచీ లేదు. పెద్దపెట్టె నీవు నెత్తినఁ బెట్టుకొం దువు. చిన్నపెట్టె నీ భార్య యో చెల్లెలో మరియెవ్వతో బుజానపెట్టకొనును. స్టేషను నుండి రెండుదూరాలు. ఒకటిన్నరయొకటి ముక్కాలులకు దిగదిగి వాన్ని యనృష్టము కానిచోఁ దిరువాళ్ల ఖర్చులో రెండు రూపాయలు వదలును.

వానకురిసినచో నొక్కచోట గడ్డి మొల చి యొకచోట మొలవదా? ఏ వియయము లోఁ జూచినను నాయూరు బూరటల్లి పోయెను. అదియేమి చమత్కారమో? తక్కువ కూరలకులేని యబ్బు బంగాళా దుంపలకుఁ బట్టెను. ఇంగ్లీషు పేరుగలిగిన కూర దాని యెదురుపాటు చెప్పుటకు వీలులేదు. దానిని రూపాయలతోఁ దూచు ట మొదలుపెట్టిరి.


ఆసేకులైన యార్తులు దేవియెదుట సాష్టాంగ పడుదురు. చాలదినము ండి దేవీదర్శనము కాక కొందరు సింగరవేలు నిచ్చెనవేళన గవాక్షము క్రిందఁ దక్షిణుల్లల తోఁ బ్రాణాచారము పడియుందురు.

మరి యెవరికైన నయమైనదా? ఎవరి కోరికలైనఁ దీరినవా? యని ప్రశ్నించి నచో జనమెంత మూఢులైన నంత మూఢు లకారు. కొందరకు నయమైనది. నయ మైనదని కొందరు చెప్పువారు. చెప్పగాఁ గొందరు విన్నారు. భర్తనుఁ జూచిన వెంటనే కెవ్వున కేకవేసి విరుచుకొని పడి పోయెడు స్త్రీకి నిస్సందేహముగా నెమ్మ దించినది. ఆమె యొకనాడు ప్రాణా చారము పడిలేచినంతనే భర్తయెదుటిగా నిలిచినాడు. భర్తనుఁ జూచి నవ్వెను. అందఱాశ్చర్యపోయిరి. తరువాత రెన్నా ళ్లకు మీరింటికిఁ దిరిగి పోవచ్చుని దేవి యాజ్ఞయిచ్చెను. వారు మహాధనవంతులు. దేవికినాల్గువేలీయవచ్చిరి. దేవి పుచ్చుకొన లేదు. అంత తక్కువ యిచ్చుచు టమని దేవికిఁ గోపమువచ్చినదని వారు దానినిఁ బదివేలు చేసిరి. నిజముగా వసుంధరకు డబ్బక్కరలేదు. పుచ్చుకో పుచ్చుకో యని యామె చెవిలో రొద.

ఈనెల నాళ్లలో సింగరవేలు మరి పది వేలు చేసెను. ఒక వేయిరూపాయలు కొబ్బరికాయలమీఁదనే వచ్చెను. కాను కలు చీరలు రవికెగుడ్డలు నివి కాక కొంత ధనమే వచ్చెను.

ఈ డబ్బేమి చేయవలయును? సింగర వేలునకు భయము వేసెను. ఇంటిలో నిద్దరు వృద్ధులైన తలిదండ్రులు. కని తరు వాతి చెల్లెలు వారిక్రింద గొంత వ్యయము పఱచెను. పంచగానే పదివేలు తానే మేడమీదనుండి క్రిందికి త్రోయుటో యని డబ్బు తీసికొనిపోయి వసుంధర కిచ్చెను. వసుంధర యిర్వదివేలు తనగదిలోఁ దన పెద్దపెట్టెలో దాఁచెను. ఈ యిర్వది వేలలోఁ జాలభాగము నాణెములు. వాని నన్నిటిని కాగితములుగా మార్చుటకు సింగరవేలు తల ప్రాణము తోఁకకు వచ్చెను.

ఒక్కటి స్థిరమైనది. ఈ మేడ చాలదు. ఈ సేవకులు చాలరు. ఎచ్చటనో యొక పది పాతిక యెకరముల భూమిమీఁదిశాలా యధట దేవళ్ళముఁ గట్టించుము. ఇంక నన్నియు గావలయును. యాత్రికులు దిగుటకు స్థలము మొదలైనవి.







అన్ని ఋతువులలోనూ ఉపయోగపడే పేరొందిన
GOODYEAR
గుడ్ ఇయర్ టైరు గుర్తు
వెండిచారకలిగిన సైకిలు టైరు

ఇట్లుండగా నొకరోజున ధూర్జటిశాస్త్రికి రిజిష్టరు చేయఁబడిన యొక చిన్న పుస్తకమంత వచ్చెను అదేమి తపాలాబం ట్రోతువద్దనుండి యుత్తరముఁ దీసికొని యటునిటు త్రిప్పిచూచెను దానిమీఁద జర్మనీ, స్విట్జర్లెండ్, రోము, ఎర్రెగాం ట్రియా, బొంబాయి మొదలైన తపాలా కచేరీల ముద్రలుండెను విదేశపు తపాలా బిళ్ళలుండెను తాను దస్కతుచేసి బంట్రోతును పంపించి యుత్తరముఁ దెరచెను అక్షరములు ముత్యములవలె నుండెను దస్తూరి యచ్చుకొట్టినట్లున్నది పదునా ల్గుపుటల యుత్తరము కాగితము దివ్యమైనది లేఖ యింగ్లీషులో వ్రాయఁబడియుండెను ఎచ్చటనుంచి వ్రాసిరో తెలియలేదు మొదటిపుటయంతయుఁ జదివెను ఇంగ్లీషు భాష మహారచయితలు వ్రాసినట్లున్నది తొందర యాగక చివరిపుటఁ జూచెను క్రిందిదస్కతు తన తమ్ముఁడైన నరహరిది అతఁడు నాలుగైదేండ్లు లైనది దేశాంతరము పోయి ఇంతవరకతని యగయు పగయు లేదు ఈనడుమ నెన్నడు నతడుత్తరము వ్రాసిన పాపాన పోలేదు నేఁడింతయుత్తరము వ్రాయుట అతఁడు వ్రాసినభాష ఝంత జగన్నాథముగా నుండుట ధూర్జటిశాస్త్రికి కాఫీ యెంత ప్రియమైనవస్తువో చక్కని యింగ్లీషు భాషయంత ప్రియమైన వస్తువు ధూర్జటికి నరహరిమీఁద నంత యభిమానములేదు అతఁడాగమ్మకాకియని, వెఱ్ఱివేషాలు వేసెడివాడని నేఁడీ యుత్తరము చూచి ధూర్జటిశాస్త్రి కళవళపడెను తన గదిలోనికిబోయి సావకాశముగా పడకకుర్చిలో పరుండి యుత్తరము మరలఁ జదువ నారంభించెను ప్రతి నుడికారము, ప్రతి లోకోక్తి, ప్రతివాక్యవిన్యాసము, షేక్‌స్పియరు వ్రాసినాడో, డేయిన్ యింగు వ్రాసినాడో యనిపించుచుండెను ధూర్జటిశాస్త్రి మనస్సు లేఖలోని విషయములకంటె భాషయందె యెక్కువ తగులుకొనెను అతఁడు పట్టలేక కలముతీసికొని మంచి నుడికారములన్నియు, నుచితములైన శబ్దములన్నియు క్రిందగీతలు పెట్ట నారంభించెను ఆ యుత్తరములోని సంగతులు ధూర్జటిశాస్త్రి కెంత యనవసరమైనను గ్రామమునకు మిక్కిలి యవసరము కావున నా సంగతులు తెలుఁగులోని కనువదించవలసియుండెను "అన్న ధూర్జటిశాస్త్రికి - మహాయోగులకు గౌరవాగారవములతో సముదాచారములతో ప్రసక్తి లేదు పరమయోగీశ్వరులకు లోకసామాన్యులు కమస్కారార్హులు కారు మేము "ఆలప్సు" పర్వతముల మీఁదనున్నాము తపశ్శక్తి చేఁబరిణత యోగులమై యాకాశమహామార్గమున తేజోవిలీనాణువుల మధ్య ప్రకాశించుచు మా యిచ్చవచ్చిన చోటికి గురుడుము మాకు రుచించిన చోటనుండుదుము తొలుత కైలాసపర్వతమునఁగొన్నాళ్లు వసించితిమి. భవిష్యత్కల్పమున బ్రహ్మ కాఁగోరి తపస్సు చేయుచున్న యాంజనేయునకు మాకుఁ గొంత పరిచితి యేర్పడినది సాక్షాత్పర బ్రహ్మస్వరూపులమైన మేము విరాట్స్వరూపులమైన మేము బ్రహ్మ పదవిమాత్రె వాంఛాదుష్టమైన యాంజనేయాశ్రమమందు నిలుచుటకు సమ్మతించలేదు ఒక పుణ్యవేళ మేమచ్చటనుండగనే సప్తర్షులు మమ్ము సేవించుటకు వచ్చిరి హిందూదేశమ్ము సర్వత్ర కలుషితమైనది. మహర్షులాస్థలమునువీడిపోయినారు వరలో కొలఁదిమంది మహర్షులు తక్కగా నా దేశము పదార్థ భావకలుషితమైనది కాని సప్తర్షులయాకాశము వదలలేరు 'చిన్మయ స్వరూపా! తమరిచ్చోటట నుండుట మా హృదయ శల్యముగా నున్నది ఆధ్యాత్మిక శక్తినంతయు భారతదేశము వదలి యూరపుదేశాభిముఖముగాఁ బ్రకాశించుచున్నది అందుకనియే మా ఋషుల్లరు యూరపులో జన్మించి వాడు తమరాలప్సు పర్వతముల మీఁదకుఁ బోయి యచటఁ దపోనిష్టలో నుండవలసినది" యని వసిష్ఠులచేత విన్నవింపఁబడి మేమచ్చటికిఁ దేజోమార్గమున వచ్చితిమి ఇప్పుడు నీకీ లేఖ వ్రాయవలసిన యవసరము నిర్వికల్పులము, జితేంద్రియులము, సన్యస్త సంసారులమైన మాకు విచిత్రముగా సంఘటించినది సర్వ ప్రపంచకము నందుఁ బంచ మహాభూతములలోఁ బ్రథానముగాఁ దేజోభూతములో పరమరమణీయమై స్పృహణీయమైన మధుర చాలనము జరుగుచున్నది ఇది కలియుగమని, పాపము పెరుగుచున్నదని యాధ్యాత్మిక శక్తి క్షీణించుచున్నదని వ్రాయఁబడిన గ్రంథములు మృషావాదములు ఆధ్యాత్మిక శక్తి మహాపరిణామము పొందఁబోవుచున్నది ఏ పూర్వకల్పము నందును, ఏ పూర్వమహాయుగమునందు నింతటి యాత్మశక్తి విజృంభణము జరుగలేదు ఆత్మశక్తి తరంగములు కూజంతములు, వాసంతములు, పరిష్కృతములు సముద్రతరంగములవలె నృత్యము చేయుచున్నవి పూర్వమహర్షులు విశ్వామిత్రవాదులు చేసిన మహాకార్యములు భవిష్యత్తున జరుగవు సర్వగత దివ్యత్వాత్మిక క్రియాకలాపమునందు ప్రస్తుతము నిదిగా నలదెల పొడఁగలవు భారతదేశమునందు రెండవారున్నారు అరవిందయోగి, రెండవవాఁడు రమణమహర్షి. వారిద్దరకు మాతపశ్శక్తిని బంపించుచున్నాము వారిద్దరి వలన భారతదేశమందలి యాధ్యాత్మిక జీవితమును పునరుజ్జీవితము చేయించవలచినాము ఆలప్సు పర్వత మహాశిఖరాగ్రమునుండి మా తేజః కిరణము లనంతదిశాప్రసారితములై విజృంభించుచున్నవి

ప్రస్తుతము వ్రాయఁదలచినది యేమనగా మన యూరిలో మనకుదురులో మన కుటుంబములో నీమహాశక్తిని విజృంభింప జేయుచున్నాము ఈ నాఁడే దానికి శంకుస్థాపనఁ జేసితిమి ఈ యుత్తరమునీకు చేరునాటికది విజృంభింప గలదు మహాజ్యోతిస్సు వెలుఁగుచుండగాఁ గనులు మూసికొని కూర్చుండరాదు. చీకటినిఁజీకటి నడుపలేదు గ్రుడ్డివానికి గ్రుడ్డివాఁడు దారి తీయలేఁడు అనంతకోటి సూర్యప్రభాభాసమానమైన తేజోమండలమునందు నేను కనులుమూసికొని కూర్చుండున్న దివాంధమా ప్రళయ నరకలోకవాసి తులశయ్యమన పెద్దపినతండ్రి అతఁడు గొప్ప తపస్వి భూత భవిష్యద్వర్తమానములు తెలిసినవాఁడు అతఁడు భగవంతుఁడు భగవంతుఁడన్న శబ్దము మేము రూఢ్యర్థములో వాడుటలేదు ఇప్పుడతఁడు మా దగ్గరనే యున్నాఁడు మా తేజస్సతనియందుపుంజీభవింపఁజేసి పూర్వము వసుంధరా సృష్టి జరిగించినాము నేటి కామెయందు మా దీప్తినిప్రజ్వరింపజేయుటకుఁ బ్రారంభించినాము ఆమెద్వారా భారతదేశమునఁ గొంత ప్రచారము జరిగింతుము నాస్తికులు హరింపఁబడుదురు సంశయగ్రస్తులంసకారపతితులగుదురు ఆమెయందు మా చిత్కళ సహస్రముఖముల విజృంభింపజేయఁబోవుచున్నాము వసుంధరకు నీ రాజనములు పట్టుడు వసుంధరకు! బ్రహ్మరథములు పట్టుడు వసుంధర మా ప్రతినిధి సర్వ జగల్లీలా వైభవమునకు చూళిక, ఆమె పేరానందలీలా వైభవమునకు పర్యాయపదము ఆమెద్వారా మేము చేయబోవు చిత్రచిత్ర లీలా వైభవములు పునఃపునః లేఖలద్వారా మేము సూచింతుము ఈ మహాద్భుత చిలక్ష్మి తాండవకేళియం జీర ఘలంఘల ధ్వనులు దిక్కులయందుఁ బిక్కటిల్లగలవు అజ్ఞాన బధిరులకు వినఁబడవు

ఈ యాధ్యాత్మిక యశః పతాకము వియద్వలభియంచులయందు మున్ముందించుచు మన కుటుంబములోనవే యొకఁడు జనుసాంగుఁడున్నాఁడు వాఁడు నాస్తికుఁడు తనపేరు 'వానిపేరని' సప్తర్షులలోని గౌతముడు నాతో మొరపెట్టికొన్నాఁడు 'నేను పాలింతునలేయని యోదార్చినాను నీయందు మాకుఁగొంత యాశ యున్నది నీకుఁ గొంత లోకజ్ఞానము తార్కికబుద్ధియు గలవు వాని గెంటిచేతఁ బ్రతారింపఁబడుచున్నావు విశ్వాసరహితునకు యోగసిద్ధిలేదు మోక్షములేదు తర్కమును విశ్వాసమును ప్రతిపక్షులు. నీవు మాయందు విశ్వసింపకపోయినను నీద్వారా కొన్ని మహా కార్యములు చెయఁదలచినాము నీ కిష్టమున్నను లేకపోయినను నీచేతిమీఁదుగా నస్మదుద్దిష్టములైన కొన్ని మహాకార్యములు జరుగగలవు నీ గురువైన యరవిందయోగికి నేఁడే యాత్మ సందేశమును పంపించినాము అతఁడు మా యాజ్ఞాప్రకారముగ నీకొక లేఖ వ్రాయఁగలఁడు మా యాజ్ఞ యందిన మరునాఁడది నీకుఁ జేరఁగలదు దానితో నీకు మాయందు విశ్వాసము కలుగగలదు 'ప్యారిస్' నగరములో నరవిందుని శిష్యుఁడు ఫ్రెంచి జాతీయుఁడొకఁడు గలఁడు అతఁడు దక్షిణపు టమెరికా పశ్చిమదేశమున నన్న 'నైలు' దేశములోని పర్వతములలోఁ బ్రస్తుత మాశ్రమమును నిర్మించుకొని యున్నాఁడు అతని వద్దనుండి కూడ నీ కొక యుత్తరము వచ్చును తేజోమార్గమున నతనిని సంస్పృశించి నీలేఖ వ్రాయునట్లు ప్రేరేపించితిమి అరవిందునియు నతనియు నీ రెండు జాబులు నీ కొక్కసారే చేరగలవు ఈ జాబు ఘూర్ణణము, గోపాలము, వసిష్ఠుడును చూడవలయును వసుంధరవద్ద శశియను నొక హరిజనబాలిక యుండును నా యుత్తరములు నీయొద్ద నుండరాదు నా వ్రాసిన ప్రతియుత్తరము శశిచేతి కీయవలయును శశి ప్రమథుల బాలిక కైలాసపర్వతము మీఁద మేమున్నప్పుడా బాలికను మానవలోకమున జన్మించుటకుఁ బంపితిమి మన గ్రామములో జన్మించుటకు మేము పూర్వమునం సంకల్పించితిమి తన గుణముగా నామె నచట జన్మింపఁజేసితిమి నీకుఁ గాలవశముచే నీ లేఖకు ప్రత్యుత్తరము వ్రాయఁ గోరుచుకొనవచ్చు - 'ఇట్లు నరహరి'"

ఈ యుత్తరముఁ జదివి ధూర్జటిశాస్త్రి నిశ్చేష్టుఁడాయెను ఆశ్చర్యపడెను తిగ



# స్వర్గానికి నిచ్చెనలు

## కవిసమ్రాట్: శ్రీ విశ్వనాథ సత్యనారాయణ

స్వారభావముతో నవ్వెను అతఁడు భావాభావ మధ్యగతుఁడై యుయ్యెల లూగెను ఉత్తరములమీది ముద్రలాశ్చర్యజనకములుగా నుండెను ఈ గ్రామములో జరిగిన సంగతులయొక్క విస్పష్ట విజ్ఞానము విశ్వాసహేతుకముగా నుండెను అతని సహజమైన తర్కబుద్ధి యిదియేదో విచిత్రకైతవాగుర యనిపించెను

ఆ యుత్తరములో నుదహరింపఁబడిన రెండుత్తరములు మరునాడు వచ్చెను పుదుచ్చేరిముద్ర లచ్చటివారు వాడు కాగితములు కవరులు ధూర్జటిశాస్త్రి చక్కగా నెరుగును అరవిందయోగి దస్తూరి యెరుగును ఆయనగారి యింగ్లీషుభాషా వాక్యవిన్యాసవైఖరి యెరుగును ఆయన వాడు శబ్దములెరుగును ఆయుత్తరము ముమ్మాటికి నరవిందయోగి వ్రాసినట్టియుండెను ఆ యుత్తరములో నిట్లున్నది "ఆలప్సు పర్వతము మీఁద వేంచేసియున్న పరమేశ్వరమూర్తి నీకు లేఖవ్రాసెను విశ్వసింపఁదగినది మరల నాశ్రమమునకెప్పుడు వత్తువు" అని

ధూర్జటిశాస్త్రి సంశయము సాబాలు గించి విచ్ఛిన్నమైనది అతఁడెన్నడు పొరుగింటికిఁబోడు పినతండ్రి కొడుకుల యిండ్లకుఁబోడు ఆ నాడు సాయంకాలము వసిష్ఠుని యింటికిఁబోయెను అన్నగారి యందతనికి గల గౌరవము వసిష్ఠుఁడు పడిన తొందరలో నతని భార్యచేసిన నవ్వులతోడి పరిచర్యా శ్రద్ధలలో సముజ్జ్వలించెను

వసిష్ఠుఁడు జాబును చూచెను వందసార్లు చదివెను అందులోనున్న యింగ్లీషు కొన్ని చోట్లనతనికిఁ దెలియలేదు మార్జటిచేతఁ జెప్పించుకొనెను గౌతమునిఁ బిలిపించెను అతనికి వినిపించిరి అతడు నాస్తికుఁడని యందుగలదు అతఁడు నాశ్చర్యపోయెను ఇది యంతయు మోసమనెను ఎవరో యిచటిసంగతులు తెలిసిన వారే వ్రాసిరనెను మరి యూరపులోని తపాలా ముద్రలు దీనిమీద కొట్టవచ్చెనని ప్రశ్న. కవరుమీఁద ముద్రలున్నవి గాని ముద్రలుత్తరము మీదలేవు గదా ఉత్తరము తరువాత నెవరో పెట్టియుండవచ్చుననెను ఎవరు పెట్టిరి? అంతయవసర మెవరికున్నది? అట్టి కవరు లెవరు ప్రోగుచేయుదురు? తెరచిపెట్టినచో మరల మూసినట్లు తెలియఁబడదా? ధూర్జటిశాస్త్రి చిరునామాతో యూరపు నుండి యెవరు వ్రాయవచ్చిరి? మొదలైన ప్రశ్నలు పుట్టెను ఎవరి చిరునామాతోనో వచ్చియుండును ఆ చిరునామా ఏదో ద్రవ్య మిశ్రితమైన నీటితో కడిగి వేసియుందురు, పైన నీ చిరునామా వ్రాసియుందురు ఏ తపాలాకచేరిలో రిజిష్టరు చేసినను చేయవచ్చును అని గౌతముని సమాధానము వసిష్ఠుఁడు చెప్పిన దానిని గౌతముడు పరిహాసించును గౌతముడు చెప్పినదానిని వసిష్ఠుఁడు పరిహాసించును ధూర్జటి యెవరు వాదించునపుడు వానిపక్షము గౌతమునిది యట్టి తర్కము ఉత్తరము చెప్ప ప్రత్యక్షము వసిష్ఠుఁడే గెలిచినట్లు కనబడెను

ఆ యుత్తర మూరంతయునూ రేగెను ఇంగ్లీషువిఘంటువులకుఁ బనికలిగెను. స్కూలు పిల్లలవిగ్గరనున్న దేశపటముల సంపుటములు తిరుగ వేయఁబడెను ముసలమ్మలకుఁగూడ గొంత యూరపుదేశముయొక్క తూర్పు పడమరలు తెలిసెను ఇదిగో యీ యెఱ్ఱరంగు 'ఇంగ్లండు' ఈనీలిరంగుసముద్రము ఈ పసుపుపచ్చరంగు ఫ్రాన్సు ఈయాకుపచ్చరంగు జర్మనీ ఈ కంబళి పురుగు ఆలప్సు పర్వతములు మన నరహరి దీనిమీఁద నెక్కి స్వారి చేయుచున్నాడు పదిరోజులు తిరుగునప్పటికి గ్రామమంతయు నట్టుడికినట్లుడికిపో నారంభించెను వసుంధర సాక్షాత్పరదేవత యైపోయెను ఆ గ్రామములో తిరుపతి వెంకటేశ్వరునకు గంటపెట్టి గంట వాయించిరి పానకాల నృసింహస్వామి నోటికిఁ దశము వేసిరి సింహాద్రి అప్పన్న పప్పన్నయయ్యెను కాశీ విశ్వేశ్వరుఁడు నరహరియొక్క సేవకుడు. గీతలువ్రాసిన కృష్ణుడు నరహరి చెప్పుచేతలలోనివాఁడు నరహరి విరాణ్మూర్తి హిరణ్యగర్భుడు. రాముఁడు కృష్ణుడు నితని యవతారములు ఈ గోడులన్నియుఁ జగఫుకొన్నవారికి చదువు లేనివారి కేమిచుండు వారి కొక్కటే పంతి తలనొప్పి వచ్చును, ఏదో యాపద వచ్చును వసుంధరమ్మ తల్లీ నీకు నిలువు దోపు యిచ్చెదము నీకు తల వెండ్రుకలిచ్చెదము" అని మొక్కుకట్టుదురు అగి

యేమి చమత్కారమో యా వ్యాధి వెంటనే తగ్గును వసుంధర, ప్రత్యక్షదైవమయ్యెను ఆ యూరిలోఁ బ్రొద్దున లేచి భూమిమీఁదనుండి యింటిపై పునకు దిరిగి నమస్కారము చేసి చెంపలు వాయకుండ వాఱుండు కొనినవా రెంతమందిలేరు ముడుపులు మీదు కట్టుటలు పదింత లెక్కువయ్యెను తీర్థయాత్రాప్రజ యెక్కువైపోయెను చెప్పుటకు చాలుటలేదు.

ఇట్లుండగా నరహరి యుత్తరము మాట వసుంధర చెవులబడువరకు పదునేనుదినములు పట్టెను ఆ యుత్తరము శశికి స్వాధీనము చేయఁబడవలయును ఆ ప్రమథబాలిక కీవార్త తెలిసెను తెలిసిన శశి విచిత్రముగా మారెను వసుంధర దేవతయైనప్పటినుండి శశి పూజారిగానుండెను ఆమెకు దేవతయందు నమ్మకము లేదు ఆమె కా దేవత యెవ్వరో తెలియదు ఆ దేవతయొక్క శక్తి యెట్టిదో తెలియదు ఉరు మురిమి మంగలముమీదఁబడినట్లు సర్వము శూన్యమునను కొన్నచోటఁ దానొక దేవతామూర్తి యయ్యెను తాను కైలాసవాసిని తానొక కారణజన్మురాలు నరహరి పరమేశ్వరుఁడు అతని యనుగ్రహముచేత దనకొక జన్మలభించెను వసుంధరతి గూర్చి తాను ననుకొన్న దంతయు నసత్యము

శశి యెప్పుడైన మేడమెట్లు దిగివచ్చెనా వందలాది జన మామెకు పాదాభివందనము చేయుచుండిరి ఇట్లుండగా నొకనాఁడొక విచిత్ర సన్నివేశము జరిగెను ఎవరో గోసాయి రైలుదిగి యాగ్రామమునకు వచ్చెను అతఁడాపాద నఖ జటాధారి అతని చేతి గోళ్ళు పదియంగుళముల మేర పెరిగియుండెను రైలు దిగవనుటే కాని యే రైలు దిగెనో యెప్పుడు దిగెనో యెవరికిఁ దెలియదు అతఁడు పరమ మౌని ఊరికిఁ బల్చిమగనున్న యొక మఱ్ఱిచెట్టు క్రింద నతఁడు సేవించి యుండెను నాల్గుదినములలో నతనిచుట్టు జనము మూగిరి అతనిని వదలి జన మెప్పుడులేరు, ఇరువదినాల్గుగంటలతనిని సేవించుచుండిరి వలయాకారముగ వాని ముందు గొంతుకూర్చుండి యొక నిర్వ్యాపార జనసమూహము తదరణికి రుద్రాక్షమాల యయ్యెను వాఁడా యూరిలో పదిదినములుండెను ఒకరోజు ప్రొద్దుట "శశీ! శశీ!" యని యరచెను జనము పరుగెత్తుకొని పోయి శశితోఁ జెప్పిరి ఆమె పరుగెత్తుకొని వచ్చెను శశియు నతఁడు గంటసేపు కూర్చుండిరి వారొకరితో నొకరు మాటాడలేదు

వారిద్దరు కలిసినపుడు వారిద్దరు మాటాడిన బ్రహ్మలోక వృత్తాంతములు వెండికొండమీఁది కబురులు సత్యలోకవార్తలు వందలాది జనములు చెప్పుకొన జొచ్చిరి ఆ జటాధారి పది దినములైన తర్వాత కనిపించలేదు.

ఆ యూరునకదో దశపట్టెను అది యుండి యుండి యూరకే సత్యలోకమార్గము పట్టునో కైలాసగిరి శిఖరము మీఁదకెగిరి పోవునో, చిరుతొంగని దయవలనఁ గంచితే యిరుగువాడలు కైలాసగిరి మీఁదకెగిరిపోయెనట మరల నట్టిదెదో జరుగునన్నట్లు భయము వేయ నారంభించెను

కాని యాభయమున కంత ప్రసక్తి యున్నట్లు కన్పించ లేదు నర్మమంత యుబికి యంచు లోరయున్నంత వెదరు పుట్ట నక్కరలేదు ఇన్ని మహామహిమలతో దేవతా సమూహమంతయు భూషణము నింటిలోఁబడి కాపులై పడియున్నను వారి కుటుంబములోఁ గొందరు వ్యాధిగ్రస్తులు, కొందరు అపనర్మగ్నులు, కొందరు పరమ మాహేశ్వరులు, పరమ బ్రహ్మలో భావ పర్యాప్తమతులునై యుండినను వారెవ్వరు లోకవృత్తమునకు ప్రతిబంధములు కాలేదు ఒక కాపు పవలు నడిజాము వేళ వసుంధరకు మ్రుక్కుకొనను ప్రొద్దువాటారు వేళ ప్రక్కనున్న పొలముకాడి ట్టు గడుము కొనుక రాత్రి ఒకజాములవేగి తనకు పసని పెరరైతు న్నగూటకి నిప్పు ముట్టించుచు ఒకపదుము వసుంధరా భక్తురాలు అగిగణాచారివంటిది దానిశవము నదీతీరము వెడలింపఁగు త్రిగాట్లతో నానాటప్రాగున పడియుండ ఇట్టి పరిస్థితులు జరుగునే నందఁడనుండి మహాకా సత్యలోకాభిముఖముగా నెగిరిపోవునన్న నయమునకు గావులేదు

తరువాత రెండుమూడుత్తరములు 'ఆలప్సు' పర్వతములమీఁదనుండి వచ్చెను అతఁడు వచ్చిననానిని వచ్చినట్లు శశికిఁ బంపించుచుండెను శశి కింగ్లీషు రాదు సంగరవేలునకు రాదు వసుంధరకు రాదు పెరియానుచూచి పెట్టుమన్నచో మర్యాదకు లోపముగా నుండును ఘోషణము గ్రామములో నుండడు గోపాలము భార్యతో పిల్లతోఁ దిరిగి తన యుద్యోగములోని కెప్పుడో పోయెను

ఇటకొక నచట నొక క్రొత్త సంప్రదాయ మేర్పడెను ప్రతిదినము రాత్రి రెండుజాములప్పుడు నల్గురైదుగురు పురుషులు నల్గురైదుగురు స్త్రీలు వసుంధరా సౌధమునకు వత్తురు వసుంధర తివాసమీఁదఁ గూర్చుండును ఈ పదిమందియు చుట్టు గూర్చుండురు అందరు నెదో ధ్యానింతురు పది నిముసములైనతర్వాత నెవరిదారిని వారు లేచిపోయెదరు ఎప్పుడైన నొక క్రొత్తవ్యక్తి వచ్చిన అందరు వెడలిపోవునపుడు వసుంధర యావ్యక్తితో రేపు వత్తువుకదా యనును ఆ వ్యక్తి యామాటను నిరాకరించలేదు నాలుగైదు దినములు మౌనముతోవచ్చును రెండుదినములు శ్రద్ధతోవచ్చును మరి రెండుదినములు లలవాటుగా వచ్చును అతఁడీ సమాజములోఁ జేరిపోవును ఈ వ్యక్తులలోఁ గొందరు రాత్రి చీకటిలో వెళ్ళవలయునను భయపడనక్కరలేదు వారు బీడీలు సిగరెట్లు కొల్చుకొనుటకు దీసిన నిప్పుపుల్లల వెలుతురుదారిఁ జూపించుచునే యుండును వీరిలో సింగరవేలును, వసిష్ఠుఁడును, నాగమణియు ప్రధానులు. వారిలో నెవ్వరును వ్యాధిబాధితులుకారు వారి కుటుంబములో జ్వరములు వచ్చును పడిసెములు పట్టును ఏ చిన్నివ్యాధివచ్చినను వసుంధర నాస్మరణముచేసి కనులు మూసికొని కూర్చుందురు ఆ వ్యాధులు వెంటనే యుపశమించును ఆలప్సుపర్వతము మీఁద సేవించియున్న మహర్షి మమ్ము కాపాడుగాక! వసుంధరా మహాయోగిని మాయందుఁ బ్రసన్నురాలగు గాక! ఆయన్న వాక్యము లూహితములైనంతనే సన్యః ఎదాయులగుచుండగా సుచ్చరితములై యెంతకావు

ధూర్జటి పంపించుచున్న యుత్తరము లెవరి చేతనో చదివించుచుండవలసి వచ్చుచుండెను ఒక బి ఏ పట్టపరీక్షనిచ్చి యుద్యోగములేక యల్లాడుచున్న యొక పరదేశికి యువకునకు వసుంధర యాయుద్యోగమిచ్చెను అతఁడు కుటుంబముతో వచ్చి ఖండాలో దిగుచుండెను అతనికి నెలకేబదిరూకల వేతనము అంతవరకు వచ్చినవి నాల్గుత్తరములు అతనికి వేరేపనిలేదు పోయి యూరిలోఁ జీట్ల పేకాడును రోజున నొక గంటసేపు మేడమీఁద నిలుచుండును శశికొక నాకే కరప్రసారము చేయును వసుంధరా యౌవన ప్రాదుర్భావమును విలోకించును మనస్సునకు సంబంధము లేని హృదయములోని భయముతో జిత్తము వెడ త్రిప్పికొనును

ఒకనాటిరాత్రి యందరును నిద్రపోవుచుండిరి వసుంధర యొక్కతెయే మాటాడుచుండెను

"ఈ యుత్తరమేమి?"

"నరహరి పరమేశ్వరుఁడా?"

"దీనియర్థము నాకు తెలియుటలేదు"

"నీవు దయ్యాని వనుకొన్నాను నన్ను మోసము చేయుచున్నాను నీవు నరహరియు నొక్కటియేనా? నాచేత నెదో మహా కార్యము చేయించుటకు మీరిద్దరు సంకల్పించితిరా"

ఆగదిలో పాలకుండలోఁ జిన్న చెంబు ముంచినట్లు మల్లెపూబోదమీద తేంట్లు ఝుంకారము చేసినట్లు సన్నని మధుర ధ్వని సాగెను

Rely on
EX-SERVICEMEN
OF
THE CO-OPERATIVE MOTOR TRANSPORT SOCIETIES
(FOR EX-SERVICEMEN)

FOR
GOOD ROAD Transport...



వీరి లారీలు మీ సరుకులన్ను మద్రాసు రాష్ట్రములో ఎచ్చటికైనను రవాణా చేయును
ఇది
సురక్షితమైనది - శీఘ్రము - తక్కువ వ్యయము గూడ!

SOCIETIES AT
MADRAS
VELLORE
SALEM
COIMBATORE
CALICUT
CUDDALORE
TANJORE
TIRUCHIRAPALLI
MADURAI
TIRUNELVELI
GUNTUR
VIJAYAWADA
VIZAGAPATAM

సొసైటీలు గల స్థలములు
మద్రాసు, వెల్లూరు, శేలం, కోయంబత్తూరు, కాలికట్, కడలూరు, తంజావూరు, తిరుచిరాపల్లి, మధుర, తిరునల్వేలి, గుంటూరు, విజయవాడ, విశాఖపట్టణం

CMTS

THE MADRAS CO-OPERATIVE MOTOR & TRANSPORT SOCIETY (FOR EX-SERVICEMEN) LTD.,
PORTUGESE CHURCH STREET MADRAS
Grams COOPMOTOR Phone 4720
CMTS 9 ADS



డి. డి. మలామ్.
బట్టర మరకగాగు ఉపశమనము నిచ్చును దద్దుర్లు, గజ్జి, చిడుము, తామరలకు దివ్యౌషధము
డబ్బీ 1-కి పెద్దది 8 అణాలు, చిన్నది 4 అణాలు,
సోల్ ఏజంట్లు
మహాత్మా & కంపెనీ
బౌబజారు, కలకత్తా ఫోన్ బి బి 4101
డిస్ట్రిబ్యూటర్లు రాజా మెడికల్ స్టోర్సు,
విజయనగరం సిటీ వైజాగ్ జిల్లా

# స్వర్గానికి నిచ్చెనలు

## కవిసమ్రాట్ శ్రీ విశ్వనాథ సత్యనారాయణ

౧౩

జటులు పెరిగిన సౌగంధ్యగంధి [illegible] పాటనుండియు ఆ శశి మారిపోయెను ఆమె కనులు మూసికొని యట్లే కూర్చుండెను నిద్రాహారములు లేవు కనులు తెరువదు పలుకరించిన మాటాడదు ఆమె గదిముందర సావడిలో నొక వరాల నుత్తరాభిముఖముగా పద్మాసనాసీనరాలై యుండెను ఆమె కట్టిన చీర మైలబడెను తల జడలుకట్టెను శరీరము కృశించిపోయెను చర్మము మీద సిరలు బయలుదేరెను ఒక దినమున నామె కూర్చున్నది కూర్చున్నట్లే తేలదాఁటెను వసుంధర యేమిచేయుటకుఁ దోఁచలేదు తాను దేవతాకృతి వరిఖించుకొనుచు [illegible] పై దృష్టినిఁ గిటుకరించినచో నవ్వుకొనుచు

బోయెడు కాంతమున వశనితో మాటాడ దొడంగను. "ఈ శశి చనిపోవును నీ కప్రతిష్ఠ వచ్చును" "నా కేమి యప్రతిష్ఠ? నీకే నష్టమ్ము రెటుఁగుదువు?" "అంత రితో చెప్పెదను నన్ను నీవు మోసము చేసితివని" "నీవు పిచ్చిదాన వని నిన్నే నవ్వుదురు నీకును నాకును భేదమున్నది నీకు శరీర మున్నది నాకు లేదు శరీర మున్నప్పుడే ఫలాపేక్షయని గుర్తుపట్టుదురు నిందింతురు ప్రశస్తి చూపింతురు శరీరము లేనివాఁ డొక దయ్యము వానికి ముక్కు లేదు మొగము లేదు వాఁ డొక గాలి అంతరిక్షమారుతము వీచినపుడు దాని మీద కోపముతో నొక కఱ్ఱ పుచ్చుకొని దానినిఁ గొట్టఁబోము అది నీ కందదు కఱ్ఱ విసరు రివ్వున దూసికొని యాలకేని నట్లు నిన్ను చక్కిలించును మాకును మాకునుఁ జాల భేదముగలదు అపనిందలు, ప్రతిష్ఠలు, సుఖపడుటలు, దుఃఖపడుటలు మీ కుండును మా కుండదు" "సుఖపడుటలు, దుఃఖపడుటలు మాకు నుండును" "అట్లు మాకు నుండును గాని యా పడుటలో చాల భేద మున్నది మీ సుఖదుఃఖములు శరీరసంబంధములు మీ శరీరము సుఖపడినచో మీరు సుఖపడెదరు మీ శరీరము దుఃఖపడినచో మీరు దుఃఖపడెదరు ఇటు తిరిగి మీ మనసు దుఃఖపడినచో మీ శరీరము క్లేశపడును మీ మనస్సు సుఖపడినచో మీ శరీరము సుఖపడును మీరు పట్టి శరీరులు భూతములతోడి యొక యల్లిక బుట్ట చేడు లేచినచో బుట్ట చిల్లిపడినట్లు మీ యొక యవయవము శిథిలమైనచో మీరు వ్యథఁ బొందుదురు మే మట్లుగాదు" "మరి మీ రెట్లు?" "మాకు శరీరములు లేవు మాత్రిమాత్రే మున్నది నీవు నిన్ను గురించి చెప్పఁగల్గుదువు నే నెట్టిదానన చక్కఁ పలుచనిదానను నా తూకమింత నేనీ కంచుచీర ధరించితిని నా చేతులు, కాళ్లు, మొగము నడుమిట్టి ట్లున్న వని మే మట్లు చెప్పలేము మా కీ యవయవములే లేవు మాకు నాకే యాశ్చర్యముగా నుండును నే నెవరు? నే నెట్లున్నాను నేననునీ యభిజ్ఞ యెట్లున్నదో మి మ్మందరను జూచుచున్నాను నన్ను నేను చూచుకొనుట చేతనగుటలేదు నాకు సింగరవేలిమీఁదఁ గోపము వచ్చినది నే నతనిని ముందునకుఁ ద్రోసితిని, కొట్టితిని నాకుఁ జేతులు లేవు ఎట్లు త్రోసితినో ఎట్లు కొట్టితినో తెలియదు కొట్టవలెనను కొంటిని, కొట్టితిని ఇది చాల చమత్కారము మా భావనయే మా క్రియ మీ భావనాక్రియలు రెండు విడివిడిగా నుండును మాకు రెండునుఁ గలసిపోయియేయుండును" "మీరు మాకంటె నుత్తములు మనోవాక్కాయములు మూడునుఁ గలసియున్నచో నది యుత్తమమైన లక్షణము మీకు మూడునుఁ బ్రయత్నములేకుండగనే కలిసియున్నవి" "చాల పిచ్చిపడుచున్నావు మాకు వాక్కు లేనే లేదు మనఃకర్మలు రెండే యున్నవి ఆ కర్మ కర్మేం-

ద్రియ సంబంధి కాదు అనగా మేము పట్టి మనోరూపులము మా కూహలు వచ్చుట, యాచరించుట, యని రెండున్నవి మా కూహలు వచ్చుటయే యాచరించుట "నీకు సింగరవేలును కొట్టవలయు నని యూహ వచ్చినది కొట్టితివి రెండును విడివిడిగాఁ గన్పించుచున్నవి" "అట్లు గాదు మీ క్రియాజగత్తునందు రెండును రెండు వ్యవహారదశయందు రెండును రెండుగాఁ జెప్పఁబడుచున్నవి మా భావనాజగత్తునందు పట్టి భావనయే అది మీ యెడలఁ గ్రియగాఁ బర్యవసించుచున్నది నాకంటె శక్తిమంతుఁ డొకఁడు న్నాఁ డతఁడను వానియందు నా భావన పనిఁ జేయదు పనిచేసినచోఁ గొట్టిన ట్లుండును మీకు మనఃకర్మలు రెండును విడివిడిగా నుండుటచేత రెంటియందుఁ బ్రయత్నములు రెంటియందు ఫలితములు విడివిడిగాఁ గాన్పించుచున్నవి మాయందు కేవలభావమేఁ బొంది ప్రత్యేకావభాసములేదు లోకములోఁ గూడ నొక యధికుని యొక యల్పుఁడు కొట్టవలెనను కొనెను కొట్టలేఁడు అందుచేత దెబ్బ తగులలేదు వాఁడు కొట్టవలె ననుకొనెనో లేదో కూడఁ దెలియదు అది తెలిసినది వాని మనస్సునకే తెలియును అట్లే మాయందును క్రియాపర్యవసన్నమైనవానియందుఁ దక్క నే నేమి యూహించితినో నీకేమి తెలియును? మరియు మా భావనయందొక విశేషము గలదు కర్మేంద్రియకృత ప్రయత్నశూన్యమై ఫలితము ప్రకాశించును ఇది మీ క్రియాజగత్తునందు లేనిది మీ కాశ్చర్యభయములు దీనివలననే కలుగుచున్నవి మరి మీకన్న మే ముత్తముల మంటివే యది యుత్తమాట మీయందు మనోవాక్కాయములు మూడును విడివిడిగా నుండి మూడునుఁ గలుపుటకుఁ బ్రయత్నము చేయఁబడి తత్ప్రయత్నఫలము దివ్యముగా భాసించుచున్నది అది యాత్మశక్తినిఁ బుట్టించుచున్నది మీ కొక దుష్టమైన యూహ వచ్చినది, దానిని మీరు కర్మేంద్రియములద్వారా యాచరణలోనికిఁ బెట్టకపోవచ్చును ఆ పాపఫలము మీకు తగ్గిపోయినది మా కట్లు కాదే! మా కూహ వచ్చుట యేమిటి ఫలము జరుగుట యేమిటి? రెండు నొకటియే గదా! పాపమునుఁ బరిహరించుటకు మాకు శక్తి లేదు మరి యింకొక దోషము మాయందుఁ బ్రబలముగా నున్నది ఆ పాపు టూహ వెంటనే క్రియాపర్యవసన్నతఁ బొందినట్లు మా పుణ్యపుటూహ పొందదు మా యీ రూపములతో మేము పుణ్యకర్మలు చేయలేము మాకుఁ బుణ్యపుటూహ వచ్చుటయే కష్టము పుణ్యపు టూహలకు మా యీ వాయురూపములకు సంబంధ మున్నట్లు లేదు" "లేనిచో నీ విట్లు మాటాడలేవు" "నే ననగా వేరు నే నందరివంటివాడను గాను నే నిచ్చట నున్నవారిలోఁ గొంత విశిష్టుఁడను" "నీ వచటి కొందరికంటె విశిష్టుఁడవైనట్లు నీకంటె విశిష్టు లచటనుండి యుందురు వారికిఁ బుణ్యపు టూహలే వచ్చునేమో?"

అతఁడు చాలసేపు మాటాడలేదు ఆమె మరలఁ బలుకరించెను "మన మీ మాటలలోఁ బడి శశి మాట మరచిపోయితిమి నీ విపుడు నాకు సహాయపడితీరవలయును" —

"ఓసీ దుర్మార్గురాలా! నా కందని పనిఁ జెప్పుచున్నావు అహాహా! యేమి మనుష్య శరీరము! నా కథ లేకపోయెను" "ఏ మంత దుఃఖించుచుంటివి? ఈ శరీర మంతటి గొప్పదా?" "నిస్సందేహముగ కొంతటి గొప్పది అచ్చటినుండి మమ్ముం టుకోకుండఁ బైకిఁ బోవచ్చును మేము మిమ్మంటుకోకుండఁ బైకిఁ బోలేము" "పైకనగా నెక్కడికి?" "ఎక్కడికో నాకుఁ దెలియదు నే నిచట నెచ్చటనో తిరుగాడుచుంటిని నేను కొన్ని చోట్లకు పోరాదు ఆ పోరాని స్థలము లెట్టివో నాకుఁ దెలియదు మీ రందరు నిద్రావేళ నాకుఁ గన్పింతురు ఇంచుమించుగా నావలెనే యుందురు ఆ శశి నావలె లేదు నే నామె నెచట గుర్తుపట్టుదును ఆమెను గురించి యేమి చేయుదును? ఆమె చనిపోదని నే ననుకొనుచున్నాను చనిపోయెడునది యైనచో నాకుఁ గన్పించెడిదే" "ఇది బాగుగా నున్నది ఇదివరకే చనిపోయినదేమో? ఈ శవమును నే నెట్లు తొలగింతును? నన్నొక కొండ కొమ్మునకుఁ దీసికొనిపోయి గుభాలునఁ గ్రిందికిఁ ద్రోసితివి నిన్ను నమ్మి యింత కామాటముఁ బెట్టికొంటిని" "నన్ను నమ్మి పెట్టికొన్న కామాటమున కింత వగచుచుంటివే మీ యన్నను నమ్మి మరల నొకనిఁ గట్టికొంటివి అది యింతకంటె గొప్పస్థితి యగునేమి? శశినిగురించి మాత్రె మడుగకుము మరి యేదియైనను జేయఁగల్గుదును ఒకవేళ శశి శరీరమును విడిచినచో దానివలన నీకుఁ గలిగిన యప్రతిష్ఠను పది విధముల వారించి పెట్టుదును ఇంక నీ విషయము నాతో లేకుము"

గవాక్షము తలుపు దఢేలున పడెను వసుంధర కింక తెలియును, అతనితో మాటాడి యికఁ బ్రయోజనము లేదని పట్టి పుణ్యమున శశినిఁ దెచ్చి తా నీ రొంపిలో దింపెను ఆమె నా జెడల జోగిదగ్గర కేల పోనిచ్చెను? ఈ సంగతి వసిమన్నయ్యతో నెట్లు చెప్పవలయును? నాగమణిపిన్నితో నెట్లు పేర్కొనవలయును? ఈ పదిదినములు ఆమెనుఁ జూచినవార లందరుఁ దలకొక మాటగా నాడిరి తా నన్నింటికి మౌనము వహించెను వారందరు తన మహా యోగశక్తిచేత శశి యుత్తమోత్తమమైన సిద్ధులనుఁ బడయఁ బోవుచున్నదని చెప్పుకొన నారంభించిరి తా నా మాటలన్నియు యథార్థములవలె తూష్ణీంభావము వహించెను తన యుదాసీనత్వమును వా రపవ్యాఖ్యానముఁ జేసికొనిరి కొంప తీసి శశి యీ రాత్రియే మరణించునో? ఉపవాసవ్రతము లూనిన సత్యాగ్రహులు కూడ నిమ్మకాయనీళ్లు మొదలుగునవి త్రాగుదు రని వానితో శరీరము మరి కొన్నాళ్లు నిలుచునని చెప్పుదురు పన్ను సడలదాయె కన్ను తెరువదాయె మాట పలుకు లేని దాని కావార మిచ్చుట యెట్లు? ఈ యర్ధరాత్రమున నెవ్వరు చూడకుండ నెవరితోఁ జెప్పకుండఁ దాను లేచిపోయి యీ కుండ బ్రద్దలు కొట్టినచో నేమగును? మరునాడు తనకోసము వెదకుదురు తాను కనుపించదు బొందితో కైలాస మేగిన దనుకొనవచ్చును కృతకమైన ప్రతిష్ఠ కృతకముగానే నిలువనిమ్ము తాను మరలఁ బోయి శశినిఁ జూచి శశి కూర్చిరాడనిచోఁ గాలుసేతులు చల్లఁబడినచో గుండె నిలిచిపోయినచోఁ దప్పకుండ లేచిపోయెదను అని నిశ్చయించుకొని వసుంధర పొడవైన పైటచెరగు మజముమీదినుండి తీసి నడుమునకు బిగించి చేలాంచల పరిహితవక్షోజ యయ్యు సకంచుకయై సావడిలోనికి వచ్చెను తర్జని శశి ముక్కు కోవుల క్రింద నుంచెను గాలి యాడిన యలికిడి లేదు గుండె మీద చేయి నుంచెను గుండె కొట్టుకొనుటలేదు నాడి పరీక్షించెను ఆడుటలేదు వసుంధరకు గుండెలో పెద్ద కొండ దిగెను కాని యేదో ప్రత్యాశ వసుంధర నుదరించెను ఆమెకుఁ గ్రమముగా స్ఫూర్తి కలిగెను తాఁ బూనిన చేయి చల్లగా లేదు ఇఁకను క్రమ్మలేదు పాదములు స్పృశించెను వేడిగానే యుండెను

శశి చీర యెప్పుడు బొడ్డు క్రిందికిఁ గట్టును ఆ సంగతి వసుంధరకుఁ దెలియదు విద్యుత్కాంతి ప్రసారములో వసుంధర యామె శరీర మంతయు పరిశీలించెను ఆమె నాభిస్థానమువద్ద ప్రాణ మాడుచుండెను శశికంటెఁ బెద్ద దయ్యము వసుంధరయు చిన్న పిల్లయే ఆమెకు వడపారము పంపొమ్మిది యేండ్లు లేవు తోలిమగఁడు బ్రతికియున్నచో నలువురు పిల్లల తల్లియై యీ పాటికి ముదిసియుండెడిదే కాని పోలివోని జవ్వనమునఁ బసితనము కసి గాట్లుపడలేదు లోకానుభవమును తక్కువ ఆ యింటిలో చెరసాలలోవలె నుండి పది పుట్టుకలు చూడలేదు పది చావులుం చూడలేదు చూడలేదేమో బ్రతికినది ప్రాణి మరణసమయమునందుఁ బ్రాణమాడుట మానుట నాభివద్దనుండి మొదలుపెట్టును నాభికడ నాడుట మానివేసినం తనే క్రిందఁ బెట్టవలయును ఈ సంగతియే యామెకుఁ దెలిసినచో శశియొక్క నాభిగత ప్రాణము మరణావస్థాప్రథమదశ యని కంగారుపడియెడిది కాని యిపుడు ప్రాణమున్నదని సంతోషించెను ఊపిరి లేదు నాడి లేదు గుండె యాడుటలేదు కాలు సేతులు వెచ్చగా నెట్లున్నవి?

ఆమె యచటఁ గొంతసేపు కూర్చుండెను ఎంతసేపైన నట్లే యున్నది తెల్లవారవచ్చినది సూర్యోదయము వేళకుఁ బ్రాణము పోవునా? చంద్రసూర్యుల యుదయాస్తమయములయందుఁ బ్రాణుల ప్రాణములు పోవు నందురు

వసుంధరకు నిద్దుర ముంచుకొని వచ్చుచున్నది అధైర్యమే చాలసేపనుభూత దశలో నున్నచోఁ దుదిభాగము ధైర్యాభాసముగా నుండును విసములోనఁ బుట్టిన జంతువు విసములోననే పెరుగునన్నట్లు, నిత్యదరిద్రునకు దారిద్ర్యములోననే యొకవేళ సుఖము కన్పించినట్లు, మహాపాపికి పాపకార్యములయందు ఆనందాభాసము కలిగినట్లు, అధీరుని యధీరతలో ధీరత్వాభాసముండును

వసుంధర యచటనే నిద్రపోయెను ప్రొద్దెక్కి నిదురలేచెను ప్రొద్దెక్కిన దని యెట్లు తెలిసెను? సావడిలోఁ బదస్వని కలిగెను ఒక పులితోలు తొడిగికొన్నంతనే నక్కకుఁ గూడ దొంగపోకళ్లు పుట్టును మేలుకొని వచ్చిన వసుంధర వెంటనే కనులుం దెరువలేదు శశి చనిపోలేదని తనకుఁ దెలియును ఆ శశివద్ద తా నేదో యోగాభ్యాసములో నున్నట్లు నటించవలయు నని సద్యఃస్ఫూర్తిగాఁ దోఁచెను తాను పండియున్న స్థితిలోననే నమస్కారవత్తుగాఁ జేతులు జోడించెను కనులు తెరువకయే శశి నాభిస్థానమునఁ జేయినై చెను కొట్టుకొనుచున్నది కాలు సేతులు తడిమెను చల్లపడలేదు ఆమెకు ధైర్యము వచ్చెను తాను కనీసము రెండు గంటలైన నిద్రపోయియుండును కానిచో శరీర మంత లఘువుగా నుండదు నిముసములమీఁదఁ బోవలసిన ప్రాణి రెండుగంట లున్నది ఇంక మరికొన్ని గంట లుండవచ్చును అదృష్టము బాగున్నచో మరునాఁ డంతయు గడువవచ్చును వసుంధర మెల్లగాఁ గనులు తెరచి కూర్చుండెను భూషణమును సింగరవేలును నాశ్చర్యదృక్కులతో చేతులు జోడించి నిలుచుండియుండిరి వసుంధర వారినిఁ జూచి తెచ్చికొని నవ్వెను సింగరవేలు మొగములో నొక ప్రశ్నకు సమాధానము కోరుచున్నట్లుండెను వసుంధర యతనినిఁ జూచి యిట్లనెను ఆమె తానసెనో తనచేత నెవరైన ననిపించిరో తెలియకుండ ననెను "శశి మహాయోగానుభూతి పొందుచున్నది అజ్ఞులకిది వ్యాధి యనిపించును వ్యాధియైనచో నిన్నాళ్లు బ్రతుకరు ఆమెలో కుండలినీశక్తి మేల్కొనియున్నది ఆమె పవిత్ర శరీరమును మీ రెవ్వరును తాకరాదు ఓసీ సింగరవేలా! మహాయోగిని యామె నీ చెల్లె లనుకొనుచున్నావు నీకు నామె కేమియు సంబంధము లేదు"

శశి నాల్గు దినము లట్లే యున్నది ఐదవ దినమున నామె లేచి కూర్చుండెను ఆమె కూర్చుండుట నెవ్వరునుఁ జూడలేదు అప్పడామె కనులు తెరచిన దేమో యెవ్వరికినిఁ దెలియదు ఆమె ఫాలభాగము కాంతిమంతమై ప్రకాశింప నారంభించెను ఆమె చామనచాయ ఒళ్లు ఆమె చర్మమునందుఁ దొల్లింటి నైల్యము పోయి యొక విచిత్రమైన కాంతిరేఖ భాసించెను "అసితోత్పలశ్యామలామలాంగి మెరుపునుంబోలెడు వరలు నుత్పలగంధి" యన్నట్లుండెను ఆమె కట్టిన చీర తొల్లింటి నైల్యముఁ బాసి యపుడె యుదికిన మడుపుచేలమువలె నొప్పెను ఇది యంతయు నొక పదిదినములలో జరిగెను

వసుంధర మనస్సు చిత్రముగా నుండెను సగము మేఘావృతంబై సగము శారదాముల జ్యోత్స్నిక సమాహతము 'గగన మట్లు వసుంధరా చిత్తము ద్విధావిభక్తమై సగమానందము సగము విషాదముగా మారెను శశి చనిపోలేదు చనిపోలేదు సరికదా మహాయోగినివలెఁ గన్పించెను

నిర్మాత్ర నిష్పరీవం
నిర్భిస్సంయోగ మధ్యవాస్తే సా
జన్మాంతర సంస్కార
ప్రవికస దానందచిద్దీపః॥'

ఇట్టి శశినిఁ జూచి వసుంధర తన మహాత్మ్యము పండరెట్లగునని సంతోషించెను కాని "తాను బ్రాహ్మణ స్త్రీ ఆమె హరిజన బాలిక తనకు రాని యనుభూతి యామె కెట్లు వచ్చినది? తాను పిశాచాధిష్ఠితయైనది ఆమె బ్రహ్మభావ పరిదీపితయైనది ఇది న్యాయమా? న్యాయమే తాను బ్రాహ్మణి యయ్యునుఁ బిశాచభావముల నడుమ పెరిగెను పిశాచ భావములకు దోహదముఁ జేసెను ఆ భావములయందే యనురక్తయయ్యెను వానియందే నడచెను శశి యమ యతురాలు ఆమె జీవితము కలుషితము కాలేదు ఆమె ధర్మము విశ్లథము కాలేదు ఆమె ధర్మము సులభాచరణీయము తన ధర్మము క్లేశచరితవ్యము తా నున్నచోటునుండి క్రిందఁ బడవచ్చును ఆమె క్రిందనే యున్నది పైకి లేచినచో లేవవచ్చును లేచినది ఈ మహాదశ యచ్చముగా నామె యీ జన్మములోనిదే గాదు బహు పూర్వజన్మఫల మిట్లు హఠాద్వికసితమైనది ఆమె పూర్వజన్మసంస్కార మధికమైనచో హరిజనుల వాడలో నేల పుట్టెను? తనయది తక్కువ యైనచోఁ దా నుత్తమకులమునం దేల జన్మింపవలయును? సంస్కారము లనేకములు దేనికి తగిన ఫలితము దానిదే ఒకఁడు శాంతముగా మాటాడును అతనిని గౌరవింతురు సంఘములోనికి రనిత్తురు మర్యాద చేయుదురు కాని ధన మొసంగరు ఒకఁడు కవి గాయకుఁడు వాడు సువ్వాలుంచి దీపాలార్పును వాఁ డున్నచోట నేల మీఁదఁ బంట లుండవు ఆకాశమున వాన లుండవు వానినిఁ బిల్చి ధన మిత్తురు ఆ ప్రశమిత వాక్కునకు మర్యాదయే ఈ దుష్టునకు ధనము వాని శాంతము, వాని కవితాశక్తి సంస్కారజన్యములు ఫలము భిన్నము ఆ శాంతుఁడు మర్యాదఁ బొందుచుండును ఏ పూట కాపూట చేటప్పులతో సంసారము నిష్ప్రచురముగా నుండును ఈ కవి పదిమందిచేత నిందింపఁబడుచుండును వీని కన్నమునకుఁ గొరతలేదు వెల గల దుస్తులకు మితిలేదు ఏనుఁగంబారీల మీఁద నూరేగును కొన్ని కొన్ని చోట్ల నడుగులకు మడుగు లొత్తించుకొనును

బ్రాహ్మణజన్మ యుత్తమమైనది కావచ్చు న బ్రాహ్మణధర్మాచరణము లేదు కర్మానుష్ఠానము లేదు తత్పూర్వజన్మ సంస్కారఫలము తాఁ జన్మమాత్ర పర్యవసాయి బ్రహ్మభావమునుఁ బొందుటకుఁ దగిన మహాయోగము పూర్వ జన్మలలో చేసియున్న గదా? తాను యోగిని యగుట" అన్న యూహలు వసుంధరకు పరంపరాబద్ధములై వచ్చుచుండెను ఆమెకే యాశ్చర్యము వేసెను తన కట్లూహించు శక్తి లేదు తన స్థితి, తన యన్నగారిస్థితి ధర్మముయొక్క బాహిర మని తా నెన్న పెట్టుకొనలేదు అదియుఁ గాక బ్రాహ్మణజన్మ యుత్తమమైనదని యామె యనుకొనలేదు అందరు సమానులే ఈ సంఘవ్యవస్థ కృత్రిమము కతిపయులచేతఁ గల్పింపఁబడిన దని యామెకు దెలియును అట్టి స్థితిలో నిట్టి యూహ లెట్లు వచ్చెను ఈ యూహలతఁడు గల్పించి యుండును ఆ నాడు శశిని బ్రతికింపుమని తా నతని నడిగినపుడు దఢేలున గవాక్షము మూసి పోయినప్పటి నుండియుఁ దన కతఁడు గన్పించలేదు తనతో మాటాడలేదు తనమీఁదికి రాలేదు నేఁ డెందుకు వచ్చెను తన యూహలు మార్చుటకు వచ్చెనా? అవి మార్చుట యతని చేతఁ గాదు

వసుంధర యూరకే బిగ్గరగా వికారముగా నవ్వ నారంభించెను ఆ నవ్వుట యంతయుఁ దన్ను తాను పరిహసించుకొన్న ట్లుండెను ఓసి పిచ్చి వసుంధరా! నీవు మారలేదా? భర్తయైన యమూకాంతు నెందుకు వదలిపెట్టితివి? ఈ పులితోలెందుకుఁ దొడిగికొంటివి? ఇది పులితోలు, పులితోలు, పులితోలు, మరల గవాక్షము తంగుమని మూసికొనెను

పులితోలన్న మాటలు బెదరింపుగా నుండెను ఏమిటి? బెదరించుచున్నాఁడు? ఎందుకు బెదిరించుచున్నాఁడు? నే నతఁడు చెప్పినట్లు చేయుచున్నానే నేను చేయుట యేమున్నది? అతఁడే యతని యిష్టము వచ్చినట్లు జేయించుచున్నాఁడు గదా! నా మీఁదఁ గోప మెందుకు? ఈ పులితోలు తీసివేసి నన్ను నన్నురాలినిగాఁ గన్పింపఁజేయుదుననియా? అతఁడు చేయుట యెందులకు నేనే చేయుదును 'నిజమైన యోగిని శశి గాని నేను గాను నన్ను తఁడు పట్టినాఁడు నన్నిట్లు చేసినాఁడని నేనే యందరితోఁ జెప్పుదును ఉమాకాంతుఁ డున్న చోటికిఁ బోయెదను ఈ యూరు వదలిపెట్టెదను వాని పటము వాని నెత్తినం బొడుచుకొననిమ్ము నన్నింతదూరము తెచ్చి బెదరించునా? ఈసారి రానిమ్ము గట్టిగా చెప్పివేసెదను

వసుంధర యీ దృగ్భావ సముదయమునందుఁ గృతనిశ్చయయై యా దినమెల్ల సంచరించెను ఇదివర కెవరైనను వచ్చి నమస్కారము జేసినచోఁ దాని స్వీకరించుట మృదుశిరఃకంప, మందహాస హస్త ప్రసారణప్రముఖ మర్యాదలు చేయుచుండెడిది నే నెవరు వచ్చి నమస్కరించినను దనకు పట్టక యూరకుండెను ఇన్నాళ్లు నూతనలు వచ్చినప్పుడు యోగనిద్రాభినయనముచేసెడిది అభయముద్రాంకితయై కూర్చుండెడిది నే డందరితో సాయిలాపాయిలాగా మాటాడ నారంభించెను "తల్లీ నీ యవతారమూర్తివి మా పాలిటి వరప్రసాదమవు నిన్నాశ్రయించి నీరుజులమై బ్రతుకుచున్నాము" అన్న స్తోత్రపాఠములకు మున్ను మందహాసము మొగమునందు గాంభీర్యము వెలార్చెడిది నే డొకరిద్దర ట్లనగా నామె మొగము నందుఁ గోపము తాండవించెను వారును భయపడి యూరకుండిరి

ఇదివరకు వసుంధరకు నేటి వసుంధరకుఁ జాల వ్యత్యాసము ఇదివరకు వసుంధర పట్టి యోగిని యనియు నామెకు మ్రొక్కుకొన్నచో దుఃఖములు తొలఁగునని కొందరకుమాత్రమే విశ్వాసము ఇప్పుడా విశ్వాసము లేనివారెందరకుఁ గూడనే డామెయందు గౌరవము ఆమె దినసరి రాబడి రెండు వందలకుఁ దక్కువ యెన్నడు లేదు ఇది వేయిరూపాయలకు మించిన రోజులు కూడఁ గలవు ఈ దేవతాదశ యెత్తికొనియప్పుడే మూడు నెలలు దాటినది ఆమెనగ్ద లక్షకుఁ దక్కువయుండదు ఇదిగాక యన్నగారి యాస్తి యామె వశమైనదని యందరకుఁ దెలియును లేని జాతకంటె నున్న లోభి మంచివాఁ డని యామెను జను లాశ్రయింప మొదలిడిరి ఏమున్నది? ఊరకే యింత విదల్చినను చిన్న మెత్తు బంగారము కావచ్చును

ఇట్టి యీ గౌరవ మంతయు వతని మీఁది గౌరవముకోఁ బాడు చేసికొనవలయునా? ఈ ధనముతోఁ దా నేదో మహాకార్యము చేయ నెంచినది 'తాను 'తాను ఈ 'తాను'లోఁ దా నొక్కతెయే లేదే! ఇట్లు ముడివడిన యీ బంధము త్రెంచుట యెట్లు? తన గుండియ తాను చీల్చుకొనుచున్నట్లున్నది ఈ వేదన మానసికము గానే కాక శారీరకముగాఁ గూడ నున్నదా యేమి? ఆ నాడు రాత్రి నాగమణి పనిపాటలు వచ్చినవు ప్రార్థనలు లేవు శశి తన యాజ్ఞను చెప్పుటకు నేడు లేదు ఆమె యొక రాయివలె నచటఁ గూర్చుండెను తన యాజ్ఞా నిర్వాహకులు లేరు ఈనాడు ప్రార్థనము లేదని తానే చెప్పుకొనవలసివచ్చెను ఆమెకుఁ దు [illegible] కొట్టినట్లయ్యెను భక్తులు నివ్వెఱపోయిరి దేవియొక్క కోప దుఃఖములు చూచి యామె మోగములో నేదో ప్రమాదము సంభవించినదని తలచి వారందరు భయగ్రస్తులై యెవరి దారిని వారు కిక్కురుమనకుండఁ బోయిరి

వసుంధర మంచముమీఁదఁ బడకంచి మొగము పరుపున కానించి వెక్కి వెక్కి యేడ్చుచుండెను అతఁడు నాలించినవారు పాలించినవారు లేకపోయిరి లోకము నాలించుటకుఁ బాలించుటకుఁ గొంకనముఁ గట్టుకొన్న నామెను పాలించు రెవ రాలింతు రకు? అల్లు చేయఁగలవానితో విరోగముఁ బెట్టుకొనెను ఇల్లు కొంతసేపు జరుగగా ది యంతయు విచిత్ర వికృత హాసముతో నిండెను ఆమె కాడెము నుండి పోయెను అమె మూర్ఖమైన గది వంకఁ జూచి కోపముతో బిగ్గరగా నరచెను "నీ కిక్కడఁ బని యేమున్నది? నిన్నెవరు రమ్మనిరి? నీతో నా కవసరము లేదు వెడలిపొమ్ము నా దుఃఖము నీ కంత నవ్వుఁ గలిగించుచున్నదా? నన్నుఁ దీసికొనివచ్చి పెద్ద రొంపిలో దించితివి పైగా నవ్వుచున్నాఁడయ్యా! నవ్వు! అమాయకురాలైన యాడపిల్లనుఁ దా నిట్లు చేసినందుకు సిగ్గుపడవలయును పట్టి యనాగరకునితోఁ బొత్తు కలిగించుకొన్నాను

"నేను నీ కిదివరకే చెప్పితిని నాగరకతానాగరకతలు మీ మనుష్యలోకమునందే గాని మా లోకమందు లేవని మీ లోకమునందుఁగూడ మీవంటి కృత్రిమ ప్రభావములు పెంచుకొన్న కొన్ని సంసారములయందే యీ నాగరకతా భావన తక్కిన కుటుంబములలో నిట్టిది లేదు"

"అనాగరకులకు నాగరకత లేదని చెప్ప నక్కరలేదు"

"అది కాదు అనాగరకులయందు నాగరకత లేదు అధార్మికులయందు ధర్మము లేదు"

"మే మధార్మికులమా?"

"ధర్మమనగా నిది యని తెలిసినగాని యధార్మికత్వ మన నెట్టిదో చెప్పుటకు వీలులేదు"

"ధర్మమనగా నందరకుఁ దెలియును మనము ప్రత్యేకముగాఁ జెప్పనక్కర లేదు"

"ధర్మమనగాఁ బ్రత్యేకము చెప్పఁబడునదే అందరకుఁ దెలిసినది ధర్మముగాదు సామాన్య విధి"

"నీకుఁ దెలిసిన ధర్మమేమి? మాకుఁ జెప్పదలచిన దేది చెప్పుము"

"నీకుఁ దెలిసిన నాగరకత యేమి? నాకుఁ దెలియుని దేదో చెప్పుము"

"స్త్రీలను మర్యాదగాఁ జూడవలయును"

"ఎవరు?"

"పురుషులు"

"ఎందుకు?"

"ఎందు కేమిటి? అది నాగరకతా లక్షణము"

"నాగరకత యనిపించుకొనుట కొఱకా? ఎందు కనిపించుకొనవలయును? నిష్కారణముగా నిష్ప్రయోజనముగా నొకపని నెందుకుఁ జేయవలయును?"

"నీ ధర్మమాచరించుటకుఁ బ్రయోజన మున్నదా?"

"ఉన్నది ఆ ధర్మమాచరించినచోఁ గ్రమముగా ముక్తిఁ బొందవచ్చును"

"ఈ నాగరకత నవలంబించినచో లోకమున మర్యాదగలవాఁ డనిపించుకొనును"

"నిజమే! నీవు చెప్పినది బాగుగనున్నది నేను మీ లోకములో లేను గదా? నేను మర్యాదగలవాఁడ ననిపించుకొన నక్కర లేదుగదా? నేను నాగరకుఁడ నెందుకు? నేను కానక్కర లేదు నీవు తప్పకుండ ధర్మమాచరింపవలయును నీవు చనిపోయెదవు నీవే కాదు నిన్నీ దారినిఁ బెట్టిన మీ యన్న చనిపోవును నిన్ను చేసికొని సుఖ మనుభవింతు ననుకొన్న నీ భర్త చనిపోవును, ఇంతకును వానికి రోగము లేదు నీకు రోగము లేదు అది యే పరమార్థ మనుకొన్న శరీరసుఖ మనుభవించుటలే దేమి?"

"నడుము నీవు వచ్చితివిగదా?"

"నడుము నెవరో యొకరు వచ్చినచో నా సుఖము విఘటిత మగునన్నమాట విఘటితమైనను మరలమరల నా సుఖమే వాంఛింతువన్నమాట నిరాశ యగునంతవరకు నదియే వాంఛ నిజమైన నీ నాగరకతా స్వరూప మిది నా ధర్మస్వరూప మింతకంటె భిన్నమైనది శరీరసుఖముకొఱకొక్కసారి ప్రయత్నింతుము అది విఘటితమగుచు పరమేశ్వరానుగ్రహము లేదని వదలిపెట్టుదుము"

"ఈ పరమేశ్వరానుగ్రహము పురుషుల విషయములో లేదా?"

"అచట నింకొక రీతిగా నుండును కాకఁ బాడునకు వేన్నీళ్లు పోయవలయును దొంగపాడునకు కడుగునీళ్లు పోయవలయును"

"మా యన్న యను న్వుపప్పుడు మాటలు నేర్చిన కుక్కను వేటకుఁ దీసికొని వెళ్లినచో నుజ్జోయనిన మూల నజ్జో యనునట"

"ఎంత మాట నన్నావు సరిగా నీ వన్నట్లే నీచేశివే వేటాడించెదరు ఏడ్పు మాని సుఖముగా నిద్రపొమ్ము రేపే మహాకార్య మారంభించవలయును శశి యోగినియై కూర్చున్నది నీ వొక పరిచారిక కావలయును నివి శ్వేశ చాల కష్టపడితివి మీ నాగమణి ఎన్ని కూతురు రాక నుఁ దీసికొనరమ్ము రేపు ప్రొద్దుననే యాయాస్తిం పోయి వందుకొని తిరుచున్న ఎనతం [illegible] డిని బిలిపించుము ఏమి చేయుల యునో చెప్పెదను




# స్వర్గానికి నిచ్చెనలు

కవిసమ్రాట్

## శ్రీ విశ్వనాథ సత్యనారాయణ

౧౮

నీయాస్త్రీ పోయిన ఎనతండ్రిని ఎలిచి కొనిరమ్మని, రొంపు కనగా రానిమ్ము చెప్పెద నని యతఁడు వసుంధరతోఁ జెప్పెన. మరునాడు పట్టుమని మేఘములు ట్టడి మింట చట్టుప లెత్తిన గట్టురాయలవలె మిట్టిపడి చినుకులు మొదలుపెట్టె. వానలు కొట్టికొట్టి వదలిపెట్టెను. ఇది పడమటి జల్లని గవాక్షములు వ్రాయగా దక్షిణ గవాక్షములనుండి విసరిన జల్లుతో నిల్లు నీటికొల్లయ్యెను. అవియు మానిన వాన తూర్పువైపునుండి తూర్పార పట్టెన. అంత ముసిరిన కోటుకమొయిళ్లు వింత చీకట్లు క్రమ్మినది చాలక క్రంతలు మూసిన యిండ్లలో సంత దీపముల వెలుఁగు చింతిత వస్తువులసాక్షాత్కారము సేయలేదు. ఇంటి నడికప్పు, రెంపెము కట్టిన చూరు ప్రీలిపోవునో, కుంటుపడిన గవాక్షములు ప్రాలిపోవునో వంటలైన యిండ్లు లేని పాల్లంట్లు కంటికుదల భీతి రెట్టింపాయెను. ఏకో యొక దృశ్యము గృహాపశిభాగమునఁ గూర్చుండి తన నిడుచేతులఁ గప్పంతయుఁ బట్టుకొని కప్పుతోఁ బాటుప్పరం తెగయు నప్పళించినట్లు టప్పు మని యెగసి పైభాగమంతయు కుప్పకూలి నట్లు పెదపడిపెలు వడిపెలలలోఁ బెట్టి విసరిన శాశ్వతె పెక్కడికో విసరఁబడెను. అదివరకె వానలకుఁ జైనచెచ్చటనో కొంపవా కృరగఁదీసిన జేవురునకుఁ దోపుడీరఁగట్టిన యేటిపడఁతి జఘనభార వ్యత్యయ పదారవిందయై న వరాకో...

ఇంక నాకు లివర్, స్ప్లీను వ్యాధి బాధలులేవు

జమ్మినా లివర్ క్యూరే ప్రాణదానంచేసింది

అమ్మి వెంకటరమణయ్య అండ్ సన్సు మద్రాసు 1 (ఫోన్ నం 8188)

బ్రాంచిలు: బొంబాయి 4 కలకత్తా, ఢిల్లీ, బెజవాడ విజయనగరం

ఒరుబీజము

ఒరుబీజము బోదకాళ్లు పిచ్చికాయవాపు వాతరోగం మున్నగునవి నిషాకర్ తైలం ఎవూతతోను లోపలికి మందు సేవించడంతోను నయమగును ఖరీదు రు 5/ వి పి 14 అ

కడుపు

మంట ఆమ్లాధిక్యత అజీర్తి శూలనొప్పులు కడుపునొప్పి వాతము గుండెమంట మున్నగునవి "పక్‌రాజ్ ఆయుర్వేద పొడరుతో గుణమగును ఖరీదు రు 3/ వి పి 14 అణాలు

Kaviraj S K CHAKRAVORTY (A P)
BHARATI OUSHADHALAYA
126/2 Hazra Road Calcutta 26
కిస్టులు మిల్టన్ & మిల్లర్ 157 బ్రాడ్వే మద్రాసు

సుధాచంద్రిక
అన్ని శగలకు ఒక్కరోజులో గుణము
క్షీరసముద్రం ఫార్మసీ
రాజమండ్రి

ఇంక మరియొక సినీమాతార ఎస్. మేనకా లక్సు టాయిలెట్ సబ్బులోని క్రొత్త పరిమళమును పొగడుచున్నది


అవిడ చెప్పుచున్నది

"మనోహరమైన క్రొత్త పరిమళముతో లక్సు టాయిలెట్ సబ్బు ఇదివరకుకంటె ఇంక ఆనందదాయకముగానున్నది"

LUX TOILET SOAP

సినీమా తారల సౌందర్య సబ్బు

LTS 206-100 TL



# స్వర్గానికి నిచ్చెనలు

## కవిసమ్రాట్: శ్రీ విశ్వనాథ సత్యనారాయణ

౧౫

శ్రీపురుషుఁడు రైలుదిగినవేళ వసుంధర గదిలోఁ బెద్ద యల్లరిగా నుండెను. గవాక్షపుతలుపులు ఫెడీలు, ఫెడీలు మని కొట్టుకొనుచుండెను. గదిలో మంచము మీఁద నున్న కాగితములు దుప్పటి పరుపు సెగిరిపోయి యామూలపడి లేచి యీమూల యీమూలపడి లేచి యామూల సెగురుచుండెను. కుర్చీలు తలక్రిందు లగుచుండెను. సోఫాలకూసనములు కీచులాడుచుండెను. పద్దిసద్ది వసుంధర ప్రాణములు విసిగెను. ఆమె గవాక్షపుతలుపులు మూసి గడ్డవేయును. ఇంతలో టుప్పు మని గ… యెగిరిపోయెను వసుంధరకు మిక్కిలి కోపము వచ్చెను.

"ఏమి టీయల్లరి? అన్నియు గాలి పనులు."

"ఆ మాటలోఁ గొంత ప్రేమ లేక లేదు. నేను పట్టిగాలిని కాను."

"ఇది నాతో పరాగమా? నేను గడ్డ వేసెదను నీవు తీసెదవు ఈ గది యిప్పు డెవ్వరైనఁ జూచినచో నవ్విపోదురు."

"నీవు నాతోఁ జెప్పకుండ నెందుకు దాచితివి? వాఁడు వచ్చుచున్నాఁడ వాఁడు ప్రళయరుద్రుఁడు."

"ఎవఁడు వాఁడు? నాకేమి తెలియును?"

"నీకుఁ దెలియదా? నీకు వాల్గుదినముల క్రింద వానివద్దనుండి జాబు వచ్చినది. దానిని నాకుఁ దెలియకుండ దాచితివి. వాఁడు వచ్చివేసినాఁడు. నా యనుకొన్న పథక మంతయు యథాయథలు చేయును. నేను నిన్ను నమ్మినదానికి మంచిపనిఁ జేసితివి"

"నేను నిన్ను నమ్మమని యడుగలేదు. నీ యంతట నీవే వచ్చితివి మరి యంతటి తెలివిగలవాఁడవు నాకా లేఖ వచ్చిన దని నీ వేల తెలిసికొనలేకపోతివి? నీవు సర్వజ్ఞుఁడవు కదా?"

"నేను సర్వజ్ఞుఁడ నని నీతోఁ జెప్పలేదు. పరమేశ్వరుఁ డొక్కఁడే సర్వజ్ఞుఁడు. సర్వజ్ఞుల మని యనుకొనెడి తక్కినవా రందరు పిశాచములు రాక్షసులు".

"మరి నీవో? మరి వాఁడో?"

"నేను పిశాచమను వాఁడు రాక్షసుఁడు. నిన్ను దయ్యము వదలి రాక్షసుఁడు పట్టబోవుచున్నాఁడు."

"భ్రష్టస్య కా వా గతిః."

"భ్రష్టాయాః కా వా గతిః".

"నీ పాండిత్య మాధునికుల పాండిత్యము వలె నున్నది. అది యూపలక్షకమైన శబ్దము."

"తొండ ముదిరి యూసరవెల్లి యాగుచున్నది. నా చదువు నాకే యప్పచెప్పుచున్నావు. నీవు వాని ముక్కు మొగము నెరుఁగవు."

"నీ ముక్కును మొగమును నెరుఁగను"

"నాకు ముక్కు లేదు. మొగము లేదు. వానికి ముక్కున్నది. మొగమున్నది. పైన మిడిగ్రుడ్లున్నవి. వాఁడు దారిలో వచ్చుచునే రెండు శంఖస్నాపనలు చేసి వచ్చుచున్నాఁడు. నిన్ను రక్షించుట నా ధర్మము. నేను చెప్పుచున్నాను విను. వాఁడు వచ్చి తలుపు తట్టును తలుపు దీయకుము. నీవు తలుపు తీయువరకు వాఁ డచటనే కూర్చుండును."

"ఇంత వానలో నెట్లు కూర్చుండును? నీమూలముగా గదిలో గుడ్డ లన్నియుఁ దడిసిపోయినవి పరుపు తడిముద్ద యైనది"

"ఎంత వానలో నైనను గూర్చుండును ఇంతవానలో నడచివచ్చినవాఁడు కూర్చుండలేఁడా?"

"అతఁడు మహాయోగి. త్రికాలజ్ఞుఁడు"

"నీకన్న మూర్ఖురాలవు నీవే."

"అందుకనియే నీవు నన్నిట్లు చేసితివి"

"నేను చేసినదానికి నీవు చెడిపోయిన దేమియు నెక్కువగా లేదు. నేను నిన్ను బాగుచేసితిని. కనీసము బాగుపడుమార్గములోఁ బెట్టితిని."

"నన్ను బాగుచేసితి నని చెప్పుటకు సిగ్గైనను లేదా? నీకు? మా యన్న నాకు వివాహము చేసెను. నేను సుఖముగా సంసారము చేసికొనెడిదానను."

"బిడ్డలను కనెడిదానవు. ఆ బిడ్డలు కర్మచేయుట కయోగ్యులు."

"కర్మ! కర్మ! ఈ కర్మసిద్ధాంతము తోడనే మన దేశమంతయు నాశన మైనది. ప్రతిదానికి కర్మ తద్దినములు"

"ఓసి పిచ్చిదానా! కర్మ లేని దేశ మేది? చనిపోయినచో మనము కర్మ చేయుదుము తద్దినములు పెట్టుదుము. నీ వ్యామోహాస్పదమైన పాశ్చాత్యులు బూర కున్నారా? పాతిపెట్టినప్పుడు వారును మంత్రక్రియలు చేయుదురు. పోయి సమాధులమీఁద పూలు వేయుచుందురు లోకములో నున్న యొక బంధము బంధుప్రేమ. ఆ బంధువులు చనిపోఁగా నొక్కొక్క జాతి యొక్కొక్క రీతిగా దుఃఖముతోఁ గూడిన తన ప్రేమను వెలయించును. ఆ చనిపోయిన బంధువుపేర నొకఁడు పెద్ద సుధాభవనము కట్టించును. మరియొకఁడు పుస్తకభాండాగారము నిర్మించును. మరి యొకఁడు విశ్వవిద్యాలయములో నుపకారవేతనమును నిర్మించును క్రైస్తవులు దుఃఖసూచకముగా నల్లని వస్త్రములు ధరింతురు. మనము మైలపట్టుదుము, కర్మ చేయుదుము."

"ఇవి యన్నియు వ్యర్థములైన బహిశ్చిహ్నములు"

"నీవు చెప్పినది చాల నిజము కాని లోపల దుఃఖ మున్న దిగదా? బహిశ్చిహ్నము లేమియు లేకపోయినను నీ మొగములో దుఃఖము తాండవించుచున్నదే! నీ మొగమున కడియే నల్లని పూత పూయుచున్నది. పిల్లవానిమీఁద ప్రేమ యెట్లుండును? ఆ ప్రేమయన్న వస్తువునకు రూపము లేదు. వానికి తినుబండారములు నాటవస్తువులు కొనిపెట్టుటచేత మృదువులైన మాటలు మాటాడుటచేత నీ ప్రేమ సూచిత మగుచున్నది ఇట్లే దుఃఖమును ఆ తినుబండారములు కొనిపెట్టుట మొదలైనవి పిల్లవానియందు ప్రేమ చూపించుటకె ట్లుపకరించునో! చనిపోయినవాని యందు మైలపట్టుట కర్మచేయుటయు నామాత్రమైన నుపకరించునని నీ వొప్పుకొనవలయునుగదా"

"ఇట్లే చేయనక్కరలేదు."

"ఒకొక్కచోటివా రొకొక్కరీతిఁ జేయుదురు నీవు చదివిన యింగ్లీషేమియు లేదు, నీ వాలోచించిన యాలోచనలే. ఎవరో చెప్పిన మాటలు విని బుద్ధిలేని ఝంఝూమారుతమువెంటఁబడి పోవుచున్నావు. నీకుఁ దగినవాడు వచ్చుచున్నాఁడు."

"ఇప్పు డనవసరముగా నీ యశుభపు మాట లెందుకు? చావులు, కర్మలు, మైలలు"

"అబ్బో! యెంత యశుభము? నే నీ ప్రసక్తి యిప్పు డెందుకు తెచ్చితినో యిప్పుడు తెలియదు. ఊహలేని నీవంటి యంబేదలకు నా మాటలలోని యర్థము చివరకుగాని గోచరించదు. అతఁ డిట్లే కూర్చుండును, తలుపుఁ దీసినతర్వాత లోనికి వచ్చును. పదిదినములు వానితోఁ బ్రసక్తి పెట్టుకొనకుము. వానిపంకఁ జూడవద్దు వానిమాటకు సమాధానము చెప్పవద్దు. నీకు వాడు వెఱ్ఱి లెత్తించును. గంగ లెత్తించును. నీవు మనసు రాయిచేసికొని యుండుము వాఁడు లాభము లేదని వెడలి పోవును. వాని ముక్కు మొగము చూడ దవు. వాని మిడిగ్రుడ్లు చూచెదవు భయపడి కెవ్వన కేకఁబెట్టి విరుచుకొని పడి పోకుము."

"ఎంతటి వికారపు మొగమైనను చూడవచ్చును. ఏమియుఁ గనిపించని పట్టి గాలితో మాటాడుటకంటె నది భయోత్పాదకము కాదు."

అంతట గదిలో నొక వికటాట్టహాసము విజృంభించెను అది కొండకొమ్మనుండి సెలయేరు జారుచున్నట్టి మ్రోత. అతఁడు మరల నిట్లనెను. "వసుంధరా! నిన్ను రక్షింపవలె నని చాల ప్రయత్నము చేసితిని. నా ప్రయత్నములో మార్దవము లేక విఫలమైనది' నే నిచ్చట నుండుటకు వీలు లేదు వాడు నేను నిద్దర నిచ్చట నుండలేము అయ్యో! పిశాచమైన నా మాట మృదువుగా నుండదు. నే నేమి చేయుదును? అదిగో వాఁడు తలుపుతట్టిన మ్రోత వినవచ్చుచున్నది నేను వెడలిపోవుచున్నాను ఇంక నేను తిరిగి రాను వసుంధరా! ప్రళయసముద్రములో నున్నావు."

మరల తలుపుతట్టిన చప్పుడయ్యెను వసుంధరహృదయము వెనుక ముందు లాడుచుండెను. ఆ తలుపుతట్టినవైఖరి చాల విచిత్రముగా నుండెను. పరదేశి వచ్చి బెరుకుతో నాశ్రయమ్మనకుఁ దట్టినట్లు లేదు. పరిచితులు వచ్చి నెయ్యముతోఁ దట్టినట్లు లేదు అన్నగారు వచ్చి ప్రేమతోఁ దట్టినట్లు లేదు ఈ యిల్లు తనది తానే యధికారి. లోపల నున్నవా రందరు తన సేవకులు తన పరిచారకులు. అన్న యూహ కలవాఁడు తలుపుతట్టినట్లున్నది. ఆ తలుపుతట్టినవాఁ డెట్టివంటివాఁ డైనను వాని కట్టి యూహ యుండినచో నుండవచ్చును. వసుంధర హృదయములోఁ గూడ దానికి సాజాత్యమైన యూహ పుట్టుటకుఁ గారణ మేమి? ఆ వచ్చినవాని నామె యెరుఁగదు నాల్గు దినములక్రిందట నామె కొక లేఖ వచ్చెను నేటి ప్రొద్దునఁ బ్రళయమంత వాన కురియు ననియు వాడు తాను వచ్చు ననియు వసుంధర నిర్మింపఁదలఁచుకొన్న మహాసౌధము తన చేతులమీదుగా సాగింతు ననియు తాను నరహరికి దగ్గరవాఁడ ననియు వసుంధరచేయఁబోవు మహాకార్యము స్వర్గలోకములోఁ బ్రతిధ్వనించుచున్న దనియు నివియే మాట లాయుత్తరములో. క్రింద చేవ్రాలు "వామదేవుడు" అని వసుంధర తాను నెనను దాఁచిన పెట్టె తెరచి యా యుత్తరమునుఁ దీసి మరల చదివెను. ఆ జాబులోని ప్రత్యక్షరము నామెకుఁ గంపగతేయుగా నున్నది ఉత్తరము చూచినను నవియే యక్షరములు అక్కరములు ముత్తెపుకోవలవలె నున్నవి. ఆ యక్కరములు విలిఖించిన చేయి దృఢమైనది సామర్థ్యము గలది నిశ్చలమైనది అక్కరములలో తెలుఁగక్కరములే యక్కరములు. ఇవి గుండ్రగా నుండును. ఎగుడు దిగుడుగా నుండవు పలకలుగా నుండవు భూగోళము గుండ్రనైనది తెలుఁగక్కరములు గుండ్రనైనవి తెలుఁగులిపి గోళాకారమైనది సృష్టిరహస్యమును చాహింపింపమనది. అనుస్వారము సంపూర్ణతకు చిహ్నము ఆ యనుస్వారము గుండ్రగా పద్మకోశము వలె వ్రాయనేర్చినవాఁడు మనసులో నిలుకడ కలవాఁడు. చేతిలో నిలుకడ కలవాఁడు. అనుస్వారమునుండి సర్వసృష్టియు నావిర్భవించినది. ఏకాంకము దానినుండి సముద్భవించినది. ఆ యొక్క యంకెయు పందయై, వేయియై, లక్షయై, కోటియై పరిణామము పొందినది ఆ యనంతత్వము మరల ననుస్వారరూపము నొందినది. ఈ యనుస్వారము తెనుఁగులిపికిఁ బ్రాణము. ఈ తెనుఁగులిపివంటి లిపి సృష్టిలో లేదు. తెలుఁగువారికి జగత్తత్త్వము తెలిసినంత యితరులకుఁ దెలియదు. ఈ వామదేవుఁడు పరతత్త్వవేది. ఇతనినిఁ జూచి యతని కసూయ ఇతనిముందు తాను నిలువలేఁడు. ఇతనిని రానీయవ ద్దని చెప్పినాఁడు. వసుంధర మరల నుత్తరమును పెట్టెలోఁ బెట్టెను ఆమె మొగములో నొకవిచిత్రమైన నవ్వుదయించెను ఈ యనుస్వార మేమి? ఈ లిపి యేమి? ఈ యూహ లేమి? ఇవి యన్నియుఁ దా నెన్న డెరుగని యూహలు. తొలిదినములలో నతఁడు తన్నావేశించినపు డిట్లే తా నెన్న డెరుగని చిత్రవిచిత్రములైన యూహలు వచ్చెడివి అదియంతయు తనకు చదువుగా పరిణమించినది. ఇప్పుడీ వామదేవుఁడు క్రొత్తచదువు చెప్ప నారంభించెను ఈ చదువు దానికంటె విలక్షణముగా నున్నది. ఆ చదువంత సేపటికి గ్రంథములలో నున్న విషయములు వాని వ్యాఖ్యానములు. తెనుఁగులిపినిఁగూర్చిన యీ యూహ లే గ్రంథములో నుండును? ఇది స్వయంభూతమైన యొక ప్రతిభాసముస్మేషము వామదేవు డింతటి ప్రతిభాశాలి. ఇతనిముందా పిశాచ మెందుకు పని వచ్చును?

అతఁడు పిశాచమన్న యూహ వసుంధర కింతకుమున్నెన్నడు గలుగలేదు. ఇదే మొదటిసారి ఆమెలో నొక భయ మంకురించెను. తన కతఁడు ప్రథమగురువు ప్రథమభర్త. అతనితో వ్యతిరేకముగా తానెంత వాదించినను మనసులో నతనియందామె కెప్పుడును తిరస్కారబుద్ధి వొడమలేదు. అతనితో నెన్నిసారులో నర్థాద్ధములు మాటాడెను తన కూహించుట తెలియదు, ఆలోచన చేయుట తెలియదు. అన్న చెప్పిన మాటలు గాలిలో నున్న భావము తాను విశ్వసించెను అతఁడు వానిలో నున్న యయథార్థత ఋజువుపరచెను. తనయంతట తా నూహించు శక్తి కలిగించెను. తనలో స్వాతంత్ర్యమును రేకెత్తించెను అట్టివానినిఁ బిశాచ మనుకొనుట తనలో పొడమిన యొక పాపపు టూహ

ఇంతలో వసుంధరహృదయము మీఁదికి, వస్సుమీదికి, నాత్మమీదికి, జీవితముమీదికి నొక పట్టరాని యొకానొక శక్తి ప్రవాహతరంగము వీచుకొని పడెను ఆమె యుక్కిబిక్కిరి యయ్యెను ఆమెకు వెంటనే తెలిసెను అతనినిగూర్చిన సదూహ యితనికి గిట్టదు. ఇతఁడు సర్వస్వము తనకే కావలయు ననుయూహ కలవాఁడు. అతఁడు తన స్వాతంత్ర్యమును హరించఁడు అతనికిఁ దనయందుఁ బ్రేమ యున్నది. ఇతఁడు తన్ను సంపూర్ణముగా పరతంత్రురాలినిఁ జేయును ఇతఁడు చండశాసనుఁడు. తానన్నచో నితనికిఁ బ్రేమ లేదు ఇతఁడు సంపూర్ణముగా స్వప్రయోజనాకాంక్షి. తనకుఁ దెలిసినది కాని పోయి తలుపు తీయుచున్న ది ఆమెకుఁ దన యొడలు తన స్వాధీనములో లేదు


తలుపు తెరచినంతనే వామదేవుఁడు కనుపించెను వసుంధరకు తా నేమి మాటాడుచున్నదో తనకుఁ దెలియదు ఆమె హఠాత్తుగా నన్నది "మూఁడు నెలల నుండి నాకుఁ దెలియును నీ విట్లే యుందు వని." వామదేవుఁడు పకాలున నవ్వెను వామదేవు డనెను. "అతఁడు వేరు నేను వేరు వాఁడు పిశాచము. నేను బ్రహ్మర్షిని నీవు కలియుగపురుషులనే యెరుఁగుదువు. కృతయుగపురుషుల నెరుఁగవు. రాముఁడు, కృష్ణుఁడు, పాండవులు, మొదలైనవారినిగురించి మీ రందరు గొప్పగాఁ జెప్పుకొందురు. వారు నిజముగాఁ గన్పించినచో మీరు నిస్సంశయముగా భయపడిపోవుదురు. ఆ కృష్ణుఁడైదువేల యేండ్లక్రింద బ్రతికినవాఁడు ఆ రాముఁ డింకను పూర్వము బ్రతికినవాఁడు. అప్పటికి మనుష్యజాతి నాగరకత యెరుగదు. మనుష్యుఁడు పరిణామము పొందుచున్న దశలో నుండెను ఆఫ్రికాదేశములో విచిత్రములైన వానరములు గలవు. వానిలోనుండి మనుష్యుఁడు వచ్చినాఁడు తొలిమానవు లా వానరములవలె నుండెడి వారు. ఇంత రొమ్ము, ఇంతంత కనులు, క్రమముగా మానవుఁడా మహాశక్తిని పోగొట్టుకొనెను నేఁ డల్పమనుష్యుడై కన్పించుచుండెను. మూఢుఁడైన మనుష్యుఁడు తొల్లింటికన్న తా నిప్పుడే నాగరకుఁడనైతి నని తలంచుచున్నాఁడు. పూర్వపు మహర్షులనాటి జ్ఞాన మిప్పు డెక్కడ నున్నది? మనుష్యుఁడు నిస్సందేహముగా నేఁడు దుర్బలుఁడైనాఁడు. నేటి దుర్బలులైన మానవులనుఁ జూచి మాకాలపు మనుష్యులను విమర్శించరాదు నేను త్రేతాయుగపురుషుఁడను. జాంబవంతుఁడు, హనుమంతుఁడు మొదలైనవారివంటివాఁడను. నీ కంటి కూరకే యిట్లు కన్పించుచుంటిని. నేను జాంబవంతునివలె మోకాటితో మహాశిలల కూల్చి కొండగుహాలద్వారములు మూయఁగలను హనుమంతునివలె సముద్రము లంఘించగలను. అల్పశక్తిమంతులైన నేటి మానవులతో నన్ను పోల్చి చూచెదరు. నరహరియు నేనును సహాధ్యాయులము మేమిరువుర మొక గురువునొద్దఁ జదివిన వారము నేను హిమాలయపర్వతములమీదఁ గూర్చుంటిని. అతఁ డాల్ప్స్ పర్వతముల మీదఁ గూర్చుండెను. నే నిక్కడ నతఁ డక్కడ కూర్చుండియే ప్రతిదిన మర్ధరాత్ర సమయముల నొకరితో నొకరము మాటాడుకొందుము. అతఁడు నాతోఁ జెప్పెను. "వామదేవా! మా పినతండ్రికూఁతురు వసుంధర యనునామె బ్రహ్మరాక్షసుఁడైన తన చనిపోయినభర్త యొత్తిడిలో నున్నది. ఆమెను నీవుపోయి రక్షింపుము. ముక్కు మొగము లేనివానితో నాకారము లేని వానితో, నపదార్థమైనవానితో నామె యిరకటపడుచున్నది ఆమెహృదయము సంపూర్ణముగా భయగ్రస్తమైనది నీవు పోయి రక్షింపు మని యతఁడు నాతోఁ జెప్పెను నేను రైలు దిగినప్పటినుండి నా పిశాచము నన్ను రానీయవ ద్దని నాతో మాటాడవ ద్దని నాకు సమాధానము చెప్పవ ద్దని, యెపుడు నేనే విసిరి వెళ్ళిపోయెదనని చెప్పి నిన్ను బెదరించినాఁడు నేను నిన్ను రక్షించుటకు వచ్చినవాఁడను నిన్ను పరమమాహేశ్వరినిఁ జేయుటకు వచ్చినవాఁడను నిన్ను బ్రహ్మలోకమున హంసపై నూరేగింపవలసినవాఁడను వైకుంఠలోకమున గజరాజుపై నంబారీకట్టి యూరేగించువాఁడ నేను నిన్ను కలిసికొనకుండ వాఁడు మోసము చేయుటకుఁ బ్రయత్నించెను నేను వచ్చెడువేళ రైపానఫాలు లేకుండ పోయినాను నిలిచినచో వాని పాట్లు తెలిసెడివి. నాతపోగ్నియందు శలభమువలె మ్రగ్గెడివాఁడు తనయాజ్ఞ నిర్వర్తించని నూర్వురుకొడుకులను విశ్వామిత్రుఁడు దగ్ధపటలను చేసినట్లు చేసెడివాఁడను. వసిష్ఠుని పుత్రులను గాధిజుఁడు హోమములో వేల్చినట్లు వేల్చెడివాడను. క్షుద్రబ్రహ్మరక్షస్సు. మా నరహరియుద్ది చెల్లెలిని నిన్ను నే నట్లు కానిత్తునా? వేలయేండ్లు హిమగిరిశిఖరమునఁ దపస్సు చేసి నరహరియందలి ప్రేమచేత నతని తపస్సునందు గౌరవము చేత నీ భూలోకమునకు వచ్చితిని నేను మహర్షులలో నొక్కఁడ నని వేలయేండ్లుగా హిమగిరిశిఖరమునఁ దపస్సు చేయుచుంటి నని యీ రెండును పరమరహస్యములు మూడవవ్యక్తికిఁ దెలియరాదు. నేను వామదేవుఁడను. మహర్షి నని నీ కొక్కతెకే తెలియును నా యాథార్థ్యము తెలిసినచో నీ యల్పమానవులు నమ్మలేరు. వీరికిఁ గాలపరిమితి తెలియదు. సహస్రాబ్దములుగా పురుషులు బ్రతుక వచ్చు నని తెలియదు, ఇది కలికాలము. క్రమక్రమముగా కృతయుగమునుండి మనుష్యులయు, జంతువులయు, వృక్షములయు, దేహప్రమాణములు తగ్గుచున్నవి నేను పదివేల యేండ్లక్రింద నొక రసాలవృక్షమంత యెత్తుండెడివాఁడను. మరల కృతయుగము వచ్చినప్పు డంతటి శరీరము గలవాఁడ నగుదును కాలపు టొత్తిడిచేత నా శరీరప్రమాణమును తగ్గించుకొన్నాడను భీముఁడు సౌగంధికాపహరణమునకుఁ బోయినపుడు హనుమంతుఁ డతనికిఁ గన్పించెను రావణవధవేళా దివ్యశరీరమును చూపింపు మని భీముఁడు హనుమ నడిగెను. మారుతి యా పూర్వరూపమును బ్రదర్శించెను "అతి భీషణ మిది యత్యద్భుత మోహో చాలు" నని భీముఁడు గజగజ వడఁకిపోయెను. నేను నట్లే నీ కిప్పుడు నా కృతయుగదేహమును చూపింపగలను. నీవు భయపడిపోదువు నీవు దేవతామహత్త్వము గలదాన వని ప్రచారము జరిగినది. ఈ విషయ మయథార్థ మని తెలిసినచో నీవు నిందపాలయ్యెదవు. నీ మర్యాద నీకు నిలువవలయును. నే నదినిలువఁబెట్టుటకు వచ్చితిని నన్నుఁ జూచి నీ వేమియు భయపడనక్కరలేదు. ఆ బ్రహ్మరక్షస్సు నీ పెదవడిన పినతండ్రిని యీ నాటి ప్రొద్దున పిలిపించు మని చెప్పినాఁ డెందుకో తెలియునా? నీవద్ద దాదాపు ముప్పదివేల రూపాయ లేర్పడినవి ఆ కొండమీఁద నీచేత నొక దేవాలయము నిర్మింపఁజెంచెను ఆ దేవళము పూర్తి యయినంతనే వేలాదిప్రజలు వత్తురు ఆ కొండక్రింద నన్న పొలము లన్నియు రాళ్లు రప్పలు. యెకరము పండ కిచ్చినను కొనెడువారు లేరు. అట నలుబది యేబది యెకరముల నేల నీ డబ్బుతో నా పినతండ్రిచేత కొనిపించి గృహనిర్మాణమునకు కుసులువేసి గజము నాలు గైదు రూపాయల చొప్పున నమ్మించెడివాఁడు. ఆ ధనమంతయు నెవరికి పోవును? ఆ పినతండ్రికి పోవును. అది యెంత ధనము? ఎకరము పదివేలచొప్పున నేఁడది యెకరము ఇరువదిలక్షల రూపాయలు. ఆ ధనముతో నిచ్చటినుండి స్వర్గానికి నిచ్చెనలు కట్టించవచ్చును ఆ బ్రహ్మరక్షస్సు నిన్ను మోసముచేయ నెంచినాఁడు. నేను నీ చేతనే యాస్థలము కొనిపించెదను ఈ ధనమంతయు నీదే. నాకు దమ్మిడీ యక్కర లేదు. ధనము నాకెందుకు? అది యేమి దండమా? కమండలువా? ధ్యానమా? తపస్సా? నన్ను అగ్ని దహించలేదు మంచు నన్ను బాధించలేదు. ఈ వాన నాకు లెక్క లేదు. ఆ బ్రహ్మరక్షస్సు చేసిన కుతంత్రము విఫలము చేయుటకు నేనే యీ వాన కురిపించుచున్నాను. గతి రాత్రమున హిమగిరిపైఁ … మున నా యాశ్రమములో … దేవేంద్రునకు … మేఘము నీ యూరిపైకి … నని యాజ్ఞాపించితిని … మహేంద్రుఁడు నా వద్ద సెలవు తీసికొని … ఈ వరము లిచ్చెను … నీ పినతండ్రికి నీవు వార్త పంపెనుగదా? లేనిచో నీపాటికి నీ ధనమంతయు నతని చేతిలోఁ జిక్కెడిది నే నిప్పు డిచ్చట నుండుటకు రాలేదు ఆయొక్క గదిలో నీ వున్నావు. చావడిలోనికి జనము వచ్చుచుందురు పోవుచుందురు నే నెవ్వరికిని యెవ్వరికిఁ దెలియదు … నా మహత్త్వము గ్రామములో నాటి తెలివాత నీదగ్గరకు వచ్చెదను ఈ ప్రదేశము మిక్కిలి పవిత్రమైనది. మీ [illegible] దెలియదు. ఈ యెదురుగా నున్న కొండ మీఁద పూవులు వేయుటయే మీకుఁ దెలియును. కొండ కటునైపున దిగినచో నది ప్రవహించుచున్న దదియే మీకుఁ దెలియును ఇది దేవతాపర్వతము ఈ పర్వతములోఁ జాల గుహ లున్నవి. ఆ గుహాలలో మహర్షులు తపస్సు చేయుచున్నారు. ఆ గుహాద్వారములు … బడి యున్నవి నెల కొకసారి, ఋతువున కొకసారి, పర్వదినములయందును తద్గుహాంతర్భాగముల నివసించు మహర్షులందరును తత్పర్వతోపరిభాగమున సమావిష్టులై సృష్టికార్యక్రమమునఁగూర్చి విచారణలు చేయుచుందురు నేను చాలసారులు ఋషుల విచారపరిషత్తులకు నీ పర్వతము మీఁదికి వచ్చియుంటిని అది వెన్నెలరాత్రి. మేము దృశ్యశరీరులమై వచ్చుచుందుము. పోవుచుందుము. మా తేజోమయశరీరములు మీ చర్మచక్షుస్సులకుఁ గన్పింపవు. మేము మాకాశయానమున, వశిమాసిద్ధిఁ బూని పోవుచుండగా నరహరి మీ యిల్లు నాకుఁ జూపించినాఁడు కొన్నాళ్లవరకు మన మిద్దరము ప్రత్యక్షముగాఁ గలిసికొని మాటాడరాదు. మేము పోయి యాపర్వతముమీఁదఁ దపస్సు చేసికొనుచుందుము. ప్రతిదినము రాత్రి రెండుజాములవరకు మీ నాగమణి పిన్నియు మీ వసిష్ఠున్నయ్యయు తక్కిన మరికొందరును వచ్చి యిచట ప్రార్థనలు చేయుచుందురు గదా? ఆ ప్రార్థనలైనవా రందరు వెడలిపోయినఁ దర్వాతఁ బ్రతిరాత్రియు నే నిచటకు వచ్చుచుందును. మరునాఁ డేమేమి చేయుచుండవలయునో చెప్పిపోవుచుందును. నేను చెప్పినట్లు నీవు నడువవలయును. నీ వట్లు చేయనిచో నేను మిత్రద్రోహము చేసినట్లగును. నీవు మహాద్రోహము చేసినట్లగును. ఆ బ్రహ్మరక్షస్సు మరల నీజోలికి రాఁడు. నీ కొక చిన్న మంత్ర ముపదేశింతును" అని వా డక్షరము లతఁ డామె చెవిలో నూఁదెను. మరల నిట్లనెను. "ఈ మంత్ర ముచ్చరించితివా వాఁడీ చాయలకు రాఁడు వచ్చినచో సురసుర లాడిపోవును కాకిరెక్కలకు, రాము బాణాగ్ని యంటుకొన్నట్లే నీ కిరువది యేండ్లు దాటలేదు పసిపిల్లవు. ఆ చనిపోయిన ప్రేతమునకు నీమీఁద మోహ మెందులకు? నీవు వెంటనే యోగినివి కావలసిన యవసర మేమున్నది? లోకములోని సర్వభోగము లనుభవించినపిదప వైరాగ్యము పొందవచ్చును. భగవంతుడు రక్షించినచో నీవు వందయేండ్లు బ్రతుకవచ్చును. సమృద్ధిగా ననుభవింపవచ్చును. మోక్షమునకుఁ బోఁగు … పెద్ద పనియా? అది నా చేతిలో నున్న పని. ఆ చేతితోఁ బుచ్చుకొని యీ చేతితో నందిచ్చెదను ధర్మము సాధించుటకు శరీర ముండవలయును. మా సిద్ధాంత మిది. మేము సన్న్యాసులము గాము మహర్షులము మాకు జరామృత్యు లంటవు లక్షలాదిసంవత్సరము లిట్లే బ్రతుకుదుము మీ యన్న నరహరికి నీయందంతటి ప్రేమ గలుగుట పూర్వము, గార్గియు, మైత్రేయి మొదలైన వేదఋక్కులు వ్రాసిన యోగిను లనంతకాలము జీవించిరి నీవు నట్లే జీవింతువు"

అని వామదేవుఁడు చావడిలోఁ గూచుండుట పెట్టసుంఘె వెడలిపోయెను అతఁడు కొండమీదికిఁ బోవుచుండ వసుంధర చూచుచునేయుండెను.




115 193 TL





# స్వర్గానికి నిచ్చెనలు

కవిసమ్రాట్.
## శ్రీ విశ్వనాథ సత్యనారాయణ

౧౬

ప్రస్తాశాత కారి భయంకరము నిస్తవము పట్ట దయాడుటచేత ధూమ్మరుగారి యింటి నద్దనుండి పర్వతమునకు పోవు త్రోవలో నింకొక్క టేవు ఇంతయు జలమయముగా నున్నది. ఏరు రకదని హోరిచిన ట్లున్నదిగాని వానలు కురిసినటు లేదు దూరాన పైభాగ మంతయు నల్లని మొయిళ్లు లగ్న నిశ్చితచందనలేపమైన యైరావణగజముయొక్క శిరఃకుండలో శాత ఖేలాపరిణతమువోలె వ్యాపించియుండెను పర్వతముపైనుండి మొయిళ్లు సన్నని ధారలు కట్టి యాధునికముఖోనగర నిర్మిత శతుక్రీడార్థకల్పితశిల్ప ప్రదేశముల యందు శికరములవలె పైనుండి క్రిందికి జాలుగా జారుచుండెను

ఈ మహాఘోరమైన స్థితిలో, నీ మహాభయంకరమైన వేళలో కాసుడు దిక్కులు తెలియని యీ తెలయందు నామదేవుఁడు మనుష్యుఁడో, రాక్షసుఁడో, దేవతయో, కొంత దవ్వు పోయినందాఁక నతఁడు వెనుకనుండి యుత్తర ధ్రువ ప్రాంత ప్రదేశముల సంచరించు సితభల్లూకమువోలెఁ గన్పించెను పాడిశైలమీఁద మనుజుఁ డెంత వడిగా నడచునో నీళ్ళలో నతఁ డెంత వడిగా నడుచుచుండెను

ఆ కొండమీఁద గుహలు లేవు ఆ పర్వతముమీఁద వ్యాఘ్రములు లేదు ఆ మహీధ్రముమీఁద నిలుచుటకుఁ దావు లేదు ఆ భూధరముమీఁదఁ దల దాచుకొనుటకు నెలవు లేదు ఆ నగోత్తమ నందు గుహ లున్న వెవ్వరు చెప్పలేదు చూడలేదు ఒకవేళ మహాశిలాపిహిత ద్వారములై యమునకృతంగోచరములైన కందరము లున్నచో మంధరము తెరచిన ట్లేఁడా మహాద్వారముల నెట్లు తెరచును? అంతటి నిశ్చయమైన వేళను నతని కతఁడు పరిచితుఁడైన, స్వేచ్ఛా తిత్త్వపూర్వమైన వేళమునకువోలెఁ బోవుచుండెనుకో అతఁడు నడచుచుండఁగా జలము కాళ్ళతోఁ జిమ్ముఁబడినట్లు లేదు మోకాలి తావుల నెట్టఁబడినట్లు లేదు విదిలించుచున్న ట్లప్పడు మెదలించుచున్నట్లు లేదు

వసుంధర యుదేపనిగా తలనిపంకఁ జూచుచుండెను ఆమె చూచుచున్నదని చెప్పుటకు వీలులేదు. ఆ శ్యావబంధము వలె దట్టై నిలచియున్నది నిలచియున్నదను క్రియకు కర్తృత్వ మామెయందు లేదు ఒక రాయి నిడివిగా నున్నప్పుడు తత్ప్రిస్తరము నిలిచియున్నదని చెప్పుట వ్యవహారము వ్యవహారదశ నేరు తత్ప్వ రూపదశ నేరు లిప్తమాత్రప్రవర్తితి హాతాత్కృయమాణభావవాతీత కార్య మొకండు వివరణదశప్రాప్తమై వాగాశ్రేయమై వాగ్గతబహుదోషసంశ్రేయణమున మిక్కిలి కాలము వర్ణించుటకుఁ బట్టును నిలుచుటకు నిలిచె నని చెప్పుట కంత వ్యవధి లేకపోయినను నిచట నిలచుటయు నిలిచె నని చెప్పుటయు నను రెండు పనులు లేవు పట్టి యస్తిత్వము మాత్రమే కలదు

ఆమె చూచుచుండెను చూచె నను టకు జీవుని యూహ యది మనస్సునందుఁ బ్రవర్తించుట, యా మన స్సతీంద్రియము నంటుకొని ప్రవర్తించుట కనుగ్రుడ్లపై రెప్ప తెఱ్ఱఁబడుట కనుపాప ప్రసన్న కాంతి కలిగియుండుట ఈ మొదలైనవి యుద్దము ఇన్నింటిలో నామె కనులు తెరచియుండుటమాత్రమే నిజము కను పాపలయందలి ప్రసన్నత లేకయు నొక్కొక్కప్పు డున్నట్లు భావించును ప్రసన్నతాస్థితియందలి తద్విన్యాసమున్నంతమాత్రముచేతఁ బ్రసన్నత లేని యప్పుడుగూడ తీవ్రత్వ, వక్రత్వ, నిరూహత్వ లక్షణములు గల యప్పటి కనుపాపస్థితి ప్రసన్నతాభ్రాంతి కల్పించును ప్రాక్పశ్చిమదిశానిత్యప్రయాణ సర్వథాపరిభ్రమమాణసూర్యబింబము నిజముగ సమునకు వేలయోజనములు పోవుచుండెనను నిమేషశతసహస్రాంశకాలమున నెదోయొక యాకాశప్రదేశమున నిలిచియే యుండ్నాఁడని చెప్పుటకు వీలగును ఒక వస్తువు కదలుచుండఁగా నది కదలిన ప్రదేశము, తత్కాలము పరస్పర సన్నికృష్టములై యనోన్యసంస్పర్శానుకూలకృత విభాగసంయోగపరిణతములై తత్కాలమునఁ దత్ప్రదేశమున తద్వస్తుసంగతత్వము భావ్యమైనట్లు వసుంధర చూచుచున్న దని చెప్పవలయును చూచుచున్నదనఁగా నక్షిప్రసరణక్రియ జరుగుచున్న దనట ఈ బాహ్యమైన వస్తువుయొక్క సందలనమువందు నిరూపితైకని మేషగతస్థితివంటి స్థితులు పూర్వపరముల వనంతము లుండును ఈ యక్షిప్రసరణమునందు బ్రసరణక్రియ యున్నచో బూర్వపరములం దట్టి స్థితి కా పరంపర వాచ్యము కావలసియుండును కాని యట్టి వాచ్యము కావలసియుండును కాని యట్టి వాచ్యతకు స్థానము లేదు

ఇది తర్కసహమా? కాదు పర్వశాస్త్ర వచనభావవాదివ్యవహార విరామసలమైన యుత్కృష్టదశ యని చెప్పుటకు వీలు లేదు సుషుప్తిసమయమున సర్వేంద్రియోపసంహృతి జరిగిన వేళ నంతరింద్రియములును విరమిత క్రియాకలాపములైన వేళ జీవుడు బ్రహ్మపదార్థముతో స్పష్టస్పృష్టదశ యందు నుండునట్లు వేదాంతు లనూహింతురు ఇచ్చట నింద్రియోపసంహృతి జరిగినా? జరుగలేదు వసుంధర కనులతోఁ జూచుచుండెనా? చూచుచుండలేదు వామదేవుఁ డామెకుఁ గన్పించుచుండెనా? కన్పించుచున్నాఁడు ఒకానొక దేవతోపాసనవేళ దేవతాసాక్షాత్కారము గల్గినప్పుడు కనులు మూసికొని యుండును దేవత కన్పించుచుండును కన్పించుట యన్న శబ్దమునకుఁ గనులతోఁ జూచుట యని యర్థము కనులు మూసికొన్నప్పుడు చూచుట తెలియుట యను మాట కుపలక్షము గావలయును కాని దేవతా సాక్షాత్కారమనునది యీ రీతిసాక్షాత్కారము. మూర్తి యనగా నేత్రాద్యవయవ సంయోగముగల శరీరరేఖావిర్భావము ఈ యావిర్భూతి చతుస్సంయోగావగమన మాత్రసత్తాకము కనులు మూసియున్నప్పుడిది యెట్లు జరుగును? ఇది యొక విచిత్రము ఈ శరీరమునకు నేత్రద్వారము లున్నవి మనస్సునకు నేత్రద్వారములు లేవు శరీరగత నేత్రద్వారములు మూయఁబడినప్పుడు మనస్సు కనులతో చూచుచున్నది ఆ నేత్రము లారోపితములు అవి ద్రవ్యమయములు గావు భావనామయములు ఒక కల్పితభ్రాంతి భ్రాంతికల్పితములైన నేత్రములు గూడ చూడఁగల వన్న మాట భ్రాంతికల్పితములైన నేత్రముల స్థితియే లేదందను నిత్యము నేత్రేంద్రియములకుఁ దద్విషయములకు పరంపరానుస్యూతక్రియాసాంతత్యము విచ్ఛిత్తిఁ బొందియుఁ బ్రవాహవేగవశమున విచ్ఛిన్న ప్రదేశమునందు ధారాసంతతి కలుగుచున్న దని చెప్పుటకు వీలు లేదు నక్షత్రముల కాంతి భూమికి చేరిన వెలుగు కొన్ని యేండ్లకు బయలుదేరిన దని చెప్పినట్లుండును మేఘములచేత గాఢాంధకారముచేతఁ బగటివెలుఁగుచేత నదృశ్యమయ్యు సంతతప్రవాహముగా నుండుచునేయున్న దని యని చెప్పినచో మేఘములచేత నిస్సందేహముగా విచ్ఛిత్తిఁ బొందవలయును విచ్ఛిత్తి పొందిన మేర నభివ్యాప్తమగుటకుఁ గాలము పట్టును ఆ మాట సంగతముగా లేదు ఏ నాటి కానాడు నక్షత్ర దర్శనము వేళ తత్కాంతిసన్నికర్షమప్పుడే జరిగిన ట్లుండునుగాని కొన్ని వేలయేండ్ల క్రిందట బయలుదేరిన వెలుఁగువలెఁ గన్పించదే అప్పు డిట్లు చెప్పవలయును తన్నక్షత్రగోళమునుండి భూమండలమువరకుఁ బ్రసరించు తత్తారాకాంతిరేఖ నిరవధికమై నిరంతరమై విచ్ఛిత్తిహేతుకస్తు దర్శన క్రియాతిరస్కృతికక్షమంతమై యుండుచున్న దనవలయును ఆ వెలుఁగుకిరణము మహారోదోమధ్యభాగమున నిత్యాభివ్యాప్తి కలిగి యున్నది అది యచ్చట బయలుదేరి నిచ్చటఁ జేరె నను మాట వట్టివ్యవహారము ఆ నక్షత్ర మా మహాకాశపథమున మొదట నావిర్భవించినసమయ మెవ్వఁడు గుర్తుపట్టెను? ఇదిగో యిన్నేండ్లు గడచినవి ఆ వెలుగురేక యిప్పుడు మనదగ్గరకు వచ్చిన దని యభిజ్ఞ పట్టిన దెవరు? ఆధునిక ప్రకృతిశాస్త్రజ్ఞులు జలము హాద్రజవాయుభాగ మొక్కఁడు ప్రాణవాయుభాగములు రెండును కలిసి యేర్పడు నవి చెప్పుదురు ఆకాశమునుండి వాయువు, వాయువునుండి యగ్ని, యగ్నినుండి జలమ్మని వేదము చెప్పుచున్నది ఈ రెంటికి సమన్వయము కుదర్చవచ్చును, దాని మాట యటుండఁగా నీ వాయుసమ్మేళనముచేత కొద్దిపాటి జలము కళాశాలలలోఁ బ్రయోగసమయములయందుఁ జిన్న గాజుకొప్పెరలలోఁ దయారుచేయవచ్చును మహాతటాకములు, మహాసముద్రము లెవఁడు తయారుచేయును? అమెరికాలోఁ గృత్రిమ మేఘములు సృష్టించుచున్నా రని వినుకలి ఒక వర్తప్రదేశమునందు వదియైనను సాధ్యమే కావచ్చును దాని కితరవస్తువుల పరిమితి లేని వ్యయము కావలయును అధునికశాస్త్రవేత్తలు బలిష్ఠుఁడైన యొకపురుషుని గుండెకాయఁ దీసి మృత్యువాసన్నమైన మరియొకని గుండెకాయయుండు ప్రదేశములో దీనిని తాపటముఁ జేసి వానిని బ్రతికించిరట ఇది యొక మహాద్భుత మని యాధునికుల విశ్వాసము ఎవని గుండెకాయఁ దీసిరో వాఁడు మరణించియే పోయెను ఇంక నిందులో నద్భుత మేమి యున్నది? ప్రకృతిశాస్త్ర మెంత చేసినను నేతరిగడ్డ చేసినట్లు ప్రతికాయను మొలిపించినట్లు గాదు అందులోఁ బ్రత్తిని సృష్టించినట్లు గాదు కాదయ్యా! ఇతరవస్తుసమ్మేళనముచేత గృతకద్రవ్యములను సృష్టించుచున్నా మందురా? అప్పుడు తద్ధితరవస్తునాళనము మాట యేమి? సృష్టిసహజమైన వానియుపయోగ మధుటయేమి? మా కిప్పు డది యనవసరము ఇది యనవసర మన్న వాదన యార్థికశాస్త్ర విషయము సృష్టినిర్మాణరహస్యపరిజ్ఞానము గాదు సృష్టినిఁ దల్లక్రిందులు చేసితిమి గాదు కాలమును సంహరించితిమని దూరమును నాశనము చేసితి మని మిథ్యావాదములు, అహంకారోక్తులు సృష్టిలోని రహస్యము తెలిసికొనుటయే చాలును అవి మనకుకవగతము కాదని తెలిసికొనవలయును దాని స్వరూపము యథాతథముగా గ్రహించుట విజ్ఞానము. ఉత్పత్తిపూర్వము మన కవిదితముగా నది యెంత వికృతిమత్తో యుత్పత్త్యనంతరము మనకు విదితముగా నంత వికృతిమత్తు విదితవికారజగత్తున నీవు మరికొంత వికారముఁ జేసి సృష్టిరహస్యము నాకుఁ దెలిపెన దనుట స్వయంప్రతారణముఁ నకు జివరి మెట్టు

ఆ యనవగతమైన విషయముయొక్క యనవగతస్థితి యవగతస్థితి నొందుట విజ్ఞానలక్షణము ఈ యనవగతమైనది నేత్రాదీంద్రియములకు జ్ఞేయముగాదు ఇంద్రియసన్నికృష్టమైన మనస్సునకు నవ్షైతవ్యమే ఈ మనస్సన్న యింద్రియ మాత్మ మొదలు దేహమువరకు మానదండమువలె నభివ్యాప్తయై యున్నది మన మెంతవరకు మనస్సుతో శరీరసన్నికృష్ట భాగమునే యెరుగుదుము ఆత్మసన్నికృష్ట భాగమును వెలికిఁ దీసి తెలిసికొన్నప్పుడే సృష్టిరహస్యము గోచరించును మహాకవులు, ప్రకృతిశాస్త్రవేత్తలు మనస్సునకు నడిమి భాగమునందు వర్తింతురు వారి మనస్సు శరీరము నంటుకొనియు యుండదు ఆత్మ నంటుకొనియు నుండదు యోగుల మనస్సాత్మనంటుకొనియుండును వసుంధర మనస్సు పైఁజెప్పిన దే స్థితిలోనను లేదు మనస్సును నిలువుగాఁ జూచి పైన మూడు పరిణామము లేర్పరిచితిమి మనస్సు నడ్డముగాఁ జూచినచో దాని యందు పొరలుండును ఉల్లిపాయపై పొరలు కనిపించినట్లు మనస్సుయొక్క పైభాగము కరణాశ్రయమై యుండును తదంతర్భాగము దర్శనీయము గానట్లు మనస్సుకే వస్తుమాత్రమైనది నిత్యాంతికమున్నది ఇపుడు వసుంధరయం దది కనిత్రమైయున్నది దానిని జూచుట యెట్లు! వ్యవహారదశయందున్న దనుటయే నక్షత్రగోళమునుండి వచ్చుచున్న వెలుగుయొక్క వేగాదులు వర్ణ్యములేగాని దృశ్యములు గావు విషయాశ్రితమైన వేగము విషయపరామర్శముచేత వర్ణితమువలెఁ గన్పించును ఆశ్రయవిరహితమైన వేగము మనస్సంకేతమాత్రపరిజ్ఞాతవ్యము అట్లే బ్రహ్మపదార్థాదిసర్వవిషయములు ఇప్పుడు వసుంధర యున్న సీలోని యామెమనస్సును తాదృశముగా సాంకేతికము ప్రసిద్ధము

అట్టి జలప్రవాహమునందు నడచిపోవుచున్న మనుష్యుని వెత్తయిన ప్రదేశమునందుండి చూడవలయును. కన్నుచూచుటలో ననేకవిధములుగా చూడను సర్వేంద్రియముల శక్తియు పరిమితమై ఆ పరిమితిలో బహువిధములుగాఁ గన్పించును దూరమునకు దగ్గరకు నున్న చూపులలో భేదము దూరమునం దున్న చూపులలో వస్త్వాశ్రితమై, కాలాశ్రితమై యనేక భేదములు వస్తుసంగతేతర మహాభవస్తుచ్ఛాయాసమాక్రాంతమై కురిసి నేకభేదములు ఇట్లే సమీపవస్తుగతము లనేకములు ఈ చూపులు మరల దేశాశ్రితములై మరల భేదములు గలుగును మనస్సు నాశ్రయించి కొన్ని భేదములు, ఇట్లనంత భేదమైన యీ దృష్టిజ్ఞేయములైన యీ యనంత విభేదములను చెప్పకుండ 'వాడు వానినిఁ జూచుచున్నాఁడు' అన్న యొక్క మాటతోఁ జెప్పినచో మహాజ్ఞానము చెప్ప వలయుకొన్న భాషాదేవి యెంత యపవిత్రమైనది? ఏదియైన నింతియే మధురములలో మాధుర్య మొకటి బెల్లము, పంచదార, పటిక బెల్లము, తేనె, చెఱుకుపానకము నివి యన్నియు మధురపదార్థములే వీని మాధుర్యములయందు భేదము లున్నవి ఇవిగాక తీపిపిండివంటలలో వందల భేదములు మధురపానీయములలో మరి వందల భేదములు మధురఫలరసముల లో ని మా ధు ర్య ము ల భే ద ము లు జా న ప దు న కు 'హి మాం శు' నిచ్చినను 'క్రొత్తపల్లెవలస' నిచ్చినను నొక్కటే సహస్రభేదములు గల మాధుర్యరసము వట్టి మాధుర్యశబ్దవాచ్యమై యేమి చెప్పఁబడుచున్నది? ఈ మాధుర్యము తన్ను దా సమగ్రముగఁ జెప్పకొనలేదు పరిగదా లక్షణార్థముచేతఁ బెరవిషయములను చెప్పటకు బూనుకొన్నది పరిగా నజ్ఞానము యొక్క లక్షణ మిది

ఎదురుగాఁ బెద్ద పర్వతము జోరున వాన పర్వతాగ్రము గచ్ఛన్మేఘశకల పిహితము అందులో నొక్క యుక్త్తొంసుడు జటాజూటువాఁడు కైలాసపర్వతమువోలెఁ గదలించరాని వాఁడుగా మోకాటిబంటి తొడబంటి నీళ్ళలోఁ బోవుచుండఁగా నతని శక్తినిగూర్చి యాశ్చర్యము వాఁ డే మగునో యన్న భయము కలుగుగ వాఁ డేమైన దన కేమి? తన కేదో యగు ననిపించుటయే విచిత్రము పరుఁ డెవ్వఁడో బండిక్రిందఁ బడెను ఆ పడినప్పుడు నీవు చూచితివి నీ గుండె గుబుక్కుమన్నది నీకును వానికిని సంబంధము లేదుగనుక తరువాత నీ గుండె దడ తగ్గినది వానినిగూర్చి యాలోచించలేదు ఆ తొలిసారి గుండె గుబుక్కుమనుటలో నేమి యున్నది? వాడు నీవు నొక్కటియే ననియా? వాని ప్రాణము నీ ప్రాణము నొక్కటే ద్రవ్య మనియా? ఇట్లు గాక యిప్పుడు వాని కైనది కర్మము చాలనిచో మన కగునేమో? అప్పు డే మగు నని కల్పించుకొన్న భయమా? ఈ విషయములో నాస్తికు లింకొకరీతిగా వాదించవచ్చును మనకు చిన్నప్పటి నుండియు నిట్లలవాటైనది ఆతలివాని కష్టమునుఁ జూచి జాలిపడుట యొక దివ్యగుణముగాఁ జెప్పఁబడి ప్రదర్శింపఁబడి యీ భావము ప్రకాశించుచున్నది అట్టి పెంపకము లేనిచో నట్టి పరిస్థితులు పరిహృతములైనచో పరునకు నొప్పిగలిగినపుడు నీకు బాధయే కలుగదు అక్కడ జాలి లేదు వాని ప్రాణము నీ ప్రాణము నొక్కటియే యని వాదించ నక్కరలేదు దీనిమీఁద నాత్మసిద్ధాంతము స్థాపించ నక్కరలే దని ఈ వాదన కంతయు మూలహేతు వేమనగా నెవఁడో బండిక్రిందఁ బడినపుడు వాఁడు బాధయు, దుఃఖము ననుభవించుట దానినిఁగురించి నీ వూహించ నక్కరలేక పోవుట బాధయు దుఃఖము నీకు లేకుండ నున్నచో జరుగునది అవి నీ కున్నవి వాని యూహ వల దందువా? ఈ యూహ యనునది మనస్సునం దున్నది మనస్సు నీతో నిరంతర ప్రయాణము చేయుచున్నది అదే నీవు నీవే యది దాని నెట్లు త్రెంచుకొందువు? ఈ దుఃఖము నీతోఁ బుట్టినట్లు గన్పించుచున్నది తన బిడ్డ కేమి యాపద జరుగునో యన్న తల్లి భయము బహిఃపరిస్థితులచేత సమారోపితము గాదు ప్రకృతిసిద్ధమైనది మానవప్రపంచమున నిది సమారోపిత మని వాదించినను పశుప్రపంచమున వాదించలేము అడవిలో నీనిన పులియు, నడవిపందియు తమ పిల్లలవంక గాలికి తీఁగ కదలాడినచో భయపడి రక్షాగ్రము లగుచున్నవి వాని కసింగు నదవి భయమే తమ, అనినను, ఇంటిలోఁ గట్టివేసిన యావు ప్రసవించు తనకుఁ బ్రియముమైనచోట తాను భాలిని యైన జనమర్దనవశీ వృషభ నీధరులకు పొందుచున్నది ఇది యెహో సూలఘాతమైన ప్రకృతిగాని నావనచేతఁ బరిగాకింపఁబడునది గాదు ఈ భయ మన్నది యొకడు వాదాచే తరుగుచుండి తరుముబడి తొలగింపరాని యొకచోట స్థిరముగా నున్న దని యంగీకరింపబడినపుడు నే యది చిలువలుగా పలవలుగా నేర్పడి యొకచోట భయమని, యొకచోట ప్రేమ యని, యొకచోట జాలి యని పర్యమానవసృష్టిని దోసతీఁగవలె నల్లుకొని యావరించుచున్నది

విస్పష్టములైన మనోభావములు హృదయస్పందనములు, భయ, స్వార్థ, దయాదిశబ్దములచేత వాచ్యములైనను నవి స్పష్టములై సూక్ష్మసూక్ష్మములైన యనంతములైన హృదయస్పందనములు నిరూపించు శబ్దములు లేవు ఒక్కొకప్పుడు సువ్యక్తములైన కొన్ని భావముల భాగకములు పరస్పర సంగృహీతములై వేర యొక యనిర్ధారితమైన హృదయస్పందనముగా భాసించును తాదృశస్పందమును వసుంధర కా పోవుచున్న వామదేవునిఁగురించి లే దనుటకు లేదు

తత్పూర్వమున నామెమన స్సభివర్ణితమై వస్తుతామాత్రచిహ్నితము నొలకు నము గా నా మెస్థితిని వర్ణించి యిప్పుడీ విధిధభావసంకరజనితానన్యభావసంసర్గము చెప్పుట న్యాయ్యముగా నే దళినచో నది యనిరియు నైదియు కాని యొక విచిత్రస్థితి స్ఫురింపఁజేయుటకుఁ బ్రయత్న మొకటని వేరు గాదు ఆ స్థితిని ముర్తిమత్తుగానైన నవగతమునకుఁ దెచ్చుకొనిచో నామె యిట్లిట్లు చూచిన దని చెప్పఁబడఁబోవు స్థితి మనోగ్రాహ్యము కాదు మాచె ననుటకు వీలు లేనిది, చూచలే దనుటకు వీలు లేనిది, యుభయథా గ్రాహ్యము, ఉభయథా యగ్రాహ్యమైన యీ సన్నివేశ మట్టిది

ఆ నడచుచున్న వామదేవుఁడు సప్తసముద్రములయందు స్నానమాచరించిన రామాయణపురుషుఁడైన వాలివలెఁ గన్పించెను మహాప్రళయసముద్రమున వేదము దుచ్చిలి దాగికొనిపోవుటకుఁ బెద్ద యంగలు వేసికొనుచుఁ బోవు సోమకాసురుని వలెఁ దోచెను తోఁచె ననుట యూహింపఁబడుట కాదు ప్రత్యక్షముగ నట్లే కన్పించుట బలిమ మయ్యును సామాన్యమానవ శరీరమే వివృద్ధమై దిక్కుళబళనము చేసినట్లు వియదాభరణసంగ్రహనము సలిపినట్లు వామదేవుని తనువు కనిపించెను కృతయుగపురుషునివలె నంత శరీరము గల యా పురుషుఁడు కొంతదూరము పోయి కుడివైపు నకు మలుపుతిరిగి మహాపురుషాకృతియైన తత్పర్వతకంఠప్రదేశాభిముఖముగాఁ బోయెను అతఁడు పర్వతోపత్యకాప్రాంతము సమీపించినకాలది తత్ప్రదేశమంతయు నిర్జలమైనట్లు కనిపించెను అతఁడు వానలోఁ దడిసినట్లే లేదు మున్నుండిన చొక్కా యతని శరీరమునఁ గనుపించలేదు అతని శిరస్సున జటాజూటము పెరిగిన ట్లయ్యెను అతఁడు పర్వత మధిరోహింప నారంభించెను సగమువర కెక్కి యచట నిలుచుండెను పర్వత ము బహుపటిదేశనుండి రావిచెట్టు, గృహములు నిర్మాణము లాగు ... మంచి నని యిది ఒక చెప్ప బడెను అవిచ్ఛిన్నమైన ప్రదేశమునకు నితఁడు నిలుచున్న ప్రదేశమునకు రెండువందలగజాల దవ్వుండెను అతఁ డచ్చట నిలుచున్నప్పుడు వాని శిరస్సు ప్రథావత్సితప యోధరశకలపరిష్కృతిజటాగ్రభాగమై అతఁడు మందాకినీమూర్తిని రెఁ గన్పించెను అతఁ డచట నిలుచున్న వేళ ప్రళయ వేళాప్రయోధిశిఖర తత్కాలపరికల్పిత మహామహీధరాగ్రస్థిత మహారుద్రమూర్తి సర్వజగత్సంహారకార్యముపక్రమే పాశుపతాదిమహాస్త్రములను ధ్యానించుచున్న ట్లుండెను అతఁ డచట నిలుచుండి, గౌతమ, జాబాలి, జమదగ్ని, యని బహుఋషులనామములతో ద్వారము తెరువుఁ డన్నట్లు పిలువఁజొచ్చెను అంత నొక మహాధ్వని చెలరేగెను పటపటాత్కారజనితశతసహస్రమహామేఘ ఘనఘనాఘనగర్జా విదళితదిక్తటకపక్షశిఖరికాంతరాళమైవిదిల్చిన నేలపడితియొడలిముడుతలు సవరింపఁ జేయు నేలసాగుదల బిగిసి చీలి పెద్ద గుండ మేర్పడినట్లు తత్పర్వతప్రదేశమున నొక మహారంధ్ర మేర్పడెను తీయఁబడిన ద్వారశిల కనుపించలేదు అంతట నీ వామదేవుఁడు లోనికిఁ బ్రవేశించెను ఆ లోనున్న మహర్షు లందరు నతని కెదురువచ్చిరి అర్ఘ్యపాద్యములఁ బూజించిరి ఎన్నాళ్లకెన్నాళ్లకని రి అమరావతిలో మహేంద్రుఁ డొక యజ్ఞము సేయుచున్నాఁడు. అతఁడు మమ్మందరను ఋత్విక్కులుగా రమ్మని పిలిచెను అది క్లిష్టకర్మక్రియాకలాపము, తత్క్రియాకలాపములోని కొన్ని మర్మములు మాకుఁ దెలియవు వామదేవా, నీవు వచ్చితివి నీవు లేకుండ మల్లోకము లేలు దొరకకడకు తేము పోవుటకు భయపడుచున్నాము" అని యనుచుండిరి

ఇది యంతయు వసుంధర చూచెను ఆమె నిల్చుచున్న ప్రదేశమునకు వామదేవుఁ డొరకఁ దెరవఁబడిన మహాముఖమునకు మెట్లున్న రవూఁనము తక్కువ లేదు అప్పటి నున్న ఘనిపియే యింతదూర మెట్లు కన్పించు నన్న యూహ పాపము లేదు మానిని కన్నపడుసరికదా యతని యొడల చొక్కా లేవట్ట, వాని మార్గమున జటాజూట మేపారిన దెట్లు గన్పించును? గుహలో జరిగిన వర్తమాన మెట్లు గన్పించును? ఒకవేళఁ గన్పించుచుబోవ, వారలనుకొనిన మాట లెట్లు విన్పించును? వసుంధర కీ యూహయే కగలేదు ఆమెలో నూహ స్తంభించిపోయినది ఊహ స్తంభించినపుడు చూచుట యెట్లు గల్గును? వినుట యెట్లు గల్గును? ఒక్కయుస్మాదస్థితిలో నొక యున్మస్థితిలో నూహ స్తంభించవచ్చును చూచుటయు, వినుటయు సంభవింపవచ్చును

వసుంధర యీ దృశ్యశ్రవ్యవిచిత్రములకు తట్టుకొనలేక పోయెను చూచుట, వినుట, తట్టకొనుట యీ మాటలు వట్టి వ్యవహారదశ ఆమెలో నిదియేమియు లేదు ఆమె విరుచుకొని పడిపోయెను కొంత సేపటికి కనులు తెరచి చూచునప్పటికి పాపడిలో పర్వదా నిమీలితనేత్రియై యుండుకొనియు మెవంకఁ జూచుచుండెను

---

'లక్సు'టాయిలెట్ సబ్బు లోని క్రొత్త పరిమళ
మంటె మెచ్చుకొనే సినిమా తారలలో కుమారి
కల్యాణి, మరియొకతె




అని ఆవిడ చెప్పుచున్నది

సినిమా తారలకు సౌందర్యమునిచ్చు సబ్బు

LTS 14-192 TL

మీ రికార్డులు
మంచి ధ్వని
యిచ్చుటకు





See band is Unbroken

మీరు వాడవలసినది
SONGSTER REGD.
సాంగ్‌స్టర్ గ్రామోఫోను సూదులు
కంట్రోలు ధరలకు దుకాణదారులలో దొరుకును

| | | |
|---|---|---|
| తక్కువ స్థాయి | 200 సూదుల డబ్బా | 1 4 |
| కంఠ స్వరము | 100 సూదుల డబ్బా | 1 |
| గోల్డెన్ టోన్ | 100 సూదుల డబ్బా | 2/4 |

SOLE AGENTS
SCOTT & PICKSTOCK LTD
11 BRITISH INDIAN ST CALCUTTA INDIA

Manufactured by J. STEAD & Co. Ltd., SHEFFIELD, England




స్టాండర్డ్ — వాక్యూమ్
ఆయిల్ కంపెనీ




## కవిసమ్రాట్: శ్రీ విశ్వనాథ సత్యనారాయణ

### ౨౦

ఆ సమయమున వసుంధర పర్వాత్మనా వామదేవప్రతీక్షాబద్ధి యగుటచేతఁగాక లేనిచో నపుడు వామదేవుని గుర్తించుట కష్టమయ్యెడిది. ఆమె యతనినిఁ జూచి పదేపదినము లైనది. గడపనుండరపు వచ్చెను. రెండుమాటలాడి వెడలిపోయెను. ఆ మాత్రమున కింత గుర్తుండనక్కరలేదు. ఆమె పరిచితి యంతకంటె నధికము వదిగదా! అతనితోఁ బర్వతమునకుఁ బోయెను. అతనితో గుహలోఁ బ్రవేశించెను. ఒక్కరగంట సేపతనితోనే యుండెను. మరియు నతని సెలఁగియుండి యొక్కకాలము కాలేదు. మరియు నతని మూర్తివిశేషము విస్మరింపరానిది. గడ్డాలు మీసాలు పెరిగినవారి, గుర్తు చెప్పవెడదు. ఇదిగాక యతఁడు వచ్చినఁ జాలు నన్నట్లు ప్రాణ మెదురు చూచుచున్నది. అతఁడు రాకపోయినను నతడే వచ్చె నను కొను నన్నంత తీవ్రత యున్నచో నతఁడే వచ్చి యతఁడే యని, గుర్తుపట్టుట సులభము. వసుంధర కతఁ డెట్లు వచ్చె నన్న ప్రసక్తి లేదు. అతఁడు మరలఁ గనుపించె నన్న మహోత్సాహములో నామెకు భూషణాడు లచ్చట నుండిరన్న స్పృహ లేదు. వసుంధర వామదేవునకు నమస్కారము చేసెను. చేసి యిట్లనెను. ఆమెయేమి యనుచున్నదో, యామెకుఁ దెలియదు "మహర్షీ! స్వాగతము నా పేదయిల్లు నీ కుచితమైన యర్ఘ్యపాద్యాదివిధులు నిర్వర్తించలేదు. స్వామీ! దేవేంద్రుని యజ్ఞము నిర్విఘ్నముగ సమాప్తినందినదా? ఆ శ్రౌతప్రక్రియయందలి పర్వక్లేశములు మహర్షిసత్తముఁడవైన నీ ప్రతిభచేత నివారింపఁబడినవా? ముల్లోకముల కేలికయైన తురాషాట్టు నిన్ను మిక్కిలి యభినందించి యుండును. పర్వర్షులు నిన్ను స్తోత్రము చేసియుందురు. ప్రతినిమేషము మీ రరుదెంతురని ప్రతీక్షించుచునే యుంటిని ఇంద్రలోకమున దేవతాకార్యములు చక్కబెట్టు తమకు మావంటి యల్పుల కార్యములు జ్ఞాపక ముండునా? ఎట్లయినను మాయందు దయ యున్నదిగనుక విచ్చేసితిరి."

ఇట్లనుచుండగా తక్కిన నల్వురు దిగ్భ్రాంతి లగుచుండిరి. తురాషాట్టనగా నరఁడేమో? వా రెవ్వరికిఁ దెలియలేదు. ప్రకరణమునుబట్టి కళాధరుఁ డింద్రుఁ డనుకొనెను. ఇతఁ డెవరు? ఇతని నెప్పుడును చూడలేదు వసుంధర యితని నెప్పుడు చూచినది? మహర్షి యేమిటి? ఇంద్రు డేమిటి? యజ్ఞమేమిటి? మేడమెట్లు పడి యుండెను. ఇతఁడు మేడ యెట్లెక్కినాఁడు? ఇంత వానలో నెట్లు వచ్చినాఁడు? అర్ధరాత్రము కన్నుకన్ను పొడుచుకొన్నను గనుపించుటలేదు. ఈ పరిస్థితు లన్నియు నొకటితర్వాత నొకటి నలువురకును తట్టినవి ఇంక వామదేవుని మూర్తి చూచినంతసేపు వారిని వారు మరచిపోవుచుండిరి. అతఁడుమనుష్యుఁడా? రాక్షసుఁడా? మహర్షియా? అతఁడు నిలుచున్నంతమేరయు నొక విచిత్రమైన కాంతి ప్రవహించుచుండెను. అతని కన్నులవంకఁ జూచినచో నా కన్నులలో సర్వజగములు పాడుచున్నట్లుండెను. అచ్చట నిద మిత్థమని చెప్పరాని, నిర్వచించరాని యవగతముగాని యేదో భావముండెను. ఆ కనులు చూచినచో భయము వేయుచుండెను. మహర్షుల నేత్రము లిట్లుండునా? అతని వస్త్రములు తడిసి నీరు కారుచుండెను. అట్లు తడిసిన మానవమాత్రుఁడు చలిచేత వణకిపోయి పెదవులాడించుచు నిలుచుండుటకు శక్తి చాల యుండకలయును. అతఁడు హిమవత్పర్వతము వలెనిశ్చలముగా నుండెను వారు నలువురును వామదేవుని కనులలోఁ జూడలేదు అతని కనులు వారిమీదఁ బ్రసరించనేలేదు. ప్రసరించినచో నేమయ్యెడిదో తెలియదు అతఁడు వసుంధరవంకనే చూచుచుండెను అతని నోటివెంట శబ్ద ముద్భవించెను. అతని కంఠస్వరము మేఘగంభీరముగ నుండెను. ఆ సావడియంతయుఁ బ్రతిధ్వనింప నారంభించెను "వసుంధరా! మే మింద్రుని కార్యకలాపములలో మునిగిపోయి నీ మాటయే విస్మరించితిమి. ఆమహాయజ్ఞములో నీ దివసమున, 'ఋక్థ'మను మహాక్రతువు సాగుచున్నది. ఆ మహాయజ్ఞావసానమునకు మరినాల్గుదినములు గడువున్నది. ఆలప్స పర్వత ఋషి క్రతువునకు వచ్చినాఁడు నిన్నుగురించి మాకు జ్ఞప్తికిఁదెచ్చినాఁడు ఈవాడు మాకుఁ గొంత విశ్రాంతి చిక్కినది. మేము దివ్యదృష్టితోఁ జూచితిమి, నీ వొక క్లిష్టపరిస్థితిలో నున్నట్లు మాకు స్ఫురించినది అంతట సమాధిదశ నొంది నీ పరిస్థితి యంతయు నవగతము చేసికొన్నాము. ఇప్పటి యీ క్లిష్టపరిస్థితిఁ కారణముగానిచో, మే మింక నాల్గుదినము, లాగియే వచ్చెడివారము. మరియు నీ యుపాస్యదేవత యయిన పార్వతీదేవి యజ్ఞారము నకు హాజరై వచ్చినది. ఆ యజ్ఞము నకు బ్రహ్మవిష్ణు మహేశ్వరులు ముగ్గురు సభార్యులై వేంచేసిరి ఆ హిమగిరిరాజకన్యక నాతో నిట్లు చెప్పెను. "మహర్షిసత్తమా! నిన్ను నమ్మి నా భక్తురాలిని నేను వదలిపెట్టి వచ్చితిని. నీమీద ధైర్యముతోనుండరకొంటిని. నీ విప్పుట బుద్ధిపూర్వకముగా నపురితివి. ఆమె యేమి కావలయునుకి నీవును నేనును నామెను వదలి మానవదినములు పదునేడవ యన వి. మున కీచ్చట నొక్కపూటయజ్ఞమే జరిగినదిగాని మానవలోకమునఁ బదునేనుదినములు జరిగినవి నీవొక్కసారియచ్చటకుఁ బోయిరావలయును" - అని పరమేశ్వరి నాతోఁ జెప్పినది. నే నిచ్చటికి నా శరీరముతో రాలేదు. నా యాత్మయొక్క తేజ యిచ్చటకు వచ్చినది. మానవులైన మీరు చర్మచక్షుస్సులైన మీరు స్వచ్ఛమైన యాత్మపదార్థమునుఁ జూడలేరు నా నిజమైన తేజస్సు మీకుఁ గన్పించినచో మీ రంధు లగుదురు మీయందు దయచేత నేను మానవాకృతిఁ గల్పించికొంటిని వసుంధరా! నీవు హిమగిరిరాజకుమారి భక్తురాలవుగనుక నా యిప్పటి భ్రాంతికల్పితశరీరమునకు నీ వెరిగిన నా యథార్థశరీరమునకుఁ జాల విభేదమున్నను గుర్తించగల్గితివి. ఇప్పుడు నీమీద మాకు మిక్కిలి వాత్సల్య మేర్పడినది. పూర్వము మిత్రుఁడైన, యొక మహర్షియొక్క ప్రోద్బలముచేతనే నీ యందభిమానము గలిగియుంటిమి. సాక్షాత్పరమేశ్వరి నీహారపర్వతరాజదుహిత నీయందింత వాత్సల్యము గలది యని మా కిప్పుడు తెలిసినది మీకుఁ గన్పించుచున్న నాయీశరీరము శరీరముగాదు. నేను మేడమెట్లెక్కి రాలేదు మీ రాశ్చర్యపో నక్కరలేదు. నేను వెంటనే వెళ్లవలయును. నేను తిరిగి వచ్చుట కింకొక వారముదినములు పట్టును నీ కిప్పుడొక క్లిష్టపరిస్థితి యేర్పడినది. నీవద్ద నున్నది దేవతాధనము. దానిని దుర్వినియోగము చేయుట పనికిరాదు. జీవి మానవలోకమున జన్మించిన తర్వాత ధర్మమో? యధర్మమో? కొందరు వ్యక్తులతోఁ బరిచయ మేర్పడును ఈ యుమాకాంతుని నీవిప్పుడు కాదనుటకువీలులేదు. ఇతఁ డా పత్రిక నడుపుట మదరాసునుండి కాదు. ఈ గ్రామమునుండియే నడుపవలయును. అతనికిఁ గావలసిన ధన మతని కిచ్చివేయుము నీకు నతనికిఁ గల పూర్వసంబంధము దీనితోఁ దీరిపోవును వేదకాలమునాటి గార్గ్యెవలె, మైత్రేయివలె నీ వీనాడు లోకపావనచరిత్రవు కాబోవుచున్నావు. నీ యీ జన్మలోఁ, బూర్వమున నే పాపములు జరిగినవో యవి సంక్షాళితములు కావలయును. ఇతఁడు నీకొక్క నెలలో భర్త. నీ పూర్వజన్మవిషయము నీకుఁ దెలియదు. ఎంత మహాపుణ్యవంతులకయినను చేసిన కొంచెము పాపము ఫలమునిచ్చి తీరును, నీవంటి యోగినికి నా స్థితికిఁ దైన యన్న దొరకుటయు నంతకంటె నా స్థితుఁడైనవాఁడు రెండవసారి భర్తయగుటయు నాశ్చర్యమే యగును. కాని నీవు పూర్వజన్మమునఁ జేసిన దుష్కార్యమట్టిది మీ యన్న యాస్థితుఁడైనాఁడు ఇంకను కాఁగలఁడు నీ భర్తవిషయ మిప్పు డేమియుఁ జెప్పను, అతని నీ ధనము తీసికొనిపోయి తన కష్టములు గట్టెక్కించుకొని రమ్మన మనుము నీద్వారా జరుగబోవు మహాధర్మసంస్థాపనకు నతఁడు సాయపడుట కిష్టమున్నచో మరల వచ్చును. పూర్వకాలమునఁ బ్రవచన మెట్టిదో యీ కాలమునఁ బత్రికాప్రచార మట్టిది అతని కిష్టమున్నచో మరల నెలవాళ్ళు దాటినతర్వాత రమ్మన మనుము. ఆ పత్రిక నితఁడును కళాధరరావును కలిసి నడుపవచ్చును ఈ కళాధరరావును వచతి పెట్టవద్దు ఇతఁ డొక విచిత్రమైన పురుషుఁడు నేను వచ్చినతర్వాత సర్వము చక్కఁబడఁగలదు. ఇంక వీరితో నీవేమియు మాటాడునది లేదు. రేపుప్రొద్దున వెబ్బిచ్చి పంపుటయే వారు దిగిపోవు వేళకు మేడమెట్లు గూడ సరిగానే యుండగలవు."

అని వామదేవుఁడు నిష్క్రమించెను. అతని శరీరము ద్వారములోనికిఁ జొరఁబడుటయే కనిపించెను గాని మేడమెట్లు దిగిన చప్పుడు వినిపించలేదు. ఆ నలువురు జీవప్రతిమలవలె నుండిరి. వసుంధర యొక మహాదేవతావేశము పొందినదానివలెఁ దాకినచోఁ గ్రింద రాలిపోవు నన్న శిశిరవేళాతరుపత్రమువలె వాయుస్పర్శభీతి మూర్తికట్టినట్లుండెను

వామదేవుఁడు వెడలిపోయినతర్వాత నిముసమునకు వారి యొడళ్ళు వారికిఁ దెలిసెను వామదేవుఁ డా మాట లనలేదు వారి మనస్సుల కన్నట్లుండెను అవి యీ మాటలు" ఇది దేవరహస్యము నీ వెవ్వరితోనైన నిది చెప్పితివా? నీ శిరస్సు సహస్రధా విశీర్ణ మగును" తక్కిన మాటలన్నియు నందరకు సమూహముమీదఁ జెప్పి యీ మాటలు ప్రత్యేక ప్రత్యేకముగాఁ జెప్పిన ట్లుండెను వారి కొడళ్లు తెలిసినతర్వాతఁ బ్రతివాఁడు నచట నిలువలేకపోయెను. వారికిఁ దెలియకుండగనే నలువురును మేడమెట్లకు నభిముఖముగాఁ బోయిరి. అప్పటికి వాన వెలిసెను మొగిలు చాటులేని వెన్నెల విస్పష్టముగాఁ గాయుచుండెను. పెద్ద వాన కురిసినతర్వాత నేల యంతయుఁ దడిసిపోవును ఇండ్లు, మేడలు, గోడలు సర్వమును తడిసియే యుండును. అప్పుడు కాసిన వెన్నెల శరత్కాలపు వెన్నెలవంటి దైనను అనగా? వస్తుతః స్వచ్ఛతాకాంతిమత్త్వములయందు సమానమైన దైనను దమ్ముకొనియున్నట్లుండును అచ్చమైన వెన్నెలవలెఁ గన్పించదు. అపాత్రన్యస్తమైన దానమువలె నశ్రద్ధాకమైన బుద్ధియందు దత్తమైన విద్యవలెఁ, గుణహీనుని యందు నిహితమైన పతివ్రతవలె, నరసికున కర్పితయయిన యందగత్తెవలె శోభాహీనముగా నుండును ఆ వెన్నెల కాచియు కాసినట్లు లేదు. కాని వస్తువులు కన్పించుచునే యున్నవి. నలువురును మేడమెట్లవంకఁ జూచిరి. మేడమెట్లుమీఁదఁ బిడుగు పడలేదు ఇందాక చూచినప్పుడు కన్ను చెదరినది కాబోలు నలుగురకు నాలుగుసార్లు శకీ తీ గాఁ గన్ను చెదరుట శాస్త్రదృష్టాంతములలోఁ గూడ లేదు

వా రూహించను లేరు. ఊహించక పోనులేరు. భావములు వచ్చుచున్నవి పోవుచున్నవి, దేనికిని నిలుకడ లేదు. తమకుఁ దెలియని భయ మొకటి తమ్ము పట్టుకొని యెట్లయినను సరే యీ శరీరములు తమ నివాసములకుఁ జేర్పవలయు నన్న యూహ యొక్కటే ప్రబలముగ నుండి వారినిఁ దరుముచున్నది నడుచుచున్నారు మేడమెట్లు దిగుచున్నారు, ఒకరివంక నొకరు చూచుటయినను లేదు. భూషణము పోయి తన యింటిలోఁ బండుకొనెను ఉమాకాంతుఁడు కడచిన రాత్రి తాను నిదురించిన శయ్యమీఁద మేను చేర్చెను. సింగరవేలింటికిఁ బోయెను, అప్పటికే తన యింటిలో నందరు నిదురఁబోవుచున్నారు ఎక్కడనో పండుకొన్నాఁడు తాను పండుకొనెనని యతనికిఁ దెలియదు. అతనికి వెంటనే నిద్రపట్టెను, అది నిద్రయో? నిద్రకాదో? తెలియదు. ఒకదాని కొకటి సంబంధము లేకుండ సహస్రములైన విషయములు జరుగుచుండెను. తాను మేల్కొని యుండి యెట్లూహించుచుండెనో యివి యన్నియు స్వప్నములో నతనికి సరిగా తెలియుటలేదు తానొక యడవిలోఁ బోవుచుండెను. తన్నొకపులి తరుముకొని వచ్చుచుండెను దాని కంద కుండఁ దాను పరుగెత్తుచుండెను. తానట్లు పరుగెత్తగలిగియుండుట తన కెట్లు చేతనయినదో తనకు దెలియదు. తనకుఁ బులికి వందగజాలైనది తాను వెనుకకుఁ జూడకుండఁ బరుగెత్తుచుండెను. కాని వెనుకకుఁ జూచిన వానివలె వ్యాఘ్రము కుప్పించి తనమీదికి దూకుచున్నట్లు చూచుచుండెను సరిగా వ్యాఘ్రము తనమీఁద బడిన దనుకొన్న నిముసములో నతఁ డాకాశమున కెగిరెను అతనికి రెక్కలు వచ్చెను ఇంక యీ పులి తన్ను పట్టుకొనలేక మింటివంకఁ జూచుచు నేలమీఁద నాయులు ధూమములు చేయుచుండెను వనము దద్దరిల్లి పోవుచుండెను. అతఁ డదేపనిగా నెగిరిపోయెను.

అతని కొక రాత్రివేళ మెలకువ వచ్చెను. కలలో లక్ష సంగతులు జరిగినవి. అతనికి విస్పష్టముగా జ్ఞాపకమున్నది యీ స్త్రీయొక్క విషయమే అతనికి భయము వేసెను అతని జీవితములో నతఁడు భయ మెరుగుట యిది రెండవసారి. వృద్ధుఁడైన తండ్రిని మేల్కొలిపి యొకసారి పలుకరించినచోఁ దనకుఁ గొంత ధైర్యము వచ్చు ననుకొనెను. మరల జిలదుకొనెను తిరిగి నిద్దుర పట్టలేదు కడచిన విషయము లన్నియు నూరకే మనస్సులో నావృత్తము లగుచుండెను తన రెండవ చెల్లెలు శశితరు వాతది నిద్రించుచుండెను. శశినిఁ గడచిన మూడు నెలలుగాఁ దన కుటుంబమంతయు గగ్గోలు పడుచుండెను. తన తల్లిదండ్రులు పోయి శశిని రెండుమూడు సార్లు చూచివచ్చిరి పలుకరించిరి, ఆమె మాటాడలేదు. చివరకు సింగరవేలు ని ముసలితల్లి కన్నీళ్లతో శశిపాదములు పట్టుకొని "అమ్మా నా కడుపున దేవతవు పుట్టినావే! నా బ్రతుకు తరించి పోయినది." యని వదలలేక వదలలేక యింటికిఁ బోయెను.

ఏవియో యూహలు సింగరవేలునకు వందలు వచ్చెను ఆ మహర్షి వచ్చినప్పుడు శశి కన్నుతెరచి చూడలేదు చూచెనో లేదో తాను చూడలేదు శశి మహాయోగిని కదా! అతఁడు మహర్షి యయినచో శశిని పలుకరించకుండ నెందుకు వెళ్లెను? శశి యతనితో నెందుకు మాటాడలేదు. వసుంధర వట్టి భక్తురాలు. శశి, మహాయోగిని ఈ మూడునాల్గునెలలోఁ గొందరు పండితులు వసుంధరనుకంటె శశిని మెచ్చుకొనుట యతఁ డెరుఁగును. ఆ పండితులబద్ధము లాడుదురా? అట్టి పరమదివ్యమైన స్థితిలో నున్న శశితో నతఁ డెందుకు మాటాడలేదు? మరల నతని కేవియో యూహలు వచ్చెను. నిద్ర యెప్పుడు పట్టెనో తెలియలేదు


భూషణము పోయి పండుకొనెను మంచముమీఁదఁ బండుకొనిన తర్వాత మేరియా వచ్చి పాలుత్రాగరా? యనెను. నిద్రపోకముందు పాలుత్రావి పండుకొనుట యతని కలవాటు. మేరియా యేనాడును రెండుజాములు రాత్రి కాకముందు నిద్రపోదు. మరియు ముసుగుగా నున్నప్పుడు గాని జోరున వాన కురియునప్పుడుగాని, తెల్లవారువరకు నిదురయే పోదు ఉన్ని బనియనులు వేసికొని కాళ్ళకు మేజోళ్లు మూతచెప్పులు చెవులకున్ని గుడ్డపీలిక పెట్టుకొని కుర్చీమీదఁ గూర్చుండి తెల్లవారు లింగ్లీషు నవలలు చదువుచుండును. కాలకు పాతికముప్పదిరూక లామెచదువున కగుచుండును. ఆ చదువున వన్నియు చౌకపాటునవలలు సామాన్యముగా హాస్యవిషయకగ్రంథములు. ఆ నవలలో నెవరినో యొకరినిఁ జంపుటయుఁ బరిశోధనలు జరుగుటయు లేనిచో మెక్సికోదేశపు తుపాకీగురిగాండ్రు ఘోరజీవితపుకథలు మేరియాలో నీ ప్రకృతి భూషణమున కిష్టము లేదు. వారియిద్దరి సంసార మొక విచిత్రమైనది మేరియమ్మ మాంసాహారమునం దిష్టము గలది, భూషణము శాకాహారి ఇంటిలో వంటకత్తె నాల్గురోజు లుండును నాల్గురోజు లుండదు ఆమె బ్రాహ్మణి. మత్స్యమాంసములు వండుట చేతకానిది. చేతకాకపోవుటయే గాదు ఒకసా డామెను బ్రతిమాలి బామాలి భూషణము తెచ్చెను ప్రొయ్యిదగ్గర గతదినము వండిన పదార్థముల మిగుల్లు కచాటిగా నుండెను ఆమె కాకంరముగా వచ్చిన వమనము నాపికొని మరల నెలనాటి యింటివంకఁ జూడలేదు. మేరియా వంటకత్తె నొక విచిత్రముగా సాధించెను "తినుటకుఁ దిండి లేదు చదువు లేదు సంధ్య లేదు. అక్షరముముక్క రాదు జ్ఞానము లేదు. నాగరకత లేదు, వట్టి పశువు వంటచేయుటతప్ప మరి యేమియుఁ జేతకాదు. ఇంక నేమిటయా యనగా తాను బ్రాహ్మణకులములోఁ బుట్టినది అంతే నామెకు సర్వనాగరకతయుఁ బరిపూర్ణదశ నందినది." ఇట్టి సాధింపులు పూర్వము చాలాసార్లు జరిగినను భూషణ మెప్పుడును సమాధానము చెప్పలేదు వసుంధర దేవతయయినతర్వాత నాస్తి దేవదత్తమైనదని మేరియా గునిసిన గునుపులు బలిసినతర్వాత భార్యాభర్తలిద్దరు తత్సేతుకముగా, నొకటి రెండుసార్లు వాక్యప్రతివాక్యములు, తరువాత రెండు కీచులాటలు జరిగినతర్వాత నీ సాధింపు జరిగినది. భూషణ మామెకు సమాధానము చెప్పెను. "నాగరకత యనగాఁ గనుల జోళ్లను కాళ్ళ జోళ్ళను గావు మనస్సునకుఁ గలిగెడు పరిపాకము. ఖూనీకథలు చదివి నెత్తు రుడికించుకొనుట కాదు మనస్సు శాంతమై యుండుట. సర్వము మనకే కావలయు నని దురాశపడుట కాదు. ధర్మకాములై బ్రతుకుట మనస్సంస్కారములైట్లున్నను నాచారమునం దాహారమునయందు బ్రాహ్మణవర్ణములో నియమమున్నది ఎవరి యదృష్టము కొద్ది వారికీ యాచారాహారనియమము సంస్కారము గలిగించును ఇంగ్లీషు నందరు చదువుచునే యున్నారు కొందరు మెక్సికోకథలు చదువుదురు.కొందరు తత్త్వగ్రంథములు చదువుదురు ఈసమాధానమునకు మేరియా కోపించెను. అతఁడు చెప్పిన సమాధానము వేరు. ఆమె చేసికొనిన యర్థము వేరు. అతఁడు బ్రాహ్మణ వర్ణమును సమర్థించెనని యతని సర్వవర్ణములయందలి సమరసభావ మభినయ మని యతనికి మనస్సులో బ్రాహ్మణాధిక్యము దృఢముగా నున్నదని యందువలననే దేశ మంతయు నాశన మైపోవుచున్నదని. యీ విభేదము లంతరించినఁ గాని భారతదేశమునకు ముక్తి లేదని యామెకొంత సాధింపుగాఁ గొంత యుపదేశముగాఁ గొంత భార్య చూపించు వలపుతోఁ గూడిన దుఃఖముగా నుపన్యసించెను. ఈ సామాన్యపుమాటలకు భూషణ మూరకొన్నచో సరిపోయెడిది. ఇట్టిమాటలు లోకములో నున్నవే. ప్రేమ లేని చోట విరోధము కల్పించుకొన్నచోట నిట్టిభావము లప్రతిసమాధేయములై గాలికి పోవును లోకములో వారికి వీరికి పడదు. వ్యక్తితద్వేషములు కావు సంఘమునం దనిశ్చితముగాఁ జెలరేగినకొన్ని సిద్ధాంతముల బురస్కరించుకొని కొందరు పట్టుదలతో నిట్లు వాదింతురు. వారికి సమాధాన మెవ్వరునుఁ జెప్పరు. చెప్పనవసరము లేదు చెప్పినచో వారు వినరు. మేరియా భూషణములమధ్య నిట్లు గాదే భూషణము మరల సమాధానము చెప్పెను. "సరే! బ్రాహ్మణాధిక్యమని నీ వాక్షేపించుచున్నావు ఆ వంటకత్తియను తినుటకుఁ దిండి లేని దంటివి ఇదేమి యాధిక్యము? జరుగుబాటు గలవారి యాధిక్యము, ఆమెకు చదువు లేదంటివి. ఇది చదువుగల యాధిక్యము నీవు నాభార్యవు. ఆమె విధవరాలు, ఇది యేమి యాధిక్యము? ఇది యొక యాధిక్యము, విషయమును విచారింపము. మన సుఖములు మనము పొందితిమి. మన దర్జాలు మనము పోదుము. ఎదో బలము చూచుకొని పరులకు గల యల్పాధిక్యముఁగూర్చి నిందింతుము" ఈ సాధువైన సమాధానము మేరియాకు జాల కోపముగల్గించెను. ఆమె మరల నన్నది. "నే నన్నచో మీ కిష్టము లేదు, నన్ను మాలదానినిఁ జేసికొన్నారు, నేను మిమ్ము చేసి కొమ్మని యడిగినానా! నేను తిను నాహారము మీ కిష్టము లేదు. నా చదువు మీ కిష్టము లేదు. నేను బ్రతికి యుండుట మీ కిష్టము లేదు. ఈ పసివానిని నేమి చేయవలయునో నాకు తెలియలేదుగాని లేనిచో నే నూయియో గోయియో చూచుకొందును." అని యేడ్వ నారంభించెను. భూషణము చదివినను సరే యే కొలములో పుట్టినను సరే యే దేశమున జన్మించిన నైనను సరేసర్వసామ్రాజ్యము నేలుచున్నాను నాడదాని మాట లాడదాని మాటలే" యని భూషణము కక్కసించుకొని వెడలిపోయెను ఇది ముస్నాళ్ల క్రింద జరిగిన సమాచారము. ఈ మూన్నాళ్లు మగలు మాటాడలేదు ఈనాడు బ్రహ్మాండమైన ముసురు పట్టినది సర్వకామోద్దీపకముగా మేఘములు పట్టినవి. సుఖభావము రేకెత్తునట్లువాయువు శీకరజలపృషత్సూక్ష్మబిందుసంభరితమై యమ్ముకొన్నది. మేరియా వచ్చి పలుకరించెను భూషణముమేని దుస్తులు వానియంత నవియే యొడల నెండినవి కాని పర్వదేశములయందు తడిగానే యుండెను. పాలు త్రావరా? యన్న మాటలో పాలు వేడిగా నుండు నన్న భావములో నున్న వేడిమి మనస్సులోనికి వచ్చి తన గుడ్డలు చల్లగా నున్న వన్న భావము భూషణమునకుఁ దోఁచెను ఆలిప్తులో భార్యాభర్తల కిద్దరకుఁ గడచిన రెండుమూడేండ్లలో సహజముగానున్న వైమనస్యబీజములు కడచన్న నాల్గునెలలలో నా బీజములు వేసిన యంకురములు మూన్నాళ్ల క్రింద నవి విడిచిన యంకురములు సర్వము నదృశ్యములై నిర్మలాకాశమున రోహిణీచంద్రులవలె వా రిరువు రున్నట్లు కనుపించెను, ఇద్దరు చిరునవ్వులు నవ్విరి.

తరువాత గంటసేపటికి భూషణము నిద్రపోయెను, వెచ్చగా చిక్కని యున్ని దుప్పటి కప్పుకొని నిద్దురఁబోయెను జాగ్రన్నిద్రావస్థాసంధివేళ నతనికి వసుంధరకాళ్ళకు పారాణి కళ్లకుఁగాటుక మొగమున నింత కుంకుమబొట్టు పెదవులపైఁ జిరునవ్వు పైటమీద కాసుల పేరులు కాలిమీఁదఁ గాలు బంగారపు జరీయంచు కుచ్చెళ్ల మడతలు బాలా త్రిపురసుందరివలెఁ బ్రత్యక్ష మిచ్చెను.

ఉమాకాంతము తన కేర్పడిన మంచము క్రింద నుంచిన తన తోలుపెట్టెఁ దీసి దానిలో నున్న యున్నిచొక్కాయ పొడిదోవతియుఁ గట్టుకొని నేలువ కప్పుకొని పండుకొనెను. అతని కాశ్చర్యసంతోషములు చెరిసగముగా నుండెను. అట్టి పరిస్థితిలో నగ్నుభవసముయొక్క మొగ్గుక్కువ యుండవలయును. కాని యుమాకాంతునకు సంతోషమే యెక్కువగా నుండెను తెల్లవారినవెంటనే వేయి రూపాయలు తన యొడిలోఁ బడును అతఁడు నిజముగా మహర్షి లేనిచో నిన్ని సంగతు లెట్లు తెలిసెను భర్తయందు భార్యయొక్క ధర్మము మహర్షునకే తెలియును ఇంకఁ దనతో వసుంధరకు సంబంధము లేకపోవచ్చును మరి యిదివరకు సంబంధ మున్నదిగదా? ఆ సంబంధ మెట్లు పోవును? ఊరకే పోవునా? ఆ సంబంధము లేదనుకొనుట తప్పు కాదా? ఋషి చాల చిక్కగాఁ జెప్పినాఁడు. ఎంతో న్యాయముగాఁ జెప్పినాఁడు ఆయన చెప్పిన మాట తనకు నచ్చినది తన కేమిటి? బుద్ధిమంతులకెవరికైనను నచ్చవలసినదే అబ్బో! ఆయన యెంత మహర్షి! నిస్సంశయముగా నతఁడు స్వర్గలోకమునుండియే వచ్చెను స్వర్గము లేదని యెవ రందురు? (అతఁడే స్వర్గము లేదని దేవతలు లేరని యిదియంతయు మిథ్యాకల్పన మని వందసార్లు తన పత్రికలో వ్రాసెను) స్వర్గము లేదనుటకు వీలు లేదు ఇదిగో సాక్ష్యమున్నది. ఈ మహర్షి చెప్పెనుగదా? అతఁ డెంత మహర్షి? మేడమెట్లు నిజముగా బిడుగుపడి కూలిపోయినవి. ప్రత్యక్షముగాఁ దాను చూచెను ఒకసారి కాదు నాల్గుసార్లు చూచెను ఆయన మహాత్ముకానిచో మరల మేడమెట్లు సరిగా నెట్లుండును? కాదు నాకు కన్ను చెదరిన దనుకొందము. అశే! నాల్గుసార్లు చెదరునా? నలుగురకు నాలుగు నాలుగులు పదునారుసార్లు దాని కేమి వెఱ్ఱి యెక్కినదా? కన్ను చెదరుటకు? ఇది మహర్షిప్రభావ మనుట నిస్సందేహము. మహర్షుల కేది సాధ్యము కాదు మన కప్రత్యక్షమైనది మన యల్పశక్తులకు సాధ్యము కానిది మన యూహ కందని దెంతో యున్నది. అది లేదనుటకన్న బుద్ధిపొరపాటు లేదు. (ఇట్టి యెన్ని బుద్ధిపొరబాటులో యుమాకాంతుఁడు చేసెను) అతఁడు మహర్షి మహర్షి. ఎంత గొప్పవాఁడు? తన జన్మ గూడ గొప్పదియే. లేనిచో నీ కాలమున మహర్షు లెవరికిఁ గన్పింతురు? తనకు వసుంధర భార్యయగుటమూలమున మహర్షిదర్శన మైనది. విధవావివాహములు చేసికొనరా దందురు చేసికోనివారికి మహర్షిదర్శనము గాదు. చేసికొన్నవారి కగును చేసికొన్నవారికి లోకములోనే చూడవచ్చును ధన మున్నది మర్యాద యున్నది భోగము లున్నవి. సంసారసుఖ మున్నది. చేసికోని వారికే మున్నది? రోజునకు నాల్గుసార్లు కీచులాటలు. పదిసార్లింటిలో నది కావలయు నిది కావలయు నని రంధులు. ఈ రీతిగా నుమాకాంతు డూహింప నారంభించెను.

ఒక్క వేయిరూపాయలకే చాల మహత్తుండును. అది మెడమీఁద గండకత్తెర యయినవేళ దాని వెల యంతయు నింతయు నని చెప్పవచ్చునా? ఇవా ముత్రిమునైన సర్వఫలమునకు నెంత వెల యుండునో, దాని కంత వెలయుండును, అంత వెలకొనకు నది వేయిరూపాయలు కూడఁ గా నక్కరలేదు, అది వంద రూపాయ లైననుఁ జాలును. ఉమాకాంతముయొక్క యదృష్టమువలన నది వేయిరూక లయ్యెను అతనికి నిద్రయే పట్టలేదు. తెల్లవారుకడ పట్టెను, తాను మగల పత్రిక సాగించుచున్నట్లు, ఢిల్లీలో సర్వపత్రికాధిపతుల సమావేశము జరిగినదట. తా నధ్యక్షతవహించి యధ్యక్షోపన్యాసము చదువుచున్నట్లు ఏమి స్పృహణీయమైన స్వప్నము?

కళాధరరావునకు వేరే గది యుండెను అతఁ డచ్చటికిఁ బోయెను గది యంతయుఁ జీకిరిబాకిరిగానుండెను. కొన్ని ముక్కలులేని రెండుపాత పేకలు గదిలోఁ గంతయేత విరజిమ్మబడి యుండెను వంద కాగితపు ముక్కలు గదిలో నెక్కడఁ జూచిన నచ్చటనే యున్నవి అతని కొక కేకుపెట్టె యున్నది గోడవెంట కంబెరత్రాటితో గట్టిన దణ్ణె మున్నది దణ్ణెముమీఁదగాని పెట్టెలోగాని యుదికిన పొడిబట్టి లేదు నాల్గు చొక్కాలు మూడు ధోవతులు రెండు తరీయములు అన్నియు మాసిమాసి కొన్ని దణ్ణెముమీఁదఁ గొన్ని పెట్టెలో నుండెను. గదిలో దీపము వెలిగింపఁ బోయెను. కోడిగ్రుడ్డుదీపపుబుడ్డిలో నూనె లేదు వెలిగించుటకు నిప్పుపెట్టె లేదు. తన నాల్గు చొక్కాల జేబులును వెదకెను. అతఁడు బీడీలు కాల్చును నిప్పుపెట్టె ప్రక్కలు త్రుంచి పుల్ల గీయు మందు చోటు గల ముక్కలును నొకటి రెండు నిప్పుపుల్లలును వాని జేబులలో నుండును ఒక చొక్కాలో నిది మరియొక చొక్కాలో నిప్పుపుల్లయుఁ గన్పించి దీపము వెలిగించెను అది వెలుగుచునే కొడిగట్టెను అతనికి గదిలో దీపమెందుకో తెలియలేదు. అది నిముసములో నారిపోయెను గదిలో నొక తాటియాకుల చాప యున్నది. ఆ చాపక్రింద చిత్తె డెత్తు మన్నున్నది దులిపి యేమి లాభము? ఒక గుడ్డతోనైన దులిపెను. తడిగుడ్డ లూడదీసి లుంగ చుట్టి మూల పారవేసెను దణ్ణెముమీది మాసిన గుడ్డలే కట్టుకొనెను ఆ గుడ్డలును మిక్కిలి చల్లగా నుండెను. వానికంటె నూడదీసినవే కొంత పొడిగా నుండెను అతని కొక బూర్నీసు గలదు అది యున్నది కాదు దూదిది అది వాళ్ల యమ్మమ్మపురిటి కుదికినది చాపనిండ నెంత మన్నున్నదో దానినిండ నంత మన్నున్నది పూలలో సంపెంగపూ పెట్టిదో గుడ్డలలో నా బూర్నీ సట్టిది సంపెంగపూవు పది వస్తువుల సువాసనను తాను కలిగియుండును. ఒకప్పుడు చక్రకేళి ఒకప్పుడు మల్లి ఒకప్పుడు పాలు ఎవో పది వాసనలు వేయును ఏ వాసియు విదిద్యమానముగా నుండదు. ఆ బూర్నీసు నట్టిదే కిరసనాయిలు, బీడీలు, మన్ను, చెమటప్రాకిన దోసపురుగు వీరి యన్నిటి సహూహార మా వస్తువు అది ముసుగువెట్టుకొని కళాధరరావు పండుకొనెను "ఇదియంతయు గారడీగా నున్నది ఇది విశ్వసించుటకేమియు యోగ్యముగా లేదు. ఉమాకాంతుఁడు వసుంధరతో నెలనాళ్లు సంసారము చేసెను వాని శరీరము నిజమైన శరీరము కానిచో వానలో నెందుకుఁ దడిసినది? అట్టివానికి నిజమైన శరీరము మాత్ర మెందుకుఁ దడియవలయును? మెట్లు సరిగానే యున్న వని వాఁ డెందుకుఁ జెప్పవలయును? వృథాగా వేయిరూపాయలు పాడయిపోవుచున్నవి. ఒక్క వందతను చీట్లపేక యాడుకొనుటకైన నిచ్చినారు గారు. తాను మాత్ర మిచటనుండి వెళ్లిపో నక్కరలేదు. ఉమాకాంత మొక పత్రికాధిపతియా? తాను వానిక్రింద సహాయసంపాదకుఁడా?" ఇప్పు డిట్లనుకొనుచున్నాఁడుగాని యప్పుడు వీడును దిగ్భ్రాంతిఁ బొందినవాఁడే కళాధరుఁడు ముసుగులోననే నవ్వుకొనెను మొద్దువలె నిదురఁబోయెను

మీ రికార్డులు మంచిధ్వని యిచ్చుటకు ...

మీరు వాడవలసినది

SONGSTER REGD.

సాంగ్‌స్టర్ గ్రామోఫోన్ సూదులు


కంట్రోలు ధరలకు మీ దుకాణాలలో దొరకును.

SOLE AGENTS SCOTT & PICKSTOCK LTD 11 BRITISH INDIAN ST., CALCUTTA, INDIA

ఒక్క సూదులు 200 సూదుల డబ్బి రు 1-4
కంచు సూదులు 100 సూదుల డబ్బి రు 1/-
గోల్డ్ ఎకప్ 100 సూదుల డబ్బి రు 2/-

Manufactured by J. STEAD & Co Ltd. SHEFFIELD, England

జక్స్ కప్లక్



తామర-గజ్జి-యెగ్గిమ అన్నిరకముల-చర్మవ్యాధుల-కు ఔషధము

గుడ్డలకు అంటుకొని మరకకాదు

మద్రాసు ఏజంట్లు - కార్ అండ్ కో, 2 తంబుచెట్టివీధి, మద్రాసు 1
మద్రాసు స్టాకిస్టులు - ఎం. వి. దలాల్, 100, నైనియప్పనాయక్ వీధి జి. టి. మద్రాసు




## కవిసమ్రాట్: శ్రీ విశ్వనాథ సత్యనారాయణ

౨౧

ఆనాటి రాత్రి మరియొక యద్భుతము జరిగెను. ఎంత తగ్గినను నాపన్నివారణార్థ మరుగుదెంచు ప్రజ కొందరు వచ్చుచునేయుండిరి. ఒక స్త్రీకి పగునాలుగేండ్లు. కొరత్వమునా డాపిల్లను గిది లోనికిఁ బంపించిరి ఆ పిల్లకు మాట పడిపోయినది అయిదేండ్లయినది. భర్త వదలిపెట్టినాఁడు వంద వైద్యులైనారు వంద తీర్థము లైనవి. ఇంక మాటలు రావని నిశ్చయించుకొన్నారు అయినను నిదిగూడ చూత మనుకొన్నారు వారు ధనవంతులు. వందయెకరముల మాగాని గల యాసామి కాపిల్ల యొక్క తేడే కూతురు ఆ ఆసామివద్ద తగినంత నగదు గలదు ఆ పిల్లమగఁడు తనకు ఛత్కారలేనట్లు పిల్ల యక్కరలేనట్లు పిల్లమాటలే కావలసినట్లు తాను విడలిపోయెను. వేర వివాహమును జేసికొనుటకుఁ బ్రయత్నించుచుండెను. ఆపిల్లతండ్రి గొప్పలతోఁ బది దీపము లార్పినవాఁడు ఆ పది దీపముల వెలుతురులోఁ దన కూతురుసంసారము వెలిగింపఁదలచినవాఁడు. ఆ యల్లుని మరి రెండుమూడేండ్లాగుము అప్పటివరకు నా పిల్లకు మాటలు రానిచో నీవు వేరే వివాహము చేసికొందువుగాని యని యాపెను. గడువు కూడ దాటిపోవచ్చుచున్నది వానికి వేరే సంబంధము సిద్ధముగా నున్నది. అట్టి స్థితిలో నా పిల్లనుఁ దీసికొని తలిదండ్రులీ యూరికి వచ్చిరి. వచ్చి వారమురోజులైనది. వసుంధరను దర్శించిరి ఆ నిస్పృహారాలు మూగపిల్లచేతే శశికి మ్రొక్కించెను అటు భర్త రాలేదు ఇటు వామదేవుఁడు రాలేదు శశి పరమయోగిని యని వసుంధరకుఁ దెలియును ఇంక నామెయే తనకు రక్ష యనుకొనెను కుదిరిన కుదురును, కుదరకపోయిన కుదరక పోవును. భేషజ మండపలయును అందుచే వసుంధర మీ యిచటఁ బది దినము లుండవలయు నని చెప్పెను. వా రుండుట కచ్చటను గ్రామములో నిల్లు దొరుకలేదు గోపాలము తాను తన భార్యయు వచ్చినప్పుడున్న యింటిలో నొక గదిలో నీ రుండిరి తండ్రి వెనుకటి దినముననే నాల్గు దినములలో వత్తు నని తన గ్రామమునకుఁ బోయెను ఉభయసంధ్యల నా మాటపడిపోయిన పిల్ల వచ్చి శశికి వసుంధరకు నెదురుగాఁ బది నిముసములు కూర్చుండి వెడలి పోవును ఇది వైద్యము. ఆ బాలికతల్లికి మొద్దునిద్దుర కుంభకర్ణుని కామె మేనత్త కూతురు ఒకప్పు డామె నిద్దుర మేల్కొనక పోవుటచేత భర్తకుఁ గోపమువచ్చి గరిటె కాల్చి వాతపెట్టెనట. ఆ పొడుగైన మచ్చ యిప్పటికి నామెచేతిమీఁదఁ గాన్పించుచునేయుండును. ఆ పుండు మానని దినములలోఁ గూడ నామె యట్లే నిద్రపోయిన దట. ఆనాటి రాత్రి యామె నిద్రపోవుచుండెను. ఈ మూగవడిన బాలిక కా వ్యాధి యారంభించినప్పటి నుండి యు రాత్రులందు నిద్దురయే పట్టదు. ఆమెనిద్ర దివాస్వప్నములందే ఆమెవ్యాధి యొక విచిత్రమైనది. ఎదియయిననుఁ బెద్ద ధ్వని విన్నచో నామె యేడ్చును కారణము లేకుండ భయపడును ఎదియో మాటాడఁబోయి యొడలెల్ల కదలును. ఒడలంతయు చెమ్మటలుపట్టును రాత్రిపూట నింటిలోఁ బచార్లు చేయుచుండును. ఆమె తలుపు తీసికొని యెచ్చటికైననుఁ బోవు నన్న భయములోఁ దలుపునకుఁ దాళము వేసి తల్లియో తండ్రియో తాళపుచెవి భద్రముగా దాచుదురు

ఆరాత్రి యామె తిరుగుచు తిరుగుచు కిటికీవద్దకు వచ్చెను. కిటికీతలుపు తెరచియుండెను. తల్లి గాఢముగా నిద్రించుచుండెను. ఆ పిడుగు గప్పుడు పడెను గవాక్షముదగ్గరగాఁ బడిన ట్లుండెను. ఆ పిడుగు గింటిమీఁదఁ బడి తనమీఁదఁ బడి యిల్లు తగులఁబడిపోవుచున్న దని తాను దహించుకొనిపోవుచుంటి నని యామెకు భయము వేసెను. ఆమె పరుగెత్తుకొనిపోయి తల్లి మీఁదఁ బడెను. ఆ తల్లి యాసమయమున నొక స్వప్నమునం దుండెను ఆమె యెదో కారణముచేతఁ దన భర్తకు విసము పెట్టి చంపెనట ఆమెను కూలమునందు దిగవేయు దని భటులకు రాజాజ్ఞాపించెను. క్రింద కూలను పాతి రాజభటు లామెను చాల యెత్తునుండి కూలముమీఁదికి త్రోసిరి ఆమె మహాభయము నందెను ఆ భయముతో నామె మేల్కొనెను ఆ పిడుగు మెలకువ వచ్చిన నిముసమునందే కూతురు వచ్చి మీఁదఁ బడెను. ఇద్దరు నొక్కసారిగా నమ్మా! వచ్చితివే! యని యరచిరి తల్లికి నిముసములోఁ దాను కన్నది కల యని మేల్కొంటి నని తెలిసెను ఆ తెలివిడిలో నసే కూతునకు మాటలు వచ్చిన వని తెలిసెను. కలలో నట్టరానంత దుఃఖము, మేల్కొన్నంతనే పట్టరానంత యానందము. ఒక పిడుగు పడిన దని యా మహాధ్వనికి కూతురు బెదరి గుండె చెదరి మాటాడిన దని తల్లికిఁ దెలియుదు కూతునకుఁ దెలియదు తల్లి కొసరికొసరి కూతురు మాటాడించెను కూతురు విసరివిసరి మాటలు త్రవ్విపోసెను తరువాతఁ దెల్లవారుటకుఁ జాముకాల ముండెను. కొంతసేపటికి వెన్నెలయే వచ్చెను తల్లియుఁ గూతురు పోయి మేడమెట్ల తలుపు తట్టిరి వసుంధర వామదేవుఁడు తిరిగి వచ్చె నని తలంపుఁ దీసెను ఆ యువతియుఁ దల్లియు వసుంధరపాదములమీఁద శశిపాద సమీపమున వెన్ని మ్రొక్కులు మ్రొక్కిరో తెలియదు. ఆ రాత్రి వారిని వదలించుకొనుసరికి వసుంధరప్రాణములు కడబట్టినవి

ఆ మరునాఁ డా బాలికతండ్రి వచ్చెను అతని యాశ్చర్యమునకు మితి లేదు. తాను ధనము సంపాదించుటకుఁ జేసిన పాపములే తన కూతున కిట్టి దుర్దశకు హేతు వయిన వని యాతఁడు కడచిన రెండేండ్లుగా నిశ్చయించుకొనెను. అతనివద్ద లక్షపైన పది వేలరూపాయలు నిలువయున్నవి ఆ పది వేలు తెచ్చి వసుంధరపాదములయొద్దఁ గుమ్మరించెను తన పాపములకు నా పది వేలకు సరి దేవుఁడు సరిపెట్టుకొనినీరవలెయును పాపమును ధనమును సరికిసరిగో తూచుదురు. రేగుపండ్లను బియ్యమునువలె. ఇటానీలును బియ్యమునువలె, వేయించిన వేరుశనగకాయలును బియ్యమునువలె సర్వపాపమును ధనముతోఁ బోయితీరవలయును ధనముతోఁ బుణ్యమును సంపాదింపగలిగినపుడు పాప మెందుకు పోదు! కొందరు కుసిద్ధాంతులు డబ్బు ఖర్చుపెట్టినచోఁ బాపము పోవునా? అనుభవించితీరవలయు నందురు ధనము వ్యయపెట్టినచో పుణ్యము వచ్చునా! యని యన రేమి? పదివేల రూపాయలు దెచ్చినచో నా పదివేల రూకలతో నెంత భోగము సంపాదించగలఁడో యంత భోగమును వదలుకొనినవాఁడన్న మాటయేగదా! దానిప్రమాణమైన పాపము నిస్సందేహముగాఁ బోవు నని చెప్పవలయును. పోదనుట వీసెడు దూదికంటె వీసెడు ఇనుము బరువన్నట్లుండును ఒకఁడు వీసెడు దూదికంటె వీసెడు మెక్కువ బరువని వాదించెను. అతని వాదనయు బాగుగనే యున్నది. వీసెడు దూది మూటకట్టెదవు. ఆ దూదిమూట వీసెడినుముకంటె వందరెట్లుండును ఆ మూట యొక్క క్రిందిభాగము వీసెరాయి క్రింది భాగముకంటె ముప్పదివలుబదిరెట్లపైనుండును. వీసెడుదూదియు బుజముమీఁదఁ బెట్టికొన్నప్పుడు వీపుమీఁద నది యొక్కవ మేర యావరించి బరువు పంచికొనిపోయి బరువనిపించదు. వీసెరాయి శరీరములో కొద్దిమేర తానొత్తుకొని తత్స్వల్పప్రదేశమున నున్న రక్తమును మాంసమును నరములను నొక్కి యెక్కువ బరు వనిపించునని ఇట్టే యినుమువంటి పాపపు బరువెక్కువ. దూదివంటి పుణ్యపు బరువు సులభము ధనముతో పాపమును బోగొట్టుకొనుట పుణ్యమును సంపాదించుటయంత తేలిక గాదు. కాకపోనిమ్ము పదివేల రూపాయలు ఖర్చుపెట్టెనుగదా! ఒక వేయిరూకల వెలసేయు పాపమైనను బోవునా పోదా?

ఈ పాపపుణ్యము లిట్లుండగాఁ గడచిన నెలనాళ్లుగా మందగించిన వసుంధర యొక్క మహాత్మ్యప్రశస్తి మరల పదిరెట్లెక్కు వయ్యెను. ఆ పిల్లను మరల భర్త స్వీకరించెను. ఆ పిల్లను మేనాలో నత్త వారింటికిఁ దీసికొనివెళ్లిరి ఆ మేనా పదియూళ్లలోనుండి పోయెను. జనము విరుగఁబడి వచ్చి చూచిరి బంధువు లందరు వచ్చి చూచిరి "ఆ వసుంధరమ్మ నిజముగా దేవతయేనమ్మా! అబ్బో ఎంతమంది వైద్యులు, ఎంత డబ్బు ఖర్చుపెట్టుకొన్నారు చివరికిట్లు చేతితోఁ దీసివేసిన ట్లున్నదే" ఆ ప్రశంసచేత నాకాశము పుష్పించినది దీనికిఁ దోడు సింగరవేలను సుమాకాంతమును పొగడిన పొగడికలు, ప్రకటించిన భక్తి నాల్గు దినములవర కా గ్రామమంతయుఁ దల్లక్రిందులైపోయెను ఎవరో మహర్షి యర్ధరాత్రమున వచ్చెను. మేము మదివర కెన్న డెరుఁగము ఆయన వసుంధరవద్దకెప్పుడును వచ్చుచుండును పోవుచుండునట వసుంధర పార్వతీదేవిబిడ్డ. ఇంద్రలోకములో, సత్యలోకములో, వైకుంఠమునందు వసుంధరనుఁ గూర్చి చెప్పుకొందురు అహో! అంత దాక నెందుకు? పిడుగు పడి మేడమెట్లు పగిలినవి నాల్గు నిముసములలో మరల మేడమెట్లు యథాప్రకారముగ నున్నవి. ఈ చూడని వన్నియు నెందుకయ్యా! ఆ పిల్లకు మాటలు పోయి యైదేండ్లయినది. ఆ పిల్ల పిచ్చి దని చూచినవా రందరనుకొన్నారుగదా! వెడలిపోవు దినమున మాటాడినది ఎంత తెలివిగా మాటాడినది! దీని కేమందురు? ఊరకే యనగానే సరా!

నిజముగా నా బాలిక తెలివి విచిత్రముగా నుండెను ఆమె శారద ఆమె పిచ్చిలో నున్నయపు డామె యెంత యందకత్తెయో తెలియదు ఆ మేనాలో నామెనుఁ దీసికొనిపోవుచుండగా పురూరవసువక్రవర్తితోఁ బోవుచున్న యూర్వశివలె నుండెను చూచిన పురుషులందర కామెయౌవన మేమి యౌవన మనిపించెను నిజమే. మాటలు పడిపోకపోయినచో నీ యైదేండ్లలో ముగ్గురుబిడ్డల తల్లియయ్యెడిది. పదియుతొమ్మిదేండ్లకే సగము ముసలి దయ్యెడిది. ఈ యైదేండ్ల యౌవనము పాలివోక యామెకు మనోవైకల్యమేగాని శరీరవైకల్యము లేని హేతువున శరీరసౌష్ఠవము చక్కగా నుండెను అదియు దేవతామహత్త్వమే యన్నారు కొనిండు "సర్వము న్నతని దివ్యలీలామయము" మైనపుడిది యేల కాదు? ఈ సౌందర్యమున కేమి కాని యీ యౌవనమున కేమిగాని, తరువాత నామె భర్తను కలిసికొని యతని సాధించిన యాట యామెనూత్నవివేకమునకుఁ బ్రబలోదాహరణ మయ్యెను ఆమె నెవ్వరో తెలివిగల దయ్యము పట్టుకొన్నదిగాని పూర్వపు శారద కాదు ఏమి మాటకారితనము! ఏమి పోకడయము? ఏమి చమత్కారము! ఆమె భర్తను కొంగున ముడివేసుకొన్నది. కావలసినచో మూట విప్పిపంచిపెట్టును. రెండుమూడు నెలలలో నాజానుబాహు లైనది ఆమెనుగురించి తరువాతి

ఒక్క కళాధరరావుతప్ప తక్కినవారందరు వసుంధరామాహాత్మ్యమును పొగడినవారే. అత నన్నింటి కన్నియును సమాధానములు చెప్పును అన్నిటికంటె నాశ్చర్యమైన సమాధానము శారదకు మరల మాటలు వచ్చుటనుగురించి "అందులో నాశ్చర్యము లేదు ఇది వసుంధరమహాత్త్వము గాదు ఆ పిడుగుపడ్డప్పు డా పిల్ల మేల్కొని యుండును, ఆ పిడుగుమ్రోత ప్రళయభీకరధ్వానము. నేను విన్నానుగదా! ఆ పిడుగు మేము మామీఁదనే పడినదనుకొన్నాము తరువాతి రెండునిముసములవరకు మా యొడళ్లు మాకు తెలియవు మేము చచ్చిపోయినా మనియే యనుకొన్నాము తరువాతఁ దెలిసినది బ్రతికి యున్నామని. అంత భయము మామె పడినచో—నిజముగా పడియుండును అవ్యవస్థితమనస్సు గనుక మన భయముకంటె నా భయము విలక్షణముగా నుండును చెదరిన మనస్సు పాటునఁ బడియుండును. ఆ మనస్సుతోఁబాటు ముఖావయవములు—అవయవము లన్నియు నక్కరలేదు ఒక యవయవము చాలును తొలగినచో మాట పడిపోవును ఆ భయమున కామె గగ్గోలుపడినపు డదివరకు లేని కదలిక, యామె స్వప్రయత్నముతోఁ జేయలేని కదలిక నరములలోఁ గలిగి యా నరము పాటునఁబడియుండును నాకు ముగ్గురు మేనత్తలు. మా చిన్న మేనత్తకు చిన్నప్పుడు నత్తియట మా తాతగారామెపసితనముననే పోయినాడు. మా నాయనగారే సంసారమంతయు సంభాళించుకొనుచు వచ్చుచుండిరి అప్పటికి మా నాయనగారికి పాతికయేండ్లు. ఆమెకుఁ బదేండ్లు ఆయన యొకనాడు పొలములో ప్రొద్దువాటారు వరకు నా పనియు నీ పనియుఁ జేయుచుండి తీరిక లేక యపు డింటికి వచ్చెనట. ఆకలి మండిపోవుచున్నది ఏదో కారణముచేత మంచి విసుగులో నున్నాడు కోపములో నున్నాడు ఈ చెల్లెలి కన్నగారియం దెక్కువ చనవు తానే తండ్రిగా నుండెను. ఆమె నాయన యొక్కవ లాలించును. అన్నగారు వచ్చినంతనే ఇంటిలో జరిగిన సంగతు లతనికి ఫిర్యాదు పెట్టుట యామె కలవాటు. అప్పు డాయన వచ్చినంతనే యామె యెదో చెప్పఁబోయి "యన్నయా!" యని పిలుచుటకు "అ-అ-అ-అ-అ-" అని ప్రధానమైన మాట రాకుండ నకారముమీఁదనే నిలచిపోయెనట. ఆయన విసుగులో కోపములో "ఏమి చెప్పదలచెదో చెప్పలేవు. వెధవనత్తియు నీవును" అని లాగి చెంపకాయ వేసెనట. ఆవిడ పదేండ్ల చిన్నపిల్ల. ఈయన పొలము పాటు చేసెడి బాహాలి. ఆ దెబ్బ కామె తట్టుకొలేక క్రింద బడి గింగిరు తిరిగి కొని పెద్ద గుక్కపట్టి తరువాత నొకతీరు ప్రకారమేడ్వ నారంభించెను చచ్చిపోయినదేమో? యని భయపడినారు వీపుపు మొదలు పెట్టినతర్వాత ఫర్వాలేదు బ్రతికినదనుకొన్నారు ఆమె యేడ్చియేడ్చి నిదురపోయెను. ఈయన స్నానము చేసి జపము చేసికొని భోజనము చేసి నిదురించెను. మెలకువ వచ్చునప్పటికి ప్రొద్దుగ్రుంకినదట అన్నయుఁ జెల్లెలు నొక్కసారియే మేల్కనిరి మెలకువ వచ్చినంతనే యాయనకుఁ జెల్లెలు జ్ఞాపకమునకువచ్చెను అయ్యో! పసిపిల్ల నంత దెబ్బ కొట్టితి నని వెంటనే యామెను దగ్గరకుఁ దీసికొని లాలింప నారంభించెను. ఇంక నామె మాటలలో నత్తి లేదు. దెబ్బవెంటనే నత్తి పోయినది. ఏ నరమో పాటు తప్పియుండుటయే నత్తి. ఆ నరము పాటునఁ బడినది. ఈ వ్యవహారము నింతియేగాని యధికము గాదు."


కళాధరున కొక స్నేహితుఁ డున్నాఁడు అతఁడు వట్టి స్నేహితుఁడు కాఁడు. కళాధరుఁడు సాక్షాత్పరమేశ్వరావతారము కాళిదాసభవభూతులు, నన్నయతిక్కనలు, కళాధరరావుగా జన్మించిరా రని యతని యుద్దేశ్యము ఒకొక్కప్పు డనుమానము కలుగును, ఇంతటి మూఢులు సృష్టిలో నెట్లు జన్మింతు రని. సృష్టియొక్క రహస్యమే యిది, లోకమునం దనేకులైన స్త్రీ లున్నారు. ప్రతిస్త్రీయుఁ దన భర్త మిక్కిలి యందగాఁ డని యతని కెరకెఁ బురుషుఁ డుండఁడని విశ్వసించును వానివలనఁ దన బ్రతు కంతయు చరితార్థమైన దని యామె యూహ అట్లే ప్రతివాఁడును తన తండ్రినిఁగూర్చి తన తల్లినిఁగూర్చి పురుషోత్తమభావము దేవతాభావము గలవారే ఈ భావము లన్నియు మూఢములే యనకు లింతవఱకుమటే; అట్లు భావించకపోవుటచేతఁ బరమార్థము భంగము నొందును. పరమార్థమునకు దోహదములైన మూఢభావములను క్షమించవచ్చు. మూఢత్వమునకుఁ బరమార్థమునకు సంబంధ మేమి? రెండునుఁ బరస్పరవ్యతిరిక్తము లన్నచోఁ బరమార్థమదృష్టము. రూపరహితము. రూపవంతము నాశ్రయించి రూపరహితమైన దానినిఁ బొందవలయునేగాని వేరుమార్గము లేదు ఒక నిర్దుష్టమైన సర్వసుఖమయమైన సంఘమును నీవు నిర్మింపఁదలచుకొన్నచో దోషసహితమైన సంఘములో నున్న వ్యక్తుల నుద్దేశపరచి వారి క్రియాపరిణామముగా నేకదా దానిని సాధింతువు ఈ సృష్టి యంతయు మూఢత్వమే ఈ మూఢత్వములోఁ గొంతభాగము పరమార్థమునకు దగ్గరగా నుండును మరికొంతభాగము పరమార్థమునకు దూరముగా నుండి మిక్కిలియు వ్యర్థముగా నుండును జ్ఞానమల్పమై తన మోహము నింద్యమై తానెవరినో మాచి వాఁ డొక గొప్పపురుషుఁ డని వాఁ డొక మహాకవి యని వాని ముందు సృష్టి పట్టదని భావించుట మిక్కిలియు మూఢమైన వ్యర్థత్వము. ఈ మూఢత్వము కొంత సృష్టిలో సహజముగా నున్నది, మరికొంత విద్యావ్యాప్తి లేకపోవుటవలనఁ గలుగుచున్నది. ఈ రెండు మూఢత్వములు కళాధరరావుస్నేహితుని యందు గలవు కళాధరుఁడు వానిచేత నీ పని జేయించి యింకొక పనిఁ జేయించలేఁడని కాదు అతఁడును కళాధరరావునుఁ గూర్చి యతని కవితాశక్తినిఁగూర్చియు మూఢుఁడుగానే సహజముగా మూఢుఁడుగాఁడు. అతఁడు కళాధరరావుతో నిట్లనెను. "గురుదేవా! (ఈ గురుదేవా యన్న శబ్దము మంచి చెలామణిలో నున్న శబ్దము, ఇది శాంతినికేతనములోఁ బుట్టి దేశమంతయు గుమ్మడిపాదువలె వ్యాపించినది. ఈ శబ్దమెట్లు పుట్టినదో కూడ విచారించరాకుండ నున్నది 'పితృదేవో భవ' 'మాతృదేవో భవ' 'ఆచార్యదేవో భవ' 'అతిథిదేవో భవ' అన్న వేదములోని మాటలు బహువ్రీహిసమాసములు. ఈ గురుదేవశబ్దము కర్మధారయసమాసము. చాల వంగదేశమునందుఁ బుట్టిన చిత్రవిచిత్రములైన సంస్కారములు దేశమునం దంతట వెఱ్ఱిగా నలముకొన్నవి అట్లే యిదియు వచ్చినది. ఇది సామాన్యముగా సంస్కృతభాషాజ్ఞానమే లేక మాతృభాషలలో లోతులు తెలియక పైపై పెలలు మేసి యింగ్లీషుభాషలో మునిగితేలిన, మునిగి తేలుటకన్న బూసికొని తిరిగెడువారి మనఃప్రవృత్తిలో రమ్యమై మృదుభావసమన్వితమై భక్తిప్రదర్శకలక్షణమై కనిపించు శబ్దము ఈ శిష్యునియందట్టి లక్షణములు సర్వము నున్నవి గాన గురుదేవా! యని పిలుచుట గురుశిష్యులిద్దరకు సరిపోయిన సంబంధము ఇది 'నమస్తే'వలెనంటుకొనిన చీడ. 'నమస్తే' యన్నది తోటయంతయుఁ బట్టినది. గురుదేవా! యన్నది కూరపాదులకుమాత్రమే) గురుదేవా! మీరు మహామేధావంతులు మీ యూహావైభవమే వేరు మీ బుద్ధిని సామాన్యప్రపంచకమందుకొనలేదు మీ యూహ సామాన్యులకుండు మనిన నెట్లుండును? కాని మనము జాగ్రత్తగా నుండవలయును. మీరు వసుంధరనుఁ గూర్చి యామెమతమునుఁ గూర్చి జాగ్రత్తగా మాటాడవలయును ఉద్యోగము లేక యైదారేండ్లు దేశమునుఁ బట్టి తిరిగితిరి ఇప్పటి కెదో యామె నెల కింత యని యిచ్చుచున్నది ఆ డబ్బంతయునుఁ దీసికొనిపోయి మీరు చీట్లపేకలోఁ బాడు చేయుదురన్నారు ఎప్పుడును మకిలిగుడ్డలను ధరింతురు ఆ డబ్బుతో గుడ్డలైనను కొనరు. పూటకూటింట నప్పు పెట్టితిరి ఆమెమతమునుగురించి మీ రిట్లు మాటాడుచున్నా రని తెలిసినచో నీ నాల్గు రాళ్లు కూడ రావు. అది యట్లుంచి మరల వసుంధరగొప్పఁదనము విజృంభించుచున్నది మీ కల్యాణఘట్టము పెద్ద వర్తకము కాఁగల సూచన లున్నవి. మీరు సులభముగా నెలకు రెండుమూడు వందలు సంపాదించవచ్చును, వ్యవహారము చెడిపోనీయకుఁడు" అనెను కళాధరుఁడు శిష్యుని యుపదేశమునకు మిక్కిలి సంతోషించెను. శిష్యుఁడు గురువుయొక్క ఖయాలీ తెలిసినవాఁడుగనుక గురువునకీ బోధ పరు లెవ్వరు లేనపుడు వాని గదిలోఁ జేసెను. కానిచోఁ గళాధరుఁడు "నాకు లెక్క యేమి? తెలిసినచోఁ దెలియనిమ్ము ఇట్టి యుద్యోగములు నెలకు లక్ష సంపాదింతును. ఇది యొక యుద్యోగమా? నా దర్జాకు, నా చదువునకు, నా తెలివితేటలకు నా పాండిత్యమున కిది యొక లెక్కయా? ఇదీ యొక జీతమా? ముండమునోవర్తి" యని విసలించెడివాఁడే విడలించకపోయినచోఁ బదిమందిలోఁ దన గౌరవ మెట్లు నిలచును? కాని శిష్యుఁ డిప్పుడు సరియయిన సమయము చూచి యుపదేశించెను గురువునకు నచ్చినది కళాధరుఁ డెంత యహంకారియో యంత నీచుఁడు. ఎంత దురుద్ధతుఁడో యంత పిరికివాఁడు ఎంత వాగ్వైభవము చేయునో యంత భయము గలవాఁడు. అతనిలో నొక్కటియే మహాగుణమున్నది మన మీ పనిఁ జేయవలయు నని నిశ్చయించుకొనినఁ జచ్చినను చేయఁడు. బ్రహ్మపట్టు పట్టును శిష్యుని యీ హితోపదేశమువలన నిజమే. ప్రస్తుత మిట్లున్నను మొదటమున దిచ్చటి యునికి లాభకారి కాఁగలదు. ఇచ్చటజరుగుసి కృతకదైవతసంవిధానము లన్నియు లోకప్రతారణమైనను స్వలాభముకొరకు మనము వానినిఁగూర్చి వ్యతిరేకముగా మాటాడరా దని యతఁడు నిశ్చయించుకొనెను, నిశ్చయించుకొని యిట్లనెను "నీవు చెప్పినది నిజమేనోయి శిష్యుఁడా! నాకు నెలకు రెండుమూడు వందలు వచ్చినచో నీ కల్యాణఘట్టములో నీకు నొక యుద్యోగ మిప్పింతును ఏబ్బే! నేను వసుంధరమ్మగారిని కాదనలేదు. ఆమె మహాయోగిని కాదన్నవాఁడు పురుగులుపడిపోవును ఆ యమ్మయొక్క మాటలు దేవిప్రసాదమువలననే వచ్చెను దివ్యవిషయములకు లోకము తార్కికముగా సమాధానము చెప్పెడు పద్ధతి యిట్లుండు నని యన్నానేకాని నేను వసుంధరమ్మను కాదన్నానా?" యనెను. శిష్యుఁడు పకాలున నవ్వి మీరు చండప్రచండులు యుగంధరునివంటివారు నా యెదుటనే యిట్లు మాటాడుచున్నారు! అనెను కళాధరుఁడు నెసకఁడు అతఁడు నవ్వక "నవ్వు కాదోయి! నిజముగానే చెప్పుచున్నాను మన మెదో గడుపక యిచటఁ జేరితిమి. చూచుచు, చూచుచు నన్నములో నిసుకఁ బోసికొందుమా ఏ మాట కా మాటయే. అచ్చట మహత్త్వ దనుటకు వీలు లేదు. లేనిచో భూషణమువంటివాఁడు దాసానుదాసుఁడు కాఁడు. ఆయన బోలెడంత చదువుకొన్నవాఁడు. ఆధునికపరిజ్ఞానము కలవాఁడు హరిజనస్త్రీని వివాహమాడినవాఁడు ఆధునికసంస్కారమతనియందు శిఖరప్రాయమై యున్న దన్న మాట. పైగా వసుంధర తనకంటెఁ జిన్నది ఏ పరిస్థితిఁ జూచినను భూషణము గౌరవింపదగినదిగా లేదు. అట్టి స్థితిలో నితఁ డట్లయ్యె ననగాఁ గొంత మహత్త్వ ముండితీరవలయును నా మనస్సు విచిత్రమైనది. ప్రతిదానికి వ్యతిరేకముగానే యూహించును ఇది నా దోషమేతప్ప వసుంధరదోషము కాదు మంచియో? చెడ్డయో? మన కెందుకు? పదిమంది బ్రతుకుట కిది మార్గమేకాని వేరు కాదుగదా? లోకములో నిదియే యన్న మాట యేమి సర్వమును మోసమే మేము రాజ్యము నేలుచున్నా మందురు. అది యంతయు మోసము గాదా? అధికారవాంఛ గల కొందరు చేసెడు కృత్రిమత్వమేకదా రాజ్య మన్నచో. ప్రజాసుఖము, ప్రజోపయోగము, మొదలైన మాటలు స్వపరవంచనాపరాకాష్ఠలు కొద్దిలో నిదియు న్యాయమే చూడు నేనును బ్రతుకుచున్నాను నలుగురు మంగలులు బ్రతుకుచున్నారు. ఒక విస్తలు చేసెడువాఁడు బ్రతుకుచున్నాఁడు. ఇది వృద్ధిపొందినచో గొన్నివందల సంసారములు బ్రతుకును లోకమున రాజ్యాంగ మెంత యవసరమో? యిట్టివియు నంత యవసరము రాచరికమువారు కొన్ని పరీక్షలిచ్చి, కొన్ని గుణములు కలవారికే యుద్యోగము లిత్తురు ఆ పరీక్షలయందు తీర్ణులు గానివారు, తాదృగ్గుణములు లేనివారు లోకమున నేనకువే లుందురు. వారంద రేమి కావలయును? కొందరట్టి సంస్థలలో బ్రతుకవచ్చును సర్వదేశసమష్టిబుద్ధితో విచారించినచో నాగరికదృష్ట్యా యిట్టి విచిత్రములును జరుగనే వలయును. ఇది కొందరకు జీవనోపాధి యగును

తరువాత మరల దినములు గడచుచున్నవి. భర్త్రుపేక్షాదము రాలేదు వామదేవుఁడు రాలేదు. ఉమాకాంతుఁడు ధనము తీసికొని వెడలిపోయెను. అతనికి వేయి రూకలిచ్చిన నాల్గు మూడు దినములలోఁ బదివేల రూకలు వచ్చెను ఖర్చుపెట్టిన కొలది ధనము వచ్చు నన్న ట్లనిపించినది. వసుంధరలో లోభగుణము కొంచెము వెనకఁబడినది. కళాధరుఁడు పూర్వమువలెఁ గాదు ఎప్పుడు నుదికిన వస్త్రములుధరించును. పరిశుభ్రముగా నుండును, గడ్డము మాయనీయఁడు పూర్వము తా నెప్పుడైన నొకసారి వచ్చెడువాఁడు. ఇప్పు డుభయసంధ్యలయందును వచ్చి చాలసే పుండును, కల్యాణఘట్టపు టాయవ్యయముల పట్టి వసుంధరకు వినిపించుచుండును. వసుంధర యొవరికైనను కొంచెము పనిఁ జెప్పినచో ముందు తానే పోయి యది చేయును. ఒకటి రెండు సార్లామె యడిగిన వస్తువులు తెచ్చి యామెచేతి కీయఁ బ్రయత్నించెను ఆమె పుచ్చుకొనలేదు అందు దీనిఁ గ్రిందనే పెట్టెను ఆమెయే వస్తువును చేతితో స్వీకరించదు. వసుంధరకు నూత్నమైన వివేకమొకటి యావిర్భవించెను ఈ తతంగము హఠాద్విచ్ఛిత్తి పొందెడిది కాదు. సరిగా నానాటి రాత్రియే వామదేవుఁడు వచ్చుటయు శారద మాటాడుటయు జరిగిన యీ రెం డద్భుతములు తనకు మరచి భవిష్యత్తున్న వనుటకుఁ బ్రబలదృష్టాంతము లయినవి. ధనము వెంటనే తెలివితేటలు పుట్టుకొనివచ్చును అతఁడుచేప్పెను శశి యోగిని యయినది. తనకుఁ బరిచర్య చేయువా రెవ్వరును లేరు రాధనుఁ దీసికొనిర మ్మని యతఁడు చెప్పెను ఆ స్త్రీ పోయిన పినతండ్రినిఁ బిలిపించు మని చెప్పెను. ఆ పినతండ్రిని నెందుకుఁ బిలిపింపవలయునో తెలియలేదు. ఒకనాడు ప్రొద్దు యయినతర్వాత వసుంధర నాగమణితోఁ జెప్పెను, రాధనుఁ దీసికొనివచ్చి నా దగ్గర నుంచుము ఇంక నా పిల్లకు నీకును సంబంధము లే దని నాగమణియు నది మహాభాగ్య మనుకొనెను దైవము మాట యటుండగా నిది ధనముతోఁగూడిన వ్యవహారము తన కూతు నిచట నుంచినచో నిస్సందేహముగ నది లాభకారి యగును. [illegible]

వారంభించును గాడిద కూసినను మాని వేయదు గాడిద కూయుట యనవసరము, బతిమాలుట బామాలుట నిష్ప్రయోజనము. తల్లి నాలు గుతికి తనదారిని తాను పోయి పండుకొనును ఆ యింటిలో దాని యేడ్పు మూలముగా నిద్దురపట్టినవా రెవ్వరును లేరు. కొందరి యిండ్లు రైలుస్టేషనునకు దగ్గరగా నుండును పగలు రాత్రులు రైళ్లు వచ్చుచుండును పోవుచుండును. అవిరి వదలుచుండును, కూయుచుండును. వారి యింటికి వెళ్లిన చుట్టము బాధపడునుగాని వారి కేమియు భయము లేదు. ఈ రాధ వదలినదే చాలు ననిపించెను నాగమణికి కాని కాకి పిల్ల కాకికి ముద్దు ఒక పిల్లవాఁ డింటిలోఁ బ్రాణము తీయును. వీని దుంప తెగ వీడు చావనైన చావ డని తల్లి వందసార్లు తిట్టును, తండ్రి పదిసార్లు కొట్టును, వాడు జబ్బునఁ బడినచో వారు మడేలు త్రొక్కుకొని చత్తురు. రాధబాధ వారు పడలేనిమాట సత్యమే వసుంధరకు దత్తత యీయవలసివచ్చినపుడు వారికిఁ గష్టము వేసినదియు సత్యము. శ్యామలాస్త్రీయింటిలో రాధ చొక్కా తొడుగుకొన్నది, యే పరికిణీ కట్టుకొన్నది, దాని తల చీకిరిబాకిరిగా నున్నదా? లేదా అనునట్టి శ్రద్ధ యెన్నఁడును లేదు. ఈ రాధ వసుంధరదగ్గరకు వచ్చినది దానికి రోజును తల దువ్వవలయును. నీళ్లు పోయవలయును. వారాని కొకసారి తలంటి పోయవలయును దానికిఁ బరికిణీలు కావలయును, చొక్కాలు కావలయును. ఇంకవర కింటిలో వంట లేదు రాధ మువ్వేళ్లలు భోజనము చేయవలయును ఇంక కొమాటము పెరిగినది వేరే యొక పాక వేసిరి వంటకత్తెనుఁ గుదిర్చిరి. రాధకు సర్వోపచారములును చేయవలయును


వసుంధర కొక యూహ తోచెను. ఒక దేవతార్చన పెట్టవలయును పూజలు ప్రారంభింపవలయును జనముల కొకరకముగా లేదు దీనితో దేవతార్చనయు పూజలు పూజ చేయుంచు బ్రాహ్మణుడు; వంటకత్తె యెట్లు నున్నది పూటపూటకుఁ బ్రసాదములు, సాగినవి ప్రతి ఏకాదశులు, ద్వాదశులు, పర్వదినములు, పక్షుపక్షము వచ్చుచు నే యుండును [illegible] ముగా నా దినములలో పూజ లెక్కువ యయ్యెను నియమము లెక్కువ యయ్యెను భక్తుల సంఖ్య యెక్కువ యయ్యెను రాజసి యెక్కువ యయ్యెను దేవతాదర్శనమునకు రక్తహస్తములతో రాగూడదు కదా? తరువాత రెండు నెలలు కడచునప్పటికి నచట పురాణములు చెప్పుటయో, యెవరో యుపన్యాసము లిచ్చుటయో, జరుగుట యారంభించెను. ఒక హరికథ కూడఁ జెప్పిరి.

ధీరతటితో నాపుటయా? ఇంకను వృద్ధిఁజేయుటయా? వృద్ధి యెట్లు చేయవలయును? బాల్యగ్రస్తులే వచ్చుచునే యున్నారు; కొందరకు నయము మగుచునే [illegible]


రూపాయ విలువ తగ్గింపువల్ల వాచీల ధరలు 50% పెరిగినవి, కాని మేము పాతధరలలో సగంకంటె తక్కువ ధరలకు యింకను యిస్తున్నాము గొప్పరకం లివర్ మెషిన్, స్విస్ తయారు, టైం సరిగా చూపును 3 ఏళ్ల గ్యారంటి

662. Size 9¾″ 663. Size 10½″



స్టెయిన్‌లెస్ స్టీల్ కేసు రు 22/- రేడియం రు 25/- ఫ్లాట్ షేప్ సెంటర్ సెకండ్ రు 20/ ఈ రేడియం రు 22/ అలారంటైంపీసు 4″ డయల్ రు 18/- సుపీరియర్ 5″ డయల్ రు 16/- రిపీటర్ రు 18/- పోస్టేజి వేరు 3 వాచీలకు 12½% కమిషను స్టాకు మితంగా వున్నది

PIONEER WATCH CO, Post Box No 11428, Calcutta




## కవిసమ్రాట్:

# శ్రీ విశ్వనాథ సత్యనారాయణ


...ఛాత్రనుగుణులకు స్వాతిశేకివలెఁ జిత్రించుటయుఁ గాలానుగుణ్యమైన . శేతపవ్యావసాయము. బ్రాహ్మణేతరులైన మహాయోగులను బ్రాహ్మణులే యెక్కువ గౌరవించుట లోకమునందుఁ గన్పించుచున్నది. మరియు శేషు వసుంధర వద్ద నుండెను. వసుంధర యొక్క బంధువులందరు వసుంధరనుకంటె శేషునే యెక్కువగా గౌరవభావముతోఁ జూచుచుండిరి. ఇతరులు శేషుకంటె వసుంధర నెక్కువ గౌరవించుచుండిరి. దీనినిఁ బట్టి తెలిసికొనవచ్చును.

తరువాత దేవతాపీఠము సర్వథా విజృంభించెను. వసుంధరకుఁ బొడచూపిన వివేకము పదిముఖముల విజృంభించెను. భర్త్ర సిగాచము "నీ యాస్తిపోయిన పినతండ్రినిఁ బిలిపించుము" అనెను. ఎందుకుఁ బిలిపించుమనెనో వసుంధరకుఁ దెలిసినట్లుండెను. ఆయన నొకరోజునఁ బిలిపించెను. ఆయన వచ్చి స్లైడువరకుఁ దా నందుకొఁ బిలిపించితి వని యామెకుఁ దెలియదు.

అది దేవతామాహాత్మ్యమై యుండును. ఆరు నిలువుల మేర త్రవ్వవరకు తెలిసోడె త్రాచులు మిలమిల మెరసినట్లు బిలబిల జలము కొబ్బరినీళ్లవలె జలయూరివచ్చెను. మంచె దింపనక్కరలేదు. ఒరలు పెట్టనక్కరలేదు. ఊరకే యిటుక రాతితోఁ జుట్టు నొంటిరాతిగోడ కట్టిన సరిపోయెను. "హా! శాస్త్రిగారూ! తోట, వేయింతురా?" యని పలుమంచి యడిగిరి. ఆయన 'నేను త్రవ్వించినది నూయి. బావి కాదని సమాధానము చెప్పెను. కొందరు నవ్విరి. ఆయన పరాచకమాడుచున్నాఁడనుకొనిరి. ఆయన యెప్పుడు నబద్ధము చెప్పడు.' "నుతజల పూరితంబులగు నూతులు నూరిటికంటె సూనృతవ్రత యొక బావి మేలు. మరి బావులు నూరిటికంటె నొక్క సత్క్రతువది మేలు, తత్క్రతుశతంబుకంటె సుతుండు మేలు, తత్సుతశతకమ్ముకంటె నొక సూనృతవాక్యము మేలు చూడఁగన్" అన్న నన్నయ్యగారి పాసగాఁ దెలిసిన...

...బట్టుకొని పోరాడెను. కళాధరుడు వినలేదు. అక్కడ దేవతయు లేదు. దేవాలయము లేదు. ప్రసాదము లేదు. యోగము లేదు. అది యంతయు నొక భోగభూమి, యని కళాధరుఁడు మొండిపట్టుపట్టెను. వారి యిద్దరినడుమ నది యొక పెనగులాట. ఆమె దైవభావము కలది. ఇతఁడు మానుషభావము కలవాఁడు. జీవికకోసము వారి ననుసరించుచుంటి ననను. నిజానకు జీవిక కేమియు భంగము లేదు. అతని జీతమప్పుడు నిప్పుడు సెబడియేకాని యతఁడు పేయుచున్న చివురాకులు కట్టలుకట్టలుగా నుండెను. చెక్కించక్షళ్యాణఘట్ట మతనికి సర్వదంబాలా నయినాను. దానిమీఁద వంద రెండువందల రూక లతనికిఁ గన్పించును. విస్తల వర్తకము బలిసినది. కాని యెక్కడి దక్కడ వారతి...

...ఆపద కలిగినచో... గర్వము శ్లథమై... ప్రపంచకముతోఁ... మగుచున్న దను భా... జా వి తనకు బ్ర... ధము వదలలే దని... మహాకార్యము త... కృత్యము తన యా... దనము ప్రదర్శింప... వులను కోరును. ... లాది ధనము సము... బంధువు లాశ్రిత... బతొకలుగా. వలం... ఆ మువ్వ లేరే?




## రొమ్ముపడిశెము, రాత్రిదగ్గు ఇతర రొమ్ము, ఊపిరితిత్తుల వ్యాధులకు విూకు పెప్స్ కావాలి

రుచికరమైన పెప్స్ బిళ్ళ యొకటి సేవించండి. అది కరగుచుండగా వెలువడిన ఓషధీ సారములు నిశ్వాసతో మీ ఊపిరితిత్తుల లోనికి పోయి శీఘ్రముగ, అమోఘముగ పనిచేయును. పెప్స్ దగ్గు నాపును. మంటకలిగిన పొరలను శమన పరచి నయము చేయును. కఫమును పలుచబరచును. రక్తము గడ్డగట్టుట నివారించును.



పెప్స్ సారం శ్వాసకోశం చేరువిధం నిరూపించేచిత్రం.





# PEPS


పెప్స్ విషనివారక గొంతుక, రొమ్ముబిళ్లలు.

గొంతు, రొమ్ము, శ్వాసకోశవ్యాధులకు అమోఘచికిత్స.

ఏజంట్లు: మెసర్స్ దాదా అండ్ కో., నైనియప్ప నాయక్ వీధి, మద్రాసు.




మద్రాసు ఏజంట్లు:- కార్ అండ్ కో, 2 తంబుచెట్టి వీధి, మద్రాసు 1.
మద్రాసు స్టాకిస్టులు:- ఎం. సి. దలాల్, 100, నైనియప్పనాయక్ వీధి, జి.టి. మద్రాసు.





కవిసమ్రాట్:
శ్రీ విశ్వనాథ సత్యనారాయణ

౨౩


పూర్వము వసుంధర గది వదలిపెట్టి పోయెడిది కాదు. ఇప్పుడు వసుంధర గదిలో నెప్పు డుండునో తెలిసికొనుటయే కష్టము. ఆమె కెప్పుడు నెదో పనియే. భక్తులకు పోయి దర్శన మీయవలయును. వ్యాధిగ్రస్తుల యిండ్లకుఁ బోయి వారినిఁ బరామర్శింపవలయును. కొండమీఁది దేవాలయనిర్మాణము పోయి చూచుచుండవలయును. పినతండ్రి హరశాస్త్రి చూపెంచుచున్న లెక్కలు పరిశీలనచేయవలయును. శశాధరరావును సింగరు వేలును బహుకార్యములయందు నియోగించుచుండవలయును. దేవతాసంప్రోక్షణదినములు దినదినము దగ్గరకు వచ్చినకొలఁది నామె కూపిరి తీసికొనుటకు వీలు లేకుండెను. ఇట్టుండఁగా నూతన దేవాలయములోఁ బ్రతిష్ఠింపవలసిన విగ్రహ మెదియో తెలియలేదు. ఆమె యుద్దేశ్యము త్రిపురసుందరినిఁ బ్రతిష్ఠించవలయు నని. హరశాస్త్రి వేణుగోపాల స్వామినిఁ బ్రతిష్ఠించవలయు నని. కాలము గడచినకొలఁది వసుంధరకు శశిమీఁద మహాగౌరవ మేర్పడెను. తన యీ దేవతాయతన సౌభాగ్య మంతయు శశి హేతుక మని తెలిసికొనెను. అసంప్రజ్ఞాతసమాధినిష్ఠురాలయిన శశియొక్క చైతన్యమహత్త్వపరివ్యాప్తమయిన పరిసరాకాశపరివర్తితపవిత్రమహో ద్యుమధురపావనపరిభ్రమణపరిణతమై యాయాతజనుల వ్యాధు లుపశమించుచున్నవి. తాను పరమసామాన్యురాలు. తనకు విశేషణముగా పరమశబ్దము కూడఁ జాలన ట్లున్నది. దినదిన మామె మనస్సు భోగాయత్తి మసుచున్నది. అది యట్లుంచి యీ శశి గిరిశిఖరస్థితదేవాలయమునందు వేరే యామెకొరకు నిర్మింపఁబడిన యాశ్రమమునకు బయలుదేరి వచ్చునా? శశి యీ సమాధిస్థితురాలై సుమారు రెండేండ్లు కావచ్చినది. ఆమె మడచిన కాలు తీయలేదు. ఆమె కట్టిన చీర మాయలేదు. ఆమె తీసిన పాపట చెదరలేదు. ఆమె యెప్పుడో తన కిష్టమువచ్చినప్పుడు కన్ను విప్పి చూచుచుండెను. ఎప్పుడు తెరచునో మరల నెప్పుడు మూయునో యెవ్వరికినిఁ దెలియదు. ఆమెను పలుకరించుట కెవ్వరునుఁ బ్రయత్నము చేయలేదు. రాధ యెప్పుడును శశిని వదలి యుండదు. రాధ వసుంధర కడకు వచ్చి యెఱ్ఱన మయ్యెను. రాధ యిప్పుడు యౌవనప్రథమమున నుండెను. ఆమె సహజముగా మిక్కిలి యల్లరిపిల్ల. ఈ సంవత్సరమున్నర యామెలీలావిశేషములు నామెచిలిపితనము నామెకు వసుంధరయందు గల చనవు వసుంధరమీఁద నామెయధికారము చూచెడివారి కచ్చెరువు గొలిపినవి. ఆమె శశాధరరావు నేడిపించెడి యేడిపింపునకుఁ గళాధరరావే కానిచో నిచటనుండి లేచిపోయెడివాఁడు. కాని కళాధరునిలో నొద్దు లెప్పుడు నుబికిపోని కట్టలు త్రెంచని శృంగారరసప్రవాహ ముండును. ఆ శృంగారరసప్రవాహమునకుఁ గాలువ లి ట్లుండు నని చెప్పుటకు వీలు లేదు. ఆ వైపుగాఁ గాలువ త్రవ్వవలయు ననుకొనుటయేగాని త్రవ్వబడుటలేదు సరి గదా? త్రవ్వుటకుఁ బ్రయత్నము గూడ లేదు. ఆ కాలువ యతని మనసులో నూహామాత్రపర్యవసితమై యుండిపోవును. ఈ యూహాకాలువలు రాధ వచ్చుటతో మూడయినవి. మొదటి రెండును వసుంధరాశశిసంబంధములు. అటేఁడు వసుంధరవంక నిశ్చలముగాఁ జూచును. వసుంధర యీ నిశ్చలములయిన దృష్టులు భక్తిభావసమ్మిళితము లనుకొనును. శశియొక్క పరిపుష్టమయిన యవయవములు యౌవనభావప్రకోపహేతువులుగా నుండెను. సానడిలో నెవ్వరు లేనప్పు డామె శరీరావయవములను జూచుచు నిలుచుండును. సర్వచైతన్యమయి యయిన యామె కీ భావము తెలియునో లేదో? తెలియదనుట శాస్త్రోపచారము. తెలిసియూరకుండె ననుట సమంజసముగాని లోకనియమశీలచైతన్యరేఖ యనవలసివచ్చునా. ఈరీతిగా శశివసుంధరలయందు స్వస్థమై స్థైర్యముచేయుటకు, స్థైర్యమునకే శక్తి చాలకుండపోయిన యతని యీ శృంగారభావము రాధయందుఁ గొంచెము ప్రవర్తింపఁబడ నారంభించెను. అవివాహితమున్మఖవృత్తాంతయై బాలిక యయిన రాధయందతఁడు సెరపు కొన్ని విలాసములు పసిపిల్లయందు ముద్దు చూపించునట్లుగా నను మీయమానములై యలి ... పట్టి లాగుట, బుగ్గ గిల్లుట, ... కొని పోవుట మొదలైనవి యతఁడుయందు కోసములుగాఁ గన్పించలేదు. కాని యవి కళాధరునకు లవకే ... లయ్యెను. ... ఎవరయినను తనయందు గోరంత చనవు తీసికొనినచో వారియం దామె కొండంత చనవుఁ దీసికొనును. ... కిటికీ పట్టుకొని ... పట్టుకొని ... నెప్పుడు లాగుట చేసినచో యామె ... మొక్కలు పట్టుకొని ... అతఁడు కూర్చుండే ... మంచినీళ్లు ... ములలోఁ గాగితములు చుట్టి ... వానినిఁ జలియమంచి ... కిటికి మొక్కలకు ... తెచ్చి ... వానినిఁ ... అతఁడు ...


"ప్రభాత్"
లాంతర్లు, వత్తులు
అడగండి





ప్రభాత్ ప్రాడక్ట్సు కంపెనీ,
నోబుల్ ఛేంబర్సు, ఫోర్టు,
బొంబాయి.

నూతన శక్తి
నిస్తుంది



ఉష్ణ ప్రదేశాలలో మీకు నిస్సత్తువగా ఉన్నట్లనిపిస్తే వాటర్‌బరీస్ కాంపౌండ్ సేవించి చూడండి. ఇది కాడ్ లివర్ ఆయిల్ యొక్క పుష్టికరమైన గుణాలతో బాటు శరీర స్థితిని చక్కబరిచే ఇతర ద్రవ్య పారములు కూడ కలిగి ఉంది. సేవించ టానికి రుచిగా ఉంటుంది.

వాటర్ బరీస్
కాంపౌండ్



# స్వర్గానికి నిచ్చెనలు

## కవిసమ్రాట్: శ్రీ విశ్వనాథ సత్యనారాయణ

౨౮

భర్తృపిశాచము వదలిపోయినతర్వాత వసుంధర కొక ధైర్యము వచ్చెను. అతఁడె ట్లనుకొనెనో సరిగాఁ దా నప్డే చేసెనా? తాను బుద్ధిమంతురాలే. ధనము కనిపించవలయునుగాని తెలివితేటలు వాని యంతట నవియే పుట్టును. ఒక పరిస్థితి తదనురూపమయిన విజ్ఞానమును సర్వజను లకుఁ గలుగఁజేయును. నీకు చదువు లేకు సంస్య లేదు. నీకు రాజ్యాధికారము చేతి లోనికి వచ్చినది. క్రిందఁబడి మీఁదఁబడి పదియేండ్లలో గొప్ప శాసకుఁడ వనిపించు కొనవచ్చును. ఇట్లయినవారు సృష్టిలోఁ జాలమంది యుందురు. పరమార్థమయిన విషయము చేయఁగలవా? లేదా? యన్నది ప్రశ్నగాని లోకములో నున్న యనేక విధములలో నేనోయొకవిధముగాఁ బ్రవ ర్తించలే దనుట యెచ్చట నున్నది? ఒక కృతకమార్గమున లోకప్రతారణ మారం భింపఁబడినది. దానికి వసుంధర యేమి కారణము? ఆ భూతము పట్టుకొని యింత దూరము తెచ్చినది. ఆ భూతము వసుం ధర నిట్టి పెద్దత్రోవ నెందుకుఁ బట్టించెను? ఆమె యసన్మార్గమునఁ బోవు చున్న దనియు సన్మార్గము నామె పట్టించవలయు ననియు, భర్తృభూత మూహచేసెను. సద సన్నిర్ణయము, వ్యక్తుల యూహలనుబట్టి మారుచుండును. భోగినీకులసంపర్కము దోషభూయిష్ట మనియు పరస్త్రీ సంప ర్కము పురుషశృంగారమనియు భావించు వా రున్నారు. జారత్వము తప్పనియు ధన విషయమున నెంత వంచనచేసినను తప్పు లేదనియు ననుకొనెడివా రున్నారు. ఈ లోకమునందు సదసత్తు లవిరళముగా మిశ్రిత ములై యుండును. ఒకఁడు దాత, జాలి గుండెవాఁడు, పరుఁడు దీన దశలో నుండఁగా జూచి యోర్వలేఁడు. తా నప్పు చేసి యయినను సరే తెచ్చి దీనులకు సాహాయ్యపడును. అతఁడే స్త్రీ విషయ మునఁ గుతిలుఁడు. తా నెవనికి కుపకారము చేయునో వాని స్త్రీయందే వంచనామార్గ మున గాఢకాముఁ డగును. మఱియుఁ గొందరు తమ విషయమున వంచింతురు. పరులకు సాహాయ్యము చేయుటకుఁ బరు లను వంచింతురు. ఇంత విభిన్నమయిన యీ లోకమున నిది న్యాయ్య మిది యన్యాయ్య మని చెప్పుటకే వీలులేదేమో? బ్రతికియున్నవా రగుటకు వసుంధర మరల వివాహమాడి సుఖపడుచున్న దను కొనుచుండఁగా భర్తృభూత మామె చెడి పోయిన దనుకొనుట యేమి? తా నిప్పు డామెను బాగుచేసిన దా నేమి? ఇదియొక కితవమార్గమున నామెను ప్రవర్తింపఁజేయు చుండెను. ఆమెను పురుషభావమునుండి మరలించి యశేస్సు, గౌరవము, పదిమంది చెప్పికొనుట, యొక సంప్రదాయము యథ కారణిగా నుండుట మొదలయిన భావము లం దామెను స్థాపించెను. దానికంటె నిది నయమా? ఎవఁడు చెప్పగలఁడు? ఒక స్త్రీ పురుషసంబంధమయినదే కామము గాదు. లోకక్షేమంతయు కామమే. కామమో? అర్థమో? ధర్మానుబంధులు కానిచో నవి హేతువులే యగును. ఆమె కామము ధర్మానుబంధి కావని భర్తృభూత మామె నటనుండి తొలఁగించి ధర్మానుబంధికాని యర్థభావమున దామె మనస్సు చొప్పిం చెను. దేనియందయినను బహుగుణములను చూపింపవచ్చును. వసుంధరనుబట్టి పది మంది జీవులు బ్రతుకుచున్నారు. దేవతా రాధన జరుగుచున్నది. భగవద్భక్తికి భగ వద్విషయమునకు నిది ప్రచారభూమిగా నేర్పడినది. ఈ గుణము లిచ్చట నేర్పడి నవి. దీని సమారంభము కృతక మయినను నష్టము లేదు. అని యనవచ్చును. ఐహికత్వ ములు పరిణామకమనీయతచేత సమర్థింపఁ బడుట నీతిమార్గము కావచ్చును, నిర్మల మార్గము కాదు. అట్లేని యామె పునర్వివా హమునందునను బహుగుణములు చూపింప వచ్చును. ఆమె యిల్లాలయి సంఘమున స్థానము పొందెను. బాల్యమునందు భర్తృక యయిన శోచ్యావస్థ తొలఁగెను. సంతాన వతి యగును. కొందఱు నీవు లామె గర్భ మునఁ బ్రభవింతురు. ఇది సృష్టికి మూల భూతమయిన విషయము. ఇట్లు కొన్ని యుహోపోహలవిషయమునుసంధానము చేసి గుణ ములు ప్రదర్శింపవచ్చును.

వీని యన్నిటియందును వివేకహీనులకు నిజము లభికవివేకవంతులకు కావచ్చును. తన కంటె తన భర్తృభూతము వివేకాశాలినుడు. అతఁ డూహించినట్లే తా నూహించినచోఁ దాను నిస్సంశయముగా వివేకవతి. సంవ త్సరమున్నరగాఁ దన వివేకమునందుఁ దనకుఁ బ్రత్యయము వృద్ధిపొందుచున్నది. ఇప్పుడు భర్త చెప్పిన మాటలనుబట్టి స్థితి మర్యాద. కాని యతఁడు పొందినవి దేవాలయములో ప్రతిష్ఠించఁదలఁచిన దేవత బాలాత్రిపురసుందరి కాదు. వేణుగోపాల స్వామిని స్థాపించు మని చెప్పినదేమి? తన విశదీకరించెను [illegible]

ఉద్దీపనకారణము గలిగినంతనే బహిర్గతము లగుచుండును. ఒకనియం దిది సముజ్జృం భించుటకుఁ బరిస్థితు లనుకూలపడునో వాఁడు పౌరుషవంతుఁడు. వాఁడు సూరుఁడు. వాఁడు వీరుఁడు. ఒకనియం దిది పాడ చూపుటకే వీలు లేదు. ఒకనియం దిది ప్రబుద్ధములయి వెంటనే మాడిపోవును. మరి యొకనియందు కొంత విజృంభించి యప్పటికి వ్యతిరేకపరిస్థితు లేర్పడి వానికి భంగము పాటు చెచ్చును. ఈ యహంకారగర్వ రేఖలకు బీజవాకేవ మనుమది యెన్నఁడును లేదు. అవి సుద్యుధర్మాలయుఁలు. వాని మూల ములు సృష్టియందే యున్నవి. సృష్టి నశించినప్పుడే యవి నశించును. ఈ గర్వా హంకారముల వినాశము భగవత్సంబంధి, మోక్షసంబంధి. వానియొక్క విజృంభణ కొన్ని సత్ఫలితములకు హేతు వయినను మోక్షసంబంధి కాదు, దైవసంబంధి కాదు. తా నన్నది, పరుఁడు కాదనుటయా? అన్నదియే ప్రథమాహంకారాంకురము. దీనిలోనుండి మాత్సర్యము. ఆ మాత్సర్య మెంత చమత్కారమయినది! భర్తృపిశా చము హరిశాస్త్రియు, రాధయు చెప్పె నట్లు తనను ప్రవర్తించు మని చెప్పెను. వసుంధర కప్పుడే మనస్సులో నా రిద్దరి యెడ నొక మాత్సర్యరేఖ సముద్భవిం చెను. హరిశాస్త్రి యెవరు? తనకుఁ దన తండ్రి కావచ్చును, కాని తినుటకుఁ దిండి లేక యల్లాడుచున్నాఁడు. తాను తీసికొని వచ్చి వానిని బాగ చేసెను. తనకు దయ పుట్టనిచో నతఁ డెలాగుండునో యని యెవ్వ వలయును. అతని యాహా తన యాహా కంటె భద్రమా? రాధయ యెంత? తన వయ సెంత? రాధ చెప్పినట్లు తాను విన వలయునా? నాగమణి తన భక్తురాలు. తన వల్ల తృణమో పణమో లాభించు నన్న యాశతో రాధ నిచ్చట నట్టిపెట్టెను. ఇచటకు రాకముందు రాధ యింటినిండ గుడ్డ నెరుఁగదు. పాపటలో వ్రేలెడు నూనె యెరుఁగదు. ఇచటికి వచ్చినది మొదలు దాని పని యాగర్భశ్రీమంతురాలి వలె నున్నది. ముక్కుపచ్చలారని రాధ తన యాస్తి నిలువఁబెట్టుకొనలేనివాఁడు. హరి శాస్త్రి. వీరిద్దరి యూహలు భద్రములు, తన యూహ యభద్రమునా? లెస్సగా చెప్పినాఁడు. మంచి బుద్ధిశాలి. బుద్ధి యను నది శరీరసంబంధి. అశరీకికి బుద్ధి యేమి? ఆస లితఁ డెవ్వఁడు? అతఁ డెట్లుండును? అతని మాటలు తనకు వినిపించుటు పరు లకు విన్పించునా? ఆలోచించినచో నా తొలుతటి దినములలో నుమాకాంతుడు తన మాటలే వినెనుగాని యీ శిశాచముమాటలు వినలేదు. శిశికి గూడ వినిపించలేదు. శిశికి వాని మాటలు తా నువదించెను. తానే యేల వినవలయును? తనకే యేల వినఁబడ వలయును? ఇది యంతయు దన మనస్సు కల్పించుకొన్న యొక భ్రాంతియేమో? తా నొక యున్మత్తురాలేమో? ఉన్మాదము చిత్రచిత్రములుగా నుండును. ఏదో యొక్క విషయమున మనసు చెదరి దానికి సంబం ధించిన మాటలు, చేతలు, వికృతములుగా నుండి తక్కిన పర్యాలోకనాపారములు ప్రవర్తనయు బుజువుగానే యుండును. ఇది యొక విషయోన్మాదము. మూర్ఛ రోగము పున్నమవ్యున్నుకే వచ్చును. ఉన్మాదము కూడ పూర్ణిమనాఁడే వృద్ధి పొందును. తక్కిన సమయములందు నా రోగి మంచివాఁడు. ఈ యున్మాద మను వ్యాధి యొక విషయమునకు నొక చోటను ముడి పెట్టుకొని యుండును. మనస్సు, కాలము, విషయము, ఈ మూడింటికిని గలిగిన యొక విపరీతపు సమ్మిళిత మున్మాదము. మనస్సు కొలుకుపడుఁ దగిలి చెదరిపోవును. విష యమునందు చెదరి విశ్లేష మగును. ఇట్లే లేనియెడ్ల మనస్సు మామకొంతున్న ప్పుడిది విశ్లేష మయ్యెను. ఎందుకుఁ గావలయును? తనని సంప్రదాయవిషయమున సంతము. తన తండ్రి కర్మమైనది. విస్సాయకుడు. [illegible] యేవో యతీతకాలికమయిన విజ్ఞాన తారతమ్యములు గలదు. అనుభవ పరిజ్ఞానముచేత దానికి స్వతంత్రత్వయున యూహాబలము తన యింట విజృంభించెను. అంతిస్పుదు జాగ్రత్తపడవలెను. బహుస్సు [illegible]

దానికి వ్యక్తికృతి తన వాగింద్రియముగా నెంచెను. తన మాటలు నోటివెంట వచ్చు ను. వాని మాటలు మనసునందు ధ్వనించును. ఇది నిజముగా నొక యున్మాదావస్థ. అందు చేత భర్తృపిశాచము లేదు. తా నత నినిగూర్చి భయపడవలసిన యవసరము లేదు. వృథాగా తాను భయపడి తన భర్త యయిన యుమాకాంతునుఁ బరిత్య జించెను.

వసుంధర మరల పూజాస్థలమునకు నచ్చెను. అచట నుమాకాంతుఁడు కన్పిం చెను. అతఁ డప్పుడే యూరినుండి వచ్చెను. అతనివెంట ముప్పురు స్త్రీ లుండిరి. నలు పురి మొగములు ప్రయాణపు బడలికతో నిండి ధూళిధూసరితములై వలితములైన శిరో జములు తైలాపేతములయి యంచలను లున్న కోకలను ధరించిన వస్త్రములు మలి నములయి వలవురము విచిత్రముగాఁ గన్పిం చిరి. ఈ వచ్చిన యుమాకాంతుఁడు తా నొంటరిగా వచ్చి మేడమీఁదికే వచ్చినచో వసుంధర యతనినిఁ బోయి కౌగలించుకొనె డిది. తమ గండేండ్ల యీ యెనబాటు తనకు దుర్భర మయ్యె నని చెప్పివేసెడిది. అప్పు డేమి చేసెడిదో? అతఁడు పది మంది యున్నచోటఁ గన్పించెను. దేవతా పీఠమువద్దఁ గన్పించెను. మరియు నిం కెవ్వరితో ముప్పురు స్త్రీ లున్నారు. వారిలో నొకయామె నిరకళ వృద్ధ. కొంత వయసుదాఁటినది. తక్కిన యిద్దరు సభర్తృ కలవలె నున్నారు. అందులోఁ బెద్ద యామెకుఁ బాతిక ముప్పది యేండ్ల నడుము నుండవచ్చును. రెండవయామె యిరువది యేండ్లలోపుది. ఆమెపేరు నిర్మల. ముప్పది యేండ్ల స్త్రీపేరు రంగమ్మ. వయస్సు మీరిన విధవరాలి పేరు కామాక్షి.

వసుంధర యుమాకాంతునిఁ జూచు చునే కనులనుండి ప్రాణములవదిలిపెట్టెను. ఆ ప్రాణములు వదలిపెట్టఁబడుట విస్పష్ట ముగాఁ గ్రహించినవాఁ డుమాకాంతుఁడు కాఁడు. కళాధరుఁడు. వసుంధర నావెన్నళ్ళతో కనుగొనవలెనుండనే పోయి స్నానముచేసి భోజనము సేయుఁ డని చెప్పె. వారినిఁ బరి చారకుల కప్పగించెను. ఉమాకాంతున కొక్క సంగతియే తెలిసెను. తా నేది భయపడుచుండెనచో యది జరుగలేదు. తన వచ్చుట వసుంధర కభిమతముగానే యున్నది. అభిమతమే కాదు, అనుకూల ముగాఁ గూడ నున్నట్లున్నది. తాను వసుం ధరవద్ద వేయి రూకలు తీసికొనిపెట్టి యేణ్ణకమయినది. ఆమె తనకు జాబు వ్రాయలేదు. తా నామెకు వ్రాయలేదు. ఆ వేయి రూకలు తాను పుచ్చుకొన్న దానికి ప్రతిఫలముగా తా నొక పత్రిక పెట్టి వసుంధరయొక్క యీ దేవాలయ లక్షణములను ప్రచారము చేయవలయును. ఇది నియమము. తాను రాజే ద్బ్రూ చేయ లేదు. వసుంధరకు గోపము వచ్చియుండు నమకొనెను. కాని వసుంధర మొగములో గోపము కనుపించలేదు సరికదా! ప్రసన్న తయే యున్నది. ప్రసన్నతయే కాదు. దానికి మించి యేదో యొక భావము గండ్లోకుఁ బూర్వము తనకుఁ బరిచిత మయిన యొక సౌకుమార్యము వసుంధరా నేత్రాంతములయందుఁ దోఁచిన ట్లున్నది. ఆ భావమును మనస్సులో స్పృశించుటకుఁ గూడ నుమాకాంత మిచ్చగించలేదు. ఆమె దేవతామూర్తి. ఆమెయం దట్టి యూహా శంకించుట యుపచారము. అనాటి రాత్రి పినములు పరుపుమయ ప్రశ్రయముగా విసుగు నడ తన కా ధన మిచ్చెడిదే కాదు. ఆ మహర్షి యెవరో వచ్చెను. తన కా ధనము నిమ్మని చెప్పె వసిపోయెను. అది యొక మహాద్భుతమయిన సన్నివేశము. నాటి నుండి యుమాకాంతుఁడు వసుంధరా విష యమున మనస్సును మార్చుకొనెను. తమ్ముడ్రావలము వసుంధర తన భార్యా యయ కానెను, ఆ కాళరాత్రి యేమి? అద్భుతము వచ్చి మేమి? ఆ యనిపిపాత మేమి? మేడ మెల్లు పగిలిపోయి పరల యుత్పాత్రికిగ సందుదు యేమి? ఆ వచ్చిన మహర్షి యెవరు? అతఁ డెంత వర్చస్సుతో [illegible] వచ్చెను? మరల నెచ్చటికిఁ బోయెను? [illegible] ముద్రితము లయ్యెను. అతఁడు సింగపెనెలు కలె, ధూమములతోపాటు వాసనలను [illegible] వాఁడు కొరఁదను గంటనెను. [illegible]

యమను. వానిమాట యటుంచి యతీంద్రియ ములయిన విషయములే లే వనును. రెండవ కారణము వానికి సంసారపు తగులుబా టెక్కువ. అతని కున్న సాంసారికమయిన చిక్కులు వాని మనస్సును నిశ్చలముగా నొకచోటఁ దగుల్కొననీయవు. మూఁడవది యతని కప్పటి కా వేయి రూకలు దొర కుటచే గలిగిన సంతోషము తదితరపన్ని వేశములచే గలిగిన యద్భుతభావమును తక్కువపరచెడిది.

వేయి రూపాయలు కనిపించుట యేతా దృశమహాద్భుతభావమును తిరోహితము చేయఁగలుగునా? యన్న ప్రశ్న పుట్టినచో నా వేయి రూపాయలు కావలసిన పరిస్థితి యెట్టిదో తెలిసినచో జెలియఁగలదు. ఉమా కాంతరావుభార్య రంగమ్మ. నిర్మల మేన కోడలు. కామాక్షి పెండ్లిచేసిన మేనత్త కూఁతురు. కామాక్షికి చిన్నప్పుడే భర్త పోయెను. కామాక్షి తండ్రి సంపన్న గృహస్థు. ఆయన కిద్దరు కుమారులు. కూతురు కామాక్షి. పెద్దకొడుకు మేధావుఁడు. అత నికి ధనవంతుల యింటి బిడ్డను దెచ్చి పెండ్లి చేసెను. అవియ్యంకుఁడు యుగంధరుఁడు, తిమ్మరుసు. అతని తెలివితేటలయొక్క దెబ్బతినినవాఁడు వారి గ్రామములో లేఁడు. ఊరిలో నున్న సర్వజనులు పారికట్టులు కవ్వులు, విక్రయపు దస్తావేజులు, ప్రామి సరీనోట్లు, తనఖాదస్తావేజులు, భోగుబండా కవుల్ల కాగితాలు సర్వము నా వియ్యం కుని యనువ పెట్టెలోనఁనే యుండును. ఆ కాగితములలో నేమి వ్రాయబడినదో యసలు కామందుకుఁ దెలియదు. వ్రాసి నది యాయనయే. అందులో నిట్లున్న దని యతఁడే చెప్పవలయును. అతఁడు చెప్పి నది నిజమో యబద్ధమో? మరి యింకెవరి కయిన తీసికొనిపోయి చూపించి చదివించు కొనుటకు వీలు లేదు. ఆ యూరిలోఁ గొందరిమీద దావాలు పడును. వ్యాజ్య ములు చేయఁబడును. ప్రాంశరీ నోటు మొత్తము రాబట్టుటకు కోర్టులో దావా పడిన దని రిజస్టరునోటీ సీయఁబడిన దని సమ నులు వచ్చిన దని తీర్పు జరిగిన దని జప్తు చేయఁబడిన దని యా యాసామికి తెలి యదు. తన పాల మెవరో దున్నుట జూచి నా పొలములో నీవు కాడి యెందుకుఁ గట్టితివి? యని ప్రశ్నించినప్పుడే కడచిన యూరు నెలలుగా జరిగిన వ్యవహారమంతయు తెలియును. ఒక్కొక్కప్పుడు దా బాకీకూడ నయథార్థమే యగును. ఆ వియ్యంకుఁడు నలుబదియేకరముల యాసామి. అతనికి పిత్ర్యమైన యాస్తి రెండెకరాలు లేదు. అతఁ డుద్యోగి కాఁడు. వేరే సంపాదన లేదు. అతనిని పంపుటకు నాలుగైదు ప్రయత్నములు గ్రామములో జరిగెను. విషములో పుట్టిన పాము విషములోననే పెరుగుచున్నది. అతనికూఁతును కామాక్షి యన్నగారి కిచ్చిరి. పిల్ల కాపురమునకు వెళ్లినది. కాపురము విచ్చిన్నము కాఁ జొచ్చినది. భార్య భర్తలకుఁ మతి విర చెను. అతనికే నుండు పెట్టించిరి. అతఁడు పిచ్చివాఁ డయ్యెను. ఆస్తి వంచు మనిరి. ఈ దుర్దశలో నాతని రెండవ కుమారుఁడు హఠాత్తుగా మరణించెను. కామాక్షితండ్రి చనిపోయెను. కామాక్షిని మేనతల్లోడుకుఁ కిచ్చిరి. అతనికి కొంచెము పిత్ర్యమయిన యాస్తి యున్నది. అతఁడు నాటకాలలోఁ దిరిగి, జూదమాడి, సురాసేవనము చేసి యెన్ని పోకిర్లు పోవలయునో యన్నియుఁ బోయి యున్న కొంచెమును నష్టము చుట్టించెను. సర్వము నాశనమయిన యింటిలోనికి కామాక్షి దారిద్ర్యదేవి తో నే వచ్చెను. దుర్వ్యసనముల ఫలితముగా నెనేయు, మంచమును, వరదము తీఁ జించి భ ర్తృపరిత్యక్తయాలోనికి మృత్యువుతో దె నచ్చెను. 'ఇదిగో పసుపు, ఇదిగో యునుకు' అన్న ట్లయినది యీ వా మున్నెయాకుర తనము. భర్త కాస్తి లేదు. ఉన్న యిల్లు తాకట్టులో నున్నది. కేవలము పెట్టుకొని యుబుకుచున్నప్పుడే ముసలివారి యిల్లు కాము చేసికొనెను. పెద్దన్నమామగారు పిత్ర్య మయిన యాస్తి కైతనము చేసికొనెను. అవరర కయిన కేలేనిగా వారికి పెరి రాక పోయినది. ఇప్పు డేమి బ్రతికించుం డేయు నిచ్చినారె? చెయి లన్న యెట్లు లేక యత్తవారింట నిరుద్వహవారమయిన యా యున్నవ్రత తెల్లు హాస్తవారి యమ కాంతపుసంగతి యుమాకాయ. కామాక్ష పల్లి సా నదైనది. [illegible]

మిచ్చెను. ఇది యిరువదియేండ్లక్రిందటి కథ. కామాక్షి తన యింటికి వచ్చినప్పు డుమా కాంతమునకు పదియేండ్ల వయసు. ఉమా కాంతమునలో మన్మథము పొడచూపుచునే బందిపోటుదొంగవలెఁ పొడచూపెను. బృహ స్పతిమతమునకు సమలంబనము దొరకినట్లు పొడచూపెను. ఉమాకాంతుని ప్రథమ యౌవనాభిర్భావము కామాక్షిమీఁదఁ బ్రస రించెను. పురుషుఁడు రూపసి కాఁడు. సమర్థుఁడు కాఁడు. ధైర్యవంతుఁడు కాఁడు. సాహసి కాఁడు, వాఁ డతి కాముకుఁ డయినచోఁ గితవమార్గములు, మాయాపథములు, దొంగచాటు తెరువుల బంధువులలో సన్నిహితురాండ్రై నిస్స హాయురాండ్రై యున్న వారిమీఁదకు వాని కాము విజృంభించును. ఒకని దుడుకు ప్రవర్తన నలువురితోఁ జెప్పరానిది. అయిన వాండ్రకుఁ జెప్పినను రవమందే దోషో ద్ఘాటన చేయఁబడును, తానే దండింపఁ బడును. నిరాశ్రయురా లయిన స్త్రీ యేమి చేయును? మొగము గంట్లువట్టుకొని [illegible] తరువాత నామె మనసువిరుపు పడును. వేరొక త్రోవ లేదు కొనున దూష్యంభావము వహించును. ఇది యా పురుషునకుఁ బ్రోత్సాహకారి. దీని యందు వాఁ డంగీకృతిని భావించును. నిస్సహాయత కంగీకారార్థము చెప్పును. కాలము గడచిపోవును. పాపము జరుగును. ఎవ్వరికిని దెలియదు. అలవాటయినకొలది పాపము పాపముగాఁ గన్పించును. ఈ పాపమునొక్క సూచన యప్పుడపుడు బంధుత్వములో గోచరించవచ్చును. అంద రెరుగక టూరకుందురు. అవినీతిప్రవర్తనను గూర్చి గ్రంథములు తీవ్రముగాఁ జెప్పును. మాటాడునపుడు, నీత్యుపదేశసమయము లందు జనులు నిష్కర్షగా మాటాడుదురు. వ్యవహారదశయందు దానిని నాటి కొక్కఁ డు పరామర్శించినను గొప్పయే. ఉమా కాంతమునకు మీనాక్షికిఁ గల సంబంధము బంధుత్వములో నందరకు దెలియును. రంగమ్మ కాపురమునకు వచ్చిన మొదటి పది దినములలోననే యామెకుఁ దెలిసెను. తెలియుట యనఁగా జూచాయగాఁ దెలి సెను. ఆమెకుఁ దరువాత నాలుగేండ్లకుఁ గాని దానిలోని సాధకబాధకములు తెలియ లేదు. మొదట నెమ్మదిగా దన హృద యమునఁ దెలియఁజేసెను. తరువాత నది వారించుటకుఁ బ్రయత్నము చేసెను. వ్యవ హారము ముదిరి భార్యాభర్తృ కలహము రగడ ప్రారంభించెను. ఇది ఫలవంత మయ్యెడి దేమోకాని యాదాంపత్యమునకు మంచి పునాది లేదు. మొదట రంగమ్మ యంద కత్తియ కాదు. ఉమాకాంతమునొక్క తండ్రియాదార్ఢ్యమువలన రంగమ్మవలన నేమియుఁ గట్నము రాలేదు. ఆమెతండ్రి చిన్నప్పుడే పోయెను. రంగమ్మ మేనమామ యింట్లో పెరిగెను. ఆ మేనమామ యేదో ముడిపెట్టెను. రంగమ్మ కోపించి పుట్టి నింటికేఁ బోవుట యన్నది జరుగుటకు వీలు లేదు. అది తల్లిపుట్టిల్లుగాని తన పుట్టిల్లు గాదు. ఆమె మేనమామ మనెండలకుండుకు పైలాపచ్చీసురాయఁడు. ఆ మేనమామ యింటికి దాను కాపురమునకు వచ్చిన తర్వాత నెప్పుడు వెళ్లి నెన్నాళ్లున్నను దన నేలకతు చేసికొనుట కష్టముగా నుండె ను. అందుచే నామె భర్తయింటనే యుండ వలయును. ఉమాకాంతునకు తొందరలో ననే తల్లిదండ్రులు చనిపోయిరి. తండ్రి చనిపోవునాటికి దండ్రియాదార్ఢ్యమువలన వానికి మూఁడెకరములు కొంచెము మిగిలెను. ఉమాకాంతుడు ఎఫ్. ఏ. చదివెను. తండ్రి చనిపోవుటవలన నా సంవత్సరము పరీక్షకు పోవుట పడలేదు. తరువాత నదులు పడ లేదు. అయినను వారి గ్రామము గ్రామము లోని గృహసంపన్నులచేత నాక, నాగరకభావ ప్రాదుర్భావముచేత బ్రసిద్ధసంటి దయ్యెను. ఊరిలో దీపము పెట్టియు గలిసి గూడె ములో సహా యారుబండలగడపకుతె వెప్పు డ లేదు. ఇంగ్లీషు చదివిన విద్యార్థులు గ్రామములలో, బాతికమందికి దక్కువ గేలు. ఒక కాఫీహోటలు, ఒక సోడా దుకాణము నా యూరికి నలంకారములుగా నలసెను. ఆ యూరి సరిపచ్చ పద్దవృద్ధి సారగంథ్యవాగ్వ్యాక్యాల దేశము. రాజనీతి వార్తాపత్రములు విచారణభూమి. అంత రాష్ట్రీయసంధి విషయచర్చాసమారోహ ము. సాంఘికనవ్వసావహానుపుహ్ణహ [illegible] బ్రవాహిలో నొకఁడు. పయి [illegible] ప్రయోగింపఁబడనిగాని తత్త్వముల [illegible]

రుఁ జదువలేదు. పెద్దపెద్ద యింగ్లీషుపత్రి కలలో మనుస్మృత్యాదిగ్రంథములను గూర్చి యెవరయినను వ్యాసములు వ్రాసి వానిలో రెండు మూడు శ్లోకము లుదహ రించి యింగ్లీషుతర్జుమా వ్రాయుదురు. ఆ పోరికపుల మనుస్మృత్యాదిగ్రంథముల పరిజ్ఞాన మీ చెదురు శ్లోకముల యింగ్లీషు తర్జుమా చదువుట యవసానముగాఁ గిలది. వారికి భారతదేశములో నున్న శాస్త్రముల పరిచయము లేదు. ఆ శాస్త్రము లున్న వని తెలియదు. అందులో వారి దోష మావంతయు లే దన్న మాట నిజమే. వా రాధికశాస్త్రములను గూర్చి చర్చ చేయు దురు. ఇంగ్లీషుభాషలో నయినఁ దర్థా శాస్త్రగ్రంథములు చదివినవా రొక్కరు లేరు. ఒకటి రెండు విషయములలో నొక రిద్దరు దానియందు వాఁడుతక్క తక్కిన యచ్చటి సర్వవిషయపరిజ్ఞానము చర్చా సారము నిట్టిదియే. అచట నుమాకాంతుఁడు గొప్ప బుద్ధిశాలి. అతఁడు రాజకీయవేత్త, సంఘ వ్యవసాయపరుఁడు. దేశములోఁ జెప్ప మార్పు తీసికొనిరాదగిన మహామేధాశాలి. అతఁ డందగాఁ డని చెప్పుటకు వీలు లేదు. ఎట్టినివాఁ డని చెప్పవచ్చును. బక్కపలు చనివాఁడు. అయిదడుగుల యారంగుళముల యెత్తు, శరీరపర్వముల పట్టుకొనినచో బొమికలు చేతికి చక్కగాఁ దగులును. మాపుమీఁదఁ గొంచెము వంపు. అతని పిక్కలనిండ రోమములు. మిక్కిలి వేగ ముగా నడచును. వాని ముఖము విచిత్ర మయినది, అతని యెత్తునకుఁ దగినంత విశాల మయిన ముఖము గాదు. కొంచెము పరకా యించి చూచినచో మొగము చిన్నదిగాఁ గన్పించును. దవుడయెముకలు పొడుగు. చప్పిడిపెదవులు. తోసికొనిపోయిన బుగ్గలు. చెక్కిళ్లపై నేత్రముల క్రింద నున్న బొమి కలు సమున్నతములు. నెమరకనలలు లోతు. అతఁడు కంటికి పెట్టిన యద్దముల ప్రక్క కాడలు కణత నెప్పుడు నంటుకొనవు. అతని కన్నులు పెద్దవి యని చెప్పుటకు వీలు లేదు. కాని మరీ చిన్నవి కావు. అతని నేత్రములలో వివేక మున్నట్లు గన్పించును. అది నిజానికి వివేకము కాదు. అతని శరీరమునకు యౌవనావపాపరి పాకము రావప్పటినుండి యతని నెత్తు రులో జీర్ణించియున్న స్త్రీవాంఛ యనధి గతపరమార్థమయి లోకజ్ఞానము చేతను, సహజముగా గుండెలోని పిరికితనముచేతను, ధనహీనతచేతను కుచించుకొనఁబడి నేత్ర ములయం దొక వికారపు చూపేర్పరచెను. నేత్రగోళాంతర్వర్తిసూక్ష్మనిరానిత్య సంచా లనముచేతఁ గన్నులలో నొక వ్యగ్రత వచ్చును. ఆ వ్యగ్రత వివేకముగా దీప్తిగా భ్రాంతి పెట్టును. అతని తలమీఁద పుట్టెడు జుట్టు ఆ పాపట యిరుపాయల చివళ్లు గోతులుగా నున్న కణతలను గప్పి వేయును. అతఁ డెప్పుడును లోపల పలబనియను తొడిగి పైనఁ బ్రక్కగుండీల గ్లాస్కో లాల్చీ ధరించును. పైన నుత్తరీయ ముం డదు. గడ్డము మాయదు. అతఁడు నిద్రపోవు చున్నను బ్రక్కలో నేదియో పుస్తక ముండవలయును. ఈ వేషముతో నీ జ్ఞాన ముతో నతని కాధునికవిజ్ఞానఋషిత్వసిద్ధి గలిగినది. అతని విజ్ఞానమువలన లోకము సముద్ధరింపఁబడవలయును. స్నేహితులంద రతని నొక కనీసము మాసపత్రిక యయి నను పెట్టవలయు నని రెండేండ్లు ప్రోత్సా హము చేసిరి. చేయఁబడిన ప్రోత్సాహము పరిణతదశఁ బొందినది. పత్రిక యనఁగా డబ్బు కావలయును. కలెక్టరువద్దనుండి యనుమతి వచ్చినది. ఆ పత్రిక తమ గ్రామమునుండి నడపినచో నేమి ప్రయో జనము? రాజధానినగరమునుండి నడుపవల యును. సామాన్యపుబస్తీ కూడ పనికిరాదు. తీరా డబ్బువద్దకు వచ్చుసరికి ముందర నీవు ధనము తీసికొనిరమ్ము తరువాత మేము పంపింతు మన్నారు స్నేహితులు. తనవద్ద

ఏ ప్పి యున్నది? ఆ మూఁడెకరములలో నొక యెకర మమ్మవలయును. అతఁడు మానివేసెడివాఁడేకాని తన ఋషిత్వప్రకట నమగూర్చి యున్న యుత్సాహముకంటెఁ బ్రబలమయిన కారణ మింకొకఁడు గలి గెను. ఇంటిలో నిన్నాళ్లుగాఁ గామాక్షికి రంగమ్మకు జరుగుచున్న పోరాటము తాను రంగమ్మను పలుసార్లు కొట్టుట కామాక్షి తన్ను దాను తిట్టుకొనుట మొదలయిన తంతు లిట్లుండఁగా నొకనాఁడు నిర్మలయు,నిర్మల భర్తయు వారింటికి వచ్చిరి. నిర్మల యతని మేనకోడలు. ఉమాకాంతునకు నిర్మలతల్లి యొక్కతె యే తోఁబుట్టువు, ఇతఁ డొక్కఁడే సోదరుఁడు. నిర్మల చిన్న ప్పుడు ముద్దయిన పిల్ల. ఆమె బాల్యము నందే లక్కగిలకవలె తిరిగాడిది. మేనమామ గొప్ప చదువుకొన్న వాఁ డని పండితుఁ డని యూహునిక నాగరకతయొక్క మూర్తి యని బంధుత్వములో నందరు ననుకొనెడిదయే. అతనితో నెవ్వరు వాదించలేరు. ఆ బంధు వులలోఁ జాలమందికిఁ దెలుఁగు రాదు. సంస్కృతము రాదు. ఇంగ్లీషు రాదు. వారి జ్ఞానము పొట్టపోసికొనుటకుఁ దగి నది. ఇతఁ డింగ్లీషులోఁ గొన్ని గ్రంథ ములు చదివెను. వానితో వారు వాదించ లేరు. అందుచేత మేనమామ చాల గొప్ప వాఁడు. నిర్మలభర్త తెలివిగలవాఁడు కాఁడు. అతఁడు మంచి యాస్తిపరుఁడే గాని మొగములో వివేకము లేదు. మన్ను తిన్న పామువలె నుండును. నిర్మలయు నిర్మలభర్తయు రెన్నాళ్లుండి పోవ మని వచ్చినవారు పదిదినా లుండిరి. చివరకు భార్యను వదలిపెట్టియే యతఁడు వెళ్లెను. నిర్మలను తీసికొనిపోవ భర్త తరువాత రెండునెలలలో నాల్గుసార్లు వచ్చెను. ఈమె వెళ్లలేదు. తరువాత రెండు నెల లయినది. అతఁడు మరల రాలేదు. ఇంటిలో నుమా కాంతుఁ డుండుట దుర్ఘట మయ్యెను. నిర్మల యింటి కధికారిణి యయ్యెను. ఆమె గీచినది గీటు. ఉమాకాంత మొకరమున్నర పొల మమ్మి డబ్బు పుచ్చుకొని నిర్మలతో రాజధానినగరము చేరెను. చేరినది యయి దేండ్లక్రిందట. ఈ యయిదేండ్లు తమపల్లెలో మీనాక్షియు రంగమ్మయుఁ బడిన పాట్లు దేవతలకుఁ దెలియవలయును. రాజధాని నగరములో నిర్మలయు నుమాకాంతుఁడును మనుష్యులకుఁ దెలిసిన పాట్లు పడలేదు. కాని యుమాకాంతము మొగములో నొక చెప్పరాని రేఖ యున్నది. అతని హృద యము సర్వదుష్టోహలకు నిలయము. అతని మొగము చూచినచో నతని ప్రవర్తన చూచి నచోఁ బరమసత్పురుషుఁ డనిపించును. మధురమైన ప్రకృతిగలవాఁ డనిపించును. అతఁడు దానితో గొట్టుకొని వచ్చు చుండెను. ఉమాకాంతముతండ్రి మీనాక్షి యొక్క నగలబాపతు డబ్బు నాల్గువందల తీసికొనెను. అది వడ్డి పెరుగుచుండెను. మొత్తము వేయి రూపాయ లిత్తు నని యుమాకాంతుఁ డామెకు నిర్మల రాక పూర్వము వాగ్దానము చేసెను. మీనాక్షి రంగమ్మలకు వియోగభావమునందు సమాన లకుఁ జెలిమి యయ్యెను. ఇద్దరు మదరాసు పోయి యతని యింటఁ గూర్చుండిరి. ఇంటిలో గంటకాలము గడచుట దుర్ఘట మయ్యెను. మీనాక్షి తన డబ్బు తన కిచ్చి నచోఁ దాను వెడలిపోవుదు ననెను. వేయి రూక లుమాకాంతుఁడు చచ్చి బొమిక లమ్మినను రావు. ఆ వేయి రూకలు తీసి కొని మీనాక్షియు వెళ్లలేదు, రంగమ్మయు వెళ్లలేదు. కాని యప్పుడు వేయి రూక లిచ్చినచో వా రిద్దరి పీడ వదలించుకొన వచ్చు నని యుమాకాంతుఁడు. నిర్మల తాను లేచిపోయెద ననెను. ఆ జీవు డప్పు డా స్థితిలో నున్నాఁడు.


# కామధేను

పరిశుద్ధమైన వంట సాధనము

పూర్తి కమ్మదనమునకు

ఎంతో మంచిది ఎంతో ఇష్టమైనది

తయారు చేసినవారు:


మెట్టూర్ కెమికల్ అండ్ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ లిమిటెడ్,

మెట్టూర్ డాం, సేలం జిల్లా.


సోల్ సెల్లింగ్ ఏజంట్లు:

అల్లయిడ్ యిండస్ట్రియల్ డిస్ట్రిబ్యూటర్స్ లిమిటెడ్,

మద్రాసు-1 & బ్రాంచీలు




మద్రాసు ఏజంట్లు:- కాక్ అండ్ కో, 2 తంబుచెట్టివీధి, మద్రాసు 1.
మద్రాసు స్టాకిస్టులు:- ఎం. సి. దలాల్, 100, నైనియప్పనాయక్ వీధి, జి.టి. మద్రాసు.




## కవిసమ్రాట్: శ్రీ విశ్వనాథ సత్యనారాయణ

౨౫

ఇప్పుడు నిజముగా నుమాకాంతు డిచ్చటను ంపూనెను. రాక చేసెడిది లేదు. తనవద్ద పమ్మిడీ లేదు. ఆ పత్రిక సాగదు సాగును ఇంటివరాక నింపవలెను. ఎంత కోసినను ఇచ్చెదు కా దన్నట్లు పత్రిక యమున్నది పోవును. రాఁవలసిన దెబ్బంతియు నొక్కనాటి రాదు. ఎప్పటి దప్పు డుప్పు పప్పుల కయిపోవును. తాను మోహపడి నిర్మల కొక చీర కొన్నచో భార్యకుఁ గొనవలయును. మీనాక్షికిఁ గొనవలయును. కొననిచోఁ గొన్న సుఖము లేదు. జెలకుఁ బదిసార్లు యిన సినిమాకు పోవలయును. ప్రతి పారితము నింటికి దరిగివచ్చుపరికి పది రూపాయల వ్యయము. రాజధానిలో సంసారము న్యాయవాదులు, మంత్రులు, రాష్ట్రాధిపతులు చేయవలయును. అణా వస్తువు నూపాయ కమ్మెదరువాఁడు చేయవలయును. ఆ వస్తువునకు కొనుగోలురవలె యుండవలయును. పత్రిక యెవఁడు కొనును? పైగా నిది సిద్ధాంతముల పత్రిక. రాజాంతముల పత్రికల కొంత కొక పోయినఁ గొంత యయిన నమ్ముడుపోవును. మఱియుఁ గడచిన నాలుగయిదు మాసముల నుండి పేరయు చప్పబడెను. ఇది కాదు. వసుంధరకడకే పోయి యచటనుండియే పత్రిక నడపవలయు ననుకొనెను. కొండ మీఁదఁ గొన్ని లక్షలు ఖర్చు పెట్టి దేవాలయము కట్టించినదట. తనకు మఱియొక వేయి యిచ్చునేమో ప్రయత్నము చేసి వత్తుమని బయలుదేరెను. వసుంధర నుమాకాంతుఁడు వివాహమాడె నని యా ముగ్వురకునుఁ దెలియదు. ఆ యుత్సవమును మేము చూతుము. మేమును వత్తు మని ముగ్వురును పట్టుబట్టిరి. వెనుక గోయి ముందు నూయి. మీనాక్షి తన వేయి రూకలలో పైసా యివతలకు రానీయదు. నలువురకుఁ బ్రయాణపు ఖర్చులు. కొండెము పొద్దుదాఁటిన ఖర్చు లెక్కువ. వల దని గద్దించుటకు వీలు లేదు. ములగచెట్టుమీఁది కాకిగూటి వలె నుండును. ఇచ్చటకు వచ్చినతర్వాత నుమాకాంతుని రహస్య మెందుకు బయట పడదు. ఆమె లోకాతీతురాలు. పరమ యోగిని. ఈ పూర్వపు మాట నెవ రెత్తుదురు?

వచ్చినతర్వాత నాల్గుదినములలోఁ గళాధరున కంతయుఁ దెలిసెను. విడివిడిగా నతఁడు ముగ్వురిలో మాటాడును. వారి కేది కావలసిన నది తెచ్చియిచ్చును. వారితోఁ గళాధరుడు మాటాడుచున్నప్పు డుమాకాంతుఁడు చూచి మొగము మురకటించుకొనును. కళాధరుఁడు సౌజన్యమంతయు మూర్తికట్టినట్లు నవ్వును. ఒక చక్కని వేళ చూచి కళాధరుఁడు వారి ముగ్వురకు వసుంధర యుమాకాంతుని భార్య యని చెప్పెను. తాను చెప్పినట్లు తెలియగూడ దనెను. ఈ రహస్యము వారి మనస్సులలో నూవరపెట్టిన ట్లయ్యెను. ఆ రుసరుసలు, విసవిస లుమాకాంతుఁడు దోమకంటె నెక్కువ బాధపడెను. నింద మునిఁగినవానికిఁ జలి యేమి యన్నట్లు లెప్పించి కొనిపోలేని మృగము పయినఁ బడి పీకిన ట్లుమాకాంతుఁడు వారి ముగ్వురితో "బ్రాహ్మణ తప్పేమి? ఆమె నా భార్యయే. ఇప్పు డామె యోగిని. నాకు నామెకు సంబంధము లేదు. మీవంటిదే యామెయు. ఏమి చేయవలెనో చేసికొనుఁడు. మీ కిష్టము లేనిచో వెళ్లిపోవచ్చును. నేను మిమ్ము రమ్మనలేదు. ఈ కళాధరుఁడు దుష్టుఁడు. వీనిని బంపించివేయు మని వసుంధరతోఁ జెప్పెద" ననెను. నిర్మల నిందాగర్భముగా "వసుంధర కాదు వసుంధర కాదు దేవి యనుము, అమ్మ యను" మని పలికెను. ఉమాకాంతునకుఁ గోపము వచ్చి "అవును, ఆమె దేవతయే. ఆమె యెవరిలోఁ డను లేచి రాలే" దన్నాఁడు. దానితోఁ సమ్మర్రాము నునకు నిప్పు ముట్టించిన ట్లయ్యెను. పయిన పంచియుఁ బూసి యలికిన నేమి? ఆ పొగ నెడలేను హైబరికి నాకాశము పట్టలేదు. లోనలోనఁ గుమిలికుమిలి పయికి వచ్చెడు పొగయే మహాగ్ని యొక్క వైశ్వర్యమును తీవ్రపరచెను.

ఉమాకాంతునకు వసుంధరనుఁ గలిసికొనుటకే వీలు లేకపోయెను. తెల్లవారినది మొదలు రేకెందుకాలము గడచువరకు వసుంధరకు తీరికయే లేదు. ఆమె కేకాంతనిష్ఠ లేదు. భూషణ మూరిలో లేఁడు. ప్రతిదినము రాత్రులందు నాగమణి వసిష్ఠాదులు ప్రార్థనకు వత్తురు. ఉమాకాంతుడు వారిలోఁ గూరెను, వారు వెడలిపోయిన తర్వాత వసుంధరతో నేకాంతముగ మాటాడవచ్చునని. వారు వెడలిపోవువేళకుఁ గళాధరుఁడు నాటి వ్యవహారాయములు పట్టికతో సిద్ధముగా నుండును. ఏ లెక్కయుఁ జదువులయెడు. చిరవకు వసుంధరకు విసుపు వచ్చును. "సంటాంపటు నాటినది. యింక నేను మేల్కొని యుండలేను. అంవరు [illegible]" [illegible]

తనవంకఁ జూడదు. తానొక్కనిపించినదృష్టిమార్గమును పరిహరించుచు, తాను కలిపించుకొని మాటాడినచోఁ దన మాటకు సమాధానము లేకుపరిగదా లేదో యసహించుకొనినట్లు గన్పించును. తన సంగతి యంతయుఁ గళాధరుఁ డామెకుఁ జెప్పియుండవలయును. మొదట మూడు దివసములు నిర్మల మీనాక్షి, రంగమ్మలు పూజనగ్గరఁ గూర్చుండిరి. వసుంధరాదర్శనము జేసిరి, కొండమీఁదికిఁ బోయి క్రొత్తదేవాలయము, మెట్లు, నది సర్వమునుఁ జూచివచ్చిరి. ఆశ్చర్యపోయిరి. దేవతాభావసముద్దీపితహృదయ లయిరి, వసుంధర దేవత యయినది. ఇంత చిన్న వయస్సులో నంత వైరాగ్యము గలుగుట, యంత భక్తురాలగుట, యింత మహత్తు గలుగుట పూర్వజన్మసుకృత మనిరి. కాని నాల్గుదినములు గడచినది. వసుంధర యుమాకాంతుని భార్య యని తెలిసినది. దానితో సర్వమహిమయుఁ జెడిపోయినది. ఆమె పునర్వివాహము చేసికొన్న విధవరాలు, ఇది యంతయు లోకమునుఁ జేయుచున్న మోసము. పరులవద్దఁ గాకపోయినను వారు తమలోఁ దాము వసుంధరనుఁ దిట్టుకొనుచునే యున్నారు. పూజ జరుగుచున్నపుడు టికిఁ బోరు. వసుంధరాదర్శనముఁ జేయరు. ఆమె చేతి తీర్థమును గ్రహింపరు. ప్రత్యేకముగా వంటసాలలో భోజనములు చేయుదురు. పనియుఁ బాటయు లేదు. ఊరిలో నచ్చటికి నిచ్చటికిఁ బోయివత్తురు. ఉమాకాంతుఁడు పాపము నలువురు స్త్రీ లుండఁగా నిస్సంసారుఁ డయినాఁడు.

రాధ వారిదగ్గరకు వచ్చును. రంగమ్మ భార్య యని, మీనాక్షి మేనత్త కూతు రని, నిర్మల మేనకోడ లని మాత్రమే యామెకుఁ దెలియును. రాధ వారితో వసుంధరనుఁ గూర్చి గొప్పగాఁ జెప్పును. రంగమ్మ యుండఁగా వసుంధరను పెండ్లియాడుట తప్పే యగును. కాని యిప్పుడు వసుంధర వలన బాధ యేమి కలదు? అది తప్పగుట మానిపోయెను. ఈ మాటతో నిర్మల, మీనాక్షుల తప్పులు పెద్దవిగాఁ గన్పించును. వారు మాటాడరు. రాధ వసుంధరతో నొకనాఁ డుమాకాంతుని ప్రసంగమెత్తెను. వసుంధర యామెను కోపించెను. ఆయన సంగతి నావద్ద తేకు మనెను. అయినచో రాధ యతనినిఁ బంపివేయు మనెను. నాకుఁ గర్తవ్యాకర్తవ్యములు చెప్పుటకు నీ వెవరవు? దిక్కుదివాణము లేనిదానిని నిన్నుఁ దెచ్చి పోషించుచున్నా ననెను. రాధ చెప్పినట్లు చేయు మని భర్తపిశాచము చెప్పినప్పటినుండియు రాధమీఁదఁ దన కోపముఁ జూపించుటకు వసుంధరకు మార్గము గన్పించలేదు. ఇదే మొదటిసారి. నీ వెవరవు నీవు చెప్పినట్లు నే నేల చేయవలయు ననెను. రాధ యేడ్చినచో సరిపోయెడిది. కాదని తల్లి? యయిన నాగమణితోఁ జెప్పినను సరిపోయెడిది. ఏడ్చినచో వసుంధరకు జాలి పుట్టెడిది. తల్లితోఁ జెప్పినచో నాటిప్రార్థన యశాంతియుతమయి వసుంధర పినతల్లికి క్షమాపణ చెప్పుటయో రాధనుఁ దీసికొనిపోవుటయో జరిగెడిది. రాధ మాటాడకుండ నూరకుండెను. ఘామేదావలె నటించెను. "నే నిట్లు నీకు చేయు మని చెప్పెడివాననా? మఱియొక సంగతి యయిన నే నెందుకుఁ జెప్పుదును? ఆయన నీకుభర్త. యందుచేతఁ జెప్పితి" ననెను. వసుంధరకు మఱియు మండెను. "నాకు భర్త యెవరే? నేను సన్యాసినిని. నేను సంసారము వదలిపెట్టినదానను. నేను దేవతావినియోగము పొందినదానను, పాము నకుఁ బాలు పోసిన ట్లయినది. నీ వింటిదాన వయినావు? ఇంటిచూట యిన్ని వేల జనములో నన్నెవ్వ రనలేదు." అని నీవు నా యింటినుండి వెడలిపొమ్మను నంతవరకు వచ్చి యా మాటమాత్ర మనలేదు. అప్పుడు కళాధరుఁడు వచ్చెను. చూచినంతనే సంగతి గ్రహించెను. ఇన్నాళ్లు రాధ వసుంధరాసమాదరణము చేతఁ దాను సాహసించుటకు వీలులేనిదిగా నున్నది. ఇప్పు డామెను వశపఱచుకొనుటకు ప్రయత్నించినచో వసుంధరకుఁ గొప్పకోదు.

సర్వప్రయత్నములు సిద్ధముగా నున్నవి. సంప్రోక్షణకు ముహూర్తము పెట్టవలయును. ఆగనువేట్లలకుఁ నెను రంపింపవలయును. గోపాలస్వామియో, మహిషాసురమర్దనియో! నిరయము కాలేదు. నిర్ణయ మేమి యున్నది? ఈ పాకలో నున్న బాలుని దీసికొనిపోయి దేవాలయములోఁ బ్రతిష్ఠించుటయే. ఇనుప బాలావిగ్రహము చిన్నది. దానికి యంత్రజలము నాలుగు. చేతికి శాలగాని యచ్చటి నేల పెక కావలయును. తన మార్గము మిక్కిలి గహనముగా నుండెను. తాను నమ్మదగినవాఁ డెవ్వఁడును లేఁడు. ఇది చాల క్లిష్టమయిన పరిస్థితి. అనుకొన్నంత తేలిక గాదు. ఆగమవేత్త లెవరో తనకుఁ దెలియదు. ఆ యంత్రమెట్టిది చేయించవలయునో తనకుఁ దెలియదు. యంత్రబలమే దేవతాబలము. మహాశక్తివంతమయిన యంత్రమును దేవతావిగ్రహముక్రింద నుంచినచో నా దేవతాశక్తి యధికముగా నుండునట. ఉన్నతమయిన దేవతావిగ్రహ మెచ్చటఁ జేయించవలయును? తనచుట్టున నున్నవా రందరు నాస్తికులు. కళాధరుఁడు నాస్తికుఁడు. ఉమాకాంతుడు నాస్తికుఁడే కాఁడు, దుర్నీతుఁడు. సింగరవేలు పనికిరాఁడు. భూషణము పట్టించుకోఁడు. వసిష్ఠునకు రాజకీయములందున్నంత నిష్ఠ దీనియందు లేదు. హరశాస్త్రి యీ సర్వభారము వహించ గలఁడు కాని యతఁడు సర్వథా వేణుగోపాలస్వామికొఱకుఁ గూర్చుచున్నాఁడు. తానీ సంగతిఁ జెప్పినచోఁ జేయఁడు. మరల భర్తృపిశాచమును తాను పిలచుట కిష్టం లేదు.

ఆ రాత్రి వసుంధర యేకాంతముగాఁ దన గదిలోఁ బండుకొనెను. రాత్రి రెండు గంట లయినది. ఆమెకు నిద్ర పట్టలేదు. మేడయంతయు, మేడయావరణలో నంతయు నిశ్శబ్దముగా నుండెను. వసుంధర యొక్క మేడతలుపుగాని, గదితలుపుగాని యెప్పుడును లోపల గడియలు వేసియుండవు. మేడమెట్లవద్ద సింగరవేలుగాని మఱి యొకఁడుగాని నిత్యము కాపుందురు. రాత్రి యా రెండుగంటలవేళ నుమాకాంతుఁడు మేడమెట్లెక్కుచుండగా నిదుర పోవుచున్న సింగరవేలునకుఁ దెలియనే తెలియదు. మేల్కొనియున్న వసుంధర సావడిలో కాలిచప్పుడు వినెను. ఆమెకు భయము వేసెను. తన యినుపపెట్టెలో ధన మున్నది. తా నొంటరికత్తె. ఎవఁడయినను హఠాత్తుగా వచ్చి తన పీక నులిమినచోఁ నినుపపెట్టె తాళపుచెవులు లాగికొనినచోఁ దా నేమి చేయఁగలదు? ఎన్నఁడు లేని యీ యూహ వసుంధర కేల వచ్చెను? ఆమె నెమ్మదిగా లేచి తలుపుఁ దీసి సావడి లోనికిఁ దొంగిచూచెను. సావడిలో విద్యుద్దీపము వెలుగుచుండెను. ఉమాకాంతుఁడు కన్పించెను. అతఁ డయినంతనే వసుంధర భయమెల్ల పోయెను. అతఁ డామెదగ్గఱకు నెమ్మదిగా నడచెను. ఇద్దరు నొకరి నొకరు చూచుకొనుచు నిమేషమాత్రము నిలచుండిరి. ఉమాకాంతుఁడు మొదలుపెట్టెను. "ఏమి యును లేదు. ఈ పదేనుదినములుగా నిన్ను మీ దర్శనము చేయవలయు ననుకొనుచుంటిని. నాకు వీలుపడలేదు. రాధతోఁ గబురుపంపించితిని. ఆమెను నీవు కోపపడినారట. కళాధరుఁడు నేను మీతో మాటాడుటకు వీలు లేకుండఁ జేయుచున్నాఁడు. నేను దేవతాభవనము వేయి రూపాయలు తీసికొనిపోయితిని. ఇక్కడ నుండి నాకు జాబు వచ్చునని యెదురు చూచితిని. ఎన్నాళ్లకు రాకపోవుటచేత నేనే వచ్చితిని. నా దురదృష్టముచేత నాకు ధన మిప్పించిన యా మహర్షి యిచ్చట లేఁడు. ఆ మహర్షి యున్నచో నేను వంటనే మన దేవతాపతమునుగూర్చి ప్రచారము చేయు పత్రిక యిచ్చట పెట్టుటనుగూర్చి మాటాడెడివాఁడను. నీ-మీతో మా టాడుట కీ దొంగతనపుయత్నమందు కావలసివచ్చెను." వసుంధరకు వామదేవుని మాటయే మరచిన ట్లుండెను. వామదేవుని జ్ఞాపకము చేసిన యుమాకాంతునియెడ నామెమనస్సునుండి తిరస్కారభావము కొంత తొలఁగెను. తొలఁగిన దనుటకన్న వామదేవునిఁగూర్చి వచ్చిన యాలోచనాపరంపరలో నీ భావము నిమగ్నమయిన దని చెప్పవచ్చును.

వసుం:—ఆ మహర్షికొఱకే నేను నెదురుచూచుచున్నాను. ఆ నాఁడు మొదటినాటిసిర కాయన రాలేదు. ఆయన వచ్చినచో నాకే బాధయె యుండదు. ఉమా:—మీ కేమి బాధలు గలవు? హరశాస్త్రిగా రున్నారు. కళాధరుఁ డున్నాఁడు. వసు:—కళాధరుఁడు దొంగ. దేవతాధన మెంత తినుచున్నాఁడో తెలియదు. అతనికి వైరాగ్యము లేదు. మా పినతండ్రి [illegible]. ఉమా:—నాకుఁ దెలియదు. మీరు సంశయపడుచున్నా రనుకొన్నాను. వసు:—నన్ను మీ రనరాదు. అది తప్పు. ఉమా:—నీవు దేవతవు. నీ వాగీశవి. ఈ వైరాగ్యము కలుగకున్నచో లోక[illegible]. వసు:—అందరు నట్లే యనుకొనవచ్చును. ఉమా:—నా కర్మము కాలేదు. వసు:—కొంచెము [illegible] దేవాలయములలో

సంప్రోక్షణలు కావలసియున్నవి. దేవతావిగ్రహములు కావలయును. ఏ దేవతకే యంత్రమో? ఆ మంత్రపురశ్చరణలు, అభిషేకములు, జలనిక్షేపములు, బలులు, చెప్పరానంత తంత్ర మున్నది. అవి చేసిపెట్టెడివాఁడు లేఁడు. ఉమా:—నాకెంత తతంగ మున్న దని తెలియదు. నేను కనుగొని నీకు సాయపడెదను. నా సాహాయ్యము పంచనలేకుండఁ జేసెదను. నేను నన్ను కాదు గాని నాకు మీ యందున్న గౌరవ మితరుల కెట్లుండును? మీరు చేయుచున్న సత్కార్య మభివృద్ధిఁ బొందుచుండవలయు నని నేను వాంఛించిన ట్లితరు లెందుకు వాంఛింతురు? ఏ రెచ్చట నుందురో? ఏ వస్తు వెచట దొరకునో? వెంటనే కనుఁగొందును.

తరువాత వసుంధర రెండు నిమేషములు మాటాడలేదు. మరల నుమాకాంతుఁ డనెను. "నే నన్నచో నమ్మకము లేని యెడల నా బలవంతము లేదు. ఊరకే చూచిపోవుటకు వచ్చితిని. ఈ దేవతానిలయమునకు ఋణపడియున్నానుగాన ఋణము తీర్చవలయు నని వచ్చితిని. అది మీ యిష్టము. ఉండి పత్రిక నడుపు మన్నచో నడిపెదను, దేవాలయకార్యములు చూడు మన్నచోఁ జూచెదను, అక్కరలేదు పొ మ్మన్నచోఁ బోయెదను. కాని నే నొక క్షమాపణ చెప్పవలయును. ఇప్పుడు మీరు సన్యాసినులుగావున నా క్షమాపణ చెప్ప నవసరములేదు. అయినను నా యెదమీఁది బరువు దించుకొనుటకు చెప్పుచున్నాను. నేను భూషణముచెల్లెలిని వివాహ మాడుటలో భూషణమును మోసముఁ జేసితిని. ఈ లోకమునందలి నీతికిఁ బూర్వము నేను కట్టుబడియుండలేదు. స్త్రీసుఖము జీవితపరమార్థముగా భావించినవాఁడను. భూషణముయొక్క యమాయకత్వము, అతని చెల్లెలి యౌవనసౌందర్యములు నన్నా పాపముఁ జేయించినవి. దానికి నన్ను క్షమించవలయునని యడుగుచున్నాను. మీ రిప్పుడు క్షమించుటకుఁ దగిన స్థితిలో నున్నారు. మీరు నన్ను క్షమించుట చాల సులభమయిన పని. క్షమించితి నని యన్నచో నా గుండె చాల తేలికపడును. తరువాత నన్ను మీరు వెళ్లిపొమ్మన్ను, వెళ్లిపోయెదను." వసుంధర:—నే నిప్పు డెట్టిదానను? నయినను మీరు భర్తలు నేను భార్యను, నే నా మాట యనరాదు. ఉమా:—నా కా మాట చాలును, రేపు వెడలిపోయెదను. వసుం:—వద్దు. మీమీఁద నా కున్న కోపమంతయుఁ బోయినది. నేను నిస్సహాయురాలనుగా నున్నాను. నిజముగా మీకు పూర్వపు నాస్తికభావము, అవినీతిభావమును లేనిచో నీ సంప్రోక్షణాభార మంతయు మీమీఁదఁ బెట్టెదను. ఉమా:—పరమేశ్వరసాక్షిగాఁ జెప్పుచున్నాను. దేవతావిషయములో నీ యందు ద్రోహము చేయను.

అనుచుండఁగా నెవరో; మేడమెట్లెక్కుచున్న ట్లనిపించెను. భార్యాభర్త లిద్దరు నొక్కసారి ద్వారబంధముకడకుఁ జూచిరి. వామదేవుఁడు లోనికి వచ్చెను. అతఁడు పూర్వమునకంటె బలిసియుండెను. ఈ బలుపుతిప్పు వేరె మార్పు లేదు. అతని రాక సర్వథా యిద్దరును వాంఛించినదే. కాని యతనినిఁ జూచి నంత నే యిద్దరకును భయము వేసెను. ఆ భయ మెందుకో యిద్దరకునుఁ దెలియలేదు. ఉమాకాంతుఁడు రాకముందు వామదేవుఁడు వచ్చినచో వసుంధర వామదేవుని రాక తన కున్నాశ్వాసకారణముగా భావించెడిది. ఉమాకాంతుఁడు వచ్చినవేళకు వామదేవుఁ డచ్చట నున్నచో నుమాకాంతుఁడు మిక్కిలి సంతసించెడివాఁడు. అతని కీ పదునేను దినములు పడిన బాధ తప్పెడిది. ఇప్పుడు వామదేవుఁడు వచ్చినందువలన వారికేమి నష్టము? వామదేవునిఁగూర్చి వసుంధర కంటె [illegible] భయ మున్నది. మొదటినాటి [illegible]

విచిత్రముగా నూహించును. ఈ యూహాశక్తి యామెలో నిద్రాణమై యుండి యపుడప్పుడు ప్రబుద్ధ మగునో బలి పరిస్థితులవలనఁ బ్రత్యవభాస మందునో తెలియదు. ఆమెకుఁ గోపమో? యనుమానమో కలుగవలయును. అప్పు డీ యూహాశక్తి విజృంభించును. భర్తృపిశాచమునుఁగూర్చి యామెకుఁ గోపము వచ్చెను. అందుచేత భర్తృపిశాచము శే దనియుఁ దనలో నున్న యంతఃప్రవృత్తి యతని మాట లన్ని కల్పించుకొన్న దనియు వాదించుకొనెను. వామదేవునిమీఁద ననుమానము గలిగెను. అతని వర్షములోని రాకకుఁ దనకు గలిగిన భ్రాంతికి పలువిధములుగాఁ బ్రత్యాఖ్యానముఁ జేసికొనెను. ఇతఁడు ఋషి యయి యుండునా? వసుంధర యీ మార్పుచేత నెంత దైవికభావనలు గలిగిన దయినను తొలినాటి యధునాతననాగరకతా తార్కికబుద్ధి యామెయందుఁ బోలేదు. వామదేవుఁడు కొండ నెక్కునప్పుడు గుహలోఁ బ్రవేశించునపుడు జటాధారియై ఋషివలెఁ గన్పించెనుగాని తొలుతఁ దనవద్దకు వచ్చినపుడు జటాజూటము లేదే. మరల నామెకు వామదేవుఁడు వీధివెంటఁ బడి వచ్చె నని దారిలో రామశాస్త్రితో మాటాడె నని యాంజనేయుని గుడివద్ద నిలచుండి వారి నడిగె నని వార్తలు వినెను. అతఁడు రైలు దిగి యేల రావలయును? వీధివెంట నడచి యేల రావలయును? ఏల రాఁగూడదు? మహర్షి గదా అకస్మాత్తుగాఁ దన గదిలో నావిర్భవించరాదా? మరియు నట్లే యా రాత్రి పిడుగు పడినప్పుడు వచ్చెను. పిడుగు పడి మేడమెట్లు విరిగిపోవుట విస్పష్టము. మరల మేడమెట్లు సరిగా నే యున్నవి. ఇదియు నొక యింద్రజాలము. కొండగుహలోని ఋషిసమావేశము వలెనే కన్పించెను. తా నూరకే వచ్చిన సరిపోవదా? ఈ యద్భుతములఁ గల్పించుట యెందులకు? అతఁ డెవ్వరినో మోసము చేయుటకే యిట్లు చేయవలయును. ఎవ్వరినో యెందుకు? తన్నే. మోసము చేయుట కిట్లు చేసియుండవచ్చును. నరహరివద్దనుండి వచ్చిన యుత్తరములవద్ద నుండి యామె కనుమానము గలిగెను. ఆ నరహరికిఁ దనమీఁద నంత ప్రేమ యెందులకు? అతఁడు పెదతండ్రికొడుకు కనుటయే గాని తనమీఁద నతని కంత ప్రేమ యుండవలసిన యవసరము లేదు. మఱియు నామె యంతరాంతరములోనుండి యొక నాఁడు తనకు తనకు వికృతహాసముతో స్ఫురించిన యొక విషయము తనకు మిక్కిలి యనుమానాస్పద మయ్యెను. ఆ నరహరి తాను పరమయోగిని యయిన దని వ్రాసెను. ఇది పట్టి తానుయబద్ధము. యోగిని కాలేదు. జోగినియయినది. ఆ సంగతి తనకే తెలియును. అందుచే నరహరివ్రాత యబద్ధము. ఇతని నా నరహరి పంపించెను. ఆ నరహరి యింత యాత్మపరిజ్ఞాత. ఇతఁ డెంతటివాఁడు. వీ రిద్దరకుఁ గల పరస్పరసంబంధ మెట్టిది? ఆ నరహరి యెచ్చట నుండెను.


ఇతఁడు తన్ను రక్షించుటకే యేల వచ్చెను? తన సంగతి యితని కెట్లు తెలిసినది? అర్ధరాత్రమువేళ వచ్చి యుమాకాంతునకు దబ్బప్పించినపుడు వేళయుఁ బరిస్థితియు నతని కంత సుస్పష్టముగా నెట్లు తెలియును? ఒకవేళ మహర్షి యేమో? కాని యీ విషయము బహు సందిగ్ధముగా నుండెను. అందుకనియే యామె కడచిన యేఁడాదిగా వామదేవుని రాక వాంఛించలేదు. అతఁడు రాకపోవుటయే మంచి దనుకొనెను. వచ్చునట్లు గూడ గన్పించలేదు. ఇంతలోఁ దన కుమాకాంతుఁడు కన్పించెను. అతఁ డెటువంటివాఁ డయినను మోసగాఁ డయినను, నవినీతిపరుఁ డయినను, దనకు భర్త. అతఁ డిపుడు సాయము చేయుటకు వచ్చెను. కడచిన పది నిముసములలోఁ దన కష్టములు గట్టెక్కె ననుకొనెను. తాను నమ్మదగిన వాఁడు కన్పించె ననుకొనెను. తా నింతటి జంజాటము తేలడిసెను. ఇది నాది యను కొనిన యొక పురుషుఁ డుండవలయును. అతఁ డుమాకాంతుఁ డని యింతకుమునుపే నిశ్చయించుకొనెను. ఇంతలో నీ వామదేవుఁడు వచ్చెను. ఆ వామదేవుఁడు వచ్చి మరల నంటనె తిరిగిపోవునాదా? వసుంధర కా యనుమానము గలుగలేదు. అతఁడు నిలిచిపోవుటకే వచ్చెను. ఆమె మనస్సులో మఱియు నొక బాధాకారణ ముండెను. ఈ వామదేవుఁ డెవఁడు? [illegible] ఈ లో పు [illegible] యిక్కట్టులు పడెను? హరశాస్త్రి [illegible] చాల చిన్నచిన్న విషయములలో గూడ నతని మాటయే [illegible]. నవగ్రహముల కొక చిన్న గుంట

(10 వ పేజీ చూడుము)





గడియారంలో అందంకొరకు స్త్రీలు చూచెదరు

....అయితే, అందమైన కేసు ఆకారము, సోపల, నిర్దుష్టమైన పనితనము, నమ్మకముగా సరియైన టైము చూపు యంత్రనిర్మాణము ఉండవలెను. అందముగా డిజైను చేయబడిన "వెస్టెండ్" గడియారపు కేసు, చాలకాలము సాధ్యమైనంత నమ్మకమైన, సరియగు, సర్వీసు యిచ్చుయంత్ర నిర్మాణం కలిగియున్నది. విచక్షణాపరురాలైన స్త్రీ వెస్టెండ్ గడియారమునే కోరును




అందమైన ఆభరణముగా నుండి సరియైన టైం చూపు గడియారము ఆమెకు కావలెను.
వెస్టెండ్ వాచ్ కంపెనీ, బొంబాయి & కలకత్తా.

WEST END WATCH Co.
BOMBAY CALCUTTA




మీరు వాడవలసినది

SONGSTER REGD.
సాంగ్‌స్టర్ గ్రామొఫోను సూదులు
కంట్రోలు ధరలకు మీడుకాలలో దొరకును.

SOLE AGENTS
SCOTT & PICKSTOCK LTD.,
11 BRITISH INDIAN ST., CALCUTTA, INDIA

దక్కు మాదులు: 200 సూదుల ధర రు. 1-4
కంచు సూదులు: 100 సూదుల ధర రు. 1/-
గోల్డ్ పిన్: 100 సూదుల ధర రు. 2/-

Manufactured by J. STEAD & Co. Ltd. SHEFFIELD, ENGLAND

*Sparkling Teeth & Healthy Gums*

నీంటూత్ పేస్టు నుపయోగించి తళతళమెరసే పళ్లను ఆరోగ్యవంతము, దృఢమునగు చిగుళ్లను కలిగి వుండండి. ఆధునికమైన ఆరోగ్యపద్ధతులపై శాస్త్రీయముగా తయారుచేసిన ఆదర్శమైన దంతధావన ప్రక్రియ. వేపపుల్లయొక్క క్రిమిసంహారక గుణముల [illegible]




*A Calcutta Chemical Product*




పొటెన్సాన్ యుద్ధానంతరం కనిపెట్టబడిన ఒక దివ్యౌషధం. లక్షలాది ప్రజలకు జీవం పోసింది. ఇది ఇంగ్లండులో ఉన్న అమెరికన్ శాస్త్రవేత్తలచే తయారు చేయబడింది. నరాల దౌర్బల్యానికీ, ధాతులోపానికీ అమోఘమయింది. కొన్ని బిళ్లలు సేవించిన తక్షణమే గుణం కనిపిస్తుంది. దీన్ని సంపాదించటం మీరు అదృష్టంగా పరిగణించగలరు. ఇంగ్లండులో యుద్ధం నుంచి తిరిగివచ్చిన లక్షలకొలది ప్రజలు, కోయిపోయిన తమ జవ స్వత్వాలను తిరిగి ప్రసాదించిన పొటెన్సాన్‌కు కృతజ్ఞులై యున్నారు.


POTENSAN

FOR LASTING ENERGY & RADIANT YOUTH

KAR & CO.,
2, Thambu Chetty St., Madras 1.

PRICE Rs. 4-14-0 PER BOX. PER V.P. Rs. 5-5-0 PER BOX.

బంగారం ఉచితం



మినర్వా న్యూగోల్డు ప్రజలలో వ్యాప్తిగావించుటకు, రెండు జతల గాజులు, (డైమండ్ కట్) ఒక మెడగొలుసు, ఒక జత చెవుల పోగులు, రెండు వుంగరాలు (బొంబాయి ఫ్యాషను) గల ఒక శాంపిల్ బాక్సు తయారుచేసి, మూడు తులాల మినర్వా గోల్డులో ఉచితముగా యిస్తున్నాము. ఫ్రీగోల్డుకు, శాంపిల్ బాక్సుకు నేడే వ్రాయండి. ఇటువంటి అవకాశం తిరిగి దొరకక పోవచ్చును.

GENERAL SUPPLY CO., P. B. 76 (A.P.)
AMRITSAR.

న్యూ గ్రేట్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్
45-47, అపోలో స్ట్రీట్, ఫోర్టు, బొంబాయి.

(బరోడాలో సంస్థాపితము - మెంబర్లపూటీకి హద్దుకలది)

అధికారముపొందిన మూలధనము రు. 2,50,00,000.
చందావేయబడి జారీ చేయబడిన మూలధనం .... రు. 1,25,00,000.
చెల్లించబడిన మూలధనం .... రు. 32,50,000.

చైర్మను
శ్రీ తులసీదాస్ కిలాచంద్.

జనరల్ మేనేజర్:
శ్రీ యమ్. జి. మోడీ.

జీవితము-ప్రమాదము
అగ్నిప్రమాదము-
సముద్రయానము.

బ్రాంచి:
121-ఏ, ఆర్మీనియన్ వీధి.
మదరాసు.


# కవితా నిర్వచనము

కవిత్వమంటే యేమనుకో వాలి?— 'శబ్దః కార్యం కావ్యమ్'—'రసాత్మకం కావ్యమ్'—అని మనము కష్టపడి తెల్సుకోవలసిన సంగతిని, పెద్దలయిన లాక్షణికులే మనకు తెల్పి ప్రసాదించివున్నారు.

కైదాని వుద్దేశ మేమంటే— "కావ్యం [సద్యః పరనిర్వృతయే — కాంతా సమ్మిత యోపదేశయుజే" అనే అనుశాసనం ప్రత్యక్షమై - తాత్కాలిక బ్రహ్మానంద మిస్తుందని- కాంతా సమ్మితమని చేస్తుంది. యిక్కడ "సద్యః పరనిర్వృతయే" అంత చిక్కుపెట్టదు కాని—"కాంతా సమ్మితతయా" అనునది కొంత తొందర నిస్తుంది. యేమంటే—

"కవితా రసగ్రహణానికి వకపురుషులే అర్హులు స్త్రీలు గారా? కాంతా సమ్మితత్వము ననుభవించేవాళ్లు పురుషులుగాని-స్త్రీలు అయినప్పుడే మనవలె? అంటే—కొంచెం మాలోచిస్తే.

పురుషులకు స్త్రీలవల్ల కలిగే ఆనందం స్త్రీలకు పురుషులవల్ల కల్గుతుంది గనుక స్త్రీలను వారి ప్రేమపాత్రులయిన భర్తలు అనుభవించే రీతులను వుదాహరించుకో వచ్చును.

ఇట్టి సందర్భంలో శ్రీ నన్నయ్యభట్టు గారు ప్రథమతః సెలవిచ్చిన

"విశ్వశ్రేయః కావ్యమ్" అనే ప్రయోజన నిర్ణయ సమస్య కనుపడుతుంది.

దీనికి జవాబు కొంచెం చిక్కు అయిందా? బ్రహ్మాండ మయ్యింది. బావతునాము. నేటి వారు దీన్ని పాటిస్తూవున్నారా? దీని పిమ్మట వుండే

"తదదోషౌ పరిక్ళతౌ చ వాగర్థౌ" అనే అనుశాసనాన్ని యెంతమంది పాటిస్తు వున్నారు.

"పడవ గాలికి యెంకి
పై పెగురు తో దంట
పెడ పాటు పూ సోటి మినుకు మంటా దంట•

అంచల్లె-బొమ్మల్లె-
అద్దాల బరిణల్లె సుక్కల్లె నా యెంకి సురిగిపోయింది."

ఇందులో విశ్వశ్రేయః కావ్యం—తదదోషే పరిక్ళతౌ చ వాగర్థౌ", అనే లక్షణానికి లక్ష్యం యిందులో కుదురుతుందో లేదో గాని "సద్యః పర నిర్వృతయే" అనే లక్షణానికి.

"అంచల్లె-బొమ్మల్లె
అద్దాల బరిణల్లె
సుక్కల్లె-నాయెంకి-సురిగిపోయింది."

అనటంలో "హంస-బొమ్మ-అద్దాల బరిణ-చుక్క-ఏమి లేక పోవటం" అనే వుత్తరోత్తర సారాలంకారము యిమిడి-అ ప్రేమపాత్రమయిన అందమయిన యెంకిని విరహవేదనతో నాయకుడైన నాయుడు బావ తలపోసినాఁ డనగా పాత్రో చితి-అలంకార మర్యాద ప్రేమ ప్రతిబింబం-అందర్ని సంతోష పెట్టవా?

కొంతమంది కేవలం ప్రహేళికలగా లాల సమానసులై-యేమండీ! వేంకటస్వామిగుప్త గారూ! ఫలానా శాస్త్రిగ్గా వాడిసిగ మన్నారు. మీరు అవధానములో కవిత్రికు సమ్మతమయిన కవిత్వం చెబుతారా? అని ప్రశ్నించారు ఆ ప్రశ్నంపులో.

"విద్యా వివేకాయ" గాక
"విద్యా వివాదాయ" నాకు స్ఫురించింది.

అందుకు నేను తడుముకోకుండా "వక బాళ్లె తిప్పను హిమాలయపర్వతంలో పొల్చటా? నాకున్న కవిత్రయం వాళ్లకూ సంబంధమా? బాబూ?" అన్నాను.

"పోనీ! తిరుపతి వేంకటేశ్వరమహాకవుల కవిత్వం వుంటుందా మీ యవధానంలో? అని వుపరి ప్రశ్న.

అందుకు నాకుకొంచెం కినుక పేశి "బాబూ! కవిత్వమంటే యేమో నిర్ణయం సరిగా నా మనస్సులో యేర్పడలేదేమో?

"నా కవనము నా కవనమే" అని జవాబు చెప్పి పంపాను. ఈ జవాబుతో ఆ మహాశయుడు నా దగ్గరకు మళ్లా రాలేదు. కారణము అడిగింది వక శాస్త్రిగారి పేరుతో యిటీవే అడిగాడో-లేక-యెవరో వక శాస్త్రిలాగా రితణ్ణి నావద్దకు పంపారో తెలియదు గాని-యెవ రైతే నేం? అంత శ్లేషస్వోత్కర్షలకు కొంత వటకు తృప్తి పడ్డారేమో అనుకొంటాను. కారణం అంత యూకుడుగా వచ్చిన ప్రశ్న యింకో రూపంతో మరలా రాకపోవటమే.

"లింగీ-తెలంగీ-పరంగీ-పిరంగీ - సుసంగీతభంగీ ప్రసంగి యుదుచు"

అని నేను శ్రీ యాంధ్రరత్న స్మృతి

## కవిచక్రవర్తి, శతావధాని శ్రీ దోమా వెంకటస్వామి గుప్తగారు

లో కాబోలు వ్రాసిన వక పద్యాన్ని వక పెద్ద మనుష్యుఁడు చూచి-యిది శ్రవణానందంలోని.

"ముంగాల సింగారముం గాదు పేలి బంగారు రంగారు లంగా" అనే పాదము యొక్క పుత్త్రిక గదా?" అన్నాఁడు.

నేను చిత్త మండీ అన్నాను.


ప్రక్కనుంచి యింక వక పెద్దమనుష్యుఁడు కూచిమంచి కవిసార్వభౌములు గారిలో,

"పాటీర వర్ణేందు కోటీర గౌరీవధూటీరతా దివ్య కోటితేజ!" అనే పద్యం చూచారా? అని చెప్పి నాకు కొంత సాయం చేశాడు.

నా మనస్సులో మట్టుకుమాత్రం కవిత్వం, విశ్వమానవ జాతికి సార్వజనీనంగా వుపయోగపడవలె ననే వుంది. అయితే-అహారంలో అన్నానికి వ్యంజనము లెట్లా అవసరమో కవిత్వానికి భాషా సౌందర్యము శబ్దార్థాలంకారములు దాని పరమార్థ నిర్వహణానికి అవసరము అని తోస్తున్నది.

అయినా-"కవి-కవిత్వం" అనే పదాలకి నిర్వచనం ఫలానా యింతవటుకు నికరంగా చేలినట్లేనా?, యింటి గొడవలు చెప్పడానికి యింటివాఁడే పూనుకొంటే తెములుతుందా? పరాయి వాఁడు సింహావలోకనంగా చూచి చెప్పవలెను.

క॥ కవితా కన్య రసజ్ఞతఁ
గవికన్న రసజ్ఞుఁ డెఱుఁగు-గవి యేమెఱుగున్,
నవకోమలాంగి సురతము
ధవుఁ డెఱుఁగును-గాని-దాని తండ్రి యెఱుఁగునే"॥



శ్రీ సద్గురు సచ్చిదానందేంద్ర సరస్వతీస్వామివారు. ఈ నెల 15 వ తేదీన ఆనందవనంలో సమాధిస్థితులై భగవన్నామము చేస్తూ దేహయాత్ర చాలించారు.

## స్వర్గానికి నిచ్చెనలు

(8-వ పేజీ తరువాయి)

సము నిర్మించవలయు నని హరశాస్త్రి ట్టుబట్టెను. వసుంధర వల దన్నను పఁ బ్రయోజనము లేకపోయెను. దేవాలయములో నొకచోట శశికి వాశ్రమము నిర్మించిరి. ఆ యాశ్రమమునకుఁ గొయ్యకూలములు నొకటియే ద్వారబంధము చాలు నని వసుంధర. దానికి నూరు ద్వారములు నిరుపమానములు నేయుంచవలయు నని హరశాస్త్రి. మూడునైపుల వరండాలు దింపవలయును. చివరకు హరశాస్త్రియే గెలిచెను. వామదేవుఁ డున్నచోఁ దన యిష్టము వచ్చినట్లు జరిగినదేమో? అను నొక యాశ లేకపోలేదు. ఇప్పుడు వామదేవుని యవసర మంతగ లేదు. లేకపోవుట యేమి? యున్నది. బాలావిగ్రహము ప్రతిష్ఠింపవలయును. అందుచేత వసుంధరకు వామదేవునియెడఁ బూర్తిగా వ్యతిరేకభావము లేదు.

వామదేవుఁడు వచ్చుచునే యిట్టి వంకను జూచెను. వచ్చితివా? మహర్షీ! యని వసుంధర యావేగపడలేదు. ఉమాకాంతుఁడు సాష్టాంగప్రణామము చేయలేదు, వామదేవుఁడు వసుంధరను చూచుచునే "నా కిన్నాళ్లుగా వచ్చుటకు వీలు లేకపోయినది, స్వర్గములోఁ జాల వింతలు జరిగినవి. మనుష్యులకు మీ కా ప్రసక్తి యక్కరలేదు. నే నీ వచ్చుట మరల తిరిగి పోను. ఇచ్చటనే యుండెదను. ఇన్నాళ్లుగా నీకు సాహాయ్య పడలేకపోయినందు లకుఁ జాల చింతించుచున్నాను. కాని సర్వకాలములయందు మా యాశీర్వాదము, మా మహిమయు నిన్ను రక్షించుచునే యున్నవి. ఇప్పుడు దేవాలయసంప్రోక్షణ జరుగవలయును. నీ పినతండ్రి వేణుగోపాల స్వామిని ప్రతిష్ఠించవలయు నని కూర్చుండెను. నీ కది యిష్టము లేదు. బాలావిగ్రహము ప్రతిష్ఠించవలయు నని నీ కోరిక. బాలనే ప్రతిష్ఠింతము. హరశాస్త్రితో నేను చెప్పెదను. అతనివలన నేమియు నిబ్బంది లేదు." అంతటి వైముఖ్యములో వసుంధరకు వామదేవునియెడల సౌముఖ్యము గలిగెను. వసుంధర "మీరు మరల నన్ను వదలిపోరాదు. నేనిచ్చట నిస్సహాయురాలనుగా నున్నాను. ఈ కొమాటమును పెట్టుకొంటిని. పండ్లబిగువుచేతఁ గొనసాగించుకొనివచ్చుచున్నానుగాని నాకు సామర్థ్యము లేదు. గురుమూర్తులు తమరు దయచేయుదు రని యూరుసెల లెదురుఁజూచి చివరకు నిరాశ చేసికొంటి"నననెను.

ఉమాకాంతుఁడు నిలుచున్నవాఁడు నిలుచున్నట్లు క్రుంగిపోయెను. వసుంధరతోఁ దా నెంతయో నేర్పుతో మాటాడి యామెవిశ్వాసమును గడించెను. క్రమముగాఁ దానే యిచ్చట నధికారి కావుటకుఁ బునాది వేసెను. అతఁడు తన భార్యనఁ జూచి యెన్నాళ్లో యయ్యెను. ఆమెయందు దనకు మమకారము పోలేదు. ఆమె యోగిని యయిన దని మనసు విరుచుకొనెను. కాని పదునేనుదినములక్రింద నతఁడు రైలు దిగి వచ్చినప్పుడు వసుంధర తనవంకఁ జూచిన చూపుతో నతనికి నామె యెడ మరల మన్మథభావ మంకురించెను. ఈ యర్ధరాత్రమువందలి ప్రసంగములో వా రిద్దరు నట్టి వ్యవహారము మాటాడినను వారి చూపుల వెనుక శృంగారరసస్పర్శ తగులుచునే యుండెను. తాను నిదానించి చూచినప్పుడు వసుంధర కనుచూపు మలచుకొనుట, యొక లీలావిశేషముగా నిలచుండుట, యభినయించఁబోయిన తీక్ష్ణత్వము, కృతకముగా భాసించుట, మొదలయిన లక్షణములు వసుంధరయందు గోచరించెను. ఆ లక్షణము లామె తనయందుఁ బ్రసన్న యయిన దనుకొనుటగా సమన్వయించవచ్చుగాని యుమాకాంతుని సర్వమయిన యూహయు నిత్యము స్త్రీభావలగ్నమయి యుంటచే నతనికి సర్వస్త్రీల సహజవిలాసములు ప్రథమశృంగారస్ఫూర్తిమంతములు. ఈమె తాను వివాహమాడిన స్త్రీ. ఇచట నట్టి యూహ కలుగుట కభ్యంతర మేమి యున్నది? ఈమె యోగిని యందురా? అనుకొన్నంతగాఁ గన్పించలేదు. పరిపుష్టమయిన శరీరావయవములు. నిత్యసంస్కృతములయిన కేశములు. అందమయిన చీర. అవయవరమణీయతాస్ఫోరకముగా ధరించుట, అవయవసన్నివేశచారుత్వమును జిలికి దెచ్చు పరిమితభూషణములు. సర్వము సంసారిణీ లక్షణమే. అదియుఁ గాక నొక యధికారము. ఆమె కదలినచో, మాటాడినచో వందమంది దృష్టు లామెమీఁద నెంపి వినయము ప్రదర్శించుదురు. ఆమెవద్ద నెందు మాడు లక్షల యాస్తి యున్నది. అట్టి స్త్రీ నిజముగా యోగిని కానిచో స్పృహణీయురా లేల కాదు? ఆమెమీఁది తన యధికారము సహజసిద్ధమయినది. ఇప్పు డాలోచించినచోఁ దన చేతినుండి జారిపోయిన దన్న యధికారము మరల వచ్చినది. వచ్చినదే యనుకొనెను. ఇంతలో నీ వామదేవుఁడు వచ్చెను. ఇతఁడు వచ్చినంతనే తన చేతిలో నున్న యధికారము జారిపోయెను. జారిపోవుటయే గాదు. బల వంతముగా లాగికొనఁబడిన ట్లున్నది. తన యాధారము విచ్ఛిన్నమయిపోయిన ట్లున్నది. తన స్థితి నూఁతఁ దనకు లేన ట్లయినది. తా నచట నొక మనుజ డున్నట్లే లేదు. వసుంధరయొక్క సర్వశ్రద్ధయు వామదేవుని యందే నిక్షిప్త మయిన ట్లుండెను. ఉమాకాంతునకుఁ దా నచట నిలచుండెనో లేదో తనకే తెలియదు.

ఇంతలో నొక మహాశ్చర్యము జరిగెను. హరశాస్త్రి మేడమీఁదికి వచ్చెను. సంవత్సరమున్నరగా హరశాస్త్రి మేడమీఁది కెన్నడు రాలేదు. అప్పటికి రాత్రి మూడుగంట లయ్యెను. హరశాస్త్రి తన యాస్తియంతయుఁ బోయి తనకుఁ దా వండుకొనునప్పుడుకూడఁ బ్రొద్దుక్రుంకినంతనే పండుకొని తెల్లవాఁడల్లవారి లేఁచెడివాఁడు. వేయి డప్పు లాయనచెవులలో వేయించినను మెలకువ రాదు. ఇంత దేవాలయనిర్మాణము చేయించినను రాత్రుల యం దే పనిమీఁద నతని యజమాయిషీ యుండదు. సింగరవేలో, కళాధరుఁడో, భూషణమో యుండి! రాత్రులందుఁ బని చేయించవలయును. రాత్రిపూట హరశాస్త్రి నేదయినఁ గనుఁగొనవలసివచ్చినచో నది మరునాటి ప్రొద్దుటికే. ఆ హరశాస్త్రి రాత్రిమూఁడుగంటలవేళ వచ్చుట వసుంధర కాశ్చర్య మయ్యెను. ఆయన వచ్చుచునే వామదేవునకు నమస్కరించెను. వామదేవుని హరశాస్త్రి యెట్లెరుఁగును? తా నెరిఁగియున్న మాట తనతో నెన్నఁడుఁ జెప్పలేదే! ఆకస్మికముగాఁ దన యింటికి వచ్చినట్లే వామదేవుఁడు హరశాస్త్రి యింటి కేల పోరాదు? వామదేవుఁ డిట్లనెను. "హరశాస్త్రీ! నీకు నిద్రాభంగము చేసితిని." అని నవ్వి మరల "ఈనాటికి మేము వసుంధరావ్యవహారములో జోక్యము కలిగించుకొనవలసివచ్చినది. ఆమె యోగిని. నిజముగాఁ బ్రపంచముతో నామెకు సంబంధము లేదు. లోకమునందు ధర్మపంచయము చేయవలయు నన్న బుద్ధితో నామె యీ మహాకార్య మారంభించినది. ఇది మొదలు కొన్నాళ్ళవరకు మే మిచ్చటనే యుందుము. నవరాత్రములు పదునేను దినములలో వచ్చును. అప్పటికి దేవాలయసంప్రోక్షణ జరుగవలయును. బాలయొక్క నల్లపాలరాతివిగ్రహము దక్షిణాదిని దొరకును. ఇది కాక వేరే రోగివిగ్రహము కావలయును. ఆగమవేత్తలు రావలయును. నందిగామతాలూకాలో, నొక పల్లెటూరిలో నాగమవేత్త లున్నారు. కార్య మంతయు జాల తొందరగా జరుగవలయును. కళాధరు డున్నాఁడు. భూషణ మున్నాఁడు. ఇదుగో ఉమాకాంతుఁ డున్నాఁడు. వీరి ముగ్గురను నీ వెంటఁ బంపించవలయు ననుకొన్నచో నచటకుఁ బంపించుము. అవసరమయిన నీవు కూడఁ బొమ్ము. మొదట నా యాగమవేత్తలఁ గలిసికొని కావలసిన సంభారముల జాబితా నా కిచ్చుటకుఁ బంపవలయును. అతఁడు తీసికొరా దగిన వన్నియు సింగరవేలుచేతఁ జెప్పించెదను. కాని వసిష్ఠగౌతములు తెత్తురు. మే మిచ్చటనే యుందుము. రేపు ప్రొద్దుననే వసిష్ఠగౌతములను నావద్దకు రావలసినదని చెప్పుము. మరల నీతో నే నేమియుఁ జెప్పనక్కరలేదు. సంప్రోక్షణ ప్రారంభించునాటికే మరల నీతో మాటాడెదను" అనెను. హరశాస్త్రి మేడమెట్లు దిగిపోయెను. వామదేవుఁడు దిగిపోయెను. ఉమాకాంతుఁ డచ్చటనే నిలచుండెను. వసుంధరకు దిగ్భ్రాంతియో, యానందమో, సంతోషమో, యాశ్చర్యమో, నిస్తబ్ధతయో, యేమో తెలియదు. ఆమె తనతో మాటాడు నని యుమాకాంతుఁ డెదురుచూచెను. ఆమె మాటాడలేదు. మాటాడునట్టి స్థితిలోఁ గూడ లేదు. అతఁ డామెను పలుకరించలేదు. తాను నొక విచిత్రమయిన స్థితిలోననే యుండెను. అతఁడును నెమ్మదిగా మేడమెట్లు దిగెను. పోయి పండుకొంద మనుకొనెను. కాని వామదేవు డెక్కడకు పోయెనో యేమి చేయుచుండెనో చూడవలయు నని సించెను. నాలుగయిదు స్థలములు చూచి దేవిపీఠ మున్న పాకలో తొంగిచూచెను. పీఠప్రదేశ మంతయుఁ గుంకుమతోఁ బుష్పములతో నిండి ప్రక్కన వెలుఁగుచున్న దీపపుకాంతికి సృష్ట్యారంభమున హిరణ్యగర్భుఁడు రూప మేర్పరచబోవుచున్న యగ్నిగోళమువలె నున్న బ్రహ్మాండపిండమువలెఁ గన్పించెను. ఆ ప్రక్కనే వామదేవుఁడు కూర్చుండియుండెను. అతఁడు నిమీలితనేత్రుఁడయి పద్మాసనము వేసికొని యభయముద్ర తాల్చిన హస్తమును కించిదానమితముగా నిష్క్రియుఁడయి యుండెను. అది తాటి యాకుల పాక, చూరులవెంట, నారుల నడుమ, రాత్రులందు ఎలుకలు సమృద్ధిగాఁ దిరుగుచుండును. ఒక యెలుక సరిగా వామదేవుఁడు కూర్చున్న పైభాగమున నెండుకట్టువెంటఁ బరుగెత్తెను. చూరులో నున్న వస్తు వేదియో వామదేవునిమీఁదఁ బడెను. పడినవస్తువు బరువయినదిగాఁ గన్పించెను. వామదేవుఁడు కదలలేదు. ఉమాకాంతుఁడు గాబరా పడిపోయి క్రిందఁ బడియున్న యా వస్తువును చూచెను. అది కొబ్బరికాయలు కొట్టుట కుపయోగించెడు గుప్పెడు బొడిపె గ్గట్టు యినుప మేకు. ఉమాకాంతుఁడు వామదేవునకు దెబ్బ తగిలినదేమో యని దీపము పెట్టి పరీక్షించి చూచెను. వామదేవునిది వజ్రశరీరమా? అతఁడు నిజముగా మహాసిద్ధుఁడేమో?





మహమ్మద్ ముస్తాఫా అండ్ సన్సు
ఎక్సెల్సైర్ బ్రాండ్ జర్దా ఫ్యాక్టరీ
141 జానారోడ్, పో. బా. నెం. 455

అప్పులు

త్రైలిక మరతులమీద అప్పులు యేర్పాటు చేయబడును. వెంటనే దిగువ అడ్రెసుకు వ్రాయుండి.

BALKISHAN & Co.,
Post Box No. 114, Baroda.

ఆరోగ్యమందిరము

సర్కసు మైదానము, గవర్నరుపేట, బెజవాడ.

ఇచ్చట రోగులు నివసించుటకు చక్కని వసతిగలదు. శ్రీ భీమ్మగ్లన్న డాక్టరు అనంత లక్ష్మీపతి, బి. ఏ. ఎం. బి. అండ్ సి. యం. గారు మద్రాసునుండి వచ్చి ఈనెల 26-వ తేది మొదలు నెలాఖరు వరకు ఇచ్చట రోగులను పరీక్షించి సలహా యిచ్చెదరు.

బెజవాడ. 20-11-49. మేనేజరు, ఆరోగ్యమందిరము.

యెత్తుకు పైయెత్తు

వరాయ మందులను అమ్ముచుండు వారి యెత్తుకు పైయెత్తు. గుణమునకు పూచీయని బిల్లుపై వ్రాసి యిమ్మనడమే. గుణం చేయకుంటే డబ్బు తిర్గి పుచ్చుకొనడమే.

పిల్లల ఆరోగ్యానికి జె. డబ్ల్యు. డిపో వారి సైరిప్ టానిక్ గుణానికి పూచీయిచ్చి వర్తకులమ్మెదరు. మీ గ్రామంలో లేకుంటే వెంటనే ఆర్డరు ఇప్పించండి వర్తకులచేత వి. యస్. నారాయణ సన్స్‌వారికి, H. O. కాకినాడ.

బ్రాంచీలు: విజయవాడ, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి.

బహిష్టు: 'ఋతూదయాని' వాడిచూడండి. ఋతుస్రావం యథారథ పరిస్థితిలో జరుగుతుంది. 4/5 మాసాలపాటు బహిష్టు నిలిచిపోయిన కేసులైనా, ఇంకా ఏ ఇతర చిక్కులైనా 24 గంటలలోగా అద్భుతంగా నివృత్తి పొందగలవు. గ్యారంటి రు. 5/- వి. పి. ఛార్జి 0-14-0. (స్ప్రింగ్) రు. 20/- "ఉదయిని" నిరపాయమైంది. కాశ్వరానికి రు 6/- తాత్కాలికం రు 3/- వి. పి. 14 అణాలు.


ఒరుబీజం వరిబీజం, దోదకాలు, అర్సిటిస్, వాతరోగం మున్నగువాటికి "నిషాకర తైలాన్ని" పైపూతకు ఉపయోగించటంవలను, రోజుకు నేరభోషదాన్ని సేవించటం వల్లను శాశ్వతంగా ఉపశమనం పొందగలరు. గ్యారంటీ వెల రు. 6-8/- వి. పి. ఛార్జీ 0-14-0.

Kaviraj S. K. CHAKRAVORTY (A.P.)
126/2, Hazra Road, Calcutta 26.

స్టాకిస్టు:— మిల్టన్ అండ్ మిల్లర్, 157 బ్రాడ్వే, మదరాసు.

సుధాచంద్రిక
అన్ని శగలకు ఒక్క రోజులో గుణము
క్షీరసముద్రం ఫార్మసీ
రాజమండ్రి.

ప్యూమిలెట్
రుచ్యమైనది
గొంతు జబ్బుకు
దేవదారుసంబంధమైనది.
ఊపిరితిత్తులను, గొంతుకను అంటురోగములనుండి రక్షించును.



బెంగాల్ కెమికల్ ప్రాడక్టు

BENGAL CHEMICAL
కలకత్తా :: బొంబాయి

మదరాసు యేజంట్లు:
ఎల్. దేశాయ్‌గౌండర్ & కంపెనీ,
41, బంకరు వీధి, మదరాసు.

ఇప్పుడు మంచి నోటి సువాసన

... నిమిషాలవరకే కాదు

గంటల కొలదీ గూడ



శాస్త్ర పరిశోధనలవల్ల నూటిలో 80 కంటె హెచ్చు మందికి-నోటి దుర్వాసన నివారింపబడినది. నిమిషాలవరకే కాదు-గంటలకొలదీ-ఎట్లా? ఒకసారి లిస్టరిన్ టూత్ పేస్టుతో - దీనిని ఏ యితర దంతధావన ద్రవ్యముతోగూడ పోల్చిచూడండి.

ప్రత్యేకముగా నురుగు గుణము
మంచి నోటి సువాసన

క్రొత్త లిస్టరిన్ టూత్ పేస్టు మీ పండ్లను శుభ్రపరచి సహజలావణ్యముతో నిగనిగలాడునట్లు చేయును. దాని నురుగు ఎక్కువకాలము మీనోటికి మంచిసువాసన చేకూర్చును.


కొత్త లిస్టరిన్ టూత్ పేస్టు వాడితే, మీ నోటి సువాసనతో, నవ్వుల కాంతితో, మీ శ్వాస్య ప్రాసన్నపుడు ఎంతో మనోహరంగా వుంటుంది. అది పండ్లను తెల్లపరచును. నోటికి మంచి సువాసన చేకూర్చును. మనోల్లాసము కలిగించు క్రొత్త లిస్టరిన్ టూత్ పేస్టు.




క్రొత్త

నోటి సువాసనకు

57 B




# స్వర్గానికి నిచ్చెనలు

## కవిసమ్రాట్: శ్రీ విశ్వనాథ సత్యనారాయణ

౨౧

చివరకు వేణుగోపాలస్వామియా? లలితయా? ఎవరికీ దేవాలయ ప్రతిష్ఠాపన మన్న ప్రశ్నము తొలంగ కుదిరి యీసరసల్లి యయ్యెను. హరశాస్త్రి మిక్కిలి పట్టుబట్టెను. వామదేవుఁడు హరశాస్త్రిని దేవీవిగ్రహోదులు శైవాగమవేత్తలు సంగ్రహింపఁబడుటకై పంపింపగా నతఁడు సర్వము నిష్ఫలమయము చేసెను. వామదేవుడాశ్చర్యపడెను. హరశాస్త్రి తన గీచిన గీటు దాటనివాఁడు. మేడమీఁద నందరు నుండగా వామదేవుఁడు హరశాస్త్రిని గ్రుడ్లుమిమి చూచెను. హరశాస్త్రి విరుచుకొని నేలపైఁ బడెను. రెండు నిముసములకు లేచెను. హరశాస్త్రి లోకక్రొక్కిన క్రౌంచువలె నిలుచుండెను. అతని మొగమున పుష్కలావర్తక మేఘములు, మహోష్మంములు, ఘోరాశనులు, బ్రద్దలగునట్లు కన్పించెను. వామదేవునంతటివాఁడు మెత్తని మాటలతో నిట్లనెను. "ఓయీ! అది యేమి యట్లు పడిపోయితివి? నీవు నాకుఁ బ్రియశిష్యుఁడవు. నీవు లేనిచో నాకు నిము…

…మరియు నతఁడు పూర్వము తనచే నిరాకరింపఁబడినవాఁడయినచో నీ గృహస్థు చేయు మర్యాద మితిమీరిపోవును. వామదేవు డచటికి సన్నతుప్పరలో వచ్చెను. ఆ తుప్పర జలిసిబలిసి వాన యయ్యెను. వామదేవునకును వర్షమునకు నేదియో సంబంధమున్నట్లున్నది. అతఁ డొక ప్రళయవర్షాకృతి కావలయును. వర్షమెక్కువయయిన కొలఁది వామదేవుఁడు వెళ్లెద ననెను. ఇంత వానలో నెట్లు వెళ్లుదురు! వెలిసినతర్వాత వెళ్లవచ్చు నని కళాధరుఁ డాపెను. ఆ వాన…

…కలవాఁడు! కడుపునబుట్టిన బిడ్డను చిబుకమును, శిరోజములను నిమిరినట్లు నిమిరి వీపుపైఁ దట్టెను. "ఇంత బంగారమువంటి భార్య నీకు దొరకెను. నీ వదృష్టవంతుఁడవురా! కళాధరుఁడా! ఈమె బంగారుతల్లి, పసిడిబొమ్మ, రలనాలరాసి, ఆమె మాటాడుచుండగనే వీణ వాయించుచున్నట్లున్నది. ఈ పిల్లలువలె నిన్నుఁబోలి పుట్టలేదు…

౨౨

తెల్లవారినది. రామాపురమునందుఁ బ్రతి దినము తెల్లవారినట్లే తెల్లవారినది. కాని ప్రొద్దెక్కినకొలఁది ప్రతిదినమువలెఁ దెల్లవారినట్లు లేదు. హరశాస్త్రియింటి చుట్టు జనము మూగనారంభించిరి. చాల మంది మూగిరి. దారివెంటఁ బోవుచున్న ప్రతివాఁడును మూకలో నున్న నెవనినో…

…గాయ. హరశాస్త్రి మరణము మొదలు పట్టణమంతయు గ్రమక్రమముగ దేవతా పీఠమునకు విముఖమయ్యెను. ఊరిలో నదివరకు భక్తులుగా నెవ గుండిరో వారే భక్తులుగా మిగిలిపోయిరి. పూర్వమువలె నితరజనములు వచ్చుటలేదు. పండితులు వత్తురు. గాయకులు వత్తురు. కవులు వత్తురు. హరికథలు చెప్పఁబడును: పూర్వమువలె గ్రామమంతయు విరుచుకొనిపడుటలేదు. చుట్టుపట్ల గ్రామములనుండి చికిత్సార్థులై జనమువచ్చుట సన్నగిల్లెను. ఈ దేవతా పీఠము కృత్రిమమని, వసుంధర కామావిష్టయగు నొక యభినేత్రి యని, వామదేవుఁడు నరహంతయని…

…తలుపు తెరచెను. కళాధరుఁడు లోనికి వచ్చెను. వామదేవుఁడు మంచముమీఁదఁ బరుండియుండెను. పిల్లలిద్దరు ప్రక్కనున్న చిన్నమంచముమీఁద నిదురబోవుచుండిరి. కళాధరునకు గుండె తట్టుకొనుమనిపించెను. తన్ను గ్రామాంతరము పం…

…యుండును. కాని పరమేశ్వరుడు నావలె నప్పుడప్పుడు వచ్చుచుండును. నిన్నిప్పు డీరీతిగా సముద్ధరించితిని." అని వామదేవుఁడు వెడలిపోయెను. తరువాతఁ గళాధరుఁడు తెల్లవారు లేచ్చుచుండెను. నీల గుట్టు పెట్టి నిద్రబోయెను.


# ఏ మిచ్చేది?

ఎంతో అప్యాయంగా మెచ్చుకొనేదీ, మీ అభిరుచిని ప్రతిబింబింపచేసేదీ, అయిన బహుమతిగా—ఎవర్‌షార్ప్ జూయలర్ సెట్టును యివ్వండి. అది ప్రశస్తమైన పనితనము, మనోజ్ఞమైన డిజైను, ఎక్కువ ప్రయోజనకారి గల సెట్టు. దాని పూర్తిబంగారు పాయింటు ఏమాత్రం వత్తిడి లేనంత మెత్తగా వ్రాస్తుంది. పేరొందిన జీగ్లర్‌ఫీడ్ విధానం వల్ల సిరా పొర్లిపోదు, కక్కదు. దానికి యీడు జోడైన రిపీటర్ పెన్సిలు. మీట నొక్కినంతనే కొత్త ములుకులు వస్తుంటవి.


ఈనాడే మీ స్టేషనరు వర్తకుని జూయలర్ వర్తకుని అడగండి, అందమైన బహుమతి పెట్టెలో మిక్కిలి ప్రశస్తమైన బహుమతిని యివ్వమని అడగండి:


దిగుమతి నియమములవల్ల స్టాకు పరిమితంగా మాత్రమే దొరికింది. మీ జూయలర్ సెట్టు తప్పక తెచ్చుకొనండి.

ఎవర్‌షార్ప్ వారి జూయలర్ సెట్

EVERSHARP

ఎవర్‌షార్ప్ ఏజెన్సీ. బొంబాయి: డాంటే మ్యూచువల్ బిల్డింగ్, హార్న్‌బీ రోడ్డు, ఫోర్టు. కలకత్తా: 10, చౌరంఘీ. బెంగుళూరు: 2, సౌత్ పెరేడ్.




## పవెల్సువారి అంగవైకల్యపు పరికరాలు

అంగవైకల్యం సరిచేసే పరికరాలు, మాయ అవయవాలు, ఎదుదీజానికి పట్టాలు, బెల్టులు మావద్ద తయారవుతవి. నిపుణుడైన యూరోపియన్ టెక్నీషియన్ ఎప్పుడు హాజరుగా వుంటాడు.

పవెల్సు లిమిటెడ్, బొంబాయి 4.

POWELLS LIMITED BOMBAY No. 4

# స్వర్గానికి నిచ్చెనలు

## కవిసమ్రాట్: శ్రీ విశ్వనాథ సత్యనారాయణ

౨౧

...పుచ్చుకు తీసినట్లు కనిపించకుండ సలు తీయగలడు. రామశాస్త్రి నిగూర్చి, వానిగూర్చి తెగినంత యతనికి తెలిసెను. మశాస్త్రి సంపన్నగృహస్థు. అతని కు కుమార్తెలు. అల్లుండ్రును ధనవంతు. పెద్దయల్లుడు రాజధానీనగరములో టుపాటిక రూపాయల జీతమువాడు. తని కొక యేబది యెకరముల మాగాని డు. అతని పేరు నరసింహమూర్తి. లోభి.

...టుక కోసికొన్నను దమ్మిడీ బయట పెట్టడు. చివరకు భార్యకు చీరలుకూడ నడు. ఆమె కట్టుకొనుచున్న చీరలు పినుపట్టినతోడనే పుట్టింటికి వచ్చును. చట రెండుమూడు నెల లుండును. వదలి పోవునపుడు కావలసినవన్నియు దీసికొని పోవును. నరసింహము తా నింటిలోనికి ఉప్పుపప్పులయిన సరిగా దీసికొనిరాడు. కాని యతనికి జ్యోతిషపుపిచ్చి గలదు. తన జాతకచక్రమును, చేయియు జూపిం చినవారికి జూపెంచకుండ జూపించును. అరచి చచ్చినను దమ్మిడి యెవ్వరికిని రాల్చని యీ నరసింహము జ్యోతిష్కులు వచ్చినను సాముద్రికులు వచ్చినను మంత్ర శాస్త్రవేత్తలు వచ్చినను తెగ ఖర్చు పెట్టును. అప్పుడింటిలో పెండ్లి జరిగినట్లే. వా డొక్కొక్కడు పదిదినములకు దక్కువ యుండిపోడు. ఆ పదిదినములు వారియిల్లు దివాణము. రెండవయల్లుడు వంద యెకరముల యాసామి. ఇంగ్లీషు చదువుకొన్నాడుగాని యుద్యోగము చేయ నసెను. ఇంటివద్దనే యుండును, వ్యవసా యము చేయించును. ఆ యల్లునకీ యల్లు నకు నన్నివిషయములయందును పోలిక యనునది లేదు. అత డెంత లోభియో యిత డంత వితరణి. ఈయనపేరు గోపాల రావు. గోపాలుడు సామాన్యముగా భార్యను పుట్టింటికి బంపడు. అమెను జూచినచో నొకజమీందారుభార్యవలె నుండును. ఆమె యనూర్యంపశ్య. నిత్యము సర్వా భరణభూషితయై పలిపంపు దువ్వలువలు తాల్చి తల మాయకుండ వలువ మాయ కుండ మహారాణివలె నుండును. గోపాలుని కు జ్యోతిషమునందు నమ్మకము లేదు. సాముద్రికమునం దంతకంటెనుండ లేదు. బ్రాహ్మణు డింటికి వచ్చినచో యథేచ్ఛ ముగా నింటిలో దినిపోవచ్చునుగాని యెట్టి యేగాణీ యీయడు. నటకులకు, గాయకు లకు, చిత్రకళావేత్తలకు, సమృద్ధిగా నిచ్చును. వేదవిద్యార్థుల కిచ్చును. అతనికి వ్యామోహములు లేవు. సిగరెట్టయినను త్రావడు. ఈ యిద్దరల్లుండ్ర సంగతి వామ దేవుడు తెలిసికొనెను. నరసింహమునకు మామగారి యాస్తిమీద గోరిక కలదు. గోపాలునకు లేదు. మామగారికి బుత్రో దయ మయినచో గోపాలుడు సంతోషిం చును. నరసింహమున కభిమతము గాదు. అభిమతము గాదుసరికదా! భార్యతో చెప్పుడును మామగారి సుతోదయవాంఛను గూర్చి వెకసక్కెము లాడుచుండును. "ఆయన కరువదియేండ్లు వచ్చినవి. ఇంకను సంతానము కలుగునట. గొడ్డురా లికి బిడ్డలు కలిగినట్లే" యని భార్యతో నన్నచో నామె "మా నాయనగారికి యరు వదియేండ్లు కాదు. యేబదియెనిమిదియే యనను. "ఎచ్చె యేబదియెనిమిది కాదు. ఇరువదియెనిమి"దని యిత డుపాలంభిం చును. రామశాస్త్రిని వచ్చి తన యింటిలో నుండుమని గోపాలుడు మనను రామశాస్త్రికి నలుబది యెకరముల సుక్షేత్రమైన మాగాణి కలదు. ఆయనభార్యకు నలుబదియేండ్లు దాటినవి. తనకు బురుషసంతానము కలదని యే దైవజ్ఞుడును చెప్పుచుండును. మొదటి సారి వానలో వామదేవుడు వెళ్లుచున్న ప్పుడు రామశాస్త్రి యీ మహాయోగివలన నా మహాసిద్ధునివలన, నా పరమేశ్వరుని వలన మరల నా నిశె వినెను. ఆ వామ దేవుడు తరువాత రెండేండ్లవరకును గన్పిం చనేలేదు. ఇప్పుడు కన్పించెను. రామ శాస్త్రి ప్రతిదిన మభియసంఖ్యల జేవతా నిలయమునకు బోవును. వామదేవునితో మాటాడుటకు బ్రయత్నించును, వామ దేవుడు మాటాడడు.

ఇట్లుండగా నొకనా డగ్రారాత్ర మున వామదేవుడు పెద్దచలిలో రామశాస్త్రివీధియరుగుమీద బండుకొని యుండెను. రామశాస్త్రి వీధిలోనికి వచ్చి చూచి యెవరువా రని యడిగి తెలిసి కొని "స్వామీ! చలిలో నిచ్చట నెందుకు. లోనికి దయచేయు"మని ప్రార్థించెను. వామ దేవుడు మాటాడకుండ లేచిపోయెను. నీ కర్మపరిపాకము పొందినపుడు మా యను గ్రహము కలుగును. అప్పుడు మేము వత్తు మని చెప్పి వెడలిపోయెను. పోయి యాం జనేయునిగుడివద్ద నున్న యింటి సింహయరుగు మీద బండుకొనెను. అది తోలిసాదు మెచ్చిన లీలయిల్లు. లీలభర్త సుబ్బయ్య. సుబ్బయ్య చాలాకాలము చేతిలో గుమాస్తా. అతనికి నలుబదిరూకల జీతము. అతనికి బిల్లలు లేరు. ముసలితల్లి యుండెడిది. చనిపోయినది. అతనికి పెట్టుబేళ్లలో బాలికవయోభరముల పొల మున్నది. దాని మీద పాలునకు నరువదిరూకల యాదా యము వచ్చును. పిల్లలేని యిల్లున్నది. భార్యాభర్త లిద్దరేనా ... ంసార మ

ప్రస్తుతలో మెల్లగా సాగుచున్నది. సుబ్బయ్య మట్టిబొమ్మ. లీల బంగారుబొమ్మ. కాని లీలచాల బుద్ధిమంతురాలు. పాడకల్ల వన్నె తెచ్చినది. ఈ విషమదాంపత్యము దుర్జా తుల కెంత మోహోపాదక మయినదో! యామె సౌశీల్యముచేత నంత మోహవిచ్ఛే దక మయినది. సౌశీల్య మనునది సహజ ముగా దనువున బుట్టును. పరిస్థితు లొక్కొ క్క వేళ దానికి విచ్ఛేదకముగా నుండ వచ్చును. మరియొకొక్కప్పుడు ప్రోద్బలక ముగా నుండవచ్చును. ఆమె పేరు చెప్పి నచో నా చుట్టుపట్ల నామెకాంతను, నా మెసోగసు, నామెను గన్నెత్తి చూడ రాని లక్షణము ప్రశంసాతీత మైనవి. ప్రశంసాతీత మనగా? జనులు పొగడి పొగడి సహజమైనస్థితిగా నంగీకరించి యూరకుండిరని యర్థము.

ఆ రాత్రి సుబ్బయ్య బయటకు రాలేదు. వామదేవుని జూడలేదు. లీల తవారభ్య మొదట రెండుమూన్నాళ్లు వామదేవుని ప్రశంస విన్నది: ఆమె పట్టిం చుకోలేదు. రెండేండ్లు గడచినతర్వాత మరల వామదేవుని ప్రస్తావము వినిపించి నది. నీలసంగతి నోటనోట చెప్పికొను చున్నారు. హరశాస్త్రిమరణమునుగూర్చి చిలవలుపలవలుగా వార్తలు ప్రయాణములు చేయుచుండెను. వామదేవు డనినచో భక్తియు గౌరవమును మీరినిమించి భయ మును బట్టణములో గొన్నియెడల దాండ వించుచుండెను. రామశాస్త్రిగారి భార్యకు, లీలకు నాకాసిపోకాసి సంబంధ మున్నది. అయనమూడవతరము మేనత్త లీలనాయనమ్మకు మేనమామకూతురో? యేదో? యగునట. అందుచే నెప్పుడయిన రామశాస్త్రిభార్యయయిన కామాక్షమ్మ లీలయింటికి వచ్చును. లీల యెవ్వరి యిం టికినీ బోదు. ఆ మరునాడు కామాక్షమ్మ లీలయింటికివచ్చి వామదేవు డంత చలిలో నిరుత్తరీయుడై తమయింటి యరుగుమీద బండుకొనుట, యోగులు ద్వంద్వాతీతు లగుట వారికి నెవరిమీద నను గ్రహము కలుగునో వారియింటికే వారు వచ్చుట మొదలయినవి గంటసేపు ప్రసంగించి వెడలిపోయెను. తరువాత నాల్గునాళ్లకు ప్రొద్దు గ్రుంకినతర్వాత వామదేవుడు యాదృచ్ఛికముగా వారియింటిముందుగ బోవుచు లీలయింటిలోనికి బోయెను. సుబ్బయ్య గౌరవముచేసెను. నాటిరాత్రి వారియింటిలో భోజనము చేయుమనెను. వామదేవుడు తనకు శిష్యులు కానివారి యింటిలో దాను భోజనము చేయననెను. సుబ్బయ్య నాటిరాత్రి వామదేవుని శిష్యు డయ్యెను. శిష్యు డగుట యనగా మనో వాక్కాయములచేత గురుద్రోహము చేయరాదు. శరీరాత్మలు రెండును సర్వ స్వము గ సమర్పణము చేయవలయును. గురువుయొక్క యుచ్ఛిష్టము తినవలయును. శరీరము మిథ్య. దానియం దభిమానమును, మోహమును సంపూర్ణముగా నశింపజేయ వలయును.

"గురుర్బ్రహ్మా గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః గురు స్సాక్షాత్పరబ్రహ్మ" ఆరాత్రి భార్యాభర్త లిద్దరు గురూచ్ఛిష్ట మును భుజించిరి. ఉచ్ఛిష్ట మనగా? గురువు తిన్నతర్వాత తినుట కాదు. గురువు తాను భోజనము చేయుచు తన విస్తరిలో నుండి తన తినుమన్న యెంగిలిముద్ద వారి విస్తళ్లలో వేయుట. అది యొకదీక్ష. దాని పరీక్షలు చాల యున్నవి. గురువు విష మును త్రాగుమన్నచో త్రాగి తీరవల యును. గురువునందు సంపూర్ణముగా విశ్వసించినవానికి మరణభయము లేదు. పేడ నీళ్లలో గలిపి యిది యమృత మని త్రావు మన్నచో త్రావితీరవలయును. ఇట్టి యనేకములయిన పరీక్షలకు సుబ్బ య్యయు లీలయు దాళుకొనిరి. గురువులో శిష్యు లంతర్భాగము. గురువు పరమేశ్వ రుడు. పరిపూర్ణుడు. అతనియందు దోస ముండదు. అతడు చేసినపని దోస మను కొనుట గురుద్రోహము. మోక్షభంజకము. ఈరీతిగా లీలయు, నీలవలె నయినది. నీలకు లీలకు భేద మేమనగా? నీలలో శృంగారభావము చాలదు. లీలలో శృం గారభావమే లేదు. ఆమె యమాయకు రాలు. తా నొక విచిత్రమయిన యవిజ్ఞాత మయిన మనోభావములోనుండి సర్వము గురుర్గనుగా భావించుచుండెను. మనో వాక్కాయములచేత నంతయు గురుక్షైం కర్యముగా భావించుచుండెను. లీలను గురించి సన్నని యప్రతిష్ఠపు పొరసాగుకటి సాగినది. కాని యది విజృంభించలేదు. ఆమె ప్రవర్తనలో నొకనాటికి నేటి కేమియు భేదము లేదు. పూర్వముకన్న నామెయం దొక యతిశయము గన్పించెను. ఆ మెయందు బూర్వ మొక సామాన్య మయిన భక్తిప్రపత్తులును నాహారములు

నుండెడివి. ఇప్పు డవి విపరీత మయిపోయి నవి. కోడికూతతో మేల్కాంచి చన్నీళ్లు తెలార స్నానముచేసి పగలు పన్నెండు గంటలువరకు ధ్యానమునందే యుండును. ప్రొద్దు గ్రుంకినతర్వాత మరల జపప్రయ త్నయై ప్రొద్దుపోవువరకు నట్లే యుం డును. ఇరుగమ్మలు పొరుగమ్మలు వచ్చి చూతురు. ఆమెయొక్క నియమతీవ్రత వారియందరి సంశయచ్ఛేదకముగా నుండును. ఆహా! యెంత యమాయకమయిన ప్రవృత్తి? ఎంత గురుభక్తి? తర్కలేశ మయినను స్పృశించని యెంతటి యచ్ఛ మైన నిశ్చలబుద్ధి? ఆమె శరీర మామెకు దెలియదు. ఆమెమన స్సామెకు దెలియదు. ఆమెయాత్మ యామెకు దెలియదు. సరిగా త్రిశంకుస్వర్గమనగ నిదియే.

దేవతానిలయమున కొడమళయాళ మని పేరు వచ్చినది. ఈ పేరు వచ్చుటకు కారణము తరువాత జెప్పబడును. ఈ మళ యాళములోనికి మరియొకయువతి వచ్చెను; ఆమెపేరు శారద. ఈమె క్రొత్తదికాదు. పూర్వము మాటలు రాక పిడుసుపడినప్పుడు మాటలువచ్చిన స్త్రీ యీమెయే. ఒక్కొ క్క స్త్రీ యొక్కొక్క విలక్షణమయిన శరీరవిన్యాసము గలది యగుటచేత నా విన్యాసము శారదయందు మిక్కిలియు విలక్షణమైనదై యామెశరీరసౌభాగ్యము, యౌవనమహాప్రౌఢదేహళీ నిహితమందార మాలికాసదృశమయినదగుటచేత నిలయ మునొక్క ప్రతిష్ఠ మిక్కిలియు నెక్కువ యయ్యెను. శారద రెండేండ్లుగా భర్తతో నిలయమునకు బోవలయు నని పోరాడు చుండెను. ఆ దేవతామహత్త్వములవలననే తనకు వాగ్వ్యాపారము గలిగెను. భార్యా భర్తలు తా మిద్దరు జీవితాంత మా నిలయ మునకు దను, మనో, ధన, ప్రాణములతో గృహస్థులై యుండవలయును. చెవిలో నిల్లుకట్టుకొని పోరగాపోరగా నామెభర్త యంగీకరించెను. కొందరు చిత్రమైనసృష్టి. వివేక మవివేకము రెండును గలిసియుం డును. లౌకికముగా నెంతయేని వివేక వంతులుగా గన్పించుచుందురు. లోక వ్యవహారమునందు గాపలసినంత గడుసుదన ముండును. అంత గడుసుదనములో నొక చోట వారు పడెడుభ్రాంతి నిరవధికముగ నుండును. శారదభర్త తాదృశుడు. నిలయ మునకు వచ్చిన శారద నిలయమునందే యుండిపోయెను. అతడు కొన్నాళ్లుండి వెడలిపోయెను. శారద ప్రార్థనలలో, భజన లలో, గురుదీక్షలలో నిమగ్నురాలయ్యెను.

వామదేవుడు రామశాస్త్రియింటికి దరు చుగా బోవుచుండెను. రామశాస్త్రి యింటిలో గలశము పెట్టెను. నిత్యమైన దేవతాపూజలు నర్చనలు సాగుచుండెను. చుట్టుపట్ల నమ్మలక్కలందరు వత్తురు. ప్రొద్దుపోవువరకు గూర్చుందురు. ప్రసా దము స్వీకరించి వెడలిపోవుదురు. ప్రతి శనివార మిది జరుగుచుండెను. ఒక శని వారమున రామశాస్త్రి వామదేవుని వినయ వినమితోత్తమాంగుడై "స్వామీ! మీ సంపూర్ణానుగ్రహ మెప్పుడు కలుగు"నని ప్రశ్నించెను. వామదేవు డా "రాత్రియే" యని చెప్పెను. కాని సంపూర్ణ మయిన ఫలోదయమునకు నెండుమాసములు గడువు పెట్టెను. ఆనాడు పూర్ణాహుతియు కుంభాభిషేకమును జరుగవలయును. ఈ లోపుగా రామశాస్త్రియొక్క ధనము నీటి కన్న గనాకష్టముగ వ్యయ మగుచుండెను. వామదేవుడు ప్రతిశనివారమున వేయి రూపాయలు ఖర్చుపెట్టించుచుండెను. ఒకనాడు వామదేవుడు ప్రయాగలో సప్త గులను గలిపికొనవలయును. మరియొక నాడు కైలాసశిఖరమున సిద్ధసాధ్యకిన్న రుల నృత్యము జూడబోవలయును, మరి యొకనాడు సత్యలోకమున హంసోత్స వము జరుగును. బ్రహ్మదేవుని వాహన మయిన రాజమరాళపతి నాడు బ్రహ్మ వాహన మయిన మొదటిదినము. ఆనాడు సరస్వతీదేవియొక్క కచ్ఛపీపూజయు, నారదుని మహతీపూజయు జరుగును. భక్తు లందరు నిలామొక లీగయు కాని తీసికొని పోవలయును. ఇట్టి న్యయములు వందలాది రామశాస్త్రికి దప్పలేదు. పుట్టినంత మేర ధనమును త్రవ్వితెచ్చెను. తాకట్లు పెట్టెను. పొల మమ్మజూచెను. కాని యాయనకు వామదేవునియందు విశ్వా సము సడలలేదు. అదేశమువలె వృద్ధి బొందుచుండెను. ఆనాటిరాత్రి గొప్ప మహోత్సవము. గదిలో నామాక్షమ్మ గురుపాదములమీద శిరస్సు నుంచి ధ్యాన మున్నరాలై యుండెను. సాంబ్రాణి,

హారతికర్పూరము, అగురు మొదలైన సుగంధద్రవ్యములయొక్క ధూమము గది యంతయు సమావృతమై యుండెను. ఆనాడు పూర్ణిమ. రామశాస్త్రి దొడ్డిలో తులసికోటవద్ద నిలచుండి చేతులు జోడించి చంద్రునివంక జూచుచు గురూపదిష్టమైన మంత్రమును జపించుచుండెను. రాత్రి పన్నెండుగంట లయినది. పాడయంతయు నిద్రపోవుచున్నది. కామాక్షమ్మయు నలు బదిగ్రేండ్లు. ఆమె స్వచ్ఛమైన సంసా రిణి. గురుపాదనిహితమయిన మస్తకము గురుమస్తకనిహిత మయ్యెను. ఆమెపాద ములు గురుపాదనిహితము లయ్యెను. గురువు రెండుగంటలకు వెడలిపోయెను. తరువాత భార్యాభర్తలిద్దరు గురుస్పర్శచేత బవిత్ర మయిన శరీరములను యోనవులవలె బరి ష్వక్తములు చేసికొనిరి. పరమేశ్వరాను గ్రహము వారియందు బరిపూర్ణముగా ఫలించినట్లు భావించిరి. ఆ స్త్రీకి వారసుడు కావలె ననుకొనెను, రామశాస్త్రి. ఆ స్త్రీ యించుమించుగా పోయినవేళ వారసుడు కలుగునేమో?

౨౨

ఊరంతయు రెండు చెక్క లయి నది. నిలయపు చెక్క నిలయేతరమైన చెక్క. సనాతనులందరు నిలయపు జెక్క లో జేరిరి. జనములో గల్గు మార్పు జరిగి నట్లు తెలియదు. ప్రారంభములు, ఫలాను మేయము లన్నట్లుండును. ఎప్పు డే యుద్రేక మెచ్చట బయలుదేరునో? అది యెట్లు పరిణామము చెందునో? మాతృమై కంటికి నూహకు నందరానిదిగా నుండును. నిలయము యూపనుకట్టినప్పటినుండియు మరియొక ప్రతిపక్తి గ్రామములో బయలుదేరెను. ఇది 'యావ' నినచో నాదు 'గేడ' యనువా రెప్పుడు నుందురు. ఆస్తికమత మెప్పుడు పుట్టినదో నాస్తిక మతము నప్పుడే పుట్టినది. ఆస్తికమతము పారలౌకికము. నాస్తికమత మిహలౌకికము. రామాపురములో నాస్తికమతమునకు బూర్వము విజృంభణము లేదు. ఏమతమయి నను విజృంభించుటకు దగినపరిస్థితు లేర్ప డవలయును. కాని ప్రపంచముయొక్క చక్రిలో నాస్తికమతము విజృంభించి సర్వజగత్తు నాక్రమించినది. కాల మెప్పు డును గనుపించదు. అ నాస్తికమతముకూడ నే బాధ్యత మనిరో నేరుపెట్టుకొని విజృంభించవలయును గాని దానియంత దానికి శక్తి చాలదు. నాస్తికమత మేమి? ఆస్తికమత మేమి ఏదోయొక తోడు గు తోడికొనవలయును. వట్టికుర్చీ నాపించి దీనిని రా జనుకొనవలయును. అన్నచో నెవ్వరు ననుకొనరు. ఒకపురుషు డచ్చట రాజువలె గూర్చుండవలయును. వాడు శిక్షించినచో మాటాడకుండ నూరకొం దురు. వానిశాసనమును బుద్ధిపూర్వకముగా నంగీకరింతురు. ఈ మానవప్రకృతి విచిత్ర మయినది. ఎవనిపని వాడు చూచుకొనడు. పరానికి పరమునజనను పరులపని తీర్చి పెట్టెదువాడే. రాజకీయవేత్తలు, మత కర్తలు వీరిలో బ్రధానులు "స్వయం తీర్ణః పరాంస్తారయతి" యన్న దానికంటె మిథ్యావాదము లేదు. తాను తీర్ణుడగుట యెన్నడును లేదు. వాడు పరులను దరింప జేయుటకే పుట్టుచున్నాడు. ఇట్టి జనుల సంఖ్య వృద్ధిబొందినకొలది కలికాలము వృద్ధిబొందుచున్నది. లోకమును మోసము చేసి ప్రతారించువారు నాస్తికులలోనే పుట్టుదు రనుటకు వీలులేదు. ఆస్తికులలో నెక్కువమంది పుట్టుదురు. ఆస్తికుడుగాని నాస్తికుడుగాని వాని జీవిక కాధారము యెప్పుడు వాడు కిరివుమ గాకతప్పదు. ఒక యధికారవాంఛయో, కాముకత్వమో? యధికముగా నున్న పురుషుడు వాని కీ రెంటిలో నేదివీలో యీ తోడు గు తోడికొనును. అది పీఠము, శిష్యులు, లోక సంగ్రహము, తద్విమానలవల్లనుండి ధనము సంగ్రహించుట. ధన మెక్కువ గా నున్నప్పుడు వితరణ మెందు కుండదు? వితరణశబ్దవాచ్యము గాని వితరణము లోక మునందు సర్వదా ప్రచురదేశయం దుం డును. కీర్తివచ్చునను నాశ యొక్కటే. ఈ యశోవాంఛ సర్వజనసామాన్య మయి నది. అధికారవాంఛ సంఘబలము కల వాని కుండును. కామవాంఛ యౌవనవరా ప్రవృత్తు కుండును. యశోవాంఛ నిరవసాక మయినది. తృణకపిలికాదా వ్యాపించి యున్నది. అధికార, కామ, యశోవాం ఛలు మూడును తానొకటికి కలిసివచ్చును. ఆస్తికత్వముచేత గామవాంఛ సాగను

నాస్తికత్వముచేతను గామవాంఛ తీరును. ఆస్తికులలో బలురకములయిన యాస్తికు లెట్లుందురో! నాస్తికులలో గూడ నట్లే యుందురు. ఆస్తికులమీద గోపముచేత నొకడు నాస్తికుడు. ఆస్తికులలో గొందరు జీవితములలో చెడిపెట్టిన నున్నారు. తా నా పెట్టినను జేరుట సాధ్యము కాదు గావున తాను నాస్తికుడు. జీవితములో నెదో పొరపాటు జరిగి యొకడు భ్రష్టు డైనాడు. అప్పటినుండి నాస్తికుడు. వాడు వాచాటు డయినచో, వాడు విద్యావంతు డెయినచో, వాడు పలుకుబడి గలవా డయినచో, నాస్తికభావప్రేతాధి పతి. ఒక మతమునందు నుండిన సర్వ జనులు క్రూరులని, మరియొక మతములు కారని లేదు. ఒకని క్రౌర్యము సాగును. మరియొకనిది సాగదు. సాగుటయు సాగక పోవుటయు గాలాధీనము. ఒకనాడు క్షత్రి యులు క్రూరులయి బ్రాహ్మణులను హిం సించిరి. బ్రాహ్మణులకు గాలముకలసి వచ్చినప్పుడు భార్గవరామపురస్సరులై క్షత్రియులను హింసించిరి. అధికసంఖ్యాకు లయిన ముసల్మానులు భారతదేశముమీద దండెత్తి భారతీయులను హింసించిరి. మరల హిందువులు నిలవద్రొక్కుకొని వారిని హింసించిరి. 'ఈ మానవచరిత్ర హింసయొక్క చరిత్రే' యన్న వాడు మహా కవియే. కొందరు ఈభూమిని స్వర్గము జేయుదు మందురు. వారు నిజముగా వివేకులు. భగవంతుడు చేయలేకపోయెను. తదంశావతారములు చేయలేకపోయెను. తల్లే శావతారములు చేయలేదు. ఆ యవతార ములకంటె పురుషులు, వారిలో నూటికి గొన్నిపాళ్లయినను యాథార్థ్య ముండును. ఆరంభించుటయే ప్రతారణబుద్ధితో నారం భించిన లోకము మరి యెంత బాగు పడును?

గౌతముడు నాస్తికుడు. నాస్తికమత మునకు దేవుడు లే డనునది ప్రధాన సూత్రము. ప్రధానసూత్రములతో పేచీయే లేదు. తత్సూత్రవ్యాఖ్యానములతో వచ్చు ను. ప్రధానసూత్రము పట్టి భావరూప మయిన విషయమును జెప్పును. వ్యాఖ్యాన ములును భాష్యములును నాచారకాండను పెంచును. లోకమునకు బ్రధానమయినది యాచారకాండ. ఆచారదశయందు మానవ సృష్టి తన సర్వేంద్రియముల వ్యవహార ములతో వానివిషయములతో కామక్రోధా దులతో నిండియుండును. ఆ నిరూపిత మయిన యాచారమునకు నీ ప్రవర్తించు చున్న యింద్రియాభిలాషకు నిత్యసన్ని కర్షము. నిత్యసంఘర్షణము. రాజుగాని రాజస్థానీయుడుగాని నిష్పాక్షికముగా బాలన జేయవలయును. నిష్పాక్షికముగా నన్నచో బరుకు లేకుండ నుండవల యును. ప్రస్తుతజగత్తులో రాజ్యపాలనమంత యు రాజకీయపక్షములమీద నేమాధారపడి యున్నప్పుడు నిష్పాక్షిక మన్నశబ్దమే లేదు. ఈ రాజకీయము తనపక్షము రాజ కీయములలోననే యుండకొన్నచో లోక మునకు సంపూర్ణముగా నష్టము గలుగదు. ఈ పక్షచ్ఛాయ మతముమీద, సంఘము మీద, విద్యమీద, నుద్యోగములమీద, నేలమీద, స్త్రీలమీద గూడ వ్యాపించి నచో మరి యేమి చెప్పవలయును? కలి యొక్క విజృంభణ మని చెప్పవలయును. రామాపురములోని నాస్తికమతము పట్టి నాస్తికమత మయినచో దప్పేమియు లేదు. ఇక్కడ మొక్క వేసినచో పెరిగి చెట్టయి కాయకాచును. అక్కడ వేసి నచో మరునాటికి వాడుమాయును. ఆ నేల యటువంటిది. ఈ నేల యిటువంటిది. భూమిని దండింతుమా? ఆ మొక్క తాను మాడినది చాలక దానికి సన్న గొంగళి పురుగుపట్టి తోటయంతయు బాడుచేసి నచో విచారపడవలయును. ఈ గొంగళి పురుగు వాడినమొక్కకే పట్టునని యేమి యున్నది? పాట్లపాదో బీరపాదో! మంచి యేపుమీద వచ్చుచున్నది. దానియందును గొంగళిపురుగు పట్టినది. ఈపురుగు గాలిలో పుట్టును. పెట్టువన్న రప్పలేదు. నేలనన్న తప్పలేదు. ఈ పురుగు బలిసి యన్నము తినసియదు. ఒడలిమీద బ్రాకి కంపర మెత్తించును. నిదురపోనీయదు. కప్పు కొన్న దుప్పటిమీద నది ప్రాకినది కాబోలు? అబ్బా!

పాపము గౌతముడు సూత్రదశలోని వాడు. అతని యనుయాయు లాచారదశా మూర్తులు. ఆ నాస్తికత్వములో నొక చమ త్కార మున్నది. ఎంత దుర్మార్గము చేసి నను వానిలో నొకపోకడనులే జేయగల్గుదురు. నాస్తికప్పు మిట్లు గాదు. ఇందులో దుర్మా ర్గము చేసెడివాడు మహాపురుషులు. ఇదియొక విచిత్రమయిన భేదము. మనుష్యుచేత జెడ్డ వాండ్లు చెడిపోయినచో వానికుంప తెగి

రిదే! బ్రతికి బట్టకట్టగలిగినవారు బాలు రున్నారు, వారితరములో బాగుపడవచ్చు ననుకొనవచ్చును. ఈ నాస్తికమతము బాలు రనే పాడుచేయును. ఆస్తికులు పెద్దవారు పాడయిపోయినను బాలురకు మంచి మాటలు చెప్పుదురు. నాస్తికులు విప రీతము. గ్రామములోని యువకులలో బాహుపుష్టి గలవారు, రొమ్ముపుష్టి గల వారు గౌతముమతము స్వీకరించిరి. ఈ మతము రామాపురములో విజృంభించెను. మత మొక దేర్పాటుచేయుట జరుగవల యునుగాని వానిసూత్రములు సూత్ర ములుగా నుండవు. మతము సూత్రముల ననుసరించి యుండదు. భాష్యముల ననుస రించి యుండును. రామానుజమతమును, శాంకరమతమును నున్నవిగాని నైయాసిక మతము లేదు. అట్లే గౌతమునకు భాష్య కారులయిన శిష్యులు బయలుదేరిరి. వారిలో గొందరు ప్రళయవాదులు. ప్రళయవాదు లనగా నుందు సర్వము నశింపజేయుదు మందురు. నాశనములోనుండి నూతనసృష్టి బయలుదేరు నని వారి వాదము. సర్వము నశించినతరువాత దానియంతట నది యెట్లు పుట్టునో తదేకవేద్యము. వారి మేధాబీజము పాశ్చాత్యదేశములయందలి పరిణామవాద గతవిశ్వాసజన్యము. అచేతన మయినదాని నుండి చేతనము పుట్టును జడమునుండి ప్రాణము సముద్భవించును. అనాత్మవస్తువు నుండి యాత్మ యావిర్భవించును. అన్యోన్య విరోధివస్తువు లన్యోన్యప్రతిపాదకము లె ట్లగునో? వారి తర్కము వారకే తెలియ వలయును, అది తర్కము గాదు. విశ్వా సము. విశ్వాసము పరబ్రహ్మస్వరూపము. మరియు నా విశ్వాసమును రక్షించునది పోషించునది దేహబల మయినచో నో రెత్తుటకు వీలులేదు.

గౌతముని శిష్యులు గ్రామమంతట నిండి యుండిరి. అతని శిష్యు లనుటయేగాని వారిలో నూటికి తొంబదిమంది యతని యనుయాయులు గారు. ఎక్కువమంది ప్రళయవాదులు. వారు దైనందినసభలు చేయుచుందురు. ఈ యాస్తికమతము మూఢవిశ్వాసములతో నిండియున్నది గావున దీనిని సమూలచ్ఛేదము చేయవలయు నని వారి నిశ్చితాభిప్రాయము. దానికి వా రవలంబించు మార్గములు శతశస్సహస్రశః ఫలహేతువులుగా నుండును. బాహుగా నాస్తికు లని తెలియబడినవారు వీధివెంట నడచుటకు వీలులేదు. వారి పిల్లలు బడు లలో జదువుటకు వీలులేదు. ఊరిలో సర్వజనులు సాయంవాహ్యాళికి బోవుటకు బురపాలకసంఘమువారు తోట నొకదానిని వేసి దానిలో రేడియో పెట్టిరి. ఆస్తికు డెవరయిన రేడియో వినుటకు వచ్చెనా! యొకడో ప్రళయవాది "యేమిరా! నీ మొగమునకుదోడు రేడియో వినవల యునా?" యని తూలనాడి వాడు వెంటనే సరిగా నింటికి బోయినచో ఫర్వాలేదు. పోనిచో గొంచెము దేహ శుద్ధిగూడ జేయును. వా డాస్తికుడు గావున నాత్మశుద్ధి పూర్వమే యయినది. మిగిలినది దేహశుద్ధి. అదియు న్యాయమే. ప్రళయవాదులు రొమ్ములు విరుచుకొని భ్రూలతలయందు దీక్ష్ణత్వము తాండ వించగా వీధులవెంట సంచరించుచుండ రామాపురము గ్రామమువలె లేదు. అడవి వలె నుండెను.

ప్రళయవాదులు వామదేవునిమీద గత్తికట్టిరి. వాని నొక తడిపెట్టినగాని వారికి నిద్రపట్టదు. ఇది జరుగుటకు రెం డెక్కువాంతరము లున్నవి. మొదటిది సంఘ స్థితి. రెండవది వామదేవుని వివేకము. అతడు మహాయహామ్మధునుడు బోయి సూచి జెజ్జసులోనుండి వెడలివచ్చును. అతడు దానిని గన్న ననగా రాడు. ఆ స్థలమున నుండు ననగా నుండడు. మరియు దొమ్మిగా బోవుటకు రాజకీయ మంత పల్లిపోలేదు. రాజకీయము లాంఛనముగా నెంత కలుషిత మయినను భావవీథుల యందు విపరిణామము చెందినవిగాని ప్రత్యక్షశరీరవ్యవహారదశయందు గొంత ప్రచ్ఛన్నముగానే వ్యవహారము చేయు చున్నది. దొమ్మి జరిగినంతనే రక్షక భటులు వత్తురు. న్యాయస్థానములు, వాయి దాలు, శిక్షలు జరుగును. శిక్షాసమయమున శిక్ష పెంచుటలోనో తగ్గుటలోనో రాజ కీయములు పనిచేసినను ఫలిత మనిశ్చితము. వ్యవహారదశాకాలము శ్రమహేతువు బాధా జనకము. ఆ భయముచేత దొమ్మికిబోలికి బోరు. అందుచే నాస్తికవాదుల తీర్మాన ములు సంపూర్ణముగా ఫలవంతము లగుట లేదు.

వారు సర్వతః రామాపురమునుండి యాస్తికమతమును నుద్ధాలించివేయవలయు నని సంకల్పించుకొనిరి. దీనికి మరియొక యభ్యంతర మున్నది. ఎంత కాదన్నను మూలగురువు గౌతముడు. భూషణమును గౌతముడును సన్నిహితబంధువులు. భూష ణముగారు చాల మంచివాడు. నాస్తిక పక్ష మింత ప్రబలినను, నిలయవాసులను నిత్యము బాధించుచున్నను భూషణము జోలికి బోరు. ఇది యీ యూరి నాస్తిక వాదుల దుర్బలత్వము. సిద్ధాంతముయొక్క తీవ్రత్వ మెట్లుండవలయుననగా దన సిద్ధాంతమునకు వ్యతిరేకు లయినచో దండ్రియయినను దల్లియయినను నరికివేయ వలయును. సత్పురుషు డని శాంతు డని భూషణముజోలికి బోలేని యీ జట్టు తమ సిద్ధాంతము లెట్లు నిలవద్రొక్కుకొనును? ఒక పురుషుడు శాంతు డని సత్పురుషు డని గౌరవించువారు నిజముగా నాస్తికులా? యని యొక ప్రశ్న, వారు నాస్తి కులు నిజముగా గారు. వారు హృదయ ములయం దాస్తికులే. వాని మనస్సులు, వారి భావములు, వారి బుద్ధులు కలుషిత ములు చేయబడి వారు నాస్తికులుగా నయిరి. కాని పరిస్థితుల యొత్తిడి మిక్కిలి చెడ్డది. వారి నెన్ని క్రోధలనయిన నడి పించును. శాంతము, క్షమ, ధర్మము, వినీ యము మొదలయిన సద్గుణము లుండ వలయు నని బోధించు ఆస్తికమతములో ననే క్రూరత్వము, లోకవిద్రోహకరమయిన కామవాంఛ, సంఘమును కలుషితము చేయు దుర్వ్యవసాయము ప్రబలియుండగా నాస్తికమతములో నేల యుండరాదు? ఈ లెక్కను జూచినచో నేకదేశమునందు తీవ్రరూపముగా గన్పించినను సగటు మీద నాస్తికులయందే శాంత్యాదిసుగుణ ములు కన్పించునేమో? కాని యీ నాస్తి కులయం దేకదేశమునం దున్న యధర్మము ఘోరముగా నుండును.





సేల్సు డిపోలు.

బెంగుళూరు సిటి. ఆర్కాట్ శ్రీనివాసచారి రోడ్డు.
మధుర నెం 13, నార్తుచిత్తిరై స్ట్రీట్.
విశాఖపట్టణం, 20/125, దాంప్సన్ వీధి.
మదరాసు. 14, స్ట్రింగర్సు వీధి, బ్రాడ్వే.
మెంగుళూరు. 20/165, నిరేషవాంధ్య రోడ్డు.
దేవాంగిరి, మండి పేట.
కొచ్చిన్. కల్వెట్టి రోడ్డు.
హైదరాబాద్ (దక్కన్) వి 2, బ్లాక్ 4, షారహా ఉస్మాని, సుల్తాన్ బజారు.




కవిసమ్రాట్ :

## శ్రీ విశ్వనాథ సత్యనారాయణ

30

ఒకనాడు వసుంధరయు వామదేవుఁడును మాటాడుచుండిరి. వారిద్దరు మాటాడుట యనగా నెప్పుడు జరుగనిది. ఒకరితో నొకరికిఁ బని లేదు. ఇద్దరు నా పీఠమునకు నధికారులవలెఁ బ్రవర్తించుచుందురు. వామదేవుఁడు యథేచ్ఛముగా వచ్చును. యథేచ్ఛముగాఁ బోవును. అతఁ డెప్పుడు సావడిలో నొకచోటఁ గూర్చుండును. వసుంధరయొక్క గదిలోనికిఁ బోఁడు. ఆ మేడ తూర్పుపడమరలుగా నున్నది. వసుంధరగది పడమటివైపున నున్నది. గది యొక్క గజాల చచ్చౌకము. సావడి యేడు గజాల పొడుగు. సావడిలో దక్షిణ పశ్చిమ కుడ్యము నంటుకొనిన మూల శశి కూర్చుండియుండును. ఈయన ప్రాగుత్తర ముల మూల పీఠము పెట్టెను. అచట నొక యడుగెత్తు, గజమున్నర వెడల్పు, రెండు గజాలపొడుగు బల్లయు దానిపైన నంచులనుండి క్రిందికి వ్రాలు వ్యాఘ్రచర్మము దానిపైన రత్నకంబళాసనమును, దానిపైన వామదేవుఁడు కూర్చుండును. అతని కెదురుగా మేడమెట్లుండును. మేడ నెక్కెడివారు దిగెడివారు వాని దృష్టిపథమునఁ బడుచుందురు. అతఁ డా యాసనమునఁ గూర్చున్నంతసేపు నభయముద్ర ధరించియుండును. అభ్యాసస్థితిలో నుండును. నల్లపాపలు నాసాముఖమునందుఁ జేర్చి భ్రూమధ్యమునందుఁ జూచుచుండును. మేడమెట్లు సగ మెక్కువరకు వామదేవుని మొగము కన్పించును. అతని మొగము చూచినంతనే యెవ్వరికైన నొడలు జలదరించును. మున్నెరుఁగనివారు వెంటనే మేడదిగిపోదురు. కళాధరునివంటి వాఁడు నక్కి నక్కి ప్రవేశించును. అతని కయిమూలగాఁ గూర్చుండు శశి వట్టినేల పయిఁ గూర్చుండును. ఆమె కనులు తెరువనే తెరువదు. అభయముద్ర లేదు. పద్మాసనాసీనత లేదు. కుడికాలు ముడచి యెడమ మోకాలుమీఁదఁ జెక్కిలి యాన్చి కుడిచేయి వెనుక నానుకొని యెడమచేయి, యెడమ మోకాలి వెనుక నుండి చాచి పాదమును గ్రహించి కనులు తెరువక యు లోకమునఁ జూచుచున్నట్లామె కూర్చుండును. వామదేవుఁ డామెవంక నెన్నడునఁ జూడలేదు. చూడఁడు. ఆనాడు వామదేవుఁడును వసుంధరయు మాటాడుచుండి రనగాఁ గదిలో నెవ్వరును లేరు. వామదేవుఁడు వసుంధరనఁ బ్రశ్నించెను. "నీ భర్తకు నేను వేయిరూకల చిప్పించిన నాటి రాత్రి యొక్క మూగపిల్లకు మాటలు వచ్చెనా? ఆమె పే రేమి?" "నాకు జ్ఞాపకము లేదు." "ఆమె యీ దేవతాయతనమువలన, నా మహత్త్వమువలనఁ బ్రసన్న సరస్వతీక యయినది. అప్పుడు నేను రానిచో నీ దేవతాయతనప్రతిష్ఠ నశించి పోయెడిది." "నిజమే. ఇప్పుడును నశించి పోయినది." "అది సారదా స్త్రీదోషము. దాని ఫలిత మతఁ డనుభవించినాఁడు."— వసుంధర కూర్చున్నది కూర్చున్నట్లు శరీరకంప మొందెను. మరల వామదేవుఁ డిట్లనెను. "ఆమె పేరు శారద. ఆమె దేవాయతనమునకు బుణపడియున్నది. ఇచటికి వచ్చి తన భక్తిని ప్రదర్శించిపోవలయును. కళాధరునితో జెప్పి నేఁ జే యుత్తరము వ్రాయించవలయును. నే నింక సమాధిలోనికిఁ బోవుచున్నాను." వసుంధర యిట్లన్నది. "అమ్మ కొన్నాళ్ల క్రింద వచ్చి కొన్ని దినములు లిచట నుండి పోయెను." వామదేవుఁడు సమాధిలోనుండియే సమాధానము చెప్పెను. "మరల రమ్మని వ్రాయుము." వసుంధర కిష్టము లేదు. కాని వామదేవుని యాజ్ఞ తిరస్కరించలేదు. తిరస్కరించలేక పోవుటయే కాదు. అతఁడు చెప్పిన మాట వెంటనే యాచరించుట యామె స్వభావ మైపోయెను. పదిదినములలో శారద వచ్చెను. శారద చామనచాయ. ఆమెకనుముక్కు తీరు యార్ద్రత్వ [illegible] మాజలజ్జాహేతుకము. ఆమెశరీరసౌష్ఠవము జపలిమకొక్కలినారిదును [illegible] కుండ [illegible] పరిపాటి. ఆమె సభర్తృక యరుదెంచెను. శారద కిచ్చటి వర్తమానమున్నియుఁ దెలియును. ఆయతనమునఁ జొచ్చి వ్యాపించిన దుర్యశోవార్త లామె యాదరించెను. అసరస్వతీకమైన లోకము మూకము. ససరస్వతీకము జాగ్రదవస్థ. ఆమె కీ లోకము పీఠమువలనఁ బండినది. ఆమె మనోభావము పీఠమువలన వికసించినది. పీఠ మామెకు సర్వస్వము. వెనుక వచ్చినప్పుడు రెండువేలు తెచ్చి పీఠమున నిచ్చెను. ఈసారి మరల రెండువేలు తెచ్చెను. వసుంధర "ఎందుకమ్మా! ఇంత ధన" మనెను. శారదభర్త "తల్లీ! మా యాస్తి యంతయు మీదే. మేము మీ రిచ్చినది తృణమైనఁ గానిమెను. ఇద్దరును వామదేవునకు నమస్కరించిరి. వామదేవుఁ డిట్లనెను "ఓయీ! వట్టిమాటలలో నేమి యున్నది? మాట లేకుండుటలో నాధిక్య మున్నది. యోగీశ్వరునియొక్క మౌనము ధ్వజకస్తంభవలెని [illegible] కమయినది. [illegible] [illegible] జరుగుచున్నది. ఈ [illegible] నిరాదరించినావు నమస్కులు" అని యాశీర్వదించెను. సుకుమారి శారదయు శారదభర్తయు శశికి నమస్కరించి, వసుంధరకు నమస్కరించి వామదేవునకు నమస్కరించిరి. వామదేవుఁ డారిని గూర్చుండు డని సన్నఁ జేసెను. రెండు గడియ లతఁడు సమాధిలో నుండి మాటాడలేదు. వా రట్లే కూర్చుండిరి. అప్పటికి వామదేవుఁ డిట్లనెను. "శారదకు మేము సరస్వతి నిచ్చితిమి. మరల నా సరస్వతి నుపసంహరింప నెంచుచున్నాము." భార్యాభర్తల మొగములు వెలవెలఁబోయెను. "మీరు భయపడనక్కరలేదు. ఆమెయొక్క మాటాడుశక్తిని మేము తీసివేయము. ఆమె కొక మంత్రోపదేశము చేయవలయును. ఇనాము మన్ను. పరము పైడి. పైడి వదలి మంటికొరకు దేవులాడువారు మూఢులు. శారద పైడిశ్లేల. నాగేళ్ల త్రవ్వుటకు జన్మించినది. ఆమె లోకమున నందరివలె వట్టి మంటి బ్రతుకు బ్రతుకుటకు జన్మించలేదు. అదుగో యా శశివలెఁ గాఁబోవుచున్నది." అని వామదేవుఁ డూరకుండెను. వారు కొంతసేపు కూర్చుండి లేచిపోయిరి. పదిదినములు గడచెను. శారదలో నొక విచిత్రమయిన మార్పు వచ్చెను. ఆమె మౌనము నారంభించెను. భర్తతో సరిగా మాటాడదు. భర్త తమ యింటికిఁ బోవుద మనెను. ఆమె సమాధానము చెప్పలేదు. ఆమె రాత్రులందు వామదేవునియొద్దకుఁ బోయి కూర్చుండుట నారంభించెను. అతని పీఠమున కెదురుగా నామె నేలపై గూర్చుండును. అతఁ డామె నేత్రములయందు నేత్రము లుంచి చూచుచుండును. అంతసేపు పామెయొడ లామెకుఁ దెలియదు. ఆమె కది నిద్ర కాదు. తక్కిన యేయింద్రియములు పనిఁ జేయవు గాని మనస్సు మిక్కిలి వ్యగ్రముగా నుండును. ఆమె కీ యనుభవము పర్వరక్తబిందుసమార్జన సారళ్యము వలె మనోహర మగుచుండెను. తా నొక మహానందము ననుభవించుచున్న ట్లామెకుఁ గన్పించెను. మరలఁ బదిదినములు గడచెను. భర్త మరల వత్తునని వెడలిపోయెను. వసుంధరకు భయము వేసెను. ఆమె యనేకము లయిన రాత్రులు వారిదువురను బరీక్ష సేయుచుఁ గూర్చుండెను. మరికొన్ని రాత్రులు నిద్రపోయి మెలకువ వచ్చినప్పుడెల్లఁ బరీక్షించుచుండెను. ఒక నెల గడచునప్పటికి నామె పరీక్ష విరమింపఁబడెను. ఒకనాటి రాత్రి యెవ్వరును మేల్కొని లేరు. వామదేవుఁడు బయలు దేరెను. ఎప్పటికో తెలియదు. శారద యతని ననుసరించుచుండెను. ఇద్దరును కొండమీదఁ నిర్మింపఁబడిన దేవాలయాభిముఖముగాఁ బోవుచుండిరి. అది చీకటి రాత్రి. శారద మెట్టపల్లములయందు నడువ లేకుండెను. వామదేవుఁ డట్లే సరసరఁ బోవుచుండెను. వారిద్దరు కొంతసేపటికి నే దేవతావిగ్రహమును ప్రతిష్ఠింపఁబడని యా దేవళముకడకుఁ బోయిరి. దేవళములోనికిఁ బ్రవేశించినతర్వాత వామదేవుని స్పర్శ తగిలి యొకటి రెండు సర్పములు తొలఁగెను. అం దొకటి శారదకుఁ గన్పించెను. ఆమెకు భయము వేసెను. ఆ భయము మనస్సులోమాత్రమే గగ్గెను. భయవికారచేష్ట శరీరమునందుఁ గన్పించలేదు. ఆమె మనస్సు బ్రతికి యున్నది. శరీరము చచ్చి యున్నది. వామదేవుఁడు గర్భాలయములోనికిఁ బోయెను. నచట మూలవిగ్రహము స్థాపించుటకు నెత్తైన దిమ్మ కట్టఁబడియుండెను. ఆలోపలఁ గటికచీకటి. వామదేవుఁ డా దిమ్మెమీదఁ గూర్చుండెను. శారద గడపలో నిలచుండెను. కొంతసేపటికిఁ గనిపించకపోయినను గన్పించనారంభించెను. సుకుమూర్తి దిమ్మెమీదఁ గూర్చున్నట్లు శారదకు లీలగాఁ దోఁచెను. ఆమె దగ్గరకుఁ బోయి యాతనిని స్పృశించెను. అతఁ డెడమకాలు ముడచి కుడికాలు జారవిడచెను. అతఁ డామెను దీసికొని తన యెడమతొడమీఁదఁ గూర్చుండఁ బెట్టుకొనెను. అతని వామప్రకోష్ఠ మామెను చుట్టుకొని యున్నది. కుడిచేతితో నభయముద్ర పట్టఁబడియున్నది. ఆ గుడిలో వెలుతురు లేదు. కన్ను కన్ను పొడుచుకొన్నను గానరాకున్నది. ఆ స్థితిలో శారదకుఁ దదంతర్భాగ మంతయు శిథిలాచార్యముగా నుండెను. తానును వామదేవుఁడును "దేవీయుక్త దేవర హోత్ర" నుండిరి. తన కిరుప్రక్కల తమయెత్తు దీపపు సెమ్మెలలో జ్యోతులు ప్రకాశించుచున్నట్లుండెను. తన శిరస్సులపైనుండి మకరతోరణము వ్యాపించిన ట్లుండెను. అనేక భక్తులు లోనికి వచ్చుచుండిరి. ముఖమంటపమున గంట మ్రోయించి కటి ప్రకిమరమణీయములు, జనియు త్రేయుములు చంపలు జాలువార పక్షఃస్థల బాహువంచ సముద్దీపితోర్ధ్వ పుండ్రములు, ముకుళిత కరాంబుజులు, కించిదవనతియస్తకులు, పవిస్ఫురదధరసంసూచితప్రార్థనాశ్లోకజపులు. లోనికి వచ్చుచుండిరి. తమ యిద్దరి యొడళ్ల తులసి పేరులుఁ బూలదండలు శిరస్సులయందు నిహితములై నిమేషకాలస్థితములై లెదనంతరతుణ పరిత్రస్తములయిన పువ్వుల నామె చూచుచుండెను. కస్తూరికాగురు కుంకుమపుష్పాదిసుగంధద్రవ్యధూపసువాసనాభరితమై యామె నాసికాకుంభ్రము నోడు ముట్టెను.

మరికొంతసేపటికి వామదేవుఁడు గృహాభిముఖుఁడై నడచుచుండెను. ఆమె యనుసరించుచుండెను.

వీరు దేవాలయములో నున్నప్పుడు వసుంధరకు మెలకువ వచ్చెను. ఆమె సావడిలోనికి వచ్చి చూచెను. వామదేవుఁడు లేఁడు. శారద లేదు. ఆమె నలుమూలలు వెదకెను. మేడమెట్లమీఁదికిఁ బోయి యటు నిటు పరకాయించి చూచెను. అడ పొడ లేదు. ఆమెకు భయము వేసెను. ఈ యప్రతిష్ఠ తొల్లింటివానికంటె మీసుమిగిలెను. తా నేమి సమాధానము చెప్పికొనవలయును? ఆమెకు మరల నింకొక యూహ తోఁచెను. తానును స్త్రీయేకదా! వామదేవుఁడు తన్నెందుకు తక్కిన స్త్రీలవలెఁ జూడఁడు? అతనికిఁ దనవలని భయమా? అతఁడు నిజముగా తనను యోగిని యనుకొనుచుండెనా? ఆమెకు వెంటనే భీతి కలిగెను. ఒకవేళ నతని దృష్టి తనపైకిఁ మరలినచో నేమి చేయవలయును? ఆమె గబగబ మేడమెట్లు దిగెను. ఉమాకాంతుఁడు నివసించు గృహముకద్దకుఁ బోయి నిలచుండెను. తలుపుదగ్గర నిలచుండగా నామెకు లోన ఘర్షణపడుచున్నట్లు వినిపించెను. పదినిముసములు వినినతర్వాత నామెకు సారాంశము తెలిసెను. అతని భార్యయు, పదినెగారు, మేనకోడలు ముగ్గురు నొకటి. అతఁ డొక్కఁడు నొకటి. వామదేవునితో మీ కేమి పని? యని యతఁడు వారినిఁ దర్జించుచుండెను. అతఁడు వామదేవుని నిందించుచుండెను. వారు ముగ్గురు వామదేవుని సమర్థించుచుండిరి. ఆయన మహర్షి యనుచుండిరి. అతఁడు లీలను, సీలను వామదేవుఁడు భ్రష్టలనుఁ జేసె ననెను. శారదను పాడుచేయుచుండె ననెను. రాఘ పాడు కాలేదని నమ్మక మేమి? యనెను. అతని పదినెగారు "నీభార్యమాట చెప్ప వేమి? యనెను. మేనకోడలు నవ్వెను. వసుంధరకు బల్లెము పెట్టి గుండెలో పొడిచినట్లయ్యెను. ఆ మాటతో నుమాకాంతునకు నెక్కడలేని కోపమును వచ్చి తటాలున తలుపుఁ దీసెను. వసుంధర యచట నిలచుండియుండెను. బయటకు విజృంభించిన విద్యుద్దీపపు వెలుగులో వసుంధర నలువురకును గన్పించెను. నలువురును నిర్వెరఁ బోయిరి. నడుముమీఁద దెబ్బతగిలి గడ్డి మేటిచాటున నెమ్మదిగా ప్రాకిపోవు పామువలె వసుంధర కాళ్లీడ్చుకొనుచుఁ దన గదివైపునకు నడచిపోయెను. ఉమాకాంతుఁ డామె ననుసరించవలయునో వలదో తెలియక యామెవెంటఁ బోవుచుండెను. అతనికిఁ బ్రధానమయినది యిల్లు వదలి పెట్టుట. వసుంధర మేడమీఁదికిఁ జేరుకొనెను. ఆమె వెంటనే శారదావామదేవులు ప్రవేశించిరి. వారివెంట నుమాకాంతుఁడు ప్రవేశించెను.

వసుంధర శశివంకఁ జూచుచుండెను. "ఈ పవిత్రురా లిచ్చట గూర్చున్నది. ఈ కించిత్ప్రదేశమయినను పరిదుష్టము కాలేదు. ఈ శశికి నా మీఁద దయ యెందుకు లేదు? సుశీలురాలికి దయ యెట్లు గల్గును? ఈమె యీ వేళ నెందుకు వదలిపోదు? ఆ దేవాలయములో ప్రతిష్ఠ జరిగినచో నెంత బాగుండెడిది? నే నాయన మాట విన్నాను కాను. అతఁడు నా భ్రాంతి కల్పించుకొనుచున్నాను. అంతేఅతఁడు మరల నావంకకు రాలేదు. ఏనలంద్రి నారశాస్త్రిమాటవినలేదు. సర్వదేవతలొక్కటి యయినప్పుడు వేణుగోపాలస్వామి యేందుకు కాఁడు? అతఁడు సులభుఁ డయిన దేవుఁడు. లోకములోని కుత్సితులు పరమస్వచ్ఛమయిన వేదాంతభావమును విగ్రహించి యేమి దుర్వ్యాఖ్యానములు చేయుదురు? తల్లి యయిన లలితకు వామాచారదుష్టులు దొరికిరి. పరమరహస్యభూతమయిన రాసక్రీడకు పచేతసులు దొరకిరి. మంత్రములో, తత్త్వములో, యాథార్థ్యముతో నచ్చమైన బ్రహ్మపదార్థముతో నింద్రియకౌటిల్యమును జోడించి దుష్టులు దుష్టమార్గములు తీయుచున్నారు." వసుంధర గదిలోనికి బోయి పండుకొనెను. గవాక్షములలుపు దభేలునకొట్టుకొనెను. పుట్టెడు ప్రత్యాశతో నామె లేచి చూచెను. వట్టిగాలి.


31

"అమ్మాయీ! వసుంధర యున్నదా?"

"మీ దే యూరు?" పశుపతిశాస్త్రి నవ్వి "మా దీ యూరే" యనెను. నిర్మల "నే నీయూరిలో రెండేండ్లుగా నివసించుచున్నాను. మి మ్మెప్పుడును జూడలేదు" అనెను. పశుపతి "మా దీ యూరు కావచ్చు. నే నీయూరిలో నుండక పోవచ్చు. నీ దీయూరు కాకపోవచ్చు. నీ వీయూరిలో నుండవచ్చు" ననెను. పశుపతిశాస్త్రియొక్క చమత్కారపు మాటలకు నిర్మలలోఁగూడ జమత్కారముదయించెను. ఆమె "అయ్యా! ఏయూరివారాయూరిలోననే యుందురు. ఆయూరివాఁ డయినచో నాయూరిలోననే యుండు" ననెను. పశుపతిశాస్త్రి మరల నిట్లు సమాధానము చెప్పెను. "నీవు చెప్పనది వేదాంతము. నేను చెప్పినది లౌక్యము. నీవు వేదాంతినివలె నున్నావు యోగినివా? వసుంధరశిష్యురాలివా?" "నేను వసుంధరకు శిష్యురాలను గాను. వసుంధర యెవ్వరికిని గురువు కాదు. వామదేవునకు మేమందరము శిష్యురాండ్రము. వసుంధర యుమాకాంతుని భార్య. నే నుమాకాంతుని మేనకోడలను" "ఉమాకాంతుఁ డెవరు" "వసుంధరభర్త" "వసుంధరభర్త చనిపోయెనే" "ఆ సంగతి నాకుఁ దెలియదు. ఆమెకుఁ బునర్వివాహ మన్నమాట." "చూచితివా! నీ దీయూరు కాదన్నమాట." ఆయూరిలో నుండుటకన్న నాయూరి సంగతులు తెలిసియుండుట యెక్కువైన విషయము." "అంతకన్న నెక్కువవిషయము లుండవచ్చును." "నిజమే, వసుంధర యింటిలో నున్నదా?" "ఆమె యిల్లు వదలిపెట్టి యెప్పుడును బయటకుఁ బోదు. అదుగో, ఆ మేడగదిలోననే యెప్పుడును నుండును. అవిగో మేడమెట్లు" "నే నెరుఁగుదును." అని పశుపతిశాస్త్రి మేడమెట్లెక్కుచుండగా నతనివెంట నొక కూలివాఁడు పొడుగైన పెట్టె నొకదానిని మోసికొనిపోవుచుండెను. నిర్మల యది యేమిటండీ? యని యడిగెను. పశుపతిశాస్త్రి వెనుతిరిగి చూచి మాటాడకుండ మేడమెట్లెక్కుచుండెను. ఆయన మేడమెట్లు సగ మెక్కువరకు వామదేవుని మొగము కన్పించెను. ఆకాశమున వ్రేలుచుండిన యేనుగుతలకాయవలె తోఁచెను. పశుపతిశాస్త్రి నిమేషమాత్రము నివ్వెరఁబోయి మరల నెక్కెను. అతఁడు మేడసావడిలోనికిఁ జేరినంతనే నలువురు పురుషులు కన్పించిరి. వామదేవుఁడు, ఉమాకాంతుఁడు, కళాధరుఁడు, సింగరవేలు. ఇద్దరు స్త్రీలు కన్పించిరి. శశి, వసుంధర. ఆయన యెఱిఁగినది యొక్క వసుంధరనే. ఆ వసుంధర నిప్పుడు పోల్చుకొనుట కష్టమయ్యెను. కాని వెంటనే పోలిక యాకట్టెను. వసుంధర తొల్లిటికన్న బలిసియుండెను. ఆమె మొగములోఁ బసితనము లేదు. వసుంధర యిట్లనెను. "బాబుగారూ! ఇదే వచ్చుటయా? ఎన్ని యేండ్లయినది మీరు వెడలిపోయి." పశుపతిశాస్త్రి వెంటవచ్చిన పెట్టెను జాగ్రత్తగా గోడకానించి పెట్టించి వానికి కూలి యిచ్చి పంపెను. ఉమాకాంతుఁడు, కళాధరుఁ డాయనను గూర్చుండు మనిరి. పశుపతిశాస్త్రి కూర్చుండెను. "ఓసమ్మా! నీవు పెద్దదాన వయినావు. నీ ప్రతిష్ఠ విన్నాను. నా శిష్యురా లింతది యయినదిగదా! యని సంతోషించినాను. ఆమధ్య మైసూరుమహారాజావారి యాస్థానములో వీణ వాయించినాను. ఇదిగో యీ బంగారుపతకము వా రిచ్చినదే. మరల నెప్పుడయిన వీణవంకఁ జూచినావా! నీ చేతిలో నుంచి సుఖ మున్నదమ్మా. నేను పలుచోట్లకుఁ బోయినాను. అనేక గౌరవములు పొందినాను, కాని ని న్నెప్పుడు మరచిపోలేదు. నీ వొక్కతెయే నాధికము నెప్పుకొనుటకు వీలు లేక పోయినది. నీవే యంటిపెట్టుకొని చెప్పుకొన్నచో మావంటివారే నీచేతి సుఖమునుందర నిలువలేరు. నీవు యోగిని వయినావని, దేవతాపీఠము పెట్టినావని పండితులను బోషించుచున్నావని విన్నాను. మా వసుంధరనుఁ జూచెదవలె ననిపించినది. ఏ దేవతాసన్నిధానమున నా వీణాగానము చేయుదును. బిడ్డా! నీ వున్నచో నాకున్నంత ప్రేమకు నేను చేయగలదంతియే. దేవతలు సంగీతమునకు సంతోషింతురమ్మా! పైగా దేవతలు వీణావాదనప్రియులు. మరల నెప్పుడైన వీణ ముట్టుకొంటివా?" వసుంధర చాలసేపు మాటాడలేదు. వెంటనే కళాధరుఁడు "స్వామీ! వసుంధర వీణసంగతి మరచిపోయినది. ఆమె వీణ వాయించు ననియే మా కెవ్వరికునుఁ దెలియ" దనెను. ఉమాకాంతుఁడు తనకునుఁ దెలియదనెను. వసుంధర "బాబుగారూ! లేచి స్నానము చేయవలసినది." పశుపతిశాస్త్రి లేఁచి స్నానమునకుఁ బోయెను. ఉమాకాంతుఁ డాయనవెంట వెళ్లెను. కళాధరుఁడు వసుంధరవంకఁ జూచి నవ్వెను. అతఁ డీనడుమ వసుంధరతో విజృంభించి మాటాడుట, గౌరవము లేకుండ మాటాడుట, ఆమెను జూచి శృంగారచేష్టగా నవ్వుట మొదలైనవి యారంభించెను. ఆమె యతనితోఁ జెరిగి నవ్వదు. అయినను కళాధరుఁడు మానలేదు. కళాధరుఁ డిట్లనెను. "ఏమండీ వసుంధరమ్మగారూ! మీరు వీణ వాయింతురనియే మాకుఁ దెలియదు. నేడు సాయంతనమున వీణకచ్చేరీ పెట్టింతము. ఆయన యూరకయే వాయించును. డబ్బు పుచ్చుకోఁడు. మైసూరు మొదలయిన సంస్థానములలో గౌరవములు పొంది చాల సంపాదించినవాఁడు. మనదగ్గర నుండి పాతికయో పరకయో వాఛించఁ డనెను. వసుంధరకుఁ గళాధరుని మాటలు వినినప్పుడెల్ల నొడలు మండిపోవుచుండెను. ఆమె కేమి చేయుటకునుఁ దోఁచదు. మనసులో నున్న పుట్టెడు కోపమును నతఁ డనినమాటకా దనుటతోడనే సరిపుచ్చును. వసుంధర యిట్లనెను. "ఆయనకు వేయినూటపదా ర్లీయ నిశ్చయించితిని." కళాధరుఁడు "అంత డబ్బు మనదగ్గర నిప్పుడేది? పూర్వములో నయినచో నీయవచ్చును. అంత డబ్బు నాదగ్గర లేదు. కావలసినచో జమాఖర్చుల లెక్కలు చూపింతును. నీవే చూడవచ్చు" ననెను. వసుంధర యిట్లనెను. "ఆయనకు వేయినూటపదార్లిచ్చి తీరవలయును. ఆయనకుఁ బూర్వము మే మేమియు నీయలేదు." కళాధరుఁడు మాటాడకుండ వెడలిపోయెను. వామదేవుఁడు కూడ లేచి యెచ్చటికో వెడలిపోయెను. వసుంధర యొక్కతెయే యుండెను. వామదేవుఁడు పవ లెచ్చటకునుఁ బోఁడు. ఇట్లు లేచిపోవుట వసుంధర కాశ్చర్యము కల్గించెను. ఆమె కిచట వామదేవుఁ డుండుట యిష్టములేదు. కళాధరుఁ డుండుట యిష్టములేదు. ఉమాకాంతుని మేనకోడలు పదినెగారు నుండుట యిష్టములేదు. ఎవ్వరిని వెళ్లిపొమ్మని చెప్పలేదు. ఎవ్వరితోడను కచ్చితముగా మాటాడలేదు. తా నొంటరిగా నున్నప్పుడు తనకు ధైర్యముచాలమికిఁ దాను వగచును. ఈసారి వారిని వెడలిపొమ్మని చెప్పుద మనుకొనును. వా రెదుట పడినంతనే యొక్క మాటయు ననలేదు.

కొంతసేపటికి పశుపతిశాస్త్రి స్నానము చేసి వచ్చెను. ఆయనవెంట నుమాకాంతుఁడును వచ్చెను. ఉమాకాంతుఁ డచ్చట నుండుట వసుంధర కిష్టములేనట్లతఁడు గ్రహించెను. అతఁడు వెడలిపోయెను. వసుంధర సింగరవేలుతో నిట్లనెను. "నీవు కూడ పొమ్ము. మేడమీఁదికి నెవ్వరిని రానీయవలదు." సింగరవేలు "వామదేవుఁడు వచ్చినచో?" యని యడిగెను. వసుంధర మాటాడలేదు. సింగరవేలు వెడలిపోయెను. వసుంధర పశుపతిశాస్త్రిని కూర్చుండు దనియెను. ఆయన కూర్చుండెను. వసుంధర యిట్లనెను. "బాబుగారూ! నా స్థితి యేమియు బాసుగా లేదు. మన కేడ్చదా! ఉచ్చస్థితిలో నున్నది చూచిపోవలె నని మీరు వచ్చితిరి. నా స్థితి యింటిలో నీగల మ్రోత ఊరిలో పల్లకి మ్రోత యన్నట్లున్నది. నేను సర్వవిననముల భ్రష్టురాల నయితిని. ఇప్పు డెవరి నేమి యనినను లాభము లేదు. మనము పూర్వమునం దెట్టి కర్మము చేసికొంటిమో దాని ఫలిత మనుభవించవలయును. మా తండ్రి సులశయ్యగారు మహాజ్యోతిష్కుఁడు. న న్నాయుద్ధాయము లేనివాని కెట్లిచ్చెను? డబ్బు చూచి యిచ్చెనా? డబ్బు ప్రధానమా? యాయుస్సు ప్రధానమా? లోకము ధనము వెంటఁబడి పోవుచున్నది. వేదశాస్త్రములను వదలిపెట్టినది. వేద మనినంతనే నిందింప నారంభించినది. వేదవేదాంగము లని నంతనే నిదరాయుఁ [illegible] ప్రబలినిరా జీవితమును చక్కగాఁ దీర్చి దిద్దుకొనుటకు సౌఖ్యవంతమును జేసికొనుటకు వేదవేదాంగములకంటె నుత్తమములయిన యాధారములు లేవు. విషయమును విమర్శించనంతె దురభిమానములను పురస్కరించుకొని లోకము చెడిపోవుచున్నది. ధనాశ కానిచో నాయుర్దాయములేనివానిని తాను గొప్ప జోతిష్కుఁడైయుండి నా తండ్రి నన్నేల యిచ్చెను?


పశుపతిశాస్త్రి "నీవు పెద్ద పండితురాలవయితివే" యనెను. ఆమె "బాబూ! నే నేమియు పండితురాలను కాలేదు. నా కక్షరపు ముక్క రాదు. దినదిన మిచ్చట పురాణ కాలక్షేపము జరుగుచుండును. ఆయన పెద్దపండితుఁడు. విషయములను సమన్వయించి చెప్పుటలో మిగుల సమర్థుఁడు. వేదవేదాంగము లన్నియుఁ జదివి సమన్వయము చేసికొనినప్పుడే మన మతములోని యర్థము తెలియును. ఏ శాస్త్రమున కా శాస్త్రము చదివినచో నాశాస్త్రములో సిద్ధాంతరాద్ధాంతములు చేయు శక్తి కలుగునుగాని సృష్టియొక్క సమన్వయము కుదురదు. తన జీవితము తాను కుదుర్చుకొనలేఁడు. పరులకు మార్గదర్శకుఁడు కాలేఁడు. పైగా నేక శాస్త్రాధ్యయనములో నొక దోష మున్నదట. అందులో నున్న చమత్కారములు శాస్త్రచర్చలు వానిమీఁదికి బుద్ధి యెక్కువ పోవును. "అహం బ్రహ్మాస్మి" అన్నచో 'అహ' మన్న మాట వేరు. 'బ్రహ్మ' యన్న మాట వేరు. 'అస్మి' వేరు. ఈ యర్థవిచారణలోఁ గూర్చుండురే కాని యనుసంధానము చేయరు. జీవాత్మపరమాత్మయొక్క భేదము పోయినదా? యున్నదా? సామానాధికరణ్యమా? వ్యధికరణమా? ఇట్టి చర్చలలో మునుఁగుచుందురు. ఇవి యన్నియు మా పౌరాణికుఁడు చెప్పినవే. వేదాధ్యయనపరులకంటె శాస్త్రవేత్తలకంటె నాకు పౌరాణికుఁ డధికుఁడుగాఁ గన్పించుచున్నాఁడు. అంత పశుపతిశాస్త్రి యిట్లనెను. "ఒకొక్కరి కొక్కొక్కరీతిగా నుండును. నాకు 'వీణ' యన్నిటికంటె గొప్పదిగాఁ గన్పించును. వీణవలననే మోక్షము పొందవచ్చును. వీణాగాననిమగ్నుఁ డయినవానికి లోకము పట్టదు. వీణావాదనము సర్వపాపక్షాళనహేతువు. వీణ యనగా నేమి యనుకొంటివి. నీవు వాయించుటయే వదలిపెట్టితివి. నీ వీణ యేమయినది? ఘూమణముగారు కన్పించలేదే. ఆయన "మేరియా" యని వర్ణాంతరురాలిని వివాహము చేసికొన్నాఁడట. నీకేమో పునర్వివాహము చేసినాఁడు. మీ చిన్నన్న గోపాలము కూడ నిట్లే చేసినాఁడట. ఈ [illegible] లోకము సుఖముగా [illegible]. ఇహసౌఖ్యము పరసౌఖ్యము. పరసౌఖ్యము వల దనుకొనుచున్నారు. [illegible] సౌఖ్యము కావలయు ననియేనా [illegible]. [illegible] దేవకళ [illegible] తత్త్వములు. వీణయొక్క నిర్మాణము మనుష్య శరీరమును పురస్కరించుకొని చేయఁబడినది. ప్రాణముయొక్క పరిభ్రమణము కుంపలిని మొదలు బ్రహ్మరంధ్రమువరకు జరుగుచున్నది. దీనినే మన పూర్వులు వీణగాఁ జేసినారు. శరీరము గాంధర్వవిద్యాత్మకము. ఇవి యన్నియుఁ దెలియ నక్కరలేదు మూడను. మన మన్నము తినుచున్నాము. అన్నరసము సర్వధాతువులయందు దభివ్యాపించుచున్నది. ఎప్పు డెప్పు డెక్కడ నెక్కడ వ్యాపించుచున్నదని విచారణ యెవ్వడును చేయఁడు. ఈ విచారదశ వేరు. ఆ యన్నరసపరిణామదశ వేరు. అట్లే శాస్త్రము వేరు. యాథార్థ్యము వేరు. ఆ యాథార్థ్యమునందు విశ్వాసము కలిగించుటకు శాస్త్ర మేర్పడినది. శాస్త్రజ్ఞానమే పరమార్థమని సూహించెడివాఁడు భ్రష్టులలో మొదటివాఁడు. నీవు పురాణములనుగూర్చి చెప్పినమాట నాకుఁ జాల నచ్చినది. మూలభూతమైన యీ పరమార్థమును గ్రహించిన నీకు భ్రంశనము లేదు. నీ మాటలనుబట్టి చూడగా నీవు కష్టములలో నున్నట్లున్నావుగాని సుఖపడుచున్నట్లు లేదు. నేటి సాయంకాలముననే నేను వీణ వాయించెదను. దానియందు మగ్నమయిన బుద్ధితో వీణను వినవలయుఁగాని మోక్షము కరతలామలకమగును. ఆ వినుటకు శ్రద్ధ కావలయును. ఆ ధ్వనిలో నిమజ్జనము చేయవలయును. అన్యభావములు పెట్టుకొనరాదు. పరమానంద మనుభవించుటకు, మోక్షమును సంపాదించుటకు నెవ్వనికైన నెప్పుడయిన శ్రద్ధయు ననన్యమనస్కతయు నుండితీరవలయును. కొంద రందురు. "ఆ రాగము, ఆ తాళము, వాని ప్రస్తారము తెలిసినప్పుడే సంగీతము మహానందదాయి" యందురు. తార్కికబుద్ధులవిషయములో నీ మాట నిజమే. కాని యచ్చమయిన యాత్మమాధుర్యము కలిగినవారికిఁ దద్విషయముల యభిజ్ఞానముతో సంబంధము లేదు. అచ్చమై, మధురమై, సుకుమారమై, రమణీయమైన మనోభావము కలవారికి తద్విషయపరామర్శయుఁ జర్చయును లేకుండగనే బ్రహ్మానందసిద్ధి కలుగును. నీకుఁ దప్పకుండఁ గల్గును. ఈ నడుమ నీ వెంత మారనను మొదట నిన్నెరుఁగుదును. నీలో నా తేజో లేశ మున్నది. నీ కష్టములు నివారింపఁబడుటకే భగవంతుఁడు న న్నిచ్చటికిఁ బంపెనేమో? బిడ్డా! వేలు సంపాదించితిని వేలు వ్యయపెట్టితిని. పల్లకీలలో నూరేగితిని. బహుప్రశంసలు పొందితిని. నాకు పెండ్లాము బిడ్డలు లేరు. నా కున్నంతలో నెవ్వ రేది యడిగిన దాని నిచ్చితిని. [illegible]



## వ్యాపారస్థులు గడియారంలో ఖచితమైన టైమును కోరుదురు....


[illegible]

వెస్టు ఎండ్ వాచ్ కంపెనీ,
బొంబాయి & కలకత్తా.



WEST END WATCH Co.

[illegible] రు 169/- [illegible] రు 182/-




## కవిసమ్రాట్: శ్రీ విశ్వనాథ సత్యనారాయణ

### 32

అప్పట్టున శేషుపోయిన వామదేవుడు మరల రాలేదు. రామశాస్త్రియింటి వద్ద పూజలు పురస్కారములు జరుగుచున్నవని తెలియవచ్చెను. అచ్చట మహోత్సవములు జరుగుచున్నవి. కామాక్షియు రామశాస్త్రియు నిత్యోపవాసములు పెద్ద హోమములు రోజునకు నాల్గయిదు వందల రూకలవ్యయము తప్పుటలేదు. అది మండలము దినముల ప్రక్రియా కొండుట. పాతికముప్పది వేలయినగాని హోమాది క్రియ అసాంతము నెరవేరదు. రామశాస్త్రియొక్క యాస్తి యిదివరకే తారుమారయినది. ఒకనాడు వామదేవుడు ఇరువదియేడవదినమున పెద్ద హోమము చేయవలయుననియు మరల ముప్పదియవదినమున నంతటి హోమమును జరుగవలయుననియు మొదటిహోమమునకు మొదటి కూతురును, రెండవహోమమునకు రెండవ కూతురును రావలయునని చెప్పెను. పుత్రులు లేనిసందర్భములో తండ్రియాస్తి మీద దౌహిత్రుల యాత్మలకు వాళ యుండును. ఆ కూతుండ్రు వచ్చి యీ హోమములయందు బాల్గొన్నగాని వారి యూళలు నిర్వర్తింపబడవు. అరీతిగా నా ప్రతిబంధమును తొలగింపవలయును. రామశాస్త్రి వల్లె యనెను. పెద్దయల్లునకు వ్రాసెను. భార్యాభర్తల నిరువురను గలిసి రమ్మని. రానుపోను వ్యయము పెట్టుకొనినంగాని యతడు వచ్చెడువాడు గాడు. రామశాస్త్రి కా సంగతి తెలియును. అందుచేత నతడు డబ్బు పంపించెను. పెద్ద కుమార్తె వచ్చెను. నరసింహము రాలేదు. తన ప్రయాణపుఖర్చు నరసింహము దాచుకొనెను. పెద్దకూతురిపేరు లావణ్యవతి. ఆమె యానోకాదో తెలియదుగాని నిరాభరణసుందరిమాత్రము నిక్కముగా నగును. నరసింహము మెశరీరమునందు గ్రుడ్డిగవ్వ విలువగల వస్తువు నేనియునుంచనీయలేదు. తడిపెట్టిన నగలు గూడ తానే యొలుముకొనెను. లావణ్యవతి నలుగురు పిల్లలను తానును మాసినాయనపు ముతైదువవలె పాకటిలో దిగెను. ఆమెను జూచి వామదేవుడు నిస్పృహ పొందెను. ఆ హోమము జరుగుటకు నాల్గుదినములున్నది. ఆ హోమప్రక్రియ సులభముగా గడచిపోయెను. ఆనాడు సాయంతనమేలావణ్యవతిని పంపించివేయవలయునట. ఆమె వెడలిపోయెను. మరిమూడుదినములకు రెండవ హోమము మున్నది. ఆకూతురింకను రాలేదు. ఇంటిలోనికి గావలసిన సంభారములకొరకు రామశాస్త్రి చీట్లు వ్రాసిపంపించును. వచ్చినవారో సంభారములు సగానికి సగము వచ్చును. దానితో చీట్లు తిరుగగొట్టబడును. ఒకరెండు వేలరూపాయలునాడు కావలయును. అన్ని మార్గములును నిష్ప్రయోజనములని తెలిసి, రామశాస్త్రి తాను కాగితము వ్రాసియిత్తును. వసుంధర యప్పిచ్చునేమో? కనుగొనవలయు ననెను. వామదేవుడు వాక్త నంపెను. సమాధానము రాలేదు. కళాధరుడు వెళ్ళెను. వసుంధర దేవతాధనము నిచ్చుటకు వీలులేదనెను. కళాధరునకు కోపమువచ్చెను! 'ఇది వామదేవుడడిగినమాట. వామదేవుడెవరో నీకు దెలియునుగదా? నీకు బ్రతుకుట కిష్టమున్నచో డబ్బిచ్చి బ్రతుకుమనెను.' కళాధరుడు వసుంధరతో బూర్వ మెప్పుడు నిట్లు మాట్లాడలేదు. వసుంధరకు గోపమువచ్చెను. కళాధరుని తన యెదుటనుండి వెడలిపొమ్మనెను; అతడు కోపముతో రుసరుసలాడుచు వెడలిపోయెను.

మరునాడు సాయంతనము రెండవ కుమార్తె వచ్చెను. ఆమెపేరు శ్రీదేవి. నిజానికి మొకంబె లావణ్యవతియే యంచకత్తియ. ఆమెను గోపాలము వెళ్లవద్దనెను. ఆమెకు గోపమువచ్చెను. గోపాలము చివరి కంగీకరించెను. చివరికామె యింటటనామెయే బయలుదేరివచ్చెను. శివునియింటటివానికి దిక్కులేదు. దక్షుణియజ్ఞమునకు బోవలదని యాయన యెంత బతిమాలుకొనినను సతీదేవి యూరకొన్నదా? శ్రీదేవియు వచ్చినది. శ్రీదేవికి బిల్లలు లేరు. భార్యనొక్కర్తుకను పంపించుటకు గోపాలునకిష్టము లేదు. ఆమె పట్టినపట్టు వదలకపోవుటచేత గోపాలము నీచావు నీవుచావుమని పంపించెను. నీవొంటరిగా బోవుచున్నావు.' ఇన్నినగ లెందుకని భర్త చెప్పెను. ఆమె పుట్టినింటికి బోవుచు లేనివానివలె నేల బోవలయునని తనకున్న నగకట్టంతయు గట్టుకొనియే వచ్చెను. ఆనాడు హోమము జరిగెను. జగత్ప్రియముగా జరిగెను. ఎందుచే లెచ్చటనుండి వచ్చినవో తెలియదు. శ్రీదేవి యానాడు సాయంతనమే వెళ్లవలయును. రైలు తెల్లవారకవ మూడుగంటలకుగాని లేదు. ఇంటులో నొకనియమమున్నది. ఆమె వెడలిపోవునప్పుడు తల్లిదండ్రులతో జెప్పిపోరాదు.

మరునాడు తెల్లవారినది. మరల హోమము జరుగుచుండెను. ఊరంతయు నేమియు జరుగనట్లే యుండెను.

రామశాస్త్రికి నిద్రరమున్నగు బంధువులున్నారు. అతని మేనమామకుమారుడున్నది. వారు సంపన్నగృహస్థులు. భార్యయు భర్తయు సంతానము లేక రామేశ్వరము పోయివచ్చిరి. ఈ హోమసమయమునందు వారిచ్చుటకే జేరిరి. ఆనాడు భోజనముచేసి పండుకొనెను. అభర్తవద్ద రెండువేల రూకలుండెను. వాని నతడు తలక్రింద బెట్టుకొని పండుకొనెను. అతని భార్యకళేబరమునకు రెండువేలనగకట్టుండెను. వారు పండుకొనిరి. తెల్లవారువరకు గనిపించలేదు. ఈనతో జెప్పకుండ వెళ్లినారని మరునాడు రామశాస్త్రికి గోపము వచ్చెను.

రామశాస్త్రియు మీనాక్షియు దీక్షితులగుటచేత వంట మొదలయిన యే పనులును వారు చేయుటకు వీలులేదు. వంటచేయుటకొక వృద్ధురాలిని నియమించిరి. ఆమె వృద్ధురాలును గాదు. ఆమె యెచ్చటనుండి వచ్చెనో తెలియదు. ఇంటిలోని పెత్తనమంతయు నీలది, నిర్మలది. వారిద్దరు రాజహంసలవలె గునగునవడచుచు కామోద్దీపకములయిన కేవములతో, నవ్వులతో, నొయ్యారములతో, విలాసములతో, సంచరించుచుండురు. వీరితోబాటు శారద వచ్చెను. రాధ కొంచెము తోడు. ఈనలువురు గ్రామమునకే కన్నెఱ్ఱగా నుండిరి. నాస్తికసంఘమువారు వీరి కొరకెన్నియో యెత్తులు వేసిరి. కాని లాభము లేకపోయెను.

ఈ హోమము లారంభించిననాటనుండియు నాస్తికసంఘముయొక్క కోపము పెల్లుబేగిపోయెను. వారి హృదయములలో నగ్నిపర్వతములు చెలరేగెను. వామదేవుడు గొప్ప మోసగాడు, దొంగ. వాడు రామశాస్త్రికొంపను గుల్లచేయుచున్నాడు మొదలయిన ప్రచారమును వారు లేవదీసిరి. ఒకనాటిరాత్రి పదిమంది కఱ్ఱలు తీసికొని రామశాస్త్రియింటిమీదికి వచ్చిరి. తలుపు ఘటఘట వాయించిరి. ఇంటిలోనున్నయందరును భయపడిపోయిరి. వామదేవుడు పోయి తలుపు దీసెను. వామదేవునింజూచి వారందరు నిలుచుండిరి. వామదేవుడు వారందరవంక జూచెను. వామదేవుని కన్నులలో నెత్తురులు చిమ్ము గ్రోవిపెట్టి చిమ్ముచుండెను. అయిదు నిముసములట్లు నిలుచున్నతరువాత వామదేవుడు పండ్లు బిగించి "ఊ" యనెను. అని లోనికి బోయి తలుపువేసికొనెను. వారందరు మాటాడకుండ వెడలిపోయిరి. మరునాడు వారందరు సమావేశమయి "నీకు ధైర్యముచాలలేదనిన నీకు ధైర్యము చాలలేదని" యొకరి నొకరు నిందించుకొనిరి. ఈ సంగతి యూరునందంతయు దెలిసెను. ఆ పదిమంది యువకులు. వారివలన నూరిలో మిక్కిలి బాధగానుండెను. స్త్రీలు బయటకు బోవుటకు వీలులేదు. పురుషులు యథేచ్ఛముగా దిరుగుటకు వీలులేదు. వా రెవరినిపడినవారినే లెంపకాయలు కొట్టుదురు. వారి చేలకు నెగువనున్న చేలకు నీళ్లు రాకముందే వారి చేలకు రావలయును. వారు బోదెకడ్డము కట్టినచో వారే తీసివేయవలయును. తక్కినవర్ణములవారు వారిని. వారు యథేచ్ఛముగా దిట్టుదురు. ఆ తిట్లు తరతరాలు దాటిపోవును. సంసారస్త్రీలు సంసారిణులుగా నుండుటకు వీలులేదు. వారిమీద నభియోగము తెచ్చుటకు వీలులేదు. ఎవ్వడును సాక్ష్యము చెప్పరు. చెప్పినచో మరునాడు వాని కొంపయొక్క గోడగడ్డలుకూడ నిలువవు. వారూరివారికి ప్రభువులు. ఈ ప్రభువులు వామదేవుని హుంకారమునుండు నిలువలేకపోవుటచేత మరుసాటిదూరికెల్ల లోకువయ్యెను. గ్రామములో జాలమంది రామశాస్త్రియింటికి బోవుటలేదు. ఆ మూడవ దినమున గ్రామములోని స్త్రీలందరు పురుషులందరు రామశాస్త్రియింటికివెళ్లిరి. హోమసమయములందు గూర్చుండిరి. కళాధరుడు స్వామిని దర్శించి యూరకే పోరాదనెను. స్త్రీలు కానుకలిచ్చిరి. నాటి కయిదువందల రూకలు వచ్చెను. పిండికొలది రొట్టెయన్నట్లు రామశాస్త్రి శక్తియుడిగినకొలది హోమములయొక్క వ్యయము తగ్గుచుండెను. కళాధరునితో వామదేవుడీయయిదువందలయిదుదినములు రావలయుననెను. కళాధరుడు సాధనము మాట యేమి యని యడిగెను. వామదేవుడు ప్రసన్నుడై చూచెను. ఏ క్షణమో తెలియదు. కళాధరుడూరకుండెను. కళాధరుడు భయపడెను. ఎంత కడిగితినా? యనుకొనెను. శిష్యులందే లేకమయిన దోషములను సహించినది. ఆనాటి రాత్రి కళాధరునకు శిక్ష జరిగెను. కళాధరుడును, నీలయు, వామదేవుడును మువ్వురేకాంతముగా నొకగదిలో నుండిరి. వామదేవుడును నీలయు నొకరినొకరు రాలింగనచుంబనాదులతో గ్రీడించిరి. కళాధరుడు తా నచట నిలుచుండి చూడవలయును. కళాధరునకీసంగతి తెలిసినను నా మది యొకశిక్ష, అతడు మాటాడుటకు వీలులేదు. అది గురుద్రోహము. గురువు శిష్యుని తన యిష్టమువచ్చినట్లు శిక్షించును.

మరునాడు నాస్తికసంఘమువారు తమ పేరు మార్చుకొని యాస్తికసంఘమని పెట్టుకొనిరి. ఆస్తికసంఘమన్న పేరు వచ్చినప్పటినుండి వారికి గ్రామములో గౌరవము కలిగెను.

### 33

లోకములో దౌర్భాగ్యము ఒకపద్ధతిగా నుండదు. కొందరు దుష్టులు తమకంటె నధికులయందు నీచులై, దీనులై దాసులై ప్రవర్తించి తమకు లోబడినవారిమీద దురధికారము చేయుదురు. కద్రువ వినతమీద నధికారము చేసెను. ఆ వినతను వంచించెను. ఆమెను వంచించుటకు దన కడుపున బుట్టిన సంతానమునకు గాళ్ళు వేళ్ళు బడెను. తన దుష్టస్వభావము కొడుకులకు దెలియుననియైన సిగుపడలేదు. పై యధికారులవద్ద జేతులు జోడించుకొని నిలుచుండి వారి చెప్పులు మోసి 'యూరువేళ్ల బ్రోయనను నగారా మ్రోతవలె' నటించిచితక్రిందివారివలన సంప్రాప్తించినయధికారమునకు దనక్రిందివారిమీద నెఱపుటలో వాడు విష్ణువూ శివుడో బ్రహ్మయో వలె బ్రవర్తించును. ఈ లోకమీ లోకమువలె నుండుటకు నీతాదృశులే కారణము. బ్రహ్మదేవుడు తొలుత వీరిని సృజించి యనంతరమున సత్పురుషులను సృజించెను. బ్రహ్మకు సత్పురుషులమీద నమ్మకము లేదు. వా రుండియుండి యెప్పుడో తన సృష్టికి స్వస్తి చెప్పుదురని యాయనకు దెలియును. అందుచేత నే దుర్జనుల నెక్కువమందిని సృష్టించెను. కళాధరుడెంత నీచుడో, యంతటి దురధికారి. అతని చేతిలో నధికారము లేదు. అధికారము చేయుటకు నధికార ముండనక్కఱలేదు.' ఈ పెత్తనము నీకెవరిచ్చిరిరో యనగా 'నా మూల నుండగా నెత్తిన వేసికొంటి' నని చెప్పినాడట. దేశనాయకు లందరు నిట్టివారే. వీలు కుదిరినచో దేశనాయకుడు. లేనిచో దేశభక్తుడు.

కళాధరుడు వసుంధరమీద గోపించెను. వామదేవుడు డబ్బుకొరకు బంపించగా దనయెత్తెంత! తానెంత? లేదని చెప్పునా? నాల్గయిదుదినములుగా గళాధరునిలో నొక క్రౌర్యము బయలుదేరెను. అదివరకతడు పట్టిపులి. ఇప్పుడునునుప్పమాంసమురుచి యెరిగినపులి. క్రూరజంతువు సహజముగా భయము కలది. మనుష్యుని జంపవలెనని చూచుచుండును. అప్పుడు దాని కనులలో గ్రౌర్యమును భయమును రెండును గోచరించుచుండును. ఒకసారి మనుష్యుని దిన్నతరువాత భయముపోయి యప్పుడుగా గ్రౌర్యమే భాసించును. కళాధరుడిప్పుడట్లుండెను. నిజముగా వాడు తన క్రౌర్యమును ప్రత్యపకారనిర్వహణమును నెఱపవలసినచో వామదేవుడు స్థానము. ఆ వామదేవునిమీదికి వానికోపముగాని వాని ప్రతీకారబుద్ధిగాని పోక వసుంధరమీది కేల పోవలయును?

అత డానాడు వసుంధరయింటికి బోయెను. వసుంధర పాకలో బురాణము వినుచుండెను. అతడు వసుంధర గదిలో బ్రవేశించెను. గవాక్షపు తలుపున కొకసన్నని దారము కట్టి యది కనపడకుండ మంచముక్రిందనుండి తీసి యా గదిలో నైరృతిమూల నున్న బీరువావెనక దానుసుప్తముగా నుండియా దారము తానులాగగా గవాక్షపు తలుపు తెరచుకొనునట్లు రెండుమూడుసార్లు పరీక్షించి తాను బీరువావెనుక నిలుచుండుటకు దన మాట వసుంధరకు వినబడునట్లు గా నని యిట్లు, ఇట్లు నా దని యట్లు పదిగ్దలములు మార్చి మార్చి చివరకు నిశ్చయించి వారము చేతిలో [illegible] ప్రతీక్షించుచు నిలుచుండెను. ఒకొకక కంఠస్వర మతడు చాలగోజులుగా నభ్యాసము చేసియుండెను. అతడు కొంతసేపు ప్రతీక్షించిన తర్వాత చావడిలో కాలి చప్పుడు వినిపించెను. అతడు స్వస్థుడై నిలుచుండెను. ఆకాలిచప్పుడు గదిలోనికి బ్రవేశించెను. వెంటనే యితడు దారమును గుంజెను. గవాక్షపు తలుపు పెద్దమ్రోతతో తెరచుకొనెను. కాని దారము తెగిపోయెను. తెగిపోవుట యతని కష్టమునకే. మిగిలిన దారము నతడు మెల్లిదిగా జేతిలోనికి లాగికొనెను. వసుంధర హఠాత్తుగా నిలబడిపోయెను. ఈ మధ్య నామె పిశాచము రాక యెరుగదు. ఒకనాడు గవాక్షము తలుపు దభేలున పడెను. ఆమె పరీక్షించెనుగాని యేమియు గనిపించలేదు. ఆమెయు నతని కోసము ప్రతీక్షించుచుండెను. ప్రతీక్షాదోషముచేత బరాశక్తి వశించెను.

"మరల నెందుకు వచ్చితివి?"

"రెంటికిం జెడిన రేవడవు కావుము. నన్ను కాదంటివి. వామదేవుని వదలిపెట్టుము."

"వామదేవుడు సత్పురుషుడు కాడు."

సమాధానము లేదు. కళాధరుడు మరి యొకమాట మాటాడలేదు. ప్రతీక్షావ్యగ్రమయిన వసుంధరమనస్సు వినపడిన ధ్వనియొక్క స్వరూపలక్షణాదులు పరిశీలించుట కెడ మీయలేదు. కళాధరుడు గవాక్షపుతలుపు మూయుటకు సమర్థుడు కాడు. మూసినచో భర్తృపిశాచము వెళ్లిపోయినదని యామె యటు నిటు వెదుకదు. ఇప్పుడు వెదకునేమో! కాని యెచ్చటనుండి వచ్చినదో రివ్వుమను గాలి వచ్చి 'హూంయ్' మని లోనికి బోసికొని వెంటనే గవాక్షపు తలుపు మరల మూసికొనెను. కళాధరుడు ప్రత్యేయనిశ్వాసమును వదలిపెట్టెను. భగవంతుడు దుర్జనుల కుపయోగించినంత సజ్జనుల కుపయోగపడడు. దుష్కార్యములు సులభముగా ఫలించును. సృష్టిలోని మాయయంతయు దుష్కార్యాభిముఖముగా బ్రవర్తించును. సృష్టి ప్రకృతి ప్రాచుర్యము. తదన్యస్తమయిన పరమేశ్వరభావము స్వల్పాస్పష్టము. మాయ బలవతి. ఇహలోకము మాయది. పరలోకమీశ్వరునిది. సత్పురుషునివి పారలౌకికప్రయత్నములు. అచ్చట నతనికి బంట పండును. ఆ పంట యప్రత్యక్షము. దుర్జనుని పంట లోకము. ఇది సుప్రత్యక్షము. కళాధరుడా బీరువావెనకనుండి తప్పించుకొనిపోవుటకు నించుమించుగ బ్రొద్దు క్రుంకెడువరకు నాగవలసివచ్చెను. కదలరాదు మెదలరాదు. సాయంకాలము మరల గురుదర్శనము చేయువేళకు వాని సంధిబంధములునరనరమునకుబాధాజనకములుగా నుండెను. వేన్నీళ్ల కాపు పెట్టించుటకు గూడ వీలులేదు. నీల వానిని లెక్కచేయుట మానివేసి నెలలు గడచినవి.

మరునాడుప్రొద్దున కళాధరుడు వసుంధరవద్దకు బోయెను. ఆమె 'మరల నేటికి వచ్చితి' వనెను; "గురువుగారు మరల బంపిరి. వసుంధరా! నా మాట వినక చెడిపోవుచున్నావు. బ్రహ్మరుద్రాదులు నా మాట నతిక్రమించలేరు. త్రిలోకాధిపతి యనాల్యాజారుడు కూడ వామదేవుడు గీచిన గీత దాటడు. రెండు వేల రూకలు తక్షణమే కావలయును. వెంటనే పంపుము. ఇతరులను బెదరించినట్లు నిన్ను బెదరించను. నీవు నా స్నేహితుని సోదరివి. అందుచేత నిన్ను విశేషముగా గౌరవించుచుంటినో నీకు దెలియును. నా ప్రవర్తనను గూర్చి నీ వనుమానపడవచ్చును. మేము మహాత్ములము. చిక్కులలో [illegible]. మేము కర్మను దగ్ధము చేయుదుము. మాకు బాపము లంటవు. కావలసినచో మార్కండేయపురాణము చదువుము. యోగు లెట్లు ప్రవర్తించినను, నేమి చేసినను వారికి సంస్పర్శము లేదు. సామాన్యులకు బట్టించు నీతిసూత్రములు మాకు బట్టించి మమ్ము నీతిబాహ్యులను కానరాదు. "లోకమ్ములు లోకేశులు, లోకస్థులు తెగిన తుదిన లోకంబగు పెంజీకటి" కవ్వలనుండెడు నేకాకృతి మాది. నేను రెండు వేలు చాల యవసరము. కైలాసమువద్దనున్న మానససరస్తీరమున నేటి రాత్రి దేవతల సమావేశము జరుగును. దానికి మేము పోవలయును. ప్రపంచకమంతయు ననర్థభూయిష్ఠ మయియున్నది. మూడవ ప్రపంచసంగ్రామము జరుగకుండ దేవతలు, ఋషులును కూడి ప్రకృతిలో నున్న కొన్ని దుష్టశక్తులను మార్చుటకు సంకల్పించినారు. నేను పోకపోయినచో నేటి దేవతాపరిషత్తు వ్యర్థమగును. కొన్ని ప్రకృతిలోని దుష్టశక్తులమీద నా కధికార మున్నది. నీ విచ్చెడు ధనము జగత్కల్యాణహేతు వగును. దేవు డనగా నీవు పెట్టిన పీఠము కాదు. జగత్కల్యాణమే పరమేశ్వర రూపము" అని కళాధరు డూరకుండెను. తరువాత వసుంధర యరగంటసేపు మాటాడలేదు. కళాధరుడు మరి మాటాడకుండ నటే నిలుచుండెను.

అతనినీతి వసుంధరనుదాటిపోయినది. ఆమె చివరకులేచి రెండువేలరూకలుతీసి కళాధరున కిచ్చెను. కళాధరుడామెకొగిలములు తన చేతిలో బెట్టినపుడు కొగిలములు తాను తీసికొన్నట్లు నటించుచు నామె చేయి పట్టుకొనెను. పట్టినపట్టు వదలలేదు. వసుంధర నిర్విణ్ణురాలాయెను. ఆ నిర్వేదము పోవుట కళాధరుడంగీకార సూచకముగా దలచి రెండవ చేయి యామె బుజముమీద వేసెను. ఆమె కోడలు జలదరించెను. ఇతడంత సాహసింప డని యనుకొనిన వసుంధరయొక్క నిర్వేదపదిరెప్పపాట్ల కాలములో విశ్లథమై యామె సహజస్థితి బొందెను. ఆమె చేయి లాగికొని దూరముగా బోయి యుగమూర్తి యయ్యెను. కళాధరుడా పాటున వెడలిపోయినను సత్పురుషుడే. అతడెందుకు బోవును? అత డిట్లనెను. 'వసుంధరా! చక్కని యౌవనమును వృథా చేసుకొనుచున్నావు. ఆ యుమాకాంతుడు దాటంగిరేకలవాడు. వాడొక తృతీయాప్రకృతి. వాడు ముగ్గురు భార్యలతో ముండమోసినాడు. నీ కున్న యిద్దరు భర్తలును దయ్యములే. చచ్చి భర్త దయ్యమై నిన్ను మాకాంతునకు గాకుండ జేసెను. ఉమాకాంతునకు నీవు గావు. నిర్మల చిన్నతాటక, అది నిన్నెప్పుడో మ్రింగును. నీవు యోగినివి కావు. ఇది యొక పెద్ద లోకప్రతారణము. నీ రహస్యము నా చేతిలో నున్నది. నీ సీతమునకిదివరకే తగినంత యప్రతిష్ఠ గలదు. నేను తలచుకొన్నచో నీపైకి [illegible] దను. అన్ని పత్రికలలో నీ సంగతియే వ్రాసెదను. నీ దేవతానిలయము కూలసాగవలసినచో నన్నంగీకరింపుము. గొంగడిలో భోజనముచేయుచు వెండ్రుకలు లెక్కపెట్టికొనుట యెందులకు? వామదేవుని సంగతి నాకు తెలియదా? నిన్ను వదలిపెట్టనని నే ననుకోను. నా మాట నట్టే యుంచుము. ఊరిలో నెవ్వరు నను కొనుటలేదు' అని వసుంధరను సమీపింపబోయెను. ఆమె కొంచెము చెదరెను. తాను నిజముగా నొక కృత్రిమవ్యూహమున జిక్కుకొనెను. అరచినచో దన మర్యాదకు నష్టము. ధైర్య మవలంబించి వీనికి శిక్ష సేయవలయును. అటునిటు జూడగా నొకమూల కొబ్బరికాయలు కొట్టు నినుపగుదియ కనిపించినది. దానిని జేతులో దీసికొని రమ్మనెను. కళాధరుడు వసుంధరచేయి పట్టుకొని యామె కొట్టుటకు వీలులేకుండ జేసి బలవంతపెట్టనెంచెను. కాని యింకొక మార్గము ద్రొక్కెను. 'చెప్పుచున్నాను విను. నిన్ను వశముచేసికొనుట పెద్దపని కాదు. దేవతానిలయపు లెక్కలన్నియు నా చేతిలో నున్నవి. లక్షరూపాయలు లాదా యపుపన్ను వేయించెదను. మరియు వినుము నిన్నురికంబ మెక్కించెదను. కళాధరుడనగ నేమి యనుకొంటివో! నిన్న ప్రొద్దున నీతో మాటాడినది భర్తృపిశాచము కాదు. కళాధరుడు. గవాక్షపు తలుపునకు దారముకట్టి లాగితిని. అది తెగిపోయినది. పోయి చూచికొనుము.'

### 34


కళాధరుడు వెడలిపోయెను. వసుంధర గదిలోనికి బోయి గవాక్షపుతలుపు పరిశీలించెను. దానికి బ్రాడు కట్టియున్నదిర. వెంటనే రెండువేల రూపాయలు తన చేతిలోనుండి వృథాగా జారవిడుచుకొంటినన్న యూహయే మనస్సునందు హఠాత్తాపనము చేసెను. కళాధరుడు దుర్మార్గుడని తెలియునుగాని యింత దుర్మార్గుడని తెలియదు. వీనినిగూర్చి యెవరితో జెప్పవలయును? తన యన్నకీ దేవతానిలయపు సంగతు లక్కరలేదు. అతడంతటివి చేకియు దేవతానిలయవిషయమున దాసానుదాసుడై ప్రవర్తించుచుండెను. ఇది యొక మాయ. నెపోలియన్ యూరపుఖండమునంతనుగ్గులు పెట్టించినవాడు ఎలనికి నెలుక యనినచో భయమట. తక్కిన సర్వవిషయములయందు మహానసగులయు రేకవిషయమున గొందరు దీనులగుదురు. ఉమాకాంతునితో జెప్పవలయునా? ఉమాకాంతుడు వచ్చినప్పటినుండియు నామె నతనియందలి జూపవలసిన గౌరవమే చూపించుటలేదు. అతనిని భక్తిగా మన్నించుటలేదు. అతనిని నేడుచు సంప్రతించుటలేదు. నేడు సంగతి పోయి యాతనితో జెప్పినచో దానిన్ని [illegible] కాని స్త్రీ నేడగును. పోయి వామదేవునకు జెప్పవలయునన్నచో వామదేవుని బలము లేకుండ కళాధరుడిట్లు చేయడు. తిరుపతికు బోయి రామశాస్త్రియింటిలో దీకను పెట్టి పాతికదినములు కావచ్చినది. అచ్చటి కథలు జనము చిత్రచిత్రముగా జెప్పుకొనుచున్నారు. తా నిల్లు కదలెడిదికాదు. లోకము చమత్కారమయినది. పరమరహస్యముగా జరిగినవిషయము కూడా నాల్గు దినములలో నడిబజారున నుండును. వామదేవునకు కళాధరునకు జేసిన శిక్ష నలుగురిలోనికి బడెను. వసుంధరచెవిని బడెను. ఈ యవధూతుడు తనమీదికి వచ్చుట యెందులకు? తా నీ విషయమున వానిని నాక్షేపించవలెనా? నాక్షేపించలేదా? తా నెందు కాక్షేపించలేదు. ఆక్షేపించుట తనమర్యాదకు భంగమనియా? ఆట్లాక్షేపించు దుష్టస్వభావము తనప్రకృతిలో లేదా? అట్లు చేసినచో దనస్త్రీత్వముదా నంగీకరించినట్లగునా? తన దేవతాపీఠమర్యాదకు వట్లు చేయుట తగనిపనియా? అది యెట్లైనగానిమ్ము. కళాధరుడు లేపోయినా తిరిగివచ్చును. అప్పుడు తా నేమి చేయవలయును? తానేకాకిని యైయుండరాదు. ఎప్పుడు తానెవరితోనో కలిసియుండినచో నతడేమియు జేయలేడు. కాని యది తన బలహీనతగా బ్రకాశించును. వాడు తనక్రింద నొక యుద్యోగి. వానికి దాను భయపడవలయునా? పురుషుడైనంత మాత్రమున దాను స్త్రీయగుటచేత వానికి భయపడుట సామాన్యస్త్రీలక్షణము. తానొకవేళ నిద్రపోవుచున్నప్పుడతడు నరుదెంచినచో నేమి చేయవలయును? అప్పుడందరును నిద్రపోవుచుందురు. తా నరచినను బ్రయోజన ముండదు. వాడసలు తనగదిలోనికి వచ్చి దాగుకొనుట యే యాశ్చర్యము గున్నది. తన మేడతలుపు లెప్పుడును తెరచియే యుండును. ఒక్కయినుపపెట్టెకు దాళ మున్నదిగాని యా మేడపై సర్వదేశమున నెవ్వరయినను రావచ్చును, తిరుగవచ్చును. ఈరీతిగా నేండ్లు గడచినవి. ఇన్ని యేండ్లుభద్రముగా గడచిన ననుటభవిష్యత్కాలమునొక్క నిముసమునకుగూడ భద్రహేతువని చెప్పకొనరాదు. అన్నిటికన్న కాలము బలవత్తమయినది. పౌరాణికుడు కాలమునుగూర్చి చాల చమత్కారముగా జెప్పెను. పరమేశ్వరుడు సర్వసమర్థుడు, సర్వశక్తుడు. అతడే సృష్ట్యాదియందు మనుష్యులను సృష్టించెనని యొకడడిగెను. అట్లయినచో సర్వసృష్టియు నిప్పుడు స్త్రీపురుషసంయోగజన్యమగుటయేల? తొలుదొల్త తాను చేసినట్లే యిప్పుడుకూడ మున్నె వానివలె బొమ్మలుచేసి యొందు బెట్టరాదా? యని మరియొకడడిగెను. అప్పుడవసర మున్నది యిప్పుడు లేదని సమాధానము. అప్పు డున్న యవసర మేమిటికి? ఇప్పుడు లేని దేమిటికి? యని ప్రశ్న. మరియు బరమేశ్వరుడు సర్వశక్తుడయినచో బాపుల నందరను నొక్కసారి నిర్మూలనము సేయరాదా? యని పౌరాణికు డడిగెను. దానికి కాలముపట్టునని యితరుడు సమాధానము చెప్పెను. పౌరాణికు డిట్లనెను. అనగా నా పరమేశ్వరుడు కాలమునకధీను డని యర్థము. లేదా కాలము పరమేశ్వరునికంటె గొప్పదని యర్థము. మరి కాలమే పరమేశ్వరుడన్నచో బరమేశ్వరు నారాధించుట యెందులకు? కాలము నారాధించవచ్చును. కాలమును లౌకికు లారాధింతురు. పరమేశ్వరుని వైదికు లారాధింతురు. వసుంధర యిప్పుడు లౌకికురాలయినదికాని వైదికురాలు కాలేదు. దేవతాయతనము వైదికము. ధనము మొదలయినది లౌకికము. కాని యీవైదికలౌకికములను గలిపి తన్ను దాను మోసము జేసికొనుచున్నది. ఈ మోసము తను దా సంకల్పించినదా? లోకమునందేదియున్నదో దానిని సామాన్యులు పరిగ్రహింతురు. విశిష్టులు విచారింతురు. తనయందు విశిష్టత్వము కనపించుటలేదు. తాను సామాన్యురాలు. సామాన్యురాలైనచో గళాధరుని నిశ్చయముగా వంచింపబడును. తాను విశిష్టురాలయినచో నీవంచన యుండదు. తాను విశిష్టురాలగుట యెట్లు? తన శుద్ధధనాదులయందు వాంఛ పోవలయును. అధికారమునందు వాంఛ పోవలయును. స్త్రీభావమునందు నభిమానము పోవలయును. తన్నతడు వచ్చి యెట్లు బెదరించెను? తనయందు స్త్రీభావమున్న దిగనుక బెదరించెను. ఆమూలగూర్చున్న దీశిక. ఆమె లేనకంటె యౌవనవతి. పోయి యామె నిట్లుగ లేడే. తానుగూడ నట్లున్నచో దన్నిట్లడుగడే. ఆమె బహుపూర్వజన్మపరిపాకముచేత నట్లున్నది. తన పూర్వజన్మలయందట్టి పరిపాకము లేదు. లేకపోయినను దాను ప్రవర్తన యట్లుగా దీర్చుకొన్నచో లోకమువలన వచ్చు సుఖదుఃఖము లంటవు. ఒకడు వనభయోగి. మరియొకడు భావనాయోగి. తాను భావనాయోగ మవలంబింపవచ్చును. ఏది యెట్లున్నను దా నూహాయే చేయనివాడనభవయోగి. వానికి శీతోష్ణములు వానిసుఖదుఃఖములను కల్పించనే కల్పించవు. భావనాయోగికి సుఖదుఃఖములు కలుగును. అవి స్పర్శమాత్రములుగా గల్గును. వానిసతడు నిరాకరించును. లెక్కసేయడు. అవి యింద్రియము లింద్రియవిషయములయందు బ్రవర్తించుటగా భావించి తన యాత్మవస్తువు దానికలడ జెడుటలేదని యాత్మానుసంధానము చేసికొనును. ఇతడు ధనిష్ఠయోగి. అట్టి స్థితి తా నవలంబింపవచ్చును. ఈ ధనమంతయును బోయినచో దనకేమి? తాను స్త్రీయే కాదు. తన్ను పురుషు డేమి చేయును? అందుచేత నామె ద్వైతద్విపయకమైన యూహాపరంపర వచ్చినవానిసెల్ల దొలగబెట్టి తన కేమియు పట్టనట్లు సంచరింప నారంభించెను. ఈ వైరాగ్యములో నాల్గయిదు దినములు గడచెను. ఇనుపపెట్టె తాళపుచెవు లెప్పుడును తనవెంటనే తీసికొనిపోవుచుండెడిది. ఈ నాల్గుదినములు హానిమ్మ నా కేమని యినుపపెట్టెనే యుంచి తాను పురాణమునకు బోయి వినుచుండెను.

ఒకనా డాసమయములో వచ్చిన కళాధరునకు నానుకూల్యము దేవతవలె ప్రత్యక్షమయ్యెను. తాళపుచెవి యినుపపెట్టె నుండుటజూచి యతడు దొంగతనము చేయుటకు వచ్చినవానికన్న నెక్కువ సంతోషించెను. ఇనుపపెట్టె తెరచెను. అందులో నున్న ధన మొక్క దమ్మిడీ ముట్టుకొనలేదు. ముట్టుకొనలేదుసరిగదా! యా పెట్టెలో నాల్గయిదువేల రూపాయల కిమ్మతుచేయునగల మూట పెట్టెను. ఆ పెట్టెతలుపు తెరచినంతనే కనిపించునట్లు పెట్టలేదు. సొరుగుదీసి యందులో బెట్టి సొరుగునకు దాళము వేసి యినుపపెట్టె మూసితాళపుచెవుల నత్తి యథాప్రకారముగనుంచి వెడలిపోయెను.

కళాధరుడు మిక్కిలి సంతోషించెను. వసుంధరమీద బగ దీర్చుకొనును. వామదేవునిమీద బగ దీర్చుకొనును. నీల నేమి చేయవలయునో తెలియలేదు. పిల్లలున్నారు. ఒక కొడుకు. ఒకకూతురు. తా నైదువేలు ప్రోగుచేసెను. అది పిల్లలిద్దరకు దక్కును. ఇంతకు వసుంధర యంగీకరించినచో నంతకుమించిమే రాదు. తనభార్య పరునివశమైనది. పరుని భార్య తనకు వశమయినచో దనకు నష్టములేదు. కొన్ని ప్రకృతు లిట్లుండును. వారి దెస నీతియు ధర్మమును ధనమునంటిని. అక్కడ పదిరూకలు రాలేదు. ఇక్కడ పదిరూకలు వచ్చినచో సరిపోయినట్లు.

మరునాడు కళాధరుడువసుంధరకడకు వచ్చెను. అతడు నిన్ననే యాశ్చర్యపోయెను. వసుంధర తాళములు వేసి పోవుననుకొనెను. పోలేదుసరిగదా యినుపపెట్టెతాళపుచెవులుగూడ నచ్చట నే యుంచెను. తాను వచ్చునని భయపడి యెవరినో తో డుంచుకొను ననుకొనెను. నే నట్లును లేదు. ఒక్కతెయే యుండెను. ఇది యతని కర్థము కాలేదు. అతడిట్లూహించెను. ఆమె నిస్సహాయురాలు. ఆమెయు నాలోచించియుండును. ఎవ్వరినో యొక్కరిని విశ్వసింపకపోయినచో దన యీ పీఠజీవనము నడువదు. వామదేవుడు నుమాకాంతుడును దనకు బనికిరారని తెలియును. తన్నంగీకరించుటకే యామె నిశ్చయించె ననుకొనెను.

తాను ప్రవేశించువరకు వసుంధర సావడిలో నుండెను. ఆమె గదిలో నున్నచో బాగుగా నుండెడిదే! యని యత డనుకొనెను. ఆమె శిశికి దగ్గరగా గూర్చుండియుండెను. ఇంచుమించు శిలవలెనే కూర్చుండి యుండెను. కళాధరుడు వచ్చెనని యామెకు దెలియును. కాని తల యెత్తిచూడలేదు. కళాధరుడు రెండు నిముసము లట్లే నిలుచుండి పకాలున నవ్వెను. ఆమెకు తలయెత్తి చూడవలెనన్న యూహ కలిగెను. కాని తలయెత్తి చూడలేదు. అత డిట్లనెను. "ఇదియా యెత్తుగడ. నీవు వచ్చినను శిలవు కావు. ఆ శిలమాత్రము దిగివచ్చినదా? అది యొక వేషము వేసికొని కూర్చున్నది. మీ రిద్దరును గలిసి యీ నాటకమాడుచున్నారు. నీ జన్మరకే తెలియకుండ నామె కుండ్రాతులం దన్నము పెట్టుదునని యందరకు దెలిసినవిషయమే" యనెను. వసుంధర మాట్లాడలేదు. అతడు మరల నిట్లనెను. "నేను చెప్పినమాట యేమిచేసితివి? నాతో గదిలోనికి రమ్ము. నీకు గత్యంతరము లేదు." అని యతడు గదిలోనికి బోయెను. పోయిగడపలో నిలుచుండి యామె లేచునేమో యని చూచుచుండెను. కొంతసే పయినతర్వాత, నిట్లనెను. "నీ యంతట నీవు రానిచో నేను చేయిపట్టుకొని లాగుకొని వత్తును" అని ఆమె కదలలేదు. మరల నైదునిముసములు గడచెను. అతడింక దాను పోయి వసుంధర చేయి పట్టుకొని లాగవలయు ననుకొనుచుండెను. కాని యతనికి ధైర్యము చాలుటలేదు. అతడు సహజముగా బిరికివాడు. ఆమెతో నిట్లు మాటాడుచున్నను సర్వాంగములు చేతను, భయముచేతను వాని కంఠస్వరము కదలుచునే యుండెను. వాని నెత్తురంతయు నుడికిపోవుచుండెను. అతనికుండె గుబగుబలాడుచుండెను. ప్రతినిమేషము ప్రకుతిన్యుస్సాహుమున వాని వదడు సంబాళించుకొనుచుండెను. ఆమెను [illegible]గికొనిపోవలెనని మనకొన్న తరువాత మనసుతో నతడు తూగి చిట్టచివరకు దన భయలక్షణమునే ప్రదర్శించెను. హృదయ లక్ష్మీపచయములు నొక యాదార్థ్యము వహించియుండును. అతడిట్లనెను. "నేను బలవంతముగా నేమియు జేయను. నీయిష్టమైనచో రావలయును. నేను మరల వచ్చెదను. కాని యీ విషయముమాత్రము జ్ఞాపకముంచుకొనుము. నీవు నా నొవకంబ నెక్కుటయో? ఉరికంబ నెక్కుటయో?"




కవిసమ్రాట్ :

## శ్రీ విశ్వనాథ సత్యనారాయణ

### 31

ఇదిగో పులి యనగా నిదిగో తోక యందురు ఇదిగో తోక యనగా నిదిగో పులి యని నానుడి యేల పుట్టినదో? లోకములో నున్న పదంతులు రెంటిని దానివలె నుండునుగాని మొదటిదానివలె నుండవు లోక మల్పమైనదాని నాశ్రయించి యధికముగా జెప్పుకొనుచుండు గాని నిజ తీపముగాఁ జెప్పుకొనరు కాదేని పెద్దగాఁ జెప్పికొని దాని కేదో యల్పమైన కారణము చూపుదురు. దని యీ నానుడి కర్థము కావచ్చు ఘనా స్త్రీపురుషులకు సంబంధ మున్నదని చెప్పికొందురు ఇది పులి. ఈ సంబంధము బుజువెట్లగును? మొన్న సాయంతనమున సముద్రపుటొడ్డున చెట్టాపట్టాలు పట్టుకొని తిరుగుచుండగా నేను చూచితి నని యొకఁడు చెప్పును ఇది తోక అంతమాత్రముతో నేమి యయినది? అసలు చూచినమాటయే నిజము గాదు తాత్పర్యార్థ మేమనఁగాఁ బులియు లేదు. తోకయు లేదు రజ్జుసర్పభ్రాంతిలో నైన రజ్జు వున్నది ఇక్కడ తోకయొక్క స్థానమునందు రజ్జువు లేదు సరిగదా తృణమైనను లేదు ఇది సర్వవేదాంతములకు నతీతమైనది ఒకవేళ కాదేమో? వేదాంతమునందు దృష్టిపృశ్యము లను రెండే పదార్థములు గలవు. దృక్కు సరే దృశ్యము కూడ పదార్థమా? ఒక వస్తు వచట నుండిన దాని నింకొక వస్తువుగా జూచుట యా? ఏమియు లేనిదాని నున్నట్లు చూచుట గూడ? అది కానిదానియందు దాని బుద్ధి. దీని నధ్యాస యందురు. అది యది కాదు సరే అది యింకొక డగునా? రజ్జుసర్పభ్రాంతిలో సర్పము కాదుగాని రజ్జు వలెనే మరీచికాజలభ్రాంతిలో జలము కాదు. మరీచిక యగునా? మరీచిక యన్నది పదార్థము కాదు. కన్ను చెదరుట. లేదయేని కంట కున్న చూచెడు శక్తి సూర్యుని కాంతి యీ మూఁటి క్షేత్రమునఁ బడగా మెరమెరలాడినట్లు కనిపించుట ఇది కనుచూపుయొక్క వికారము. ఇది గుణము కాని పదార్థము కాదు రజ్జుసర్పవిషయమున పదార్థమునం దన్యపదార్థభ్రాంతి ఇచట గుణమునందుఁ బదార్థభ్రాంతి గుణముచేతఁ బదార్థమను మానమై యనుమితపదార్థమునం దన్యపదార్థ మారోపించుకొనుట. స్వప్నమున్నది అచట పదార్థము లేదు గుణము లేదు. వట్టి భ్రాంతి ఈ మూడును నొకదానికంటె నొకటి గొప్పవి మూడును మానసికములైన భ్రాంతులు ఉత్తరోత్తరబలీయములు. క్రమక్రమముగా భ్రాంతిస్వరూపమును నిర్ణయించిపెట్టునని

ఈ మూడురకముల భ్రాంతులను లోకమునం దున్న కింవదంతులయందుఁ బని చేయుచునేయుండును వసుంధరయొక్క దేవతానిలయగత దుర్నీతి ప్రచారమునందు నిమ్నసర్వభ్రాంతిమూలకత్వము గలదు కాని యిది యచ్చముగా వేదాంతమే యనుటకు వీలు లేక ద్వైత విశిష్టాద్వైతముల సంపర్కముగూడ గలదు వారచ్చముగా లేనిదానినిగూర్చి మాటాడిరి నిజముగా పులి కనిపించకపోయినను తోకను జూచియే చెప్పుచుండిరి ఇది యచిత్తు ఈ యచిత్తు వామదేవుడు, నీల, శారద, నిర్మల శీల యాచి త్తసహా కాదా యని ప్రశ్న కలికాలము కుబట్టి చెప్పలేము కాని యెందు వేలయేండ్లపూర్వ మున్న కాలము నాటి ధర్మముతో నూహించినచో లీల నిష్ఫలదేహముగాఁ బతివ్రత అయిదుగురు భర్తలను సేవించిన ద్రౌపదిపతివ్రత భర్తృ నష్టఁబడి యమాని లేం ద్రాక్షసులకు సంతానము కన్న కుంతీమాద్రులు పతివ్రతలు దేవరన్యాయజనితసంతానవతులు అంబికాంబాలికలు పతివ్రతలు వ్యాసుఁడు టీకాకాయన యన్నాఁడు దత్తపుత్రుఁడైనది క్షేత్రజుఁడు పుత్రుఁడు కాఁడా? యని దత్తునకు తల్లిదండ్రుల కిద్దఱను గలుగలేదు క్షేత్రజుఁడు భార్య [illegible]

లోకమునకుఁ దనకు సంబంధము లేనట్లుండును ధర్మము మారిన కాలమునుబట్టి విమర్శింపఁబడినను దాని మర్యాద దాని కున్నది ఆత్మలో దానిని గాఁదనరు. విమర్శనమాత్రము చేయుదురు

ఇంక దేవతాయతనమున జరుగు వామాచారములనుగూర్చి చెప్పకొనెడి పైఖరి నిజానికి దేవాయతనములో నెప్పుడును జరుగలేదు వారు సురాపానము చేయరు. పలలమును భుజింపరు ఈ ద్రవ్యముల దేవతానైవేద్యములఁ జేయరు ఊరంతయు నిట్లు జరుగుచుండె నని చెప్పకొందురు ఆ దేవాయతనములో పశుపతావులు లేవందురు అది యంతయు నబద్ధము వామదేవుడు కూడ తాత్వికుఁడు కూడ, రాక్షసప్రకృతియయిన యతఁడు గూడ వసుంధర నెప్పుడు నేమియు ననలేదు రాధతోలికిఁ బోలేదు మరి శాక్తేయులు, వామాచారులు మొదలైనవారు సలిపెడి యాచారము లన్నియు నిచ్చట జరుగుచున్న వని చెప్పకొనుట నిర్మూలముగదా? దేవతాయతనములో నట్టి దేమియు లేదు వసుంధర యచ్చమైన స్త్రీ ఆమెయందు దోష మున్నచో నా మెయన్న చేసిన దోషము కాలమునుబట్టి మారిన సంఘమువలన వచ్చిన దోషము

ఆస్తికసంఘమునకు బలము చేకూరినది లోకముయొక్క నీతి. చిత్రమైనది నీతి యన్న మాటలోననే దుష్టత్వ మున్నది. తీసికొనిరాబడునది యని యర్థము అది యేది? ఫలితము ఇంగ్లీషుభాషలో పలితముయొక్క వాంఛనీయత్వము తత్ఫలము ప్రాప్తించుటకుఁ బోయిన మార్గముయొక్క కాలుష్యము సమర్థింపఁబడు నని యొక నానుడి కలదు నిజమైన నీతి యిట్లుండును అనగా నేదో యొక యుపాయముచేత దాను వాంఛించినది సాధించుకొనుట యని యర్థము "ఎందుకురా! గడ్డి తింటి వనగా! తిన్నచో వాఁడు పదివేలిత్తు నన్నాఁ'డని సమాధానము పదివేలు వచ్చునపుడు గడ్డి తిననిమాత్ర మేమి? అసలు గడ్డి తినుటకు పదివే లెందుకను ప్రశ్నమాత్రముండనే యున్నది ఏతావతా పైకిఁ జెప్పెడి మాటలు వేరు లోనఁ జేసెడు పనులు వేరు ఆస్తికసంఘము తాను ధర్మము కొఱకు నీతికొఱకుఁ బాటుపడుచున్నట్లు నటించుచుండెను. అందులో దుష్టులను శిక్షించుటకూడ ధర్మములో భాగము భగవంతుఁ డవతరించినది దేనికి? ధర్మగ్లాని జరుగునప్పుడు దుష్టులను శిక్షించుటకు శిష్టులను రక్షించుటయుఁ జేయనే కదా? భగవంతుని యవతారములుగూడ సర్వముసంపూర్ణముగా నుండవు కొన్ని యంశావతారములు కొన్ని యావేశావతారములు కొన్ని యవతారములు ప్రతారణపరాయణములు నాస్తికులు ప్రతారణపరాయణములైన భగవదవతారములేమో? ఒకాయన పుట్టినదిమొదలు చచ్చువరకు శ్రీరామచంద్రుని తిట్టుచునేయుండెను ఆయన నందరు దుయ్యబట్టిరి ఒక విద్వాంసుఁ డనెనుగదా! "మనకన్న నాయనయే సచ్చిలుఁడు అతనికి నిత్యము రామనామస్మరణయే. రామధ్యానమే" యని ఘంటాకర్ణుఁడు తరించలేదా? యట్లు

భగవంతుఁడు, భక్తుఁడు, నిత్యస్మరణము, తద్విషయమున నెట్లో ఆత్మ, నిత్యత్వము, నర్మము నేతద్విషయమున నట్లు కొంచ రాస్తికులకంటె నాస్తికులు నిత్యాస్తిత్వప్రచారణాపర్యాప్తమైన గుండి [illegible]

కామవిష్టులు బలిష్టులు క్రూరులు, తమ సహజదుర్గుణముచేతఁ దాము ప్రారంభించుచుఁ దమ ప్రవర్తన నా సిద్ధాంతముతో ముడివెట్టుదురు వారు కామక్రోధాదులకు దుష్కార్యములయందుఁ బండితులు నిరాశ్రయులై శోభించువారి చిట్టాలోఁ బండి ఱు లున్నారుగా? కనుక వారు తమ దుష్కార్యములను సాగించుకొనుటకు వీలుగా నున్న యొక సిద్ధాంతము నాశ్రయింతురు వామదేవుఁ డాస్తికుఁడు వీరు నాస్తికులు. వాని యాస్తిక్యము వీరి నాస్తిక్యము కామాదిచరితృప్తికే యగుచున్నది ఆ సిద్ధాంతి మీ ల్పప్తిమార్గసాధకము వారు పదుగురు బలిష్ఠులైన యువకులు ధనకంటులు పలుకుఁబడికలవారు తమ గ్రామములో నున్న యధికారులు తమకు ప్రతిరేకముగా నున్నచో రాజధానీనగరమునుండి తంతివార్తలమీఁద వీరిని బదిలీచేయించగల సమర్థులు అఘటనాఘటనధురీణులు వీరందరు రహస్యాలోచనము చేసి వీరములో నున్న దుష్టస్త్రీలను శిక్షించవలయు నని తీర్మానించుకొనిరి

ఒకనాఁడు శారద ఆమె నాలుగుదినములవరకేమైనను కనిపించలేదు అయిదవనాఁడు రామశాస్త్రియింటికిఁ బోయి వామదేవునితో జెప్పకొనినది అతఁడు కోపించనక్కరలేదు అతని కన్నులు నిత్యము నిప్పులు గ్రక్కుచు నేయుండును ఇందులో నొక తెలివితక్కువ ఈ సంఘములో నొకఁడు శారదభర్తకు నుత్తరము వ్రాసెను ఈ దేవతాయతన మిటువంటిది దిటువంటిది, నీ భార్య యిటు లున్న దిటు లున్నది వెంటనే వచ్చి నీ భార్యను దీసికొనిపొమ్మని అల్లాడా మరునాడు వచ్చెను వామదేవుఁడు మాటాడలేదు పూర్వము శారద భర్త యవు నన్నచో గాద నెడిదే పిల్లివలె భర్త యెట్లు చెప్పిన నట్లు చేసెను "ఉడిసికొని గుడిసె కట్టెదు, త్రాగిగాని మొగ్గఁడు"

రెండవది నీల ఈమెను శిక్షించుట దుర్ఘటమైనది ఆమె రామశాస్త్రియిల్లు వదలి రాదు రామశాస్త్రి యను మహావిష్ణువునకు నామె యనపాయినిగా నుండెను. ఆమెనుఁ బట్టుకొనుటకు మూడుదినములు పట్టినది రామశాస్త్రికొట్లో కాపలా వేసి రెండురాత్రులు వారూరకే పోవలసివచ్చినది ఆమె యొంటరిగా నిశావేళ దొడ్డిలోనికే రాలేదు ఆనాడు వచ్చినది అమె కేకలు వేయుటకుఁ గూడ వీలు లేకపోయెను శారద నాలుగుదినములైన తర్వాత నింటికి వచ్చినది నీల యింతవరకు రానేలేదు నిర్మల సులభసాధ్య యయినది ఆమె పోయి సంఘములోననే చేరినది. ఆమె సంఘమునకుఁ బోవుచుండును వచ్చుచుండును, కామాక్షి వారిని బతిమాలెను బాబులారా! నే నెవో పేదరాలిని నా నర్త యటు మారిపోయినాఁడు నన్ను హింసించకుఁడు నన్ను చంపవేయుఁ" డనెను వారామెను వదలిపెట్టరి మీనాక్షి ముప్పదియేండ్లు దాటినది ఆమె తన వేయి రూపాయలు తీసికొనిపోయి సంఘమునకిచ్చెను సంఘములో సభ్యురాలయ్యెను దేవాయతనమునుగూర్చి యాస్తికసంఘసభ్యులకంటె నెక్కువగా నిందించును కాని భోజనాదులన్నియుఁ బీఠములోననే

రాధ యున్నది ఆస్తికత్వనాస్తికత్వవివక్షలు లేకుండ నామెనవయౌవనమునందు సభ్యులకు లాలస కలదు ఆమె నొకనాడు నలుగురు కలిసి పట్టుకొనిరి ఆమె కేకలు వేసెను వారామెనుఁ దీసికొనిపోయి తమ సంఘగృహమునం దుంచిరి అచట నొకఁడు రక్షకుఁడుగా నుంచఁబడెను ఈ వార్త నాగముణికిఁ దెలిసెను ఆమె నరసింహునియొక్క యుగ్రతతో సంఘగృహముకడకుఁ బోయి యచట నున్న వాని కనులు, బుగ్గలు, చేతులు రక్కి నానుఁ ట్టు బట్టుకొని బంజి గుంజ వదలిపెట్టెను తన కూతునుఁ దాను తీసికొని పోయెను రాక్షసిముండ యని తిక్కినవారూరకుండిరి వసుంధర యింటిమీఁద దృష్టి విచారిలో నుండెను ఎవ్వరికని గుండెలు చాలవు సంఘసభ్యుల దుష్టత్వ మింతటితో నాగి వారూరిమీఁదఁ బడి ఇంతవరకు న్యాయమే తగు నాతి వారి యన్యాయము నకు మేర లేకపోయెను నాస్తికత్వము నాస్తిత్వముగా నంతక రాజకీయముగా, వర్గభేదముగా, శాఖాభేదముగా, వ్యక్తిగత విరోధముగా పట్టి శామావేశముగాఁ బరిణమించెను ఇది శిక్షకాండము

### 36

గోపాలుడు భార్యను వెంటనే రమ్మని మామగారిపేర నుత్తరము వ్రాసెను ఆ యుత్తరము కళాధరుఁడు తీసికొని చింపివేసెను నాలుగుదినము లయిన తర్వాత గోపాలుఁడు మనిషిచేతఁ గబురంపెంచెను ఆ మనిషితోఁ గళాధరుఁడు మాటాడుచుండెను. నాల్గయిదు దినములలో హోమము పూర్తియగును, పూర్తియయిన తర్వాత వచ్చు నని కళాధరుఁడు చెప్పుచుండెను ఈ మాటలు రామశాస్త్రిభార్య కామాక్షి వినెను ఆమె కెవరి సంగతియో తెలియలేదు 'ఎవరి సంగతి నాయనా?' యని యామె కళాధరు నడిగెను కామాక్షికా వచ్చిన మనిసి గురులేదుగాని యా వచ్చినవానికిఁ గామాక్షి గోపాలునియొక్క యత్తగారుగా గురుండెను అతఁడు వెంటనే యందుకొని "శ్రీదేవిగారిని బంపించండి! మా దొరగారు కబురు పెట్టినా"రనెను కామాక్షి ఎల్లెల్ల బోయెను కళాధరుని వంకఁ జూచి మరల మనిసివంకఁ జూచి మా అమ్మాయి వచ్చి పదిదినాలైనదే! అక్కడకు జేరలేదా? యనెను కళాధరుఁడు తబ్బిబ్బయి నత్తి నత్తి యిట్లనెను "అన్నట్లుగా నామె యప్పగారింటికిఁ బోయెను లావణ్యమ్మగారి యింటికిఁ బోవు నని చెప్పెను అక్కడికే వెళ్ళినది కాబోలు నాకుఁ దెలియదు గురువుగారు రైలెక్కించి వచ్చి" రనెను.

కాని యీ వ్యవహార మంతటితో సమసిపోలేదు రామశాస్త్రి గురువుగారి యొద్దకుఁ బోయి యడిగెను వామదేవుఁడు నదురు బెదురు లేక "యామె యప్పగారింటికి వెళ్లెన"ని చెప్పెను తరువాత నేమయ్యెనో తెలిసెడిది కాదుగాని నరసింహమూర్తి రాత్రికే మనుగారింటికి వచ్చెను. ఆ యూరిలో నేదియో యతనికిఁ బని యుండి వచ్చెను అతఁడు శ్రీదేవి తమ యింటికి రాలే దనెను ఆ రాత్రియే మరియొక విశేషము జరిగెను రామశాస్త్రి మేనమామ మనుమరాలును భర్తయుఁ బరపతినుండి రామాపురము వెళ్లి యా మరునాటికే తమ గ్రామము చేరుదు మని యింటికి జాబు వ్రాసిరి అతఁడు వెళ్లినగాని యొక పని కాదు ఆ పని యగుట యతని పినతండ్రికొడుకునకు మిక్కిలి యవసరము అతఁడు వెంటనే రాలే దని యా పినతండ్రికొడుకు రామాపురము వచ్చెను ఆ భార్యాభర్త లిక్కడ లేరు ఇచ్చటనుండి వెడలిపోయి రని చెప్పిరి అతఁ డెంతసేపటికిని 'వారెక్కడికిని పోరు, ఇంటికి రాలే'దనెను ఇందులో శ్రీదేవికథకూడ జోడింపఁబడెను ఆ వచ్చిన పినతండ్రికొడుకు గొప్ప వ్యవహర్త అతనికి సహజముగా వ్రతములు, నోములు, సన్యాసులు, భిక్షులు, గురువులు హోమములు మొదలైన వన్నియుఁ బెద్ద మోసము లని యివి చేయించెడువారు దొంగ లని నిశ్చితమైన భావము అతఁడు వెంటనే యేమియు నెరుఁగనివానివలె నటించి వెడలిపోయెను తరువాత గంటసేపటిలో రక్షకభటులు వచ్చి రామశాస్త్రియిలు ముట్టడించిరి అతఁడు రక్షకభటాలయములో ఫిర్యాదు చేయువేళకు నచట కొంద రాస్తికసంఘసభ్యులు గలరు వా రగ్ని కింధనములు వేసి వామదేవుని తిట్టి వామదేవుఁడు పూర్వమే పలుచోట్ల నరహత్యలు చేసినవాఁ డని తమ కాధారములు లేకపోయినను చెప్పిరి వామదేవుఁడు, కళాధరుఁడు, రామశాస్త్రిదంపతులు వెంటనే సంకెలలు వేయఁబడి రక్షకభటాలయమునకుఁ దీసికొనిపోఁబడిరి కనిపించనివారికోసము పదియూళ్లు పదికరి పదిదిక్కుల బోయిరి చివరకు రామశాస్త్రిదొడ్డిలో త్రవ్వటము పెట్టిరి ఒకచోట నరిటచెట్లు వాడియుండెను రక్షకభటాధికారి యీ చెట్టెందుకు వాడియుండెను ఆ చెట్లు పట్టుకొని లాగగా [illegible] క్రిందఁ బడెను ఆ క్రింద [illegible] శవములునుఁ గన్పించెను. అభియోగము న్యాయస్థానమునకుఁ జేరెను

ఈతరువాత నాస్తిసంఘము యొక్క యౌద్ధత్యము విజృంభించెను సనాతనులు నైతె నియములైరి ఊరూరంతయు [illegible] టెలిపోయిన చెరువునకుఁ బోయి స్నానము చేసి మడిగా బ్రాహ్మణులు వచ్చుటకు వీలు లేదు ఆర్థికములు పెట్టుకొనుటకు వీలు లేదు తులసిమొక్కలు పెట్టి పోయుటకు వీలు లేదు సంఘ వి[illegible]

విజృంభించెను ఆ గ్రామములో ననాదినుండియు బ్రాహ్మణులు, పద్మశాలీలు, మొదలైన కులములవా రుండిరి వీరందరల్పసంఖ్యాకులు అల్పసంఖ్యాలు గాకయే మగుదురు? భారతదేశపూర్వసంఘనిర్మాణవైఖరి యట్టిది ఆనాఁడే గ్రామమున కా గ్రామము సంపూర్ణమైన వ్యక్తి ఒక యూరికింద వేయియెకరముల పొలముండె ననుకొందము ఆ యూరిలో వేయి యిండ్లున్నవి భూమి పంచినచో నింటికొక యెకరము రాదు ఒక్క యెకరము దున్నుటకు నాగలి తిరుగదు వాడెడ్లను కొనలేఁడు పొలము పండించలేఁడు. కనీస మొక యరక వ్యవసాయము చేయుటకుఁ బది యెకరములైన నుండవలయును అందుచేత వయ్యిగడపలో వందగడప పొలము గలవాండ్రగుదురు తక్కిన యూరందరు వీరిమీఁద నాధారపడియుండవలయును ఎక్కువమంది కూలి నాలి చేయుదురు పాలేగలనము చేయుదురు కొందరు తాళ్ళు గీసికొని బ్రతుకుదురు వారందరు సంఘము పెద్దదైనను నాస్తిపరులుగారు వారు పరస్పర మొకరిమీఁద నొక రాధారపడుదురు ఈ సంసారులైనకందగడపమీఁదఁ గొన్ని కులము లాధారపడియుండును చాకలులు, మంగలులు, పద్మశాలులు, వడ్రంగులు, వీరందరు గ్రామమునకు కొలదిమందిమాత్రమే యుందురు అంత యూరునకుఁ బది చాకలియిండ్లు చాలును నాల్గు కుమ్మరియిండ్లు చాలును రెండు వడ్రంగియిండ్లు చాలును పది బ్రాహ్మణయిండ్లు చాలును ఆ మిగిలిన కులముల వారు శరీరసంబంధమైన యాత్రానుకూలవృత్తులు చేసెడివారు ఈ బ్రాహ్మణులు పారలౌకికమైన జీవనము నెఱపంచెడివారు అందుచేత బ్రాహ్మణులు ప్రతిజాతరవృత్తిజీవనులు, భారతదేశపూర్వసంఘమున నల్పసంఖ్యాకులుగా నుండెడివారు అప్పుడు సంఖ్యయొక్క ప్రశ్న లేదు అతఁడు కుమ్మరివాఁడే కావచ్చును న్యాయమునకు దైవచో నతఁ డా యూరి పెద్దలలో నొకఁడు కులము మాలవాఁడే కావచ్చును అతని మంచితనముచేత నతని న్యాయము పొందవాని తనముచేత నతని మాట కా యూరిలో చెలామణి పేటేటిబుంగడు తా నిట్లు చెప్పెను, న్యాయమే? యన్యాయమో? వాని నెకనగొండము రక్షించెడివారు ఇట్టి సంఖ్యాధిక్యాల్పత్వవివక్షత లేని, న్యాయము ప్రధానమైన సంఘ మర్యాద కలిగిన భారతదేశగ్రామములో పాశ్చాత్యుల ప్రజాస్వామికము వచ్చి యల్పసంఖ్యాకులను నిర్మించి న్యాయస్థులయు వృద్ధులయు విద్యావంతులయు నధికారము తీసివేసి యధికసంఖ్యాకుల యధికారము ప్రవేశపెట్టినది ఈ యధికసంఖ్యాకు లన్నమాటలో గూడ నిజమైన యర్థములేదు అన్యోన్యదకములు గలిగి యాసిపరులైన వర్ణములలో నధికసంఖ్యాకు లని యర్థము గాని నిజముగా నధికసంఖ్యాకు లనికాదు నిజముగా నధికసంఖ్యాకులు లైనచో పైన చెప్పిన సంఘజీనోపాయకారులైన వృత్తులవలంబించినవా రిని వదలిపెట్టనచోఁ దమవర్ణ మధికసంఖ్యాకులైన కూలినాలి చేసికొని జీవించువారి సంఖ్య పెద్దది ప్రజాస్వామికము వట్టి నేతిబీరకాయ

ఆ గ్రామములో నల్పసంఖ్యాకులైన వారి హింస యారంభింపబడెను ఈ వామదేవుని దుర్మార్గము వారి పనికి దోహదమయ్యెను అయినవాఁడో కానివాఁడో తన్ను మనిన తన్ను మనుటయు నిది వట్టి మిథ్యావేశము మనుష్యత్వమునకు దూరమైనది చెప్పెడివారు లేక చెడిపోవునది.

ఈ వ్యవహారము ప్రతి మించి రాగాన పడెను, ఇన్నాళ్ళుగా గౌరవింపఁబడిన భూషణముగారికిఁ గూడ దిక్కు లేకపోయెను ఆయన యొకనాడు రైలు దిగి వచ్చుచు కాఫీహోటలు లోనికిఁ బోయెను అక్కడ కొందరు కూర్చుండి నీకుఁ గూడ కాఫీహోటలు కావలయునేమి? అని మరియు గొన్ని మాటలు తూలాడిరి భూషణ మేమిచేయును? మర్యాద దక్కించుకొనుటకు కాఫీ త్రాగకుండగనే వెలిపోయెను. గూడ తిలమున ముసలుకు బ్రతుకట్లు వారి యౌద్ధత్యమునకుఁ బరమేశ్వరుడే భంగపాటు కల్పించెను ఎవఁడో యొకఁడు గొప్పవాఁడయినచో న్యాయమో యన్యాయమో వాని మాట కందరు వినుటలో సదిపొవును పదముందు పెట్టుదారు ఱయినచో వాని గొప్ప యేమని వీఁడు, వీని గొప్ప యేమని వాఁడు అట్టిసంవర్గములో నానాయకుఁ డెన్నవాఁడు స్వామియు నాకాశము పట్టి నంత గొప్పవాఁడైగాని నడిపించకో లేఁడు [illegible] దేశముల "ప్రజాస్వామిక ము

వారి నెత్తుటిలో మాగిన సిద్ధాంతము భారతదేశములో నది క్రొత్తగ వచ్చిన భావము మాత్రము దానికిఁ దగిన యెరుపు ప్రజబుద్ధిలో నింక లేదు అది నేలు వేయు ఏండ్లయో యింకిన పాశ్చాత్యదేశము. యందె యది క్రయ్యలు కోయగా నిక్కడిమట వేరే చెప్పట యెందులకు? 'బాలనాయకము బహునాయక'మన్నట్లు పెత్తనదారులు పలుమంది బయలుదేరిరి పక్షము లభివృద్ధిఁజెందెను ఈ పక్షములు నిజముగా రాజకీయపక్షములు గాదు రాజకీయములు సరిగాఁ దెలిసినవా రా యూరిలోననే లేరు వారి వారి వ్యక్తిత్వములు పురస్కరించుకొని వాఁ డొక రాజకీయపక్షమునఁ జేరినచో వీఁ డింకొక రాజకీయపక్షమునకు జేరుటయే గాని మరి యితర మేమియును లేదు అచ్చముగా నింతియేనా? యనగా! కొంత యిష్టానిష్టముల స్పర్శ లేకుండ మనుష్యునియొక్క ప్రవర్తన యుండనే యుండదు వివేకము వేరు ఇష్టానిష్టములు వేరు ఒక్కొక్క శిక్షు వారు వీ రని లేకుండ వచ్చి నెత్తిమీఁద బడును ఒకనాటి ప్రొద్దున పందుమంది మోటురక్షకభటులు తుపాకులతో దండములతో వచ్చి యూరిమీఁదఁ బడి మొలత్రాడు గట్టిన మొగవాఁడ నక కొనినవాని నెల్ల వీధిలోనికి లాగి నడ్డులనఁ జేసి బెత్తములతో పిరుదులమీఁద బాదిరి ఆ యూరిలో నాలుగు నెలలు సైనికశాసన మున్నది అప్పటినుంచి మరియొక విచిత్రమైన స్థితి బయలుదేరెను దోషము శిక్ష మరల దోషము మరల శిక్ష ఓహో! యేమి యన ధీరమైన విధియొక్క కుటిలతంత్రము ఈ సృష్టిచేసిన బ్రహ్మదేవునకు మానవలోకమంతయుఁ దన బుద్ధిహీనతచేతి సహాయపడుచున్న ట్లున్నది ఒక్క జ్ఞానము కలిగినచో నా బ్రహ్మదేవుని కుటిలతంత్రమంతయును నిర్మూలించవచ్చును

రామశాస్త్రియు, గామాక్షియు వదలిపెట్టఁబడిరి తరువాత నీలనుఁ గూడ బట్టుకొనిరి వామదేవునకుఁ గళాధరునకు మరిశిక్ష వేసిరి నీలకు యావజ్జీవనిర్బంధము ఈ కథ లన్నియు వేగవేగముగా జరిగెను అంతయునారునెలలలో కాలముపరువెత్తినట్లు గడచెను వామదేవుఁడు తా నిట్లెందులకు చేసెనో చెప్పలేదు తాను నరహరి నని చెప్పెను ఇతఁడు నరహరి కాఁడని ధూర్జటిశాస్త్రి, వసిష్ఠగౌతములు సాక్ష్యమిచ్చిరి భూషణము గోపాలుము నరహరియే యనిరి అతఁ డింద్రజాలము నేర్చినవాఁ డనిరి ఈ యింద్రజాలాది విద్యలు పూర్వము మన దేశమునందుండెడివి ఇప్పు డవి యంతరించిపోయినవి ఇతఁ డెక్కడో వానిని నేర్చి యీ నాటకమాడె ననిరి వామదేవుఁ డన్నిఁటికి నవ్వెను

### 32

వామదేవాదులు రెండుమూఁడ్నాళ్లలో కారాబద్ధు లగుదు రనగ నొకనాడు గౌతముఁడు వసుంధరదగ్గరకు వచ్చెను ఇద్దరు పినతండ్రి పెత్తండ్రి లేగాని వారొకరితో నొకరు మాటాడి యెప్పుడు నెఱుఁగరు పైగా వసుంధరకు గౌతముని మీఁదఁ గోపము తా చెడిన కోతి వనమెల్ల చెరచె ననగా తాను నాస్తికుఁడైనది చాలక తా నొక సంఘము పెట్టి గ్రామమంతయుఁ బాడుచేసె నని ఈ గుప్తమతములయొక్క వ్యాప్తికి భారతదేశము నందలి సంప్రదాయవిధ్వంసనమునకు నాంగ్లేయుల రాజ్య మెంత నిమిత్తమో కొందరు బ్రాహ్మణులు గూడ నంత నిమిత్త మని యామె తలచెను ఈ బ్రాహ్మణులకంటె నాంగ్లేయులే మంచివారు వారు మన దేశములోని రాజకీయాదులు, సంఘనిర్మాణములోని రహస్యము ననంతకాలము మీఁదఁ దరతరములు నవ్యవహితముగ నవిచ్ఛిన్నముగ మానవకోటి సుఖపడుట కేర్పాటుచేయఁబడిన యేర్పాటులు, సరిగాఁ దెలిసికొనలేక తమ దేశములో నుండిన సంఘనిర్మాణాకులే యుత్తమము లన్న మూఢవిశ్వాసముచేతను వీరిని ప్రతారణము చేసినఁగాని వీరి దేశము మనము పాలించలేమను నూహతోడనుఁ జేసిరి ఇచ్చటి బ్రాహ్మణు లట్లు గాదే ఈ మహాధర్మముయొక్క సార్వకాలికమైన జగద్భద్రంకరణతా వ్యాఖ్యాతలు గావలసియుండగా స్వార్థపరులై మ్లేచ్ఛభావముల నాశ్రయించినారు గన్న యీనిన దనగా దూడను కట్టివేయు మనుటయే అయిన దానికిఁ గానిదానికి తందానతాన పాడిరి ఇంతకు కాలము గష్టమైనది అయినను బ్రాహ్మణులు నిందార్హు లని గౌతముఁడు తన పినతండ్రికొడుకు కగుటచేత మరియు నిందార్హుఁడైనవాఁడు అతఁడు దేవతానిలయమునుగూర్చి మంచిగా నెప్పుడును మాటాడలేదు ఇవియన్నియు వసుంధర కతనిమీఁదఁ గోపములు ఇట్లుండగాఁ బీఠముపని గుసాగులో బడి నా దేవుని వలన, లీలాదులవలన బీఠముయొక్క యప్రతిష్ఠ దినదినాభివృద్ధిఁ బొందుచున్నప్పుడు తన్నతఁడు చూచుటకు వచ్చుట యామె కెట్టిదో యని యామె యనుకొనెను అందుచేత నతనిని సరిగాఁ గూర్చుండు మని కూడ ననలేదు అతఁడు కొంతసేపు నిలచుండి "వసుంధరమ్మగారూ!" అని పలచెను దానితో నామెకు మిక్కిలి కోపము, వచ్చెను తానాతనికి చెల్లెలు ఇటులఁ బిలుచుట నామె మాటాడలేదు అతఁడు కొంచెము చిరునవ్వు నవ్వి యిట్లనెను "నేను నీమీఁదఁ గోపముతో రాలేదు నీకొక సాహాయ్యము చేయుటకు వచ్చితిని!" వసుంధర—"ఏమి టా సాహాయ్య మన్న నన్ను భగవంతుని మార్గమునుండి తొలఁగునట్లు చేయుటయా" యనెను గౌతముఁడు "భగవంతుఁ డున్నాఁడో లేఁడో నాకక్కరలేదు వాఁడు కనపడు విషయము గాదు మనలను బాధపెట్టు విషయము కాదు చెఱసాల మనకుఁ బ్రత్యక్షవిషయము నిన్ను దానినుండి తొలగించుటకు." వసుంధర కొంచెము సంచలించెను అంతకు వారముదినముల క్రిందటనే నిన్ను రక్షింప నిక్కించెద నని కళాధరుఁ డనెను. నేఁడీతఁ డీమాట యనుచుండెను ఆమె "నీవనిన మాట నా కర్థమగుటలే"దనెను గౌతముఁడు "నీ యినుపపెట్టెలోఁ గ్రింది సొరుగులో నొక నగల మూట యున్నది అది నా కిచ్చివేయు"మనెను ఆమె "ఈ మాటలు కర్థ మేమి? దానిలో నగల మూట యెక్కడి"దనెను గౌతముఁడు "పోయి చూడుము"నెను ఆమె పోయి చూచెను నగల మూట యున్నది ఆమె యాశ్చర్యపడెను తీసికొనివచ్చి "యిది దీనిలోని కెట్లు వచ్చినది? నీ కెటు తెలియు" నని యడిగెను గౌతముఁడు నీ పెట్టెలోనికి నెట్లు వచ్చినదో నీకుఁ దెలియవలయుసు నాకుఁ దెలిసిన మార్గము వేరు నీ కోపము లేకుండ నే నీ పనిఁ జేయుచున్నాను నీవు నా పెదతండ్రికూతురవుగనుక" వసుంధర దిగ్భ్రాంతురాలై నిలచుండెను ఆమె చేతిలోని మూట లాగికొని గౌతముఁడు వెడలిపోయెను తరువాత మూడుదినములకు వామదేవాదులు కారాబద్ధులైరి ఆ మరునాడు వసుంధరయిల్లు సోదా చేసిరి. రక్షకభటాధికారి ప్రత్యేకముగా నినుపపెట్టె తీయించి చూచెను సొరుగంతయు వెదకెను వసుంధర కిది యొక యద్భుతముగా నుండెను ఆ సొరుగులోనున్న నగల మూట నిమ్మని గౌతముఁ డడుగుట రక్షకభటాధికారి యా సొరుగునే వెదకుట ఆనాఁడు సాయంతనము నీలయొక్క చీరలు దాఁచుకొను పెట్టెలో రక్షకభటాధికారి కి నగల మూట కనిపించెను ఆమెపెట్టెలో నీ నగల మూట యున్న దని రక్షకభటులకు కెట్లు తెలిసెనో తెలియదు ఆ నగల మూట వసుంధర యినుపపెట్టెలో దొరకక సంఘసభ్యుని యొక్క యింటిలో దాగికొని యున్న నీలపెట్టెలో నీ నగల మూట దొరికిన దన్నఁదిని కారాగృహములో నున్న కళాధరుఁడు నివ్వెరఁబోయెను వాని కిది భగవంతుని లీలగాఁ గనిపించెను. గౌతమున కిది మనుష్యుఁడు చేసిన పనిగాఁ గనిపించెను

తరువాత వసుంధర గౌతముని కలిసి మాటాడవలె నని చాలసార్లు ప్రయత్నించెను అతఁడే వచ్చు ననుకొనెను అతఁడు రాలేదు తా నొకటరెండుసార్లు కబురు పంపించెను. అతఁడు రాలేదు సరిగదా! ఆ వెళ్లినవానితో నిట్లనెను "నాకు నామెకు నేమియు సంబంధము లేదు, మే మిద్దరము రక్తసంబంధముగలవారమైయుండుట యాదృచ్ఛికము దీనిని ఆస్తికులు నియత మందురు ఎటువంటివాఁడో యొక యటువంటివాఁడు, ఆ యుమాకాంతుని తోఁ గలిసి సంసారము చేయుచున్నచో నే నామెతో వచ్చి మాటాడుదునా?" ఈ మాటలు వసుంధర కొబ్బరముగొలిపెను అశే! వీర లెంత శరీరనిష్ఠులు! తాను శరీరనిష్ఠురాలు గాదా? తన మతము శరీరనిష్ఠమైనది కాదు ప్రమాణ మేమి? ఓహో! తన యదృష్టమువలనఁ బ్రబలమైన ప్రమాణము తన యింటిలోఁ గూర్చున్నది ఆమె వెంటనే శశివద్దకుఁ బోయి నమస్కారము చేసెను. శశి కనులు తెరచి కొన్ని నెలలైనది వసుంధర తన పాదములవద్ద సాష్టాంగప్రణామముగాఁ బడినపుడు శశి కనులు తెరచెను ఆమె కనులు తెరచిన దని వసుంధరకుఁ దెలియదు అంత వసుంధర లేచి కూర్చుండి యిట్లనెను ఆ యనుట శశితోఁ గాదు తనలోఁ దానును గాదు "ఓ శశి! నీవు మా మతమునకుం తకు మూలభూతురాలవు నీవు లేనిచో నేనుఁ గూడ నాస్తికురాల నయ్యెడుదాననే సర్వలోకము శరీరనిష్ఠముగా నున్న దెన్ని వేదాంతములు చెప్పినను నీ ప్రబలోదాహరణము గన్పించదు కాదా చిత్కముగా నీ యిచ్చటనే భాసింతువు, నీ భాసమానత లేనిచో దు ప్రత్యయావేశముగా సంపవచ్చును శబ్దాదిప్రమాణనిరూపితమైన నీవు నా ప్రత్యక్షమున కందుట నా భాగ్యము ఇంటిలో నిక్షేపమును బెట్టికొని దేశమెల్ల వెదకినట్లు నిన్ని నాళ్లు గ్రహింపలేకపోయితిని పార్వతి, దుర్గా, లలితాదిమూర్తులు శేషము పూజావిధానము నీకంటె నధికమైన దని తలంచితిని అది కూడ నా తప్పు గాదు అప్పటి నా బుద్ధిలక్షణ మట్టిది ఇప్పుడు తల తిరిగి ముద్ద నోటిలోనికి వచ్చినది ఈ దేవతాయతనపీఠకారాటకము నైదారేండ్లుగా నేనాడుచుంటిని నీ యిచటి యునికివలన నాకు రాఁదగిన యెన్ని యాపదలు తొలఁగి

(10వ పేజీ చూడుము)

ముచ్చటయిన ముద్రణ
పుస్తకాలు, కాలెండర్లు, కరపత్రాలు, క్యాటలాగులు
ముద్దుగా, ముచ్చటగా నరసమైన రేట్లకు అచ్చువేసి యిస్తాము
వివరాలకు వ్రాయండి:
మేనేజరు, ఆంధ్రపత్రిక మద్రాసు-1.



ఉబ్బసపు రోగము నకు

శాస్త్రయుక్తమైన చికిత్స

పురోహిత శ్వాసహారి

మద్రాసు స్టాకిస్టులు:-(1) అప్పా అండ్ కో, (2) ... (3) దాదా అండ్ కో ... రాజమండ్రి ఈశ్వర్ దాస్ అండ్ కో బెజవాడ, బెజవాడ మెడికల్ స్టోర్సు, ... సికింద్రాబాద్

బహిష్టు: 'ఋతుధావిని'

Kaviraj S. K. CHAKRAVORTY (A P) 126/2 Hazra Road Calcutta 26

.157 ... మదరాసు


## రైళ్ళ వేళలు

మద్రాస్ సెంట్రల్

1949 డిసెంబరు 10 వ తేదీనుండి మద్రాసు సెంట్రల్ స్టేషనులో అమలులో వున్న రైళ్ళ వేళలు

| | పోక | రాక |
|---|---|---|
| ఢిల్లీ ఎక్స్‌ప్రెస్ | ఉ 10-50 | సా 4 20 |
| కలకత్తా మెయిలు | రా 9 35 | ఉ 7 10 |
| బొంబాయి మెయిలు | రా 8 50 | ఉ 5-40 |
| ,, ఎక్స్‌ప్రెస్ | ఉ 7-10 | సా 7-10 |
| బెంగుళూరు మెయిలు | రా 9-15 | ఉ 6-0 |
| ,, ఎక్స్‌ప్రెస్ | మ12-0 | సా 3.40 |
| బెంగుళూరు ప్యా॥ | రా 9-25 | ఉ 5-30 |
| ,, ,, | ఉ 6-40 | రా 8-40 |
| కొచిన్ ఎక్స్‌ప్రెస్ | సా 5-30 | ఉ 9 0 |
| నీలగిరి ఎక్స్‌ప్రెస్ | రా 8-15 | ఉ 7-5 |
| మంగుళూరు ఎక్స్‌ప్రెస్ (3 తరగతి) | ఉ 9-5 | సా 5-20 |
| మలబార్ ఎక్స్‌ప్రెస్ | రా 7-25 | ఉ 7-5 |
| విశాఖ ప్యాసింజరు | ఉ 7-55 | ఉ 10-35 |
| డిటో ప్యాసింజరు | సా 7 30 | రా 8-25 |
| రాయమూరు | | |
| ప్యాసెంజరు | ఉ 8-55 | సా 4-55 |
| రేణిగుంట ప్యాసింజరు | సా 5-35 | ఉ 9-18 |
| ,, ,, | — | రా 9-15 |
| బిట్రగుంట ,, | మ 1-5 | మ 3-50 |
| జాలార్పేట ,, | ఉ 11-30 | మ 1 15 |
| అరక్కోణం ,, | సా 6-33 | — |

బీచి

| | | |
|---|---|---|
| కంజీవరం ప్యాసింజరు | సా 5-38 | ఉ 10-8 |
| కంజీవరం ప్యాసింజరు | సా 5-59 | ఉ 9-28 |

ఎగ్మూరు

| | | |
|---|---|---|
| ఇండోసిలోను ఎక్స్‌ప్రెస్ | రా 8-10 | ఉ 7-20 |
| తూత్తుకుడి ఎక్స్‌ప్రెస్ | రా 9-20 | ఉ 6-0 |
| తిరుచ్చి ఎక్స్‌ప్రెస్ (3వ తరగతి) | ఉ 9-10 | సా 7-15 |
| త్రివేండ్రం ఎక్స్‌ప్రెస్ | రా 7-40 | ఉ 6-36 |
| డిల్లీ ప్యాసింజరు | రా 9-40 | ఉ 5-30 |
| సెంగోట్ట ప్యాసింజరు | ఉ 6-15 | రా 9-15 |
| ధనుష్కోటి ప్యాసింజరు | ఉ 10-40 | మ 11-25 |
| మధుర పొన్నాళ్ళ ప్యాసింజరు | రా 10-40 | ఉ 5-5 |
| విల్లుపురం ప్యాసింజరు | సా 3-45 | మ 2-45 |


సుధాచంద్రిక

అన్ని రగలకు ఒక్కరోజులో గుణము


... రాజమండ్రి


9

...స్వర్గం ... చేసి, పురోహితుల సంఘాలకు అధ్యక్షులౌతున్నారు కాంగ్రెస్ ... రాజకీయ ... భక్తి ... బోధిస్తున్నారు వేదాంతులు రాజకీయాలు విమర్శించుతున్నారు ఖజానామంత్రి ... యొక్క వైష్ణికోత్కృష్టతను గురించి వివరించుతున్నారు. వారిశ్రామిక మంత్రి సాంఘికాచారాలను గురించి, అహింసా, సత్య ధర్మాలను గురించీ ఉద్బోధించుతున్నారు కార్మిక మంత్రి వాత్స్యాయనాది కామ సూత్రాలకు వ్యాఖ్యానాలు వ్రాస్తున్నారు న్యాయవాదులు ... వివరణలు ప్రకటించుతున్నారు ... పత్రికలు నడుపుతున్నారు భూస్వాములు వ్యవసాయం వదిలేసి బస్తీలకెక్కి బట్టల దుకాణాలూ, కాఫీహోటళ్ళూ నస్యం డబ్బాలూ నడుపుతున్నారు బస్తీలలో వున్న బట్టల వర్తకులు పల్లెటూళ్ళలో వున్న భూములన్నీ కొని స్వంతం చేసుకుంటున్నారు. మొగాళ్ళు ఆడపిల్లల్లే సుతారపు పనిపాటలు మానేసి తిరుగుతున్నారు. ఆడవాళ్ళు వంట చెయ్యటం మానేసి ఉద్యోగాలకోసం ఆఫీసుల చుట్టూ పడిగాపులుపడి వుంటున్నారు మొగాళ్ళు గలకట్లు పెంచుకుంటున్నారు ఆడవాళ్ళు జుట్టు కత్తిరించుకుంటున్నారు

ఈ కాలంలో ఇప్పుడిదొక విచిత్ర పరిణామం ప్రతిఒక్కడూ ... తనకున్న స్వస్థతె మినహా తక్కిన పనులన్నీ చూస్తూ వుంటారు.

ఇక దేశంలోవున్న రచయితలు,— ... కవులు ... రచయితలు ... ఉపన్యాస వేదికలమీదికి ఎగబాకుతున్నారు ...



ప్రతిదినం అయితే చూస్తూ పూరుకోవటం అదేమంత బాగాలేదని ఆలోచించి, "సర్వాంధ్ర సాహితీపరుల సమావేశము" పేర ఒక మహాసభను యేర్పాటు చేయించారు

అరంతంలేని అబద్ధాల పరంపరలూ, పిచ్చిలూ, ఆత్మస్తుతి, పరనిందలూ, వినివిని విసుకెత్తి, ఈ నాడు, రాజకీయ సభలంటేనే ప్రజలకు మొహంమొత్తి, కెంచీలూ కుర్చీలూ మినహా వినటానికి జనసమ్మర్దం హాజరు కావటంలేదు ఇక అలాంటి వ్యవహారంలో, 'మాకు మానవజాతితో సంబంధమేలేదు— మేం మాట్లాడేది జనానికి అర్థంకావలసిన అవసరం లేదు— ఈ నాడు మనుషుల విషయం మాట్లాడం— మేమేదో మా స్వంత ఆత్మానందంకోసం మాట్లాడుకుంటున్నాం గాని మీకోసం గాదు' అనే ధోరణిలో జరుగుతూవుండే సాహిత్యోపన్యాసాలకు రమ్మంటే యెవరొస్తారు? పైగా 'టీ పార్టీ' అన్నా లేని సమావేశాలకు పనులూ పాటలూ మానుకుని వెళ్ళటంలో గల ప్రయోజనమేమిటి?

ఆ వేళ మిట్టమధ్యాహ్నం, ఆ ఎండలో, ఆ సినిమా హాల్లో, "సర్వాంధ్ర సాహితీపరుల మహాసభ జరుగుతుందంటే పనిగట్టుకుని వెళ్ళవలసి వచ్చింది తక్కిన జనం యెవరు వచ్చినా రాకపోయినా, అక్కడ జరిగే వ్యవహారం యావత్తూ తమకు నివేదించుకోవలసిన బాధ్యత నామీదవున్న కారణంగా, వాకుమాత్రం వెళ్ళకతప్పిందిగాదు సినిమా ప్రదర్శనం లేనికారణంలో మినహా హాలు యజమాని హాలు యివ్వటానికి నిరాకరించిన కారణంగా, ఆమిట్టనడి లగ్నానే, సమావేశం యేర్పాటుచేయటం జరిగింది

నేను హాల్లోకి వెళ్ళేసరికి, అక్కడ సాహిత్యరంగంలో కుస్తీపట్లు ప్రదర్శించటానికి వచ్చిన బహుళసంఖ్యా ఉపన్యాసకులు మినహా వినటానికి వచ్చిన ప్రేక్షకులు నేనొక్కడు మినహా, మరో రెండో ప్రాణి యెవ్వరూ కనపించలేదు కొంతం ... కారణంచేతనూ, ... వుండటంచేతనూ, సమావేశం వెంటనే ప్రారంభమయ్యే సూచన లెక్కడా కనుపించకపోవటం చేతనూ, ...

"హాలం రొండవ బడి వచ్చినట్టున్నారు కాసేపు విశ్రాంతి తీసుకోండి — మరేం లోంగిరేగు యిప్పుడిప్పుడే సమావేశం ప్రారంభమయ్యే ప్రమాద సూచన లేమీ కనపించటంలేదు, లెండి" అంటూ ఎవరో క్రిక్కిరిసి ... వెళ్ళిపోయారు

ఆ గాలికి, హాయిగా, ప్రాణి యెక్కడికో లేచిపోయింది అలాయెంత సేపు నిద్రపోయానో తెలీదు కొంతసేపటికి, నా భుజం మీద యెవరో తట్టుతున్నట్టు స్పృహగలిగి, నెమ్మదిగా కను విప్పి చూచాను ఆ మహాసభను యేర్పాటు చేయించిన రాఘవరావుగారు నా యెదుట నుంచుని ఇలా అంటున్నారు

"ఇక మరెవరూ వచ్చే జాడ కనుపించటంలేదు, సభ ప్రారంభించుదామంటారా? ఇంకా ఆలస్యమైతే హాలువాళ్ళు తొందర పడతారు కూడా"

ఆ ప్రశ్న, ... నన్ను వేలుకోల్పి ఆ ... గల జాబితేమిటో నాకు బోధపడలేదు బహుశా ఆ మహాసభ కంతా ఏకైక ప్రేక్షకుణ్ణయ్యే మహాభాగ్యం నాకు ... చటంచేత గాబోలుననుకున్నాను

"...కానీయండి" అని కను నలుపుకుంటూ లేచి కూర్చున్నాను

ఆయన యొక్కా రౌకి ఉపన్యాస వేదిక మీదికి వెళ్ళి పోయారు.

"సభను ప్రారంభించుదాం వరండాలలో వున్న వక్తలంతా లోపలికి దయచేయండి ఆ కాల్చుకోవలసిన చుట్టలు వగైరా యిలా హాల్లోకి వచ్చే కాల్చుకో వచ్చును మరేం ఫరవాలేదు ఉమ్మేయటం మాత్రం వద్దు ... హాలు యజమానులు కోపం చేస్తారు, అన్నారు

హాలువరండాల్లోనూ పడిగాపులు పడి చుట్టలూ వగైరా సేవించుతూ కాలక్షేపం చేస్తున్న సాహిత్యోపాసకులంతా ఒక రొకరే లోపలికి వచ్చారు —బారులాల్చీల వారూ, బంజెరుపిగ్గులవారూ, జారుపైటల వారూ, జాలరుపంచులవారూ, కత్తెర గిరజాలవారూ, గండపెండేరాలవారు, గాను గెద్దు కళ్ళజోళ్ళవారూ, గంగిరెడ్డి ముస్తాబులవారూ

మిగతా వివరాలు వచ్చేవారం

కాల్పనికం —ముక్తటే

## ఆంధ్రవిద్యార్థి ఒలెంపైడ్

ఆంధ్రవిద్యార్థి ఒలింపైడ్ సందర్భమున రాష్ట్రకాంగ్రెస్ ఉపాధ్యక్షులు పి తిమ్మారెడ్డిగారి ఆధ్వర్యం కింద 25 తేదిన ఆరవ ఆంధ్రా ఎమెచ్యూర్ వెయిట్ లిఫ్టింగు పోటీలు జరిగాయి 'ఇండియన్ హెర్క్యులెస్' డి రాజగోపాలరావుగారు స్వయంగా శ్రద్ధ పుచ్చుకొని పోటీలను నిర్వహించారు ఫలితములు దిట్టున్నవి బాంటమ్ వెయిట్‌లో ప్రధముడు ఎ పి రంగాగారు, (495 పౌనులు), ద్వితీయుడు కె దండాని (420 పౌనులు), ఫెదర్ వెయిట్‌లో ప్రథముడు పి సుబ్బారావు (395), ద్వితీయుడు, వై దుర్గారావు (395), లైట్ వెయిట్‌లో ప్రధముడు పి హెచ్ భాస్కరరావు (485) ద్వితీయుడు వి పూర్ణచంద్రరావు (385), మిడిల్ వెయిట్‌లో ప్రధముడు కె ఈశ్వరరావు (570), ద్వితీయుడు యస్ వెంకటేశ్వరరావు (450), లైట్ హెవీ వెయిట్‌లో ప్రధముడు సూర్యనారాయణ, ద్వితీయుడు యం హెచ్ నాగభూషణరావు

ఆసనములు వేయడంలో మొదటి స్థానం వై రాధాకృష్ణమూర్తి, రెండవ స్థానం పి నారాయణలాల్ పొందారు సూర్య నమస్కారాలలో—మూడు నిమిషాలలో 85 చేసిన పి హెచ్ హనుమంతరావు, టి సూర్యనారాయణగారు మొదటిస్థానం ... 80 చేసిన ... రెండవస్థానం పొందారు

... టి రాములు 3 నిమిషాలలో 118 ... రెండు ... లక్ష్మణరావు 114 ... (3 నిమిషాలలో 180 ...) రెండవ స్థానం ... (182 ...) ... సాంబశివరావు ...

... తిరుపతి అల్లూరి లక్ష్మీపతి రాయుడుగారి ఆధ్వర్యమున జరిగిన ... 1950 ...

నారాయణ (ఏలూరు), పి ఆర్ కాలేజి (కాకినాడ), ఇంజనీరింగ్ కాలేజి (విజయవాడ) జట్లు గెలిచాయి

చెడుగుడు పోటీలలో స్టూడెంట్ కాంగ్రెస్ (తెనాలి), హిందు కాలేజి (గుంటూరు), కృష్ణ (ఉప్పలూరు), యఫ్ ఒ డబ్ల్యు (గుంటూరు), గన్నేతోట (నెల్లూరు), భావనారాయణ (ఏలూరు), సుబ్బయ్య మెమోరియల్ (గుడివాడ), స్టూడెంట్సు గోష్ఠి (విజయవాడ) జట్లు గెలిచాయి

బాడ్‌మింటన్‌లో రాజా (కాకినాడ) హిందూ కాలేజి (గుంటూరు), టి యమ్, హెచ్ స్కూలు (గుంటూరు), కె వరసింహారావు పార్టి, ఫ్రండ్సు యూనియన్ క్లబ్ (విజయవాడ జట్లు గెలిచాయి.

బాస్కెట్‌బాల్‌లో బ్లూస్ (గుంటూరు), రాజా (కాకినాడ), బాపిరాజు మెమోరియల్ (గుంటూరు), భావనారాయణ (ఏలూరు), కాలేజి బ్లూస్ (విజయవాడ) జట్లు గెలిచాయి

## స్వర్గానికి నిచ్చెనలు

(8 వ పేజీ తరువాయి)

...




పాన్ మసాలా

ఇలాచీ దానా

THE ACME TRADING CO. 1967 Chandni Chowk Delhi

ప్రకటన



జర్మ్‌సకుటర్

ఎజంట్లు కార్ అండ్ కంపెనీ. 2 తంబు చెట్టి వీధి మదరాసు 1

దివ్యమైన తరుణం

దూది, వెండి బంగారం, ఎత్తులు మొదలైన నాటియొక్క రేట్లు ... వ్యాపారానికి మెషినరీ, సబ్బులు, కాస్టిక్ సోడా, ... "బొంబే బిజినెస్ డైలీ రిపోర్టు" సంప్రదించండి ...

గోయెల్ బ్రదర్సు అండ్ కంపెనీ లిమిటెడ్,

Grams Goelfrend ఫోన్ 31449



కాసబిన్

ప్రసిద్ధమైన దగ్గు మందు

బెంగాల్ కెమికల్

ఏజంట్లు ఎ. దేశాయ్ గొండర్ అండ్ కో, 41, ...

బ్యాంక్ ఆఫ్ బరోడా, లిమిటెడ్.

హెడ్ ఆఫీసు: బరోడా

మద్రాసు బ్రాంచి

పాత్రుడుగారి ...

పిల్లల లివర్ ... 

డాక్టరు ...


## బొమ్మలులేనిదే రాణింపు లేదు

బొమ్మలు లేనిదే నేడు పత్రికలుగాని, పుస్తకాలుగాని, కాలెండర్లుగాని రాణించవలేవు. మంచి బొమ్మలకు మంచి బ్లాకులు ఆధారం. కనుక ఎవరికి ఏ బ్లాకులు కావలెనన్నా


లైను, హాఫ్‌టోన్, కలరు

అన్నిరకాల బ్లాకులూ, అన్నిరకాల ముద్రణకూ అనుకూలంగా ముచ్చటగా తయారుచేసి యిస్తాము.


వివరాలకు వ్రాయండి.

మేనేజరు, ఆంధ్రపత్రిక, మద్రాసు 1.


Latest
IRP
MODELS



Model 1/6 U/B—6 valve 3 Band all wave AC/DC and dry battery combined super-het Rs 360/-



Model BHARATI—4 valve 3 Band all wave dry battery Superhet—Rs 250/- Battery Rs 30/- extra




Model 496B—6 valve 3 Band all wave dry battery superhet Price—Rs 360/- Battery Rs 30/- extra



Model 505 M-U. 5 valve 3 Band all wave AC/DC Superhet—Price Rs 250/-
SOLE AGENTS
KAR & CO.
2, THAMBU CHETTY ST. MADRAS



SELF CONTAINED RICE MILL



సంపూర్ణమైన బియ్యపు మిల్లు
[illegible]




పొగలసుగంధితైలం
[illegible]



సుధాచంద్రిక
క్షీరసముద్రం ఫార్మసీ
రాజమండ్రి



కృపజూనా కీళ్ల నొప్పులను త్వరలోనే నివారించును



[illegible]

కృపజూనా సేవనాను భవనము పొందవచ్చును





## కవిసమ్రాట్:

## శ్రీ విశ్వనాథ సత్యనారాయణ

### ౩౫

నాకేమి! యీ పిల్ల తేయుగురో యా ... [illegible]

... ఇదిగో! "అయ్యో! పాపము, ... అప్పునా?" ... ముసలైన పెద్దవేదాంతులు ... కొని ... [illegible]

... [illegible] ... ఏ మా రేబా సత్సృష్టిగూడ లేకుండ బోయి నవి ఈ పిల్ల లేమికావలయును? గడప గడప వెంట ముష్టి నెత్తుకొనవలయునా? వారికి ముష్టియెత్తుకొనుటకూడ చేతగాదే!

రైలుస్టేషనులలో మోటారుబస్సులబయలు దేరుచోట మీరు ప్రత్యక్షమగుచున్నారు వారు పరమేశ్వరావతారములు. మహా విష్ణువలె సర్వవ్యాపకులు తల్లిదండ్రులను శిక్షించుట రాచరికమువారికి దెలియును! ఆ కుటుంబమునకన్న దాతయైనవాని చేతిలో నుంచి నిర్బంధించుట—వాడు దోషి యగుటచేతనే యనుకొందు—రాచరికము వారికి దెలియును దాని పేరు, స్మృతి శాస్త్రము వాని సంపాదనమీద సాధార పడియున్న నాలుగైదు ప్రాణములమాట [illegible]

బతికి కుళ్లిన శవములను గూచి మూర్ఛ పోయినప్పటినుండియు గేరుకోలేక నెల నాళ్లు తీసికొన్నది వ్యాధి యభివృద్ధి పొందినకొలది వసుంధర కామాక్షికి ... కలిగినవి "హా! స్వంటకు [illegible]" యన్నటు కామాక్షి ... కయ్యాను. నీ రాచిర్కులను పరీక్షకు నిలువ లేరు. ఈమె నిలచినది. వసుంధరకు కామాక్షిమీద వాలి కలుగుటకిది యొక కారణము. చివరిదినములలో కామాక్షికి వైద్యసాహాయ్యము కొరతపడలేదు. కాని ప్రయోజనము కలుగలేదు. ఒకనాడు వసుంధర రోగిమంచమువద్ద గూర్చుండి "ఏమందును పనిచేయుటలేదు విచిత్రముగా నున్న" దనెను. కామాక్షి యిట్లన్నది, "ఇందులో విచిత్రమేమియు లేదు. సర్వము భగవంతుడు చక్కగా వినిమయముచేసి. వినియమము చేయును. నేనాయన కెప్పుడు భార్యను గాను వారిద్దరే యతని భార్యలు. నా మెడలో సూత్రముమాత్రము కట్టెను. అయినచో నేను కావలయు కానిచో నీవు గావలయును నేనగుట పోయినది. నావలె నీవు కావు" అని. కామాక్షి రెల్ల వోయెను, అచట బిగ్గరగా నేడ్చినవారే లేరు వసుంధర కన్నీరు పెట్టుకొనెను ఉమాకాంతు డచట నిలచుండి కొంతసేపు తీక్ష్ణముగా శవమువంక జూచి వెడలిపోయెను. కళాధరుని పిల్లలు కామాక్షిమంచముదగ్గరకు [illegible]

### ౩౬

పంచభూతముల శరీరంబున రసాదిక ప్రథాతు ... [illegible]

ఈ వీణాదండము నీ సుషుమ్న నీకు జూపించితిని, ఇది హృదయము. ఇది నాభి. ఈ సప్తతంత్రులు సప్తధాతువులు, ఇవి యిరువదినాల్గు మెట్లు ఇవి నీ చతుర్వింశతిధాతువులు వీనిన్నింటి సంతిష్ఠుకొని జీవుడున్నాడు దేహికి పాపభావ మొక్కటో వీణాధ్వనముగా నప్రతి యట్లు దేహికి పుణ్యభావన యొక్కటో వీణలో మధురప్రతి [illegible]

ప్రాప్తి యయినప్పుడు తత్పూర్వదేహ స్మృతి లేదు తత్పూర్వదేహాకృతి పుణ్యపాపాద కార్యములు సంయోజించి లోక ప్రతిష్ఠాప్రతిష్ఠలు లేవు బ్రూర్వజన్మలో జేసికొన్నా ఘనుభవించుచున్నా డన్న నూలమైన గొడ్డుమాటయేగాని వేరొకటి లేదు. నాకు బాల్యము పోయినది కౌమారము పోయినది యౌవనావస్థ జరుగు [illegible]

కరుగ్య ... కలచ ... నల్లదన ... అద్వైత ... మైన యస్తిత్వ ... అది కాదనుట ... సత్యదార్థ ... దేవుడు ... నా యద్వైతమత మునకు విరోధులు కారు ద్వైతవాదిమత ములకు విరోధులు నాది వివర్తవాదము. పరిణామవాదము కాదు ఆరంభవాదము కాదు నాస్తికు దేవ్వడును సృష్టిలో నుండడు. తాను నాస్తికుడ ననుకొనువా డుండును తాను నాస్తికుడైనచో తానే యుండడు ఉండకూడదు, మరి తానున్నా డుగా! అస్తేశ్వర ... వాడుండనే యున్నాడు "మరి నేనున్నాననుకో. నన్నుగురించి వాడిట్లన్నచో నూర కొందునా?" అని నీ వనుచుంటివిగదా? ఎవనికివాడుగా నీవున్నావుగదా! మరి లేనందు వేమి? మరి నీవున్నచో నీ వెవరవు? నీస్వరూప మేమి? ఎచ్చటనుండి వచ్చితివి? ఎచ్చటికి బోవుచుంటివి? ఈ మొదలైన ప్రశ్నలకు సమాధానము లేమి? నే నెచ్చటినుండియు రాలేదు. నే నెచ్చటికిని బోవుటలేదు. ఇచ్చటనే యుంటిని. ఇప్పుడే యుంటిని ఈ సమాధానములు చాలునా? నీ యాయుర్దాయ మరువది యేండ్లయినచో నిన్ని యేండ్లలో ప్రతి నిముసము ప్రతిలిప్తయు నప్పుడచ్చట [illegible]

నీ ... [illegible] ... గ్రామమంతయు ... ప్రధానసూత్రములం ... లోక ... ప్రిప్పుడు లోకమునకు వ్యాఖ్యాలలను భాష్యకారులవలనే ... వ్యాఖ్యానములచేత లోకమునకు ... నీవు నన్ను నిందింపనక్కర లేదు నేను నిన్ను నిందింపనక్కరలేదు, ... గా జూచినచో నీవు వాకంటె మంచివాడవు నాస్తికుడ ... వ్యక్తులు సహజముగా సాధువులు మంచి వారు వారికే గోప మనగా నెట్లుండునో కూడ దెలియదు. మనము విచారించవలసి నది వారినిగూర్చి కాదు. కామక్రోధాది మోహితులైన యితరులమీద వారిసద్భాంతము లెట్లు పనిచేయునని మాత్రమయును. నా కిప్పుడుకూడ దానియందు విశ్వాసము తగ్గలేదు స్వర్గాదు లున్నవో లేవో! పాప పుణ్యములున్నవో లేవో! దేవుడున్నాడో లేడో! ఇవి యన్నియు లేవనుటకంటె నున్నవనుకొని ప్రవర్తించుట లోకము లోని కామక్రోధాదులయొక్క విజృంభణము చాలవరకు నరికట్టును లేనిచో లోకములో నొకని నొకడు బ్రతుకనీయ నక్కరలేదు. స్మృతి లేదు రాజ్యము లేదు గృహము లేదు శాంతి లేదు. వీనిలో మీరు కావలసినంత కావలయును ఇట్లు సగముసగము లాచరించుటలచేతనే నేను చెడితిని."

"మరల వచ్చి నీతో మాటాడుదును. నీ వింత మాటకారి వైతివని నాకు దెలియదు. మొత్తానికి నా సిద్ధాంతముకంటె నీ సిద్ధాంతమే బాగుగా నున్నట్లున్నది."—

### ౪౨

వసుంధరజీవితము నడచుచుండెను. ఆమె జీవితములో శాంతి కలిగించలేదు, ... [illegible]

### ౪౦

"నాకు పంసారమునీద నేమియు వాంఛ లేదు" [illegible]

### ౪౧

"మేము నా కిచ్చెను. నీవు చెప్పిన ... " [illegible]

[illegible]


మంచి రికార్డులు ఈ సౌండు బాక్సుతో విరుద్ధమైన శబ్దము నొసగును




మీ గ్రామోఫోనులనుండి విస్పష్టమైన, ... [illegible]

SOLE AGENTS
SCOTT & McCASTOCK LTD.
11 BRITISH INDIAN STREET
CALCUTTA INDIA

సాంగ్‌స్టర్ ... 10-8-0.

MANUFACTURED BY J. STEAD & Co. Ltd. SHEFFIELD ENGLAND